1606

శ్రీః

శ్రీరామావతారతత్త్వము

Checked 1967

ఏడవ ప్రకరణము.

ఇయ్యది

కడప మునిసిపల్ హైస్కూలునందు ప్రధానాంధ్రపండితుఁడగు
కావ్యస్మృతితీర్థ:
జనమంచి శేషాద్రిశర్మ విరచితము.

CHECKED - 1963

చెన్నపురి:
శ్రీ 'రామ' ముద్రాక్షరశాలయందు
ముద్రితము.
1934.

సర్వస్వామ్యములు గ్రంథకర్తవి.

శ్రీః

శుభోదంతము

Checked
1987

తత్త్వజిజ్ఞాసువులారా!

శ్రీరామాయణతత్త్వమున సప్తమప్రకరణము కరుణాసముద్రుడగు భగవంతుని యనుగ్రహాతిరేకమునఁ బూర్తిచేసి మీ యెదుట నునుప నోపితి. ఈప్రకరణమున నారణ్యకాండమునఁ గల శేషభాగము పూర్తిగఁ గలదు. ఇందు సీతాహరణమునకు రావణుఁడు వెడలుట, మారీచుని హితము, మాయామృగము వెంట రాముఁడేఁగుట, లక్ష్మణుని రాముకడ కరుగుమని సీత పురికొల్పుట, రావణాగమనము, సీతారావణసంవాదము, సీతాపహరణము, జటాయువధము, శ్రీరాముఁడు జటాయువునకు బంధువులను సంస్కారములు చేయుట, శబరికి సద్గతినిచ్చుట లోనగు విషయములు గలవు. ప్రతివిషయము శ్రీసీతారాముల మహత్త్వమును దేటపఱచును. లోకానుగ్రహార్థము వారు ప్రవర్తించిరను విషయము స్పష్టముగా నిందుఁ గలదు. ఆయాయిభాగములయందు నా వ్రాసిన విశేషములను బండితులు పరిశీలించి నన్ను ధన్యుని జేయవలసి యున్నది. నిష్పక్షపాతబుద్ధిచేఁ బరిశీలించినయెడల నా వ్రాసిన భావములు సమంజసములే యని మహాత్ములకుఁ దోఁచునని నాదృఢవిశ్వాసము.

ఈ యేడు ప్రకరణములచే శ్రీమద్రామాయణమున మూఁడు కాండములు పూర్తిచేయఁబడినవి. తక్కుంగల నాల్గు కాండము లెనిమిది ప్రకరణములచేఁ బూర్తిచేయఁగల ననుకొనుచున్నాఁడను. భగవత్కారుణ్యము మహాశయుల

తోడుపాటు వలసియుండును. పోషకులను [illegible] యీగ్రంథమే తమకుఁ దెలుపును. కాలస్థితి [illegible] బోలు పెక్కండ్రు తోడ్పాటు చూపలేను. [illegible] యనుగ్రహమున సాధువుల తోడుపాటు [illegible] యున్నాఁడను. నాలుగుభాగముల [illegible] ప్రకటించుటకు నవకాశము చాలకయున్న [illegible] కూడ నాకింతదనుక లేదు. భగవత్సేవయే [illegible] డను. పలువురు మహాశయులు చేయూఁత [illegible] రింతురుగాక యని కోరుచున్నాఁడను.

"నిందతు నందతు వాసన్నసూయురనసూయురత్ర కిం తేన,
యత్సన్మానసగమనాయై వేదం మమ తు పాథేయమ్."

అన్నసూక్తి నాకు శరణ్యము. ఇంతకంటె [illegible] వ్రాయఁదగిన విషయము లిందు లేవు. [illegible] స్నహానమే భూషణముగఁ గలవారు కదా. అట్టి [illegible] ములం బరిశీలించి నాకుఁ దెలిపి నాచేతనే [illegible] యత్యుత్తమకార్యము. "కిం వా ప్రార్థనయా [illegible] స్వాభావిక స్తద్గుణః" అన్నసూక్తి క్రొత్తది కాదుగదా. ప్రమాదములు క్షంతవ్యములని మహాత్ముల వేఁడనేల? సకాలమున నాలోపములఁ బాటింపక ముద్రించి యిప్పించిన భాషోద్ధారకులు, పరోపకారపారీణులు నగు మ-రా-రా-శ్రీ, వావిళ్ల వేంకటేశ్వరశాస్త్రులుగారి కేతన్ముఖమున నాకృతజ్ఞతాభివందనము లర్పించుచున్నాఁడను.

ఇట్లు విన్నవించువిద్వద్విధేయుఁడు,
జనమంచి శేషాద్రిశర్మ,
శ్రీ. శ్రీ. శ్రీ.

ఉద్ధారకులు

దివాన్ బహాదర్: బి. మునుస్వామినాయుడుగారు, బి.ఏ.,బి.యల్., చిత్తూరు.

మ-రా-శ్రీ, నుడిపల్లి సూర్యనారాయణమూర్తిగారు, ఆరపల్లి, ప॥ గోదావరి.

,, అయ్యగారి బుస్సెట్టిగారు, కటకల్లు, బళ్లారి.

పోషకులు

మ-రా-శ్రీ, అక్కినప్రెగడ లక్ష్మీనారాయణరావుగారు,
బి. ఏ., బి. ఇ., ఇంజనీయర్ గారు, బళ్లారి.

,, దేవిరాజు రామరావుగారు, గుంటూరు.

,, ఏ. టి. వి. ఆర్. నరసింహస్వామిగారు, ఉపాధ్యాయులు,
వాడపల్లి, ప॥ గోదావరి.

,, కలగ నరసింహముగారు, ఉపాధ్యాయులు, దొమ్మేరు.

,, నరసింహదేవర వెంకటశాస్త్రులుగారు ,,

,, పైడా రామకృష్ణయ్యగారు, జమీందారులు, కాకినాడ.

,, బొమ్మిసెట్టి లక్ష్మీనరసింహస్వామిగారు, నెల్లూరు.

,, వెలగపల్లి రామకృష్ణశాస్త్రిగారు, కాకినాడ.

,, వవ్వేటి విశ్వనాథరావుగారు, బి. ఏ., బి. యల్., కాకినాడ.

,, పత్తి గురుమూర్తిశాస్త్రిగారు, నెల్లూరు.

,, దరిమడుగుల చలమయ్యగారు ,,

,, కోట వేంకటరామయ్యగారు ,,

,, బచ్చు చంద్రమౌళిగారు, మునునూరువారిపాలెము.

మ-రా-శ్రీ, అల్లాడి జగన్నాథశాస్త్రులుగారు, బి.ఏ.,ఎల్.టి., హెడ్మాష్టర్,
వి. ఆర్. హైస్కూల్, వేంకటగిరి టౌన్.

" జంగా లక్ష్మీనరసింహశాస్త్రులుగారు, ఉపాధ్యాయులు, కడప.

" పత్తి రాఘవులుశ్రేష్ఠిగారు "

" గార్లదిన్నె రామేశ్వరరావుగారు,బి.ఏ.,బి.యల్., అడ్వకేటు,
కడప.

" బత్తులపల్లె శేషగిరిరావుగారు, రామరాజుపల్లె, కడప.

" కాట్రపాటి చలపతిరావుగారు, కడప.

" సముఖము శ్రీనివాసులునాయుడుగారు, ఇంగ్లీషు హెడ్
అకౌంటెంటు.

" దేవరకొండ సుబ్రహ్మణ్యముగారు, పాటూరు.

" పుట్టమురెడ్డి చలమారెడ్డిగారు, పంచాయతిప్రెసిడెంటు, మండ
పనుఃపల్లె.

" ఆకేపాటి తిరుమలరెడ్డిగారు, గ్రామమునిసిఫ్.

" పురిగండ్ల చెంగయ్యగారు, నాజర్, నెందలూరు.

" యాదాళ్ల బాలసుబ్బయ్యశ్రేష్ఠిగారు, బెడుసుపల్లి.

" నిట్టూరు లక్ష్మీనారాయణరావుగారు. బి.ఏ., ప్లీడర్, గుత్తి.

" సిద్ధవరము వేంకటసుబ్బయ్యగారు, బి. ఏ., ప్లీడర్ ,, [గుత్తి.

" వి॥ కొప్రేశాచార్యులుగారు, బి. ఏ. బి. ఇ.డి. ఉపాధ్యాయులు,

" ఆర్కాటు వెంకోబరావుగారు, పెన్షనర్ "

" కాన్గోవి నరసింగరావుగారు, పెన్షనర్ ఉపాధ్యాయులు,గుత్తి.

" ఉప్పర్లపల్లె రంగాచార్యులుగారు, తెలుఃగుపండితులు,
హైస్కూల్, గుత్తి.

" వై॥ కొండల్.రావుగారు, ఉపాధ్యాయులు "

" ఓ. ఐ. కౌరిరెడ్డిగారు, ఎమ్. ఏ., బి.యల్., వకీలు, గుత్తి.

మ-రా-శ్రీ, కే. వేంకటరావుగారు, అనుంపల్లె.

,, జంబులపాడు పెద్దవేంకటప్పగారు, ధర్మపురి, గుత్తితాలూకా.

,, మొలకతాళ్ల చిన్నపుల్లయ్యగారు, గాండ్లపాడు.

,, రాచర్ల తిప్పయ్యగుప్తగారు, బెళుగుప్ప.

,, కరణము కృష్ణరావుగారు, జేవినహాళ్లి, అనంతపురంజిల్లా.

,, బి. రంగాచార్యులుగారు, కిరికెర ,,

,, కే. లింగప్పగారు, కిరికెర ,,

,, గాదంసెట్టి సుబ్బయ్యశ్రేష్ఠిగారు, కిరికెర, అనంతపురంజిల్లా.

,, కట్టా ఆత్మారామయ్యశ్రేష్ఠిగారు, హిందూపురము.

,, కట్టా మాధవయ్యగారి నారప్పశ్రేష్ఠిగారు ,,

,, మాకము సీనయ్యగారి నారాయణయ్యశ్రేష్ఠిగారు,,

,, కంబము శ్రీనివాసరావుగారు, రిటైర్డు హుజూర్ ట్రెజరర్,
బుక్కరాయసముద్రము.

,, యాదాటి తిప్పయ్యగారు, అనంతపురము.

,, కే. యస్. రామానుజాచార్యులుగారు, బి.ఏ., బి. యల్., వకీలు,
అనంతపురము.

,, మానేపల్లి నారాయణరావుగారు, వకీలు, అనంతపురము.

,, శ్రీకంఠము సుబ్బయ్యగారు, ఆంధ్రవిశ్వకళాపరిషత్సభ్యులు,
అనంతపురము.

,, అంగదహాళ్లి కృష్ణమూర్తిరావుగారు, వకీలుగుమస్తా, ,,

,, విట్టా శేషప్పశ్రేష్ఠిగారు, బళ్లారి.

,, రావుసాహేబు జే. పాపయ్య శ్రేష్ఠిగారు ,,

,, పిల్లారిసెట్టి రంగబ్రహ్మానాయుడుగారు, బి. ఏ., తహసీల్దారు,
బళ్లారి.

మ-రా-శ్రీ, చెరుకూరు భీమప్పగారు, బళ్లారి.

,, శ్రీమతి వై. ఛాయాంబగారు ,,

,, జిడ్డు లింగయ్యగారు, బి. ఏ., బి. యల్., అడిషనల్ మునిసిఫ్, గుంటూరు.

,, పర్వతము రాజేశ్వరరావుపంతులుగారు, బెజవాడ.

,, పుల్లెల వేంకటరమణయ్యగారు, ఇచ్ఛాపురము.

,, కట్టా జోగయ్యగారు, మదరాసు.

,, దోగుపర్తి వేంకటసుబ్బారావుగారు, మదరాసు.

,, ఢాకరాజు వేంకట రమణరావుగారు, చిన్నతిప్పసముద్రము.

విషయసూచిక.

విషయము.			పుట.
సప్తమప్రకరణము	...	...	1
సగుణనిర్గుణోపాసకులు	...	...	6
రావణుండు మారీచునికడ కరుగుట	...	...	15
రావణుండు మారీచుని సీతాపహరణమునకై సాయముచేయ వేఁడుట.			34
మారీచుఁడు రావణునకు హితోపదేశ మొనరించుట		...	46
మారీచుఁడు శ్రీరాముని పౌరుషమును స్వానుభవమునఁ దెల్పుట			61
మారీచుఁడు రామమహత్త్వమును రావణునకుఁ దెలుపుట			70
రావణుండు మారీచు నిర్బంధించుట	...	...	82
యోగాభ్యాసపద్ధతులు	...	...	105
మారీచుఁడు కడపటిసారిగా హితము చెప్పఁబూనుట		...	113
రావణమారీచులు రామాశ్రమమున కరుగుట		...	128
జానకి మాయామృగమును బట్టి తెమ్మనఁగా రామమూర్తి బయలుదేఱుట.			152
శ్రీరాముని బాణమునఁ గూలుచు మారీచుఁడు రామకంఠధ్వని వినఁబడ నఱచుట	...	...	180
సౌమిత్రి జానకిప్రోత్సాహమున రామునికడ కరుగుట		...	194
రావణుఁడు పరివ్రాజికవేషమున సీతం జూడ నరుదెంచుట		...	222
రావణునిదుర్భాషణలకు సీత బదులుచెప్పుట		...	235
రావణుఁడు నిజరూపమును జూపి తన్ను వరింపుమన సీత నిందించుట.			254
సీతాపహరణము	...	...	263
జటాయువు రావణున కడ్డపడి హితముఁ దెల్పుట		...	283
జటాయువు నేలఁగూలుట	...	...	299
రావణుఁడు జానకిం గైకొనిపోవ నామె యాభరణములు క్రిందఁబడుట	...	...	308

విషయము.			పుట.
సీత రావణు నిందించుట	...	...	319
జానకి తనసొమ్ముల మూటఁగట్టి విసరివైచుట		...	321
రావణుఁడు సీతాదేవికిఁ దనయైశ్వర్యమును జూపుట		...	323
రావణుఁడు సీత నశోకవనమున నునుచుట		...	337
శ్రీరాముఁడు లక్ష్మణుని జూచుట: దుశ్శకునములఁ గాంచి వగచుట			346
రాముఁడు శోకించుట	...	...	350
లక్ష్మణుఁడు రామునకుఁ దనరాకకుం గారణము దెల్పుట		...	356
ఆశ్రమమున సీత లేకపోఁగా రాముఁడు దుఃఖించుట		...	358
సౌమిత్రి శ్రీరాము నూఱడించుట	...	...	362
శ్రీరాముఁడు వగచుట	...	...	364
శ్రీరాముఁడు విలపించుట	...	...	365
శ్రీరాముఁ డందందుఁ గనంబడుగుఱుతులచే సీతాపహారణము నిశ్చయించుట	...	...	370
సౌమిత్రి శ్రీరాము నూఱడించుట	...	...	374
లక్ష్మణుఁడు శ్రీరామునకుఁ గర్తవ్యమును విన్నవించుట		...	376
శ్రీరాముఁడు జటాయువును గని దుఃఖించుట		...	382
శ్రీరాముఁడు జటాయువు నుద్ధరించుట		...	389
అయోముఖిని విరూపగాఁజేసి కబంధుని జూచుట		...	409
కబంధుఁడు శాపవిముక్తి నొందుట	...	...	420
కబంధుఁడు శ్రీరామునకుఁ దనవృత్తాంతమును దెలుపుట		...	421
కబంధుఁడు నిజరూపమునొంది శ్రీరామునకు సుగ్రీవు నెఱిఁగించుట			428
కబంధుఁడు శ్రీరామునకు దారిచూపి తనలోకమున కరుగుట			431
శబరి శ్రీరామలక్ష్మణులఁ బూజించి యూర్ధ్వలోకమున కరుగుట			433
శబరి యొసఁగిన యుత్తరములు	...	...	440
శ్రీరామలక్ష్మణులు పంపాసరస్సున కరుగుట		...	449

ప్రకటనము.

ఆర్యులారా!

శ్రీ రామావతారతత్త్వమునకుఁ దోడుపడఁ గోరువార లీనిబంధనములఁ బాటింపవలయును.

25 రూప్యముల నొసంగువారు రాజపోషకు లనఁబడుదురు. వారల కిద్దాని ప్రకరణముల నన్నింటిని దారికర్చులు భరించి పంపఁబడును.

10 రూ॥ ఒక్కసారి యొసంగువారు పోషకు లనఁబడుదురు ఒక్కొక్క ప్రకరణ మొక్కరూప్యమునంతున దారికర్చులు భరించి వారికిఁ బంపఁబడును. ఈ రెండు తెగలమహాశయుల పవిత్రనామధేయము లిందుఁ బ్రకటింపఁబడుచుండును.

1 రూప్యము ముందుగాఁ బంపువారు చందాదారు లనఁబడుదురు. వారికిఁ బ్రతిప్రకరణము వీ. పి. 1-4-0 లకు పంపఁబడును.

చందాదారులు కానివారలకుఁ బ్రకరణ మొక్కొక్కటి 1-4-0 లకు నీఁబడును.

ఇతర గ్రంథములు

సూచనము.

శ్రీకృష్ణావతారతత్త్వము, 12 సంపుటములు. ఒక్కొక్కటి	1	8
12 సంపుటములు ఒక్కసారి కొనినవారలకు ...	16	0

	ప్రతి 1-కి రూ.	అ.
భగవద్గీత, వచనము, మూలముతోఁటి ...	1	0
ఉత్తమమార్గము, భక్తిరసము ...	0	10

పద్యములు.

ఆంధ్ర శ్రీమద్రామాయణము, నిర్వచనము, 3 సంపుటములు...	12	0
7 ,, ...	14	0
ఆంధ్ర బ్రహ్మాండపురాణము ...	5	0
తెలుఁగు బ్రహ్మపురాణము ...	4	0
ఆంధ్ర లలితోపాఖ్యానము ...	1	8
హనుమద్విజయము ...	0	8

తాండవకృష్ణభాగవతము, దశమస్కంధమున [illegible] తెలుఁగు. మూలము వదలకుండఁ దెనిఁగింపఁబడినది. [illegible] వేల రెండువందల పద్యములు గలవు. 31-3-1935 లోపల 3-8-0 రూ. పంపువారలకు కర్చులు భరించి పోస్టుద్వారా పంపఁబడును.

జనమంచి శేషాద్రిశర్మ,
కడప.

శ్రీ

శ్రీరామావతారతత్త్వము

అరణ్యకాండము

[illegible]

శ్లో. [illegible]
[illegible]
సీమంతినీవదన [illegible]
రామం నమామి మునిమానసరాజహంసం. ౧

అలం వివాదేన న మాం [illegible]
రామాత్ [illegible]
[illegible]
[illegible] ౨

వ్యామోహప్రశమౌషధం మునిమనోవృత్తిప్రవృత్త్యౌషధం
దైత్యోన్మూలనకారణౌషధం భవభయప్రధ్వంసనైకౌషధం,
భక్తానందకరౌషధం త్రిభువనే సంజీవనైకౌషధం
శ్రేయఃప్రాప్తికరౌషధం పిబ మనః శ్రీరామనామౌషధం. ౩

సంపూర్ణచంద్రవదనం సరసీరుహాక్షం
మాణిక్యకుండలధరం మకుటాభిరామం,
చాంపేయగౌరవసనం శరచాపహస్తం
శ్రీరామచంద్రమనిశం మనసా స్మరామి. ౪

మూలాదిషట్సరసిజాంతసహస్రపద్మ
పత్త్రాంతరాళనిలయం భవబంధనాశం,
నాదాంతచంద్రగళితామృతసిక్తరూపం
నాదాంతనాదమహిమాస్పద రామమీళే. ౫

(శ్రీరామకర్ణామృతము.)

పరతత్త్వజిజ్ఞాసువులారా! సన్మతాభిమానభూషణులారా!

శ్రీరామావతారతత్త్వమున నాలవ ప్రకరణమును బఠించితిరికదా. అందలి విశేషముల నెఱింగియుందురు. శ్రీరామచంద్రుఁడు సీతాలక్ష్మణులంగూడి దండకారణ్యమున బ్రవేశించి తనరాకకై వేచియుండు విరాధునకు శాపమోక్షమును బ్రసాదించి, శరభంగాది మహర్షులం గృతకృత్యులనుగ నొనరించుచు రాక్షసాధములం బొలియింప శపథంబుఁ బూనుటయును, జానకీదేవి తదాశయమును బాపుపులకు వెల్లడింపఁబూని భర్తను బ్రశ్నించుటయు నాప్రశ్నమునకు శ్రీరామమూర్తి బదులు చెప్పుటయుఁ ద్రోవయందుఁ గలమునులయాశ్రమములం దిలకించుచు నందందు నిలుచుచు మునులశ్రమములం గాంచుచుఁ బరితపించుచు వానిని దొలఁగింపఁబూని పంచవటిం జేరుట యనునంతదనుకఁ గలవిశేషముల నెఱింగియేయుందురు. ధర్మరక్షణార్థము శ్రీరామమూర్తి యెట్టి పట్టుదలం బూనెనో యీ భాగమును బఠించినపుడు తెల్లమయ్యెనుగదా. సౌమిత్రి కైకను భరతుని నించుక నిందింపఁగా దాశరథి యొసంగిన యుపదేశముంబట్టి తదాశయ మెట్టిదని మీరు గుఱుతించియే యుందురు. సౌభ్రాత్రత్వమన నెట్లుండవలయునో మీకుఁ దెల్లమియె యుండును. ఈభాగమునఁ గలకథలం బఠించునపుడు

మీగుల్లముల కనేక విశేషములు పొడకట్టియుండుననుట నిస్సంశయము. ఆయాయితావుల నే వ్రాసిన విశేషార్థములను మీరు పరిశీలించియే యుందురని నావిశ్వాసము. 'పనిలేని మంగలి పిల్లితల గొరిగె'నన్నట్లు దుర్మతాభిమానమున భగవన్నామముల దూషించుట హితముగాదను సద్భావము మీకుఁ బొడకట్టియుండును. "ఏకో దేవః కేశవో వా శివో వా" యన్న ప్రాచీనాభియుక్తోక్తి మీకుఁ గొత్తది కాదుకదా. దీనిభావమేమి? శివకేశవులందప్పఁ దక్కిన భగవదంశముల నారాధింపఁగూడదనియా? కాదుకాదు. ఇందలి శివకేశవశబ్దములు తత్తదుపాస్యదేవతోపలక్షణములు. ఉపలక్షణవిధియే యిందు గ్రహింపఁదగినది. "కాకేభ్యో దధి రక్ష్యతామ్" అను తావునఁగల కాకశబ్ద మేలాగున దధివినాశకసర్వజంతూపలక్షణమో యట్లే యీవాక్యమునఁగల శివకేశవనామములు వారివారి యుపాస్యానేకదేవతాబోధకములు. అనఁగా లోకమునఁగల జనులందఱు శివునినో కేశవునినో తప్ప నితరదైవముల నారాధింపరాదని దీనిభావము కాదనియు, నేదేవత నెవ్వఁ డారాధించినను దానినే భగవత్స్వరూపముగా సంభావించి తద్భిన్న మేదియు లేదనియు, నానామమున నారూపమున నా సర్వేశ్వరుఁడు వెలసెనని యూహింపవలయుననియు దీని సారము.

"యచ్చాపి సర్వభూతానాం బీజం తదహమర్జున,
న తదస్తి వినా యత్స్యాన్మయా భూతం చరాచరమ్. ౩౯. అ-౧౦.
సర్వభూతస్థ మాత్మానం సర్వభూతాని చాత్మని,
ఈక్షతే యోగయుక్తాత్మా సర్వత్ర సమదర్శనః. ౨౯

యో మాం పశ్యతి సర్వత్ర సర్వం చ మయి పశ్యతి,
తస్యాహం న ప్రణశ్యామి సచ మే న ప్రణశ్యతి. ౩౦
సర్వభూతస్థితం యో మాం భజత్యేకత్వమాస్థితః,
సర్వథా వర్తమానోఽపి స యోగీ మయి వర్తతే. ౩౧
ఆత్మౌపమ్యేన సర్వత్ర సమం పశ్యతి యోఽర్జున,
సుఖం వా యది వా దుఃఖం స యోగీ పరమో మతః." ౬ అ. ౩౦-౩౨.

అను నీ భగవద్గీతావాక్యములు.

"ఉపాసకానాం కార్యార్థం బ్రహ్మణో రూపకల్పనా."

అనుప్రోక్తసూక్తియు నీపైన వ్రాసిన యాంశములనే బోధించును. దీనిచే నేభక్తుఁ డేరూపమున నేనారాధించినను నాభగవంతుఁడు ప్రీతుఁ డగునని తెలుపుచున్న భగవదుపదేశవాక్యము లుండఁగా కనుక నెవ్వరులైన నొకరు సేవకులనియు, నొక్కఁ డుత్తముఁడు, ఒక్కఁ డధముఁడ నను భావముగలవార లెట్టి కుమతులో సులభముగా నూహింపవచ్చును. అట్టిభావము వారి యల్పజ్ఞానమునే ప్రకటించును. అట్టి కుటుంభరులు యోగివేషధారులై కపటనాటక సూత్రధారులై బహువిధముల ధనార్జనము చేయుచున్న వారలే యనియు, వారి యుపదేశములను పాటింపరాదనియు స్పష్టముగా నమ్మవలయును. మఱియుఁ బై భగవద్వాక్యములు వేఱొకవిషయమునుగూడ మనకుఁ దేటపఱచుచున్నవి. ఒక్క దేవతనే నమ్మవలయు ననఁగా భావ మేమి? బహుత్వము పనికి రాదనియు, నేకత్వమునే కాంచవలయుననియే కదా. దానఁ గలుగఁగల లాభ మేది? సమదర్శనత్వమే. తాను నమ్మిన దేవతా రూపము కానిది ప్రపంచమున నేదియు లేదనుట సమదర్శ

సత్కర్మములఁ జేయుటకే కాక మఱెందులకు? దీనినుండి విగ్రహారాధనము జ్ఞానులకుఁ బనికిరాదనియును, కేవల పామరులకే యని కొందఱనుచున్నను నది మెఱుఁగవలయును. పామరుల నుద్ధరించుటకే జ్ఞానులుకూడఁ జేయుదురుకదా యన్న,

"యద్య దాచరతి శ్రేష్ఠ స్తత్తదేవేతరో జనః,
స యత్ప్రమాణం కురుతే లోక స్తదనువర్తతే."

అన్న గీతావాక్యమే యీభావమును దెలుపుచున్నది. కాన జ్ఞానులగువారు తద్దాని మానివేయఁ దగు యలవాటులం గాంచి కొందఱు నేర్చుకొందురనియే విగ్రహారాధనము చేయుచున్నారని యంగీకరింపవలయును. అద్దాన జ్ఞానులకు లోపమేమియు లేదుగాన. సుమనసులను విగ్రహములఁ బూజించుట మంచిదను సూచనామాత్రము మాత్రమేయనక నవలసయుతిగాదు.

"హృత్పుండరీకస్థితానందాంతస్సుషుమ్నా పద్మాటవీనిర్భవన నిష్కళాం నిస్తమోహాతిభాసురాం శివదివ్యదీప్తమూర్త్యాం సంవిదంగనహాః నానాస్ఫురన్నిస్సారస్య లీలాకల్పితవిగ్రహాంతాం సమారాధ్య ధ్యాయేత్" అనునదియే యారాధనపద్ధతి. అనఁగా హృదయకమలమధ్యమునుండి తేజస్సుల నొకరూపము గల దానినిగా భావించి యాకల్పితరూపమును బాహ్యదృష్టిని గాంచవలయును. దానినే స్తుతింపవలయును. ఆరూపము తాత్కాలికముగాని శాశ్వతము కానేరదు. భక్తుఁడు తన మనస్సునకు సంతోషమును గలిగించురూపమును గల్పించుకొని యిష్టదేవత నుపాసింపవలయుననియే దీని యంతరార్థము.

సగుణనిర్గుణోపాసకులు.

ఎవ్వారు సగుణోపాసనమున కర్హులు? ఎవ్వరు నిర్గుణోపాసనమున కర్హులు? అను విషయ మీ సందర్భమున విచారింపవలసి యున్నది. పెంచివ్రాయక సారతమవిషయము నే వ్రాసెదను. ఎట్టివారు సమదర్శిత్వమున కనర్హులో వారు సగుణోపాసనమునకే యర్హులు. అనఁగా విగ్రహారాధనమున కర్హులని కాదు. ఒక్కరూపమును భగవంతునకుం గల్పించి దానినే మనస్సున నిలిపి ధ్యానింపవలసినవారు. అది మంచిది కాదను విశ్వాసము గలవారలనఁగా సర్వమును భగవన్మయముగా భావించుచు నట్లే కాంచుచుఁ దద్భిన్నమే లేదని యెఱుంగుచు నుండువారు సగుణధ్యానమును మాని నిర్గుణోపాసన మొనరింపఁదగినవారు. వారలే యోగులు. వారికంటె నధికులు లేరని భగవంతుఁడు నిర్ణయించెను.

"తపస్విభ్యోఽధికో యోగీ జ్ఞానిభ్యోఽపి మతోఽధికః,
కర్మిభ్యశ్చాధికో యోగీ తస్మాద్యోగీ భవార్జున."

అనికదా గీతావాక్యము. ఇందు జ్ఞాని యనఁగా శాస్త్రపాండిత్యము కలవాఁడనియే యర్థము. లేకున్న యోగి జ్ఞానికాఁడనియో, జ్ఞాని యోగి కాఁడనియో యర్థ మేర్పడును. శాస్త్రజన్యజ్ఞానము కలవారికంటె దాని నాచరణమున నుపయోగించి తదానందానుభూతి కలవాఁ డుత్తముఁడని భావము. వాఁడే యోగి యనంబడును. తపస్సు యజ్ఞాదికర్మము ననునవి సగుణోపాసనములే. యోగి నిర్గుణోపాసకుఁడు. కనుకనే యుత్తమోత్తముఁడు యోగియని భగవంతుఁడు తెలిపెను.

"యోగీ యుంజీత సతత మాత్మానం రహసి స్థితః,
ఏకాకీ యతచిత్తాత్మా నిరాశీ రపరిగ్రహః." ౧౦. అధ్యా-౬.

అని యోగి లక్షణములను భగవంతుఁడు తేటపఱచెను. నిర్గుణోపాసకుఁడే యోగి యనియు, వైరాగ్యసంపద గలవాఁడతఁడే యనియు దీనిసారము. ఆచరణమునఁ బెట్టని శాస్త్రజన్యజ్ఞానము తరింపఁజేయఁజాలదని మన మెఱుంగవలయు. అది లేని యోగికంటె నయ్యదియుఁ గలిగి పామరజనోద్ధరణసమర్థుఁ డగుయోగి యుత్తముఁడే యగునని మన మెఱుంగవలయును. సగుణనిర్గుణములఁ గలిపి యుపాసించువాఁడు "రెంటికిం జెడినరేవణ నౌదునె సీరజేక్షణా" యన్న సూక్తి కుదాహరణ మగును. ఇం దన్యోన్యాశ్రయదోషము రాదా యని కొందఱు ప్రశ్నింతురు. కలదనియే యంగీకరింతము. తన్నివృత్తి యెట్లను ప్రశ్నమును విమర్శింతము. సగుణోపాసనము ఫలాభిసంధిరహితము కాఁగా విజ్ఞానము తనంతన యుదయించి వికసించును. కేవలశాస్త్రపఠనము చాలదు. రెండును గలిసిన మఱింతమంచిదే. విజ్ఞానము కర్మానుష్ఠానము లేక కుదురదు. ధనమిచ్చి కొనుదమన్న నెందును దొరకదు. ఆవిజ్ఞానము దృఢమూలమైనదా లేదా యనుటకుఁ బరీక్ష యేది? అనఁగా నెపుడు సంకల్పములు నశించునో యపుడది దృఢతం గాంచెనని మన మెఱుంగందగు. సంకల్పము లుదయించుచుండఁగా వానిని నశింపఁజేయుచుండవలయు. కొంతకాల మట్లు చేయఁగా నవి పూర్వపుణ్యావశమున నశించును. ఆస్థితియందే యాతఁడు యోగి యనంబడును. అట్టివాఁడే

సర్వోత్కృష్టుఁడని గీతావాక్యము తెలుపుచున్నది. ఇదియే సకలశాస్త్రసారతరవిషయము. దీని నెఱింగి తన శక్తి యెంతయో తెలిసికొని తా నీరెండింటిలో దేని కర్హుఁడో నిశ్చయించుకొనవలయును. ఇతరు లీతఁ డిద్దాని కర్హుఁడని నిర్ణయింపఁజాలరనుట సర్వసమ్మతసిద్ధాంతము.

ఇట్టులుండఁగాఁ గేశములు పెంచిన మూర్ఖులు కొందఱు యోగులమని ధనము ప్రోగుచేయు కోరిక నెన్నియో ధర్మవ్యాజములఁ గల్పించుకొనుచుఁ బామరులను మంత్రోపదేశరూపమున వంచించి భేదబుద్ధు లనువారికిఁ గల్పించుచు నిష్టసిద్ధిని గాంచుచుఁ, జచ్చు వేదాంతవాక్యము లుపదేశించుచు, నన్యమతములను దత్కర్తలను దూషించుచుఁ దిరుగుచుందురు. వారికి నుపాసనమన్న ధనార్జనమే. వారలకు ధనమొసంగి తరింతుమని యాశించు నమాయకులు ధనము ముక్తినిమాత్రము గాంతురు. కాని వాస్తవ మగుముక్తిని గాంచరనుట సిద్ధాంతమే. కపటయోగులమూలమున సత్యముగా యోగము నభ్యసించి జ్ఞానధనము నార్జించినవారలకు మర్యాద యూడి పోవుచుండును. దంభధర్మములమూలమున యజ్ఞాదిసత్కర్మముల నాచరింపఁగోరి ధనవంతుల నాశ్రయించిన నించుకయు లాభము కలుగకున్నది. కావున నట్టి ధాంభికులను బహిష్కరింప నెల్లరుఁ బ్రయత్నింపవలయును. ఇట్టి కపటయోగులు లోనగువారు పూర్వకాలమునఁ గూడ నుండువారే. వారిని గుఱించియే శ్రీశంకరభగవత్పాదాచార్యులుగారి శిష్యులు తోటకాచార్యులు

"జటిలో ముండీ లుంఛితకేశః కాషాయాంబరబహుకృతవేషః,
పశ్యన్నపి చ న పశ్యతి మూఢో హ్యుదరనిమిత్తం బహుకృతవేషః."

అని తెలిపిరి. యోగులకుఁ దృష్ణకుఁ జాలదూరము. ధనముం గోరువాఁడు జ్ఞానలవహీనుఁడు.

"వలిభిర్ముఖమాక్రాంతం పలితైరంకితం శిరః,
గాత్రాణి శిథిలాయంతే తృష్ణైకా తరుణాయతే." ౧౪

అని భర్తృహరి వైరాగ్యశతకమునఁ దెల్పెను. తృష్ణాతిరేకసంపన్నుఁడు యోగి కాఁజాలఁ డనుట నిర్వివాదవిషయము.

"యదాహి నేంద్రియార్థేషు న కర్మస్వనుషజ్జతే,
సర్వసంకల్పసన్న్యాసీ యోగారూఢస్తదోచ్యతే."

అని గీతాశాస్త్రము తెలుపుచున్నది. వెంట్రుకలు పెంచినంత మాత్రమున యోగికాఁడు. ఛాయాపటములు తీయించుకొన్న మాత్రమునను గాఁడు. సర్వసంకల్పసన్న్యాసి కావలయును. అని శ్రీకృష్ణమూర్తి యర్జునునకు బోధించినవాక్యములసారమని మన మెఱుంగవలయును.

మతధర్మములసార మిదియని యెఱుంగక, పెద్దలవలన దాని నెఱుంగక, కొందఱు పరమతముల నాక్షేపింతురు. అది మిగులఁ బొరపాటు. ఒక్కమతమును జక్కఁగా నెఱుంగుటకే చాలకాలము పట్టును. మానవుల యాయుస్సు స్వల్పము. అందుఁ జొలుత బాల్యము నిరర్థకముగా గడచును. పిదప స్వమతధర్మముల నెఱింగి వాని నాచరించుచుఁ బరమతతత్త్వ మెట్టిదని తన్నిష్ణాతుల జిజ్ఞాసువై యాశ్రయించి వారిబోధ

ముల నెఱింగి నిష్పక్షపాతముగ స్వమతధర్మములతోఁ బోల్చి విమర్శించి మరలఁ దనకుఁ గల్గినసంశయములఁ బెద్దల నడిగి తెలిసికొని యప్పుడేవి సారతమములో నేవి సారములో నిశ్చయించుకొనవలయును. అట్టివారు లోకమునఁ దఱచుగాఁ గానరారు. స్వమతధర్మములనే చక్కఁగా నెఱుంగఁజాలక యేవో నాలుగుమాటలు నేర్చుకొనువారు పరమతధర్మముల నెఱింగినట్లు నటించుచు నవి నిస్సారము లనుటకంటె దుష్కార్య మేది కలదు? భగవంతుని దెలుపుటకే యన్ని మతములు పాటుపడుచున్నవని యన్నింటికి గమ్యస్థాన మొక్కటియే యని మన మెఱుంగుటయే సత్కార్యము. అందెవ్వారి కెంతయోగ్యత గలదో యంతమాత్రమే గ్రహింప వారికి శక్యమగును? ఆచరణము నంతియ. కాన నిన్నిమతము లుండఁ దగినవియే. ఎల్లరు సమానయోగ్యత కలవారు గారుకదా. వారివారి కర్మానుసారము భగవదనుగ్రహమును బడయుట కెంతమాత్రము పాటుపడ నర్హత గలదో యంతమాత్రమే పాటుపడి తృప్తిపడుదురు. ఆతృప్తిని గలిగించుటకే మతధర్మములు భిన్నములుగా నేర్పఱుపఁబడినవి. ముక్తికిఁ బోవఁదగిన వారికిఁ దగినవిషయముల నెఱింగించుటకుఁ గొన్ని మతములు గలవు. వానినే యట్టివారు తెలిసికొనఁ బూనుదురు. అట్టి యోగ్యత లేనివారలకుఁ దగినధర్మములను దెలుపఁ గొన్ని మతములు నెలకొనియున్నవి. అందలి విషయములే యతనికిఁ జాలినవి. మిక్కిలి ధర్మముల నాతఁ డెఱుంగఁజాలఁడు. అట్టి దురూహ విషయములను దెలుపు మతము లాతనికి రుచింపవు. కాని యాతఁ డామతముల నాక్షేపింపరాదు. మతతత్త్వ

మెఱింగిన వారెవ్వరును బరమతముల నాక్షేపింప రనుట వాస్తవము. పరమతధర్మములు నిస్సారము లనువారు వాని తత్త్వ మెఱుంగనివారని మనము నిశ్చయించుకొనవలయును. వారి దూషణములను లెక్క సేయరాదు. పామరు లవ్వాని వలన భిన్నమనస్కులు కారా యని ప్రశ్నించువారు కొంద ఱుండకపోరు. వారికి సమాధాన మేమనఁగా, మతధర్మముల ననుష్ఠించుటకుఁ దగినబుద్ధిని బూర్వకర్మమే యొసంగును. దానిని మార్పఁ బరము గాదు. ఎవ్వ రెన్ని బోధించినను గర్మానుసారమే యతని ధర్మానుష్ఠానతత్పరత యుండును. ఇది మార్పునొందని సిద్ధాంతము. కనుక నితరులు మతమును దూషించినంతమాత్రమున మతము నశించునేమో యని భయపడుట వేఁడినీరు పోయుటంజేసి యిండ్లు కాలిపోవునేమో యని భయపడినట్టిదే యగును. అద్వైతము మతమే కాదని యొక్కఁడును, అది దుర్మతమని వేఱొక్కఁడు, దానిని స్థాపించినవారికే యద్దానియందు విశ్వాసము లేదని మఱియు నొక్కఁడు, శంకరాచార్యులను సంకరాచార్యుఁడని యింక నొక్కఁడు నాక్షేపించుచు భాషించినచో, వారిని బామరులనుగా మనము తలంపవలయునే కాని, వారినిగాని వారి మతస్థాపకులనుగాని మన మాక్షేపింపరాదు. నోటికివచ్చినట్లు దూషింపరాదు. అట్లు లొనరించిన వారివలెనే వీరును బామరులే కదా యని పెద్దలు తలంపక మానరు. స్వమతాభిమాన పిశాచము పట్టి యూఁచుచుండఁగా నట్టివారు ప్రేలుచుందురనియు, వారికాఱులకు బదులుచెప్పుట పాడిగాదనియు బుద్ధిమంతు లెఱుంగవలయును.మతదూషకునకంటెఁ బామరుఁడు వేఱొకఁ

దుండునని తలంచుటయు నొక పాపమని నిశ్చయింపవల యును. శమాదిషట్కసంపత్తిరహితుఁడు జ్ఞానివేషము వేయ రాదు. ఆతనిప్రవర్తనమే యతనిస్థితిని బయల్పఱచును. ముఖ్య ముగా వ్యాజధర్మముల నాచరించుచు ధనము నార్జించి తమ వారిని బోషించుచు దానిం గప్పిపుచ్చుటకై వేషమునూాల మున నిస్సంగత్వము నభినయించువా రజ్ఞానులలో మేలుబంతు లనుట యేమాత్రము సత్యదూరము కాదు. ఈవిషయము లన్నియు మనము శ్రీరామచరిత్రమును బఠించి యెఱుంగ వలయును. శ్రీరామునియాచారము సకల ధర్మసారోదాహ రణముకదా.

ఈప్రస్తావమున నొక్కవిషయము స్మృతిగోచర మగు చున్నది. శ్రీమద్రామాయణము వైష్ణవులకొఱకే యేర్పడిన దనియు, వైష్ణవు లగువారు పఠించిననే తత్ఫలము నందఁ జాలుదురనియు, నితరుల కయ్యది ఫలము నీయఁజాలదనియుఁ గొందఱు దేవానాంప్రియు లుద్ఘోషింతురు. అక్కటా! ఇంత కంటె నీచోక్తి వేఱుగనుండదు. అదియే వాస్తవమైనయెడల శ్రీరాముఁడు భగవంతుఁడు కాఁడనియే వారంగీకరించిరని మన మెఱుంగవలయును. పక్షపాతము భగవంతునకుఁ గల దనియేకదా వారి భావమై యుండవలయును. వైష్ణవులనఁగా నర్థమేమి? విష్ణుభక్తులనియేకదా. అదికాక యది యొకజాతి యందు రూఢమందురేని యది తుచ్ఛవాదమే. విష్ణుభక్తులే వైష్ణవు లనఁబడుదురందురేని, ఎల్లవారును వైష్ణవులే; ఎల్ల వారును శైవులే; ఎల్లవారును శాక్తులే; ఎల్లరు గాణపత్యులే; అందఱు సౌరులే; అందఱు కాపాలికులే. అన్ని రూపములు

నన్నినామములు గలవాఁడాతఁడు కాఁడేని,కొన్నినామములు కొన్నితొంట్లను నాతనికిం బ్రియములేని, యాతఁడు భగవంతుఁడే కాఁడు.

"అశబ్దమస్పర్శమరూప మవ్యయం
తథా రసం నిత్యమగంధవచ్చ యత్,
అనాద్యనంతం మహతః పరం ధ్రువం
నిచాయ్య తం మృత్యుముఖాత్ప్రముచ్యతే." 3-వల్లి.

"అగ్నిర్యథైకో భువనం ప్రవిష్టో
రూపంరూపం ప్రతిరూపో బభూవ,
ఏక స్తథా సర్వభూతాంతరాత్మా
రూపంరూపం ప్రతిరూపో బహిశ్చ." కఠోపనిషత్తు. ౫-వల్లి.

"ప్రపంచోపశమం శాంతం శివమద్వైతం
చతుర్థం మన్యంతే స ఆత్మా స విజ్ఞేయః." ౭. మాండూ. ౧-ఖండము.

యద్వాచా నభ్యుదితం యేన వాగభ్యుద్యతే,
తదేవ బ్రహ్మత్వం విద్ధి నేదం యదిదముపాసతే."
౪-మంత్రము. కేనోపనిషత్తు.

"య త్తదద్రేశ్యమగ్రాహ్య మగోత్రమవర్ణ
మచక్షుశ్శ్రోత్రం తదపాణిపాదం,
నిత్యం విభుం సర్వగతం సుసూక్ష్మం
తదవ్యయం యద్భూతయోనిం పరిపశ్యంతి ధీరాః."
౬-ముండకోపనిషత్తు.

"సమోఽహం సర్వభూతేషు న మే ద్వేష్యో ఽస్తి న ప్రియః,
యే భజంతితు మాం భక్త్యా మయి తే తేషు చాప్యహమ్." ౨౯

"అపి చేత్సుదురాచారో భజతే మామనన్యభాక్,
సాధురేవ స మంతవ్య స్సమ్యగ్వ్యవసితో హి సః." 30. గీత-౯.

వదంతి తత్తత్త్వవిదస్తత్త్వం యద్జ్ఞానమవ్యయం,
బ్రహ్మేతి పరమాత్మేతి భగవానితి కథ్యతే.'' ౧౨.
శ్రీభాగ. ౧-స్కంధము. ౨-అ.

అను నీశ్రుతిప్రముఖప్రమాణము లన్నియు భగవత్స్వరూపమును దెల్పుచున్నవి. భగవంతునకు నామరూపకల్పనము భక్తునిచ్ఛాధీనము.

"ఉపాసకానాం కార్యార్థం బ్రహ్మణో రూపకల్పనా."

అనునది ప్రసిద్ధమే కదా. కావున భగవంతుఁడు శ్రీరామచంద్రరూపమునను బ్రకృతి సీతారూపమున నవతరించిరని యంగీకరింతురేని, శ్రీరామాయణము భక్తులకందఱకు నుపకరించుననక తప్పదు. వేఱువిధముగా శ్రీరాముని సీతను భావింతురేని భగవదవతారములే కావు కాన, నిది యెవరిదైనఁ గావచ్చును. శ్రీరామాయణ మద్వైతతత్త్వమునే తెలుపునని భావించువారు విశిష్టాద్వైతమునే బోధించునన్నవారి నాక్షేపింపరాదు. ఇతరులుగూడ నిట్లే యని యెఱుంగవలయును. భగవంతు నారాధించునధికార మెల్లరకు నుండఁగా మాకేకాని యితరులకు లేదనువా రెంతమూర్ఖులో తెలుపనక్కఱలేదు. వైష్ణవజాతిచిహ్నము లుండినఁగాని శ్రీరాముని సేవించిన ఫలము కలుగదను తుచ్ఛవాదము కూడఁ బైవిధముగా నింద్యమే కాని ప్రశంసార్హము కాదు. పరాత్పరుఁడు శ్రీరాముఁ డనుపేర నవతరించెనని, యోగమాయయే సీతాదేవిగా నవతరించెనని, వా రిరువుర కవినాభావసంబంధము గలదని (ఎడఁబాయకుండుట), ధర్మరక్షణమే వారికృత్యమని మనము భావింపవలయు. ఏభక్తుఁడు త ముపాసించినను వా

రానందింతురు. వారిచరిత్ర మెల్లరకుఁ బఠనార్హమే. భక్తికల వారల కది యనంత ఫలప్రదము. అది లేనివా రేజాతివా రైనను నిష్ఫలమే యగు ననునదియే యిందలిసారము. ఈ సారము నమ్మినవారలం గూర్చియే యీశ్రీరామావతార తత్త్వము వ్రాయఁబడును గాని వాదదూకనికరము నుద్దేశించి కాదు. ఇఁక శ్రీరామచంద్రచరిత్రమును బఠింతము.

రావణుఁడు మారీచునికడ కరుగుట.

* తరువాత రావణాసురుఁడు రోమహర్షణముగాఁ దోఁబుట్టువు శూర్పణఖ తెల్పినవాక్కుల నాలకించి రాచకార్యములు మంత్రులు తెలుప నాలకించి వారిని వీడ్కొలిపి యంతిపురి కరిగెను. అటఁ డం దేకాంతముగా సీతాపహరణవిషయము నాలోచించి యవమిత్థమ్మని తొలుత నిశ్చయించి యది దృఢపడుటకై తాఁ బూనినకార్యము నెఱవేర్చువిధములలో నేవిధమున నొనరించినదోష మల్పము? ఎందు గుణము మిక్కిలిగా నుండును? అని వాని దోషగుణముల బలాబలములను విమర్శించి చివర కది యీపద్ధతిగా నొనరింపవలయునని మనస్సున స్థిరపఱచుకొని యిఁక నామార్గమునుండి చలింపరాదనుకొని యటనుండి ఘోటకనిలయమున కరిగెను. అవ్వీరుఁడు తనపూనికి భార్య మంత్రులు నెఱింగిన నివారింతురని తలంచి యితరులకు దురూహమగునట్లు లద్దాని దాఁచి యజ్ఞశాలకుం జని సారథిం జూచి వేగ రథము నాయత్తము చేయుమని యాన

* ఇయ్యది శ్రీరామాయణమున నారణ్యకాండమున ముప్పదైదవ సర్గమునఁ గలదు.

తెచ్చెను. ఆతఁడు వేవేగ సమ్మతమగునరదమును సిద్ధముచేసి తెచ్చెను. ధనపతి సోదరుఁడు కావున నారావణుఁడు శ్రీమంతులకుఁ దగినయట్టు లొప్పి కామగతిగలిగి రత్నముల నలంకరింపఁబడి పిశాచవక్త్రములు రత్నభూషితములు నగు ఖరములంగట్టిన యాయరదమును మేఘధ్వనులు గలదాని నెక్కి సాగరప్రాంతమున కరిగెను. దేవమునివైరియగు నా దానవాధిపతి రాజోపచారములు గలిగి కన్నులకుఁ బండువుచేయుచు నిరువదిచేతులు పదిశిరస్సులు గల గొప్పపర్వతమట్లు ప్రకాశించుచు నాయరదమునెక్కి మెఱపులతోఁ గొక్కెరలతోఁ గూడినమేఘమువలెఁ బ్రకాశించెను.

సాగరప్రాంతము పర్వతనికరయుక్తమైయుండఁగాఁ గాంచుచుఁ బోయెను. ఆతీరము వర్ణనాతీతము. సిద్ధచారణగంధర్వాదు లందు విహరింతురు. అచ్చరమిన్న లందందు నెలకొన్నసరస్సుల వినోదింతురు. దేవతలదంపతు లందందు విహారములు సల్పుదురు. అందుఁగల సరోవరములఁ గ్రీడించు రాయంచలు లోనగు జలపక్షులరొదలు వినఁబడుచుండును. ఓషధివిశేషములు ద్రుమవిశేషములు నందుఁ గన్నులపండువు చేయుచుండును. ఉపవనము లనేకము లందుఁ గనఁబడుచుండును. సెలయేళ్లు సాగరమున సంగమించుస్థలము లెన్నియో కనఁబడుచుండును. ఆత్రోవ నరుగునపు డాతనిమేనును శీతలవాతపోతములు సంతోషభరితము గావించెను. ఒక్కచో నొక్కవటవృక్షము మేఘమువలె నుండఁగా నాతఁడు కనుఁగొనియెను. ఋషు లందుండిరి. నూఱుయోజనములపొడవు గలశాఖ లద్దానికిం గలిగి యచ్చెరువుగ నుండెను. అందే

మున్ను గరుత్మంతుఁడు పృథుకాయముగల గజకచ్ఛపముల నాహారించుటకై వ్రాలెను. ఆతని మహాభారమునకుఁ దాళఁ జాలక యాకొమ్మ మహాధ్వనితో విఱిగినది. ఆశాఖక్రిందఁ జంద్రసూర్యులకిరణములను ద్రావువారును, ధూమపానము చేయువారును, నయోనిజులు నగువైఖానసులు వాలఖిల్యులును మాషసంజ్ఞికులు నగుమహర్షులు కూడి తపము సల్పుచుండిరి. గరుడుఁ డామునులయందుఁ గలకరుణచే నామహాశాఖను గజకచ్ఛపములను దీసికొనిపోయి యొక్కకాలిమీఁద నిలిచి వానిందిని యామహాశాఖను నిషాదగ్రామముపై విసరి దాని రూపుమాపి మహామునుల విడిపించి సంతుష్టుఁ డయ్యెను. ఆసంతోషమున బలము రెండింతలు కాఁగా నమృతమును దెచ్చు తలంపుగలవాఁ డయ్యెను. అవ్వల నయోమయగవాక్షములను భేదించి రత్నమయగేహము హతముచేసి యింద్రునింటఁ జక్కఁగా రక్షింపఁబడునమృతమును దెచ్చెను. గరుడునిచే విఱుగఁగొట్టఁబడిన యాకొమ్మ గుఱుతుగల్గి సుభద్ర నామముగల యా మఱ్ఱిచెట్టును రావణుఁడు కాంచెను. ఆ రావణుం డారీతి సముద్రము నవ్వలిగట్టుచేరి యందొకచోట నేకాంతము మనోహరము నగు నడవినడుమ నొకయాశ్రమమును గాంచెను. అందు వల్కలములు కృష్ణాజినము జటలు ధరించి నియతాహారుఁడై యుండు మారీచుం గాంచెను. ఆతనిం జూడఁగా నతఁడు దుర్లభపదార్థములచే నా రాక్షసరాజుం బూజించెను. మిక్కిలి యర్థవంతముగా రాక్షసనాథా! లంకయం దందఱకు క్షేమమే కదా. మరల నొంటిగా వచ్చితివే

ఏల? అని ప్రశ్నముచేయఁగా వాగ్వైఖరి యలరార నా రావణుం డిట్లు బదులుచెప్పెను.

మహామతులారా! ఈభాగమున ననేకవిషయములు విమర్శింపఁదగినవి కలవు. యథామతిఁ బరికింతము.

"తతశ్శూర్పణఖావాక్యం తచ్ఛ్రుత్వా రోమహర్షణం,
సచివానభ్యనుజ్ఞాయ కార్యం బుద్ధ్వా జగామ సః." ౧

అని మూలము. "శూర్పేణ శోణితభాజనేన యజ్ఞాదిసత్క్రియాం నఖయతి దూషయతీతి శూర్పణఖా. నఖ దూషణే." అనునదియే మంచి వ్యుత్పత్తి. "శూర్పాకారాణి నఖాని యస్యాస్సా." అనునది సాధారణముగాఁ జెప్పునట్టి వ్యుత్పత్తి. సత్కార్యభంగ మొనరించుటయే దానిస్వభావము. ఈమహాకార్యమును సాగింప నాశూర్పణఖయే ప్రధానిత్వమును వహించె ననవలయు. కనుకనే సీతాసౌందర్యమును వర్ణించి వర్ణించి రావణునకు గగురుపాటు గలిగించెను. అనఁగా నావాక్యము లాతనిమనస్సు గలంచివైచెనని భావము. ఇపుడా రావణుఁడు కర్మపాశబద్ధుఁడై యాత్మనాశన మొనరించుపని చేయ సిద్ధపడియున్నవాఁడని మన మెఱుంగవలయు.

"ప్రాయస్సమాపన్నవిపత్తికాలే ధియోఽపి పుంసాం మలినా భవంతి."

అనుసూక్తి క్రొత్తది కాదు. ఎంతటి బుద్ధిమంతులైనను గర్మగతుల ననుసరించి తప్పని సరిగా కార్యముల నొనరింతురని శ్రీకృష్ణమూర్తియే గీతలయందుఁ దెలిపెను.

"స్వభావజేన కౌంతేయ నిబద్ధస్స్వేన కర్మణా,
కర్తుం నేచ్ఛసి యన్మోహాత్కరిష్యస్యవశోఽపి తత్." ౬౦-గీత. ౧౮-అ.

విధి యిట్టులుండఁగా నాతఁ డేమిచేయంగలఁడు? రావణుఁ డెపుడు డస్వతంత్రుఁడని మన మెఱుంగఁదగునని యీ క్రింది మూలమే తెలుపుచున్నది. నిపుణముగాఁ బరికింతము.

"తత్కార్యమనుగమ్యాథ యథావదుపలభ్య చ,
దోషాణాం చ గుణానాం చ సంప్రధార్య బలాబలమ్. ౨

ఇతికర్తవ్య మిత్యేవ కృత్వా నిశ్చయమాత్మనః,
స్థిరబుద్ధిస్తతో రమ్యాం యానశాలాం జగామ హ." ౩

అని మూలము. శూర్పణఖ తెలుపకముందే మారీచునికడ కరిగి నిరుత్సాహుఁడై మరలి వచ్చినవాఁడేకదా రావణుఁడు. మరల శూర్పణఖ తెలిపినంతన యెట్లు ముగ్ధుఁ డయ్యెను? కర్మబద్ధము లోకముకదా. అను నీసిద్ధాంతమును

"నహి కశ్చిత్క్షణమపి జాతు తిష్ఠత్యకర్మకృత్,
కార్యతే హ్యవశః కర్మ సర్వః ప్రకృతిజైర్గుణైః." గీ. ౩-౫.

అను నీ గీతావాక్యము తెలుపుచున్నది. దానవాధిపతి విద్వద్వరిష్ఠుఁడుగాని సామాన్యుఁడు కాఁడు. వేదరహస్యము లెఱింగిన ప్రోఢ. కావుననే గుణములను దోషములను దాఁ జేయఁబోవు కార్యమునఁ దర్కించెను. ఆవిమర్శ మేరూపమైనది? పౌరుషసాధ్యమా? లేక చౌర్యసాధ్యమా? అనునట్టిదియే. గుణదోషబలాబలవిమర్శమునందుఁ బరాక్రమమునఁ జేయఁబూన దోషములు మెండని ఖరాదివధవృత్తాంతశ్రవణమున నెఱిఁగెను. ఇఁకఁ బురికొలుపుచున్న కర్మపాశముల వదలించుకొనఁజాలమి చౌర్యమున గుణము లధికములని తలంచెను. ఈకార్యము చౌర్యసాధ్యమే కాని పౌరుషసాధ్యము

కాదని నిశ్చయించెను. ఆవఱకున్న చాంచల్యము మదినుండి తొలంగెను. స్థిరబుద్ధి కుదిరెను. అంతటివిద్వద్వతంసుని లోఁబఱచుకొన్న దేది? కర్మమేకదా. కావుననే "గహనా కర్మణో గతిః" అని భగవంతుఁడు తెలిపెను. "గహనా దుర్విజ్ఞేయా" అని శ్రీశంకరభగవత్పాదులు వ్రాసిరి. దుర్. వి. అను రెండుపసర్గములు చేర్పఁబడినవి. అత్యంతాసాధ్యమని యవి తెలిపెడిని. దుష్కార్యకరణమున నతనికి బుద్ధి స్థిరతం గాంచెనని భావము. ఇంక నొకక్షణమైన నిలువఁ జాలఁడు. మంత్రులను పొగనంపెను. తానే యశ్వశాల కరిగెను. ఈవిషయమును జక్కఁగాఁ బరిశీలింపఁగా హరిహరబ్రహ్మాదులుకూడఁ గర్మగతుల మీఱఁ జాలరనియుఁ బ్రపంచమంతయుఁ గర్మాధీనమనియుఁ దేలెడిని. తన్నుమించినశూరుల ఖరదూషణాదుల నొక్క ముహూర్తమాత్రమున గీటడంచినప్రోఢ రామభద్రుఁడని యెఱింగియు మారీచుఁడు స్వానుభవములని యెఱింగించినమాటల నాలకించియు నకార్యకరణమునకు రావణుఁడు పూనుట నాలోచించితిమేని కర్మాధీనమే జగత్సంతతి యని తేలక మానదు. ఇట్టులుండఁగా మధ్యవైష్ణవులు కొందఱు

"సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ,
అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మా శుచః."

౬౬-గీత. అధ్యా-౧౮.

అను శ్రీకృష్ణోక్తి నుదాహరించి కర్మములను వదలి గురువును సేవించినఁగాని సంసారముక్తికాదని పామరు లగుశిష్యులకు బోధింతురు. కాని

"ఉత్సీదేయురిమే లోకా న కుర్యాం కర్మ చేదహం,
సంకరస్య చ కర్తా స్యా ముపహన్యామిమాః ప్రజాః. ౨౪
సక్తాః కర్మణ్యవిద్వాంసో యథా కుర్వంతి భారత,
కుర్యాద్విద్వాం స్తథాసక్త శ్చికీర్షు ర్లోకసంగ్రహమ్." భ-గీ. 3-అ.

అను నీవాక్యములు భగవంతునివే యని యెఱుంగరు. ఈ రెండువిషయములం బరికింపఁగా భగవంతుని తాత్పర్యమే మని బుద్ధిమంతులకుం దెలియకపోదు. శ్రీరామచంద్రుఁడు కర్మబద్ధుఁడై నట్లు నటించుటయే కర్మము త్యాజ్యము కాఁదగనిదని తెలియఁజేయుచుండలేదా. కర్మబద్ధుఁడు కానివాఁడొక్కఁ-భగవంతుఁడే యని మనమెఱింగిన నీయుపదేశములు స్వార్థపరులపలుకులని తోఁపకపోదు. కావున రావణునంతటి పండితునిగూడ నిట్టిదుష్కార్య మొనరింపఁ బురికొలిపినది వాని కర్మమనియే మనము నిశ్చయింపవలయును.

"మిథ్యైష వ్యవసాయ స్తే ప్రకృతిస్త్వాం నియోక్ష్యతి."

అను భగవద్వాక్య మెక్కాలమున వ్యర్థము కాదనియు నమ్మి తరించుసుపాయ మెట్టిదని యూహింపవలయును.

"యానశాలాం తతో గత్వా ప్రచ్ఛన్నో రాక్షసాధిపః,
సూతం సంచోదయామాస రథస్సంయోజ్యతామితి." ౪

అని మూలము. "ప్రచ్ఛన్నః.ప్రకాశశ్చేద్వృద్ధా మందోదర్యాదయశ్చ వారయిష్యంతీతి భావః. యద్వా పౌరుషం విహాయ చౌర్యమార్గాశ్రయణం లజ్జావహమితి ప్రచ్ఛన్నమార్గాశ్రయణమ్"అని గోవిందరాజులు వ్రాసిరి. "ప్రకాశం చేద్వృద్ధావారయిష్యంతీ త్యభిప్రాయః."అని మహేశ్వరతీర్థులు.రావణుఁడు లంకావాసుల కెవ్వరికిని దెలియకయుండ నీకార్య మొనరింపఁ

బూనెననియు, నెఱింగించిన నెల్లరు వలదందురనియు, నీభావమును బ్రచ్ఛన్నశబ్దము తేటపఱచుచున్నది. సకలవిధములఁ దోడ్పడువారలకుంగూడఁ దెలుపక దుష్కార్యమని తెలిసియుఁ జేయసాహసించునట్లు చేసిన దెవరు? ఆతనికర్మమే. వేఱొక కారణమును దేనిని జెప్ప వలనుపడదు.అతనికి నాయువు సమీపించుచున్నది. శ్రీరామునిచే మృతి గలుగవలయునన్న విధి మార్పరానిది. ప్రకృతిసంకల్ప మమోఘము. త్వరగా రమ్ము. నీదేహవిముక్తికై యిందుఁ గాచియున్నానని మహాప్రకృతి తలంచుచున్నది. ఇఁక వాఁడు స్వతంత్రుఁ డగుటయెట్లు? భగవదిచ్ఛను మార్పఁదలంచువాఁడును గలఁడా? అది శక్యమా? ఈభాగముకూడఁ గర్మసిద్ధాంతమునే తెలుపుచున్నది కదా! లంకానగరమునఁ గలవారలందఱు దుష్కార్యమునకు రావణునిం బురికొలుపువారు కారనియు' నిట్టికార్యము లొనరింపరాదనువారలే యనియు మన మెఱుంగవలయు. "రాజానుమతో ధర్మః"అన్న న్యాయము ననుసరించి రాజుంగూడి యుద్ధము చేయఁబోవువారలనియు నెఱుంగందగు. ఏల యాతని వదలిపెట్టఁ గూడదందురేని యుద్ధమరణము గలుగవలయునన్న వారికర్మగతిని దప్పించుకొన శక్యముకాదు. కావునఁ దుద కందుల కంగీకరించి రనుటయే యిందు సారమని మనము గ్రహింపందగు.

"పిశాచవదనైర్యుక్తం ఖరైః కాంచనభూషణైః." ౬

అని మూలము. ఖరము లనఁగా నశ్వతరములని భావము. కంచరగాడిదలని చెప్పఁబడునవి. ఖరములఁ బూన్చినరథము ఖరవాహనము రాజులకు రాజపత్నులకు నర్హమే యగును.

"త్రస్తస్సమస్తజనహాసకరః కరేణో
స్తావత్ఖరః ప్రఖరముల్లలయాంచకార,
యావచ్ఛలాసనవిలోలనితంబబింబ
విస్రస్తవస్త్రమవరోధవధూః పపాత" ౭. మాఘకావ్యము, ౫-సర్గము.

అని మాఘకవి చెప్పెను. అనర్హమగువాహనమున శ్రీకృష్ణుని యంతఃపురకాంతలు కూరుచుందురా? "ఖరః అశ్వతరః" అని శబ్దకల్పద్రుమము. ఈయశ్వతరము బ్రాహ్మణులకు ననర్హమని యెఱుంగవలయు.

"ఉష్ట్రయానం సమారుహ్య ఖరయానంతు కామతః,
స్నాత్వాతు విప్రో దిగ్వాసాః ప్రాణాయామేన శుద్ధ్యతి." ౨౦౧.
మను. ౧౧-అధ్యా.

అను నీస్మృతియు బోధించుచున్నది. కావున బ్రాహ్మణులకుఁ దప్పఁ దక్కినవారలకు రాసభవాహనము యోగ్యమే యని మన మెఱుంగవలయు. అశ్వతరమునకుఁ గంచరగాడిదె యనుట వాడుక. దానింబట్టి మన మయోగ్యవాహన మనరాదు. ఈ కాండమునందే ముప్పదొకఁడవసర్గమునందు

"అథైవముక్త్వా ప్రయయౌ ఖరయుక్తేన రావణః,
రథేనాదిత్యవర్ణేన దిశస్సర్వాః ప్రకాశయన్." ౩౮

అని చెప్పఁబడినది. అందు వ్యాఖ్యానమున ఖరలక్షణము లశ్వశాస్త్రమునం దున్నరీతి వ్రాయఁబడినది.

"అశ్వపృగ్ఖ్యస్సముత్పన్నా స్తస్మా దశ్వతరాః ఖరాః,
ఖరరూక్షస్వరా స్తీక్ష్ణాః ఖరశీలాః ఖరాంఘ్రయః."

అని. "అశ్వతరః. తసురశ్వః. అశ్వాయాం గర్దభేన జాతః పశువిశేషః ఇతి స్మృతిః. హాయానశ్వతరానుష్ట్రాన్ తథైవ సురభే

స్మృతాః. ఇతి రామాయణే.” అని శబ్దకల్పద్రుమము. తఱచుగా రాక్షసుల కిట్టివే వాహనములుగా నుండునట్లు పురాణాదులయందును గనంబడుచున్నది.

“అశ్వారోహా గజారోహా గర్దభారోహిణః పరే. ౧౫
ఉష్ట్రారోహాః వృకారోహాః శ్వానకారోహిణ స్తథా,
కాకాధిరోహిణో గృధ్రారోహాః కంకాధిరోహిణః, ౧౬
వ్యాఘ్రాదిరోహాశ్చ పరే తథా సింహాధిరోహిణః,
శరభారోహిణశ్చాన్యే భేరుండారోహిణః పరే. ౧౭
సూకరారోహిణో వ్యాళారూఢాః ప్రేతాధిరోహిణః,
ఏవం నానావిధైర్వాహా వాహిభిర్దలితాం ప్రతి.” ౧౮

ఇట్టి వెన్నియో తావులం గనంబడును. గృధ్రము కాకము కూడ వాహనములా యని కొందఱాక్షేపించిరి. గరుత్మంతుం డేల యోగ్యవాహనము విష్ణువున కయ్యెనో యట్లే యితరులకు నని మన మూహించిన యీశంకలు కలుగంబోవు.

“దేవదానవసంఘైశ్చ చరితం త్వమృతాశిభిః”. ౧౬

అని మూలము. “అమృతాశిభిః దేవదానవసంఘైశ్చ చరితమ్” అని యన్వయక్రమము. “అమృతమశ్నంతీత్యమృతాశినస్తైః దేవదానవసంఘైః.”అనుచో నమృతపానము దేవతలకు దానవులకుం గూడఁగలదని యేర్పడుచున్నది. దానవు లమృతపానము చేసిరనుట యసంగతమే యగు. కాన నిందుఁ గల “అమృతాశిభిః.”అనువిశేషణము దేవతలకే చెల్లుననవలయు. “దేవదానవసంఘైః.” అను నీ సమాసమునందు నేకదేశమునందే దాని నన్వయించుట ప్రాయికముగాఁ జెల్లదు.

“నలోపస్సుప్స్వరసంజ్ఞాతుగ్విధిషు కృతి.” అని సూత్రము.

"సుబ్విధా స్వరవిధా సంజ్ఞావిధా కృతి తుగ్విధాచ న లోపః."

అని వృత్తి. కృతియనునవి సమాసమధ్యగతతుక్పదమునం దెట్లన్వయించెనో యిందు నట్లే యనవలయు. వ్యాకరణశాస్త్రము నందే యిట్టియుదాహరణము కనఁబడఁగా నిఁక నేల యిందు సందేహింపవలయును? అమృతాంధసులు దేవతలనుట సుప్రసిద్ధము. కొందఱు అమృతమనఁగా క్షీరములని నానార్థము కలదు గాన నమృతముఁ ద్రావినదేవతలు పాలుత్రాగినదానవులని యర్థము చెప్పవలయు నందురు. అది సమంజసము కాదు. పాలు దేవతలు త్రాగరని యెందైన నిషేధింపఁబడినయెడల నది యించుక సరిగా నుండునేమో కాని యది కానరాదు గాన నిదియు సుసంగతము కాదనవలయు. ఇచ్చోఁ బాంధ్రీకరణములను గాంచి యానందింతము.

"అజైర్వైఖానసైర్మాషైర్వాలఖిల్యై ర్మరీచిపైః,
అత్యంతనియతాహారై శ్శోభితం పరమర్షిభిః,
జితకామైశ్చ సిద్ధైశ్చ చారణై రుపశోభితమ్."

అను నీమూలమునకు

తే. "అజుల వైఖానసులచేత • ననఘమాష
వంశజులచే మరీచిప • వాలఖిల్య
గణముచేతను సిద్ధచా•రణులచేతఁ
జెలఁగు వేలాప్రదేశంబుఁ • జేరఁ జనియె." ౧౫౧౫

అని వాసుదాసుగారు వ్రాసిరి. పిదపఁ గలమూలముఁ గనుఁడు.

"దివ్యాభరణమాల్యాభిర్దివ్యరూపాభిరావృతమ్,
క్రీడారతివిధిజ్ఞాభి రప్సరోభిస్సహస్రశః. ౧౬

సేవితం దేవపత్నీభిశ్శ్రీమతీభిశ్శ్రియావృతం,
దేవదానవసంఘైశ్చ చరితం త్వమృతాశిభిః. ౧౭
హంసక్రౌంచప్లవాకీర్ణం సారసైస్సంప్రణాదితం,
వైదూర్యప్రస్తరం రమ్యం స్నిగ్ధసాగరతేజసా. ౧౮
పాండరాణి విశాలాని దివ్యమాల్యయుతాని చ,
తూర్యగీతాభిజుష్టాని విమానాని సమంతతః. ౧౯
తపసాజితలోకానాం కామగాన్యభిసంపతన్,
గంధర్వాప్సరసశ్చైవ దదర్శ ధనదానుజః. ౨౦
నిర్యాసరసమూలానాం చందనానాం సహస్రశః,
వనాని పశ్యన్ సౌమ్యాని ఘ్రాణతృప్తికరాణిచ." ౨౧

ఈమూలమునకు ఆంధ్రవాల్మీకిరామాయణమునందు

సీ. "ఆటలఁబాటలఁ ♦ బాటనవేలుపుఁ
బాటలాధరలెల్ల ♦ నీటుమెఱయ
నంచలుఁ గ్రౌంచులు ♦ నంచితముగ స్వర
సంచయంబులఁ జేవుల్ ♦ నించుచుండ
హారసంభారముల్ ♦ హారివిశాలముల్
నీహారతుల్యముల్ ♦ నిర్మలములు
వరమనోహరగీత♦వాదిత్రసంజుష్ట
దేవయానంబులు ♦ తేజరిల్ల

తే. నచ్చరలను గంధర్వవి♦యచ్చరులను
నిజతపోబలజితలోక ♦ నిచయఘనుల
మఱియుఁ నిర్యాసమూల ♦ మహితచంద
నాగరుధరారుహంబుల ♦ నందమగుచు." ౫౫౬

అను నీపద్యమొండు కనుపట్టెడు. ఆర్యులారా! ఆమూలము

లను నీపద్యముం బరిశీలింపుఁడు. సంబంధ మెంతమాత్రము కలదో పరికింపుఁడు. హెచ్చుగ విమర్శింపను. మూలమునుండి యెంత గ్రహింపఁబడునో యది గ్రంథకర్తల యిచ్ఛననుసరించి యేయుండును. ఏల యీభాగము వదలితిరని ప్రశ్నింపరాదు. ఇపుడేల దీని నిటఁ బొందుపఱచితి రందురేమో పక్షపాతము గలవిమర్శకు లిద్దానిం గాంచిర్థయిన మూలార్థమెల్ల నిందుఁ గల దని పొగడుచు నారామాయణము నాక్షేపింపకుందురుగాక యని వారికిం దెలుపుటకే యిట దీని వ్రాసితి. గ్రంథకర్తల కిద్దానికి సంబంధము లేదు. ఈభాగమునకు నా వ్రాసినపద్యములఁ జిత్తగింపుఁడు. "అజై ర్వైఖానసైః." అను మూలము నుండి యివియని గ్రహింపఁదగు.

సీ. "మఱి యయోనిజులయి • మహితులౌ వైఖాన
సులు మానగోత్రభవులయి సూర్య
చంద్రుల కాంతులై • సతతమాహారంబు
గల వాలఖిల్యులు • గడు నియతము
గాఁ దగునాహార • కలితులౌ పరమర్షు
లలరుచుండిరి; కామములను గెల్చి
నట్టిసిద్ధులు చారణాదులు శోభిల్లి
రమలదివ్యాభరణాభిరామ
తే. లగుచు దివ్యాకృతులనొప్పి • సొగసుఁగులుకు
నట్టి క్రీడారతులనెల్ల • నాత్మలనెఱిఁ
గిన సురాంగన లెందఱో • తనరుచుండి
రమల నతులొప్పుచుండి రయ్యబ్ధిదరిని. 908

క. సిరులలరారఁగ నంబుధి, దరియది శోభిల్లుచుండెఁ • దగినవిధమునన్
సురలమృతాస్వాదనమునఁ, బరఁగియటన్ సంతతంబు • భాసిలి దితిజుల్.

సీ. దేవకలును క్రీడఁ • దేలుచునుండఁగ
జలకుక్కుటములు క్రౌంచములు హంస
లందుఁ క్రీడింపఁగ • నట్టె సారసవిహం
గములు కూయఁగ సొంపు • లమరఁ జేలఁగె;
వైదూర్యరత్నముల్ • భాసిల్లనందమై
సాగరకాంతి నెసంగి మించి
యుండె; నంతట రావణుండు పాండరములు
నాయతంబులును దివ్యములు నగుచు
మాల్యయుక్తంబులై • మఱియుఁ దూర్యధ్వనుల్
సంగీతసాధునిస్వనము లొప్ప

తే. నందముగఁ జూడఁగాఁ దగి • నట్టిదగుచుఁ
గామగమనంబులై తపోఘనబలమున
దివ్యలోకంబు సాధింపఁ • దేజరిల్లు
పురుషులెక్కువిమానముల్ • పొదలుచుండ. 910

క. కనియెన్ గంధర్వగణం
బును నప్సరసలను మఱియుఁ • బోలుపారెడు వ
స్తునికరమును దశవదనుఁడు
కనియెన్ సంద్రంబుదరిని • గడురమ్యముగన్. 911

సీ. చారునిర్యాసరసంబుతోఁ గూడు మూ
లములను నోషధులను, మనోజ్ఞ
ములు ఘ్రాణతృప్తిదము లగువాసనలను
జల్లుచుఁ జందనత్వారుహమ్ము
లలరార నొప్పు వనాళి........" ఆంధ్ర శ్రీమద్రామాయణము.

పాఠకమహాశయులు లింపేని మూలార్థమును బోధించునో యద్దాని నిశ్చయింపఁ గలరు. పురికొల్పఁబడి విమర్శింపఁ బూనినవారలకుఁ గనఁబడునవి సత్యదూరము లగువిషయములే యని యుంప తెలుంగుదురు. ఇఁకఁ గథావిషయమును విమర్శింపఁ బూనుచాము.

"తత్రాపశ్యత్స మేఘాభం న్యగ్రోధమృషిభిర్వృతమ్. ౨౭
సమంతాద్యస్య తాశ్శాఖా శ్శతయోజన మాయతాః,
యస్య హస్తిన మాదాయ మహాకాయం చ కచ్ఛపమ్. ౨౮
భక్షార్థం గరుడశ్శాఖా మాజగామ మహాబలః,
తస్య తాం సహసా శాఖాం భారేణ పతగోత్తమః. ౨౯
సుపర్ణః పర్ణబహుళాం బభంజ చ మహాబలః,
తత్ర వైఖానసా మాషా వాలఖిల్యా మరీచిపాః. ౩౦
అజా బభూవు ర్ధూమ్రాశ్చ సంగత్యాః పరమర్షయః,
తేషాం దయార్థం గరుడ స్తాం శాఖాం శతయోజనామ్. ౩౧
జగామాదాయ వేగేన తౌ చోభౌ గజకచ్ఛపౌ,
ఏకపాదేన ధర్మాత్మా భక్షయిత్వా తదామిషమ్. ౩౨
నిషాదవిషయం హత్వా శాఖయా పతగోత్తమః,
ప్రహర్ష మతులం లేభే మోక్షయిత్వా మహామునీన్. ౩౩

... ...

తం మహర్షిగణైర్జుష్టం సుపర్ణకృతలక్షణం,
నామ్నా సుభద్రం న్యగ్రోధం దదర్శ ధనదానుజః." ౩౬

అని మూలము. ఈభాగ మనేకసంశయము గలుగఁజేయఁ జాలినదే. సముద్రతీరవర్ణన మిందుఁ గలదు. ఈసర్గముననే పదునాల్గవశ్లోకమునందే అజవైఖానసులు మాషవాలఖిల్యులు

పేర్కొనఁబడిరి. వారెల్లరు సముద్రతీరమునఁ గలవనముల నున్నవారనియే కదా యర్థము. రావణుఁడు పోవుచున్నది దక్షిణసముద్రతీరముననే యనవలయును. ఆగమనము కొంత తూర్పుసంద్రముదరిని గావచ్చును. అందేకదా మారీచుఁడు తపస్సు చేయునాశ్రమము కలదు. ప్రాగ్దక్షిణసముద్రాంతరమైనఁ గావలయు. సముద్రతీరమునం దడవులుండుటయు నందు మృగపక్షు లుండుటయు నందు విశేషించి మడుఁగులుండు టయు నందుఁ గమలము లుండుటయు స్వాభావవిరుద్ధము కాదు. దేవతలు విమానములపై సంచరించుటయుఁ బ్రసిద్ధమే. మహర్షులరణ్యములయందే యుందురనుటయు నిర్వివాదము. వాలఖిల్యు లనుమును లఱువదివేలసంఖ్య గలవారలనియు నంగుష్ఠమాత్రశరీరులనియు విందుము కదా. వారెల్ల రొక్క చోట నుండువారనియుఁ బెద్దలందురు. ఈసర్గమున వాల ఖిల్యులు వనముల నున్నయట్లు పేర్కొనఁబడినది. ఇతరమును లతో వారు నడవులఁ దపోనిష్ఠ నున్నయట్లు తెలుపఁబడినది. అది యసంగత మనరాదు. సాగరతీరమునఁ జనుచున్న రావణుఁ డొకమఱ్ఱిచెట్టును గాంచెను. అందొక్క మహాశాఖ విఱిగి నట్టిగురుతు కనఁబడుచుండెను. దానికొమ్మలు శతయోజన ములు వ్యాపించినవి. అనుభాగము పఠింపఁగనే కొందఱు విచిత్రమే యిది యనకమానరు. శతశబ్దము విస్తృతిబోధక మని గ్రహించిన నచ్చెరువున కవకాశమే కలుగదు. కోటి యోజనములయెత్తుగలది హిమాలయమని యుండుతావుల నిట్లే గ్రహింపవలయును. పంచాస్యము సింహమనఁగా నైదు మోములు గలదికాదని వెడలుపైన మోముగలదని యెట్లు

గ్రహింతుమో యట్లే యిట్టితావులయందును గ్రహించిన నే బాధలును గలుగవుకదా. ఆ మఱ్ఱిచెట్టునందు విఱిగియున్న గుఱుతు కనఁబడియెనని యున్నది. ఆకొమ్మ నాశ్రయించియే పూర్వము వాలఖిల్యులు తపస్సొనరించుచుండిరని చెప్పఁబడినది. ఇదియే సందియమును గల్గించుభాగము. ఈవిషయము మహాభారతమున విస్తరించి చెప్పఁబడినది. దానిం బరిశీలింతము.

"సాగరాంబుపరిక్షిప్తాన్ భ్రాజమానాన్ సహద్రుమాన్,
తమువాచ ఖగశ్రేష్ఠం తత్ర రౌహిణపాదపః. ౪౨
అతిప్రవృద్ధస్సుమహాన్ నాపతంతం మనోజవం,
య్యైషా మమ మహాశాఖా శతయోజన మాయతా. ౪౩
ఏతామాస్థాయ శాఖాం త్వం ఖాదేమౌ గజకచ్ఛపౌ."
ఆదిపర్వము, ౨౯-అధ్యా.

"స గత్వా పర్వతశ్రేష్ఠం గంధమాదనమంజసా. ౯
దదర్శ కశ్యపం తత్ర పితరం తపసి స్థితం,
దదర్శ తం పితా చాపి దివ్యరూపం విహంగమమ్. ౧౦

... ...

తతః ప్రసాదయామాస కశ్యపః పుత్రకారణాత్. ౧౬
వాలఖిల్యాన్ మహాభాగాం స్తపసా హతకల్మషాన్,
కశ్యపః:—ప్రజాహితార్థ మారంభో గరుడస్య తపోధనాః. ౧౭
చికీర్షతి మహత్కర్మ తదనుజ్ఞాతుమర్హథ,
ఏవముక్త్వా భగవతా మునయస్తే సమభ్యయుః. ౧౮
ముక్త్వా శాఖాం గిరిం పుణ్యం హిమవంతం తపోర్థినః,
తత స్తేవ్యపయాతేషు పితరం వినతాసుతః." ౧౯
ఆదిపర్వము, 3౦-అధ్యాయము.

ఈభాగముంబట్టి పరిశీలింపఁగా సముద్రతీరమున మఱ్ఱిచెట్టుండుట స్పష్టము. వాలఖిల్యమహర్షులు దాని కొమ్మయందు వ్రేలాడుచునుండఁగా గరుత్మంతుఁడు దానిపైఁ బాదము లుంచినంతనే యవి విఱిగెను. దాని నోటఁగఱచుకొని గంధమాదన పర్వతమునఁ దపోనిష్ఠనుండు తండ్రికడ కతఁ డరిగెను. కశ్యప ముని యావిధ మెఱింగి వాలఖిల్యులం బ్రార్థించి శాంతకోపులఁగా నొనరింప వారు హిమాలయమునందుఁ దపస్సొనరింపఁ బోయిరి. రావణాసురుఁడు మారీచునికడకుఁ బోవుచుండఁగా సాగరప్రాంతారణ్యముల వాలఖిల్యాదిమహర్షులు తపోనిష్ఠనుండఁగాఁ గాంచెనని రామాయణమునఁ గనంబడియెడి. హిమాలయమునఁ దపస్సొనరింపఁ బోయినవా రీచోటి కెట్లు వచ్చిరని కొందఱు ప్రశ్నింతురు. ఈప్రశ్నము యుక్తియుక్తముకాదని తోఁచెడిని. యుగాంతరములయందుఁగూడ నున్న తావు మార్పక మునులుండుట కయ్యది తండ్రి తాతలు సమార్జించిన కాణాచియా. కాదుకాదా. కావునఁ గాలాంతరముననే యవి కాని మార్పునొందక యట్లేయుండునని తలంచుటయు నొకపొరపాటే యనవచ్చును. భారతమునఁ జెప్పఁబడిన వటవృక్షము రోహిణనామకము. రామాయణమునఁ జెప్పఁబడినది సుభద్రనామకము. ఇట్లుండఁగా నదియే యిది యని యెట్లు చెప్పవచ్చును? అను ప్రశ్నము కలదు. మానవులకే నామాంతరము లనేకము లుండఁగా వృక్షములకేల యుండ రాదు. అని సమాధానము చెప్పవచ్చును. పురాణాంతరముల యందు రోహిణమను మఱ్ఱిచెట్టు హిమాలయప్రాంతమునఁ గలదనియు గరుత్మంతునిచరిత్రమున దాని ప్రస్తావమే కల

దనియుఁ గనంబడిన నేమి సమాధానమని ప్రశ్నింపవచ్చును. ప్రాయికముగా నతిశయోక్త్యలంకారముల కుదాహరణము లెల్లతావులఁ గనంబడును గదా. దానిచే సీరామాయణకథాతత్త్వమున కపకారమేదియుఁ గల్గదనుకొనుచో నే శంకలును గలుగవు.

"కచ్చిత్సుకుశలంరాజన్ లంకాయాం రాక్షసేశ్వర,
కేనార్థేన పునస్త్వం వై తూర్ణమేవ మిహాగతః." ౪౧

అనునిది మారీచవాక్యము. రావణుని గాంచినంతనే యేదో మహావిపత్తు కలిగియుండునని యతఁడు భావించెను. పూర్వము నా హితోపదేశమున శ్రీరామునితో విరోధింపఁ బూనక మరలిపోయెను గదా. మరల నీతఁడేల వచ్చెను? అని యనుమానించి లంకయం దెల్లరకుం గుశలమా యని ప్రశ్నించెను. మరల నింతలోనే యేల వచ్చితివయ్యా యనియు నడిగెను. శ్రీరామవిరోధమున నీతఁడు రాక్షసనాశము గలుగుటకు హేతుభూతుఁ డగునని యే మారీచునివిశ్వాసమని మన మెఱుంగవలయును. శ్రీరామమహత్త్వమును మారీచుఁడు స్వానుభవముననే యెఱుంగుననుట నిర్వివాదము. దీనిచే భగవత్తత్త్వమును శ్రీరామునిచరిత్రము వెల్లడించెనని యేర్పడియెడి. సహజవిరోధి యగుమారీచుఁడు హితము నుపదేశించుటయే యిందులకు నిదర్శనము.

"సమోఽహం సర్వభూతేషు న మే ద్వేష్యోఽస్తి కశ్చన,
యే భజంతి తు మాం భక్త్యా మయి తే తేషు చాప్యహమ్."

అను గీతావాక్యమే యీవిషయమును దెల్పుచున్నది. అట్టి మారీచుఁ డేల యపకారమును శ్రీరామునకుఁ జేసెనని

ప్రశ్నింపరాదు. కర్మసిద్ధాంత మద్దానికి సమాధానముఁ గల్పించును. భగవత్తత్త్వము నెల్లరకుఁ బ్రేమమును గల్పించు నను సిద్ధాంతమునే మన మెఱుంగవలయును. ఇఁకఁ దరువాతి శ్రీరామచరిత్రము నరయుదము.

రావణుఁడు మారీచుని సీతాపహరణమునకై సాయముచేయ వేఁడుట.

* వత్సా! మారీచా! నామాటలను శ్రద్ధగ నాలకింపుము. అత్యంతతార్తుఁడనై వచ్చితిని. నీవే యిపుడు నాకు రక్షకుఁడవైతివి. ఖరాదులందఱు జనస్థానమునఁ గాఁపురముండి ధర్మచారు లగుమునుల బాధించుచుండుట నాయాజ్ఞచేతనే యని నీ వెఱుంగుదువు కదా. వారు పదునాల్గువేలనియు ఖరు ననుసరించియుందురనియు నీకుఁ దెలిసినదియే. వారెల్ల రాముతో యుద్ధముచేయఁబోవ నారాముఁ డొక కఠినవాక్యము నేని వచింపక ధనుర్విద్యానైపుణ్యమున నొక్కఁడే వారినెల్ల ద్రుంచెఁ జేసెను. దండకారణ్యవాసుల నిపు డారాముఁడు నిర్భయులను గావించెను. తండ్రి రాజ్యమునుండి పాఱఁ దోలఁగా భార్యం గూడి వచ్చిన క్షత్రియవంశపాంసనుఁ డగు నారాముఁడు మృతి చేరువకు రాఁగా నాపక్షమున నుండు వారల రూపుమాపెను. ఆతనివృత్తి దుష్టము. హృదయము కఠినము.ఆతఁడు మహాక్రూరుఁడు, లుబ్ధుఁడు, విషయలోలుఁడు నగు. అధర్మాచరణపరాయణుఁడు. ప్రాణిహింసయం దాతనికిఁ బ్రీతి మెండు. వైరము లేకున్నను ధర్మమునుగూడ లెక్కింపక తనబలమునే నమ్మి యడవిని నాసోదరి ముక్కును జెవులను

* ఇది ముప్పదాఱవసర్గమునఁ గలదు.

ప్రశ్నింపరాదు. కర్మసిద్ధాంత మర్ధానికి సమాధానముఁ గల్పించును. భగవత్తత్త్వము నెల్లరకుఁ బ్రేమమును గల్పించునను సిద్ధాంతమునే మన మెఱుఁగవలయును. ఇఁకఁ దరువాతి శ్రీరామచరిత్రము నరయుదము.

రావణుఁడు మారీచుని సీతాపహరణమునకై సాయముచేయ వేఁడుట.

* వత్సా! మారీచా! నామాటలను శ్రద్ధగ నాలకింపుము. అత్యంతార్తుఁడనై వచ్చితిని. నీవే యిప్పుడు నాకు రక్షకుఁడవైతివి. ఖరాదులందఱు జనస్థానమునఁ గాఁపురముండి ధర్మచారు లగుమునుల బాధించుచుండుట నాయాజ్ఞచేతనే యని నీ వెఱుఁగుదువు కదా. వారు పదునాల్గువేలనియు ఖరుననుసరించియుందురనియు నీకుఁ దెలిసినదియే. వారెల్ల రామునితో యుద్ధముచేయఁబోవ నారాముఁ డొక కఠినవాక్యము నేని వచింపక ధనుర్విద్యానైపుణ్యమున నొక్కఁడే వారినెల్ల మ్రందఁ జేసెను. దండకారణ్యవాసుల నిపు డారాముఁడు నిర్భయులను గావించెను. తండ్రి రాజ్యమునుండి పాఱఁ దోలఁగా భార్యం గూడి వచ్చిన క్షత్రియవంశపాంసనుఁ డగు నారాముఁడు మృతి చేరువకు రాఁగా నాపక్షమున నుండు వారల రూపుమాపెను. ఆతనివృత్తి దుష్టము. హృదయము కఠినము.ఆతఁడు మహాక్రూరుఁడు, లుబ్ధుఁడు, విషయలోలుఁడు నగు. అధర్మాచరణపరాయణుఁడు. ప్రాణిహింసయం దాతనికిఁ బ్రీతి మెండు. వైరము లేకున్నను ధర్మమునుగూడ లెక్కింపక తనబలమునే నమ్మి యడవిని నాసోదరి ముక్కును జెవులను

* ఇది ముప్పదాఱవసర్గమునఁ గలదు.

ఖండించెను. విరూపనుగాఁ గావించెను. అట్టి యాక్రూరుని గృహిణి నచ్చరంబోలు నందగత్తెను సీతను జనస్థానమునుండి విక్రమించి తేవలయుననియే యున్నవాఁడను. ఆపనికి నీవు తోడుపడవలయు. నీవు నాతమ్ములు తోడుగనుండఁగా రణరంగమున దేవతలంగూడ లెక్కపెట్టనుగాదే. కాన నీ విపుడు తోడుపడుము. సమర్థుఁడవని నే నెఱుఁగుదును. వీర్యదర్పయుద్ధముల నీకు సరిపోల్పఁ దగువాఁ డెవ్వఁడు గలఁడు? సర్వోపాయములు నీహస్తగతములు. మాయాసర్వస్వవేత్తవు. ఇందులకే నీకడ కేతెంచితిని. నీవు తోడుచూపఁ దగువిధ మెఱిఁగించెదను. ఆలకింపుము.

వెండిచుక్కలు సొగసుగాఁ గనంబడ నొకబంగారుజింకవలె నగపడవలయు. ఆరూపమున నీవా శ్రీరామునాశ్రమమునకు నరిగి జానకియెదుట విహరింపుము. బంగారుజింకగనున్న నిన్ను నాసీత చూచినంతన దీనిని బట్టియిమ్మని శ్రీరాముని లక్ష్మణుని నడుగును. వా రుభయులు నాయాశ్రమమునుండి దానిం బట్టఁబోవఁగనే యెవ్వరులేని యా యాశ్రమమునుండి యేయంతరాయము లేక చంద్రప్రభను రాహువు గ్రహించునట్లు సీత నపహరించెదను. అంత రాముఁడు భార్యావిరహమునఁ బరితపించి కృశించిపోవును. ఆవల నతఁడు యుద్ధమునకు వచ్చినను నిస్సంశయముగా నాతనిం గొట్టుదు. అను నీ మాటలు విన్నయంతనే మహాబలుఁడైనను మారీచుఁడు నోరెండఁగా వడఁకెను. పెదవులెండఁగా నాఁకుకొనుచు నిలింపుఁడై శవమువలెఁ గనంబడుచు నార్తుఁడై రావణుని జూచెను. ముందే రామునిపరాక్రమము నాతనికిఁ జెప్పియున్నాఁడు కావున రామునిమాట మరలఁ జెవిఁబడఁగాఁ

ద త్తఱంపడుచు నంజలి గీలించి రావణుం గాంచుచు నాతనికిఁ దనకును హితము కల్గించునట్లు మాటలాడఁ బూనెను.

మహాశయులారా! ఈభాగమున విశేషాంశములు గలవు. వానిం దెలిసికొందము. రావణుఁడు తన జీవితమెఱింగిన ప్రౌఢయే కాని కేవలమూర్ఖుఁడు కాఁడని మహేశ్వర తీర్థులనువ్యాఖ్యానకర్త భావము. అవివేకుఁడని గోవిందరాజుల భావము. ఉత్తరరామాయణమున సీతనివిషయము స్పష్టము కాఁగలదు. కాన నాకాండము వాల్మీకిరచితమే కాదని గోవిందరాజులభావ మనవచ్చును. మహాజ్ఞాని యనియే నే నూహించువాఁడను. కాన నామతము ననుసరించిన మహేశ్వరతీర్థులయాశయము నిందు వ్రాయుచున్నాఁడను. రావణుఁడు కేవలాజ్ఞుఁడే యగుననువారల నీ రామాయణభాగము బాధింపకమానదు.

"తేన సంజాతరోషేణ రామేణ రణమూర్ధని. ౭

అనుక్త్వా పరుషం కించిచ్ఛరైర్వ్యాపారితం ధనుః,

చతుర్దశసహస్రాణి రక్షసాముగ్రతేజసామ్. ౮

నిహతాని శరైస్తీక్ష్ణైర్మానుషేణ పదాతినా,

ఖరశ్చ నిహతస్సంఖ్యే దూషణశ్చ నిపాతితః. ౯

హతశ్చ త్రిశిరాశ్చాపి నిర్భయా దండకాః కృతాః."

అని కదా మూలము. ఒక్క కఠినవాక్యమైన వెడలసీయక తీవ్రబాణముల నెల్లర మహాబలు లగురక్కసుల రాముఁడు వధించెను. అనఁగా భావమేమి? రామచంద్రుఁడు తన్ను వధింప నవతరించెనని యెఱింగినవాఁ డనియే కాక మఱే మగును? శత్రువును వంచింపఁబూని తనబంధువుతో వానిం

బొగడువాఁడును గలఁడా! ఈరీతిగా స్తుతించుట రామాయణ మునం దందందుఁ జూపట్టును. ఆయాసమయముల దానిని విస్తరించి వ్రాయుదు. దీనింబట్టి రావణుఁడు వివేకసంపన్నుఁ డనియే స్పష్టమగును. సనత్కుమారుఁడు బోధార్థియై వచ్చిన రావణునకుఁ దెలిపినవిధము నుత్తరకాండమున మన మూహింతుమేని రావణుఁడు తన చావును గోరియే దుష్కార్యములు చేయఁజొచ్చెననియు, శాపాంతమును నిరీక్షించువాఁ డనియుఁ దోఁపకపోదు. విరోధమున శాపవిముక్తి శీఘ్రముగ నగునని కదా భగవంతుఁ డొసఁగిన వరము. ఈవిషయమును భాగవతమే బోధించును గాదే. భగవత్సేవ చేయువారలు జన్మాంతర మునందు నించుక జ్ఞానధనము కలవారుగా నందురనియే నా విశ్వాసము. ఉత్తరకాండము వాల్మీకికృతమే కాదనుచో గాయత్రీమంత్రసమ్మిళితము రామాయణ మనుమాట యెగిరి పోవును. కాన నుత్తరకాండము వాల్మీకిప్రోక్తమనియే విశ్వసింపవలయును. అందే శ్రీరామసేవాఫలము భక్తులకెల్లఁ గలిగెననువిషయము కలదు. అది లేనిచో లాభ మేమి? ఇఁక రావణుఁ డెటులెంగియే శాపవిమోచనార్థ మీ దుష్కార్యము నాచరించెనని మనము గ్రహింపవలయును. దాని ననుసరించి వ్రాసిన పెద్దలభావము నరయుదము.

"పిత్రా నిరస్తః క్రుద్ధేన సభార్యః క్షీణజీవితః. ౧౦

స హంతా తస్య సైన్యస్య రామః క్షత్రియపాంసనః,

దుశ్శీలః కర్కశ స్తీక్ష్ణో ఽమూర్ఖో ఽలుబ్ధో ఽజితేంద్రియః. ౧౧

త్యక్తధర్మో హ్యధర్మాత్మా భూతానాం మహితేఽరతః."

అని మూలము. ఈమాటలధోరణిం బట్టి చూడఁగా వాల్మీకి

హృదయ మేమని తోఁపకపోదు. రెండర్థము లగునట్టు లేల యీవాక్యము లుండవలయును? వాల్మీకిభావ మేమని యరసిన, రావణుఁడు జ్ఞానియనియే అనువారలకును, వాఁడు కేవలమూర్ఖుఁడే యనువారలకును దగినయట్లు వ్రాయుటయే యని తోఁపకపోదు. ఇందుఁ బ్రాతీతికార్థము స్పష్టమే. విశేషార్థ మరయం దగినది. "పిత్రా క్రుద్ధేన నిరస్తః కిమ్" అని యన్వయము. కిమ్మనునది ప్రకరణార్థబలమున నధ్యాహార్యము. క్రోధమునఁ దండ్రిచేఁ దఱుమఁబడ లేదని భావము. కైక కొసంగినవరముల మూలమున సత్యపాశబద్ధుఁడై యడవులకుఁ బంప సమ్మతించెననియుఁ, దండ్రిమాట వెడలినదే తడవుగఁ దన యవతారఫలము లోకమునకుఁ గల్గింప బయలుదేఱె ననియు సారము. "సభార్యః సభాయా మార్యః. సభ్యః క్షీణ జీవితః కిమ్" అని యన్వయము. సభాపూజ్యుఁ డగుపరమేశ్వరుఁడు జీవితము క్షీణించినవాఁ డగునా? కాఁడని భావము. సభయం దగ్రపూజ్యుఁడగు పరబ్రహ్మము క్షీణజీవితుఁడు కాఁడనియే సారము. "తస్య ఖరస్య సైన్యస్య సంహర్తా. క్షత్రియాన్ పాతీతి క్షత్రియపః. సచాసావంసనశ్చ శత్రునాశకః. అంస సమాఘాత ఇతి ధాతుః. అత ఏవ దుశ్శీలః కిం? కింతు సద్వృత్తః." అని యన్వయము. ఖరసేనలఁ జంపినవాఁడు. ఏల? అనఁగా క్షత్రియులను బాలించువాఁడు. శత్రువుల సంహరించువాఁడు. అట్టివాఁడు దుశ్శీలుఁ డగునా? కాఁడు. సద్వృత్తుఁడే యని భావము. ఖరసేనలు ధర్మధ్వంస మొనర్చునవి. కాన వానిం దునుమాడెను. క్షత్రియులను బాలించువాఁడు. అనఁగా "క్షతాత్త్రాయతే క్షత్రః తస్యాపత్యం క్షత్రియః." అను వ్యుత్పత్తిననుసరించి క్షత్రియకుమారుఁడు శత్రుధ్వంసకుఁ డగుట

సహజమే కాని దానిచే దుశ్శీలుఁ డనఁబడఁడు. సుశీలుఁడే యగునని సారము. కర్కశః = కఠినుఁడు. అనఁగా శత్రువుల యందు మృదువుగా వర్తింపరాదు. కనుకఁ గఠినుఁడే యగు నని భావము.

"స్వరాష్ట్రే న్యాయవృత్తస్స్యాద్భృశదండశ్చ శత్రుషు,
సుహృత్స్వజిహ్మస్స్నిగ్ధేషు బ్రాహ్మణేషు క్షమాన్వితః." అధ్యా-౭. ౩౨

అను మనుస్మృతివాక్యముచొప్పున శత్రువులవిషయమునఁ గఠినుఁడుగ నుండుట న్యాయమే యని సారము. తీక్ష్ణః = కార్యములయం దలసుఁడు కాఁడని యర్థము. కనుక, అమూర్ఖః = మూర్ఖుఁడు కాఁడు. అలుబ్ధః = పేరాసకలవాఁడు కాఁడు. జితేంద్రియః = ఇంద్రియములకు లోఁబడువాఁడు కాఁడు. త్యక్తధర్మః=క్షత్రియవిరుద్ధధర్మములను వదలినవాఁడని యర్థము. కనుక, అధర్మాత్మా కిమ్=ధర్మాత్ముఁడు కాఁడా యేమి? ధార్మికుఁడే యని భావము. ఇట్టివాఁడు కనుకనే భూతానా మహితే అరతః=భూతములకపకారముచేయు నుత్సాహము లేనివాఁడు. అని రావణుని భావము. మారీచుఁ డీయర్థమును గ్రహింపఁజాలెనా యనరాదు. మృతి సమీపించుచున్నందున రావణునిభావమును విపరీతముగనే గ్రహించెనని మన మెఱుంగవలయును. ఈయర్థము పైశ్లోకమునకు విరుద్ధము కాదా యందురేమో వినుఁడు.

"యేన వైరం వినారణ్యే సత్త్వమాశ్రిత్య కేవలమ్. ౧౨
కర్ణనాసాపహరణా ద్భగినీ మే విరూపితా."

అని మూలము. విశేషార్థ మిద్ది యని గ్రహింపఁదగు. ఏరామ మూర్తి విరోధము లేక కేవల మనస్సునాశ్రయించి యనఁగా

దానికర్మమున కనుగుణ మగుఫలము నిచ్చునూహా నాశ్రయించి యని భావము. ముక్కుచెవులు కోసి నాతోఁబుట్టువు విరూపిణిగాఁ జేయఁబడినది. ఈయర్థము ముందు వచింపఁబోవు భావమునకు విరుద్ధము కాదా యన్నఁ గాదు. ఎట్లు? అనఁగా

"తస్య భార్యాం జనస్థానాత్సీతాం సురసుతోపమామ్. ౧౩
ఆనయిష్యామి విక్రమ్య సహాయస్తత్ర మే భవ."

అని కదా మూలము. భార్యాం=తేజోవంతురాలు. అనఁగాఁ దేజస్స్వరూపిణి. సురసుతోపమామ్ = దేవకన్యవంటిది. సురశబ్దప్రయోగముచేఁ బూజ్యత్వము తోఁచెడిని. పూజ్యురాలగు, సీతామ్ = అయోనిజయగు మహాప్రకృతిని అని భావము. "జనస్థానాద్విక్రమ్య ఆనయిష్యామి." తెగించి జనస్థానమునుండి లంకకుఁ దీసికొనిపోయెదను. నీవు తోడుపడుము. సనత్కుమారుని హితోపదేశము ననుసరించి భగవంతుఁడగు శ్రీరామునివలన మృతినొంది యథాపూర్వపదము నొందఁగోరి యామహాత్మునిచ్ఛాశక్తియగు ప్రకృతిని మహాలక్ష్మిని దేఁ బ్రయత్నించుచున్నాను. నీ వకార్యమునకుఁ దోడుపడుమా యని రావణునియాశయము. "త్యక్తధర్మః" అనుచోట "త్యక్తాః విరుద్ధాః ధర్మాః యేన సః." అని యెట్లు సమాసము చెప్పవలయునని కొందఱు ప్రశ్నించిరి. "జనార్దనః" అనుచోట "జనాన్ శత్రుజనానర్దయతీతి జనార్దనః." అనుట యెట్టిదో యిదియు నట్టిదే యని సమాధానము.

ఈభావముగలవాఁడు కనుకనే రావణుఁడు పౌరుషమున కిది కాలముకాదని యెంచి యిట్లు పలుకుచున్నాఁడు.

"ఉపాయజ్ఞో మహాన్ శూరస్సర్వమాయావిశారదః. ౧౬
ఏతదర్థమహం ప్రాప్తస్త్వత్సమీపం నిశాచర,
శృణు తత్కర్మసాహాయ్యే యత్కార్యం వచనాన్మమ. ౧౭
సౌవర్ణస్త్వం మృగో భూత్వా చిత్రో రజతబిందుభిః,
ఆశ్రమే తస్య రామస్య సీతాయాః ప్రముఖే చర." ౧౮

అని మూలము. ఇయ్యది తేటఁగాఁ బైవ్రాసినభావమును దృఢపఱచుచున్నది. ఎట్లనఁగా వినుఁడు. పూర్వశ్లోకమున నీవు నాతోఁబుట్టువులు తోడుపడిన దేవతల లెక్కింప ననెను. మారీచా! సకలోపాయముల నెఱుంగుదువు. సకలమాయల యందుఁ బండితుఁడవు. (మాయలనఁగా మంత్రబలమున నమరునవి) కానఁ దోడుపడుమా యని వేఁడెను. వెండిచుక్కలు గల బంగరుజింకవై రామునియాశ్రమమున సీతాదేవి కట్టెయెదుట సంచరింపుము. అనఁగాఁ దొలుత శ్రీరామునెదుట సంచరింపకుము. ఆతఁడు నిస్సంగుఁడు. కాన లాభము లేదు. "సీతాయాః ప్రముఖే చర = సీతాదేవి కట్టెదురఁ జక్కఁగాఁ జరింపుము." అనఁగాఁ దొలుత నామెకరుణకుఁ బాత్రుఁడ వైనఁగాని నీకుఁ దరణోపాయము కుదురదు. అని భావము. ఇంకొక్కవిశేషము కలదు. రామునియాశ్రమమున సీతకట్టెదుటఁ దిరుగుమనికదా రావణుఁ డనెను. శ్రీరామునిసాన్నిధ్యమున సీతాదేవి నిన్నుఁ జూచునేని కృతార్థుఁడ వగుదువని తాత్పర్యము. పురుషసాన్నిధ్యముననే మహాప్రకృతి భక్తుల యిడుమలం బాపును. పురుషుఁడు నిర్లిప్తుఁడు. ప్రకృతి తదిచ్ఛ. కాన నిరువురిసాన్నిధ్య మావశ్యకము. ఇందేది తక్కువయైనను ఫలము శూన్యమనియే యిందుఁ గలసారము. ఆశ్రమ మెట్లు కార్యకారి కాఁజాలదో భగవంతుఁడు నట్లే కార్యమును

జేయఁజాలఁడు. అనఁగాఁ జేయఁ దలంపఁడు. ఇచ్ఛయించి నంతనే ప్రకృతి సర్వకార్యముల నొనరించును. కనుకనే ప్రకృతిబద్ధుఁ డైనపుడనఁగా రూపమును ధరించినపుడని తాత్పర్యము. ఏకార్యమునైనఁ జేయఁబూనును. ప్రకృతి తదంతర్యామి యగునేని భగవంతుఁ డరూపుఁ డగును. ఆతని నారాధించు టెట్లు? కార్యకారి యాతఁడగుట యెట్లు? కాననే ప్రకృత్యుపాసన మావశ్యకమయ్యెను. అనఁగా

"ఉపాసకానాం కార్యార్థం బ్రహ్మణో రూపకల్పనా."

అన్నన్యాయము ననుసరించి కల్పితరూపుని స్వాత్మసంస్థునిగా నొనరించుకొని ధ్యానింపవలయునని సారము. ఒక్కొక్కఁ డొక్కొక్కరూపమును గల్పించుకొనవచ్చును. ఎల్లరూపము లాపరమాత్మయే కాన నెల్లరకు భక్తులకు ఫలము నొసం గును. విగ్రహ మొకటియే కదా, యది యెల్లర కెట్లుపకరిం చును? కనుకనే పామరులకు విగ్రహారాధనము కాని జ్ఞాను లకుఁ గాదని మనపెద్దలు తెలిపిరి. వాని కేది యిష్టమో యా రూపమునే యతఁడు కల్పించుకొనును. ఎల్లర కొక్కవిధముగ నుండు శిలావిగ్రహ మెట్టు లందఱకుఁ బనికివచ్చును.? పనికి రానేరాదు. అను నీవిషయము నీభాగము తెల్పుచున్నది. ఈ భావము ననుసరించియే ఇంద్రునిగూర్చి తపస్సు చేయఁగా నొకముని కతఁడు సకలవిద్యల ననుగ్రహించెనన్న పురాణకథ సుసంగత మగుచున్నది. అనఁగా విద్యాకాంక్షి కావున నా భక్తుఁ డింద్రు నుపాసింపఁగాఁ బరాత్పరుఁ డా యింద్రరూప మున సాక్షాత్కరించెనని మన మెఱుంగవలయును. ఇంద్రుఁడే యైన సకలవిద్యాప్రదాత కాఁజాలఁడు కదా. కావుననే భక్తులు

కల్పించుకొన్న రూపమున నాతని కర్మఫలానుసారము ఫలము లీయ భగవంతుఁడు సాక్షాత్కరించునని యీ భాగమునుండి మనము గ్రహింపవలయును. అంతియకాని మధ్వవైష్ణవులు వాకొనురీతి విష్ణుచిహ్నముల ధరించినఁగాని విష్ణుమూర్తి కరుణింపఁడని కానేకాదు. ఆవాదముననుసరించి యోజించిన నా విష్ణు వొకసామంతరాజువంటివాఁ డగునుగాని సర్వవ్యాపకుఁడు కాఁజాలఁడు. అది కుక్షింభరుల వాదము. కాన దాని జోలి మానవలయును.

రావణుఁడు సనత్కుమారవాక్యము నెఱనమ్మినవాఁడు. కనుకనే

"త్వాం తు నిస్సంశయం సీతా దృష్ట్వా తు మృగరూపిణం,
గృహ్యతా మితి భర్తారం లక్ష్మణం చాభిధాస్యతి." ౧౯

అని పలికెను. ఈజోస్యమీతని కెట్లు తెలిసెను? మారీచా! నీవు పోయి సంచరింపఁగనే యేశంకలు లేక మృగరూపుఁడవగుని న్నాసీత కాంచును. వెంటనే పట్టియిమ్మని భర్తను లక్ష్మణు నడుగును. అని కదా రావణుం డనెను. ఎట్లిది యతఁడు కనుఁగొనెను? సనత్కుమారుఁ డుపదేశించెను గాన నట్లే సాగునని యతఁడు నమ్మెను. తనకు రామచంద్రునిచేఁ జావు తప్పదని యాతఁ డెఱుంగును. కాననే యారాముఁడు మహావిష్ణువని సీత మహామాయ యని నిశ్చయించెను. తననటన మెట్లుండినఁ గార్యము సాగునో యట్లొనరింప నిశ్చయించెను. మనసున నెట్లు భావింపవలయునో యట్లే భావించెను. కాన వాఁడు కామవశంగతుఁ డెట్టు లగును ? కాఁడు. కనుక నీపై వ్రాసిన దంతయు సుసంగతమే. రావణుఁడే కాముకుఁడే యనుకొను

వారలకు మామూలుకథ యున్నదియే కదా. దాన వారు సంతృప్తులు కావచ్చును. "యాదృశీ భావనా యత్ర సిద్ధిర్భవతి తాదృశీ" అను నానుడిచొప్పున నెట్టివారల కట్టిఫలమే కలుగును.

"తత స్తయోరపాయే తు శూన్యే సీతాం యథాసుఖం,
నిరాబాధో హరిష్యామి రాహుశ్చంద్రప్రభామివ." ౨౦

అని మూలము. ఇందు రావణుభావము స్పష్టముగాఁ దేలఁగలదు. అపాయమనఁగా నెడఁబాటు. రామలక్ష్మణు లాశ్రమమును వదలిపోవఁగాఁ బురుషశూన్యముగా నాశ్రమముండఁగా నాకెట్టులైన సుఖమో యట్లుగానే వారి ప్రతిబంధములు లేనివాఁడనై సీత నపహరింతును. రాహువు చంద్రప్రభను హరించినట్లు అని రావణుఁడు పలికెను. ఉపమానముం బరికింపుఁడు. రాహువు చంద్రప్రభ నెట్లు హరించునో యట్లు. అనికదా యతఁ డనియె. రాహువనఁగా భూచ్ఛాయ. చంద్రప్రభను భూచ్ఛాయ హరించుట యెట్టిదో నేను సీతను హరించుటయు నట్టిదే. ఇతరులదృష్టికి భూచ్ఛాయ చంద్రప్రభను మ్రింగి క్రక్కిన ట్లగపడును. అట్లే యితరులకుం జూడ రావణుఁడు సీత నపహరించినట్లే కనఁబడును. వాస్తవమున నయ్యది యబద్ధము. అనఁగా నపహరణము లోకదృష్టికే వేద్యము. జ్ఞానులకు నయ్యది గౌరవార్థమనియే తోఁచును. ప్రకృతిని బట్టుకొనిపోవు టెట్లు? ధూమజ్యోతిస్సులను బట్టుకొనినట్లే అని దీనిసారము. దీనింబట్టి రావణుఁడు సీతావిషయమునఁ గాముకుఁడు కాఁడనియుఁ దన్మూలమునఁగాని తనకు మృతిసంభవింపదని యకార్యమునకుం బూనెననియు మనము ఎఱుంగవలయును.

"తతః పశ్చాత్సుఖంరామే భార్యాహరణకర్శితే,
విస్రబ్ధః ప్రహరిష్యామి కృతార్థేనాంతరాత్మనా." ౨౮

అని మూలము. విశేషార్థ మేలాగనిన "రామేభార్యాహరణకర్శితే" అని యేకవాక్యము. "రామ ఏవేభః తస్య ఆర్యా, తస్యాః హారణం తేన హేతునా కర్శితే నాశితే సతి మచ్ఛరీరః రామేణ కృతార్థేనాంతరాత్మనా ఉపలక్షితస్సన్ పశ్చాద్విస్రబ్ధం నిష్కళంకం సుఖం పరమానందసుఖం మోక్షమితి యావత్ ప్రహరిష్యామి ప్రకర్షేణాహరిష్యామి ప్రాప్స్యామీత్యర్థః. ఇదమాత్మగతమ్" అని యన్వయము. రామమూర్తి యను రాజేంద్రుని పూజ్యురా లగుసీత నపహరించుటచే నా శరీరము కృశింపఁజేయఁబడిన దగుచుండఁగా ధన్యమగు నంత రాత్మగలవాఁడనై పిదప నిష్కళంకముగా ముక్తిని మిక్కిలి పొందుదును. సీతాపహరణ నటనానంతరము నాశరీరము రాముని చే కర్శితము కాఁగా మోక్షమునొందెదను. అని రావణు నభిప్రాయము. ఇదియే సనత్కుమారోక్తహితవాక్యసారము.

"తస్య రామకథాం శ్రుత్వా మారీచస్య మహాత్మనః,
శుష్కం సమభవద్వక్త్రం పరిత్రస్తో బభూవ సః." ౨౨

అని మూలము. మహాత్మనస్తస్య మారీచస్య = అనుచో మారీచునకు మహాత్ముఁ డనువిశేషణము వాల్మీకి ప్రయోగించెను. ఏల? శ్రీరామతత్త్వ మాతఁ డెఱుంగును. కావున మహాత్ముఁడే యతఁ డగును. పుట్టుకచేఁ గ్రూరజాతికిఁ జేరిన వాఁడైనను దపశ్చరణమున నుత్తముఁ డేలకారాదు? జాతి స్వభావము కొంత యుండవచ్చును. కాని తపశ్చర్య యెట్టి వానినైనఁ బరమపావనునిగా నొనరింపకపోదు. అటులైనను

ప్రారబ్ధకర్మఫల మనుభవమునకు రాక తప్పదని మాత్రము మన మెఱుంగవలయును. శ్రీరామకథాశ్రవణమాత్రమున నామారీచుఁడు మహాత్ముఁడైనను వానిమోహ మెండిపోయెను. భయము పొడసూపెను. ఏల ? రాక్షసజాతి యిఁక నిలువఁ జాలదని తోఁచెను. దానిచే భయము కలిగెను. రావణునకుం గూడ నిఁకఁ గాలము సమీపించుచునన్న యూహాయుఁ గల్గెను. ఎంత తపశ్శాలురకైనను దేహత్యాగము దుఃఖదాయి కాకపో దన్ననీతి మన కీభాగము తెలుపుచున్నది. అట్టి దుఃఖము లేనివారే జ్ఞానైకధనులగు పరమర్షులు. సనత్కుమా రాదులు. తక్కినవారలకే నించుకయో గొప్పగనో మరణభీతి యుండకమానదు. ఇట్లు లీభాగము మనకు భగవన్మహిమ మును భగవంతునియెడ భక్తులకుంగల్గు నాశయవిశేషములను దెల్పుచున్నది. కాన నీభాగమును బఠించునపుడు రావణుఁడు దుష్టమతి యని దూషింపక యాతని పూర్వవృత్తము లెట్టివని యతఁడేల యిట్టి క్రూరకర్మముచేయఁ బాల్పడె నని మన మూహింపవలయును. కథామాత్రమునఁ దృప్తినొందరాదు. ఇఁకఁ దరువాతివృత్తాంతమును బఠింపఁ బూనుదము.

మారీచుఁడు రావణునకు హితోపదేశ మొనరించుట.

* మారీచుఁడు రావణునకు మాటలయందుఁ దీసిపోవు వాఁడు కాఁడు. మిగులఁ బ్రాజ్ఞుఁడు నతఁ డగును. రావణుఁ డీరీతిఁ బల్కఁగా నాలకించెను. హితము పలుకనెంచి యిట్లు చెప్పెను. ప్రభూ! ప్రభువునకుఁ గష్టము లొదవినతఱి మేలు కీడు నెంచక యిచ్చకములు పలుకువార లెపుడుగాని

* ఇయ్యది ముప్పదియేడవసర్గ మునఁ గలదు.

యెందఱో యుందురు. తత్కాలమునం దప్రియముగాఁ దోఁచినను గాలాంతరమునఁ గార్యంబుతఱి హితమగునట్లు చెప్పువాఁడును, జెప్పినదాని నెఱింగి వినువాఁడు నుండుట లోకమున నరుదు. చారులను బంపి శత్రువులజాడలు నీ వెఱింగినవాఁడవు కావు. చపలబుద్ధివి. కాన రామునిమహత్త్వ మెట్టిదో యతనితో సాటిచేయఁ గలవారలెవ్వరో నీకుఁ దెలి యదు. తండ్రీ! ఇఁక రాక్షసులకెల్లరకు శుభము గలుగునా? కోపించి రామమూర్తి లోక మరాక్షసముగాఁ జేయక యుండునా? జానకీదేవి నీప్రాణములఁ దీయుటకు జన్మించినది గాకుండునా? సీతాదేవివిషయమున నాకేలాటివ్యసనము కల్గక యుండునోకో? యథేచ్ఛముగాఁ బ్రవర్తించు నిన్నుఁ బ్రభు వుగాఁగల్గిన లంకానగరము నీవుమొదలుగా సకలరాక్షసు లతో నశింపకయుండునా? నీవలె యథేచ్ఛముగా దుష్టబుద్ధియై సంచరించురాజు తన్నును బంధువులను రాజ్యమును బాడు చేసికొనును. రాముని దండ్రియే తఱుమఁగొట్టినవాఁడని యే మేమో తెల్పితివి. తండ్రి యారాముని వెడలఁగొట్టలేదు. అట్టి యమర్యాదకుఁ బాత్రుఁడును గాఁడు. లుబ్ధుఁడు దుశ్శీలుఁడు క్షత్రియకులపాంసనుఁడును రాముఁడు కాఁడు. ధర్మసుగుణ శూన్యుఁడు కాఁడు. క్రూరుఁడు కాఁడు. జననికి మహానంద మును గల్గింపఁ బుట్టినవాఁడు. భూతబాధాకరుఁడు కాఁడు. ఆతనితండ్రి కైక చేసినమోసమునకుఁ జిక్కి సత్యపాశబద్ధుఁడౌ కాఁగా ధర్మమతి యగురాముఁడు కైకవాంఛితములను ఫలింపఁజేయుటకుఁ దండ్రిని సత్యనిరతుఁగా నొనర్చుటకు నయోధ్య వెడలి యడవుల కరుదెంచెను. రాజ్యభోగవిముఖుఁ డగుట జననీజనకులవాంఛలను దీర్పనెంచియే గాని యితర

కారణమునఁ గాదు. తండ్రీ! ఇంద్రియలోలత్వాదిదుర్గుణములు రామునకు లేవు. అసత్యముల నీవిట్లు పలుకరాదు. రాముఁడనఁగా ధర్మస్వరూపుఁడే. సత్పురుషుఁడు. సకలజనులఁ బాలించువాఁడు. సీతాదేవి పాతివ్రత్యసంపత్సురక్షిత. ఆమె నీవెట్లు బలాత్కారమున నపహరింపఁ గోరెదవు. సూర్యుని నుండి తత్ప్రభ నపహరింప శక్యమా? బాణజ్వాలలు మించఁగా ధనుశ్ఖడ్గములు దారువులు కాఁగా రణరంగమున నెవ్వారికి మార్కొనఁ దరముగాక ప్రజ్వలించు శ్రీరామరూపవహ్నిలోఁ బడు టర్హము కాదుసుమీ. శ్రీరామదర్శనము యుద్ధమునందు యమదర్శనమువంటిది. దాని నేల కోరెదవు? రాజ్యసుఖముల నేల వదలఁ బూనెదవు? శ్రీరామతేజ మనంతము సుమీ. ఆ రామచంద్రునిసాయముగల యామహాపతివ్రత నపహరింప నీకు శక్యము కాదు. శ్రీరామున కాసీతాదేవి బహిఃప్రాణము వంటిదే. ఆమె యనువ్రత. ప్రజ్వలజ్వలనజ్వాలలను జెనకరాని చందమున నామహాతేజోవిరాజితను సీతను జెనకుట కలవి కాదు. మహారాజా! దుస్సాధ్యమగు నీకార్యము పూననేల? రణమున రాముని కగపడుదువేని ప్రాణముల కాకాలమే చివరయని నమ్ముము. జీవితసుఖరాజ్యములఁ జిరకాలము నిలుపుకొనఁ గోరుదువేని శ్రీరామున కహితమును జేయఁ దలంపకుము. ధర్మాత్ముఁడగు విభీషణుఁడు లోనగునాప్తులం గూడి యాలోచించి యావల నేకాంతమున నీవు నాలోచించుకొని గుణదోషబలాబలముల నిర్ణయించుకొని మేలు కీడు వితర్కించుకొనుచు యుక్తమగునది యెద్దియో దాని నొనరింపుము. దాశరథితో యుద్ధము నీవు చేయు టుచితము కాదని నాకుఁ జక్కఁగాఁ దోఁచుచున్నది. త్రివారము లీమాటనే

చెప్పెద. యుక్తియుక్తము దేశకాలములకుఁ దగిన నా యీ మాటను విశ్వసింపుము.

మహనీయులారా ! ఈ భాగమునఁ గొన్ని విశేషములు కలవు. జనులకు జనపతులకుఁ దగిననీతులను మహాకవి వాల్మీకి మారీచునిమాటలవలనఁ దెలిపెను. కాన వాని నెఱుంగుట మంచిది.

"ప్రత్యువాచ మహాప్రాజ్ఞో మారీచో రాక్షసేశ్వరమ్". ౧

అని మూలము. "ప్రకర్షేణ జానాతీతి ప్రాజ్ఞః మహాంశ్చాసౌ ప్రాజ్ఞశ్చ మహాప్రాజ్ఞః" అని కదా సమాసము.

"స్మృతిర్వ్యతీతవిషయా మతిరాగామిగోచరా,

బుద్ధిస్తాత్కాలికీ జ్ఞేయా ప్రజ్ఞా త్రైకాల్యగోచరా."

అన్నసూక్తి జగద్విదితము. త్రికాలజ్ఞానసంపన్నులలో నుత్తముఁడను నర్థమిచ్చువిశేషణము మహాకవి వాల్మీకి మారీచునకొసంగెఁ గదా. ఏల? భగవన్మహత్త్వ మమేయమని యెఱుంగుటయే ప్రాజ్ఞత్వము. సకలోపనిషత్సారభూతజ్ఞాన మదియే కదా. దాని మించినజ్ఞానమే లేదు. కాన మారీచుఁడు జ్ఞానియే యని మన మూహింపం దగును. కనుకనే భగవంతుని స్మరించుచుఁ జూచుచుఁ బ్రాణముల వదలఁగల్గెను. అదియే కదా మహాదృష్టము. రాక్షసస్వభావ మాతనియం దపుడు లేదని మనము నిశ్చయించినఁ దప్పేమి? ఇచ్చో మహాకవి ప్రయోగించిన విశేషణము సార్థకమే.

"సులభాః పురుషా రాజన్ సతతం ప్రియవాదినః,

అప్రియస్య తు పథ్యస్య వక్తా శ్రోతా చ దుర్లభః." ౨

అని మూలము. ఈనీతి పంచతంత్రము లోనగు గ్రంథముల

యందుఁ గనంబడుచున్నది. నీతిసారము శ్రీరామాయణమని గ్రహింపవలయు. ఒరులకు మేలుగోరి వారిమనస్సుల కప్పటికి నొప్పికలిగినను గలుగనిమ్మని తెగించి మోమోటమిలేక పలుకు వారును, చెప్పినది తనమేలుగోరియే యని దాని నొదలలఁ దాల్చువారును జగంబున నరుదు. చెడుకార్యమని తెలిసి యుండియు నతనికి దాన నష్టము కలుగునని యెఱింగియు నప్పటికిమాత్ర మాతని రంజింపఁజేయఁగోరి యాపని వినుతించు నీచు లనేకులుందురు. ఆ స్తోత్రములు నిర్వ్యాజములని యాలకించువారును బెక్కండ్రుందురు. అను నీనీతి రామాయణము వెల్లడించుచున్నది. ఇదియే పంచతంత్రమున ని ట్లున్నది:—

ఉ. "అప్పటి కప్రియంబయి నిజాత్మకు మీఁదటికిం బ్రియంబుగాఁ
జెప్పెడువాక్యముల్ వినుసు చిత్తుఁడు నిచ్చకముజ్జగించి మేల్
తప్పక చెప్పు నుత్తముఁడు ధారణిఁ బుట్టరు పుట్టిరేని య
య్యొప్పెడివారలన్ వదల కుండు రమాపతి యెల్లకాలమున్."

ప్రకృత మనుసరింతము. రావణా! శూర్పణఖాదులు నీమేలు గోరినవారు కారు. వారిమాటల నాలకించి వచ్చితివి. తప్పక నీకు ముప్పు గల్గును జుమీ. ఇట్లు నావలెఁ బలుకువారు నీకు వే ఱొకరు దొరకరు. నామాటల నాలకించిన నీకును నాకును మేలు కలుగును. లేనిచో నిరువురకు హాని కల్గును. అను నీవిషయము నెఱింగియే మారీచుఁడు తెలిపెనని "మహాప్రాజ్ఞో మారీచః" అనువాక్యము మనకుఁ దెలుపుచున్నది. తపఃఫల మనఁగా నిదియే కదా. ఈపై వ్రాసినభావము నీక్రిందిమూలము సిద్ధాంతము చేయుచున్నది.

"అపి స్వస్తి భవేత్తాత సర్వేషాం భువి రక్షసాం,
అపి రామో న సంక్రుద్ధో కుర్యాల్లోకమరాక్షసమ్. ౮

యందుఁ గనంబడుచున్నది. నీతిసారము శ్రీరామాయణమని గ్రహింపవలయు. ఒరులకు మేలుగోరి వారిమనస్సుల కప్పటికి నొప్పికలిగినను గలుగనిమ్మని తెగించి మోమోటమిలేక పలుకు వారును, చెప్పినది తనమేలుగోరియే యని దాని నాదలలఁ దాల్చువారును జగంబున నరుదు. చెడుకార్యమని తెలిసి యుండియు నతనికి దాన నష్టము కలుగునని యెఱింగియు నప్పటికిమాత్ర మాతని రంజింపఁజేయఁగోరి యాపని వినుతించు నీచు లనేకులుందురు. ఆ స్తోత్రములు నిర్వ్యాజములని యాలకించువారును బెక్కం డ్రుందురు. అను నీనీతి రామాయణము వెల్లడించుచున్నది. ఇదియే పంచతంత్రమున ని ట్లున్నది:—

ఉ. "అప్పటి కప్రియంబయి నిజాత్మకు మీఁదటికిం బ్రియంబుగాఁ
జెప్పెడువాక్యముల్ వినుసు చిత్తుఁడు నిచ్చకముజ్జగించి మేల్
తప్పక చెప్పు నుత్తముఁడు ధారణిఁ బుట్టరు పుట్టిరేని య
య్యొప్పెడివారలన్ వదల కుండు రమాపతి యెల్లకాలమున్."

ప్రకృత మనుసరింతము. రావణా! శూర్పణఖాదులు నీమేలు గోరినవారు కారు. వారిమాటల నాలకించి వచ్చితివి. తప్పక నీకు ముప్పు గల్గును జుమీ. ఇట్లు నావలెఁ బలుకువారు నీకు వే ఱొకరు దొరకరు. నామాటల నాలకించిన నీకును నాకును మేలు కలుగును. లేనిచో నిరువురకు హాని కల్గును. అను నీవిషయము నెఱింగియే మారీచుఁడు తెలిపెనని "మహాప్రాజ్ఞో మారీచః" అనువాక్యము మనకుఁ దెలుపుచున్నది. తపఃఫల మనఁగా నిదియే కదా. ఈపై వ్రాసినభావము నీక్రిందిమూలము సిద్ధాంతము చేయుచున్నది.

"అపి స్వస్తి భవేత్తాత సర్వేషాం భువి రక్షసాం,
అపి రామో న సంక్రుద్ధో కుర్యాల్లోకమరాక్షసమ్. ౪

అపి తే జీవితాంతాయ నోత్పన్నా జనకాత్మజా,
అపి సీతానిమిత్తం చ న భవేద్వ్యసనం మమ. ౫
అపి త్వా మీశ్వరం ప్రాప్య కామవృత్తం నిరంకుశం,
న వినశ్యేత్పురీ లంకా త్వయా సహ సరాక్షసా.'' ౬

అనఁగా భావమేమి? సకలరాక్షసులను క్రోధమునొందిన రామమూర్తి వధింపక మానఁడనియు, సీత నీవధమునకే పుట్టినదనియు, సీతను మోసపుచ్చుదుర్బుద్ధి నీకుఁ గల్గుట మృతికొఱకే యనియు, లంకానగరము నీకారణమున రాక్షసగణముతో నీతో నశించుననియు భావము కదా. ఈజ్ఞానము మారీచునకుఁ గల్గియుండకపోయిన నేల పలుకును? వీరలకిద్దఱకు నీజ్ఞానము కలదు. కర్మప్రచోదితులు కావున మహాప్రకృతి యిచ్ఛానుసారము ప్రవర్తించిరని మన మెఱుంగవలయును. ఈభాగము మనకుఁ గర్మము బలవత్తరమని తేటపఱుచుచున్నది. కర్మము బలవత్తరమగుట దానిని మీఱఁ దరము కాదు. దానికి లోఁబడి కార్యములు చేయుచుండును. ఇట్లే సర్వకాలము సాగుచుండ నిఁకఁ దరించు టెట్లని ప్రశ్నింపవచ్చును.

''చేతసా సర్వకర్మాణి మయి సన్న్యస్య మత్పరః,
బుద్ధియోగముపాశ్రిత్య మచ్చిత్త స్సతతం భవ. ౫౭
మచ్చిత్త స్సర్వదుర్గాణి మత్ప్రసాదా త్తరిష్యసి,
అథ చేత్త్వమహంకారా న్న శ్రోష్యసి వినంక్ష్యసి. ౫౮
ఈశ్వర స్సర్వభూతానాం హృద్దేశేఽర్జున తిష్ఠతి,
భ్రామయం త్సర్వభూతాని యంత్రారూఢాని మాయయా. ౬౧
త మేవ శరణం గచ్ఛ సర్వభావేన భారత,
తత్ప్రసాదాత్పరాం శాంతిం స్థానం ప్రాప్స్యసి శాశ్వతమ్.'' ౬౨

గీత. ౧౮-అధ్యా.

అను నీగీతావాక్యములు పైవ్రాసినప్రశ్నమునకు సమాధాన మొసంగుచున్నవి. కర్మముక్తుఁడు కావలయు ననఁగా నర్థ మేమి? తా నాచరించు విధివిహితకర్మములఫలము పరమేశ్వ రార్పణము చేయుచు నుండుటయే ముక్తలక్షణమనియే కదా.

"గతసంగస్య ముక్తస్య జ్ఞానావస్థితచేతసః,
యజ్ఞాయాచరతః కర్మ సమగ్రం ప్రవిలీయతే." ౨౩
గీ. ౪-అధ్యా.

అను వాక్యముకూడ నీయర్థమునే తెలుపుచున్నది. అంతియ కాని వేఱొకమార్గమునఁ గర్మమును జయింప నలవికాదని సారము తేలుచున్నది. మధ్వవైష్ణవులు కొందఱు కపటవేష ధారులు భగవంతు నాశ్రయించినయెడలఁ గర్మమునఁ బడఁ ద్రోయును గాన నాచార్యు నాశ్రయించిన వేగముగా మోక్ష సౌధకవాటమును దెఱచి లోపలికిఁ ద్రోసివేయునని పామరు లగుశిష్యుల కుపదేశింతురు. ఇంతకంటె క్షుద్రులు కలరా! "మత్ప్రసాదాత్పరాం శాంతిం స్థానం ప్రాప్స్యసి శాశ్వతమ్." అని శ్రీకృష్ణమూర్తి యుపదేశించెను. ఇం దాచార్యునకుఁ దిలోదకము లీయఁబడెను గదా. లోకమున నెంతటి మాయావులు కలరు! వీరెల్ల ధనదాసులు గాక మఱేమగుదురు? వీరిముందు మహావిష్ణువు నిలువఁబడియుండు నఁట. చిత్రపటరూపమునఁ గాఁబోలు. లేక పాషాణరూపము ననో. అల్పబుద్ధు లీధనదాసులమాటలకు బేలుపోయి వారి నాశ్రయించి సంసారతాపవినిర్ముక్తు లగుటకు మారుగా సర్వ స్వనిర్ముక్తు లగుదురు. ఇట్టి మాయావు లెపుడు నశింతురో యపుడు దేశము బాగుపడి వాస్తవభక్తులు వెలయుదురు. ఈవిషయము నీక్రిందిమూలము సూచించుచున్నది.

"త్వద్విధః కామవృత్తో హి దుశ్శీలః పాపమన్త్రితః,
ఆత్మానం స్వజనం రాష్ట్రం సరాజా హంతి దుర్మతిః." ౭

కామవృత్తుఁ డనఁగా ధన వాంఛా సంపూరణాసక్తుఁడు. దుశ్శీలుఁ డనఁగాఁ గపటవర్తనుఁడు. పాపమంత్రితుఁ డనఁగా దుర్విచారము కలవాఁడు. దుర్మతి యనఁగా నితరుల వంచించు వాఁడు. ఇట్టి యాచార్యబ్రువుఁడు తనభావిఫలమును ద న్నాశ్రయించినవారలను దా నున్నదేశము నశింపఁజేయు చున్నాఁడు. అనఁగాఁ దా నున్నదేశమున నిజమగుభక్తిని రూపుమాపుచున్నాఁడని భావము. దుష్టభూపాలునివలెనని మనము గ్రహింపవలయును. యజ్ఞములకని, అన్నదానమున కని, బ్రహ్మోత్సవములకని, దేవాలయములకని, లక్ష్మీదేవి భూషణములు గోరినది కాన నందులకని, విద్యాభివృద్ధికని ధనమార్జించువార లెందఱో కలరు కదా. వీరిమూలమున వాస్తవముగా సీకార్యములు చేయువారలకు ధన మభావ మగుచున్నది. ఇంతకంటె దేశమున కనిష్ట మేమి కావలయును? ఇట్టి యనిష్టములు నశించి భగవద్భక్తి వృద్ధియగుఁ గాక.

"న చ పిత్రా పరిత్యక్తో నామర్యాదః కథంచన,
న లుబ్ధో న చ దుశ్శీలో న చ క్షత్రియపాంసనః. ౮
న చ ధర్మగుణైర్హీనః కౌసల్యానందవర్ధనః,
న తీక్ష్ణో న చ భూతానాం సర్వేషా మహితే రతః. ౯
వంచితం పితరం దృష్ట్వా కైకేయ్యా సత్యవాదినం,
కరిష్యామీతి ధర్మాత్మా తాత! ప్రవ్రజితో వనమ్. ౧౦
న రామః కర్కశస్తాత నావిద్వాన్నాజితేంద్రియః,
అనృతం దుశ్శ్రుతం చైవ నైవత్వం వక్తు మర్హసి. ౧౧

రామో విగ్రహవాన్ ధర్మ స్సాధు స్సత్యపరాక్రమః,
రాజా సర్వస్య లోకస్య దేవానాం మఘవానివ.” ౧3

అని మూలము. రావణునివాక్యములు గంభీరార్థద్యోతకములని భావింపక మారీచుఁడు శ్రీరామస్వభావమును దేటపఱచుచున్నాఁడు.

“వృషో హి భగవాన్ ధర్మ స్తస్య యః కురుతే హ్యలం,
వృషలం తం విదుర్దేవా స్తస్మాద్ధర్మం న లోపయేత్.”

అను మనుస్మృతివాక్యమునఁ గలయర్థమునే శ్రీరామాయణము బోధించుచున్నది కదా. రాముఁడు దేహముదాల్చిన ధర్మమనఁగా భావమేమి ? భగవంతుఁ డనియే కదా. దీనిచే భగవంతుఁడు మర్త్యలోకమున ధర్మహాని కలుగకయుండఁ గాపాడ నవతరించెననియే కదా మన మెఱుంగం దగును ? మారీచుఁడు జ్ఞానహీనుఁడని మనము భావింపవచ్చునా ? శ్రీరామతత్త్వము నెఱింగినవాఁడే యనియుఁ గర్మవశమున నతనికిఁ దోడుపడెననియు మనము నిశ్చయింపవలయును. అట్లు గానిచో భగవత్కార్యము సాగి ధర్మము నిలిచియుండదు కదా. రామాయణము పఠించునపుడు రాక్షసులన్నంతనే కోపమూనక వారిమూలముననే కార్యము సాగి ధర్మము నిలిచి లోకులు సద్వృత్తులగుట కవకాశము కలిగెనని మన మెఱుంగవలయును.

“కథం త్వం తస్య వైదేహీం రక్షితాం స్వేన తేజసా,
ఇచ్ఛసి ప్రసభం హర్తుం ప్రభామివ వివస్వతః.” ౧౪

అని మూలము. దీనిమూలమున వాల్మీకిమహాకవి ప్రకృతిపురుషులకుఁ గల యవినాభావసంబంధమును దెలుపుచున్నాఁడు.

వా రిరువురకు నెడఁబాటు కలుగదనియుఁ దేటపఱచు చున్నాఁడు. "హృచ్చక్రస్థితా మంతస్సుషుమ్నాపద్మాటవీ నిర్భేదననిపుణాం నిరస్తమోహాతిమిరాం శివదీపదీప్తి మాద్యాం సంవిదం వహే" అను కామకళాతంత్రసారమునే యీభాగము తెలుపుచున్నది. పరమేశ్వరి మహాప్రకృతి తేజో రూపిణి. తేజస్స్వరూపమునే యోగు లుపాసింతురు. అనఁగా జ్ఞానదృష్టిం గాంచుచు ధ్యానింతురు. ఆవిషయమే యీ రామాయణము తెలుపుచున్నది. స్వేన తేజసా రక్షితాం = అనఁగాఁ దనచుట్టు మహాతేజస్సు వ్యాపించియుండ వెలయు చున్నదని భావము. శ్రీరామునిభార్య నపహరింతు నన్న భావము వదలుమనియు నాకార్యము శక్యముకాదనియు మారీ చుఁడు తెలుపుచున్నాఁడు. ప్రభామివ వివస్వతః = సూర్యుని నుండి ప్రభను దొలఁగింపఁ జాలనియట్టులని కదా దీనిభావము. పరస్పరవిరహ మెప్పటికిని గలుగదని సారము. అగ్నిదాహి కలకు, చంద్రచంద్రికలకు నెట్టిసంబంధమో ప్రకృతిపురుషులకు నట్టిసంబంధమే యని స్పష్టము. దీనింబట్టి రావణుఁ డపహరించి నది మాయసీతయే యని తోఁపకమానదు కదా! మహాప్రకృతి నితరులు రక్షించువారు లేరనియు నాదేవియే త్రిమూర్తులు లోనగువారిని రక్షించుననియు నిద్దానినుండి గ్రహింపవల యును. ఈవిషయమునే శ్రీశంకరభగవత్పాదాచార్యులుగారు సౌందర్యలహరియం దిట్లు తెలిపిరి.—

> "త్రయాణాం దేవానాం త్రిగుణజనితానాం తవ శివే
> భవేత్పూజా పూజా తవచరణయోర్యా విరచితా,
> తథా హి త్వత్పాదోద్వహనమణిపీఠస్య నికటే
> స్థితా హ్యేతే శశ్వన్ముకుళితకరోత్తంసమకుటాః." ౨౫

ఈ భాగమునుబట్టి సీత మూలప్రకృతి యని శ్రీరామమూర్తి భగవంతుఁడని మనముగ్రహించి తదారాధనమున బద్ధకంకణులము కావలయును.

"అప్రమేయం హి తత్తేజో యస్య సా జనకాత్మజా,
న త్వం సమర్థస్తాం హర్తుం రామచాపాశ్రయాం వనే. ౧౮
తస్య సా నరసింహస్య సింహోరస్కస్య భామినీ,
ప్రాణేభ్యోఽపి ప్రియతరా భార్యా నిత్యమనువ్రతా. ౧౯
న సా ధర్షయితుం శక్యా మైథిల్యోజస్వినః ప్రియా,
దీప్తస్యేవ హుతాశస్య శిఖా సీతా సుమధ్యమా. ౨౦
కిముద్యమమిమం వ్యర్థం కృత్వా తే రాక్షసాధిప,
దృష్టశ్చేత్త్వం రణే తేన తదంతం తవ జీవితమ్." ౨౧

అని మూలము. "జనకాత్మజా యస్య యత్సంబంధినీ తత్తేజః తస్య తేజః అప్రమేయం అపరిచ్ఛేద్యం. శ్రద్ధయా దేవో దేవత్వమశ్నుత ఇత్యుక్తరీత్యా సీతాసంబంధేన రామస్యాతిశయ ఉక్తః. వనే సావధానతయా రక్షణీయప్రదేశే. రామచాపాశ్రయా మితి రామవైభవోక్తిః. ఉభయథాపి నహర్తుం శక్యేత్యర్థః. జనకాత్మజేతి కులప్రభావాదపి న హర్తుం శక్యేత్యర్థః" అని గోవిందరాజులు వ్రాసిరి. అయ్యో! పాపము! విధిలేక సీతాసంబంధమున రామున కతిశయము చెప్పఁబడినదని యొప్పుకొనిరి. దీనిభావ మేమి? ప్రకృతిసంబంధము లేక పురుషుఁడే కార్యము చేయఁజాలఁడనియే కదా. ఈమాటయే శ్రీశంకరాచార్యులుగారు తెల్పిరి.

"శివశ్శక్త్యా యుక్తో యది భవతి శక్తః ప్రభవితుం
న చేదేవం దేవో న ఖలు కుశలస్స్పందితుమపి,

ఆతస్త్వామారాధ్యాం హరిహరవిరించాదిభిరపి
ప్రణంతుం స్తోతుం వా కథ మకృతపుణ్యః ప్రభవతి.''

అని. ఈ యిరువురయాశయ మొక్కటియే. భేద మేమాత్ర మనఁగా మహాలక్ష్మి యన్నమాత్రమున గోవిందరాజులు తృప్తి నొందుదురు. ఏపేరునఁ బిల్చిన నేమి? మహాప్రకృతి సర్వవ్యాపిని యని శంకరాచార్యులుగారు. ఈభేదము తప్ప నితరభేదములు గానరావు. "వనే రామచాపాశ్రయాం తాం హర్తుం న త్వం సమర్థః." అని యన్వయక్రమము. చాపశబ్దముచే నేత్రమని గ్రహింపవలయు. ఎట్లనఁగా సౌందర్యలహరియందు శంకరాచార్యులు

"భ్రువౌ భుగ్నే కించిద్భువనభయభంగవ్యసనిని
త్వదీయే నేత్రాభ్యాం మధుకరరుచిభ్యాం ధృతగుణం,
ధనుర్మన్యే సవ్యేతరకరగృహీతం పశుపతేః
ప్రకోష్ఠే ముష్టౌచ స్థగయతి నిగూఢాంతరముమే." ౪౭

అని. ఆలంకారికులు కూడ

"వాపీ కాపి స్ఫురతి గగనే తత్పరం సూక్ష్మపథ్యా
సోపానాళీమధిగతమతీ కాంచనీ మైంద్రనీలీం."

అని యుదాహరించియున్నారు. కావున రామచాపాశ్రయాం =రామునినేత్రము నాశ్రయించినది యని యర్థము. అనఁగా పరమాత్మ నేత్రసంజ్ఞ చేసిన యంత మహాప్రకృతి ప్రపంచ నిర్మాణమున నుద్యుక్తురా లగునని భావము.

"జగత్సూతే ధాతా హరిరవతి రుద్రః క్షపయతే
తిరస్కుర్వన్నేతత్స్వమపి వపురీశ స్తిరయతి,
సదా పూర్వస్సర్వం తదిదమనుగృహ్ణాతి చ శివ
స్తవాజ్ఞామాలంబ్య క్షణచలితయోర్భ్రూలతికయోః." ౨౪

అని శంకరాచార్యవర్యులు వేర్కొనిరి. త్రిమూర్తులు మహా ప్రకృతి కనుసన్న చే స్వస్వకార్యములొనరించినట్లు భగవంతుని కనుసన్న చే మహాప్రకృతి సకలభువననిర్మాణధురీణ యగుననిభా వము. ఇట్లే యీచోటుననర్థము గ్రహింపకున్న నింతకుముందు

"కథం త్వం తస్య వైదేహీం రక్షితాం స్వేన తేజసా,
ఇచ్ఛసి ప్రసభం హర్తుం ప్రభామివ వివస్వతః." ౧౪

అను మూలము నిరర్థక మగును గదా. మఱియు నీశ్లోకము నందే పూర్వార్ధమునందు

"అప్రమేయం హి తత్తేజో యస్య సా జనకాత్మజా."

అనునదియు నిరర్థక మగును. సీతాసంబంధమున శ్రీరాముని తేజస్సు అప్రమేయ మేలాగున నగును? వాల్మీకిమహర్షి వాక్యము నిరర్థకము కారాదు.

"లౌకికానాం హి సాధూనా మర్థం వా గనువర్తతే,
ఋషీణాం పునరాద్యానాం వాచమర్థోఽనుధావతి."

అనుసూక్తి ప్రథితమే కదా. రావణా! శ్రీరాముని కనుసన్న చే సకలకార్యములు చేయఁగల యామహాదేవిని నీవపహరింప శక్తుఁడవు కావని మారీచుఁడు బోధించెనని యిందుఁ గలసార మని మన మెఱుంగవలయును. తర్వాతిమూలమునఁ గలయర్థ మరయుదము."నరసింహాస్య సింహోరస్కస్య తస్య సా భామినీ ప్రాణేభ్యోఽపి ప్రియతరా భార్యా నిత్యమనువ్రతా ఓజ స్వినః ప్రియా సా మైథిలీ ధర్షయితుం శక్యా దీప్తస్య హుతా శస్య శిఖేవ సీతా సుమధ్యమా." అని యన్వయము. ఇందుఁ గల విశేషార్థ మేమి? ఓ రావణా! రామమూర్తి మనుష్య మాత్రుఁ డనుకొంటివి కాఁబోలు. పొరపాటే యది. నర

సింహాస్య=అనఁగాఁ గార్యముననుసరించి యెంత భయంకరరూప మునైనను దాల్చును జుమీ. సింహోరస్కస్య = దయారసము ప్రధానముగాఁ గలమనస్సు గలవాఁడైనను శత్రుసంహారము నందు భయానకరసప్రధానమగు నాశయముకలవాఁ డగును. సింహమువంటి వక్షముగలవాఁ డనఁగా నేసారము గలదు ? ఇందు రాముని దేహవర్ణనమేల ? ఉరశ్శబ్ద ముపలక్షణవిధిచే హృదయగతభావ మనునర్థము నిచ్చును. ఇది వీని హృదయ మనఁగా సారమని యర్థమును గ్రహించినట్లే యిందుఁగూడ గ్రహింపవలయును. అట్టి పరమేశ్వరునిభార్య. ప్రాణములకంటె నధికురాలు - అనఁగా నిచ్ఛాశక్తి కదా. సర్వకార్యనిర్వహణ ధురీణ యని సారము. ఓజస్వినః ప్రియా=తేజస్స్వరూపుఁ డగు భగవంతునకుఁ బ్రియురాలు. అనఁగా శ్రీరామునితేజ స్సపా రము. దానిని గాంచినంతనే భస్మ మగుదువు. అట్టి రాము నకుఁ బ్రియురాలు. అనఁగా నాయిరువురు తేజస్స్వరూపము గలవారలని సారము.

> "క్షితౌ షట్పంచాశద్ద్విసమధికపంచాశదుదకే
> హుతాశే ద్వా షష్టిశ్చతురధికపంచాశదనిలే,
> దివి ద్విః షట్త్రింశన్మనసి చ చతుష్షష్టిరితి యే
> మయూఖా స్తేషా మప్యుపరి తవ పాదాంబుజయుగమ్." ౯౮

అని సౌందర్యలహరియందు శ్రీ శంకరభగవత్పాదులు నిర్వ చించిరి.

> "జ్వాలమాలా కులం భాతి విశ్వస్యాయతనం మహత్,
> సంతతగ్ం శిలాభిస్తు లంబత్యాకోశసన్నిభమ్.
> తస్యాంతే సుషిరగ్ం సూక్ష్మం తస్మిన్ సర్వం ప్రతిష్ఠితం.
> తస్య మధ్యే మహానగ్నిర్విశ్వార్చిర్విశ్వతోముఖః.

తిర్యగూర్ధ్వమధశ్శాయీ రశ్మయస్తస్య సంతతా,
తస్య మధ్యే వహ్నిశిఖా అణీయోర్ధ్వా వ్యవస్థితః."

అని శ్రుతియుఁ దెలుపుచున్నది. భగవంతుఁడు భగవతియుఁ దేజస్స్వరూపము గలవారనియు నట్టి యాజానకి నెట్టు లపహరింతువనియు నిందలిసారము.మండుచున్న యగ్నిజ్వాలను బట్టుకొనఁ జాలనట్లని యుపమానము కూడఁ జెప్పఁబడినది. అనఁగా నగ్నిజ్వాలను బట్టుకొనఁ బూనుకొట్టిదో నీప్రయత్నముకూడ నట్టిదే యని సారము. రణే త్వం తేన దృష్టశ్చేత్ తవ జీవితం తదంతం = యుద్ధమున నాభగవంతుని కంటఁబడితివా నీయాయువు పూర్తియైనట్లే యని తెలిసికొనుము.

"ససర్వైస్సచివైస్సార్ధం విభీషణపురోగమైః,
మంత్రయిత్వా తు ధర్మిష్ఠైః కృత్వా నిశ్చయ మాత్మనః." 23

అని మూలము. విభీషణుఁడు లోనగుమంత్రులం గూడి యోజించి, వారు ధర్మరతులు గాన వారియాలోచనము విని ఆమీఁద నీవు కూడ నేకాంతమునఁ గూరుచుండి యోజించి కార్యము నిశ్చయించుకొనుము. ఇపుడు నీ కీయూహ గల్గించినవారు ధర్మనిరతులు కారు. కాన మరల లంకకుం బోయి విభీషణాదులను గూర్చుకొని యోజించి వారియూహలం గనుఁగొని నీవు కూడ మనస్ఫూర్తిగా నాలోచించి యావలఁ జేయఁదగిన దిది యని నిశ్చయించుకొనుమని మారీచుఁ డుపదేశించెననియే యిందుఁ గల భావము. ఈభావము నీక్రింది రామాయణవాక్యమే దృఢపఱుచుచున్నది.

"అహం తు మన్యే తవ న క్షమం రణే
సమాగమం కోసలరాజసూనునా,

ఇదం హి భూయశ్శృణు వాక్యముత్తమం
క్షమం చ యుక్తం చ నిశాచరేశ్వర." ౭౫

మారీచుని నిశ్చిత మిదియేకదా. కావున మారీచునిభావ మిది యని పైన వ్రాసినదంతయు సత్యదూరముకాదనియే స్పష్టము. భగవత్తత్త్వము నెల్లరు ప్రేమింతురనుట కిది యుదాహార ణము కాకపోవునా. కర్మాధీనులై యారూపమునం దుద్వేష మున్నట్లు ప్రవర్తించినను దద్రూపమును బ్రేమింతురనియే మన మెఱుంగవలయును. ఇఁకఁ దరువాతి శ్రీరామాయణకథను బఠించి యందలి సారముంగాంచఁ బ్రవర్తింతము.

మారీచుఁడు శ్రీరామునిపౌరుషమును స్వానుభవమునఁ దెల్పుట.

* రాక్షసేంద్రా! పూర్వము సహస్రగజములబలముగలిగి యనేకాభరణంబులందాల్చి లోకభయంకరుఁడనై భూలోక మునఁ దిమ్మరుచు మునిమాంసము దినుచు దండకాటవిం గొంతకాల ముండితిని. విశ్వామిత్రముని నాపౌరుషమునకు భయంపడి దశరథునొద్దకేగి మారీచుని బాధయడంగ శ్రీరా ముఁడు నాయజ్ఞమును గాపాడవలయును. కాన నాతనిం బంపుమని కోరెను. రాజు మునీంద్రా! నారాముఁడు పండ్రెండువత్సరములు నిండని యీడుకలవాఁడు. అస్త్రవిద్యా రహస్యముల నెఱుంగఁడు. నీవుకోరిన సేనలంగూడి నేనే వచ్చెదను. శత్రువుల వధించి నీమెప్పుగాంతు ననెను. ముని యామాటల నాలకించి శ్రీరాముఁడుతప్ప మఱెవ్వరు నాతనిం బోఁ దోలఁజాలరు. నీవు సామాన్యుఁడవు కా వని నేనెఱుంగు

* ఇది ముప్పదెనిమిదవసర్గమునఁ గలదు.

దును. దేవతలం గాపాడితివి. ఎంతయో సేన నీకడఁగలదు. కాని యాతనిం దెగటార్పఁ దరముగాదు. మీ రిందేయుం డుఁడు. బాలుఁడైననేమి. శ్రీరాముఁడు మహాతేజుఁడు. కాన నతనిం దోడ్కొనిపోవుదు. నీకు మేలే కలుగుఁగాక. అని రామునిం దోడ్కొని ముని తనయాశ్రమమునకుం బోయెను. శ్రీరాముఁ డాయాశ్రమమున ముని యజ్ఞదీక్షఁబూనఁగాఁ గాపాడుచుండెను. అత్తఱి నా శ్రీమంతునకు వయోలక్షణము లగు మీసములు లోనగునవి లేక యుండెను. బ్రహ్మచారి వేషమునకు నుచితములగు లక్షణములతో నొప్పి కన్నుల పండువు చేయుచుండెను.

అత్తఱి నేను నల్లమబ్బువలె దేహము కనఁబడఁగా నా భరణములందాల్చి గర్వమునఁ గన్నుమిన్నుఁగానక యావిశ్వా మిత్రు నాశ్రమమునకుం బోయితి. ఆయుధధారినై రాముఁడు చూచుచుండఁగనే యందుఁ బ్రవేశించితిని. నన్నుం జూడఁగనే యతఁ డించుకయుఁ గలఁతనొందక ధనుస్సును మ్రోయఁజేసెను. అజ్ఞానమున నేనాతని బాలుఁడను నూహకలుగఁగా లెక్కిం పక యాగముఁ జెఱుపఁబూనితిని. శత్రుసూదనుఁడగు నారా ముఁడు తీవ్రశరమును బ్రయోగించెను. ఆబాణఘాతమునకు శతయోజనములకుఁ దరువాతనుండు సముద్రమునఁ బడితిని. తండ్రీ! రావణా! ఆవీరాగ్రగణ్యుఁడు వధింపనొల్లనందున బ్రదికితిని. సముద్రమునఁ బడఁగనే మూర్ఛిల్లితిని. గంభీరజల ములం బడి చాలసేపటి కామూర్ఛతొలఁగఁగా లంకాపురిం జేరితిని. అత్తరుణమున రాముఁడు బాలుఁడు. అస్త్రపాండిత్య మంతగా లేదు. అక్లిష్టకర్ముఁడు. అట్టియీడుననే నావంటి వానిని బాణమునఁ జిమ్మివైచెను. నాతోడివారలం బొలి

యించెను. రాముఁ డట్టివాఁడని నేనెఱుంగుదును. కాన వల దనుచున్నాఁడను. నామాట వినక విరోధింతువేని రాముని మూలమున మహాపద నొందఁగలవు. నీవు చెడుటయు సిరిచే సంపద చేనొప్పు రాక్షసుల దుఃఖభాజనులగాఁజేయుటయు నను నీలాభము లావిరోధమునకు ఫలములుగాఁ గలవు. మహో న్నతిచే మించు లంకానగరము సీతానిమిత్తమున నశింపఁ గలదు. అద్దాని నీవే కనుఁగొనఁగలవు. సర్పములంగూడిన జలాశయముననుండు చేపలు కూడ గరుత్మంతునిచే భక్షింపఁ బడురీతిఁ బాపమును జేసి యెఱుఁగని పుణ్యాత్ములు కూడఁ బా పుల సావాసమునఁ దాము నశింతురు. సకలాలంకరణములం జెలంగు రాక్షసులు నీపాపముచే రామబాణహతులు కాఁగా నీవే చూడఁగలవు. చావు తప్పించుకొనిన రక్కసులు రక్ష కుఁడు లేక భార్యలంబాసి కొందఱు, వారితోడఁ గొందఱును దిక్కులకుఁ బాఱుచుండఁగా నీవే చూచెదవు. రామబాణా గ్నులచే లంకానగరము భస్మముకాఁగా రావణా! చూడఁ గలవు. సత్యమే యిది.

రావణా! మఱొక్కవిషయము నాలకింపుము. పర భార్యాగమనమునకన్న మించిన పాపకార్యము మఱేది యుండును? సహస్రసంఖ్యచే నీకు భార్యలు కలరు. ఇట్టి నీవు పరదారను వాంఛింపకుము. పరదారరతిమాని నిజభార్యా సక్తుఁడవు కమ్ము. కులమానసంపద్రాజ్యజీవితములు నీకుఁ బ్రియ ములేనియైన వానిని రక్షించుకొనుము. సుఖముగ నుండుము. ఎంతమాత్రము శ్రీరామున కపకారముచేయకుము. నీకు క్షేమమునుగోరి నేనింతదూరము పట్టుదలంబూని పలుకు చున్నాఁడను. నామాటల నాలకింపక సీత నపహరింతువేని

నీప్రాణములు శ్రీరామబాణముల కప్పగించి యమపురిం జేరం గలవు.

మహామతులారా! ఈభాగమునం గల విశేషములం బరిశీలింతము.

"విశ్వామిత్రో ఽథ ధర్మాత్మా మద్విత్రస్తో మహామునిః. 3
స్వయంగత్వా దశరథం నరేంద్ర మిదమబ్రవీత్."

అనిమూలము. ఇది రావణునితోం దనపూర్వవృత్తమును దెలుపునపుడు మారీచుండు పలికెను. ఇందొక సందియ మంకురింపంజేయునది కలదు. విశ్వామిత్రుండు దశరథుని కడ కరిగి యడిగినవిషయము. అతఁడు చెప్పినయుత్తరము మారీచుం డెట్లెఱింగెను? అని కొందఱు ప్రశ్నించి యిట్టిలోపము లనేకములు రామాయణమునం గలవందురు. ఇదియొక ప్రశ్నమే కాదు. వీరలప్రవృత్తి నెఱింగిన వాల్మీకియే రామాయణమున నీవిషయముం దెల్పెను. రావణునకు శ్రీరామునిమహత్త్వమును మారీచుండు తెలిపినట్లు మనకెల్లరకు బోధించెను. ఇందు సుబాహువు ప్రస్తావమే లేదు. రామబలపౌరుషకీర్తనమే యిందుం బ్రధానము కాని యప్పుడు జరగినవిషయము నానుపూర్వికముగా నెఱింగించుటకాదు. మహర్షులు చెప్పుకొనుచుండఁగా మునివేషముననున్న మారీచుండు విని యుండవచ్చును. ఆకొందఱలో రావణునకుం గథను వదలకయుండ నతఁడు తెలుపంబూనఁడు. అది యందులకు సమయముకూడం గాదు. ఏవిషయమును దెలుపుట కేచోటు ముఖ్యమో యందే యది చక్కంగాం దెలుపంబడును. ఇతరస్థలముల నయ్యది సంగ్రహరూపముగా నుండును. కర్ణాకర్ణికగ

నాకర్ణించువారు పలుకుటలో నించుకభేదము కూడఁ గనంబడును. కాన నట్టివానిచే నొకలోపము కూడ గ్రంథభాగమునకుం గలుగదు.

"శోభయన్ దండకారణ్యం దీప్తేన స్వేన తేజసా,
అదృశ్యత తతో రామో బాలచంద్ర ఇవోదితః." ౧౫

అని మూలము. "స్వేన స్వాసాధారణేన తేజసా దండకారణ్యం శోభయ న్నితి మయూరగ్రీవా సదృశస్వకాంత్యా శ్యామారుణకాంతిం వర్ధయ న్నిత్యాచార్యాః.తాదృశ తేజోవత్త్వేఽప్యనుద్యోగదాయిత్వమాహ. బాలచంద్ర ఇతి" అని తనిశ్లోకిటీకయు నీయర్థమునే వెల్లడించెను. స్వేన=తనదగు, తేజసా=తేజస్సుచేత, దండకారణ్యం శోభయన్=దండకారణ్యమును బ్రకాశింపఁజేయుచు, రామః ఉదితః బాలచంద్ర ఇవ అదృశ్యత=రాముఁ డుదయించిన బాలచంద్రునివలె నగపడెను. ఉదయించు బాలచంద్రుని నుపమానముగాఁ జెప్పనేల? దండకారణ్యమును బ్రకాశింపఁజేయు నంతటి తేజస్సుగల రామునకు బాలచంద్రు నుపమానముగాఁ జెప్పుటచే విశేష మిందేదియో యుండు నని యూహింపవలయు. బాలచంద్రుఁ డనఁగా నత్యల్పకళలుగలవాఁ డని కదా యర్థము. దానికిఁ దో డుదయించుటయునని చెప్పుటచే నింకను స్వల్పప్రకాశము కలవాఁ డనియే యర్థమగును. అట్టిచంద్రుఁడు లోకము నెట్లు ప్రకాశింపఁ జేయఁజాలును? ఆయుపమానమున దండకాటవిని శ్రీరాముఁ డట్లే ప్రకాశింపఁజేయఁజాలఁ డనియే భావము కదా. కావున మహాకవి విశేషార్థము మనస్సునం దుంచుకొనియే యీయుపమానముం జెప్పెనని మన మరసి తెలిసి

కొనవలయును. బాలచంద్రోపమానము నిష్కళంకప్రకాశత్వ ద్యోతకము. 'ఉదితః' అనునది ఆగామ్యానందలాభద్యోతకము. దండకారణ్యమ్ = అనుటంజేసి లోకమునెల్ల నని భావము. భగవంతుఁడగు రాముఁడు నైజనిష్కళంక తేజస్సుచే స్వపక్షపరపక్షభేదములు లేక యెల్లర వికసింపఁజేయుచుం గనఁబడె నని మారీచునిభావమై యుండు నని మన మూహింపవలయును. శత్రువుగానుండు మారీచునకుంగూడ భావి పుణ్యలోకప్రాప్తిరూపమహాలాభము గలుగఁ జేయువాఁడు కావున శ్రీరాముఁ డానందప్రదుఁడే యయ్యెను. భగవద్దర్శన మెల్లరకు నానందజనకమే. దాని యనుభవము మాత్రము కర్మానుసారము వేఱుగా నుండును. ఇతరులదృష్టికి నప్పటికిఁ గష్టఫలదాయకముగా నుండినను భావిశుభఫలదముగా నది వాస్తవమున కుండును. కావున భగవద్దర్శన మెల్లరకు సత్ఫలప్రదమే యనవలయును. వేఱొకపల్కు వచింప వలనుపడదు.

"సుదుర్దర్శ మిదం రూపం దృష్టవానసి యన్మమ,
దేవా అప్యస్య రూపస్య నిత్యం దర్శనకాంక్షిణః. ౫౨
నాహం వేదైర్న తపసా న దానేన న చేజ్యయా,
శక్య ఏవం విధో ద్రష్టుం దృష్టవానసి మాం యథా. ౫౩
భక్త్యాత్వనన్యయా శక్య అహమేవం విధోఽర్జున,
జ్ఞాతుం ద్రష్టుం చ తత్త్వేన ప్రవేష్టుం చ పరంతప. ౫౪
మత్కర్మకృన్మత్పరమో మద్భక్తః సంగవర్జితః,
నిర్వైరస్సర్వభూతేషు యస్స మామేతి పాండవ." ౫౫

గీతా. ౧౧-అధ్యాయము.

అను శ్రీకృష్ణవాక్యములం బరిశీలించినచో భగవంతుని స్వీయ తేజోరూపము సుదుర్దర్శ మనియే తేలెడిని. ఆరూపమును దేవతలు నెల్లపుడు కోరుదురు. వేదపాఠము తపస్సు దాన యజ్ఞములు చేసినను దానిం జూడ శక్యము కాదఁట. భక్తిచేఁ జూడ శక్యమగునఁట. భక్తి లేక వేదపాఠాదు లొనరించిన నిష్ఫలములే యగును. భక్తికలిగి యవి చేయకున్న నిదియు నిష్ఫలమే యగు. ఐన నీవాక్య మెట్లు సరిపడును? అనఁగా నిద్దానినుండి యర్థము నిట్లు గ్రహింపందగు. అనన్యభక్తి యుండవలయును. అనఁగా

"సర్వభూతస్థమాత్మానం సర్వభూతాని చాత్మని,
ఈక్షతే యోగయుక్తాత్మా సర్వత్ర సమదర్శనః. ౨౯
యో మాం పశ్యతి సర్వత్ర సర్వం చ మయి పశ్యతి,
తస్యాహం న ప్రణశ్యామి స చ మే న ప్రణశ్యతి. ౩౦
సర్వభూతస్థితం యో మాం భజత్యేకత్వమాస్థితః,
సర్వథా వర్తమానోఽపి స యోగీ మయి వర్తతే." ౩౧

గీత. ౬-అధ్యా.

అని శ్రీకృష్ణభగవంతుఁడే వచించినరీతిగా సమదర్శనుఁడు కాక, దేనిని జూచినను భగవత్స్వరూపమందుఁ గల దను కొనక యెన్ని వేదములు పఠించినను దానాదు లెన్ని యాచరించినను నిష్ఫలము లనియు, నట్టిదృష్టి లేనిభక్తికూడఁ గపట భక్తియే యనియు, భక్తిజ్ఞానవైరాగ్యములను వేఱుచేసి దేనికదే స్వతంత్రతగల దనుట వెఱ్ఱితనమనియు, నన్నియుఁ గూడిన దానినే భక్తియనియో జ్ఞానమనియో వైరాగ్యమనియో పిలువవచ్చుననియు, నాసమిష్టిరూపమే భగవంతుఁడు భక్తి యని తెలిపె ననియు, నట్టిది లేనిచో వేదాదులు భగవత్కార

ణాపాత్రునిగాఁ దమ్మాశ్రయించినవానిని జేయఁజాలవనియు, వేదాదుల నాశ్రయించినవా రెల్లరు నట్టి భక్తిగలవారలై యదియు నొకభగవదారాధనమని గ్రహింపవలయుననియు, నట్టితఱినే యవి సంపూర్ణఫలదము లగు ననియు నీభాగము నుండి మనము గ్రహింపవలయును.

"మాం తు దృష్ట్వా ధనుస్సజ్యమసంభ్రాంతశ్చకార సః. ౧౭
అవజానన్నహం మోహా ద్బాలోఽయ మితి రాఘవం,
విశ్వామిత్రస్య తాం వేది మభ్యధావం కృతత్వరః. ౧౮

అని మూలము. నన్నుంగాంచి శ్రీరాముఁడు తొందఱపడక ధనుస్సు సజ్యము చేసెను. అను నీమారీచుని వాక్యమునం దొక యర్థము కలదు. అసంభ్రాంతః = అనునది గంభీరార్థబోధకము. మునియాగమును బాడుచేయ నరుదెంచిన మారీచునింగాంచి త్వరపడక ధనుస్సును శ్రీరాముఁ డెక్కుపెట్టెను. అనఁగానే శ్రీరాముఁడు సమయోచితజ్ఞానము లేనివాఁ డనియే సామాన్యులకుఁ దోఁచవచ్చును. కాని యందుఁగల విశేషార్థమును గ్రహించిన నది యదృశ్యమగును. శ్రీరామునికంట మారీచుఁడుపడఁగనే యీతని కిది మృతికాలము కాదని గ్రహించి భావికర్మగతుల నెఱింగి మెల్లఁగా ధను స్సెక్కుపెట్టెను. సుబాహుప్రభృతు లప్పటికి రాలేదు. వారు వచ్చినఁగదా త్వరపడవలయును? ఇది యీభాగమునుండి గ్రహింపవలయు. ఇది యాశ్రీరాముని సర్వజ్ఞత్వమును బ్రకటించుచున్నది. ఈ యర్థము మారీచుఁ డెఱింగియే యిపుడు తెలుపుచున్నాఁ డనుట కీక్రిందివాక్య ముదాహరణమగును. "మోహాదయం బాల ఇతి రాఘవమవజానన్" అజ్ఞానమున శ్రీరాముని బాలుఁ డని తిరస్కరించితిని. ఇపు డేమి తోఁచినది.? భగవంతుఁ

డనియే అని కదా దీనిభావము. భగవద్దర్శన మవివేకులకుం గూడఁ దటాలున వివేకము గల్గింపకపోయినను గ్రమముగా వివేకమును గల్గించునని మన మెఱుంగవలయును. ప్రతి వాక్యమునందును మారీచుఁడు శ్రీరాముని పరమేశ్వరత్వ మును వెల్లడించెననియుఁ, గర్మము సత్ఫలము నతనికి నీయఁ బూనె ననియు మనము నిశ్చయించు కొనవలయును. ఈవిష యమునే ఈక్రిందిమూలము దృఢపఱచుచున్నది

"నేచ్ఛతా తాత మాం హంతుం తదా వీరేణ రక్షితః,
రామస్య శరవేగస్య నిరస్తో ఽహ మచేతనః." ౨౦

అని. ఇచ్ఛయింపకపోవుటచే నేను జావు తప్పించుకొని ప్రాణ ముల నిలుపుకొనఁగల్గితిని. అనఁగా భావమేమి? పైన వ్రాసి నదే కాక మఱేమగును?

"అకుర్వంతో ఽపి పాపాని శుచయః పాపసంశ్రయాత్,
పరపాపైర్వినశ్యంతి మత్స్యా నాగహ్రదే యథా." ౨౬

అని మూలము. పాపసంసర్గము పనికిరా దనునీతి నీమూలము బోధించుచున్నది. పాపములు చేయనివారుకూడఁ బాపుల నాశ్రయించి వారిపాపములచే నశింతురు. మడుపునందున్న చేఁపలు సర్పసంసర్గమున గరుడునిచే మృత్యువు నొందినట్లు అనఁగా దుస్సంసర్గము మానవలయు ననియు లేకున్న మహా హాని సంభవించుననియు భావము. దుస్సహవాసము వదల వలయు నను నదియే దీనిసారము. ఈభావమునే భర్తృహరి

"వాంఛా సజ్జనసంగమే పరగుణే ప్రీతిర్గురౌ నమ్రతా
విద్యాయాం వ్యసనం స్వయోషితి రతిర్లోకాపవాదాద్భయం,

భక్తిశ్శాలిని శక్తిరాత్మదమనే సంసర్గముక్తిః ఖలే
యేష్వేతే నివసంతి నిర్మలగుణాస్తేభ్యో నరేభ్యో నమః.''

అని నీతిశతకమున "సంసర్గముక్తిః ఖలే" అనువాక్యముచే వెలిఁబుచ్చిరి. ఈవిషయమే మనుస్మృతియందు

''బ్రహ్మహత్యా సురాపానం స్తేయం గుర్వంగనాగమః,
మహాంతి పాతకాన్యాహు స్సంసర్గశ్చాపి తైస్సహ.'' ౫౪

అధ్యా-౧౧.

నాలుగు మహాపాపములను దెలిపి తత్సంసర్గమైదవదగు మహాపాపమనుట యది తప్పక చేయరానిదనియే కదా. శ్రీరామాయణము నీతిసారమనుభావము నిది తెలుపుచున్నది. మారీచుఁడు తపస్సానరించి భగవంతుని దర్శించినందున నిట్టినిర్మల జ్ఞానము కలవాఁ డయ్యె నని మన మూహింపవలయును.

మారీచుఁడు రామమహత్త్వమును రావణునకుఁ దెలుపుట.

* బాల్యమున శ్రీరాముఁ డట్టి యుద్ధసమయమున నెట్లో మన్నించి నన్ను వదలిపెట్టెను. ఆతనికిఁ బ్రాయము వచ్చినపిదప సాగినవృత్తాంత మొకదానిం దెలిపెద. చక్కఁగా నాలకింపుము. ఆనాఁడు దెబ్బలుతినిన నేనంతట నూరకయుండక మరలఁ బూర్వవైరమున మృగరూపమును ధరించి యిరువురు రక్కసులంగూడి దండకాటవిం జొరఁబడితిని. మునుల నగ్నిహోత్రముల యొద్దను బుణ్యతీర్థాదులయొద్దను ధర్మకార్యములకు విఘ్న మాచరింపఁ దిరుగుచు నడల్చుచుంటిని. ఋషులం గొందఱం జంపి రక్తపానము చేయుచు మాంస

---

* **ఇయ్యది ముప్పదితొమ్మిదవసర్గమునఁ గలదు.**

ములం దినుచుంటిని. గర్వమున విఱ్ఱవీఁగుచుంటిని. ఒకప్పుడు మునివేషమున ధర్మకార్యనిరతుఁడగు శ్రీరాముని, మహాభాగయగు సీతను లక్ష్మణుని దారసిల్లితిని. వాఁడి కొమ్ములుగల జింకవలెఁ గనంబడుచు నానాఁడు రాముఁడు కొట్టినదెబ్బకు నాగ్రహించి వైరమును మఱువక తెలివిలేక యిపు డీరాముఁడు మునివేషధారిగానున్నాఁడు. నన్నేమియు నిపుడు చేయఁజాలఁడని యూహించి యీసమయమునఁ జంపఁ దగు నని తలంచి సర్వభూతహితుఁడగు రాముని ధిక్కరించి యాతని పైఁబడ నుంకించితిని. ఆరాముఁ డాకర్ణాంతము నారిలాగి మహావేగము గల మూఁడు వాడిబాణములు వైచెను. అవియొక్కసారి మాపైకిఁ బరుగిడెను. ఆతనిశక్తి నెఱింగినవాఁడ నగుటఁ బాఱిపోతిని. పాఱిపోవు వారి నా శ్రీరామునిబాణము లించుకేని బాధింపవు. కాన నాప్రాణములు నిలిచినవి. నాయనుచరులిరువు రాతనిపై నురవడించి మృతులైరి. ఆనాఁ డట్లు ప్రాణములఁ దక్కించుకొని యిఁక నిట్టి దుష్కార్యములు చేయరాదని నిశ్చయించి తపోనిష్ఠ నుండఁబూని యోగాభ్యాసము చేయుచు నిచ్చోట నున్నాఁడను. ఇప్పటికి నాకన్నులకు మాత్రము ప్రతివృక్షమునందు నా శ్రీరాముఁడు నారచీరలు కృష్ణాజినము ధరించి ధనుర్ధారియై యమునిరీతిఁ గనంబడుచున్నాఁడు. శ్రీరాముఁ డొక్కఁడే వృక్షముకడ నిలిచియున్నట్లగపడువాఁడు కాఁడు సుమా. సంఖ్యాతీత శ్రీరామరూపములు నాకుఁ బొడకట్టుచున్నవి. ఇంతయేల? ఈయరణ్యమంతయు శ్రీరామమయముగనే నాకుఁ గనంబడుచున్నది. ఇది శ్రీరామమాయచేఁ గలిగినది కాదు. ఆతఁడు లేనిచోటను గూడ రాముఁడే నాకుం గనంబడుచున్నాఁడు. జాగ్రదవస్థ

యందు మాత్రమే కాదు. స్వప్నమునందును రామునినే కాంచుచు నులికిపడుచున్నవాఁడను. శ్రీరామునివలని భీతిచే రేఫము మొదటఁగల రత్నాదిశబ్దములు వినఁబడినంతనే రాముని పేరే వినఁబడు నేమో యన్న భయము నాకుఁ గలుగు చుండును. ఆపదమున రెండవయక్షరము మఱొకటిగా వినఁబడినపిదప నాభయము నివర్తించుచున్నది. రామునిమహా త్త్వము నేను జక్కఁగా నెఱుంగుదు. కాన నీవాతని మాఱ్కొనఁదగదు. బలి నముచి లోనగువారిని వధింపఁ జాలును. రావణా! నీకుఁ గల పగఁదీర్చుకొనఁ గోరుదు వేని రాముని మాఱ్కొని పోరాడుము. అది శక్యము కాదని తోఁచిన ఖరాదివధమునకు నోర్చుకొని యూరకయుండుము. నన్ను బ్రదుకనీయఁగోరుదువే నా శ్రీరాముని వార్త మాత్ర మిటఁ జేయకుము. లోకమునందు ధర్మానుష్ఠానతత్పరులగు సాధువు లనేకులు తాము నిర్దోషులయ్యు నితరులయపరాధ ముల మూలమున నాశనము నొందినవా రున్నారు. నేను గూడ సాధువర్తనము కలవాఁడనై నను నీయపరాధమునఁ జత్తును. ఏది యుక్తమని నీకుఁ దోఁచునో యింక నట్లె యొన రింపుము. ఆప్రస్తావము నాకక్కఱలేదు. నీవెంబడి నేను మాత్రము రాను. మహాబలపరాక్రమాదుల నధికుఁడగు నా రాముఁడు రక్కసులకందఱకు యముఁడు కాకపోవునా? పరులకు శ్రమముకల్గించుపనుల నాతఁడు చేయఁడు. మనవిషయ మున నపకారము చేసినవాఁ డయ్యెఁ గదా యని పలుకుదు వేమో. శూర్పణఖ సీతను జంపఁబూనఁగా రాముఁ డట్లు చేసెను. ఖరుఁడు మాఱ్కొనరాఁగా నాత్మరక్షణ మావశ్యము గాన పయైన్యముగ నాతని వధించెను. ఈకార్యమునం దాతని యప

రాధ మేమి గలదు? సత్యము పలుకుము. బంధువవగు నీకు హితము నేనుగోరి పలుకుచున్నవాఁడను. దాని నొప్పుకొనవేని యుద్ధరంగమున రామబాణహతుఁడవై సబంధువుఁడవై యసువులఁ బాయఁగలవు.

మహామతులారా! ఈభాగమునఁగల విశేషార్థములఁ దెలిసికొనవలయును.

"ఇదానీమపి యద్వృత్తం తచ్ఛృణుష్వ నిరుత్తరమ్. ౧
రాక్షసాభ్యా మహం ద్వాభ్యా మనిర్విణ్ణస్తథాకృతః,
సహితో మృగరూపాభ్యాం ప్రవిష్టో దండకావనమ్." ౨

అని మూలము. శ్రీరాముఁ డరణ్యవాసమున కరుదెంచి యించు మించుగాఁ బదుమూఁడుసంవత్సరము లైనవని తేలెడిని. ఈ నడుమ మారీచునివార్త లేదు. ఈవిషయమిపు డెట్లు చెప్పఁబడెను? అని సంశయింప నవకాశము కలదు. మారీచునివార్త రాముఁడు వినియున్నవాఁ డని నలువదిమూఁడవసర్గమునందు

"ఏతేన హి నృశంసేన మారీచేనాకృతాత్మనా,
వనే విచరతా పూర్వం హింసితా మునిపుంగవాః." ౩౮

అను నీమూలము తెలుపును. శ్రీరామునకు మారీచునివృత్తాంతము మునులమూలమునను స్వానుభవమునను దెలియు ననియుఁ దేలెడిని. ఆసమయముల నావార్తలం దెలుపక యిపు డేల చెప్పవలయు ననరాదు. అది గ్రంథకర్తల యిచ్ఛాధీనము. కథాక్రమమునకు భంగము రాకయున్నంజాలును.

"అగ్నిహోత్రేషు తీర్థేషు చైత్యవృక్షేషు రావణ,
అత్యంతఘోరో వ్యచరం తాపసాన్ సంప్రధర్షయన్. ४
ఋషిమాంసాశనః క్రూర స్తాపసాన్వనగోచరాన్,
తథా రుధిరమత్తోఽహం విచరన్ ధర్మదూషకః. ౬

ఆసాదయం తదా రామం తాపసం ధర్మచారిణం,

వైదేహీం చ మహాభాగాం లక్ష్మణం చ మహారథమ్." ౭

అని మూలము. అగ్నియుఁ దీర్థములు చైత్యవృక్షములు మును లకుం బ్రియములని యిది తెలుపుచున్నది. పాంథులు విశ్ర మింప మార్గములు కలియుతావుల నిలిపిన వృక్షములు చైత్యము లనఁబడును. అందు వనదేవతలు రుద్రసేవకులు నివ సించియుందురు. మును లందుఁ గూరుచుండి సత్కథాకాలక్షేప ములు చేయుదురు. అత్తఱి వారిని బాధించుట రాక్షసులకుఁ బ్రీతి. ఏల? అనఁగా దేవతల కీసత్కార్యములు బలాభివృద్ధి జనకములు. కావున నాకార్యముల కోర్వక రక్కసులు మును లను బాధింతురని మన మెఱుంగవలయును.

"యే వృక్షేషు సస్పింజరా నీలగ్రీవా విలోహితాః."

అని శ్రుతియు బోధించుచున్నది. వృక్షరాజములయందు రుద్రానుచరు లుందురనుట సత్యము కదా. మహర్షులమాంస ముల దినువాఁడ నగుచుఁ గ్రూరుఁడనై మహర్షులను భయ పెట్టుచు ధర్మదూషకుఁడనై చరించుచుండితి నని మారీచుఁడు పల్కెను. తాను దుష్టుఁడ నని చెప్పుకొనునా యని కొంద అందురు. ధర్మదూషకుఁడ నని చెప్పుకొనుటయే యసంగత మని కొందఱందురు. తాఁ జేయు కార్యము నీచమైనదని తెలిసి నంతనే దానిని మరలఁ జేయఁగలఁడా యని కొంద ఱందురు. కాని యీప్రశ్నములన్నియు వెఱ్ఱివారివే యనవలయును. రాక్షసులు తమకార్యములు శాస్త్రసమ్మతములా కావా యని యెఱుంగనంత మూర్ఖులు కారు. విద్వాంసులే. కాని దేవత లపైఁ గలద్వేషమున వారికిఁ దోడ్పడువారలనే బాధింతురు.

క్రూరకార్యములు చేయువా రెల్లరును దమచేయుకార్యములు మంచివని భావించువారు కారు. తెలిసియుఁ గ్రూరకర్మ ఫలముగ నట్టి దుష్కార్యముల నొనరింతురు. మారీచుఁడు తపోనిరతుఁడు. శ్రీరామునిచే మృతినొందఁగలభాగ్యము గలవాఁడు. తపోబలముగలవాఁడైనను గర్మానుసారము వధింపఁబడఁదగినవాఁడు కావునఁ దదనుకూలములగు కార్యములనే చేయుచుండెను. ఎట్టితపస్సు నొనరించినను దత్ఫలము కర్మానురూపముగనే యుండును గాని విరుద్ధముగా నుండఁజాలదని మన మెఱుంగవలయు.

"సముద్రాంత స్తతో ముక్త స్త్వావుభౌ రాక్షసౌ హతౌ,
శరేణ ముక్తో రామస్య కథం చిత్ప్రాప్య జీవితమ్. ౧౩
ఇహ ప్రవ్రాజితో ముక్త స్తాపసో உహం సమాహితః."

అని మూలము. మూవురు రాక్షసులపై శ్రీరాముఁడు మూఁడువాడి నారాచములు వైచెను. నే నవ్వానిశక్తి నెఱింగినవాఁడను గావునఁ బాఱిపోయితిని. వారు నిలిచినందునం జచ్చిరి. ఎట్లో బ్రదికి యిందుఁ దపస్సొనరించుచున్నాఁడను. అని మారీచుఁడు పల్కెను. "ముక్త ఇతి. పలాయితేషు రామశరాప్రవృత్తేరితి భావః." అని వ్యాఖ్య. రాముఁడు వైచిన బాణములు పాఱిపోయినవారిని బాధింపవు. బాణములకుఁ బ్రాణము గలదా? ఏల బాధింపవు? అనఁగా భావమేమి? భగవంతుఁడేమి సంకల్పించెనో యారీతి నాబాణములు పనిచేయును. వాని కేశక్తియు లేదు. భగవత్సంకల్పమే సకలశక్తులు గలది. అత్తఱి శ్రీరామునిసంకల్పము మారీచుఁడు చావరాదు. తక్కుంగల యిరువురు జీవింపరాదు. భావికార్యమున మారీచుఁడు నాకుఁ దోడ్పడఁగలఁడు. వధించుట కదియే సమయము.

అనునదియే శ్రీరాముని సంకల్పము. అని మన మెఱుంగ నగు. దీనిచేత శ్రీరాముని సర్వజ్ఞత్వము తేటపడుచున్నది. ఇందుఁ బరువెత్తినవారిని శ్రీరామబాణము వధింపఁజాలదనునదియే ప్రధానముగా గ్రహింపఁదగినది. ఇప్పట్టున భాషాంతరము నొనరించినవారి విధ మెఱుంగుదము. విమర్శకులను బక్షపాత మూనకుఁడని ప్రార్థింతము.

తే. "చాప మెక్కిడి నాయున్న • చాయఁ జూచి
గరుడ మారుత నిస్వన • కలితవజ్ర
సన్నిభాశుగములమూఁటి • సరగ విడువ
నులికితిని వాని వేగంబు • నెఱుఁగుకతన." ౭౧౩

క. కావున నే బ్రదికితి నా
తోవచ్చిన వారు వాఁడి • తూపులు దాఁకన్
బో విడిచిరి ప్రాణంబుల
నేవానికి వశము రాము • నెదిరియుం బ్రదుకన్." ౭౧౪

వావిలికొలనువారి రామాయణము.

క. "పరుగెత్తితి శ్రీరాముని
శరము పలాయితుని జంపఁ • జన దనునియతిం
జరఁగుట దద్బాధను గన
కరయుంబునఁ బాఱినాఁడఁ • గ్రవ్యాదేశా." ౧౦౦౨

అనునది నారామాయణమునఁ గలపద్యము.

ఇందుఁ జేఁటభారత మన నెద్దియో విమర్శకు లెఱుంగుట తెలుఁగు. శ్రీరామాయణమునుండి యేయేయర్థములు ముఖ్యముగా గ్రహింపఁదగునో వాని నెఱుంగకయున్న నదేటి ఫలము?

"వృక్షేవృక్షే చ పశ్యామి చీరకృష్ణాజినాంబరమ్. ౧౪
గృహీతధనుషం రామం పాశహస్తమివాంతకం,
అపి రామసహస్రాణి భీతః పశ్యామిరావణ. ౧౫
రామభూతమిదం సర్వమరణ్యం ప్రతిభాతి మే,
రామమేవ హి పశ్యామి రహితే రాక్షసాధిప. ౧౬
దృష్ట్వా స్వప్నగతం రామముద్భ్రమామి విచేతనః."

అని పలూలము. తఱచుగా భగవంతుని దూషించువారు తత్కారుణకు నితరులకంటెఁ బాత్రులే యగుదురు. దానియను భవము సాధువులవంటిది గాదని తోఁచును. లోకదృష్టికిం గ్రూరముగనే తోఁచినను సత్యమరయ నది దయారసఫలమే యని పొడకట్టును.

"సమం పశ్యన్ హి సర్వత్ర సమవస్థితమీశ్వరం,
న హినస్త్యాత్మనాత్మానం తతో యాతి పరాం గతిమ్." ౨౮

అధ్యా-౧౩.

అను నీగీతావాక్యము పైనవ్రాసినయర్థమునే సూచించును. కాని సాధుబుద్ధిచే నట్లు భగవంతుని జూడవలయునని కదా దానిభావము. దుర్బుద్ధుల కెట్లు లది స్థిరపడును? అందు లేని సార్వకాలికభావము కూడ నట్టిదే యగును. ఎందుఁ జూచినను భగవద్రూపమే కనంబడుటయు నొకపుణ్యవిశేషమే యనవలయు. అది లేకయున్న నాస్మరణము తద్రూపదర్శనము కలుగు టెట్లు? కావునఁ బ్రాక్సుకృతవిశేషముననే యది కలుగును. దుష్కర్మఫలముగా భగవంతునియందు వైరము కలుగును. ఫలము సత్కర్మఫలమే యగును. కావున నెవ్విధమునఁ గాని భగవంతుని స్మరించుభాగ్యము తద్రూపమును దర్శించు పుణ్యము కలుగుట తత్కృపాపాత్రతఁ గల్గించుటకే యని మన

మెఱుంగవలయును. నాస్తికులందఱు భగవత్కృపాపాత్రులే యగుదురా యనరాదు. విరోధముగాని భక్తిగాని యాస్తికులకే కుదురుంగాని నాస్తికుల కది యలవడదనుట సత్యము. స్వప్నమునఁగూడ రామరూపమును గాంచి భయంపడుదు నని మారీచుఁడు పల్కెను. భగవంతునిచేతిలో (?) మృతినొందఁగలవాఁడు కావుననే యారూపము భీతికరమయ్యెను. అదియే మహర్షులకు మహానందజనకమగుచుఁ గన్పడును. మహాభక్తుఁడగు నర్జునుఁడు

"రూపం మహత్తే బహువక్త్రనేత్రం
మహాబాహో బహుబాహూరుపాదం,
బహూదరం బహుదంష్ట్రాకరాళం
దృష్ట్వా లోకాః ప్రవ్యథితాస్తథాహమ్. ౨౪
దంష్ట్రాకరాళానిచ తే ముఖాని దృష్ట్వైవ కాలానలసన్నిభాని,
దిశో న జానే న లభే చ శర్మ ప్రసీద దేవేశ జగన్నివాస." ౨౫

అని భగవంతునిరూపముం గాంచినపుడు ప్రార్థించెను. ఏల? అనఁగా యుద్ధసమయమున నట్లే కనఁబఱుపవలయు నని యెంచినకారణమున భీతికరముగాఁ జూపట్టెను. ప్రార్థింపఁగనే సౌమ్యముగఁ గనఁబడియెను.

"దృష్ట్వేదం మానుషం రూపం తవ సౌమ్యం జనార్దన,
ఇదానీ మస్మి సంవృత్తః సచేతాః ప్రకృతిం గతః." ౫౧

అని యర్జునుఁడు పలికెను. కార్యమునుబట్టియు భావికర్మఫలములనుబట్టియు భగవద్రూపము కనఁబడుచుండు నని మన మెఱుంగం దగు.

"అహం తస్య ప్రభావజ్ఞో న యుద్ధం తేన తే క్షమమ్." ౧౦

అని మారీచుఁడు పల్కెను. "ప్రతాపజ్ఞః" అనక "ప్రభావజ్ఞః" అనుటంజేసి తపోనిష్ఠనుబట్టి శ్రీరామమాహాత్మ్యము నసఁగా నాతని యవతారకారణము నెఱింగె నని తోఁచుచున్నది. ఎట్టిదుష్కర్మునైనను దపస్సు జ్ఞానిగాఁ జేయు నని మనము నమ్మవచ్చును.

"బహవస్సాధవో లోకే యుక్తా ధర్మమనుష్ఠితాః. ౨౦
పరేషా మపరాధేన వినష్టా స్సపరిచ్ఛదాః,
సోఽహం తవాపరాధేన వినశ్యేయం నిశాచర. ౨౧
కురు యత్తే క్షమం తత్త్వ మహం త్వా నానుయామి హ."

అని మూలము. పరులదుష్కర్మమూలమున ధర్మానుష్ఠానతత్పరులగు సాధువులుకూడ నశింతురు. అట్లే నేనుగూడ నీయపరాధమున నశింతును. నీకేది యిష్టమో యట్లు చేయుము. నేను మాత్రము నీవెంట రాను. అని మారీచుఁ డనియెను. దీనిచే మారీచుఁడు దనకుఁ జావు దప్పదనియు రావణుఁడు మృతి నొందుననియు నెఱుంగునని పొడకట్టెడును. సాధువులు పరుల యపరాధములచే నశింతురనునది యుక్తమా యని ప్రశ్నించువారు కలరు. ఎవ్వారుకాని కర్మఫలము ననుభవింపక తప్పించుకొనరాదు. పూర్వజన్మములఁ గొన్ని దుష్కృతములు చేయుటంబట్టియే దుష్టులసంగతి కుదురును. అదియే వారిదుష్కర్మములను దెలుపును. తత్ఫల మనుభవింపక మాను టెట్లు?

"అకర్మణశ్చ బోద్ధవ్యం గహనా కర్మణో గతిః."

అను భగవద్వాక్యము వ్యర్థము కాదుకదా.

"యది శూర్పణఖాహేతో ర్జనస్థానగతః ఖరః. ౨౩

ఆభివృత్తో హతః పూర్వం రామేణాక్లిష్టకర్మణా,
అత్ర బ్రూహి యథాతత్త్వం కో రామస్య వ్యతిక్రమః." ౨౪

అని మూలము. శూర్పణఖమాటల నమ్మి ఖరాసురుఁడు దుర్వృత్తుఁడై రాముని మార్కొనెను. ఇతరుల బాధింపని కార్యము లొనర్చువాఁడైనను శ్రీరాముఁడు వానిని వధించెను. ఇందు శ్రీరాముని యకార్య మేమిగలదో నిజముగా నెంచి పల్కుమా యని మారీచుఁడు ప్రశ్నించెను. దుర్వృత్తులందఱు హతులైరి. నీవు నట్టివాఁడవే యగుదువేని అట్లే యగుదువు. భగవంతుఁ డొరులను బాధింపఁడు. చంపుట బాధాకరకర్మము కాదా యన్నఁ గాదు. అదియు ననుగ్రహమే యగును ఔషధ మప్పటికి హితముగాకున్నను బిదప మహాక్షేమమును గల్గించునట్లు భగవత్కృతశిక్షకర్మానురూపమై భావిశుభోదయ హేతువగును. కాన నయ్యది యనుగ్రహవిశేషమే యన వలయు నని మారీచుఁడు తెలిపెను. ఇట్టు లీసర్గమున మహాముని వాల్మీకి మారీచునియుపదేశమూలమున భగవత్తత్త్వము దెలిపెను. కర్మసిద్ధాంతమును వెల్లడించెను. కావున మన మీభాగమును బఠించి సత్కర్మానుష్ఠానతత్పరులమగుచు భగవంతుని సర్వవస్తుస్వరూపునిగాఁ గాంచ నభ్యసింపవలయును. అంతియకాని కొన్నిరూపము లాయనవి కావని మధ్యవైష్ణవులు పల్కురీతి ననుసరింపరాదు. ఏరూప మెవ్వానికి సుందరముగాఁ దోఁచునో యారూపమున నాసర్వవ్యాపకు నారాధింపవలయు ననియే యిందుఁగలసారము.

ఇట్లు మారీచుఁడు రావణునకు శ్రీరామచంద్రప్రభావము బోధించెను. రాఁగలయాపదలనెల్ల నెఱిఁగించెను. తన

చావు తప్పదనియుఁ దెలిపెను. ఈవిషయమునే యధ్యాత్మ రామాయణ మేలాగు బోధించెనని పరిశీలింతము. ఇందు రావణుఁడు రెండుసారులు మారీచునికడ కరిగినట్లు లేదు.

"కేనేద ముపదిష్టం తే మూలఘాతకరం వచః,
స ఏవ శత్రుర్వధ్యశ్చ యస్త్వన్నాశం ప్రతీక్షతే.
దండకేఽపి పునరప్యహాం వనే పూర్వవైర మనుచింతయన్ హృది,

... ...

రక్ష రాక్షసకులం చిరాగతం తత్స్మృతౌ సకలమేవ నశ్యతి.
తవ హితం వదతో మమ భాషితం పరిగృహాణ పరాత్మని రాఘవే,
త్యజ విరోధమతిం భజ భక్తితః పరమకారుణికో రఘునందనః.
అహమశేషమిదం మునివాక్యతోఽశృణవమాదియుగే పరమేశ్వరః,
బ్రహ్మణార్థిత ఉవాచ తం హరిః కిం తవేప్సిత మహం కరవాణితత్,
బ్రహ్మణోక్త మరవిందలోచనం త్వం ప్రయాహి భువిమానుషంవపుః.

... ...

అతో న మానుషో రామస్సాక్షాన్నారాయణోఽవ్యయః,
మాయామానుషవేషేణ వనం యాతోఽతినిర్భయః.
భూభారహరణార్థాయ గచ్ఛ తాత గృహం సుఖం,
శ్రుత్వా మారీచవచనం రావణః ప్రత్యభాషత.
పరమాత్మా యదా రామః ప్రార్థితో బ్రహ్మణా కిల,
మాం హంతుం మానుషో భూత్వా యత్నాదిహ సమాగతః.
కరిష్యత్యచిరాదేవ సత్యసంకల్ప ఈశ్వరః,
అతోఽహం యత్నతస్సీతా మానేష్యామ్యేవ రాఘవాత్.
వధే ప్రాప్తే రణే వీర ప్రాప్స్యామి పరమం పదం,
యద్వా రామం రణే హత్వా సీతాం ప్రాప్స్యామి నిర్భయః.
అతో త్తిష్ఠ మహాభాగ విచిత్రమృగరూపధృక్,

రామం సలక్ష్మణం శీఘ్ర మాశ్రమాదతిదూరతః,
ఆక్రమ్య గచ్ఛ త్వం శీఘ్రం సుఖం తిష్ఠ యథాపురా.
... ...
మారీచ స్తద్వచశ్శ్రుత్వా స్వాత్మన్యేవానుచింతయత్,
యది మాం రాఘవో హన్యాత్తదా ముక్తో భవార్ణవాత్."

అధ్యాత్మరామాయణము, ౬-వ అధ్యా.

రామాయణకథకు దీనికిని ప్రధానాంశమున భేదము కాన రాదు. సనత్కుమారుఁడు రావణునకుపదేశించినదియు నీవిష యమే కదా. మారీచునకు రావణునకుఁ గూడ శ్రీరాముఁ డవతరించిన దెందులకో తెలియుననియే యిందుఁగల సారము. అట్టివారల ప్రవర్తన మెట్లుండునో మన మెఱుంగవలయును.

రావణుఁడు మారీచు నిర్బంధించుట.

* మారీచుఁడు హితముగా నెన్ని విధములఁ దనకుఁ దెల్పినను మృతినొందఁ దలఁచినవాఁ డౌషధమును దీసికొన్న యట్లు తదుపదేశమును గ్రహింపక కాలచోదితుం డౌట నిర పాయముగను సుఖావహముగ నుండు మాటలను వేఱుగ భావించి పరుషము నయుక్తము నగునట్లుగా నిట్లు పలికెను. మారీచా! ప్రభుచిత్తమునకు సరిపడని యనుచితార్థమును నాకుఁ దెలిపితివికదా. ఊషరక్షేత్రమున నాటిన బీజములువలె నవి నిరర్థకములు సుమీ. నిష్కారణముగా ఖరాదులఁ జంపిన పాపస్వభావుఁడు కదా శ్రీరాముఁడు. మఱియు మూఢుఁడు. అంతియకాక మర్త్యమాత్రుఁడు. అట్టిరామునితో సంగర మొనరింపఁదగునా ? సీతాపహరణప్రయత్నమునుండి నన్ను

* ఇయ్యది నలువదియవసర్గమునఁ గలదు.

రామం సలక్ష్మణం శీఘ్రం మాశ్రమాదతిదూరతః,
ఆక్రమ్య గచ్ఛ త్వం శీఘ్రం సుఖం తిష్ఠ యథాపురా.
... ...
మారీచ స్తద్వచశ్శ్రుత్వా స్వాత్మన్యేవానుచింతయత్,
యది మాం రాఘవో హన్యా త్తదా ముక్తో భవార్ణవాత్."

అధ్యాత్మరామాయణము, ౬-వ అధ్యా.

రామాయణకథకు దీనికిని ప్రధానాంశమున భేదము కానరాదు. సనత్కుమారుఁడు రావణున కుపదేశించినదియు నీవిషయమే కదా. మారీచునకు రావణునకుఁ గూడ శ్రీరాముఁ డవతరించిన దెందులకో తెలియుననియే యిందుఁగల సారము. అట్టివారల ప్రవర్తన మెట్లుండునో మన మెఱుఁగవలయును.

రావణుఁడు మారీచు నిర్బంధించుట.

* మారీచుఁడు హితముగా నెన్నివిధములఁ దనకుఁ దెల్పినను మృతినొందఁ దలఁచినవాఁ డౌషధమును దీసికొన్నయట్లు తదుపదేశమును గ్రహింపక కాలచోదితుం డౌట నిరపాయముగను సుఖావహముగ నుండు మాటలను వేఱుగ భావించి పరుషము నయుక్తము నగునట్లుగా నిట్లు పలికెను. మారీచా! ప్రభుచిత్తమునకు సరిపడని యనుచితార్థమును నాకుఁ దెలిపితివికదా. ఊషరక్షేత్రమున నాటిన బీజములువలె నవి నిరర్థకములు సుమీ. నిష్కారణముగా ఖరాదులఁ జంపిన పాపస్వభావుఁడు కదా శ్రీరాముఁడు. మఱియు మూఢుఁడు. అంతియకాక మర్త్యమాత్రుఁడు. అట్టిరామునితో సంగర మొనరింపఁదగునా? సీతాపహరణప్రయత్నమునుండి నన్ను

* ఇయ్యది నలువదియవసర్గమునఁ గలదు.

మరలింప శక్యము నీకుఁ గాదు. అట్టిక్రూరునకు భార్యాపహార ణమే తగినప్రతీకారము. ఒక్క స్త్రీవాక్కును విని వెంటనే మిత్రరాజ్యజననీజనకులఁ బరిత్యజించి వనములకు వచ్చినాఁడు కదా రాముఁడు. యుద్ధమున ఖరునింజంపిన యాఘాతుకునకుఁ బ్రాణాధికురాలగు భార్యను నీమ్రోల నపహరించి బదులు చేయవలయు నని బద్ధకంకణుఁడ నైతిని. ఈయాశయమును దృఢపఱచుకొన్నాఁడను. ఇంద్రాదులు రాక్షసులు నొక్కటిగా వచ్చి తెలిపినను దీని మరల్పఁజాలరు. ఈకార్యమున గుణ దోషములఁ జెప్పుమని నిన్నడిగిన నీవు తోఁచినట్లు చెప్ప వచ్చును. వృద్ధింగోరుమంత్రి రాజు తన్ను నేదియైన నడిగిన యెడల వెంటనే యంజలిబంధించి తోఁచినది తెలుపవలయును. అడుగనియెడల నాయూహ యిది యని తెలుపరాదు. అహి తముగాకయుండ విరుద్ధముగాకయుండ మృదువుగ నుపచార పూర్వకముగను సాధువాక్కుల రాజునెదుట వచింపవలయును. అట్లుగాక తిరస్కారభావమునఁ బలికిన నది మేలు కలిగించు నదియే యైనను సన్మానమును గోరు రాజు దాని నంగీకరింపఁడు. ప్రతాపనిధులగు భూపాలురు అగ్నీంద్రచంద్రయమవరుణుల రూపములను ధరించియుందురు. వా రగ్నియందలి యుష్ణ మును, నింద్రునియందలి పరాక్రమము, చంద్రునియందలి చల్లఁ దనము, యమునిదండమును, వరుణునిప్రసన్నతను దాల్చి యుందురు. కాన వారినెల్ల తఱులగారవించుచు నారాధించుచు నుండందగును. మారీచా ! నీవారాజధర్మముల నెఱుంగక యజ్ఞానమునే యాశ్రయించి దౌష్ట్యమున నీయింటికి వచ్చిన రాక్షసేంద్రుని నన్నుఁ గాంచి పరుషములాడఁ బూనెదవా? ఈకార్యమున గుణదోషములను యుక్తాయుక్తములను నిన్ను

నేనడుగలేదే. నే నొకకార్యము నీకుఁ దెల్పితిని. పరాక్రమ వంతుఁడవుగాన దానిఁ జేయవలయును. బదులు పలుకరాదు. ఆకార్యము నాలకింపుము.

మారీచా! వెండిచుక్కలుగలిగిన బంగారుజింకవలె నగపడుచు నారామునాశ్రమమున కరిగి సీతముర్రాలఁ దిరుగుము. సీతకు నీపై మిక్కిలి యాదరణము కల్గఁజేయుము. ఆవల నీ యిచ్చుచొప్పునఁ బొమ్ము. స్వర్ణమృగరూపుఁడవగు నిన్నుం గాంచినంతనే యాజానకి యచ్చెరువంది దానిం దెచ్చి యిమ్మని రాము నడుగఁగలదు. నిన్నుంబట్టి నారాముఁడాసీతను వదలి వచ్చినవెంటనే నీవు దూరముగాఁబోయి శ్రీరామునిమాటలే యని తోఁచునట్లుగా 'హాసీతా! హాలక్ష్మణా!' యని గట్టిగాఁ బలుకుము. ఆధ్వని విన్నంతనే సౌమిత్రి యేమియుందోఁపక సీతయుం బ్రోత్సహింపఁగా రామునిజాడనుబట్టిపోవును. అత్తఱి నొంటరిగానున్న జానకిం దెచ్చెదను. ఈపని యిట్లు చేసి యవల నీయిచ్చవచ్చినచోటి కరుగుము. ఇందులకు నారాజ్యమున నీకు సగమిత్తును. మృగరూపమున దండకారణ్యమున కరుగుము. రథమునెక్కి నీవెంట నేనును వత్తును. రాముని వంచించి జానకి నపహరించి మరల నిన్నుంగూడి లంకకుం బోవుదు. దీనిం జేయననిన నిన్నిందే వధింతును. బలాత్కారముననైన నీచే నీపనిని జేయింతును. రాజప్రతికూలున కేతఱినైన సుఖము కలుగదు కదా. నీవు రామునికడ కేగినఁ బ్రాణములు నిల్చిన నిలువచ్చును. నాతో విరోధింతువేని మృతి మాత్రము తప్పదు. ఇఁక నీవే యాలోచించుకొని యేది యిందు మంచిదియో యద్దాని నొనరింపుము.

మహాత్ములారా! ఇందును విశేషములు గలవు. పరికింతము.

"మారీచేన తు తద్వాక్యం క్షమం యుక్తం నిశాచరః,
ఉక్తో న ప్రతిజగ్రాహ మర్తుకామ ఇవౌషధమ్." ౧

అని మూలము. రావణునిచిత్తవృత్తిని వాల్మీకి దీనిమూలమున వెల్లడించెను. "చావఁబూనుకొనువాఁడు మందును బుచ్చుకొనని యట్లు" అను నుదాహరణమునుబట్టి యాలోచించిన, మరణమునే కోరుచున్న వాఁడు రావణుండనియు, సీతాహరణము దానికి సాధనమగునని తలంచెననియు, హితమగుమారీచుని వాక్యసముదయము నక్కారణముననే యంగీకరింపకపోయె ననియుఁ దెలుచున్నది. రావణుఁడు మూర్ఖుఁడు కాఁడని భగవంతునివలన మృతినొందఁ గోరియే యిట్లు లోనరించె ననియు నిందుఁ గలసారము.

"అబ్రవీత్పరుషం వాక్య మయుక్తం కాలచోదితః. ౨
యత్కిలైతదయుక్తార్థం మారీచ మయి కథ్యతే,
వాక్యం నిష్ఫలమత్యర్థము ప్తం బీజమివోషరే." 3

అని మూలము. కాలచోదితుఁ డనఁగా "కాలో హి భగవాన్" అన్న న్యాయము ననుసరించియు, "లోకానామంతకృత్కాలః" అను సౌరోపనిషద్వాక్యము ననుసరించియు,

"ఈశ్వరస్సర్వభూతానాం హృద్దేశేఽర్జున తిష్ఠతి,
భ్రామయంత్సర్వభూతాని యంత్రారూఢాని మాయయా."

అను గీతాశాస్త్రవాక్యము ననుసరించియు నాలోచింపఁగా, భగవంతుఁడు కర్మఫలము ననుభవింప రావణుని బ్రోత్సహింపఁగా నతఁడు తద్వశుఁడై మారీచునిహితవాక్కుల నంగీకరింపక

పోయె నని భావము. కనుకనే యుక్తార్థము నయుక్తార్థము నుగా భావించెను. మారీచా! నీమాట నిరర్థకము సుమీ యని పలుకఁజాలెను. నీకెంత హితముగా నయ్యదితోఁచినను జవుటి నేల నాటిన విత్తనమువలె నాకది రుచింపదనియెను. అనఁగా నాయం దది ఫలింపఁజాలదని భావము. దీనింబట్టి నెట్టన యూహింపఁగ నొక్క విశేషము తోఁచెడిని. గురువు మంచి శిష్యుని వెదకి యతనిపరిశుద్ధహృదయమునందు మంత్రబీజమును నాటిననే యది ఫలించుననియు, లేకున్న నాయుపదేశము నిర ర్థకమనియుఁ దేలెడిని.

"న దేయం పరశిష్యాయ దేయం వత్సరవాసినే."

అన్నసూక్తి ననుసరించి యొకసంవత్సరము పరీక్షించి యతని హృదయక్షేత్రము మంచిదని యెఱింగియే యుపదేశింప వలయు ననియు,

"న శఠాయ న దుష్టాయ నావిశ్వాసాయ కర్హిచిత్."

అను న్యాయము ననుసరించి దుర్వృత్తున కుపదేశింపరాదనియు సిద్ధాంతితమగుచున్నది. మధ్వవైష్ణవాదులు కొందఱు వేష ధారులు ధనార్జనమునకై మంత్రోపదేశము చేయుదురు. వాని హృదయభావము పరీక్షించుటకు నవకాశ మెక్కడిది? రజత ముద్రికను బాదములకడ నుంచినంతనే తమ కనుభవము లేని యెందో చూచి వ్రాసికొన్న మంత్రము నుపదేశింతురు. ఆ యిరువుర కయ్యది నరకమునే కల్గించును.

"అనేకగురవస్సంతి శిష్యవిత్తాపహారకాః."

అన్నసూక్తి యెల్ల రెఱింగినదియేకాని క్రొత్తది కాదు కదా గురువు సచ్ఛిష్యుని సంపాదించి వానిఁ దరింపఁజేయ మంత్రో

దేశము చేయవలయు. అట్టి సద్గురువును శిష్యుఁడు, అట్టిసచ్ఛిష్యుని గురువు సంపాదించుకొనవలయు ననియు నప్పుడే యయ్యది ఫలించుననియు నిందలిసారము.

రావణమారీచు లిరువురును శ్రీరామప్రభావము నెఱింగినవారే యని స్పష్టమయ్యెను. రావణుఁడు సనత్కుమారుని యుపదేశము నాలకించి తనవధమునకై భగవంతుఁ డెపు డవతరించునా యని కోరుచుండెను. ఇపు డావాంఛ నెఱవేఱినట్లయ్యె. శీఘ్రము శరీరనివృత్తికిఁ దగునుపాయము సీతాపహారణమే యని నిశ్చయించుకొనియె. మారీచునితోఁ దనభావ మెఱుకపడకయుండ సంభాషింపఁబూనెను. ఆవాగ్ధోరణిని బరికింపుఁడు. రావణుఁడు కేవల మూర్ఖుఁడనుభావమును వదలి రామాయణమును బఠింపందగు.

"యస్త్యక్త్వా సుహృదో రాజ్యం మాతరం పితరం తథా,
స్త్రీవాక్యం ప్రాకృతం శ్రుత్వా వనమేకపదే గతః. ౫
అవశ్యం తు మయా తస్య సంయుగే ఖరఘాతినః,
ప్రాణైః ప్రియతరా సీతా హర్తవ్యా తవ సన్నిధౌ. ౬
ఏవం మే నిశ్చితా బుద్ధిర్హృది మారీచ వర్తతే,
న వ్యావర్తయితుం శక్యా సేంద్రైరపి సురాసురైః." ౭

అని మూలము. విశేషార్థ మేమనఁగా: "ప్రకృతిసంబంధి ప్రాకృతం. స్త్రీవాక్యం." త్వరపడి పల్కిన దని యర్థము. ఇఁక క్షణమైన నాలస్యము చేయక వెడలవలయునన్న వాక్యమని భావము. దాని నాలకించి యనఁగాఁ దనయవతారఫలమును లోకమునకుఁ గలిగించునది యని యర్థము. దాని నెఱింగి సర్వమును వదలి యడవులఁ జేరెను. ఖరఘాతినః = కఠినాత్ముల

పోయె నని భావము. కనుకనే యుక్తార్థము నయుక్తార్థము నుగా భావించెను. మారీచా! నీమాట నిరర్థకము సుమీ యని పలుకఁజాలెను. నీకెంత హితముగా నయ్యదితోఁచినను జవుటి నేల నాటిన విత్తనమువలె నాకది రుచింపదనియెను. అనఁగా నాయం దది ఫలింపఁజాలదని భావము. దీనింబట్టి నెట్టన యూహింపఁగ నొక్క విశేషము తోఁచెడిని. గురువు మంచి శిష్యునివెదకి యతనిపరిశుద్ధహృదయమునందు మంత్రబీజమును నాటిననే యది ఫలించుననియు, లేకున్న నాయుపదేశము నిర ర్థకమనియుఁ దేలెడిని.

"న దేయం పరశిష్యాయ దేయం వత్సరవాసినే."

అన్నసూక్తి ననుసరించి యొకసంవత్సరము పరీక్షించి యతని హృదయక్షేత్రము మంచిదని యెఱింగియే యుపదేశింప వలయు ననియు,

"న శఠాయ న దుష్టాయ నావిశ్వాసాయ కర్హిచిత్."

అను న్యాయము ననుసరించి దుర్వృత్తున కుపదేశింపరాదనియు సిద్ధాంతితమగుచున్నది. మధ్వవైష్ణవాదులు కొందఱు వేష ధారులు ధనార్జనమునకై మంత్రోపదేశము చేయుదురు. వారి హృదయభావము పరీక్షించుటకు నవకాశ మెక్కడిది? రజత ముద్రికను బాదములకడ నుంచినంతనే తమ కనుభవములేక యెందో చూచి వ్రాసికొన్న మంత్రము నుపదేశింతురు. ఈ యిరువుర కయ్యది నరకమునే కల్గించును.

"అనేకగురవస్సంతి శిష్యవిత్తాపహారకాః."

అన్నసూక్తి యెల్ల రెఱింగినదియేకాని క్రొత్తది కాదు కదా. గురువు సచ్ఛిష్యుని సంపాదించి వానిఁ దరింపఁజేయ మంత్రోప

హింసించునట్టి యారామునకుఁ బ్రాణాధికురాలయిన యా జానకి, తవ సన్నిధౌ = నీయెదుట, హర్తవ్యా = అపహరింపఁ దగినదే. అనఁగా మహాప్రకృతి పురికొలుపఁగాఁ దాను జేయఁ దగిన దిది కదా యని యెంచి పురములోనగువానిని వదలి యడవులకే తెంచిన శ్రీరామునిప్రాణేశ్వరిని దొంగిలికొనిపోయె దను. నీవు చూచుచుండుము. ఈయాలోచనము శతమఖ ప్రముఖదేవతలు కూడ మరలింపఁజాలరు. పగవారగుదేవతలు కూడ నామేలు గోరి వాస్తవ మెఱుంగక యీపని మాను మన్నను మానుకొనను. నాకు రానున్న ఫలమును వారెఱుం గరు కాన వారిమాటలు విశ్వాసపాత్రములు కావు. కాన నీవు నాయానతి నెఱవేర్పుమని రావణుఁడు తెలిపెననియే యిందలిసారము.

"దోషం గుణం వా సంపృష్టస్త్వమేవం వక్తుమర్హసి,
అపాయం వాప్యుపాయం వా కార్యస్యాస్య వినిశ్చయే. ౯
సంపృష్టేన తు వక్తవ్యం సచివేన విపశ్చితా,
ఉద్యతాంజలినా రాజ్ఞే య ఇచ్ఛేద్భూతిమాత్మనః. ౧౦
వాక్యమప్రతికూలం తు మృదుపూర్వం హితం శుభం,
ఉపచారేణ యుక్తం చ వక్తవ్యో వసుధాధిపః. ౧౧
సావమర్దం తు యద్వాక్యం మారీచ హితముచ్యతే,
నాభినందతి తద్రాజా మానార్హో మానవర్జితం." ౧౨

అని మూలము. వాల్మీకిమహాముని రావణునివాక్కులమూల మున లోకులకు మాటలాడుపద్ధతిని దెల్పుచున్నాఁడు. ఈ కార్యము నెట్లు చేయుమనుదువని తన్నడిగినయెడలఁ దోఁచి నది చెప్పవలయును. అడుగనిదానిం బలుకరాదు. ఎంతమిత్రు న

కైన నడుగనితఱి నాలోచనము తెలుపరాదు. అట్లు తెలిపిన మర్యాదపోవును. అడిగిన నుత్తరము చెప్పవలసినపద్ధతి యెట్టి దనఁగాఁ బ్రతికూలముగాఁ దోఁపరాదు. మృదువుగా నుండ వలయు. హితముగా నుండఁదగు. శుభముగ నుండవలయు. మర్యాదను దెలుపుచుండవలయు. తిరస్కారయుతమయ్యెనేని యది హితమైనను అంగీకరింపరు. ఇది నేర్చుకొనవలసిన విషయము.

"సత్యం బ్రూయాత్ప్రియం బ్రూయాన్న బ్రూయాత్సత్యమప్రియం,
ప్రియం చ నానృతం బ్రూయాదేష ధర్మస్సనాతనః. ౧౩౮
భద్రం భద్రమితి బ్రూయాద్భద్రమిత్యేవ వా వదేత్,
శుష్కవైరం వివాదం చ న కుర్యాత్కేనచిత్సహ. ౧౩౯
క్షత్రియం చైవ సర్పం చ బ్రాహ్మణం చ బహుశ్రుతం,
నావమన్యేత వై భూష్ణుః కృశానపి కదాచన. ౧౩౫
ఏతత్త్రయం హి పురుషం నిర్దహేదవమానితం,
తస్మాదేతత్త్రయం నిత్యం నావమన్యేత బుద్ధిమాన్." ౧౩౬
మను. ౪-అధ్యా.

అను నీమనుస్మృత్యర్థమే రామాయణమునందుఁ గలదు. రామాయణము సమయానురూపముగా ధర్మములను బ్రవృత్తి మార్గము లోనగువానిని దెల్పుచుండును. కావున మనము దానింబఠించునపు డట్టివిశేషముల నెఱుంగవలయును. కథ మాత్రము తెలిసికొన్నఁజాలదు.

"తస్మాత్సర్వాస్వవస్థాసు మాన్యాః పూజ్యాశ్చ పార్థివాః." ౧౩

అని మూలము. ఈయర్థమునే విస్తరించి,

"బాలోఽపి నావమంతవ్యో మనుష్య ఇతి భూమిపః,

మహతీ దేవతా హ్యేషా నరరూపేణ తిష్ఠతి. ౮
యస్య ప్రసాదే పద్మా శ్రీర్విజయశ్చ పరాక్రమే,
మృత్యుశ్చ వసతి క్రోధే సర్వతేజోమయో హి సః.” ౧౧

మను. ౭-అధ్యా.

అను మనుస్మృతి తెలుపుచున్నది. మానవప్రవర్తనముం జక్కఁగాఁ జేయుమార్గములెల్ల రామాయణమునఁ గలవు.

“త్వాం తు మాయామృగం దృష్ట్వా కాంచనం జాతవిస్మయా,
ఆనయైనమితి క్షిప్రం రామం వక్ష్యతి మైథిలీ. ౧౯
అపక్రాంతే తు కాకుత్స్థే దూరం యాత్వాప్యుదాహర,
హా సీతే లక్ష్మణేత్యేవం రామవాక్యానురూపకం. ౨౦
తచ్ఛ్రుత్వా రామపదవీం సీతయా చ ప్రచోదితః,
అనుగచ్ఛతి సంభ్రాంతస్సౌమిత్రిరపి సౌహృదాత్.” ౨౧

అని మూలము. ఇయ్యది రావణుని స్థిరభావమును దెలుపుచున్నది. భావికార్యము లిట్లు జరగునని రావణుఁ డెట్లు లెటింగెను? ఒక్కయక్షరమైనఁ దప్పకయుండనట్లే కార్యము సాగెను గదా. మూర్ఖుఁడే రావణుఁడైన నట్లే సాగుట కేమి హేతువు? సనత్కుమారునిహితోపదేశము మది నాటుటం జేసి శ్రీరాముఁడు తనకొఱకే యవతరించె నని నమ్మెను. వేదవేదాంగపారంగతుఁ డగురావణుఁడు తదనురూపముగాఁ బ్రవర్తించెను. బుద్ధిబలమున రాఁగల కార్యగతుల నూహించెను. దీనిం బట్టి యాలోచింపఁగా, రావణుఁడు కాముకుఁడై సీతను గొనిపోవలేదనియుఁ, దన్మూలమునఁ దనకు మృతి గల్గుననియే కొనిపోయె ననియు మన మెఱుంగవలయును. కనుక రామాయణము పఠించునపుడు కామాంధుఁడే యని భావించి దూషింప

రాదు. "త్వాం తు మాయామృగం దృష్ట్వా" అనునది రావణునియూహను దెలుపును. మోసపుమృగమని చూచి యనఁగా భావమేమి? దానితత్త్వమును జానకి యెఱుంగుననియే కదా. అదెట్లు లందురేమో. "మైథిలీ" యనుపదమును మహాకవి ప్రయోగించెను. మహాజ్ఞానియగు జనకరాజుకూఁతురు. "జాతవిస్మయా" అనునది యీభావమునకు బాధకము కాదాయందురేని కాదు. "జాతవిస్మయేవ" అని యూహింపవలయును. ఆనయైన మితి శీఘ్రం=త్వరగా దీనిని దెచ్చియిమ్మని రామునకుఁ దెలుపును. ఈజోస్యము రావణునకుఁ జక్కఁగాఁ దెలియును. త్రికాలజ్ఞుఁడగు సనత్కుమారుఁడు బోధించెను. ఆమహాత్ముని మాట తప్పదన్న నమ్మకము గలుగుటంబట్టి తనమృతిని గోరియే యతఁడు మారీచుని నిర్బంధించెనని మనము తెలిసికొనవలయును. రామలక్ష్మణు లింట నుండరనునంతదనుక రావణుఁడే తెల్పెను. విశేషించి సీతయే లక్ష్మణుని బురికొలుపుననియు వెల్లడించెను.

"ఆసాద్య తం జీవితసంశయ స్తే మృత్యుర్ధ్రువో హ్యద్య మయా విరుధ్య,
ఏతద్యథావత్పరిగృహ్య బుద్ధ్యా యదత్ర పథ్యం కురుత త్తథా త్వం." ౨౭

అని మూలము. శ్రీరామునికడ కరిగితివేని బ్రదుకు సంశయము. పోవకున్న నాచేత మృతి తప్పదు. ఈ రెండువిషయములు చక్కఁగా నూహించి నీకేది హితమని తోఁచునో యట్లులొనర్పుము. అని రావణుఁడు మారీచునకుఁ దెలిపెను. అనఁగా మాయామృగరూపధారివగు మారీచుఁడ వని యెఱింగినను శ్రీరాముఁడు శరణాగతపరిత్రాణబిరుదాంచితుఁడు కరుణానీరధియుఁ గావున నిన్నుఁ జంపక వదలినను వదలును. నేను మాత్రము వదలను జుమీ. కాన మాయిరువురిలో నెవరి

మూలమునఁ జావుకల్గిన మంచిదో యోజించుకొమ్ము. అనియే కదా రావణుని భావము.

"సమోఽహం సర్వభూతేషు న మే ద్వేష్యోఽస్తి న ప్రియః,
యే భజంతి తు మాం భక్త్యా మయి తే తేషు చాప్యహమ్." ౯-౨౯

అను గీతావాక్యముచొప్పున భగవంతుఁడు తప్పుచేసినవారు ప్రార్థించినను దండింపక వదలును. ఏలయనఁగా నతనికి విరోధియే లేఁడు. నేనట్టివాఁడను గాను జుమీ. నిన్నుఁ జంపక వదలను. నామనోరథములం దీర్చు శ్రీరామునితోఁ బగగల్గినఁగాని నాకుఁ దరణోపాయము లేదు. ఇట్టి మహాలాభము నాకుం గల్గనుండఁగా దానికిఁ దోడ్పకయున్న నీకంటె నాకుఁ బగవాఁ డెవఁ డుండును? కాన వదలక వధింతునని భయ పెట్టెను. మారీచుఁడు తనచావు తప్పదని యెంచిగిన నయ్యది భగవంతునిమూలముననైన మంచిదికదా యని నిర్ణయించుకొని మాయామృగమై రాముసాశ్రమమునకే పోవు నను నదియే రావణునిసిద్ధాంతము. ఇట్టివాఁడు మూర్ఖుఁ డనుటకంటె మూర్ఖత్వ మేమి యున్నది? ఈవిషయమున నధ్యాత్మ రామాయణమునఁ గలవిశేష మేమి యని పరికింతము.

"అతః పరం చేద్వ్యతిక్రంచిద్భాషసే మద్విభీషణం,
హనిష్యామ్యసినానేన త్వామత్రైవ నసంశయః.
మారీచ స్తద్వచశ్శ్రుత్వా స్వాత్మన్యేవానుచింతయత్,
యది మాం రాఘవో హన్యాత్ తదాముక్తోభవార్ణవాత్.
మాం హన్యాద్యదిచేద్దుష్ట స్తదామే నిరయో ధ్రువం,
ఇతి నిశ్చిత్య మరణం రామాదుత్థాయవేగతః." ౬-సర్గము.

అను నీమూలము శ్రీరామాయణార్థమునే తెలుపుచున్నది.

రావణునిహృదయ మిదియే కదా. రామునిమూలమున మర ణముగల్గిన సంసారార్ణవమునుండి తరింపఁగల్గుదును. రావణు నిచే మృతిగల్గునేని నరకమునఁ బడుదును. అని మారీచుఁడు తలంచెను. దీనిహృదయమేమి? భగవంతుఁడే రాముఁడను పేర నున్నవాఁడు. ఆపరమేశ్వరునిచే మృతిగల్గినఁ దరింతును. అనఁగా మృతికాలమున భగవంతుఁడే నన్ను వధించె నన్న యూహా కుదిరినందున ముక్తియే లభించును. రావణుఁడు క్రూరుఁడుకాన నతనిచే మృతి గల్గునేని దుర్మరణము గల్గెనన్న విచారము కల్గును. కాన నాతలంపు ప్రకారమే దుర్గతి కలు గును. అనునదియే మారీచుని నిశ్చయము.

"అంతకాలే చ మామేవ స్మరన్ ముక్త్వా కళేబరం,
యః ప్రయాతి స మద్భావం యాతి నా స్త్యత్ర సంశయః. ౫
యం యం వాపి స్మరన్ భావం త్యజత్యంతే కళేబరం,
తం తమేవైతి కౌంతేయ సదా తద్భావభావితః. ౬
తస్మాత్సర్వేషు కాలేషు మామనుస్మర యుధ్య చ,
మయ్యర్పితమనోబుద్ధిర్మామేవైష్యస్యసంశయః. ౭
అభ్యాసయోగయుక్తేన చేతసా నాన్యగామినా,
పరమం పురుషం దివ్యం యాతి పార్థానుచింతయన్. ౮

ప్రయాణకాలే మనసాచలేన
భక్త్యా యుక్తో యోగబలేన చైవ,
భ్రువోర్మధ్యే ప్రాణమావేశ్య సమ్య
క్సతం పరం పురుషముపైతి దివ్యమ్." ౧౦

గీత. ౮-అధ్యాయము.

అను నీభగవద్గీతాతాత్పర్య మీరామాయణభావమును దృఢ పఱచుచున్నది. ఇందొక్క విశేషము కలదు. అంతకాలమునఁ

గలుగు స్మృతి కర్మానుసారముగ నుండును. సర్వకాలముల యందు నన్నే స్మరించుచుండుము. మనోబుద్ధుల నాయందే యర్పింపుము. అభ్యాసబలమునఁ జిత్తము నాయందే నిలిచి యుండును. కావున నంతకాలమున నాస్మృతియే కలుగును. అను శ్రీకృష్ణునుపదేశము కర్మసిద్ధాంతమునకు విరుద్ధము కాదా యని ప్రశ్నింపవచ్చును. విరుద్ధ మెప్పటికిని గాదు. సత్కర్మముల నాచరించినవారలకే యట్టి యభ్యాసము చేయు నూహ కలుగును. అట్టియూహ కలిగి యది దృఢమూల మగు నేని ఫలింపకపోదు. ఫలించుననుటయే సిద్ధాంతము. అట్టిమనో నిశ్చయము కలుగుటకే యోగాభ్యాసము ముఖ్యమని భగవంతుఁడు తెలిపెను.

"అభ్యాసయోగయుక్తేన చేతసా నాన్యగామినా."

అనఁగా నర్థమేమి? అలవాటు యోగమని కొందఱు. అభ్యాస మనఁగా నేమని విచారింతము.

"తత్రైకాగ్రం మనః కృత్వా యతచిత్తేంద్రియక్రియః,
ఉపవిశ్యాసనే యుంజ్యాద్యోగమాత్మవిశుద్ధయే. ౧౨
సమం కాయశిరోగ్రీవం ధారయన్నచలం స్థిరః,
సంప్రేక్ష్య నాసికాగ్రం స్వం దిశశ్చానవలోకయన్. ౧౩
ప్రశాంతాత్మా విగతభీర్బ్రహ్మచారివ్రతే స్థితః,
మనస్సంయమ్య మచ్చిత్తో యుక్త ఆసీత మత్పరః. ౧౪
యుంజన్నేవం సదాత్మానం యోగీ నియతమానసః,
శాంతిం నిర్వాణపరమాం మత్సంస్థామధిగచ్ఛతి. ౧౫
... ...
శనైశ్శనైరుపరమేద్బుద్ధ్యా ధృతిగృహీతయా,
ఆత్మసంస్థం మనః కృత్వా న కించిదపి చింతయేత్. ౨౫

యతో యతో నిశ్చరతి మనశ్చంచలమస్థిరం,
తత స్తతో నియమ్యైత దాత్మన్యేవ వశం నయేత్. ౨౬
యుంజన్నేవం సదాత్మానం యోగీ విగతకల్మషః,
సుఖేన బ్రహ్మసంస్పర్శమత్యంతం సుఖమశ్నుతే." ౨౮

గీత. ౬-అధ్యా.

అను నీగీతావాక్కులు యోగాభ్యాసమును దెలుపుచున్నవి సుఖాసనమునఁ గూరుచుండి యాత్మవిశుద్ధికొఱకు యోగము. నభ్యసింపవలయును. తోఁచినట్లు కూరుచుండ రాదు. దేహము శిరస్సు కంఠము సమముగా నుండునట్లు కూరుచుండవలయును. కదలరాదు. నాసికాగ్రముననే చూపు నిలుచునట్లు చేయవలయును. అనఁగా సగముకన్నులను మూయవలయునని యర్థము. అటులైనఁగాని దృష్టి నాసికాగ్రమున నిలువదు. ముక్కు చివరభాగముననే చూడుమనుట యేల? అనఁగా నందు భగవంతుఁ డుండునని కాదు. అలవాటుకొఱకే యని తెలిసికొనవలయును. ఆయలవాటు బాగుగ నెఱవేఱినపిదప నభీష్టదేవతాకల్పితమూర్తినిజూడవలయును. ఇది గీతావాక్కులకు విరుద్ధము కాదా యందురేమో కాదు. గీతాతాత్పర్యమదియే. ఎట్లు?

"భ్రువోర్మధ్యే ప్రాణమావేశ్య సమ్యక్స తం పరం పురుషముపైతి దివ్యమ్." అను గీతావాక్యం బరిశీలింపుఁడు.

"పూర్వం హృదయపుండరీకే వశీకృత్య చిత్తం తత ఊర్ధ్వగామిన్యా నాడ్యా భూమిజయక్రమేణ భ్రువోర్మధ్యే ప్రాణమావేశ్య స్థాపయిత్వా సమ్యగప్రమత్తస్సన్ స ఏవం విద్వాన్ యోగీ 'కవిం పురాణ' మిత్యాది లక్షణం తం పరం పరతరం పురుషముపైతి ప్రతిపద్యతే. దివ్యం ద్యోతనాత్మకమ్."

అని శంకరభాష్యము. శంకరాచార్యులమతము సమయమత మనంబడు. సమయమత మనఁగా ఆంతరపూజారతి యని యెఱుంగవలయు.

"భగవత్పాదాచార్యాస్సమయమతపారదృశ్వానః సమయాచార ప్రవణాస్సమయరూపాం స్తువంతి. సమయాచారో నామ ఆంతరపూజారతిః కులాచారో నామ బాహ్యపూజారతిః ఇతి రహస్యమ్."

అని సౌందర్యలహరివ్యాఖ్య.

"అతస్సమయినో నామ సమయపూజకాః తేషాం షట్చక్రపూజాసు నియతా ఆసక్. సహస్రకమల ఏవ పూజా. సహస్రకమలపూజా నామ సహస్రకమలస్య బైందవస్థానత్వేన తన్మధ్యగతచంద్రమండలం చతురశ్రాత్మనా తన్మధ్యబిందుం పంచవింశతితత్త్వాతీతం షడ్వింశాత్మకశివశక్తిమేళన రూపసాదాఖ్యాత్మనా అనుసంధానం. అత ఏవ సమయిమతే బాహ్యారాధనం దూరత ఏవ నిరస్తం. షోడశోపచారాంగకలాపశ్చ తతోఽపి దూరత ఏవ. తథాహి, ఆధారాదిషట్చక్రాణాం త్రికోణాదిషట్చక్రత్వేన తాదాత్మ్యం. బిందుస్థానస్య చతురశ్ర సహస్రకమలత్వేన తాదాత్మ్యం బిందుశివయోస్తాదాత్మ్యం. ఏవం దేవీశివయోస్తాదాత్మ్యమితి తాదాత్మ్యత్రయం చక్రమంత్రయోరైక్యం పూర్వమేవోక్తమితి. తేన చతుర్థైక్యం సమయినాం సమారాధనమితి మహద్రహస్యం. అత్ర కించిదుచ్యతే, సమయినాం చతుర్విధైక్యానుసంధానమేవ భగవత్యాస్సమారాధనమిత్యేతత్సర్వం సమ్మతమ్."

అని సౌందర్యలహరీవ్యాఖ్య. దీని సారమేమి? శాక్తమతమే యోగమతము. శాక్తు లిరుదెఱంగుల నుందురు. బాహ్యపూజానిరతులు. ఆంతరపూజానిరతులు. బాహ్యపూజానిరతులే కౌళమతావలంబకులు. ఆంతరపూజానిరతులే సమయా

చారనిరతులు. సమయాచారమే యోగమతము. సహస్రారకమలమునందు శివశక్తుల కభేదత్వము నెఱింగి వారిని ధ్యానించుటయే శాక్తము. దానికే సమయాచారమని పేరు. యోగమతము నిదియే. ఇంచుకంతయు భేదము లేదు. బాహ్యపూజ యోగమతమున నీచము. దానిని దూరముగాఁ ద్రోసివేయవలయును. ప్రకృతిపురుషుల కభేదమని నమ్మి యాయిరువురు తేజోరూపమున సహస్రారకమలమున నుందురని భావించి ధ్యానయోగమున వారి నుపాసింపవలయుననుటయే శాక్తమత సిద్ధాంతము. యోగమత మింతకన్న రవంతయు భేదముకలది కాదు. బాహ్యపూజానిరతు లగు కౌళమతమువారు శాక్తులలోఁ బామరులు. కాని బాహ్యపూజ పనికిరా దనరాదు. అయ్యది ధ్యానమునకు సాధన మగును. సర్వకాలము బాహ్యపూజయే ప్రధానమని చేయుచుండువారు జ్ఞానహీనులే యనవలయు. వారియందును బామరులే దేవాలయములు ముఖ్యము లనువారు. వారివిషయము వదలుదము. యోగమతమే శాక్తమని వ్రాసితిని గదా. దానికి ధ్యానమే ముఖ్యము. అదియు విగ్రహరూపమునఁ బ్రకృతిపురుషైక్యమును ధ్యానింపక తేజోరూపమును ధ్యానింపవలయునని తెలియవలయును. ఈవిషయమునే భర్తృహారి వైరాగ్యశతకమునందు

"ధన్యానాం గిరికందరే నివసతాం జ్యోతిః పరం ధ్యాయతా
మానందాశ్రుజలం పిబంతి శకునా నిశ్శంకమంకేశయాః,
అస్మాకం తు మనోరథోపరచితప్రాసాదవాపీతట
క్రీడాకాననకేళికౌతుకజుషామాయుః పరం క్షీయతే." ౧౦౨

అని తెలిపెను. పరంజ్యోతిని ధ్యానించుటయే యోగమతమని కదా భర్తృహారిభావము. ధ్యాన మనఁగా

సూ. "తత్ర ప్రత్యయైకతానతా ధ్యానమ్." ౨
పాతంజలదర్శనము-విభూతిపాదము.

"యత్ర ధారణావిజాతీయవృత్తిపరిహారే యత్నాపేక్షా భవతి తత్ర ఏవ యా ప్రత్యయానాం వృత్తీనామేకతానతా యత్నమనపేక్ష్యైకవిషయతా తత్ ధ్యానమ్ ఇత్యర్థః." అని మణిప్రభ.

ధారణాస్థలమునందు జ్ఞానముయొక్క ధ్యానేతరవస్తువులను జిత్తమునందుఁ జేరనీయక యుండునట్లు చేయుటయే ధ్యానమనంబడునని యర్థము. అనఁగా ధ్యానించువస్తువునకంటె వ్యతిరక్తమైనదానిని మనస్సున రానీయక ధ్యానించువస్తువునే భావించుటకే ధ్యానమని పేరు. ఈస్థితి యమనియమాదులు సిద్ధింపనివారికిఁ గలుగదు.

"ధ్యానముచ్యతే. తత్ర దేశే ధ్యేయాకారవృత్తిప్రవాహో వృత్త్యంతరావ్యవహితో ధ్యానమ్. యథా హృత్పుండరీకాదౌ చతుర్భుజాదిచింతనమ్. బుద్ధివృత్తౌ వా తద్వివేకతశ్చైతన్యచింతనం కారణోపాధౌ చేశ్వరచింతన మితి. ఈశ్వరగీతాయా మప్యేతదేవోక్తం. 'దేశావస్థితిమాలంబ్య బుద్ధేర్యా వృత్తిసంతతిః, వృత్త్యంతరైరసంస్పృష్టా తద్ధ్యానం సూరయో విదుః.' ఇతి. ధ్యానసమాధ్యోరపి కాలనియమ ఉక్తఏవేతి ధ్యానముక్తమ్."
అని విజ్ఞానభిక్షుకృతయోగసారసంగ్రహము. ౨-అంశము.

ఈవిషయమునే గీతాశాస్త్రము సంగ్రహముగా "భ్రువోర్మధ్యే ప్రాణమావేశ్య సమ్యక్" అని సూచించెను. పై నుదహరించిన యోగశాస్త్రములసార మేమనఁగా సాధకుఁ డభీష్టదేవతను నిర్మలజ్యోతిస్స్వరూపునిగా నెంచి మనోదృష్టిచే దానినే చూచుచు వేఱొకవిషయమునందు మనస్సును బ్రవేశింపనీయకుండుట యనియే. విషయాంతరమును మనస్సు

స్పృశించునేని ఆధ్యానము వ్యర్థము. అట్లు వేటొకవిషయము నందు మనస్సు ప్రవేశింపక యుండఁజేయుటకే యోగాభ్యాసము ముఖ్యమయ్యెను. ఎన్ని వేదాంతోపన్యాసములు చెప్పినను యోగాభ్యాసము లేక మనస్సు స్థిరతం గాంచదు. అది కుదురకయున్న నీయుపన్యాసములు నిష్ఫలములే యగును. ఆయోగాభ్యాస మెల్లర కొక్కరీతిగా నుండదు. వారివారి యోగ్యత ననుసరించి యుండును. పూర్వజన్మమున యోగాభ్యాసము చేసి యది యాజన్మమున ఫలింపక మరల జన్మమెత్తినవారలకు శీఘ్రకాలమున ఫలించును.

"ప్రాప్య పుణ్యకృతాఞ్ లోకానుషిత్వా శాశ్వతీస్సమాః,
శుచీనాం శ్రీమతాం గేహే యోగభ్రష్టోఽభిజాయతే. ౪౧
అథవా యోగినామేవ కులే భవతి ధీమతాం,
ఏతద్ధి దుర్లభతరం లోకే జన్మ యదీదృశం. ౪౨
తత్ర తం బుద్ధిసంయోగం లభతే పౌర్వదైహికం,
యతతే చ తతో భూయస్సంసిద్ధౌ కురునందన. ౪౩
పూర్వాభ్యాసేన తేనైవ హ్రియతే హ్యవశోఽపి సః,
జిజ్ఞాసురపి యోగస్య శబ్దబ్రహ్మాతిరిచ్యతే. ౪౪
ప్రయత్నాద్యతమానస్తు యోగీ సంశుద్ధకిల్బిషః,
అనేకజన్మసంసిద్ధ స్తతో యాతి పరాం గతిం. ౪౫
తపస్విభ్యోఽధికో యోగీ జ్ఞానిభ్యోఽపి మతోఽధికః,
కర్మిభ్యశ్చాధికో యోగీ తస్మాద్యోగీ భవార్జున. ౪౬
యోగినామపి సర్వేషాం మద్గతేనాంతరాత్మనా,
శ్రద్ధావాఞ్ భజతే యో మాం స మే యుక్తతమో మతః." ౪౭

భగవద్గీత. ౬-అధ్యా.

ఈ గీతాశాస్త్రవాక్యములే పైని వ్రాసినయభిప్రాయమును సిద్ధాంతము చేయుచున్నవి. బుద్ధి తెలిసినది మొద లెవ్వానికి యోగాభ్యాసమునందే యభిప్రాయము కలుగునో వాఁడు పూర్వజన్మమున నాకృషి యొనరించి సిద్ధిని గాంచఁజాలక జన్మించెనని మన మెఱుంగవలయును. కపటయోగులు కొంద ఱున్నవారు కదా. వా రట్టివారు కానేకారు. ధనార్జనలోలుపత్వమున నట్టివేషములను వేయుదురు. వారికి దుర్గతియే ఫలము. యోగి నిస్సంగుఁడు కావలయును గదా. శిష్యకూటమును జేర్చుకొనుచు దానికిఁ దగినయుపాయముల నెమకుచు దేవుఁడు కనఁబడి యీవేషము వేయుమనెనని పామరులకుఁ దెలుపుచుఁ గన్నులు మూయుచు "శ్రీరామా! శంకరా! పరమాత్మా!" యని వంచకుఁడై నుడువుచు నుండువాఁడు భోగి గాక యోగి యగునే. ఏనాఁటికిని గాఁడు. వంచకసార్వభౌముఁడగు నాపాపాత్మునకు భగవంతునకు నెంతదూరము? పాషాణములు మాత్రము కనంబడును. అట్టివారే మఱుజన్మమునఁ దత్ఫలము ననుభవింప వియోనులయందు జన్మింతురు.

పైనుదాహరించిన గీతాశాస్త్రమున నొక్కవిశేషము కలదు. దానిం దెలుపక మానరాదు. "తపస్విభ్యోఽధికో యోగీ" అను వాక్యమునందుఁ గలతపస్వులనుపదమునం గనంబడు తపస్సనఁగా భావమేమి?

"కాయేంద్రియసిద్ధి రశుద్ధిక్షయాత్తపసః." ౪౩

పాతం. సాధనపాదము.

"స్వధర్మకృచ్ఛ్రచాంద్రాయణాదినా క్లేశపాపక్షయాత్కాయస్థాణిమాదిసిద్ధి రింద్రియాణాం దూరసూక్ష్మార్థగ్రాహ్యత్వసిద్ధిర్భవతి."

మణిప్రభ.

తప స్సొనరించుటచేతఁ జిత్తమునందుఁ గలమాలిన్యము తొలఁ గుచున్నది. దానిచే జ్ఞానేంద్రియములకుఁ గర్మేంద్రియములకు విశేషశక్తి కలుగుచున్నది. అనఁగాఁ జాంద్రాయణాదికవ్రతము లాచరించుటం జేసి చిత్తము నిర్మలినమగు. పరిశుద్ధచిత్త మనఁ బడును. దానిచేఁ దనదేహమును స్వేచ్ఛగా అణురూపముగఁ గాని మహారూపముగఁగాని యుండునట్లు చేసికొనుశక్తి కలు గును. అంతియకాక యెదుటనుండు సూక్ష్మ సూక్ష్మతర సూక్ష్మ తమవస్తువులను, చాటున నుండువస్తువులను గనంబడునట్లు చేసికొనుసామర్థ్యము కలుగును. అని భావము. తపస్సనఁగా నేమని విచారింతము. తపః వైధక్లేశజనకం కర్మ. యథా.

"ఉమేఽతి చపలా పుత్రి! న క్షమం తావకం వపుః,
సోఢుం క్లేశస్వభావస్య తపసస్సౌమ్యదర్శనే."

మత్స్యపురాణవచనమ్.

"తపోభిః ప్రాప్యతేఽభీష్టం నాసాధ్యం హి తపస్యతః,
దుర్భగత్వం వృథా లోకో వహతే సతి సాధనే.

తత్రైవ-

బ్రాహ్మణస్య తపోమూలం యజ్ఞస్స్వాధ్యాయ ఏవ చ,
తస్మాదగ్నే ఫలం బ్రూహి తపసోఽధ్యయనస్య చ.

వహ్నిరువాచ:—

స్వాధ్యాయతపసోర్వ్యక్త్యై తస్మే నిగదితం శృణు,
తపసో హి పరం నాస్తి తపసా విందతే మహాత్.
తపసా క్షీయతే పాపం మోదతే సహ దైవతైః,
తపసా ప్రాప్యతే స్వర్గ స్తపసా ప్రాప్యతే యశః.

... ...

తస్మాత్స్వధర్మసంయుక్తో నిత్యం సిద్ధ్యతి పండితః,
ధర్మాత్సుఖమవాప్నోతి ఇహలోకే పరత్ర చ."

వహ్నిపురాణే - అని శబ్దకల్పద్రుమము.

"శ్రద్ధయా పరయా తప్తం తపస్తత్త్రివిధం నరైః,
అఫలాకాంక్షిభిర్యుక్తైః సాత్త్వికం పరిచక్షతే. ౧౭
సత్కారమానపూజార్థం తపో దంభేన చైవ యత్,
క్రియతే తదిహ ప్రోక్తం రాజసం చలమధ్రువమ్. ౧౮
మూఢగ్రాహేణాత్మనో యత్పీడయా క్రియతే తపః,
పరస్యోత్సాదనార్థం వా తత్తామసముదాహృతమ్." ౧౯

భగవద్గీత. ౧౭-అధ్యా.

"తప్యతే తాపయతి వా. తప ఉపతాపే, సంతాపే చ." అని వ్యుత్పత్తి" చాంద్రాయణాదివ్రతములు తపస్సనఁబడునని దీనిసారము. ఆగమమున దీని భావమేమి? మునులు లోనగువారు చేయునది తపస్సని పురాణప్రసిద్ధము. తపోవనములని వినుచుందుము కదా. జనసమ్మర్దములేని ప్రదేశమునందు (విశేషించి యయ్యది మనఃక్లేశమును గల్గింపనితావునందు) నివసించి యభీష్టదేవతామూర్తిని మదిని ధ్యానించుచు గురూపదిష్టస్వకార్యసాధనక్షమమంత్రము నాకర్షణబీజసంయుతముగ జపించుచుండుట తపస్సనంబడును. ఆమంత్రమున సంపుటము చేయఁబడిన బీజాక్షరప్రభావమున నభీష్టదేవతాహృదయము స్నేహవంత మగును. తపస్సు తీవ్రరూపమును దాల్చినకొలంది నాతఁడు త్వరపడి భక్తునికిఁ గనఁబడ నుంకించు. దానికే తపఃఫలమని పేరు. సాధకునివాంఛితము తత్ఫలానుభవమునకుఁ దగినదైన ననుకూలవరముల నొసంగుదేవత పోవును. లేనిచో నావరములు ప్రతికూలములై బాధాకరములు నగు. ధ్రువా

దులకు భగవంతుఁడు సాక్షాత్కరించె నని పురాణముల మూలమున మన మెఱుంగుదుము కదా. ఉపాసకుఁడే తపస్వి యనంబడును. వాంఛల ననుసరించి యాతపస్సు సాత్త్వికమని రాజసమని తామసమని పిలువంబడును. శరీరమును మనస్సును శోషింపఁజేయుట తపస్సుపని యనవచ్చును. దానిచేత నింద్రియ సుఖములపై ని గలకోరికలు నశించునని ప్రాచీనులమతము. తగ్గినను దగ్గును. వృద్ధియైన నగును.అది వారివారికర్మాధీనముగ నుండును. తపస్సనఁగా నిష్టదేవతోపాసనమనియే దీనిసారము. ఈతపస్సు యోగాభ్యాసమున మనస్సు స్థిరతం గాంచినఁగాని సంపూర్ణఫలము నీయఁజాలదు.

“తపోమూలమిదం సర్వం దైవమానుషకం సుఖం,
తపోమధ్యం బుధైః ప్రోక్తం తపోంతం వేదదర్శిభిః. ౨౩౪
బ్రాహ్మణస్య తపోజ్ఞానం తపః క్షత్రస్య రక్షణం,
వైశ్యస్య తు తపోవార్తా తపశ్శూద్రస్య సేవనం. ౨౩౫
ఋషయస్సంయతాత్మానః ఫలమూలానిలాశనాః,
తపసైవ ప్రపశ్యంతి త్రైలోక్యం సచరాచరం. ౨౩౬
ఔషధాన్యగదో విద్యా దైవీ చ వివిధా స్థితిః,
తపసైవ ప్రసిద్ధ్యంతి తపస్తేషాం హి సాధనమ్. ౨౩౭
యద్దుస్తరం యద్దురాపం యద్దుర్గం యచ్చ దుష్కరం,
సర్వంతు తపసా సాధ్యం తపోహి దురతిక్రమం. ౨౩౮
మహాపాతకినశ్చైవ శేషాశ్చాకార్యకారిణః,
తపసైవ సుతప్తేన ముచ్యంతే కిల్బిషాత్తతః. ౨౩౯
కీటాశ్చాహిపతంగాశ్చ పశవశ్చ వయాంసి చ,
స్థావరాణి చ భూతాని దివం యాంతి తపోబలాత్. ౨౪౦

యత్కించిదేనః కుర్వంతి మనోవాఙ్మూర్తిభిర్జనాః,
తత్సర్వం నిర్దహంత్యాశు తపసైవ తపోధనాః. ౨౪౧

తపసైవ విశుద్ధస్య బ్రాహ్మణస్య దివౌకసః,
ఇజ్యాశ్చ ప్రతిగృహ్ణంతి కామాన్ సంవర్ధయంతి చ. ౨౪౨

ప్రజాపతిరిదం శాస్త్రం తపసైవాసృజత్ప్రభుః,
తథైవ వేదానృషయ స్తపసా ప్రతిపేదిరే. ౨౪౩

ఇత్యేత త్తపసో దేవా మహాభాగ్యం ప్రచక్షతే,
సర్వస్యాస్య ప్రపశ్యంత స్తపసః పుణ్యము త్తమమ్." ౨౪౪

మను. ౧౧-అధ్యా.

అను నీ మనుస్మృతివాక్యములం బట్టి యోజింపఁగాఁ దపస్సు ప్రధానమనియే తోఁచును. కాని యోగము ప్రధానమని తోఁచదని కొందఱందురు. "ఋషయస్సంయతాత్మానః" అను శ్లోకమునందుఁగల "సంయతాత్మానః" అనునది యోగాభ్యాసము చేసినవారు తపస్సానరింప నర్హులని తేలెడిని. మనోనిగ్రహము లేనితపస్సు నిష్ఫలమనుటకు శాస్త్రప్రమాణము చూపనక్కరలేదు కదా. ఏదియో గురుదత్తమంత్రోపాసనమే తపస్సని తేటపడుచున్నది. అది యోగమూలమని సిద్ధాంతితమగుచున్నది. భగవంతుఁడు "తపస్విభ్యః జ్ఞానిభ్యః కర్మిభ్యశ్చాధికో యోగీ" అని తెలిపెనుగాని వేఱొకతావుననైన గీతాశాస్త్రమునందు "యోగిభ్యశ్చాధికో జ్ఞానీ తస్మాత్ జ్ఞానీ భవార్జున" అని తెలుపలేదు. ఏల? మనోనిగ్రహములేని వేదాంతోపన్యాసములు నిరర్థకములని. ఆ మనోనిగ్రహము యోగమునఁగాని కలుగదని. అట్టియోగము ప్రధానమని భగవంతు నాశయమని చెప్పక తప్పదుకదా. అర్థాని నించుక

వ్రాయక గ్రంథవిస్తరభీతి నొంది విషయాంతరమును దడవుట న్యాయము కాదు. కావునఁ బామరులకొఱకు సంగ్రహించి వ్రాసెదను. Acc 1606

యోగాభ్యాసపద్ధతులు.

“తత్ర తావద్యోగద్వయసాధారణం దృష్టం ఫలం సంప్రజ్ఞాతస్య వృత్తినిరోధేన వృత్త్యుత్థదుఃఖభోగనివృత్తిః, అదృష్టం చ ఫలం సంప్రజ్ఞాతస్య పూర్వోక్తద్వారైర్ధ్యేయసాక్షాత్కారః, క్షీణవృత్తేరభిజాతస్యేవ మణేర్గ్రహీతృగ్రహణగ్రాహ్యేషు తత్స్థతదంజనతా సమాపత్తిరితి సూత్రాత్ తతశ్చావిద్యాదక్లేశనివృత్త్యా మోక్షః, తథాసత్యాం కామనాయాం భూతేంద్రియప్రకృతిజయోత్థః స్వేచ్ఛాలోకగతిశ్చ భవతి, అసంప్రజ్ఞాతస్య త్వదృష్టం ఫలం తత్త్వజ్ఞానసాధారణానా మఖిలసంస్కారాణాం ప్రారబ్ధకర్మణాం చ దాహాచ్ఛీఘ్రం స్వేచ్ఛయా మోక్షః”

విజ్ఞానభిక్షుకృత యోగసారసంగ్రహము.

అసంప్రజ్ఞాతుఁ డనఁగా, “న కించిత్సంప్రజ్ఞాయతేఽస్మిన్నితి వ్యుత్పత్త్యా అసంప్రజ్ఞాతయోగస్సర్వవృత్తినిరోధః. తదా సంస్కారమాత్రశేషం చిత్తం తిష్ఠతి.” అను విజ్ఞానభిక్షువాక్యము ననుసరించి సర్వవృత్తినిరోధమని యర్థము తేలెడిని. సంప్రజ్ఞాతా=సంప్రజ్ఞాతయోగములను రెండు తెఱంగులలో దుఃఖభోగనివృత్తియు, ధ్యేయసాక్షాత్కారము, అవిద్యాదిక్లేశనివృత్తి మూలమున మోక్షము గలుగును. ఇదియే యోగఫలము. జ్ఞానమునఁ గలుగుఫలము ముక్తియే కదా. జ్ఞానవిరహిత యోగము యోగవిరహితజ్ఞానము ఈరెండును పనికిరావనియే భావము.

294-5211

సూ. “తత్ర స్థితౌ యత్నోఽభ్యాసః.” ౧౩

SES
V-7

"తత్ర తయోర్మధ్యే రజస్తమోవృత్తిశూన్యస్య చిత్తస్యైకాగ్రతా స్థితిః. తస్యాం కార్యాయాం యాని సాధనాని యమనియమాదీని తద్విషయః యత్నః అనుష్ఠానం అభ్యాసః." ఇత్యర్థః.

రామానందయతికృతమణిప్రభ.

సూ. "స తు దీర్ఘకాల నైరంతర్యసత్కారా సేవితో దృఢభూమిః." ౧౪

అను నీ సూత్రముల ననుసరించి చిరకాల మభ్యసింపఁ దగు ననియు, యమనియమాదిసాధనములమూలమునఁ గాని యది సిద్ధింపదనియు భావ మేర్పడుచున్నది. ఈశాస్త్రము నుదాహరించుచు విమర్శింపఁబూనినఁ జాలగ్రంథము పెరుగును. లఘుమార్గమును దెలిపెదను. యోగాభ్యాస మెల్లరకు నొక్కవిధముగ నుండ వలనుపడదు. హఠయోగప్రదీపికయం దీవిధము విస్తరింపఁబడినది. గృహస్థులు మొదలు యతులవఱకు నెల్లరకుఁ బ్రాణాయామయోగము చెప్పఁబడినది. దాని నభ్యసించిన యోగసిద్ధి కలుగునని శాస్త్రము ఘోషించుచున్నది. ఆ ప్రాణాయామము నాల్గువిధములుగ నుండును.

నారదీయే:—

"రేచకః పూరకశ్చైవ కుంభకశ్శూన్యక స్తథా,
ఏవం చతుర్విధః ప్రోక్తః ప్రాణాయామో మనీషిభిః.
జంతూనాం దక్షిణా నాడీ పింగళా పరికీర్తితా,
సూర్యదైవతకా చైవ పితృయోనిరితి స్మృతా.
దేవయోనిరితి ఖ్యాతా ఇడానాడీ తు వామగా,
తత్రాధ్యదైవతం చంద్రః శృణుధ్వం గదతో మమ.
ఏతయో రుభయోర్మధ్యే సుషుమ్నా నాడికా స్మృతా,
అతిసూక్ష్మా గుహ్యతమా జ్ఞేయా సా బ్రహ్మదైవతా.

వామేన రేచయే ద్వాయుం రేచనాద్రేచక స్స్మృతః,
పూరయే ద్దక్షిణేనైవ పూరణా త్పూరకస్స్మృతః.
స్వదేహే పూరితం వాయుం నిగృహ్యా న విముంచతి,
సంపూర్ణకుంభవత్తిష్ఠే త్కుంభకస్సహి విశ్రుతః.
న గృహ్ణాతి త్యజతిన వాయుమంతర్బహిస్థితం,
జ్ఞేయం తచ్ఛూన్యకం నామ ప్రాణాయామం యథాస్థితమ్."

"అస్మిం శ్చతుర్విధప్రాణాయామే సూత్రకారేణాయం విశేష ఉక్తః. ఆదౌ యత్సహితం త్రయమభ్యస్యతే తచ్చ దేశకాలసంఖ్యాభిరవధృతం భవతి తదా దీర్ఘసూక్ష్మసంజ్ఞికం భవతి. తత్ర రేచకస్య దేశో నాసికాగ్రాద్బహిర్ద్వాదశాంగుళాదిః. స చ ఈషికా తూలాదిక్రియయా నిశ్చేయః. స చ పిపీలికాస్పర్శతుల్యస్పర్శేన నిశ్చేయః. కుంభకస్య రేచకపూరకయోర్బాహ్యాభ్యంతరదేశౌ సముచ్చితావేవ విషయః. ఉభయత్రైవ ప్రాణస్య వృత్తి నిరోధాత్. సచోక్తలింగద్వయానుపలబ్ధ్యా నిశ్చేయః,............ఏవమభ్యాసక్రమేణ యదా దేశకాలసంఖ్యాభిరపరిచ్ఛేద్యా రేచకపూరకావినైవ మాససంవత్సరాదిస్థాయీ బహుదేశస్థాయీ కుంభకో భవతి స కేవలకుంభకశ్చతుర్థః ప్రాణాయామః. తస్మిన్ సతి ఆకాశగమనాదిసిద్ధయో జాయంతే. తదుక్తం వసిష్ఠసంహితాయామ్:—

రేచకం పూర్వకం త్యక్త్వా సుఖం యద్వాయుధారణం,
ప్రాణాయామోఽయమిత్యుక్త స్సవై కేవలకుంభకః.
సవాతం కేవలం వాపి కుంభకం నిత్యమభ్యసేత్,
యావత్కేవలసిద్ధిస్స్యాత్తావత్సహితమభ్యసేత్.
కేవలే కుంభకే సిద్ధే రేచపూరకవర్జితే,
న తస్య దుర్లభం కించిత్త్రిషు లోకేషు విద్యతే."

ఈప్రాణాయామ మగర్భమని సగర్భమని రెండువిధములు.

నారదీయే:—

"అగర్భశ్చ సగర్భశ్చ ద్వితీయస్తు తయోర్వరః,
జపధ్యానం వినాఽగర్భ స్సగర్భ స్తత్సమన్వితః.

జపమంత్ర ఈశ్వరగీతాయాముక్తః.

సవ్యాహృతికాం సప్రణవాం గాయత్రీం శిరసా సహ,
త్రిర్జపేదాయతప్రాణః ప్రాణాయామస్స ఉచ్యతే."

"కేవల ప్రాణాయామజపోఽయం పరమహంసానాం, ధ్యానం చ రేచకపూరకాదిక్రమేణ నాభిహృదయలలాటేషు బ్రహ్మవిష్ణుశివరూపాణాం స్మృతిషూక్తం. పరమహంసానాంతు కేవలమేవ బ్రహ్మధ్యేయముక్తం. 'ప్రణవేన పరబ్రహ్మ ధ్యాయీత నియతోయతః' ఇత్యాదిస్మృతిభిరితి దిక్."

యోగసారసంగ్రహము. ౨-అంశము.

"ద్వావేవ ధత్తస్సకలం చ కాలం దివాకరః కైరవబాంధవశ్చ,
భోక్త్రీ సుషుమ్నా సకలస్య చాస్య కాలస్యదోషాదివసాత్మకస్య. ౨౨
తతః క్రమేణైవ విశుద్ధనాడీ పథాంతరః ప్రాణసమీరణస్య,
శనైశ్శనైస్సంయమనే ప్రయత్నం యథావిధానం విదధీత ధీరః. ౨౩
శీతాంశుమార్గేణ శనైస్సమీరమాపూరయేత్తోస్వ్వదరమాదరేణ,
వికారమాత్రాభిరపేతతంద్రః కాలాగ్నిమూలాశ్రితచిత్తవృత్తిః." ౨౪
(కాలాగ్నిమూలే మూలాధారే. అని వ్యాఖ్య.)

"తతో ధారయేన్మారుతం శుద్ధచేతాశ్చతుష్షష్టిమాత్రాస్సమాపూరితం తత్,
బహిర్బాహ్యస్వతా రేచయేన్మందమేనం తదర్ధాభిరంతర్నిరుద్ధంతు తాభిః.
విపరీతమతో విదధీత బుధః పునరప్యథ తద్విపరీత మితి,
అమునా విధినా సమనాస్సతతం మరుతో విదధీతస్వసయమనమ్. ౨౬
ప్రస్వేదం జనయతి యః ప్రాణాయామేషు సోఽధమః ప్రోక్తః,
కలోస్వమధ్యః పుంసాం భూమిత్యాగం తనోస్తనోతి పరః. ౨౭

తావద్విదధీత బుధః ప్రాణాయామం సమాహితో విధివత్,
యావత్సంభవతి భువి ప్రాణాయామస్యోత్తమస్య గుణః. ౨౮
అయం ప్రాణాయామస్సకలదురితధ్వంసనకరో
విగర్భః ప్రోక్తోఽసౌ శతగుణఫలో గర్భకలితః,
జపధ్యానాపేత స్సతు నిగదితో గర్భరహితః
సగర్భస్తూన్ముక్తో మునిపరివృతై ర్యోగనిరతైః. ౨౯
శుచిః ప్రాణాయామాన్ ప్రణవసహితాన్ షోడశవశీ
ప్రభాతే సాయం చ ప్రతిదివస మేవం వితనుతే,
ద్విజో యస్తం భ్రూణప్రహరణకృతాఘౌఘకలితం
పునంత్యేతే మాసాదివహదురితతూలౌఘదహనాః. ౩౦

... ...

ఇహ రేచకపూరకౌ విహాయ స్థిరధీః కుంభకమేవ కేవలం యః,
సతతం కురుతే మనోజవత్వం లభతే వీతజరామయస్స మర్త్యః. ౩౨
వర్షత్రయాభ్యాసవశాదతీత మనాగతం వేత్త్యవినీలకేశః,
విషం న దేహే క్రమతే తదీయే దష్టేసుఘోరై రపి పన్నగేంద్రైః.'' ౩౩
త్రిపురాసారసముచ్చయము. ౩-పటలము.

ఈ శాస్త్రముల సారమేమి? ప్రాణాయామయోగమే శ్రేష్ఠము. వాయునిరోధమే యోగహృదయము. ఇది చిత్తవృత్తుల నిరోధించునని యెడుగువా రుండకమానరు. సగర్భమని అగర్భమని యది రెండువిధములు. వాయునిరోధమే కుంభకము నాఁబడు. ఒక్కమంత్రమును మనస్సునఁ దలంచుచుఁ దదధిదేవతారూపమును భావించి చిత్తము నద్దానియందు సంక్రమింపఁ జేయవలయు. కుంభకమునకు ఫల మదియే. అయ్యది చిరకాలమభ్యాసము కాఁగాఁ జిత్తమొకలక్ష్యమున నిలుచును. మంత్ర

ధ్యానరహిత మగునది అగర్భ మనఁబడు. అది చిత్తైకాగ్రతకు హేతువు కాఁజాలదు. కాన సగర్భమనునదియే శతగుణాధిక ఫలప్రదమని యోగులుపలికిరి. వాయునిరోధమనునది స్వేచ్ఛగాఁ జేయరాదు. హృదయభాగమును వామహస్తతలమున నదిమి పట్టి చంద్రనాడీమార్గమునను సూర్యనాడీమార్గమునను పూరకము రేచకము చేయవలయును. అదియు నియమబద్ధము కావలయును. పూరకరేచకములు సమానకాలముగలవిగ నుండవలయును. కుంభకము పూరకమునకుఁ దక్కువపక్షమున మూఁడింతలుగ నుండందగు. వరుసగా నయ్యది పదాఱురెట్లు కావలయు. పదాఱుసారులు మంత్రమును మనసున నుచ్చరించుచుఁ బూరకముచేసి అఱువదినాలుగుసారు లామంత్రము నే మనస్సున నుచ్చరించుచు నంతకాల మొకలక్ష్యమును గాంచుచు వాయువును గుంభకము చేయవలయు. దానిచేఁ దేహ మాయాసపడరాదు. చెమ్మటబిందువులు పొలయరాదు. అది యపాయమును గల్గించును. చాలకాల మిట్లుచేయఁగాఁ గుంభకమే యలవడును. అది పరమహంసకుఁ బ్రధానము. ఇతరులకుఁ బనికిరాదని కాదు. ఆయోగ మలవాటుపడిన యెడల నాయోగికి లభింపనిసిద్ధులే లేవు. త్రికాలవేతృత్వము కలుగును. భయంకరోరగములు కఱచినను విషమాదేహమున వ్యాపింపఁజాలదు. ప్రతినాడియు వాయునిరోధమున విషము నిరోధింపఁజాలియుండును. కాని యీయోగము వాయు నిరోధమాత్ర మయ్యేనేని ఫలింపదు. చిత్తము కుంభకకాలమున నభీష్టదేవతాతేజోరూపమున లగ్నము కావలయును. అదియే యభ్యాస మనంబడునది.

"శనై శ్శనై రుపరమేద్బుద్ధ్యా ధృతిగృహీతయా,
ఆత్మసంస్థం మనః కృత్వా న కించిదపి చింతయేత్."

అను నీగీతావాక్యతాత్పర్య మిదియే. యోగాభ్యాసము మాత్రము గురుప్రసాదము లేకయుండఁ జేయరాదు. కొందఱ కద్దానిచే నొకపక్షముపడిపోవును. కొందఱ కెన్ని యో మరల్పరానివ్యాధులు కలుగును. కావునఁ గొంతకాల మలవడినంతదనుక గురువుకడ నుండవలయును.

"యా మూండాధారదండాంతరవివరగతాహారనీహారగౌరీ
సాధీం ధారాం నభోంభోరుహకుహరవిధోస్సంస్రవంతీ వహంతీ,
తస్యా వజ్రాఖ్యనాడ్యాః ఖగముదరదరీ మధ్యగం యోవిదధ్యా
త్తస్యా బ్రహ్మాండభాండప్రళయమపఘనం స్యాద్ఘనం మృత్యుమృ
మూర్ఛాం గతో హారతి రోగసమూహమధ్యా [శ్లోః.
రుద్ధః కరోతి గగనే గమనం నరాణామ్,
వాతో మృతో వితనుతే ఽమరతాం సమస్త
మభ్యాసతస్సులభమేవ సమీరణస్య." ౪౬

త్రిపురాసార. 3-పటలము.

యోగి యెంతకాలమైన నాహారము లేకయుండునని పురాణములు ఘోషించును. ఆతనిదేహ మక్షయముగా నుండును. సర్పములు ప్రాఁకుచున్న నతఁడు చలింపఁడు. అనఁగా లక్ష్యమునందే చిత్తము నిలిచియుండును. ఆహార మెట్లని ప్రశ్నింపరాదు. సుషుమ్నా నాడీగతసుధాధారలే యతని కాహారమగును. ఈవిషయమే శ్రీశంకరభగవత్పాదులచే నీరీతిగాఁ జెప్పఁబడినది.

"సుధాధారాసారైశ్చరణయుగళాంతర్విగళితైః
ప్రపంచం సించంతీ పునరపి రసామ్నాయమహసః,
అవాప్య స్వాం భూమిం భుజగనిభమధ్యుష్టవలయం
స్వమాత్మానం కృత్వా స్వపిషి కులకుండే కుహరిణి." ౧౦

"శిరస్థితచంద్రమండలం సర్వయోగశాస్త్రసిద్ధం. తత్తు సమయినాం మతే శ్రీచక్రమేవ. అతశ్చ శిరస్థితసహస్రకమలాంతర్గతశ్రీచక్రాత్మకశశిబింబమధ్యస్థితాయా భగవత్యాశ్చరణకమలనిర్గతజనజలైః సుధామయైః సాధకస్య సకలం శరీరం సంప్లావ్య పునర్భుజగరూపేణాధారకుండం ప్రవిశ్య సుషుమ్నామవష్టభ్య సా భగవతీ స్వపితీతి."

"భుజంగాకారరూపేణ మూలాధారసమాశ్రితా,
శక్తిః కుండలినీ నామ బిసతంతు నిభాశుభా.
(అశుభా క్షణప్రభా విద్యున్నిభేత్యర్థః.)
మూలకందం ఫణాగ్రేణ దృష్ట్వా కమలకందవత్,
ముఖేన పుచ్ఛం సంగృహ్య బ్రహ్మరంధ్రం సమన్వితా."

అని వ్యాఖ్య. ఇదంతయు భావనయే కదా. భావన యనఁగాఁ దదాకారధ్యానమని యెఱుఁగవలయును. యోగాభ్యాసమునకు విశేషతేజస్సుగలవాఁడు పనికిరాదనుట యోగులే యెఱుంగుదురు. ఇతరులకుఁ జుట్టు దీపములున్న మంచిదని తోఁచును. అది బాహ్యపూజానిరతులకు నానందజనకమైనను గాకున్నను ప్రేక్షకులగుపామరుల కానందజనక మగును. ఇతరుల వంచించుటయే కదా డాంబికులకుఁ బ్రధానముక్తి. అదియే ధనము నాకర్షించుమంత్రము.

ఈయోగము ఫలమును గోరిచేసిన ఫలింపదు. ఫలాభిసంధిరహితముగ నొనరించిననే ఫలించును. తనంతట ఫలము

గలిగినఁ గలుగవచ్చును. తదనుభవమునఁ గూడ సాధకుఁడు నిస్పృహుఁడే కావలయు. ఎవ్వని మనస్సున నీశ్వరుఁడు సర్వత్ర నిండియున్నవాఁ డనువిశ్వాసము కుదురునో యతఁడే యోగాభ్యాసమున కర్హుఁడు. శిష్యులం జేర్చుకొని ఛాయాపటములు తీయించుకొనుటకు ముక్కు చెవులును బిగించుకొనువారు కపటయోగులు. వారికి లాభము ధనరూపమే యని యెఱుంగవలయును. మారీచుఁ డిట్టియోగము నభ్యసించుచున్నవాఁడు కావుననే

"యది మాం రాఘవో హన్యాత్తదా ముక్తో భవార్ణవాత్."

అని భావించెను. కావున మారీచుఁడు రావణుఁడు శ్రీరాముఁడు భగవంతుఁ డనియు, దుష్టరాక్షససంహారము కొఱకే యవతరించెననియు, ధర్మము స్థాపించుటయే యీయవతారఫలమనియుఁ, బమకా పరమేశ్వరునిమూలమున మృతి గల్గుట మేలనియు భావించిరని మనము తెలిసికొనవలయును. ఇఁకఁ బర్వాపకథను బఠింతము.

మారీచుఁడు కడపటిసారిగా హితము చెప్పఁబూనుట.

* ప్రభుత్వగర్వమున రావణుఁడు తన్నీరీతి నాజ్ఞాపింపఁగా మారీచుఁ డతనిం గని కఠినవాక్కులొప్ప నిట్లనియె. రావణా! నీకు నీసంతతికిని మంత్రులకు వినాశమును గల్గింపఁ బూని యేపాపాత్ముఁడు నీ కీయుపాయమును దెలిపెను. నీసుఖము నెవఁడు చూడఁజాలకపోయెను. మృత్యుద్వారమే యనఁదగు నీదుష్కార్యము నీమది కెక్కున ట్లేదుష్టుఁడు తెలిపెను? పౌరు

* ఇయ్యది నలువదొకఁడవసర్గమునఁ గలదు.

షము లేనివా రెవ్వరో రాక్షసులు నీకుం బగవారు కలరు. సందియమిందు లేదు. బలవంతుం డగు శ్రీరామునకుం జిక్కి నీవు నశింపవలయుననియే వారు కోరిరి. కేవలవిరోధి యిట్లు చేయండుచుమీ? ఆవిరోధులలో మిక్కిలి క్షుద్రబుద్ధిగలవాండే యిట్లు చేయును. వాం డెవ్వండో తెలుపుము. నీప్రయత్నమున నీవే నశింపవలయు ననుకోరికచే నీకు నహితమును గోరువాం డెవ్వండో నీకీయాలోచనము చెప్పెను. వానిం దెల్పుము. రావణా! లోకమునకు శాస్త్రమునకును విరుద్ధమగు త్రోవం ద్రొక్కిన నిన్ను మంత్రు లెవ్వరుకాని నివారింపకున్నవారే. ఏల? ఆపం బూనకయున్నందున వారెల్ల వధ్యులే. వారిం జంపవేల? రాజు స్వేచ్ఛాప్రవర్తకుండై దుష్పథములం బ్రవర్తింపం బూనినయెడల సాధుమతు లగుమంత్రు లాతని సర్వథా నిగ్రహింపవలయు. వారేల యాపనికిం బూనరు? జయశీలురలో నీవే యగ్రగణ్యుండవు. రాజు నిర్దోషియై సుగుణశోభితుం డగునేని అతనిమంత్రులకు ధర్మకీర్తులు గలుగు. రాజు దుష్టుండగునేని మంత్రులకు ధర్మకీర్తులు గలుగవు. ఒక్కమంత్రులకే కాదు దుష్టప్రభువుమూలమున జనులు కూడ వ్యసనములపాలే యగుదురు. ధర్మజయములకాధారము ప్రభువే యగును. కావున సర్వథా రాజు నెల్లరును గాపాడవలయును. క్రూరుండుగాని ప్రజాప్రతికూలుండుగాని, అజితేంద్రియుండుకాని, రాజ్యమును బాలింప నర్హుండుకాండు. పాటవశూన్యుం డగుసారథితోలంగా గుఱ్ఱములు నిమ్నోన్నతప్రదేశముల వేగముగాం బోవుచు నతనితోడను గూలుచందమునం గ్రూరోపాయములం బ్రయోగించుమంత్రులు సమర్థత లేక తమ యాలోచనముల నాలకించు రాజుతోడ నశింతురు.

రాక్షసేశ్వరా ! ఈలోకమునందు నీతిమార్గమునం దాసక్తిగలిగి ధర్మము నాచరించుసాధువులు పరుల నమ్ముకొని వారల యపరాధములమూలమునఁ దారు సపరివారముగా నశించిరి. మేషములు విరోధియు ఘాతుకస్వభావము గలనక్క పరిపాలనమునకు లోఁబడునేని క్రమముగా నశించురీతిఁ బ్రజలకు విరోధియు దుష్టుఁడు నగురాజు నేలుబడికి లోఁబడినవారు క్షీణింతురు. రాజా! క్రూరుఁడవై విషయలోలుఁడవై యుండు నీవు రాజవు కాఁగా రక్కసులందఱు నశింపకమానరు సుమీ. దైవికముగా నాకీకార్యము నీవిపత్తు గలిగినవి. వలయునని నేను దెచ్చిపెట్టుకొనిన వివి కావు. కాన నాయొక్కవినాశము నకు వగవఁ బనిలేదు. నీవనఁగా దీనిని బుద్ధిపూర్వకముగాఁ దెచ్చిపెట్టుకొన్నవాఁడవు. సబాంధవముగా నీవు నశింతువు కదా. కనుక నిన్నుఁ గూర్చియే దుఃఖింపవలసి యున్నది. శ్రీరాముఁడు నన్నుఁ జంపినపిదప వేగముగా నిన్నుం బొలియఁ జేయును. నీమూలమున నేను శ్రీరామునిచేఁ జచ్చుటంజేసి ధన్యుఁడ నయ్యెదను. రామదర్శనమాత్రమున నేను మృతినొంది నట్లే నిశ్చయింపుము. సీత నపహరించినయంత నీవును సపుత్ర బాంధవముగా నశింతువు. ఇది యెఱుంగుము. నన్నుం గూడి పోయి యాశ్రమమునుండి సీత నపహరింతువేని నీవిఁక బ్రదికి యుందువనుట కల్ల. నేను నంతియ. లంకమాత్రము నశింపక యుండునా? అదియు నశించును. రాక్షసు లంతియ. నీమేలు గోరియే యింతగా నొక్కి చెప్పుచున్నాఁడను. నామాట మంచి దని యూహింపక యున్నాఁడవు. ఆయుస్సు నశించుకాలమున మృతి సమీపింపఁగాఁ బ్రాణులు శవములే యగును. శవముల వలె వారును మిత్రవాక్యములు హితములని యాలకింపరు.

అని యాదరణము విచారము కలుగ మారీచుఁడు రావణునకు హితము చెప్పెను.

మహాశయులారా! దీనితో మారీచునుపదేశము పూర్తియగును. ఆవల శ్రీరామకార్యము సాగును. ఇందేమేని విశేషములు కలవా యని విమర్శింతము.

"కేనాయ ముపదిష్టస్తే వినాశః పాపకర్మణా,
సపుత్త్రస్య సరాష్ట్రస్య సామాత్యస్య నిశాచర. ౨
కస్త్వయా సుఖినా రాజన్నాభినందతి పాపకృత్,
కేనేదముపదిష్టం తే మృత్యుద్వారముపాయతః." 3

అని మూలము. మారీచుఁడు రావణుని నాశ మెటింగెనని యీమూలము తెల్పుచున్నది. సాధువులతోడి విరోధము సపుత్త్రమంత్రి బాంధవరాష్ట్రముగ నశింపఁజేయునని యతఁడు నమ్మెను. క్రూరరాక్షసున కీ యూహాలు కల్గునా? పూర్వకర్మవశమున నతని కాజాతియందుఁ బుట్టుక కల్గెను గాని యా కర్మఫలానుభవము పూర్తియయ్యెను. సత్కర్మఫలానుభవకాలము సమీపించెను. కావుననే యిట్టి హితోపదేశ మొనరించెను.

"సతాం హి సందేహపదేషు వస్తుషు
ప్రమాణమంతఃకరణప్రవృత్తయః."

అనుసూక్తి వ్యర్థము కాదు కదా. దుష్టబుద్ధి యగువాఁడును సత్కర్మఫలము లనుభవించుకాలము దాఁపునకు రాఁగా సాధుమతియే యగును. దీనింబట్టి లోకమున దుష్టులే లేరనియు, నెల్లవారును దుష్కర్మఫలానుభవకాలమున దుష్టులే యనఁబడుదురనియు, వారే సత్కర్మానుభవకాలమున సజ్జను లనఁబడుదురనియు మనము నమ్మవచ్చును.

"అమంత్ర మక్షరం నాస్తి నాస్తి మూలమనౌషధం,
అయోగ్యః పురుషో నాస్తి యోజకస్తత్ర దుర్లభః."

అను నీతిశాస్త్రవాక్యము సిద్ధాంతమే యగును. దుష్కార్యములుచేయువారు సర్వకాలము దుష్టు లనఁబడరు. వారే మంచికార్యము లొనరించి సజ్జనులగుదురు. దీనింబట్టి దుష్టత్వ సాధుత్వములు కర్మాధీనములే యనఁదగును.

"న హి కశ్చిత్ క్షణమపి జాతు తిష్ఠత్యకర్మకృత్,
కార్యతే హ్యవశః కర్మ సర్వః ప్రకృతిజైర్గుణైః." ౫

అను నీగీతాశాస్త్రవాక్యము పైని వ్రాసినభావమునే సూచించెడిని. ఇది సామాన్యసిద్ధాంతము. విశేషసిద్ధాంతము కలదు.

"న మాం కర్మాణి లింపంతి న మే కర్మఫలే స్పృహా,
ఇతి మాం యోఽభిజానాతి కర్మభిర్న స బధ్యతే. ౧౪
ఏవం జ్ఞాత్వా కృతం కర్మ పూర్వైరపి ముముక్షుభిః,
కురు కర్మైవ తస్మాత్త్వం పూర్వైః పూర్వతరం కృతం." ౧౫
అధ్యా-౪.

అనునవియే విశేషసిద్ధాంతము. ఈఘట్టమున నీరెండవది పనికిరాదు. కర్మసిద్ధాంత మెంత బలవత్తమమో మన కీభాగము తేటపఱచుచున్నది. ఒక్కకార్యము నెఱవేఱుటకై యెందఱినో ప్రోత్సహించుచు నందఱిమూలమున నాయొక్కమహాకార్యమును గర్మము సాధించును. ఆకార్యమున మేలో కీడో యనుభవింపఁ గలవారలంద ఱొక్కప్రక్కనఁ జేరుదురు. ఇరుపక్షములుగా నుండఁగా నొకపక్షమునకు మేలు వేఱొకపక్షమునకు హానిరూప మగులాభము కలుగును. లోకులొకపక్షమువారి నాక్షేపింతురు. కాని యేపక్షమే లేకున్నఁ

బాపకర్మములు చేయరాదన్ననీతి కుదాహరణము దొరకక పోవును. కనుకనే సాధువు లేపక్షమును దూషింపరు. మారీచాదులు లేకున్న ధర్మస్థాపనముచేయుటకు నధర్మము నశింపఁజేయుటకు భగవంతున కవకాశ మెక్కడిది? కర్మబద్ధ మీ ప్రపంచమనుటయే సిద్ధాంతము.

“అమాత్యైః కామవృత్తో హి రాజా కాపథమాశ్రితః,
నిగ్రాహ్యస్సర్వథా సద్భిర్న నిగ్రాహ్యో నిగృహ్యసే. ౭
ధర్మమర్థం చ కామం చ యశశ్చ జయతాంవర,
స్వామిప్రసాదాత్సచివాః ప్రాప్నువంతి నిశాచర. ౮
విపర్యయే తు తత్సర్వం వ్యర్థం భవతి రావణ,
వ్యసనం స్వామివైగుణ్యాత్ప్రాప్నువంతీతరే జనాః. ౯
రాజమూలో హి ధర్మశ్చ జయశ్చ జయతాంవర,
తస్మాత్సర్వాస్వవస్థాసు రక్షితవ్యా నరాధిపాః. ౧౦
రాజ్యం పాలయితుం శక్యం న తీక్ష్ణేన నిశాచర,
న చాపి ప్రతికూలేన నావినీతేన రాక్షస.” ౧౧

అని మూలము. రాజు తనకుఁ దోఁచినట్లు ప్రవర్తింపరాదు. కుమార్గమున నడువరాదు. అట్లు వర్తించురాజును మంత్రులు నిగ్రహింపవలయును. అనఁగా రాజ్యపాలనార్హుఁడవు కావని తొలఁగింపవలయును. ధర్మార్థకామములు యశస్సు ప్రభువుమూలమున సిద్ధించును. నాల్గవపురుషార్థ మగుమోక్షము మాత్రము స్వాయత్తమే. అనఁగా భావమేమి? ధర్మార్థకామము లనుమూఁడును ముక్తికి సాధనములు కావలయు ననియే. దానిని బాధించునవిగా నుండరాదు. ధర్మము నాచరించుట, అర్థము నార్జించుట యనునవి రెండును గామము

నరికట్టవలయును. అపు డది ధర్మార్థయుక్తమగును. దానిచే ముక్తికి సాధనమగుప్రవృత్తి యలవడును. అట్లు గానిచో నెంతశ్రమపడినను ముక్తి కుదురదు. వేదాంతవాక్యపాఠము నిరర్థక మగును. ధర్మార్థకామములు సముచితములు గావలయు నన్న జితేంద్రియుఁడు కావలయును. అది యోగాభ్యాససాధ్యము. అట్టివానికే ముక్తి కరతలామలకము. అది యభావ మగునే నియ్యది యత్యంతాభావమగుననియే యిందలిసారము. "స్వామివైగుణ్యాత్ ఇతరే జనాః ప్రాప్నువంతి" అనుచో విశేష మేమనఁగా: నడిపించువాఁడు రాజుకదా. అతఁ డవగుణుఁ డయ్యెనేని జనులందఱు నట్టివారలే యగుదురు. "కారణగుణాః కార్యే సంక్రామంతి"యనున్యాయము క్రొత్తది కాదు. కనుకనే

"తమాహు స్సంప్రణేతారం రాజానం సత్యవాదినం,
సమీక్ష్యకారిణం ప్రాజ్ఞం ధర్మకామార్థకోవిదం. ౨౬
తం రాజా ప్రణయన్ సమ్యక్త్రివర్గేణాభివర్ధతే,
కామాత్మా విషమః క్షుద్రో దండేనైవ నిహన్యతే. ౨౭
శుచినా సత్యసంధేన యథాశాస్త్రానుసారిణా,
ప్రణేతుం శక్యతే దండస్సుసహాయేన ధీమతా. ౩౧
స్వే స్వే ధర్మే నివిష్టానాం సర్వేషామనుపూర్వశః,
వర్ణానా మాశ్రమాణాం చ రాజా సృష్టోఽభిరక్షితా. ౩౫
ఇంద్రియాణాం జయే యోగం సమాతిష్ఠే ద్దివానిశం,
జితేంద్రియో హి శక్నోతి వశే స్థాపయితుం ప్రజాః. ౪౪
మౌలాన్ శాస్త్రవిదశ్శూరాన్ లబ్ధలక్షాన్ కులోద్భవాన్,
సచివాన్ సప్తచాష్టౌ వా ప్రకుర్వీత పరీక్షితాన్. ౫౪

త్రైస్స్వార్థం చింతయేన్నిత్యం సామాన్యం సంధివిగ్రహం,
స్థానం సముదయం గుప్తిం లబ్ధప్రశమనాని చ. ౧౬
నిత్యం తస్మిన్ సమాశ్వస్తః సర్వకర్మాణి నిక్షిపేత్.
తేన సార్ధం వినిశ్చిత్య తతః కర్మ సమాచరేత్. ౧౯
అమాయయైవ వర్తేత న కథంచన మాయయా,
బుద్ధ్యేతారిప్రయుక్తాం చ మాయాం నిత్యం సుసంవృతః.'' ౧౦౪
మను. ౭-అధ్యా.

అను నీమనుస్మృతివాక్యములఁ గలభావమే రామాయణమునఁ దెలియనగు. అనఁగా రాజప్రవర్తనము ననుసరించియే ప్రజలప్రవర్తన ముండుననియు, నట్లగుటంజేసి మంత్రులందఱు రాజు దుష్ప్రవర్తకుఁడు గాకయుండఁ జూచుచుండవలయు ననియు, సకలధర్మములు శాస్త్రప్రతిపాదితములుగనే యుండవలయుననియు, మానవబుద్ధి యల్పముగాన నుదారబుద్ధు లగు మహాత్ముల వాక్కులభావమును దెలుపు శాస్త్రములరీతి నాలోచింపవలయుననియు, మహాత్ములనఁగా

''లౌకికానాం హి సాధూనా మర్థం వాగనువర్తతే,
ఋషీణాం పునరాద్యానాం వాచమర్థోఽనుధావతి.''

యన్నయట్లు సిద్ధవాక్కులు గలవారలే యనియుఁ, గాల్యానుకూలముగా మాటలాడువారు సామాన్యులే కాని మహాత్ములే కాలమునను గాఁజాలరనియు భావము. అట్టిమంత్రులు నీకుఁ గలిగియుండియు నిట్టి దురాలోచనము చేయు నిన్నేల యరికట్టకున్నవారో తెలియఁజాలకున్నాఁడనని మారీచుఁడా క్షేపించెనని ప్రకృతకథానుబంధము. ఈభాగము వేఱొకవిషయమును గూడ సూచించుచున్నది. రాజప్రవృత్తి ననుసరించి ప్రజల

ప్రవర్తనము కుదురునని కదా యిందుఁ జెప్పఁబడినది. ఇష్ట దేవతాస్వభావమే ఉపాసకున కలవడును. మహోగ్రప్రకృతి కలుగునట్లుగా దేవతను భావించి యుపాసించిన నట్టిప్రకృతియే సాధకున కలవడును. శ్రీరాము నుపాసించువారు "క్రోధదుర్నిరీక్ష్యుఁడై రావణసంహారముచేయ నుద్యమించు వీరరాముఁడు నాకార్యము నెఱవేర్చుఁగాక" అనునర్థముగల ధ్యానశ్లోకము నేర్చుకొని యాయర్థమునకుఁ దగినట్లున్న రూపముననే రాముని ధ్యానించి మంత్రజపముచేసిన భ్రమరకీటన్యాయము ననుసరించి యాసాధకునిచిత్తవృత్తియు రౌద్రమగును. కావుననే ఫలాభిసంధిరహితముగా నుపాసింపవలయునని పెద్దలు శాసించిరి.

"త్యక్త్వా కర్మఫలాసంగం నిత్యతృప్తో నిరాశ్రయః,
కర్మణ్యభిప్రవృత్తోఽపి నైవ కించిత్కరోతి సః." ౨౦

అని భగవంతుఁడు గీతాశాస్త్రమునందుఁ దెలిపెను. ఫలము గోరనపు డేరూపమైనను శాంతమే యగుచు, భావనయే కార్యకారిణి యగుఁగదా. కనుక నుపాసకుఁడు తపఃఫలమును భగవదర్పణముచేయుచు భగవత్ప్రసాదసిద్ధికొఱకని సంకల్పించిన యెడలఁ దప్పక యది ఫలించును. మఱియుఁ దద్దేవతాభిన్నమేదియు లేదనియు(అనఁగాఁ బరాత్పరుఁ డారూపమున వెలసినట్లు భావించుచునని సారము.) నుపాసింపవలయు. సర్వాంతర్యామి యగుమహాతత్త్వమే యుపాసకుని భావనాబలమున "ఉపాసకానాం కార్యార్థం బ్రహ్మణో రూపకల్పనా" అన్న ప్రమాణము ననుసరించి యాతని కారూపమునే ధరించి ప్రత్యక్ష మగును. కావున సాధకుఁడు భేదబుద్ధిని మాని యుపాసింపవలయు ననునభిప్రాయ మీభాగమునుండి మనము

గ్రహింపవచ్చును. గ్రహింపవలయునని సిద్ధాంతము కాద
నియుఁ గొందఱు గ్రహింపవచ్చును.

"స్వామినా ప్రతికూలేన ప్రజాస్తీక్ష్ణేన రావణ,
రక్ష్యమాణా న వర్ధంతే మేషా గోమాయునా యథా. ౧౪
అవశ్యం వినశిష్యంతి సర్వే రావణ రాక్షసాః,
యేషాం త్వం కర్కశో రాజా దుర్బుద్ధి రజితేంద్రియః. ౧౫
తదిదం కాకతాలీయం ఘోరమాసాదితం మయా,
అత్రైవ శోచనీయ స్త్వం ససైన్యో వినశిష్యసి. ౧౬
మాం నిహత్య తు రామశ్చ న చిరాత్త్వాం వధిష్యతి,
అనేన కృతకృత్యోఽస్మి మ్రియేయమరిణా హతః. ౧౭
దర్శనాదేవ రామస్య హతం మా ముపధారయ,
ఆత్మానం చ హతం విద్ధి హృత్వా సీతాం సబాంధవం. ౧౮
ఆనయిష్యసి చేత్సీతా మాశ్రమాత్సహితో మయా,
నైవ త్వమసి నాహం చ నైవ లంకా న రాక్షసాః." ౧౯

అని మూలము. "యథా మేషా గోమాయునా రక్ష్యమాణా న వర్ధంతే ప్రతికూలేన స్వామినా తథా ప్రజా న వర్ధంతే" అని యన్వయము. క్రూరుఁడు న్యాయప్రతికూలుఁడు నగు రాజు రక్షింపఁగా నుండు ప్రజలు నశింతురు. నక్క రక్షించునదిగా నుండఁగా దాని యేలుబడిలో నుండు మేఁకలు నశించునట్లు, మేషములఁ జంపుట నక్కకు సహజగుణమని ప్రసిద్ధి. ఇట నక్క యనఁగా "తోఁడేలు" అని గ్రహించుట మంచిది. తోఁడేలును పెద్దనక్క యనుట ఆబాలగోపాలవిదితము. రెండు నొక జాతికిం జేరినవియే. నీవు రాజవుగా నుండఁగా రాక్షసులు నశింపఁగలరని మారీచుఁడు రావణునకుం జెప్పె

ననుట ప్రకృతకథార్థము. ఇది గురుశిష్యసంబంధమును సూచించుచున్నది. తీక్ష్ణేన = శిష్యద్రవ్యాపహరణమున నిర్దయుఁడై, ప్రతికూలేన = గురుధర్మప్రతికూలుఁడైన, స్వామినా = గురువుచేత, రక్ష్యమాణాః = సంసారసాగరమునుండి యుద్ధరింతునను వాగ్దానముచే మాత్రము కాపాడఁబడు, ప్రజాః=శిష్యులు, న వర్ధంతే = వృద్ధినొందరు. అనఁగా మేలుపొందరు. అని యర్థము. వేషధారులుకొందఱు గురువులమగుదుమని యాచించుచుఁ బామరులకు మంత్రోపదేశము చేయుచు భగవత్సేవకన్న గురుసేవయే ప్రధానమని బోధించుచు, భగవంతుఁడు కర్మమునఁ బడఁద్రోయుననియు, నాచార్యులు కర్మమునుండి యుద్ధరించుననియుఁ దెలివిమాలినపలుకులు తెలుపుచు, సర్వస్వము గుర్వధీనము చేసినఁగాని తరించుమార్గము దొరకదని నొక్కి చెప్పుచు, శిష్యులుగాఁ జేరిన పామరుల వంచించి ధనము నపహరించుచుందురు. వారి యధీనమున నున్న శిష్యులు నశింపక యెట్లు కృతార్థు లగుదురు? శిష్యద్రవ్యముగ్రహించి యుపదేశించినవాఁడు పిశాచమగునని శాస్త్రములు ఘోషించెడిని. పాత్రుఁడగు శిష్యుని గోరి సంపాదించి యుపదేశింపవలయునని కదా శాస్త్రమర్యాద. దానినివదలి ధనార్జనోపాయములు వెదకుచుఁ గొందఱఁ దమవంటివంచకులను శిష్యులనుగాఁ గూర్చుకొని తనమాహాత్మ్యమును వా రితరులకుఁ దెలుపుచుండఁగాఁ బామరులు మోసపోయి శిష్యులుగాఁ జేరఁగా నెన్నియోపేరుల ధర్మములు చేయుచున్నట్లు నటించి కొలదిభాగము వంచకశిష్యుల కొసంగి మిగిలినదానిని గ్రహించి బంధువులకు రహస్యముగా నొసంగుచుండు నీచాతినీచులు గురువులుగా నుండఁ బామరు లేల నశింపరు? ముక్తి దొరకదు గాని ధన

విముక్తి తప్పదు. అను నీతి నీభాగము సూచించుచున్నది. "దుర్బుద్ధి రజితేంద్రియః, త్వం కర్కశో రాజా" అని మారీచుఁ డనెను. ఈయర్థమునే మనుస్మృతియుఁ దెలుపుచున్నది

"జితేంద్రియో హి శక్నోతి వశే స్థాపయితుం ప్రజాః."

అని. రాజు జితేంద్రియుఁడు కావలయును. కుబుద్ధి కారాదనఁగా భావమేమి? అతనిగుణములు భ్రమరకీటన్యాయము ననుసరించి ప్రజలయందు సంక్రమించుననియే కదా. అట్లే గురువుసద్గుణములు శిష్యులయందు సంక్రమించునని మన మూహించుట పొరపాటగునా? జితేంద్రియుఁడు కానివాఁడు గురువు కానేరఁడని యీక్రిందిప్రమాణములు తెలుపుచున్నవి.

"శ్రీగురుః పరమేశాని శుద్ధవేషో మనోహరః.
సర్వలక్షణసంపన్న స్సర్వావయవశోభితః,
అగ్రగణ్యో గభీరశ్చ పాత్రాపాత్రవిశేషవిత్.
శివవిష్ణుసమస్సాధుర్న చ దర్శనదూషకః,
నిత్యే నైమిత్తికే కామ్యే రతః కర్తవ్యనిందితే.
యదృచ్ఛాలాభసంతుష్టో గుణదోషవిభేదకః,
ఇత్యాదిలక్షణోపేతశ్శ్రీగురుః కథితః ప్రియే."

కులార్ణవము.

నింద్యగురుమాహ:—

"శ్విత్రీ చైవ గళత్కుష్ఠీ నేత్రరోగీ చ వామనః,
కునఖీ శ్యావదంతశ్చ స్త్రీజితో వ్యాధికాంగకః.

హీనాంగః కపటీ రోగీ బహ్వాశీ బహుజల్పకః,
ఏతైర్దోషైర్విహీనో యస్స గురుశ్శిష్యసమ్మతః."

ప్రయాసారము.

"గురుర్గృహస్థ ఏవైకో న కదాచిత్పతిర్గురుః,"

కేవలకామిపరోఽయం నియమః.

తథా చ సూతసంహితాయామ్:—

"ఉత్తమః పంచధా ప్రోక్తో గురుర్బ్రహ్మ సువేదిభిః.
బ్రహ్మచారీ గృహస్థశ్చ వానప్రస్థశ్చ భిక్షుకః,
అతివర్ణాశ్రమీ చేతి క్రమాత్ శ్రేష్ఠో విచక్షణః."

జ్ఞానార్ణవే:—

"నిందితస్తు పితుర్మంత్రస్తథా మాతామహస్య చ,
సోదరస్య కనిష్ఠస్య వైరిపక్షాశ్రితస్య చ."

నారదతంత్రే:—

"నాస్తికాన్ భిన్నమర్యాదాన్ కృతఘ్నాన్ వేదనిందకాన్,
మంత్రాక్షరోపదేశే తు దూరతః పరివర్జయేత్."

అని గురుపరీక్ష చెప్పఁబడినది. పైనవ్రాసిన గురుదోషము లిందు "కపటీ" అనుపదముచేఁ దెల్పఁబడినవి. 'శివ విష్ణు సమః' అను టంజేసి దేవతాంతరదూషకులు పనికిరారని తేలెడిఁగదా. ఇట్టివా రాచార్యులు కాఁదగరు. అనాచార్యులే యగుదురు. ఈవిషయమంతయు రామాయణమునందలి యీభాగము సూచించుచున్నది. రావణా! నన్నుఁజంపి రామమూర్తి సత్వరముగ నిన్నుం జంపును. నీకుఁ బగవాఁడగు శ్రీరామునిచే నేను వధింపఁబడుటచేఁ గృతకృత్యుఁడ నగుదును. నీకుఁ బగవాఁడనఁగా నిన్ను వధింపనే యవతరించినవాఁడని యర్థము.

త్రొలుత నన్నుఁ దరువాత నిన్నుఁ జంపును. నీచేతఁ జచ్చుట కంటె నాకు రామునిచేఁ గలుగుమృతి శ్రేష్ఠము. అనఁగా విముక్తిదమని భావము. మారీచుఁ డవివేకియే యైన నిట్లు పలుకునా? స్వకర్మప్రోత్సాహితుఁడై మారీచుఁడు ముక్తుఁడు కాఁబోవుచున్నవాఁడు. కాన శ్రీరామునిచేఁ దనకు మృతి గలుగనున్నదనియు, నామూలమునఁ దనకీజన్మము నశించి పునరావృత్తిరహితశాశ్వతానందానుభవరూపముక్తి దొరకుననియు నమ్మెను. రక్కసునియూహాలే యతనికుండిన దుఃఖింపఁడా? 'తవారిణా హతః.' అనుటంజేసి రావణుని శత్రువయియే వధింతునన్న భగవద్వాక్యము నామారీచుఁడు కర్మప్రోత్సాహమున స్మరించెనని మన మెఱుంగవలయు. దీనిచే భగవంతునకు విరోధిలేఁడని స్పష్టమగును. "న మే ద్వేష్యోఽస్తి న ప్రియః" అనునూక్తి భగవంతుఁడే తెలిపెంగదా. శత్రుత్వప్రదర్శనము నాటకమనియే మనము నమ్మవలయును. శాపవశమునఁ బరితపించుభక్తు నుద్ధరించుమార్గ మదియే కాన, లేనివిరోధము గలిగినట్లు నటించెననియే మనము విశ్వసింపవలయును. "దర్శనాదేవ రామస్య హతంమా ముపధారయ."అనఁగా నాకర్మము శాశ్వతానందసుఖప్రదానోన్ముఖము గానున్నది. కాన నింకెంతయో కాలము నిలువఁబోను. రామచంద్రదర్శన మాత్రముననే అనఁగా నేకాంతదర్శనమున నని భావము. సీతాలక్ష్మణులు లేనితావున భగవంతుని గన్నులారఁగాంచుచు శరీరము విడుతునని సారము.

"అంతకాలే చ మామేవ స్మరన్ ముక్త్వా కళేబరం,
యః ప్రయాతి స మద్భావం యాతి నాస్త్యత్ర సంశయః. గీ

అను నీ గీతావాక్యమునఁ గలయర్థ మిదియే కదా. స్మరించుచుఁ బ్రాణములు వదలిన నన్నుఁ జేరునని పరమేశ్వరుఁడు పలికెఁ గదా. స్మరించుచుఁ బ్రాణములు వదలిన ముక్తి గలుగును. ఇఁకఁ గన్నులారఁ గాంచుచు భగవంతుఁ డనుభావమున శరీరమును వదలినఁ జెప్పవలసిన దేమి? 'ఆత్మానం చ హతం విద్ధి హృత్వా సీతాం స బాంధవం' అనుచో భావమేమి? సీత నపహరించినంతనే నిన్నుఁగూడ మృతినొందినవానిగనే నిశ్చయించుకొనుము. నీవొక్కఁడవే కాదు. సబాంధవముగా నని మారీచుఁడు పల్కెను. భావిఫలములు మారీచునోటనుండి కర్మమే పలికించెనని మన మెఱుంగవలయును.

"నివార్యమాణస్తు మయా హితైషిణా
న మృష్యసే వాక్యమిదం నిశాచర,
పరేతకల్పాహి గతాయుషో నరాః
హితం న గృహ్ణంతి సుహృద్భిరీరితం." ౨౦

అని మూలము. నీమేలు గోరి యెంతేదూర మువదేశించినను నీ వంగీకరింపకున్నాఁడవు కదా. మృతినొందఁ దగుమానవులు మిత్రవాక్యములను గూడ నాలకింపరు. అని మారీచునిచే వాల్మీకి పలికించి కర్మసిద్ధాంతమును దృఢపఱచెను.

"యద్యహంకార మాశ్రిత్య న యోత్స్య ఇతి మన్యసే,
మిథ్యైష వ్యవసాయస్తే ప్రకృతిస్త్వాం నియోక్ష్యతి."

అను భగవద్గీతావాక్యార్థమునే యీ రామాయణభాగము తెల్పుచున్నది. కర్మ మెంతవారినైన నిర్బంధించి వారిమూల

మున నాకార్యమును సాధించుననియే కదా యీభాగమునఁ గలసారము. అత్తటి మిత్రవాక్యము కూడ నహితముగాఁ దోఁచును. అనుటచే మానవులు కర్మబద్ధులు నస్వతంత్రులు ననియే యిందలివిషయము.

"దీపనిర్వాణగంధం చ సుహృద్వాక్యమరుంధతీం,
న జిఘ్రంతి న శృణ్వంతి న పశ్యంతి గతాయుషః."

అను నీతివాక్యము నీయర్థమునే తెలుపుచున్నది. ఇట్టులీ మారీచహితోపదేశము కర్మసిద్ధాంతమును శ్రీరామమాహాత్మ్యమును దెలుపుచున్నది. ఈవిషయమున నధ్యాత్మరామాయణమున విశేషమేదియు లేదు. ముందే యందలివిశేషము వ్రాయఁబడినది కదా. తరువాతి శ్రీరామచరిత్రమును బఠింతము రండు.

రావణమారీచులు రామాశ్రమమున కరుగుట.

* అంత మారీచుఁడు రావణునకు భయపడి వగచుచుఁ బోవుదము లెమ్ము. అని ధనుర్బాణఖడ్గములనంది నన్ను వధింప బాణమును దీసిన శ్రీరామునికంట నేనుబడుటయే యాలస్యము. ఆతఁడు శరవిమోచనము చేయ నక్కఱలేదు. చూడఁగనే నాప్రాణములు పోవును జుమీ. శ్రీరామునిమ్రోలఁ బౌరుషమును గనఁబఱచి యసువులతో మరలివచ్చినవాఁడుండఁడు. నీవే యమదండహతుఁడవై చావ సిద్ధముగ నున్నవాఁడవు. నీవలె నేనొక్కఁడ నున్నాఁడను. దుర్బుద్ధి నీకిట్లు కలుగ నేనేమి చేయఁజాలుదును? ఇదిగో ప్రయాణము చేయుచున్నాఁడను. నీకు భద్రమగుఁగాక అని పలికెను. ఆమాటలకు

* ఇయ్యది నలువదిరెండవసర్గమునఁ గలదు.

మిక్కిలి తుష్టినొంది గాఢాలింగనపురస్సరముగా నీయా మాటలు నేను జెప్పినట్లే యున్నవి. ఇపుడే నీవు మారీచుఁడ వైతివి. ఇంతకుముం దెవఁడో రాక్షసుఁడవుగా నుండితివి. ఈ రథమున నన్నుంగూడి కూరుచుండుము. సీతకు మిక్కిలి యాశఁ గలుగఁజేసి నీవంతట స్వేచ్ఛగాఁ బొమ్ము. రామలక్ష్మణులు లేనితఱి నేను సీత నపహరింతును. అని మారీచునింగూడి రథ మెక్కి యాయాశ్రమమునుండి పయనము సాగించెను. వారిరువురు రథ మెక్కిపోవుచుఁ బత్తనములు, నుద్యానములు గలపురములను, గొండలను, బెక్కునదులను, రాజ్యములను, స్వల్పపత్తనములను గాంచుచుం బోయిరి. దండకారణ్యముఁ జేరి శ్రీరామునాశ్రమముం గాంచిరి. రావణుఁ డందు రథము డిగ్గి మారీచుని చేయిపట్టుకొని మిత్రమా! కదళీవృక్షపరివృత మగురామాశ్రమ మిదిగో చూడుము. మన మరుదెంచినపని నెఱవేర్పుము.

మారీచుఁ డిట్లు రావణుఁడుపలుకఁగా నాలకించి మృగరూపము ను ధరించి రామునాశ్రమద్వారమున సంచరింపఁ జొచ్చెను. ఆరూపము చూచువారలను విస్మయమున మునుంగఁజేయఁ దగియుండెను. దాని కొమ్ముల చివరభాగము లింద్రనీలరత్నము లే. మోముపైఁ గొన్ని తెల్లని నల్లని రేఖలు ప్రకాశమును గలిగించుచుండెను. ముఖపుటములలో నొకభాగ మెఱ్ఱనికమలముఛాయను రెండవది నల్లఁగలువరంగును బోలియుండెను. శ్రవణములు కలువలవలె నుండి యింద్రనీలచ్ఛాయ గలిగి మెఱయుచుండెను. గొంతు రవంతయెత్తుగానుండెను. పెదవు లింద్రనీలశకలములవలె రంగారుచుండెను. దానికడుపు మొల్లపూవులవలెను జంద్రబింబమువలెను వజ్రమువలెను దెల్లగాఁ

బ్రకాశించుచుండెను. దాని యొకపార్శ్వ మిప్పపూవురంగు గలిగియుండెను. తక్కిన శరీరభాగములెల్లఁ గమలకింజల్క చ్ఛాయ గలిగియుండెను. ఖురములు వైడూర్యమణుల కాంతుల నీనుచుండెను. జంఘలు సూక్ష్మములుగ నుండెను. సంధిబంధములు దృఢములుగ నుండెను. వాలము పలు తెఱంగు లగు నింద్రధనుస్సు వర్ణములుగలిగి మెఱయుచుండెను. దాని శరీరమునం దందందు రత్నబిందువులు వెలయఁగా మెచ్చఁదగి యుండెను. మారీచుఁ డీరీతిగా వనరామాశ్రమపదముల వెల యించుచుఁ బరమానందజనకమగు సుందరమృగరూపమును దాల్చెను. ఆరూపమున వాఁడు సీతను మోసపుచ్చనెంచి మనో హరగతు లలరారఁ బోయెను. వెండివంటి రంగుగలబిందువులు పెక్కులు శరీరమునిండ నుండఁగాఁ గన్నులవిందు గూర్పఁ జాలుచు వృక్షపల్లవములఁ దినుచుండెను. ఆరక్కసుఁడు గృహమునవలెనే యున్న యరఁటిచెట్లు గుంపుగానుండ నచటి కరిగి కొండగోఁగులచెంతఁ జేరి నడకసొబగునఁ దిరుగుచు జానకిం జూచునవకాశము గలచోట్ల కరిగి యందు మెల్ల మెల్లగా విహరించుచుండెను. కమలకింజల్కములరంగుగల వెన్నుచెలఁగ ముద్దులు మూటఁగట్టుచు నాశ్రమముచెంత హాయిగాఁ దిరుగుచుండెను. అయ్యది యందుండి యవ్వలికరిగి వెంటనే మరలి యచటికే వచ్చుచు నీరీతిఁ బెక్కురీతుల గమనా గమనములు సాగించుచుండెను. ఇట్లు సంచరించుచు నేలపై నొకతావునఁ గూరుచుండును. ఆశ్రమద్వారము చేరి యందలి మృగములఁ జేరఁదలంచును.అవి తన్నుఁ గలియ రాఁగా మరలి వచ్చును. చిత్రముగ మండలాకారములుగాఁ దిరుగుచుండును. ఆయడవింగల యితరమృగగణములు చిత్రముగానుండు నా

మృగముంగాంచి చెంతఁ జేరి మూర్కొని తమ్ము భక్షించు రాక్షసుఁ డని యెఱింగి భీతిగొని నలుదెసలకుఁ బరుగెత్తెను. ఆతఁడు మృగవధమున నాహారకృత్యము జరపుకొనువాఁ డయ్యుఁ దనకుఁగల యాక్రూరస్వభావమును మఱుగుపఱచు టకై యందలిమృగములఁ దాఁకియుఁ దినకుండెను.

జానకి యాతరుణమునందు నయనసౌందర్యము హెచ్చుఁగాఁ బుష్పాపచయమున కాచెట్టుకడకు వచ్చెను. వామాక్షియగు నాసుందరవదన పుష్పములను గోయుచుఁ గొండగోఁగులు లోనగు చెట్ల దగ్గరకుఁ బోయెను. ఉత్తమ నాయికామణి యాసీత యడవుల నివసింపఁదగనిదియే. కాని యందుండవలసి వచ్చెను. కాన నానావిధరత్నమయమైన ముత్తి యముల బిందువులచేఁ జిత్రింపఁబడిన శరీరము హర్షము నిం పఁగా నుండునామృగమును గని తనకన్నులు వికసిల్ల దాని నాదరమునఁ గాంచెను. ఇంతకుం బూర్వ మెన్నఁడును దత్తుల్య మృగమును జూడని దౌట దానిం గాంచినంతన పరమాశ్చర్య భరితాంతఃకరణ యయ్యెను.

మహాశయులారా! మహాప్రకృతి సంకల్పము నెఱవేఱు కాల మాసన్నమయ్యెను. సంకల్పించినంతన బ్రహ్మాండములు వెలయునన్న నిది యేపాటిపని? ఆఘుట్టమే యిది. ఇఁకఁ గడుం గడు జాగరూకులమై పఠింపవలయు. భగవద్విలాసముల నించు కయే నెఱింగి యానందింపవలయు. కర్మము బలవంతమైన దను విషయము నెఱుంగవలయు. ఈరామాయణపఠనమునకు ఫల మదియే కదా.

"దృష్ట్వాహం పునస్తేన శరచాపాసిధారిణా,
మద్వధోద్యతశస్త్రేణ వినష్టం జీవితం చ మే. ౨

న హి రామం పరాక్రమ్య జీవన్ ప్రతినివర్తతే,
వర్తతే ప్రతిరూపోఽసౌ యమదండహతస్య తే.” 3

అని మూలము. ఇవి మారీచవాక్యములు. శరచాపఖడ్గములను ధరించి రాముఁ డరుదెంచుననియు, నతనికంటెఁ బడఁగా జీవితాంత మగుననియు నతఁడే తెల్పెను. నన్నుఁ జంపుటకే యాయుధముల ధరించుననఁగా భావమేమి?

“కాలోఽస్మి లోకక్షయకృత్ప్రవృద్ధో
లోకాన్ సమాహర్తుమిహ ప్రవృత్తః.”

అన్న గీతాశాస్త్రమునందలి భగవద్వాక్యమే కదా. కార్యార్థము రూపశస్త్రాదిధారణమే గాని వేఱొకటి కాదనియే దీని సారము. రామునిమ్రోల పరాక్రమించి ప్రాణములతో నెవ్వఁడును మరలి రాఁడనఁగా నర్థమేమి? పౌరుషముచే దైవమును జయింపఁ బూనినవాఁడు కృతార్థుఁడు కాఁడనియే యిందలి సారతరార్థము. పౌరుషమనఁగా రజస్తమోగుణసమ్మేళనజనితాజ్ఞానయుతాహంకారము. దానిచేఁ బరమేశ్వరు నారాధించి వశపఱచుకొన శక్యము కాదు.

“భక్త్యా త్వనన్యయా శక్య అహమేవం విధోఽర్జున,
జ్ఞాతుం ద్రష్టుం చ తత్త్వేన ప్రవేష్టుం చ పరంతప.”

అన్న గీతావాక్యము ననుసరించి యహంకారవిశిష్ట మగునారాధనము ఫలవంతము కాదని తేలెడిని. భగవంతునకు రూపనామశస్త్రాదిధారణము కార్యమునుబట్టియే యని యీభాగము మనకుఁ దెలుపుచున్నది. సర్వరూపములు కార్యమునుబట్టియే పరమేశ్వరుఁ డంగీకరించునని మనము తెలిసికొనందగు. ఈ తెలివివలన సర్వదేవతలు భగవత్స్వరూపులే యని యేభక్తుఁడు

దేని నారాధించినను భగవంతుఁ డానందించునని కలుగుఫలములు. ఇట్లు లుండఁగా శివకేశవులలో నొక్కఁ డెక్కుఁడను వాదము నిస్సారమనియే కదా తేలినసిద్ధాంత మగును? యమదండహాతుఁడవగు నీకు సమానుఁడను నేనున్నాఁడనని మారీచుఁడు పలికెను.

"మయైవైతే నిహతాః పూర్వమేవ
నిమిత్తమాత్రం భవ సవ్యసాచిన్."

అన్న గీతాశాస్త్రవాక్యము ననుసరించి రావణా! మనమిరువురము స్వస్వకర్మహతులమైతిమి. శ్రీరాముఁడు నిమిత్తమాత్రుఁడే సుమీ. మన మీదుష్ప్రయత్నమును గావలయుననియే చేయుచున్నాము. మనచావునకు మనమే కర్తలము. భగవంతుఁ డగురామమూర్తి పేరునకుమాత్రమే. అని మారీచుని యాశయము. దీనిచే జనులు తమలాభనష్టములకుఁ దమరే కర్తలనియు, నొరులకందు భాగమే లేదనియు, నొరుల నిందించుట తెలివిచాలకయే యనియుఁ,గర్మగతులనెఱింగినవా రట్లు దూషింపరనియు నీభాగమునుండి మన మెఱుంగవలయును.

"ఏష గచ్ఛామ్యహం తాత స్వస్తి తేఽస్తు నిశాచర." ౪

అని మూలము. 'నిశాచర' అని సంబోధించెను. ఇందు మారీచుని భావమేమి?

"యా నిశా సర్వభూతానాం తస్యాం జాగర్తి సంయమీ,
యస్యాం జాగ్రతి భూతాని సా నిశా పశ్యతో మునేః." ౬౯
అధ్యా-౨.

అను గీతావాక్యము చెప్పిన 'నిశా' అనఁగా అవివేకమును గల్గించునది. అట్టి యవస్థయం దున్నవాఁడవు నీవు రావణా!

అని యాశయము. నిశాలక్షణము తమస్స్వరూపత్వము కదా. తమస్స్వభావము కలవాఁడవు. కాన నీకు స్వస్తి యగుఁగాక. భగవంతునిచే మృతి గలిగి దాన శాశ్వతభద్రము గలుగుఁ గాక యని మారీచుఁడు తెలిపెను. నాకుఁ గలుగ నున్నట్లే నీకును శ్రీరామునిచే మృతి గలుగుఁగాక యని మారీచుఁ డాశీర్వదించెను. మృతి గలుగుఁగాక యనుట యాశీర్వాదమా యనుపామరులు గలరు. శాశ్వతానందకరమగు భగవద్దర్శనము గలుగుటకంటెఁ గోరఁదగిన దేమున్నది? భద్రమనఁగా నదియే యనఁదగు.

"ప్రహృష్టస్త్వభవత్తేన వచనేన స రావణః,
పరిష్వజ్య సుసంశ్లిష్ట మిదం వచనమబ్రవీత్." ౫

అని మూలము. సనత్కుమారునిశిష్యుఁడు రావణుఁ డని మాత్రము మఱువకుఁడు. సనత్కుమారుఁ డెట్టిజ్ఞానియో యాత్రాయ నక్కఱలేదు కదా. మారీచునివాక్యముల నాలకించి ప్రహర్షమొందెను. గాఢాలింగనము చేసికొనెను. ఏల? మారీచుఁడే తనకురాఁగల మహాభాగ్యమునకు మూలకందము. కృతజ్ఞుఁడు కావలయుఁ గదా. అట్టి మహాభాగ్యమగు ముక్తిని గల్గింపఁ బ్రధానహేతువగుట మారీచుఁడు మహోపకారి యని రావణునంతటివాఁ డెఱుంగక పోవునా? ఇరువురు పుణ్యకర్మఫలముల ననుభవింపఁ బోవుచున్నవార లే. కావునఁ బరస్పరము సంభావించుకొనుచున్నారు.

"ఏతచ్ఛౌండీర్యయుక్తం తే మచ్ఛందాదివ భాషితం,
ఇదానీమసి మారీచః పూర్వమన్యో నిశాచరః." ౬

అని మూలము. మయశంబరమారీచుల నుదాహరణముగా

నిప్పటికి గ్రహించునాచారము కలదు. అఘటనాఘటనసమర్థు లని భావము. తమయాశయ మితరులకుఁ దెలియనీయక కార్యమును సాధించువారిని మయశంబరమారీచులతోఁ బోల్తురు. వత్సా! నామతమున కనురూపముగా నిపుడు పలికితివి. కావున నిపుడు మారీచుఁడవే యైతివి. ఇంతకుమున్ను పలికినమాటలనుబట్టి యోజింపఁగా వేఱొకరాక్షసుఁడవే. శౌండీర్యమనఁగాఁ బౌరుషమనీ యర్థము. నీమాట యిపుడు పురుషప్రయత్నమునకుఁ దగినదే. నా యాశయము కూడ నట్టిదే. కాన నవి రెండు సమానార్థము కలవియే యైనవి. ఏ ప్రయత్నము చేయఁబూనితినో యద్దాని కనురూపమైన దీ మాటయే. పరమపురుషార్థసాధనై కార్థ మిదియే. దీని కాతంకముఁ గల్గించినది నాయంగీకారముఁ బడయునా? ఏనాఁటికిఁ బడయదు. అని కదా రావణాసురునియాశయము. దీనింబట్టి విరోధిగా భగవంతుని భావించి స్మరించినను గరుణాసాగరుఁడు కావునఁ గాపాడునని తేలెడిని. రక్షించుపద్ధతిమాత్రము వేఱుగా నున్నయ ట్లగపడును. కాని ఫల మొక్కరూపము గనే యుండును.

"అపి చేత్సుదురాచారో భజతే మామనన్యభాక్,
సాధురేవ స మంతవ్యస్సమ్యగ్వ్యవసితో హి సః. 30
మాం హి పార్థ వ్యపాశ్రిత్య యేఽపి స్యుః పాపయోనయః,
స్త్రియో వైశ్యా స్తథా శూద్రాస్తేఽపి యాంతి పరాం గతిం." 32
కిం పునర్బ్రాహ్మణాః పుణ్యా భక్తా రాజర్షయ స్తథా,
అనిత్యమసుఖం లోకమిమం ప్రాప్య భజస్వ మామ్." 33

అధ్యా-౯.

అను నీగీతాశాస్త్రము పైనఁ గలభావమునే సూచించెడిని. సేవించుటలో నొకవిశేషము కలదు. 'అనన్యభాక్' అనునది విశేషార్థబోధకము. మహాభక్తులు మహావైరులు నీయిరువురే భగవంతుని సర్వకాలసర్వావస్థలయందును స్మరింపఁగలరు. ఇతరులట్లు స్మరింపఁజాలరు. వారిరువురే తరించువారనియు మన మెఱుంగవలయు. ఎందులకు? అనఁగా నిరంతరధ్యానమే యద్దానికి మూలాధారము. అదీ కుదురుటెట్లు? పూర్వసత్కర్మ వాసనాబలముచేతనే. కర్మభేదము ననుసరించి వైరము భక్తియు వేఱుగా నున్నయట్లు మనకుఁ దోఁచునుగాని వారిరువురు ముక్తులే యగుదురు. ఘంటాకర్ణునిచరిత్రమే యిందులకు నుదాహరణము కాఁగలదు.

"తథైవ తత్ర పశ్యంతౌ పట్టణాని వనాని చ,
గిరీంశ్చ సరితస్సర్వాః రాష్ట్రాణి నగరాణి చ." ౧౦

అని మూలము. నగరపట్టణశబ్దములు గలవు. వీనికి భేదము కలదు. అది పరికింతము.

"నగరపట్టణాదిలక్షణముక్తం వాస్తుశాస్త్రే:—గ్రామశ్చ నగరం చైవ పట్టణం ఖర్వటం పురం, ఖేటకం కుసుమం చైవ శిబిరం రాజవాసికం. సేనాముఖమితి త్యేవం దశధా కథితం బుధైః, విప్రాణాం చ సభృత్యానాం వాసో గ్రామ ఇతీరితః. స ఏవ విప్రైరాకీర్ణ అగ్రహార ఇతి స్మృతః, కుటుంబిభేదై రేకోన త్రింశద్భిశ్చ సమన్వితః. అనేకనారీసంబద్ధం నానాశిల్పిజనైర్వృతం, క్రయవిక్రయకైః కీర్ణం సర్వదేవైస్సమన్వితం. నగరం త్వితి విఖ్యాతం పట్టణం శృణు సాంప్రతం, ద్వీపాంతరాగతద్రవ్యక్రయవిక్రయకైర్యుతం. పట్టణం త్వభితీరే స్యాత్తయోర్మిశ్రంతు ఖర్వటం, క్రయవిక్రయకైర్యుక్తం నానాజాలిసమన్వితం. తంతువాయసమాయుక్తం తత్పురం త్వితి కథ్యతే,

ఏభిరధిష్ఠితం యత్ర ఖేటకం పరికీర్తితం. తేషామేకాం తరేష్వేవ వాసః కుసుమముచ్యతే. ఇతి" గోవిందరాజులు.

ఈయభిప్రాయమునకు విరుద్ధముగా వాస్తురత్నాకరమున నీ నిర్ణయము కొన్నింటివిషయమునఁ గలదు. నూఱుగురుమానవు లుండునది పల్లి. అయిదువందలజను లుండునది గ్రామము. సహస్రజననివాసము మహాగ్రామము. పదివేలజను లుండునది పురము. రాజుండునది నగరము అని. శబ్దకల్పద్రుమమున నిట్లు గలదు.

"నగా ఇవ ప్రాసాదాదయస్సంతి యత్ర నగరం, బహులోకవాస స్థానమ్, యత్రాష్టశతగ్రామీయ వ్యవహారస్థానం మధ్యవర్తి తత్ నగరం, యత్ర రాజా తత్పరిచారకాశ్చ తిష్ఠంతి తత్పత్తనం, ప్రాకారాదినా దుర్గం యోజనవిస్తీర్ణం నగరం స్థానీయం. కేచిత్తు పురనగరయోరపి భేదమాహుః, బహుగ్రామీయ వ్యవహారస్థానం పురం, తత్ర ప్రధానభూతం నగరం. ఇతి భరతః. అపి చ. 'నృపావాసః పురీ ప్రోక్తాం విశాం పురమపీష్యతే, ఏకతో యత్ర తు గ్రామో నగరశ్చైకతస్థితం. మిశ్రం తు ఖర్వటం నామ నదీగిరి సమాశ్రయం,విప్రాశ్చ విప్రభృత్యాశ్చ యత్ర చైవ వసంతి హి. సతు గ్రామ ఇతి ప్రోక్త శ్శూద్రాణాం వాస ఏవ చ, పణ్యాక్రియాదినిపుణై శ్చాతుర్వర్ణ్య జనైర్యుతం. అనేకజాతిసంబంధం నైకశిల్పిసమాకులం, సర్వదైవతసంబంధం నగరం త్వభిధీయతే.' ఇతి విష్ణుపురాణటీకాయాం శ్రీధరస్వామిధృత భృగు వచనమ్."

ఇంచుకభేదముగా నిది పై వాస్తుప్రమాణమునకు సరి పోవుచున్నది.

"స్థిరరాశిగతే భానౌ చంద్రే చ స్థిరభోదయే,
శుద్ధే కాలే దినే చైవ నగరం కారయేన్నృపః."

అను భవిష్యోత్తరపురాణవచనము ననుసరించి రాజే నగరమును నిర్మించి ప్రజల కీవలయునని పూర్వాచారము. ఇపుడట్టి సదాచార మీకాలమునఁ గలదా ?

రావణమారీచులు పురాదులు చూచుచు దండకారణ్యమునకుఁ బోయి శ్రీరామునాశ్రమమును గాంచిరని ప్రకృత కథాభాగము. దీనిచేత సాగరప్రాంతముననుండి దండకారణ్యమునకుఁ బోయిరనియు నీనడుమ ననేకరాష్ట్రములు గలవనియు మన మెఱుంగవలయును.

> "హస్తే గృహీత్వా మారీచం రావణో వాక్యమబ్రవీత్. ౧౨
> ఏతద్రామాశ్రమపదం దృశ్యతే కదళీవృతం,
> క్రియతాం తత్సఖే శీఘ్రం యదర్థం వయమాగతాః." ౧౩

అని మూలము. ఇఁక మరల నీజన్మమున మన మిరువురము కలిసికొనఁజాలము. అనుభావమును గనఁబఱచుచుఁ గరము కరమునఁ బెనచి మిత్రమా! ఇదియే శ్రీరామునాశ్రమపదము. చూడుము. అరఁటిచెట్లు చుట్టునున్నవి. ఏపనికి మనము వచ్చితిమో యాకార్యము నెఱవేర్పుము. అని రావణుఁడు ప్రార్థించెను. ప్రాణాంతకర మగుకార్య మిదియని యతఁ డెఱుంగును. కాని కర్మపాశబద్ధుఁ డగుట నవశేంద్రియుఁ డయ్యెను. కొందఱు వలదన్న నొక్కఁ డొకకార్య మొనరించి శ్రమంపడుచుండ నలువు రాతని దూషింతురు కదా. వారు కర్మసిద్ధాంతము పద్ధతి నెఱుంగనివారే యగుదురు. కర్మ మదృశ్యపాశములను దగిలించి యీడ్చుచుండఁగాఁ బాప మాతఁ డేమిచేయఁ గలఁడు? ఆవిషయమే మన మూహింపవలయును. వానిని దూషించిన లాభ మేమి? కర్మసిద్ధాంతము నెఱుంగుటయే యెల్లరకుఁ బ్రధానము.

"స రావణవచశ్శ్రుత్వా మారీచో రాక్షసస్తదా,
మృగో భూత్వాశ్రమద్వారి రామస్య విచచార హ. ౧౪
సతు రూపం సమాస్థాయ మహదద్భుతదర్శనమ్."

అని మూలము. తనరూపము మహాశ్చర్యకరమగు జింకవలె నొప్పఁగా నాశ్రమముకడ విహరింపఁజొచ్చెను. ఇదియెట్టులని సంశయము కొందఱకుఁ గలుగవచ్చును. ఉపాసకునకుఁ గామ్యకర్మసంకల్పము కలుగుచో నివి లభించును. యోగశాస్త్రమునందు నణిమాదిసిద్ధులు లభించునని కలదు కదా. అట్లే మంత్రోపాసకునకు లభించును. ఒక్కొక్కదేవత యొక్కొక్కసిద్ధి నొసంగఁజాలును. ఒక్కొక్కసిద్ధి కొక్కొకదేవత యధిదేవతయయి యుండును. వారి నుపాసించినయెడల నయ్యది ఫలించెనేని యాసిద్ధి యలవడును. ఇయ్యవి పరమపురుషార్థమునకు భంగకరములౌటఁ బ్రాజ్ఞు లివ్వానిజోలికిం బోవరు. ప్రాకృతులు యశఃకాములై వారి నుపాసించి తత్సిద్ధిం బడయఁగల్గుదురు. ఈయుపాసనము మహాప్రమాదకరము నగు. సిద్ధింపకపోయినఁ బ్రాణాంతమే యగును. ఈవిషయము బహుప్రకారములఁ దంత్రములయం దుపపాదింపఁ బడియున్నది.

"రససిద్ధి ర్మోక్షసిద్ధి ర్బలసిద్ధి స్తథైవ చ. ౫౬
ఖడ్గసిద్ధిః పాదుకాయాస్సిద్ధి రంజనసిద్ధికా,
వాక్సిద్ధి ర్లోహసిద్ధిశ్చ దేహసిద్ధి రనంతరం. ౫౭
ఏతాదృశ్యస్సిద్ధయస్తు బహ్వోఽన్యా యోగిసమ్మతాః,
అత్రాంతరే తు పరితస్సేవంతే పరమేశ్వరీం. ౫౮
కోటిశస్సిద్ధయస్తస్మి న్నణిమాద్యంతరే శుభే,
నవలావణ్యసంపూర్ణాస్స్మయమానముఖాంబుజాః. ౫౯

జ్వలచ్చింతామణికరాస్సదా షోడశవార్షికాః,
అత్యుదారప్రకృతయః ఖేలంతి మదవిహ్వలాః." ౬౦
లలితోపాఖ్యానము. ౪౦-అధ్యా.

దీనింబట్టి పరిశీలింపఁగా నైహికఫలములు విచిత్రదర్శనము లగుట మాయాపాశములఁ దగిలించి సాధకు నధఃపతితునిగా నొనరించునని తేలెడిని. మోహజనకములు కావుననే సాధుమతు లవ్వానిం గోరరు. ఇంద్రజాలతంత్రమున నీవిషయములు విస్తరించి చెప్పఁబడియున్నవి. ఆయుపాసకునకు ఫలసిద్ధి యెట్లున్నను మహాపాపఫలసిద్ధి మాత్రము తప్పక లభించును. కనుకనే

"త్యక్త్వా కర్మఫలాసంగం నిత్యతృప్తో నిరాశ్రయః,
కర్మణ్యభిప్రవృత్తోఽపి నైవ కించిత్కరోతి సః. ౨౦
నిరాశీర్యతచిత్తాత్మా త్యక్తసర్వపరిగ్రహః,
శారీరం కేవలం కర్మ కుర్వన్నాప్నోతి కిల్బిషమ్." ౨౧
అధ్యా-౪.

అని శ్రీకృష్ణమూర్తి యర్జునున కుపదేశించెను. కర్మఫలాభిసంధి పరమపురుషార్థవిధ్వంసనక్షమ మైనది. కాన దాని మానమేలు. మారీచుఁడు మాయల నేర్చినవాఁడు. అనఁగా క్షుద్రఫలములఁ గోరి తపస్సొనరించి యాసిద్ధులమూలమున నితరుల బాధించుచుండువాఁడు. తఱచుగా రాక్షసులందఱు నిట్టివారే. అందు మయశంబరమారీచు లగ్రతాంబూలమున కర్హులు.

"సముద్వీక్ష్యచ తం సర్వే మృగా హ్యన్యే వనేచరాః. ౨౮
ఉపాగమ్య సమాఘ్రాయ విద్రవంతి దిశోదశ."

అని మూలము. అడవియందుఁ గలమృగములనఁగా నాజాతి

మృగము లద్దానికడ కరుదెంచి మూరుకొని యనఁగా వాసనఁ జూచి పరుగెత్తెను. ఇందు 'దశదిశః' అనునది యతిశయార్థ బోధకము. అన్నిదిక్కులకుఁ బాఱిపోయెనని భావము. తిర్య గ్జంతువులకు ఘ్రాణశక్తి మిక్కిలి కలదు. మూర్కొనినంతన యవి యెఱుంగును. భగవంతుఁ డొక్కొక్కవిషయమున శక్తికలుగఁజేసి జీవయాత్రసాగునట్లు చేయును. వృషభములు గాఢాంధకారమునఁ దమయజమానుఁడు చెంతకుఁబోయి నిలు చున్న నవి మూర్కొని యతని గుఱుతించును. క్రొత్తవాఁ డైన బెదరును. మానవులకుఁ జక్షుశ్శ్రోత్రజిహ్వలనుండి తెలిసికొనుశక్తి కలదు. అనఁగా నీ మూఁడవయవములమూల మునఁ గాని నిర్ణయింప నవకాశము లేనంతటి కపటస్వభావము మానవులకుం గలదని దీనిభావము. ఈమూఁడింటితో మన స్సును జేర్చి యోజించినను బరులయింగితముల నెఱుంగఁ దరముకాదు. తిర్యగ్జడముల కంత కృత్రిమస్వభావము లేదు. ఏల? ధనేచ్ఛయే మోసముచేయునూహలఁ గల్పించును. అది మానవేతరసృష్టికి లేదు. జీవికకొఱకు నాహారమును సంపా దింపఁ బాటుపడుటయే వానికిఁ గార్యము కాని ధనాశ లేదు. కావున మాయ వానియందంతగా లేదనవచ్చును. వనమృగము లనఁగా హరిణములు (జింకలు). ఈక్రొత్తమృగమును గాంచి తమజాతికిఁ జేరినదిగా నుండఁగా దాపునకు వచ్చి మూరు కొనెను. పశుజాతియే కాదని యెఱుంగుటయే గాక తమ్ము వధించి భక్షించురక్కసుఁడని కూడ నెఱింగెను. లేకున్నఁ బాఱిపోవఁ గారణమేమి? తమజాతిమృగము కాకపోయినచో మృగములు దాని బాధించుట స్వభావము. కాని పరుగెత్తవు. తమ్ముబాధించు మృగజాతియని యెఱింగిన బెదరును. అంతియ

కాని దూరముగాఁ బాఱిపోవు. తమ్ము భక్షించు క్రూరమృగ మైన దాపునకే పోవు. ఇది వానిస్వభావము. మృగమును సమీపించి మూరుకొనినంతన యెఱింగి నలుదెసలకుఁ బాఱి పోయెనని కదా యిం దున్నది. అవి యెఱింగెనుగాని శ్రీరా మునకుఁ దెలుపఁజాలవు కదా. మనోభావముల నొరుల కెఱిఁ గించుశక్తి యుండుటంజేసియే మానవు లుత్తములనఁబడిరి. సామాన్యజ్ఞానము పశ్వాదులకుం గలదని యెల్ల రెఱింగినవిష యమే కదా. ఈభాగమున నాంధ్రీకరణ మించుక పరిశీలిం తము. మూలము పైన వ్రాయఁబడియెఁ గదా.

ఉ. "మండలనుండి వచ్చు నవ • మండల చిత్రగతిం జరించు నా
సుందరి చూడ నిట్టటులు • చూచును నిట్లు చరింపఁ గాననం
బందలి యన్యజంతుచయ • మాదట డాసియుం మూరుకొంచు వే
చిందఱవందలై భయము • చేఁ బఱచుక్ దశ దిక్తటంబులన్." ౬౬౫

వావిలికొలనువారి రామాయణము.

మహామనీషు లగువిమర్శకులు నాపద్యములు విమర్శించుచు "ద్రుతముపై ద్రుతము" అను వ్యాకరణదోషములు కలవనిరి. వావిలికొలనువారి రామాయణమును బొగడిరి. ఈపద్యము రెండవపాదమునందు "నిట్టటులు చూచును నిట్లు" అనుచో ద్రుతముపై ద్రుతము కలదని వారికిఁ దోఁపలేదు కాఁబోలు. పక్షపాత మెంతసాహసమునకైన నొడికట్టకపోదని తేలెడిని.

చ. "అరుదుగ మండలాకృతుల • నందుఁ జరించుచునుండె; నావనిం
దిరుగు మృగంబులెల్లఁ జను • దెంచి మహాద్భుతరీతినున్న దా
ని రమణఁ జేరఁపోయి కరు • ణించినమాడ్కిని మూరుకొంచు భీ
కరుఁడగు రాక్షసుం డితఁడు • కాదు మృగంబని తా రెఱుంగుటన్.

సీ. ఎల్లదిక్కులకేగె..............."

ఆంధ్ర శ్రీమద్రామాయణము.

మహాశయు లిందలి గుణదోషముల నెఱుంగుదురు. నేనిందు వ్రాయఁబూనినది పక్షపాతము పురికొల్ప విమర్శించుట న్యాయ్యము కాదనియే. గ్రంథవిమర్శనము నా కక్కఱలేదు. గ్రంథకర్తల నే నాక్షేపింపను లేదు. ఎవరియిష్టము వారిదని నే నెఱుంగనా? విమర్శకమహాశయులనుగూర్చియే యీ యభ్యర్థనము.

"రాక్షసస్సోఽపి తాన్వన్యాన్ మృగాన్ మృగవధేరతః. ౨౯
ప్రచ్ఛాదనార్థం భావస్య న భక్షయతి సంస్పృశన్."

అని మూలము. మారీచుఁడు శ్రీరామునిచే మృతితప్పదని నిశ్చయించుకొనియే వచ్చెను. ఆసన్నమృతుఁ డనియే కదా మన మెఱుంగందగు. అట్టితఱినిగూడ మృగవధనిరతి యతనిని వదలినది కాదు. అయిన నాతఁడు తనయాశయము తెలియకుండుటకై యాజంతువుల వధింపక మానెను. దీనిచే నెట్టిస్థితి యందుఁగూడ నైజము మాఱదని మన మెఱుంగందగు. దానిని మార్చుకొనుటకే యెన్నియో తపోయోగాదులు మార్గములుగాఁ జెప్పఁబడినవి.

"స్వభావజేన కౌంతేయ నిబద్ధస్స్వేన కర్మణా,
కర్తుం నేచ్ఛసి యన్మోహాత్కరిష్యస్యవశోఽపి తత్."

అని శ్రీకృష్ణమూర్తి గీతాశాస్త్రమున నర్జునున కుపదేశించెను గదా. ఫలోన్ముఖమయి సత్కర్మము వెలసినను మారీచుఁడు నైజము ననుసరించి సీతాదేవిని మోసపుచ్చం దలంచుకొని మృగమాంసభక్షణనిరతిని దగ్గించుకొనియె. అనుటం జేసి

దుష్కర్ముఁడని యర్థముకాదు. దానిచే నతనికి మృతి రాఁగల దని యెఱింగిన యాతనిసత్కర్మ మే యతనికి నట్టిబుద్ధి పుట్టించె నని మన మెఱుంగవలయును. రాఁగలశుభమునకు హేతువు సత్కర్మమనియే చెప్పఁబడును గదా.

"తస్మిన్నేవ తతః కాలే వైదేహీ శుభలోచనా. 30

... ...

కుసుమాపచయవ్యగ్రా పాదపా నభ్యవర్తత,
అనర్హారణ్యవాసస్య సా తం రత్నమయం మృగం. 32
ముక్తామణివిచిత్రాంగం దదర్శ పరమాంగనా,
విస్మయోత్ఫుల్లనయనా సస్నేహం సముదైక్షత. 33

అని మూలము. శుభలోచనా = శుభమునే చూచు కన్నులు గలది. అనఁగా దర్శనమాత్రమున శుభముల ననుగ్రహించు నదియని భావము. కనుకనే వైదేహియయ్యెను. జ్ఞానులెల్లరును శుభమునే కోరుదురుగదా. శత్రుమిత్రభేదములు వారలకు లేవని తాత్పర్యము. కుసుమాపచయవ్యగ్రా = పూవులు కోయఁ వొందఱకలదియై. ఎప్పుడు? తస్మిన్నేవ కాలే = మారీచుఁడు మృగరూపమున సీతను జూచి జూడఁగోరి వచ్చినపుడే. ఇది కాకతాళీయన్యాయమున కుదాహరణము కాదు. త్రికాల జ్ఞానసంపన్నత్వమున కుదాహరణము. మారీచునియాగమన మెఱింగి తనయవతారఫలము గల్గింపనెంచి తత్కారణమునఁ బలిచే దుష్టరాక్షసులఁ జంపింపందలంచి "న హి కారణం వినా కార్యస్యోత్పత్తిః." యను న్యాయము ననుసరించి పూవులు కోయునెపమున నాశ్రమాంతరమునుండి వెడలివచ్చెనని తాత్పర్యము. అరణ్యవాసస్యానర్హా = అడవుల నుండఁదగనిది సీత యనునది సామాన్యార్థము. భక్తమనః=పద్మవనమున విహరింపఁ

దగినదని విశేషార్థము. అట్టిసీత (సా=ప్రసిద్ధార్థము) పరమాంగనా = (పరమా చాసావంగనా చ) ఉత్కృష్టస్త్రీ యని యర్థము. విస్మయోత్ఫుల్లనయనా = సంకల్పించినంతన పొడ సూపెఁగదా యనునదియే విస్మయము.ఇఁక సత్వరము కార్యము ఫలించునను నానందము. కనులు వికసింపఁగా, సస్నేహం = స్నేహముతోఁ గూడినట్లుగా, సముద్వీక్షత=చూచెను. కార్యార్థము రూపమును దాల్చిన యామహాప్రకృతి తాఁ దలంచిన కార్యము కొనసాగనున్నదను నచ్చెరువున నాదరమున నామృగమును గాంచెనని భావము. భగవత్సంకల్పము తప్పక ఫలించుననియే యిందుఁ గలవిషయము. సంకల్పానుసారముగాఁ గార్యము సాగుటయే కదా పరమేశ్వరత్వఫలము. ఏదో ఒకరీతి సాగుట లౌకికమే. ఇఁక నీభాగము నధ్యాత్మరామాయణ మేరీతిగా ననువదించెనని పరిశీలింతము. వాల్మీకిరామాయణమునందు శ్రీరాముని పరమేశ్వరత్వము గూఢముగఁ జెప్పఁబడినది. అధ్యాత్మరామాయణమునఁ దేటగా నయ్యది వచింపఁబడినది. భగవదవతార ఫలమనఁగా నదియే కదా. దాని ననుసరించి కొంతవిషయమును గ్రహింతము. శ్రీరామమూర్తి భగవదవతారమనుట నిర్వివాదాంశము కదా. అట్టి మహాపురుషుఁడు తనకృత్యమును ముందే తెలిసికొని లోకాచారము ననుసరించి సాగించెననుట దోష మెట్లులగును ? స్వరూపజ్ఞానమే లేనియవతారము శ్రీరామావతార మనువారు కొందఱు గలరు. వారిని సంతుష్టులను జేయఁబూనుటకంటె వెఱ్ఱిపని వేఱొకటి కానరాదు. దానికి మనము కడంగక సారగ్రహణమున బద్ధాదరుల మగుదము.

"అథ రామోఽపి తత్సర్వం జ్ఞాత్వా రావణచేష్టితం,
ఉవాచ సీతా మేకాంతే శృణుజానకి మే వచః. ౧
రావణో భిక్షురూపేణ ఆగమిష్యతి తేఽంతికం,
త్వం తు చ్ఛాయాం త్వదాకారాం స్థాపయిత్వోటజే విశ. ౨
అగ్నావదృశ్యరూపేణ వర్షం తిష్ఠ మమాజ్ఞయా.
రావణస్య వధాంతే మాం పూర్వవత్ప్రాప్స్యసే శుభే. ౩
శ్రుత్వా రామోదితం వాక్యం సాఽపి తత్ర తథాకరోత్,
మాయాసీతాం బహిస్థ్సాప్య స్వయమంతర్దధే ఽనలే. ౪
మాయాసీతాం తథాపశ్యన్మృగం మాయావినిర్మితం,
హసంతీ రామ మభ్యేత్య ప్రోవాచ వినయాన్వితా." ౫

౭-సర్గము.

అని యధ్యాత్మరామాయణమూలము. ఇందలిసార మారయుదము. శ్రీరాముఁడు భగవదవతార మనుమాటనుమాత్రము మఱువకుఁడు. సీత మహామాయయనియు విస్మరింపకుఁడు. అట్టిభావము మీకు లేనిచో రామాయణమే వ్యర్థమగు. అట్టిపాపమున కొడిఁగట్టరని నమ్మెదను. అథరామోఽపి=పిదప శ్రీరామమూర్తికూడ. అనుటంజేసి సీత యంతకుముందే యోజించెననియుఁ దరువాత శ్రీరామభద్రుఁడు నాలోచించెననియుఁ దేలెడిని. ఏల? సగుణబ్రహ్మము కదా రాముఁడు. నిరంజనుఁడు. ప్రకృత్యధీనుఁడుగా నున్నయట్లు నటించుచున్నవాఁడు. ఆమెయో తదిచ్ఛాశక్తి. ఈ యిరువురవియోగ మత్యంతాసంభవము. ఈవిషయ మెఱింగినవా రిద్దాని కచ్చెరువందరు. అంతియకాక మహానంద మొందుదురు. రావణచేష్టితము నెఱింగి యేకాంతమున సీతాదేవితో శ్రీరాముఁ డిట్లు పలికెను. ఏకాంత మేల? లక్ష్మణునకుఁ దెలియఁగూడదనియే

భావము. జానకి మేవ చ శృణు=నామాట వినుము. అనఁగా ముందు నామాట నీ వాలకింపుము. వెనుక నీమాట విని యట్లే చేయుదును. అనఁగా మాయామృగము వెంట నరుగుదునని భావము. మహాప్రకృతీ! రావణుఁడు భిక్షురూపమున నీసన్నిధికి రాఁగలఁడు. నీవు నీవంటిఛాయను బర్ణశాలయం దునిచి యగ్నిం బ్రవేశించి యితరాదృశ్యరూపమున నొకవత్సర ముండుము. రావణవధానంతరము యథాపూర్వముగా నా కడ నుండవచ్చును. అని శ్రీరాముఁడు సీతకుం దెలిపెను. దీని భావ మేమి? రావణుఁడు భిక్షురూపమున నీసన్నిధి కరు దెంచును. అనుటం జేసి

"అధ్యాత్మరతిరాసీనో నిరపేక్షో నిరామిషః,
ఆత్మనైవ సహాయేన సుఖార్థీ విచరేదిహ. ౪౯
ఇంద్రియాణాం నిరోధేన రాగద్వేషక్షయేణ చ,
అహింసయా చ భూతానా మమృతత్వాయ కల్పతే. ౬౦
అనేన క్రమయోగేన పరివ్రజతి యో ద్విజః,
స విధూయేఽహ పాప్మానం పరం బ్రహ్మాధిగచ్ఛతి." ౬౧
అధ్యా-౬

అను మనుస్మృతివాక్యముల ననుసరించి మనమూలమునఁ బరమపదప్రాప్తిం గోరి నిన్నాశ్రయింపవచ్చును. తొలుత నీ యనుగ్రహపాత్రుఁడు కావలయుఁ గదా.

"దైవీ హ్యేషా గుణమయీ మమ మాయా దురత్యయా,
మామేవ యే ప్రపద్యంతే మాయామేతాం తరంతి తే. ౧౪
నాహం ప్రకాశస్సర్వస్య యోగమాయాసమావృతః,
మూఢోఽయం నాభిజానాతి లోకో మామజమవ్యయమ్." ౨౫
గీత. ౭-అధ్యాయము.

అను నీగీతావాక్యముచొప్పున నాలోచింప భగవతి దుర త్యయురాలు. మీఱ శక్యముకానిది. నన్నాశ్రయించువా రామాయను దరింతురు. అనఁగా భావమేమి? త్రిగుణస్వరూ పిణి భగవన్మాయ. ఆమెను మీఱిపోవరాదు. నన్నే సేవించు వార లామాయకు లోఁబడరు. అనుదానిసార మేమనఁగా:

"తదను ప్రధానద్వారా రాజదర్శనం కర్తవ్యమ్."

అను న్యాయముచొప్పునఁ బ్రకృతిని దొలుత నుపాసించి తదను గ్రహమునకుఁ బాత్రుఁడై నిర్గుణు నాశ్రయింపఁగల్గును. దాన సంసారనివృత్తి యగును. అనియే దీనిసారము. కొందఱు భగ వంతునాశ్రయించినవా రీమాయకుఁ జిక్కరని యర్థమందురు. అపుడు 'దురత్యయా మమమాయా' అనుదాని కర్థమేమి? భగ వంతు నాశ్రయింపనివారికి దురత్యయరాలని యర్థమా. అది యెంతమాత్రము సరిపడునది కాదు. రెండవభగవద్వాక్యముం బఠింపుఁడు. యోగమాయాసమావృతుఁడనగు నేనెల్లరకుఁ దెలిసికొన శక్యుఁడనుగాను. మూర్ఖు లీవిషయము నెఱుంగరు. దేనిని? పుట్టుకయు మృతియు లేనివాఁడనని. యోగమాయ నన్ను నాచ్ఛాదించి యుండుననఁగా రూపనామక్రియావంతుఁ డనుగా నుందును. ఇవి నన్నంటవని యెల్ల రెఱుంగరు. అని కదా భావము. మానవులకుఁ గల్గినయజ్ఞానము దొలఁగుటెట్లు? గుణమయునిగా నుపాసించి దానిచేఁ గలిగినజ్ఞానమున నాత్మ తత్త్వము నెఱుంగవలయును. తొలి యుపాసనములేక రెండ వది లభించుటెట్లు? తొలుదొలుత సగుణోపాసనము ఫలాభి సంధిరహితముగా నొనరించి దానివలనఁ గలిగిన నిర్మలజ్ఞాన

మున

"సర్వభూతస్థ మాత్మానం సర్వభూతాని చాత్మని,
ఈక్షతే యోగయుక్తాత్మా సర్వత్ర సమదర్శనః."

అను గీతావాక్యమురీతిగాఁ గనఁబడువస్తువులెల్ల భగవత్స్వరూపములని భావింపవలయును. అది సిద్ధించెనేని ముక్తుఁడే యగును. ప్రకృత్యుపాసనమనఁగా సగుణోపాసనమనియే యర్థము. భగవతి స్త్రీయనునది పామరులభావము. భగవంతుఁడు పురుషుఁ డనునదియు నట్టిదే. ఎవ రెట్లు భావించిన నట్లు లగుటయే భగవత్త్వము. పురుషుఁడే భగవంతుఁ డనువారలు పామరులలో నగ్రగణ్యు లనఁదగినవారే. ఒకటి యగును. ఒకటి కాదు. అన్నచో భగవత్త్వమే యెగిరిపోవును. కావున స్త్రీపున్నపుంసకభేదము లాతత్త్వమునకు నుండరాదు. ఈ విషయమున శ్రీశంకరభగవత్పాదాచార్యులు

"త్రయాణాం దేవానాం త్రిగుణజనితానాం తవ శివే
భవేత్పూజా పూజా తవ చరణయోర్యా విరచితా,
తథాహి త్వత్పాదోద్వహనమణిపీఠస్య నికటే
స్థితా హ్యేతే శశ్వన్ముకుళితకరోత్తంసమకుటాః." ౨౫

అని సగుణోపాసనము తెల్పిరి. మఱియు

"జపో జల్పశ్శిల్పం సకలమపి ముద్రావిరచనా
గతిః ప్రాదక్షిణ్యక్రమణ మశనాద్యాహుతివిధిః,
ప్రణామస్సంవేశస్సుఖమఖిలమాత్మార్పణదృశా
సపర్యాపర్యాయస్తవ భవతు యన్మే విలసితమ్." ౨౭

అనియుఁ దెలిపిరి. సకలసత్కార్యములు భగవత్సేవగా భావించుటయే. పూజయనఁగాఁ దాత్పర్యమేమి? భగవత్సేవకే తన ప్రవృత్తియంతయు నని భావించుటయే కదా. సర్వదేవతా

స్వరూపునిగా నారాధించుటయే సగుణోపాసన మనఁబడునని యేకదా. గీతార్థమే యీ శ్లోకద్వయార్థము. భేదమేమి? బుద్ధి భేదమున విషయభేదము గలదని వాదించువారినే మనము పామరు లందుము. ఒక్కవిధమగు రోగముగలవారికి శర్కర చేఁదుగా నుండును. అది సత్యమగునా ? అట్లే సత్కర్మానుష్ఠానము లేనివారలకే శివవిష్ణ్వాదిదేవతాభేదములు లోనగునవి గోచరించును. వారిని మనము దూషింపరాదు. అట్టి భేదబుద్ధి చేనైన నిష్కాములై తమయభీష్టదైవము నుపాసించినయెడలఁ గొంతకాలమున కాదైవమే వారలను సమదర్శనులనుగాఁ జేయును. ఏల? అనఁగా ఆరూపముకూడ భగవంతునిదే కదా.

"న బుద్ధిభేదం జనయే దజ్ఞానాం కర్మసంగినాం,
జోషయేత్సర్వకర్మాణి విద్వాన్ యుక్తస్సమాచరన్."

అని గీతాశాస్త్రమున భగవంతుఁడే తెలిపెను. శివకేశవాది దేవతాదూషకులు భక్తిభరితాంతరంగులై యుపాసించినచో నాదైవమే వారలకుఁ జక్కనిజ్ఞానము నొసంగకమానదు. వారును సమదర్శను లగుదురు. ఆ భేదబుద్ధి కొలఁదికాలమున నశించును. కనుకనే వారలకున్న భేదజ్ఞానమును మార్పఁబూనరాదని భగవంతుఁడు తెలిపెను. అట్టు లొనరించిన వారు నాస్తికు లగుదురేమో యని సంశయింపవలసి యుండును. దీని సారమేమనఁగా వాదోపవాదములు మానుకొని యెవరిశక్తి కొలఁదిని వారు సత్కర్మముల నాచరించుచుండిన నెప్పటికైన నిర్మలజ్ఞానము కలుగక మానదు. కాన నీనడుమ వార లొనరించునుపాసనము విధి కించుక వ్యతిరేకముగా నున్నను భక్తి కలదు కాన వారి నాక్షేపింపరాదనియుఁ గొంతకాలమునకు వారే యాత్మజ్ఞానము కలవార లగుదురనియు ననునదియే.

రావణుఁడు భిక్షురూపమున వచ్చునని శ్రీరాముఁడు తెలుపుచున్నాఁడు. ధర్మార్థకామములను గోరక నాల్గవపురుషార్థమగు మోక్షమునే కోరినవాఁడు రావణుఁడని మన మెఱుంగవలయు. లేకున్న మునివేషమున నేల రాఁగూడదు? సర్వసంగములనుండి నన్ను మరలించి యపునరావృత్తికమగు పదమునొందింపఁజేయుమనునదియే భిక్షులవాంఛితము.దానినే కోరినవాఁడు రావణుఁడు. కనుకనే తొలుత మహాప్రకృతి నాశ్రయించి యుపాసించి తత్కారణచే నిర్గుణుని ధ్యానించు జ్ఞానము నలవఱచుకొనఁ గోరియే మహామాయ నాశ్రయింపవచ్చును. అనునది యిందలి ప్రధానవిషయము. నీవలెనే యొకరూపము నునిచి నీవగ్నిం బ్రవేశింపుమని రామమూర్తి తెలిపెను గదా. దీని భావమేమి? నీ కేదిరూపమో యారూపమున నుండుమనియే భావము.

''తటిల్లేఖా తన్వీం తపనశశివైశ్వానరమయీమ్.''

అని శంకరభగవత్పాదులవారు చెప్పినరీతి భగవంతునకుఁ బ్రకృతికి రూపము తేజస్సే. ఈవిషయము పెక్కుసారు లిందు వ్రాయఁబడియెను గదా. తేజోరూపమున నుండుమని భగవంతుఁ డాజ్ఞాపించుట విచిత్రమేమి? ఒక్కసంవత్సరమే యట్లుండుము. అనఁగా సంవత్సరాంతమున రావణున కాయస్సు నశించును. నాచే వధింపఁబడును. తద్వధాంతమున యథాపూర్వముగా నాకడ నుండఁగలవు. నీప్రతికృతి మాయమవును. అని శ్రీరాముఁడు పలికినంతనే యా లోకమాత యట్లే యొనరించెను. తనఛాయను నియమించి తా నదృశ్యయై తేజోరూపమున శ్రీరామునికడ నుండెను. తనఛాయను దనవలెనే సర్వ

కార్యము లొనరింపుమని నియమించు టద్భుతమే యని కొంద ఱిందు సంశయమునొందుదురు. సూర్యపత్ని సంజ్ఞాదేవి సూర్య కాంతుల భరింపఁజాలక తనవలెనే ఛాయనునిచి పుట్టినింటికిం బోయెనని పురాణములయందుఁ గలదు. ఇది మానవులకుం గూడ నసాధ్యము కాదు. తపశ్శక్తియే దీనికి హేతువు. సర్వ బ్రహ్మాండముల నిర్మించుపరాంబ తనవంటి యొకయాకృతిని నిర్మించుట సులభతమ మగుకార్యము. ఎందుల కీకార్యము? అనఁగా లోకులకు నీతినేర్పుటకని యెఱుంగవలయును. ఇఁక సీతఛాయయే యనియు జానకి తేజోరూపమున శ్రీరామునెడఁ బాయక యుండెననియు మనము భావించుచుఁ గథను బఠిం చిన నెంతయో ఉపకారముకలుగును. కావున నట్లు చేయుదము.

జానకి మాయామృగమును బట్టి తెమ్మనఁగా రామమూర్తి బయలుదేఱుట.

* తప్తకాంచనవర్ణాభయగు నాజానకీదేవి పూవుల కోయుచుండి యొక్కప్రక్క బంగరురంగు వేఱొకపార్శ్వము వెండిరంగుగలిగి ముద్దులుమూటగట్టు నా మృగవర్యమును గాంచి సంతుష్టయై ప్రాణనాథుని లక్ష్మణుని నాయుధములఁ దాల్చి రండని గట్టిగాఁ బిలిచెను. ఆమె పిలువగనే వారిరువురు వచ్చి నలుప్రక్కలఁ గాంచుచు నామాయామృగమును జూచిరి. సౌమిత్రి దానిం జూచినంతనే సంశయాకులితచిత్తుఁడై శ్రీరామ చంద్రా! ఈమృగమే యామారీచుఁడని నాకుఁ దోఁచుచున్నది. కామరూపి మారీచుఁడు మృగతనుధారియై వనులందు వేఁటా డురాజుల వధించినాఁడు. వాఁ డనేకమాయల నెఱింగిన

* ఇది నలువదిమూఁడవసర్గమునఁ గలదు.

వాఁడు. వానిమాయయే యిది. గంధర్వనగరముభాతిఁ గల్లయై మిగుల వింతగొలుపుచుండు నీమృగరూప మె_త్తిన దాతని మాయయే. రజతబిందుచిత్రితమై యచ్చెరువుగానున్న యీ మృగము ప్రపంచమున లేనిది. కావున నిది మాయామృగమే. నిస్సందేహము. అను లక్ష్మణుని నివారించి సుస్మితాస్య యగుచు సీత యా మృగచర్మసౌందర్యమునకుఁ జిక్కి బుద్ధి బలము తగ్గఁగా శ్రీ రామునితో నిట్లు పలికెను.

ఆర్యపుత్త్రా! ఈమృగము మిక్కిలి యందమైనది. నా మనస్సు దీనియందే తగిలియున్నది. దీనింబట్టి తెచ్చి నాకిమ్ము. మన వేడుకల కిది యుపకరించును. ఈయాశ్రమమున సుందర మృగము లెన్నియో గలవు. కోఁతులు కిన్నరమృగములు లోనగునవియు నిందు సంచరించుచునే యున్నవి. ఈమృగ మునఁ గనఁబడు మేలివర్ణములు శరీరసౌష్ఠవము గలమృగము నింతదనుకఁ జూడలేదు. ముందైనఁ జూడఁగలనను నాశయు లేదు. ఎన్నియోరంగులుగలిగి రత్నబిందువులు వెలయనుండు నిది చందమామవలె నేత్రములకుఁ జల్లనై యీవనమునెల్ల నలరించుచున్నది. ఆహా! ఇదేమి వర్ణము! ఏమి దీనికాంతి! కంఠ ధ్వని యెంతమధురముగా నున్నది! ఏమి యవయవలావణ్యము! మంచి యవయవములుగలిగి యచ్చెరువుగల్గించు నీమృగము నామనస్సు నాకర్షించుచున్నది. ప్రాణములతో నిది దొరకునేని మన కెల్ల నచ్చెరువు కలిగించును. వనవాసానంతరము రాజ్య మునసుండుతఱి నెంతయో వింతలఁ గల్గింపఁగలదు. మఱియు మనయంతిపురమున కిది యొకయలంకారముగా నుండఁగలదు. ప్రభూ! ప్రశ_స్తమగు నీమృగరూప మయోధ్యానగరము నందు భరతునకు నాయ_త్తలకు నాకును నిశ్చయముగా

నాశ్చర్యమును గలిగించుచుండఁ గలదు. ప్రాణములతో నిది నీకు దొరకకపోవునేని చచ్చిన దీనిచర్మము కూడ నాకు సంతోషమును గల్గింపఁజాలును. దీని వధించి తెత్తువేని బంగరురంగుగల దీనిచర్మమును శాద్వలములయందు మునులయాసనములపైఁ బఱచుకొని దానిమీఁద నిన్నుఁగూడి కూరుచుండఁ గోరెదను. పురంధ్రులీరీతిగా నిచ్చపొప్పునఁ బతులఁ బురికొలుపునట్టివృత్తి భయంకరమైనది. అది యెంతమాత్రము తగినది కాదు. అయిన నీమృగశరీరముం జూడఁగా నిర్భరకుతూహలము నా కుదయించుచున్నది. దానిని దెచ్చియిమ్మని యాజ్ఞాపింపరాదు. నావలెనే నీవు కూడఁ గుతూహల మొందుదువేని దానిం దెమ్ము.

అని సీత మాటచమత్కృతి యలరఁ బ్రార్థింప శ్రీరాముని కా మృగశరీరము గాంచఁగనే యాశ్చర్యము కలిగెను. సీత తన్ను వేఁడుటయుఁ దా నద్దానిని జూచుటయుఁ గారణములుగాఁ దన్ను సీత పురికొలుపుట న్యాయ్యమే యని తలఁచి మిక్కిలి సంతుష్టుఁడై లక్ష్మణునింగని యిట్లు పలికెను. "వత్సా! సీత కీమృగముపై విశేషప్రీతి యెట్లు కలిగినదో పరికింపుము. ఇట్టి యద్భుతమును గలిగించుమృగ మెందైనఁగలదే. ఈవనమునందును దొరకదు. ఇట్టిది నందనచైత్రరథవనములందును గూడ దొరకదు. భూమియం దిది దొరకుననుట యెట్లు? ప్రతిలోమానులోమములుగానుండు దీనివెంట్రుకలు రుచిరతరములుగనున్నవి. వానియందుఁ గనకబిందువులు చిత్రితములై యున్నవి. ఇది యావులించుతఱి నాలుక ముఖమునుండి వెడలి యగ్నిజ్వాలవలె వెలుంగుచు మేఘనిర్గతతటిల్లతికవలె వెలయుచున్నది. చూడుమా. ఇంద్రనీలనిర్మిత మగుపాత్రమువలె

మొగ మొప్పుచున్నది. శంఖముక్తామణులవలెఁ దెల్లఁగాఁ గడుపు కనఁబడుచున్నది. వర్ణనాతీతసౌందర్యముగల యీ మృగముం గాంచఁగనే యెట్టివారిమనస్సైనను నాసక్తము కాక మానదు. కార్యసమర్థుఁడవగు నోసహోదరా! కనకమయము బహురత్నబిందుయుతము సుందరమును దీనిరూపము మనోజ్ఞమగుటం జేసి కాంచినంతనే యెవ్వరిమనస్సైనను నబ్బురంపడక మానదు. వత్సా! ప్రభువులు మహారణ్యములయందు మాంస లోభమునను, గోదండవిద్యను బ్రదర్శించుచు విహరించు నిమిత్తమునను మృగయాకేళిందవిలి మృగముల వధింతురు. ఇట్టి బహుచిత్రవస్తువుకొఱకుఁ బ్రయత్నించుట క్రొత్తగా వచింపవలయునే? మహాటవులయందు మృగయోద్యోగమున నేనుఁగులశిరస్సులం గలముక్తామణులను మఱియుంగల వజ్రాది రత్నములను సువర్ణమును గ్రహింతురు. ఈమృగము కూడ నీ వనమున మహాధనమే. కాన దీనివేటాడి సంగ్రహించుట కార్యమేకదా. సౌమిత్రీ! మానవులు మానసమునఁ గోరుకోరి కలు ధనము శుక్రునికోశమును నిండించుచందమున వనమున దొరకు నానావిధద్రవ్యములలో మేలైనవన్నియు రాజుల కోశాగారమును నిండించును. పదార్థమును గోరువాఁడు ఏ వస్తువు మేలుగనుండునో ప్రీతిపాత్రముగ నుండునో దానిని ముందువెనుక లాలోచింపక సంపాదింప నిష్టపడును. నీతిశాస్త్ర వేత్తలు అర్థవంతులు నగువారు దానినే అర్థమని (ఆశింపఁదగిన వస్తువు) పలుకుదురు. ఈమృగము కూడ నట్టిదియే కావున విచారింప నక్కఱలేదు. ఈమృగవిశేషమునందు నమూల్య చర్మము కలదు. దానిపై నాతోడజానకి కూరుచుండఁ గలదు. నల్లచాఱలు గలయిఱ్ఱియు బొట్లయిఱ్ఱియు ప్రవేణి యను

మృగము, ఆవికమగు నాస్తరణముకాని మృదువగుస్పర్శన మున దీనికి సాటిగానేరవని తోఁచెడిని. మిగులువన్నెగల యీమృగమును నాకసమునఁ దిరుగుమృగశీర్షమను మృగ మును, అను నీభూమృగనక్షత్రమృగములు రెండు నుత్త మములైన మృగములు. వత్సా! నీవు పలికినట్లిది మారీ చునిమాయయే యైనఁ దప్పక దీని వధింపవలసినదే కదా. తొల్లి క్రూరుఁడై దుస్స్వభావుఁడు నగు నీమారీచుఁడు దండ కారణ్యమున సంచరించుచుఁ బెక్కండ్రమునులం జంపి యున్నాఁడు. ఇయ్యదియు వేఁటాడుధానుష్కు లగురాజుల నెందఱనో చంపియున్నది. కానఁ దప్పక దీనిం జంపవలసినదే. మున్ను మహాటవియందు వాతాపినామకదానవుఁ డొక్కఁడు మహర్షుల నిరాకరించి మేఁకవలెఁ దానుండి వారలకు నాహా రమై వారియుదరభాగముం బ్రవేశించి యశ్వతరి ప్రసవించు నపుడు దూడ కడుపును భేదించుకొని వచ్చి దానిం జంపురీతిగా మహర్షుల కుక్షులంజించి చంపుచుండెను. అట్లు వాఁడు చేయు చుండఁగా నొక్కకాలమున మాంసలోభమున నగస్త్యముని కడకుఁ బోయి వాఁడాహార మయ్యెను. భగవంతుఁ డగునా ముని శ్రాద్ధాంతమున కుక్షిని దడవుకొని కుక్షి భేదనప్రయత్న మున వాఁ డుండుటెఱింగి నవ్వుచు వానిం బిలిచి వాతాపీ! నీవు పాపమని తలంపక విప్రోత్తములనెందఱనో చంపితివి. కాన నాకడుపున జీర్ణించితివి. అని పలికెను. ధర్మనిరతిగలిగి యింద్రియముల జయించియున్న నాయట్టివాని నతిక్రమించె నేని యీమారీచుఁడు వాతాపివలె నీభూమి నుండఁజాలఁడు. సౌమిత్రీ! నీవిందు సన్నద్ధుఁడవై జాగరూకుఁడవై జానకి రక్షించుచుండుము. చేయఁదగుకార్యములెల్ల మన కీసీతయందే

యాయితము లైయున్నవి కదా. మనకార్యములెల్ల నీ సీతా రక్షణార్థమే సుమా. దీని నేను బట్టుకొందును. పట్టుపడదేని చంపుదును. ఇపుడే దీనిం దీసికొనిరాఁ బోయెద. దీనిచర్మము నం దీ సీతకుంగల యాసక్తిని బరికింపుము. కాఁబట్టి చర్మమును బట్టియే యిది యిఁక బ్రదుకదు. ఒక్కబాణమున నేను దీనిం జంపివచ్చుదాఁక నీవు సీతకొఱకు నాశ్రమముననే నిలిచి యే మాత్రముగాని యేమఱుపాటొందక కాచియుండవలయును. సత్వరముగా వచ్చెద. మహాసమర్థుఁడు బుద్ధిమంతుఁడు నగు జటాయువుతోడ నీవు నలుగడలఁ గాంచుచు రాక్షసులమూల మున నేమివిపత్తు కలుగునో యని శంకించుచు నప్రమత్తుఁడవై సీతను గాపాడుచుండుము.

జ్ఞానధనులారా! మాంపహాసీతాచేష్టితములఁ బరిశీలింతము. భగవంతునికార్యముం దిలకింతము. సామాన్యపురంధ్రి వలె సీత సంభాషించును. కాని యందందు మహాప్రకృతిలక్షణ ములు వదలదు. భగవంతుఁడు నట్లే.

"భర్తారమభిచక్రంద లక్ష్మణం చాపి సాయుధమ్." ౨

అని మూలము. దానిని హరిణమనియే సీత భావించెను. క్రూర సత్త్వమని భావింపలేదు. మృగజాతులలో హరిణము మిక్కిలి సాధుజంతువనుట నిర్వివాదాంశము. దానిలో నిది యపూర్వ ముగాఁ గనఁబడునది. దానిం జూడఁగనే సీత ప్రాణేశ్వరుని దత్సోదరుని సాయుధులరై రండని గట్టిగాఁ బిలిచెను. 'క్రది' అనుధాతువు ఆహ్వానమునందు రోదనమునందు నుపయో గింపఁబడును. అభియను నుపసర్గము కూడినందున గట్టిగాఁ బిలిచెననియే మనము గ్రహింపవలయును. ఆయుధములను

దీసికొనిరండు. అని పిలుచుటంజేసి యిఁక సంగరమునకు సిద్ధపడుఁడని యామె హెచ్చరించెనని ధ్వని యిందుఁ గలదని మన మెఱుంగవలయు. మీకు నాకు నెడఁబాటు గలుగును. మీకిఁక సాయ మాయుధములే. వానితోఁటె పనితీఱినఁగాని నన్నుం జూడఁజాలరను నర్థ మియ్యది సూచించుచున్నది.

"శంకమానస్తు తం దృష్ట్వా లక్ష్మణో రామ మబ్రవీత్,
తమేవైన మహం మన్యే మారీచం రాక్షసం మృగమ్. ౪
చరంతో మృగయాం హృష్టాః పాపేనోపాధినా వనే,
అనేన నిహతా రాజన్ రాజానః కామరూపిణా. ౫
అస్య మాయావిదో మాయా మృగరూపమిదం కృతం,
భానుమత్పురుషవ్యాఘ్ర గంధర్వపురసన్నిభమ్. ౬
మృగో హ్యేవంవిధో రత్నవిచిత్రో నాస్తి రాఘవ,
జగత్యాం జగతీనాథ! మాయైషా హి న సంశయః." ౭

అని మూలము. "సతాం హి సందేహపదేషు వస్తుషు ప్రమాణమంతఃకరణప్రవృత్తయః" అనుసూక్తి వ్యర్థమగునా ? రామలక్ష్మణు లామృగమును దిలకించిరి. లక్ష్మణుఁడు చూడఁగనే దానితత్త్వ మిది కదా యని యెఱింగెను. భగవత్సేవాఫల మన నిట్టిదియే కదా. భక్తులకుఁ బ్రతివిషయమునందును నిర్మలము లగుతలంపులే కలుగవలయును. అది లేనిచో నాభక్తి వ్యాజమూలమే యనవలయును. అవ్యాజప్రేమమున శ్రీరాముని చరణములను సేవించులక్ష్మణునకు మృగరూపతత్త్వము తోఁచుట యొకవిశేషము కానేకాదు. సామాన్యమే యనవలయు. కష్టానుభవములు సీతారాములకుబలె సౌమిత్రికి సహజములు కావుకదా. కష్టసుఖములనునవి ప్రకృతిపురుషు

లకు నుండవు. కావుననే సౌమిత్రి దానిం జూడఁగనే యను మానించెను. వినిర్మలాంతఃకరణుఁడు కాన నతనికి దర్శనమాత్రమున దానితత్త్వమే గోచరించెను. సజ్జనులు నాకిట్లు తోఁచుచున్నది. అని యందురేకాని సిద్ధాంత మిదేయని నొక్కి పలుకరు. ఆసదాచారమునే యనుసరించి యీమృగము మారీచుఁడని నేను దలంచెద ననియె. ఆతని దండకారణ్యచరిత్రము విన్న దానిం దెలిపెను. ఈమృగము "భానుమత్ గంధర్వ పురసన్నిభమ్." అని తేటపఱచెను. సొగసై యచ్చెరువు గలిగించుచు ననేకాకారసంస్థానమై క్షణభంగుర మగునాకాశము గంధర్వపుర మనంబడును. భానుమత్ = ప్రకాశవంతముగ నయ్యది కనంబడును. కాని క్షణకాలమున నయ్యది మార్పు నొందును. ఈమృగము కూడ నట్టిదే. ఈసౌందర్యము కేవల మోహజనకమే. ఇట్టి రత్నవిచిత్రమైనమృగ మెందు నుండదు. అని తెలిపెను. మారీచుని గంధర్వనగరముతోఁ బోల్చినందున నయ్యది తనంతన క్షీణించునట్లు మారీచుఁడును ఆత్మదోషము ననే నశించుననునర్థము సూచింపఁబడును. ప్రాణితతి స్వకర్మము ననే నశించును. నీవిపుడు నిమిత్తమాత్రమే యాతనిమృతికి హేతువు కాఁగలవనుభావము వాల్మీకిమహాకవి సూచించెను. "ఏషా మాయా హి నసంశయః" ఇది మాయయే. సంశయమే లేదు. హి శబ్దమే చాలియుండఁగా 'న సంశయః' అనుట యిది యంతయు మాయాచేష్టితముగ నున్నదికదా. ఏల సంశయింపవలయును. అనఁగా నీవే యిట్లు పురికొలిపి చేయఁదలఁచిన కార్యము సాధించులాగు కనఁబడుచున్నది కదా యనుధ్వని యిందుఁగలదని కొందఱందురు. అదియు నంగీకరింపఁదగినదే. సత్య మదియే కదా. భగవంతుఁడు సర్వకారణము కదా.

మాయాతత్త్వ మెఱింగినవాఁడు పరమేశ్వరుఁడే. కాన ధర్మ రక్షణ మేయేమార్గములఁ జేయఁదగునో యవ్వాని నలవరింప సంకల్పించెను. సంకల్పమాత్రమున నన్ని కార్యములు సాగును. అదియే పరమేశ్వరత్వ మనఁబడును. దీని సారమేమి? లోక మున నొకరి కొకకార్యమునందు హానికలుగఁబోవునని తోఁచి నచో సాధువు లాప్రయత్నమునుండి విరమింపుమా యని హితము తెలుపుదురు. తత్ఫలానుభవ మాతనికిఁ దప్పనియెడల నాతఁ డప్పలుకుల లెక్కింపఁడు. ఏల? కర్మము బలవత్తరము. కాన నవశుఁడై యట్లులే చేయఁబూనును. ఇయ్యది మానవ సామాన్యధర్మము. శ్రీరాముఁ డాయాచారము నవలంబిం చుట, మానవు లస్వతంత్రులు, కర్మపాశబద్ధులు, స్వతంత్రుల మనుకొనుట పొరపాటు, కర్మము బలవత్తరమని తెలిసికొని విధివిహితకర్మముల నాచరింతురు గాక యనునీతిని లోకులకుఁ దెలుపుటకొఱకే యని మన మెఱుంగవలయును.

"న మే పార్థాస్తి కర్తవ్యం త్రిషు లోకేషు కించన,
నానవాప్త మవాప్తవ్యం వర్త ఏవ చ కర్మణి. ౨౨
యది హ్యహం న వర్తేయం జాతు కర్మణ్యతంద్రితః,
మమ వర్త్మానువర్తంతే మనుష్యాః పార్థ సర్వశః. ౨౩
ఉత్సీదేయురిమే లోకా న కుర్యాం కర్మ చేదహం,
సంకరస్య చ కర్తా స్యాముపహన్యా మిమాః ప్రజాః. ౨౪
సక్తాః కర్మణ్యవిద్వాంసో యథా కుర్వంతి భారత,
కుర్యాద్విద్వాం స్తథాసక్తశ్చికీర్షుర్లోకసంగ్రహమ్." ౨౫

అధ్యాయము-3.

అను గీతావాక్యములను శ్రీరాముని ప్రవృత్తి సార్థకము చేయు

మాయాతత్త్వ మెఱింగినవాఁడు పరమేశ్వరుఁడే. కాన ధర్మ రక్షణ మేయేమార్గములఁ జేయఁదగునో యవ్వాని నలవరింప సంకల్పించెను. సంకల్పమాత్రమున నన్ని కార్యములు సాగును. అదియే పరమేశ్వరత్వ మనఁబడును. దీని సారమేమి? లోక మున నొకరి కొకకార్యమునందు హానికలుగఁబోవునని తోఁచి నచో సాధువు లాప్రయత్నమునుండి విరమింపుమా యని హితము తెలుపుదురు. తత్ఫలానుభవ మాతనికిఁ దప్పనియెడల నాతఁ డప్పలుకుల లెక్కింపఁడు. ఏల? కర్మము బలవత్తరము. కాన నవశుఁడై యట్లులే చేయఁబూనును. ఇయ్యది మానవ సామాన్యధర్మము. శ్రీరాముఁ డాయాచారము నవలంబిం చుట, మానవు లస్వతంత్రులు, కర్మపాశబద్ధులు, స్వతంత్రుల మనుకొనుట పొరపాటు, కర్మము బలవత్తరమని తెలిసికొని విధివిహితకర్మముల నాచరింతురు గాక యనునీతిని లోకులకుఁ దెలుపుటకొఱకే యని మన మెఱుంగవలయును.

"న మే పార్థాస్తి కర్తవ్యం త్రిషు లోకేషు కించన,
నానవాప్త మవాప్తవ్యం వర్త ఏవ చ కర్మణి. ౨౨
యది హ్యహం న వర్తేయం జాతు కర్మణ్యతంద్రితః,
మమ వర్త్మానువర్తంతే మనుష్యాః పార్థ సర్వశః. ౨౩
ఉత్సీదేయురిమే లోకా న కుర్యాం కర్మ చేదహం,
సంకరస్య చ కర్తా స్యాముపహన్యా మిమాః ప్రజాః. ౨౪
సక్తాః కర్మణ్యవిద్వాంసో యథా కుర్వంతి భారత,
కుర్యాద్విద్వాం స్తథాసక్తశ్చికీర్షుర్లోకసంగ్రహమ్." ౨౫

అధ్యాయము-3.

అను గీతావాక్యములను శ్రీరాముని ప్రవృత్తి సార్థకము చేయు

చున్నది. గీతోపదేశసర్వస్వము శ్రీరాముని ప్రవర్తనాయత్త మనియే యిందుఁ గల ప్రధానవిషయము.

"ఏవం బ్రువాణం కాకుత్థ్సం ప్రతివార్య శుచిస్మితా,
ఉవాచ సీతా సంహృష్టా చర్మణా హృతచేతసా. ౧
ఆర్యపుత్త్రాభిరామోఽసౌ మృగో హరతి మే మనః,
ఆనయైనం మహాబాహో క్రీడార్థం నో భవిష్యతి. ౯
న చాస్య సదృశో రాజన్ దృష్టపూర్వో మృగః పురా,
తేజసా క్షమయా దీప్త్యా యథాయం మృగసత్తమః. ౧౦

... ...

నానావర్ణవిచిత్రాంగో రత్నబిందుసమాచితః,
ద్యోతయన్ వనమవ్యగ్రం శోభతే శశిసన్నిభః. ౧౩

... ...

మృగోఽద్భుతో విచిత్రాంగో హృదయం హరతీవ మే." ౧౮

అని మూలము. ఏవం బ్రువాణం కాకుత్థ్సం = ఇట్లు పలుకుచున్న సౌమిత్రిని. అనఁగాఁ దనకార్య మెట్టిదో యనుదాని నెఱుంగక దాని కంతరాయమును గల్గింపఁ బలుకుచున్న సౌమిత్రినని భావము. ప్రతివార్య = ఇంచుకయే నవకాశము లేకుండ నాపివైచి యని యర్థము. శుచిస్మితా=పరిశుద్ధమగు చిఱునవ్వుకలదియై. అనఁగా మాయవతారఫలము లోకులకు లభించుకాల మాసన్నమయ్యెఁ గదా యను సంతోషమునఁ గపటములేని స్మితముగలదయ్యెనని భావము. సంహృష్టా = లోపలియర్థము నిది దృఢపఱచుచున్నది. చర్మణా హృతచేతనా= చర్మముచే హరింపఁబడిన తెలివిగలదియై, చర్మమునందే యాసక్తిగలదియై యనునది సామాన్యార్థము. దానిచర్మమునే

కోరినదిగాయె. అనఁగా నిఁక నిది జీవింపదను నూహాగలదిగాయె యని ధ్వని. అసౌ మృగః మే మనో హరతి=ఈమృగము నా మనస్సు హరించుచున్నది. అనఁగా నామనస్సునం దాసక్తి గలిగించుచున్నదని భావము. త్వరితముగా నాకష్టములఁ బాయఁ జేయుమా. ఉత్తమగతిని గల్పింపుమా యని కోరి నన్ను నాశ్రయించుచున్నదని సారతరార్థము.

"పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతాం,
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే."

అన్న మన ప్రతిజ్ఞప్రకార మీతని గర్మము ననుసరించి వధించి తన్మూలమున నుత్తమగతిఁ గల్పించుటకు నన్నాశ్రయించుచున్నదనియే సీతాహృదయము. "మహాబాహో! ఏన మానయ. నః క్రీడార్థం భవిష్యతి" మహాబాహుఁడవనఁగాఁ బొడవు చేతులుగలవాఁడని యర్థము కాదు. అభయవరద ముద్రాంకితబాహువుఁడవని భావము. ఎవ్వని చేతులు విపన్న రక్షదక్షములో యతఁడే మహాబాహువని మన మెఱుంగుట మంచిది.

"కరే శ్లాఘ్యస్త్యాగశ్శిరసి గురుపాదప్రణయితా."

అని భర్తృహరి తెల్పెను. సత్పాత్రదానమే కరభూషణము. అనఁగా భగవంతునివిషయమున నిది సమన్వయముచేసిన నభయవరదానమే శ్లాఘ్యత్యాగ మగును గదా.

"త్వదన్యః పాణిభ్యామభయవరదో దైవతగణ,
స్త్వమేకా నైవాసి ప్రకటితవరాభీత్యభినయా."

అని శ్రీశంకరభగవత్పాదులు తెల్పిరి. ఓ పరమేశ్వరా! దీనిని గొనిరమ్ము. మనకు విహారార్థము కాఁగలదు. అనఁగా మన

విహారమని సీతయన నర్థమేమి? దుష్టసంహారశిష్టరక్షణమే ప్రకృతిపురుషులకు విహారము. దానికిఁ గారణభూతమే యీ మృగము. దీనిం దెచ్చితివేని మనక్రీడ సాగును. దీని నీవు తేఁ జనఁగా నన్ని కార్యములు సాగి మనయవతారమునకు ఫలము గలిగించునని సారము.

ఇట్టిదానిని మున్నెన్నఁడు చూడలేదు. ఇది క్రొత్త సృష్టి యనఁదగు. తేజస్సుచేత ననఁగాఁ దొలుతఁ బౌరుష మునుబూని పయనమై త్వరపడి వధింపక యోర్పుచేతఁ గొంత కాలముపుచ్చి యామీఁద స్వప్రకాశముచేత నెట్టు లీమృగ వరమును సాధింపనగునో యట్లు సాధింపుమనునది యథ్యాహార్యము. ఈకార్యముననే మనప్రయత్నము ఫలించునని సీతాహృదయము. శోభతే శశిసన్నిభః—ఈమృగము చంద్ర సదృశమైనది. మిగులఁ బ్రకాశించుచున్నది. అని చంద్రోప మానము చెప్పుటంజేసి వృద్ధిక్షయములు చెప్పఁబడినవి. అతి వృద్ధికాఁగా వెంటనే క్షీణము కలుగును. దీనివృద్ధికాలము గత మయ్యెను. క్షయకాలము సమీపించెనని సీత శ్రీరామునకుఁ దేటపఱచెను. తనంతన కార్యములొనరించుట నిరంజనునిలక్షణము కాదు. ప్రకృతియే యన్నిపనులు తత్సాన్నిధ్యమున నొనరించును. అనుభావ మియ్యది సూచించుచున్నది. నాహృదయమును హరించునదివలెఁ గనఁబడుచున్నది. తనమాయాబలమున నన్ను నాసపడునట్లు చేయఁబూనినచందము గనఁబఱచుచున్నది. అనఁగా దీనిమాయ నే నెఱింగితిని. కాని దీని వ్యాజమునఁ గదా రావణుని వధింపవలయు. కాన నెఱుఁగ నట్లే యున్న దాననునుభావముఁ దెలిపెను.

"యది గ్రహణమభ్యేతి జీవన్నేవ మృగ స్తవ,
ఆశ్చర్యభూతం భవతి విస్మయం జనయిష్యతి. ౧౫
సమాప్తవనవాసానాం రాజ్యస్థానాం చ నః పునః,
అంతఃపురవిభూషార్థో మృగ ఏవ భవిష్యతి. ౧౬
భరతస్యార్యపుత్రస్య శ్వశ్రూణాం చ మమ ప్రభో,
మృగరూపమిదం వ్యక్తం విస్మయం జనయిష్యతి." ౧౭

అని మూలము. ప్రాణములతో నియ్యది దొరకినచో నచ్చెరువుగదా. విస్మయజనకము కూడఁ గాఁగలదు. పైవ్రాసినదానికిది విరుద్ధము కాదా యందురేమో చెంతనున్న లక్ష్మణున కీ వార్త తెలియఁగూడదని గూఢముగాఁ దెలుపుచున్నది. ఇది ప్రాణములతో దొరకుటసంభవమే యని సీతాభావము. వనవాసము తీఱిచి రాజ్యమునొందిన మనకు నంతఃపురాలంకారమీమృగమే కాఁగలదు. అనఁగా మనము వనవాసనియమము సాగించి రాజ్యము చేకొన్నపిదప నంతఃపురమున నుండఁగా నిట్టిరావణవధాది మహాకార్యములకు నొకజింకయేకదా కారణమయ్యెను. అని పలుమాఱులు మనము తలంచుకొనుచుందుము. అప్పుడెల్ల మన కాశ్చర్యము కలుగుచుండును. అని జానకి తెలిపెను. భరతునకు నీకు నత్తలకు నాకుంగూడ నొక మృగముమూలము నింతటికార్యము సాగెఁ గదాయని విస్మయము కలుగుచుండును. అట్టిది యీమృగము. దీనిం గొని తేఁ బ్రయత్నింపుము.

"నిహతస్యాస్య సత్త్వస్య జాంబూనదమయత్వచి,
శష్పబృస్యాం వినీతాయా మిచ్ఛామ్యహ ముపాసితుం. ౧౮

అని మూలము. శష్పబృసి యనఁగా దర్భాసనము. దానిపై

నజినముంబఱచుకొని కూరుచుండి నిన్నుపాసింప నిచ్ఛగింతును. అని సీతాహృదయము. దీనిచే భావిరావణాశోకవనమున మున్యాసనమునఁ గూరుచుండి నిన్ను ధ్యానింపఁ గోరెద నను భావము సూచించెనని మన మూహింపవలయును.

"కామవృత్తమిదం రౌద్రం స్త్రీణామసదృశం మతం,
వపుషా త్వస్య సత్వస్య విస్మయో జనితో మమ." ౨౦

అని మూలము. ఈ సీతావాక్యములమూలమున వాల్మీకిమహాకవి స్త్రీలకు ధర్మము నుపదేశించుచున్నాఁడు. స్వేచ్ఛగాఁ బతులను బ్రేరేపించుట భయంకరకార్యము. ఇది స్త్రీలకుఁ దగదు. ఈ మృగశరీరమును జూడఁగా నాకు విస్మయము జనించెను. కానఁ గోరితినని జానకి పలికెను. తోఁచినట్లు స్త్రీలు భర్తలను బురికొలుపరాదనియు, నయ్యది క్రూరకార్యమనియు దీని భావము. పతి నీకార్యము చేయుమని భార్య పురికొల్పుటయు సత్కార్యముకాదని యాకాలమున నియమము కలదు. ఈ కాలమున నద్దానిస్వరూపము కూడ నశింపఁజేయఁబడినది.

"పతిం యా నాభిచరతి మనోవాగ్దేహసంయతా,
సా భర్తృలోకానాప్నోతి సద్భిస్సాధ్వీతి చోచ్యతే."

అన్న మనుస్మృతివాక్యము రామాయణార్థమునే సూచించుచున్నది కదా.

"తరుణాదిత్యవర్ణేన నక్షత్రపథవర్చసా. ౨౧
బభూవ రాఘవస్యాపి మనోవిస్మయమాగతం."

అని మూలము. రాఘవస్యాపి మనః=అనుటంజేసి సర్వజ్ఞుఁడైన శ్రీరాముని మనస్సుకూడ విస్మయమునొందెను. అనునది కర్మ

వశుఁ డయ్యెననియు, నదియుఁ దనసర్వజ్ఞత్వము మఱుఁగుపడఁ జేసి యట్లు నటించెననియుఁ దెలుపుచున్నది.

"అసంభవం హేమమృగస్య జన్మ తథాపి రామో లులుభే మృగాయ,
ప్రాయస్సమాపన్నవిపత్తికాలే ధియోఽపి పుంసాం మలినా భవంతి."

అనునదియుఁ గర్మసిద్ధాంతమును దృఢపఱచుచున్నది. కాని శ్రీరామచంద్రుఁడు వలయుననియే లోలత్వమును గాంచెనని మన మెఱుంగందగు.

"లోభిత స్తేన రూపేణ సీతయా చ ప్రచోదితః,
ఉవాచ రాఘవో హృష్టో భ్రాతరం లక్ష్మణం వచః." ౧౩

అని మూలము. 'తేన రూపేణ కర్మణా' యని యన్వయించుట మంచిదని కొందఱు పెద్ద లందురు. తచ్ఛబ్దమిటఁ బూర్వశబ్ద పరామర్శకము కాదు. ప్రసిద్ధార్థద్యోతక మనవలయు. మారీచరూపకర్మము విశేషించి సీతయుఁ దన్నుం బురికొలుపఁగా ననఁగా నిఁక నీ నిర్లిప్తత్వమును దాఁచి కర్మఫలప్రదాతృత్వమునకుం గడంగుమని విశేషించి సీత తన్నుఁ బురికొలుపఁగా శ్రీరాముఁ డంగీకరించి హృష్టః = సంతోషించి-అనఁగాఁ దన వలన మృతిఁగోరిన మారీచునకుఁ బుణ్యకర్మఫలమునీయ నిదే సమయమనియే హర్షమునకుఁ గారణమని యెఱుంగవలయు.

"పశ్య లక్ష్మణ వైదేహ్యాస్స్పృహాం మృగగతామిమాం,
రూపశ్రేష్ఠతయా హ్యేష మృగోఽద్య న భవిష్యతి." ౧౪

అని మూలము. విదేహరాజపుత్త్రిక కీమృగముపయిం గల యిచ్ఛం జూడుము. చక్కనిరూపముకలదగుటచే నిది దొరకు నది కాదు. అలభ్యమని సామాన్యార్థము. ఈరూప మీలోకమున నుండఁదగినది కాదు. కావున నిది యుండఁబోదని ధ్వని.

ఈరూపమున నిది మృతినొందవలయునన్న కర్మము నన్నుఁ ప్రేరేపించుచున్నది. కాన నీక నిది యుండఁబోదని విశేషార్థము. అతిసౌందర్యము హానికరమను నానుడి సరియేయని యీభాగము మనకు బోధించుచున్నది.

“పశ్యాస్య జృంభమాణస్య దీప్తా మగ్నిశిఖోపమాం,
జిహ్వాం ముఖాన్నిస్సరంతీం మేఘాదివ శతహ్రదాం.” ౨౯

అని మూలము. ఆవులించునపుడు దీనినోటినుండి యగ్నిజ్వాల వంటినాలుక వెలువడుచున్నది. మేఘమునుండి మెఱపుఁదీఁగ వెలువడునట్లు. అనుటంజేసి యిది యిఁక క్షణకాలమున నశింపఁ గలదనునర్థము తేలెడిని. మెఱపుఁదీఁగ యెట్టు లడంగునో యట్టులని శ్రీరాముని గంభీరాశయము. మృగము నాలుకను జాఁచుట ప్రార్థించుటకో. ఆయాసమును గనఁబఱచుటకో. వేఱొండుహేతువునఁ గాదు. త్వరగ రమ్ము. కృతార్థునిం జేయుము. నాసత్కర్మఫలము ననుగ్రహింపుమనియే యా ప్రార్థనము కావచ్చునని మన మూహింపవచ్చును.

“మాంసహేతోరపి మృగాన్ విహారార్థం చ ధన్వినః,
ఘ్నంతి లక్ష్మణ రాజానో మృగయాయాం మహావనే. ౩౦
ధనాని వ్యవసాయేన విచీయంతే మహావనే,
ధాతవో వివిధాశ్చాపి మణీ రత్నసువర్ణినః. ౩౧
తత్సారమఖిలం నృణాం ధనం నిచయవర్ధనం,
మనసా చింతితం సర్వం యథా శుక్రస్య లక్ష్మణ.” ౩౨

అని మూలము. రాజులు మాంసలోభముననొండె విహారము కొఱకునొండె వనములయందు మృగములను హింసింతురు. అనునది శ్రీరామవాక్యము. కాన నిది రాజులకు నుచితమే

యనవచ్చునని కొందఱందురు. రామునియాశయ మదియే యనరాదు.

"స్వమాంసం పరమాంసేన యో వర్ధయితు మిచ్ఛతి,
అనభ్యర్చ్య పితౄన్ దేవాం స్తతోఽన్యో నాస్త్యపుణ్యకృత్. ౫౨
వర్షేవర్షేఽశ్వమేధేన యో యజేత శతం సమాః,
మాంసాని చ న ఖాదేద్య స్తస్య పుణ్యఫలం సమమ్. ౫౩
ఫలమూలాశనైర్మేధ్యై ర్మున్యన్నానాం చ భోజనైః,
న తత్ఫలమవాప్నోతి యన్మాంసపరివర్జనాత్." ౫౪

మను. ౫-అధ్యా.

అనునిషేధము సామాన్యము. కాని మాంసము వదలినవాని కతిశయపుణ్యము లభించుననియు నిందుఁ గనంబడు. పితృదేవ తార్థముగాఁ దప్ప మాంసమునకై జంతుహింస చేయరాదని చెప్పుటంజేసి తేలెడుసారమేమి? నిరంతరము హింసాకర్మమున జీవించుదురాచారము మాన్పింపఁ దరముకాదు కానఁ గ్రమ ముగా నద్దానిని సంకుచితము చేయునుపాయమే యిది యని మన మూహింపవలయును. ఇది రాజధర్మప్రకరణము కాదు కావున నిచ్చో నన్వయింపదని కొందఱనవచ్చును.

"దశ కామసముత్థాని తథాష్టౌ క్రోధజాని చ,
వ్యసనాని దురంతాని ప్రయత్నేన వివర్జయేత్. ౪౫
కామజేషు ప్రసక్తో హి వ్యసనేషు మహీపతిః.
వియుజ్యతేఽర్థధర్మాభ్యాం క్రోధజేష్వాత్మనైవ తు. ౪౬
మృగయాక్షో దివాస్వాపః పరివాదస్స్త్రియో మదః,
తౌర్యత్రికం వృథాట్యా చ కామజో దశకో గణః. ౪౭

పైశున్యం సాహసం ద్రోహ ఈర్ష్యాసూయార్థదూషణం,
వాగ్దండజం చ పారుష్యం క్రోధజోఽపి గణోఽష్టకః. ౪౮
ద్వయోరప్యేతయోర్మూలం యం సర్వే కవయో విదుః,
తం యత్నేన జయేల్లోభం తజ్జావేతావుభౌ గణౌ. ౪౯
పానమక్షాః స్త్రియశ్చైవ మృగయా చ యథాక్రమం,
ఏతత్కష్టతమం విద్యాచ్చతుష్కం కామజే గణే. ౫౦
దండస్య పాతనం చైవ వాక్పారుష్యార్థదూషణే,
క్రోధజేఽపి గణే విద్యాత్కష్టమేతత్త్రికం సదా. ౫౧
సప్తకస్యాస్య వర్గస్య సర్వత్రైవానుషంగిణః,
పూర్వం పూర్వం గురుతరం విద్యాద్వ్యసనమాత్మవాన్. ౫౨
వ్యసనస్య చ మృత్యోశ్చ వ్యసనం కష్టముచ్యతే,
వ్యసన్యధోఽధో వ్రజతి స్వర్యాత్యవ్యసనీ మృతః." ౫౩

మను. ౭-అధ్యా.

ఇవి రాజధర్మప్రకరణమునఁ గలవచనములు. వీనిం బట్టిచూడఁగా, వేఁట రాజులు ప్రయత్నముచే వదలవలయుననియు, నిట్టిదుష్కార్యములకు హేతువు లోభము కాన దానినెట్టి గట్టిప్రయత్నముచేనైన వదలవలయుననియు స్మృతిభావము. దీనిసారమేమి? మాంసభక్షణార్థము రాజు వేఁటాడరాదనియు, జనులహింసించు క్రూరమృగములను వధించుపొంటె మృగయ రాజులకు విధివిహితమనియు సారమని, యెఱింగినవారికిఁదోఁపక మానదు. రాజులు మాంసార్థము విహారార్థము మహావనముల వేఁటాడుచందమున నేను దీనిని వేఁటాడఁ దలఁచుకొనలేదని హృదయము. "రాజానః మృగాన్ మృగయాయాం ఘ్నంతి" అనుచో సామాన్యమగు రాజులయాచారమని కాదా యని యర్థము. శ్రీరాముఁడు రాజులలో నొకఁడుగా గణుతింపఁ

బడఁ దగినవాఁడని యనువా రుండరనుకొందును. ముత్తె ములు మణులు సువర్ణము గలధాతువులను రాజులు మహా వనమున సంపాదింతురు. "మణయ స్సువర్ణాని చ ధాతుషు భవంతీతి ప్రసిద్ధిః" అని గోవిందరాజులు. "వజ్రాదిమణిసువర్ణ రజతాద్యాకారాః ధాతవః లక్షణయా గైరికాదిధాత్వాధార పర్వతప్రదేశా ఇత్యర్థః." అని మహేశ్వరతీర్థులు. ధాతువు లనఁగా నెట్టివో పరికింతము.

> "సువర్ణరూప్యమాణిక్యహరితాలమనశ్శిలాః,
> గైరికాంజనకాసీససీసలోహాస్సహింగుళాః,
> గంధకోఽభ్రకమిత్యాద్యా ధాతవో గిరిసంభవాః." శబ్దమాల.

వీనింబట్టి చూడఁగా మహారణ్యములు తఱచుగాఁ బర్వత సమీపముల నుండుటంజేసి యందు వేఁటలాడుచు రాజులు ధాతువులను బరిశీలించి సంగ్రహించి ధనాగారమును బెంపొందించి ప్రజాపాలనము న్యాయరీతి నొనరింపవలయునని యేర్పడుచున్నది. ఉత్తమపదార్థముల నేకరించుట రాజుల స్వభావమనియే యిందలిసారము.

> "ఏతస్య మృగరత్నస్య పరార్థ్యే కాంచనత్వచి,
> ఉపవేక్ష్యతి వైదేహీ మయా సహ సుమధ్యమా." 38

అని మూలము. లక్ష్మణునకుఁ గలసంశయమును వొలఁగించి తప్పక దీనిం దేవలయునని రాముఁడు తెల్పుచున్నాఁడు. దీని చర్మముపై జానకి నన్నుంగూడి కూరుచుండఁగలదు. జింక చర్మము జ్ఞానప్రదమని యాసనప్రకరణమునఁ జెప్పఁబడిన యట్లు దీనిపైఁ గూరుచుండి నన్నుపాసింపఁగలదని భావము.

కేవలము _క్తికాముల కజినము ముఖ్యమనియే యిందుండి నేర్చు
కొనవలసినవిషయము.

"ఏష చైవ మృగశ్శ్రీమాన్ యశ్చ దివ్యో నభశ్చరః,
ఉభావేతౌ మృగౌ దివ్యౌ తారామృగమహీమృగౌ." 3౬

అని మూలము. ఆకాశమున మృగశీర్షమను నక్షత్రమెట్లు
మృగము కాదో యిదియు నట్లే మృగము కాదని శ్రీరాముని
భావము. సోదరునితృప్తికై యదియు నిదియు సమానములగు
దివ్యమృగములని తెల్పెనని మన మూహింపవలయును.

"యది వాయం యథా యన్మాం భవేద్వదసి లక్ష్మణ,
మాయైషా రాక్షసస్యేతి కర్తవ్యోఽస్య వధో మయా. 3౭
ఏతేన హి నృశంసేన మారీచేనా కృతాత్మనా,
వనే విచరతా పూర్వం హింసితా మునిపుంగవాః. 3౮
ఉత్థాయ బహవో యేన మృగయాయాం జనాధిపాః,
నిహతాః పరమేష్వాసా స్తస్మా ద్వధ్య స్త్వయం మృగః." 3౯

అని మూలము. ఇందు శ్రీరామమూ_ర్తి తన నిశ్చితార్థముఁ
దెలుపుచున్నాఁడు. వత్సా! సీతప్రార్థన మటుండనిమ్ము. నీవిపుడు
నాతోఁ జెప్పినట్లే మారీచునిమాయయే యిద్గునే నవశ్యము
వధింపవలసినదే. దురాత్మకుఁడగు నీమారీచుఁడే మునిపుంగ
వుల నెందఱనో వధించెను. వేఁటయందాసక్తులై వచ్చిన
రాజుల నెందఱనో వీఁడు వధించియున్నాఁడు. కాన వీని నవ
శ్యము చంపవలసినదే. అనఁగా నేరూపమున వీఁడున్నను
జంపఁదగినవాఁడే యనియే నీమాటలధోరణి తెలుపుచున్నది
కదా. కావున సీతయు నీవును దెలిపినపలుకు లీతని వధింప

వలయుననియే నన్ను హెచ్చరించుచున్నవి. కావున మీ యిరువురును

"పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతాం,
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే."

అను నా ప్రతిజ్ఞ కనుకూలముగనే మాటలాడుచున్నారు. కాన నిఁక నే నీతని వధింతునని శ్రీరాముఁడు తెల్పెనని మన మెఱుంగవలయును.

"తదేతన్న భవేద్రక్షో వాతాపిరివ లక్ష్మణ,
మద్విధం యోఽతిమన్యేత ధర్మనిత్యం జితేంద్రియం. ౪౪
భవేద్ధతోఽయం వాతాపిరగస్త్యేనేవ మాం గతః."

అని మూలము. ధర్మమునందే నిత్యము వర్తించుచు జితేంద్రియుఁడ నైనన్ను నతిక్రమించునేని యగస్త్యముని వాతాపిం జంపినట్లు వీనిం జంపుదు. మరణమును గోరియే వాతాపి యగస్త్యునికడ కేగినట్లు వీఁడు వెదకుకొనుచు నాకడకు వచ్చినాఁడు కదా. అనఁగాఁ గర్మము పాశబద్ధునిగాఁజేసి వీని నాకడ కీడ్చుకొనివచ్చినది. వీఁడిఁక మనఁజాలఁడు. వాతాపి నగస్త్యుఁడు మ్రందించినరీతి నేను వీని నడంచెదనని శ్రీరామమూర్తి యాశయము. 'ధర్మనిత్యం జితేంద్రియమ్.' అను నీరెండు వాక్యము లాత్మస్తుతిపరములు కావా యని యడుగుదు రేమో. కావు. ఏల? అనఁగా భార్య పురికొలుపఁగా మాయన్న నావాక్యములు వీటిఁబుచ్చి పోవుచున్నాఁడు కదా యనుసంశయము సోదరునకుం గలుగకుండఁజేయుటకై ధర్మమునందే నిత్యప్రీతిగలవాఁడను. జితేంద్రియుఁడను గానఁ గామినీవా

గ్యాగురలకుం జిక్కువాఁడను గాను. అనుభావము తెలుపు టకే యని యెఱుంగవలయును.

"ఇహ త్వం భవ సన్నద్ధో యంత్రితో రక్ష మైథిలీం. ౪౫
అస్యా మాయత్తమస్మాకం యత్కృత్యం రఘునందన,
అహమేనం వధిష్యామి గ్రహీష్యామ్యపి వా మృగం. ౪౬
యావద్గచ్ఛామి సౌమిత్రే మృగమానయితుం ద్రుతం,
పశ్య లక్ష్మణ వైదేహీం మృగత్వచి గతస్పృహాం. ౪౭
త్వచా ప్రధానయా హ్యేష మృగోఽద్య న భవిష్యతి,
అప్రమత్తేన తే భావ్య మాశ్రమస్థేన సీతయా. ౪౮
యావత్పృషతమేకేన సాయకేన నిహన్మ్యహం,
హత్వైతచ్చర్మ చాదాయ శీఘ్రమేష్యామి లక్ష్మణ." ౪౯

అని మూలము. ఇది శ్రీరామునిసర్వజ్ఞత్వమును సూచించు చున్నది. పరిశీలించి యథాశక్తిన్యాయము ననుసరించి కనుఁ గొందము. "లోకాపవాదాద్భయమ్" అనుసూక్తిని స్వప్ర వర్తనమున సార్థకముగాఁ జేయందలంచి లక్ష్మణునితో శ్రీరా ముఁడిట్లు పలుకుచున్నాఁడు. త్వమిహ సన్నద్ధో భవ=ఏక్షణ మున నేబాధలు కలుగునో యని శస్త్రాస్త్రముఖముల ధరించి యుండుము. ఏమఱుపాటులేక కడు జాగరూకుఁడవై జానకిని రక్షింపుము. భరణమనఁగా నాహారాదులొసంగి కాపాడుట. రక్షణమనఁగా నాపత్పరిహారణరూపమునఁ గాచుట యని ప్రాచీ నులభావము. ఆపద లొదవకయుండఁ గాపాడుము. సర్వజ్ఞుఁ డగురాముఁడు రావణుఁడు రాఁగలఁడు. మారీచుఁడు నాధ్వని వలె గన్పట్టి మిమ్ముం బిలుచును. మోసపోఁగూడదు సుమీ యని యేల చెప్పలేదందురేమో. ఆసంశయము నీక్రింది వాక్యము తొలఁగించుచున్నది. "యత్కృత్యమస్మాకం విద్యతే

ఇత్యర్థ్యాహారః తత్సర్వమస్యామాయత్తమ్." మనకు నేయే కార్యములు గలవో యవియెల్ల నీ జానకియందే యున్నవి. మన కార్యములెల్ల నీమె మూలముననే ఫలింపవలయు నని సామాన్యార్థము. రావణాదిదుష్టదానవసంహార మీసీతా మూలముననే కావలయునని కదా దీనిభావము. విశేష మేమనఁగా, మన మేమి చేయఁదగునో యదియంతయు నీసీతా సాహాయ్యముననే కావలయును. నీ వస్వతంత్రుఁడవు. నేనో ప్రకృతిబద్ధుఁడను. ప్రకృతిమూలముననే నా కార్యములెల్ల సాగును. ప్రకృతివిరహితుఁడ నగుదునేని నామరూపక్రియా శూన్యుఁడ నగుదును. కావునఁ బ్రకృతి నాశ్రయించితినని శ్రీరాముని యాశయము. ఇదియే శ్రీశంకరాచార్యవర్యులచే సౌందర్యలహరియందు

"జగత్సూతే ధాతా హరిరవతి రుద్రః క్షపయతే
తిరస్కుర్వన్నేతత్స్వమపి వపురీశ స్తిరయతి,
సదా పూర్వస్సర్వం తదిదమనుగృహ్ణాతి చ శివ
స్తవాజ్ఞామాలంబ్య క్షణచలితయోర్భ్రూలతికయోః." ౨౪

అని తేటపఱుపఁబడినది. నామరూపక్రియావంత మగునదంతయుఁ బ్రకృతిస్వరూపమే యగుట మనకార్యములనియు సీతా మూలకములే యని యెఱుంగవలయును. ఆమె లేక మన మే కార్యమును జేయఁజాలమని శ్రీరామునిహృదయము. లక్ష్మణా! ఇదిగో త్వరితముగా మృగానయనార్థము వెళ్లుచున్నాను. సొగసైనచర్మము కలిగియుండుటచేతనే యిది జీవింపదు. అను శ్రీరామవాక్యమునఁ గలభావమేమి? "న హి కారణం వినా కార్యస్యోత్పత్తిః" అనున్యాయము ననుసరించి కర్మము

దీనిసొంపగు చర్మమూలమున సీతకు నిచ్ఛగల్పించి తన్మూలమున నన్నుఁ బ్రోత్సహించి దీనిం జంపింపనున్నది. కావున నీఁక నితఁడు జీవింపఁడు. అనియే శ్రీరామునభిప్రాయము. ఇదియే కర్మసిద్ధాంతము బలవత్తరమని తేటపఱచుచున్నది. 'తే త్వయా' అని యర్థము చెప్పవలయును. ఆశ్రమమునందు సీతతో నప్రమత్తుఁడవై యుండుము. (పొరపాటుపడక) అనఁగా నెట్టి మాయలకు లోఁబడకయనియే యర్థము.ముందు మారీచుఁడు నాధ్వనియని తోఁచునట్టు లార్చును. దానికి జంకకుమా యని శ్రీరామునియభిప్రాయము కావచ్చుఁ గదా. స్పష్టముగా నేల తెలుపలేదని కొంద ఱడుగుదురేమో. లోకమునఁ దన్నునకార్యమొనరించెనని యాక్షేపింపక యుందురుగాక యను నూహచేతనే కాని లక్ష్మణుఁడు రాకయున్నఁ దనప్రయత్నమే ఫలింపదని శ్రీరాముఁ డెఱుఁగఁడా యేమి? సర్వజ్ఞుఁడు కదా శ్రీరాముఁడు. కావున లోకులు శ్రీరాముఁడు సీతారక్షణమునం దప్రమత్తుఁడు కాలేదని తనప్రవృత్తిని నిందింపకయుండఁ బలికెను. కాన లక్ష్మణునితో నేపొరపాటులు లేకయుండుమా యని పలికెనని మన మెఱుంగందగు. ఈభావము తెలిపెను గాననే "ఒక్కబాణమున నీమృగమును వధించి నేను వచ్చువాఁడను. సత్వరమ వచ్చెదను. అంతవఱకు సీతను రక్షించుచుండుమా" అని తెలిపెను. దీనింబట్టి శ్రీరామునుద్దేశము న్యాయ్యమనియే మనము నమ్మవలయును. తనయంతవాఁడని లోకులు నమ్మఁదగిన వీరుని లక్ష్మణుని సీతకు సాయమునిచ్చి ముందుఁ దాఁజేయుకార్యమును స్పష్టముగాఁ దెలిపి ప్రయాణము సాగింపనెంచెను. కావున శ్రీరామప్రయత్నము న్యాయసమ్మతమే యనక తప్పదు.

"ప్రదక్షిణేనాతిబలేన పక్షిణా జటాయుషా బుద్ధిమతా చ లక్ష్మణ,
భవాప్రమత్తః పరిగృహ్య మైథిలీం ప్రతిక్షణం సర్వత ఏవ శంకితః."

అని మూలము. ఇందు శ్రీరామమూర్తి తనభావమును దేట పఱచుచున్నాఁడు. జటాయువునకు రాఁగలయుత్తమగతియు లక్ష్మణునకు రానున్నభయము తెలుపుచున్నాఁడు. మహాసమర్థుఁడు మిగులబలవంతుఁడు బుద్ధిమంతుఁడు నగు జటాయువనుపక్షిరాజు గలఁడు కదా. ఆతనింగూడి సీతను వెంటనునిచికొని ప్రతినిమేషము సర్వదిక్కులనుండి యేయాపద వచ్చునో యని యనుమానించుచు నేమఱుపాటులేనివాఁడవు కమ్ము. అనునది సామాన్యార్థము. స్థలము దాఁటకుమా యని యాజ్ఞాపింపలేదు. కాని పొరపాటుపడకుమని పలికెను. విశేషార్థము. ప్రదక్షిణేన = పరప్రయోజనము వేగముగాఁ జేయువాఁడు. "దక్షతే పరకార్యం శీఘ్రం కరోతీతి దక్షిణః. దక్ష వృద్ధౌ శీఘ్రార్థేచ."అని సమాసము. "దక్షిణస్సరళాఽవామ పరచ్ఛందానువర్తిషు, వాచ్యవద్దక్షిణావాటీయజ్ఞదానప్రతిష్ఠయోః" అని విశ్వనిఘంటువచనము. అత్యుత్తముఁడని దీనిభావము. బుద్ధిమతా = అపుడు చేయఁదగినదేదియో తెలిసినవాఁడని యర్థము.

"స్మృతిర్వ్యతీతవిషయా మతిరాగామిగోచరా,
బుద్ధిస్తాత్కాలికీ జ్ఞేయా ప్రజ్ఞా త్రైకాల్యగోచరా."

అనుసూక్తి ననుసరించి తాను మనకుఁ దోడ్పాటునేయఁదగిన కాలమునందు స్వశక్తిపరశక్తుల నాలోచించి యశక్యమని మానక యప్పుడు తాను చేయఁదగిన యుత్తమమగుపని యేదో దానిం జేయువాఁ డని భావము. అట్టిజటాయువుతో

ననఁగా నాతనిసాయముంగొని యనిభావము. ప్రతిక్షణంసర్వత్ర ఏవశంకితః=సర్వకాలము సర్వదిక్కులనుండి యాపత్సమాగమ మును శంకించువాఁడవై, అనఁగా నేదిక్కునుండి యేక్రూరుఁ డేయాపద గలిగించునో యనుశంకగలవాఁడవై యని తాత్ప ర్యము. అప్రమత్తో భవ=ఏమఱుపాటు పొందకుండుమూ యని శ్రీరామునాశయము. దీనిచే సీతాపహరణము జటాయు స్సాహాయ్యము సూచింపఁబడియెను. ప్రమత్తుఁడనఁగా మదిం చినవాఁడు. అనఁగా బుద్ధివైభవములేనివాఁడు. అట్టివాఁడవు కావలదు. అనఁగా నజ్ఞానివి కావలదు. అనుటంజేసి యేయాప దలు గలిగినను బామరునివలె దుఃఖింపవలదు. మనకార్యము లన్నియు నీసీతయందే యాయత్తములై యున్నవని ముందే చెప్పితిని గదా. అని శ్రీరాముఁడు గూఢముగా లక్ష్మణునకుఁ గార్యగతు లెఱిఁగించె నని మన మెఱుంగవలయును. ఇఁక నీభాగమున నధ్యాత్మరామాయణమున నెట్లున్నదని విచా రింతము.

"తథేతి ధనురాదాయ గచ్ఛన్ లక్ష్మణమబ్రవీత్,
రక్ష త్వమితి యత్నేన సీతాం మత్ప్రాణవల్లభాం. ౭
మాయినస్సంతి విపినే రాక్షసా ఘోరదర్శనాః,
అతోఽత్రావహితస్సాధ్వీం రక్ష సీతామనిందితాం. ౮
లక్ష్మణో రామమాహేదం దేవాయం మృగరూపధృక్,
మారీచోఽత్ర న సందేహ ఏవంభూతో మృగః కుతః. ౯

శ్రీరామః:—

యది మారీచ ఏవాయం తదా హన్మి న సంశయః,
మృగశ్చేదానయిష్యామి సీతావిశ్రామహేతవే. ౧౦

గమిష్యామి మృగం బద్ధ్వా హ్యానయిష్యామి సత్వరః,
త్వం ప్రయత్నేన సంతిష్ఠ సీతాసంరక్షణోద్యతః. ౧౧
ఇత్యుక్త్వా ప్రయయౌ రామో మాయామృగమనుద్రుతః,
మాయా యదాశ్రయా లోకమోహినీ జగదాకృతిః. ౧౨
నిర్వికారశ్చిదాత్మాపి పూర్ణోఽపి మృగమన్వగాత్,
భక్తానుకంపీ భగవా నితి సత్యం వచో హరిః. ౧౩
కర్తుం సీతాప్రియార్థాయ జానన్నపి మృగం యయౌ,
అన్యథా పూర్ణకామస్య రామస్య విదితాత్మనః. ౧౪
మృగేణ వా స్త్రియా వాపి కిం కార్యం పరమాత్మనః.”

సప్తమసర్గము.

కథాభాగమున నీరెండుకృతులు సమానములే. ఇందుఁ గథాతత్త్వము తెలుపఁబడినది. వాల్మీకిరామాయణమున గూఢముగా నీవిషయమే సూచింపఁబడినది. అని మనము తెలిసికొనిన నీరామాయణపారాయణఫలమును బూర్ణముగా నందఁజాలము. ఇందలివిశేషమును బరికింతము. “మాయా యదాశ్రయా” అనునది మొదలుకొని విమర్శింపఁదగు. “లోకమోహినీ జగదాకృతిః మాయా యదాశ్రయా నిర్వికారశ్చిదాత్మా పూర్ణస్సోఽపి తం మృగమన్వగాత్.”అని యన్వయక్రమము. ఈయర్థమునే శ్రీశంకరభగవత్పాదులవారి “జగత్సూతే ధాతా” అను శ్లోకరత్నము తెలుపుచున్నదని ముందే వ్రాసితినిగదా. ఎవనియాధారమున జగదాకృతియగు మాయ యున్నదో ఆపరమాత్మ నిర్వికారుఁడు జ్ఞానాత్మకుఁడు. పరిపూర్ణుఁడునయ్యు నామృగమువెంటఁ బోయెను. ఏల? “భగవాన్ హరిః భక్తానుకంపీ ఇతి వచస్సత్యం కర్తుం సీతాప్రియార్థాయ మృగం జానన్నపి యయౌ.” అనఁగా సర్వజ్ఞుఁడగు శ్రీరామ

మూర్తి భక్తులయందుఁ బ్రీతిగలవాఁ డనుమాట యథార్థమే యని తెలుపుటకే సీతాప్రియముకొఱకు మృగ మెట్టిదో యెఱింగినవాఁ డయ్యుఁ బోయెను. అనఁగా భగవంతుఁడు భక్తులకార్యములయందే బద్ధాదరుఁ డనుభావమును వెల్ల డించుటకే మారీచుఁడు మృగరూపమున నున్న వాఁడని యెఱిం గియు దాని వెంటఁబోయె నని భావము. దీనిచే మాయాదేవి యగు సీత భగవదాశ్రయముకలది. ఆశ్రయమునకు నాశ్రయమునకు విరహ మెట్లు ? లోకదృష్టిచే నెడఁబాటు గలిగియున్నట్లు తోఁచును. అగ్నినుండి యుష్ణగుణమును వేఱుచేయఁదరమా. చల్లార్చిన వేఱుచేసినట్లు కాదా యన్న నది యపు డగ్ని యెట్లు లగును? అట్లే పరమేశ్వరునుండి పరమేశ్వరిని వేఱుచేయఁ దరమేనాఁటికిని గాదు. కనుక సీతాపహరణమనునదియే హుళిక్కి. తేజోరూపిణిగ శ్రీరామునియందే నిలిచియుండెనని మన మెఱుంగుట మంచిది. అపుడే మనము భక్తకోటియందు లెక్కింపఁబడఁదగుదుము. ఏకోరికలులేని పరమేశ్వరునకు మృగ మేటికి? స్త్రీవాక్యాల? ఇపుడాయవస్థ భగవంతునకు మాఱి నది. ఏల? ప్రకృతికి లోఁబడినందున. అనఁగా సగుణత్వము నంగీకరించినకతన యనిభావము. నిర్వికారుఁడుగా నున్నపుడు ఈనామరూపక్రియలెక్కడివి? ఈభాగమునుండి ప్రకృతి పురి కొలుపఁగా భగవంతుఁడు తెలియనివానివలె మృగమువెంట నరిగె ననియు, నక్కారణమునఁగాని తదవతారఫలము లోకు లకుం గలుగదనియు, నిందు శ్రీరామునిప్రమత్తత యించు కంతయు లేదనియు, మనము సారమును గ్రహింపవలయు. ఈ భావమును మనస్సున నిడుకొనియే నామరూపములు గల వానినిగా భగవంతు నుపాసించినను ఫలము కలుగును. విష్ణు

రూపునిగా ధ్యానించిననేకాని ఫలము గలుగదన్న వాదము తుచ్ఛవాదము. అట్టివాదముల నాదరింపక యేభక్తున కేపే రేరూపము సమ్మతమో యవ్విగలవానినిగా నాసర్వేశ్వరుని నారాధించి తత్ఫలమును గోరకయుండిన నా పరాత్పరుఁడు ఆ రూపనామములు గలవాఁడుగా నాభక్తునకు దర్శనమిచ్చు నని యుపనిషత్సారముగాని యూర్ధ్వపుండ్రములు చక్రాంక నము లేకున్న దర్శనమీయఁడనుటకంటె దుర్వాదము వేఱొ కటి యీ ప్రపంచమున లేదు. అట్టివారు పాషండులు. ఇట్టి పాషండు లన్నిమతములయందుఁ గనఁబడుదురనుటయు విచి త్రముకాదు. భగవంతుఁడు బాహ్యచిహ్నములను బ్రేమింపఁ డనియు, మానసమునే పరికించి యది శుద్ధమగునేని ప్రేమించు ననియు, మన మెఱుంగవలయు. వేషభాషలచే మానసము పరిశుద్ధము కానేరదు. ఫలము నాశింపని సత్కర్మానుష్ఠానము ననే యది పరిశుద్ధమగు ననుట నిర్వివాదము. ఇఁకఁ దరువాతి శ్రీరామాయణకథను బఠింతము.

శ్రీరాముని బాణమునఁ గూలుచు మారీచుఁడు రామకంఠధ్వని వినఁబడ నఱచుట.

* మహాతేజుఁడా రాముఁ డట్లు సోదరునకు విహితకృత్య మును దెలిపి ఖడ్గము నడుమున బిగించి యలంకారముగా మూఁడువంకలుగా మెఱయు ధనుస్సును గ్రహించి తూణీర యుగము మూపుల బంధించి పయనమయ్యెను. శ్రీరామమూర్తి తనపై కరుగుదెంచుటంగని మారీచుఁడతని వంచింపఁబూని భీతిచేఁ గొంతసేపు కనఁబడకయుండి మరల నాతనికిందోఁచెను.

---

* ఇయ్యది నలువదినాల్గవసర్గమునఁ గలదు.

అదిపోవుదారిన శ్రీరాముఁడు వేగముపోయెను. అయ్యది తేజః పుంజమున ముందఱ వెలుంగఁజేయుచు నా మహాటవి నారా మునింగాంచి కాంచి పరువెత్తుచు నాథనుర్ధరునిం గని జంకు మానియుండియుఁ దక్కిన మృగములవలె బెదరుగాంచుచుఁ బ్రయోగించుశరములు తన్నుఁ దాఁకకయుండునట్లు తప్పించు కొనందలఁచి దూరముగా దాఁటుచుఁ గొంతవడికిఁ జేఁజిక్కు నట్టు లాశను గల్పించుచు నొక్కతఱి సంభ్రమమునఁ బరు వెత్తుచు నాకసమున కెగసిపోవు చందమున నెగురుచు శర త్కాలమునందు మేఘశకలములయంతరమునఁ జిక్కి నడుమ నడుమఁ గనఁబడుచు మరల మఱుఁగుపడుచునుండు చంద మామవలె వనమున నొక్కచోఁ గనఁబడుచు నొక్కయెడ నగపడకయుండుచు రామునిం గొనిపోవుచుండెను.

ఆమృగము క్షణకాలము దగ్గఱ నగపడును. రెండవ క్షణమున దవ్వులఁ దోఁచును. మృగరూపుఁడగు నాదానవుఁ డట్లు దర్శనాదర్శనములు శ్రీరాము నాశ్రమమునకుఁ గడు దూరముగాఁ దీసికొని పోయెను. శ్రీరాముఁ డద్దానివర్తన మునకు నొకప్పుడు క్రుద్ధుఁడగును. మరల దాని యాకారము నకు మోసపోయి కుతూహలపడును. కొంతవడి కాశ్రీరా ముఁడు దూరముపోయి యంతఁ గలవిలంపడుచు నొకవృక్ష చ్ఛాయయందుఁ బచ్చికగలనేలపై నిలుచుండియుండ మృగ రూపుఁడగు నామారీచుఁడు రాముని మనస్సు చీకాకుపడఁ జేసినవాఁ డయ్యెను. మఱియు నాతనికిఁ దనపై నాశగలుగు నట్టులు తన్ను వెంబడించునట్టులుగాఁ జేయువాఁడై వనమృగ ములం గలిసి చెంతనే కనఁబడెను. రామమూర్తి యద్దిగాంచి పట్టుకొన నుంకించెను. వాఁడు చివాలున దాఁటెను. వెంటనే

భయంపడినట్లు కనఁబడకపోయెను. మఱొకక్షణకాలముననే వేఱొక చెట్లగుంపునుండి వెడలెను. ఆవిధముంగాంచి దీనిం జంపవలయు నని రాముఁడు తలంచెను. బాణమెత్తుకొని క్రుద్ధుఁ డయ్యెను. వెంటనే సూర్యరశ్మింబోలి మండుచున్న యొకబాణమును నారింగూర్చి యాకర్ణాంతమాకర్షించి భీతిచేఁ బాామువలె నిట్టూర్పులుపుచ్చుచున్న యామృగమును గుఱి పెట్టి ప్రయోగించెను. ఆయస్త్రము బ్రహ్మనిర్మితము. తీవ్ర ప్రకాశకము. కావున నది వెడలి యామృగశరీరమును భేదించి తదంతర్వర్తియగు రక్కసశరీరమును భేదించెను. అంతట నాదానవుఁడు శ్రీరామబాణప్రపీడితుఁడై తాళవృక్ష ప్రమాణము పైకెగసి భయంకరముగా ధ్వనించుచుఁ బ్రాణములు వెడల నేలపైఁ బడియెను. వాఁడు మృతినొందువాఁడుగనుండి కృత్రిమమృగరూపమును విడిచి రావణుఁడు చెప్పిన దానిని స్మరించి సీతాపహరణము లక్ష్మణుఁడు లేకుండినఁగాని సాగదని తలంచెను. ఇదియ తగినసమయమని యూహించి శ్రీరామునికంఠధ్వనియే యని తోఁచఁజేయు స్వనముతో 'నక్కటా! సీతా! లక్ష్మణా!' యని యార్చెను. శ్రీరామునితీవ్రబాణము మర్మముల భేదింపఁగా గొప్పశరీరముగల యామారీచుఁడు మృగరూపముంబాసి తనరూపమునే ధరించి ప్రాణములు వదలెను. పిదప నామృగము సర్వాలంకారశోభితుఁడగు రాక్షసుఁడుగా మార్పునొందెను. శ్రీరాముఁడు పొరలుచు రక్తమునఁ దడిసిన శరీరముగల యారక్కసునింగాంచి లక్ష్మణునివాక్కులను స్మరించి జానకి తలంపునకుఁ దగులఁగా నంతఁ దనలో నిది మారీచుని మాయయే కాని వేఱొకటి కాదని సోదరుఁడు మున్నే చెప్పెను. అట్లే

ర్మైనదే. వీఁడు మారీచుఁడే. వీఁడు నాకంఠస్వనమున 'హాసీతా! హాలక్ష్మణా!' అని గట్టిగా నఱచి ప్రాణముల వదలెను. ఈధ్వని నాలకించి సీత యేమగునో సౌమిత్రి యేయవస్థల పాలగునో యని మిగుల విచారించుచుండునంతలో నాధర్మాత్మునకు భయమువలన శరీరము వణంకెను. దాన నాశ్రీరాముఁడు నిదియు నొక యశుభసూచనమే యనుకొనుచు మఱింత భయంపడెను. అంత నారామమూర్తి వేఱొకమృగమును వధించి దానిమాంసమును గ్రహించి తనయాశ్రమమార్గముం బట్టి పోయెను.

మహామనీషులారా! ఈభాగమునఁ గల విశేషముల నెఱుకుదము.

> "ముమోచ జ్వలితం దీప్తమస్త్రం బ్రహ్మవినిర్మితం,
> శరీరం మృగరూపస్య వినిర్భిద్య శరోత్తమః. ౧౫
> మారీచస్యైవ హృదయం బిభేదాశనిసన్నిభః."

అని మూలము. ఇందుఁ గల యస్త్రశరశబ్దములు బాణవాచకములే. బ్రహ్మవినిర్మిత మనఁగా బ్రహ్మ సొంతముగా నీబాణమును ఖోతపోసెనని యర్థము కాదు. బ్రహ్మధరించుదానిలో నొకదానిపేరు గలది. అని కాని, బ్రహ్మనామముల నొకదానిచే వెలయునది. అని గాని యర్థమూహింపందగు. అస్త్రమనున దెట్టిదైనను మంత్రసంయోజనమున నాదైవతము దని చెప్పవచ్చును. "వికృష్య బలవద్బలీ" అని యుండుటం బట్టి యిది బాణమే యని మన మూహింపందగు. బ్రహ్మాస్త్రాదులలోనిది కాదనవచ్చును. ఆబాణము మృగరూపమును భేదించుచు దాని లోపలనుండు రాక్షసుని శరీరమును బిడుగు

వలె భేదించెను. అనఁగా భావమేమి ? మారీచుఁడు జింకగా మాఱెనన్న రెండు శరీరములుండ వలనుపడదు. "మృగరూపస్య శరీరం వినిర్భిద్య మారీచస్యైవ హృదయం బిభేద" జింక శరీరమును జించి మారీచుని హృదయమును భేదించె ననుటం జేసి రెండుశరీరములని యేర్పడును. లేకున్న శరీరము వేఱు హృదయము వేఱు అని యర్థము చెప్పవలసివచ్చును.అది సుసంగత మగునా? హృదయమనఁగా గుండె యని యర్థమందురేని మృగశరీరమున నది యుండదా? యనుశంక కలుగును. దీని భావ మేమనఁగా: మంత్రబలమున మృగశరీరము కలుగఁగా దాని యంతరమున మారీచుఁ డిమిడియుండెను. మహాకాయ మాతనిది మంత్రశక్తిచే నల్పముగ నుండెను. మృగదేహము కవచమువలె దానవుని తనువుపై నుండెను. కాన నాబాణము పైనున్న జింకశరీరమును జించుకొని దాని క్రిందిదగు మారీచునిశరీరమును గూడ హృదయస్థానమున భేదించెనని యేర్పడుచున్నది. శాంబర మనఁగా మాయ. ఇంద్రజాలాదికము. మంత్రబలమే లేదనువారు దీని నమ్మరు. వారు రామాయణమునే నమ్మనివారు గావలయును. వారల నమ్మింప మనము ప్రయత్నింపరాదు. ఇంచుమించుగా వారు నాస్తికప్రాయులు కదా. ఉపాసకుల కీ వాక్యము వేదతుల్యమే యగు. కాన వారు దీనిని విశ్వసింపక మానరు.

"మ్రియమాణస్తు మారీచో (జహౌ తాం కృత్రిమాం తనుం,
స్మృత్వా తద్వచనం రక్షో) దధ్యౌ కేన తు లక్ష్మణం. ౧౭
ఇహ ప్రస్థాపయేత్సీతా శూన్యే తాం రావణో హరేత్,
స ప్రాప్తకాలమాజ్ఞాయ చకార చ తతస్స్వనం. ౧౮

సదృశం రాఘవస్యైవ హాసీతే లక్ష్మణేతి చ,
తేన మర్మణి నిర్విద్ధశ్శరేణానుపమేన చ. ౧౯

మృగరూపం తు తత్త్యక్త్వా రాక్షసం రూపమాత్మనః,
చక్రే స సుమహాకాయో మారీచో జీవితం త్యజన్. ౨౦

తతో విచిత్రకేయూరస్సర్వాభరణభూషితః,
హేమమాలీ మహాదంష్ట్రో రాక్షసోఽభూచ్ఛరాహతః." ౨౧

అని మూలము. ఇయ్యది దేహద్వయ విషయమును దృఢపఱచుచున్నది. మరణకాలమున బుద్ధి రాఁగల ఫలముల కనురూపమగు కర్మప్రోత్సాహమున మార్పునొందును. మారీచునకు భగవంతునిచే మృతి గలిగెను. కాన నుత్తమపదప్రాప్తి కలుగనున్నది. కనుకఁ బ్రారబ్ధకర్మఫలము ననుభవించుకాలము ముగియుచున్నది. రామబాణము దేహద్వయమును ఛేదింపఁగా నాకృత్రిమమృగశరీరము నాతఁడు వదలెను. మనస్సున జీవిత సంశయము దోఁచెను. వెంటనే యామంత్రశక్తి సమావృత శరీరము తనంతన వదలఁజొచ్చెను. ఏలయనఁగా మారీచుని మనస్సు శాంబరవిద్యయం దిపుడు శ్రద్ధకలదిగా లేదు. శ్రద్ధ లేనిచో మంత్రములు ఫలింపవు. కనుక నాదేహము నెడఁబాయఁగా నైజశరీరమే యితరులకుం గనంబడవలయును గదా. సహజదుష్కృతకర్మశేషము రానున్న సత్ఫలప్రద కర్మముతోఁ జేరెను. ఇపుడాతని మనస్సు సంకులతం గాంచుచున్నది. తృణజలూకన్యాయము ననుసరించి ప్రారబ్ధకర్మము వదల నున్నది. శుభకర్మము రానైయున్నది. ఈ రెండింటి యనుభవము లాతనికిం గలుగవలయును. కనుక రావణకార్యమును జేయనూహ కలిగెను. రామదర్శనము మహాప్రకృతి

నామోచ్చారణమను శుభకర్మ ఫలము నొందు నుద్దేశము కలిగెను. మిశ్రకర్మమని దీనికిం బేరుపెట్టవలయును. అక్కారణమున మారీచుఁ డిదియే సుసమయమని యెంచి ప్రారబ్ధకర్మప్రోత్సాహముచే దీనత్వము కనఁబడునట్లు శ్రీరాముని కంఠరవముఁబోలు కంఠస్వరమున 'నయ్యో సీతా! హాలక్ష్మణా!'యని గట్టిగా నఱచెను. తొలుత సీతనే పేర్కొననేల? ఓ సీతా! త్వరగా లక్ష్మణుని బంపుము. ఆతఁ డందుండినయెడల మీయవతారఫలములు లోకములకుం గలుగవు. శ్రీరామునిం బురికొలిపి నాకు నుత్తమపదముఁ గల్పించితివి. అట్లే నీవు లంకం బ్రవేశించి రావణుని గృతార్థునిగా నొనరింపుమను భావమే యాతనికి సత్కర్మప్రోత్సాహమునఁ గలిగెనని మన మూహింపవలయును. సాధారణముగా లోకులు ప్రాణేశ్వరినే యాపత్కాలమునఁ దలంతురు. భార్యకంటె నధికప్రీతిపాత్రు లుండరాదు గదా. ఆన్యాయము ననుసరించి తొలుత సీతా యని శ్రీరాముఁడే పిలిచినట్లే యాతఁ డాహ్వానించెను. పిదప లక్ష్మణునిం జీరెను. ధర్మసంరక్షణమహాకార్యమునకు సీత యాధారభూతురాలనియు, లక్ష్మణుఁ డుపకరణమనియు, వాల్మీకిమహాకవి యెఱిఁగించెననియే మన మూహింపవలయును.

మారీచుఁడు సీతాలక్ష్మణులం బేర్కొని శ్రీరాముఁడు పిలిచినట్లే దీనస్వరమునఁ బిలిచి ప్రాణముల వదలునపుడు సర్వాభరణభూషితుఁడై యున్నట్లు కనుపట్టు. తపోనిరతుఁడై యున్నపుడు యుద్ధమునకుఁ బోవునపుడు నాభరణము లుండునా? అనుశంక కలుగును. సహజాలంకారములతో యుద్ధము రాజులు సైనికులు చేసినట్లే పురాణములు తెలుపుచున్నవి. యుద్ధమృతి వీరస్వర్గము నొసఁగును. కాన శుభకార్యమే

యగు. దాని కలంకారము లావశ్యకములే. తపోనిరతుల కలంకారములు పనికిరావని కొంద అందురు. అదియుఁ బాటింపఁదగని మాటయే. "తాంబూలామోది సన్ముఖః" అని యున్నది. ఉపాసకుఁడు చందనముఁ బూసికొని తాంబూలపు సువాసనలు గుబులుకొనుచుండఁగా సంతోషభరాక్రాంతస్వాంతుఁడై యిష్టదేవత నుపాసింపవలయును. అంతియగాని తడిపినవస్త్రమును ధరించి ప్రేతకర్మము చేయున ట్లుపాసింపవలయునని యెందును గానరాదు. ఏయలంకారమున మనస్సు సంతోషము నొందునో యాయలంకారము దూష్యము కాదు. మనస్సు నిశ్చలముగా నుండవలయుఁ గదా. సంతోష మద్దానికి సాయపడును. పంచాగ్నిమధ్యమము. జలాధివాసము తపోధనుల యాచారములుగాఁ జెప్పఁబడినవి కదా యందురేమో. అవి సహజతపస్సులు గాక క్రూరతపస్సు లనఁబడును. శాంతధను లట్టివానిం బూనరు. ఏదే నొకమహార్థము నర్థించి యట్లు తీవ్రపద్ధతులఁ బూనుదురు. విశ్వామిత్రాదులు రావణాదిరాక్షసు లట్టితపస్సుల నొనరించినట్లు పురాణములు తెలుపుచున్నవి. అత్తఱి వారు పరిపక్వాంతఃకరణులు కారు. అది లభించుటకే యా ఘోరప్రయత్నములు చేసిరి. నిష్కాములగు వారియుపాసనమునకే యీ యలంకారములని యెఱుంగవలయును. "క్లప్తా కల్పస్సంకల్పా కల్ప్యో వా" అని కలదు. అలంకారములు లేనివారు తమ రలంకృతులైనట్లు భావించుకొనవలయునని దీనిభావము. కావునఁ జందనచర్చలు లోనగునవి మనశ్శాంతిని బాడుచేయవు.

"తం దృష్ట్వా పతితం భూమౌ రాక్షసం ఘోరదర్శనం,
రామో రుధిరసిక్తాంగం వేష్టమానం మహీతలే. ౨౨

జగామ మనసా సీతాం లక్ష్మణస్య వచస్స్మరన్,
మారీచస్యైవ మాయైషా పూర్వోక్తం లక్ష్మణేన తు. ౨౩
తత్తథా హ్యభవచ్చాద్య మారీచోఽయం మయా హతః,
హా సీతే లక్ష్మణేత్యేవ మాక్రుశ్య చ మహాస్వనం. ౨౪
మమార రాక్షసస్సోఽయం శ్రుత్వా సీతా కథం భవేత్,
లక్ష్మణశ్చ మహాబాహుః కామవస్థాం గమిష్యతి. ౨౫
ఇతి సంచింత్య ధర్మాత్మా రామో హృష్టతనూరుహః,
తత్ర రామం భయం తీవ్రమావివేశ విషాదజం.'' ౨౬

అని మూలము. శ్రీరామమూర్తి సోదరునివాక్యములను స్మరించెను. ఇది మారీచునిమాయయే. సోదరుఁడు ముందే తెల్పెను గదా. అది యట్లే సాగినది. నాచేఁ జంపఁబడిన వీఁడు రక్కసుఁడే. మారీచుఁడే. అని రాముఁ డూహించెను. ఈ భాగము "దుష్కర్మఫలము లనుభవమునకు రానుండఁగా మిత్రవాక్యముల మానవు లాలకింపరు." అనునీతి బోధించుచున్నది. శ్రీరామున కిది దుష్కర్మఫలానుభవకాలము కాదు. భగవంతుఁడు కదా. లోకమంగళము చేకూరనున్నది. 'హా! సీతా! అక్కటా! లక్ష్మణా!' అను నీస్వరము నాకంఠస్వరమును బోలియున్నది. కాన దీని వినినంతన సీత యేయవస్థకుఁ బాల్పడునో లక్ష్మణుఁ డెంత పరితపించునో యని యూహించెను. అనునూహ కలుగఁగనే రామునిమనస్సున భయ మావేశించెను. అది విషాదజనితము. అనఁగా భావమేమి? విషాదమునకు మనస్సునఁ జోటీయరాదు. దానికి నుండఁ దావిచ్చిన యెడల దాని యనుచరము లగుభయాదు లావేశించును. అపుడు ధైర్యములోనగు నుత్తమగుణము లామనస్సున

నిలువ లేక పాఱిపోవును. కావున విషాదమునకుఁ జోటీయక కర్మసిద్ధాంతము నెఱింగి సంతుష్టుఁడై యుండవలయుననియు, లేకున్న మానవుఁడు శ్రమములపాలగుననియు, మన కీ భాగము తెలుపుచున్నది.

"నిహత్య పృషతం చాన్యం మాంసమాదాయ రాఘవః. ౨౭
త్వరమాణో జనస్థానం ససారాభిముఖ స్తదా."

అని మూలము. భగవంతుని మానుషక్రీడ యిదియని యీ భాగము తెలుపుచున్నది. మారీచుఁడు మృతినొందఁగా మఱొకదుప్పిని జంపి దానిమాంసమును దీసికొని త్వరపడు మనస్సుగలవాఁడై యాశ్రమాభిముఖుఁడై పోయెను. తన యెలుంగున రక్కసుఁ డఱచి మృతినొందఁగనే యాశ్రమమునకుఁ బరుగెత్తక మఱొకమృగముం జంపి దానిమాంసము గ్రహించి పయనమయ్యెననుటయే శ్రీరాముని నిర్వికారత్వమును బోధించుచున్నది. సీతకోరినది మృగమునుగాని మృగచర్మమునుగాని తెచ్చియిమ్మనియే కాని యదియొకపుడు రక్కసుఁడైన నింకొకదానినైనఁ జంపి మాంసము తెచ్చి నాయాఁకలి తీర్పుమని కాదే. ఇక్కార్యమేల శ్రీరాముఁడు చేయవలయును? అనఁగా లక్ష్మణుఁ డాశ్రమమును వదలి దూరము రావలయును. అట్లులైనఁగాని రావణునిపని సాగదు. తాను ద్వరగాఁ బరువెత్తినయెడల లక్ష్మణుఁ డాశ్రమముదాపుననే కనఁబడును. సీతాపహరణకార్యము సాగదు. అని యాలోచించి యించుకయాలస్యము చేయుతలంపున నేదోవ్యాజము దొరకవలయుఁ గానఁ దత్కాలమునఁ గనఁబడినమృగమును

వధించి దానిమాంసమును గ్రహించి యాతురంపడువానివలెం బరుగువాఁడెనని తోఁచెడు.

శ్రీరాముఁడు మృగముచర్యలం గాంచినపుడే దానినేల వధింపక యింతదూరము వచ్చెనను ప్రశ్నము కలదు. మారీచున కెంతదనుక నాయువుగలదో యంతదనుక వధింపఁ దరము కాదు. భగవంతునకుంగూడ నలవి కాదా యన్న

> "**శ్రుతిస్మృతీ మమైవాజ్ఞే యస్తే ఉల్లంఘ్య వర్తతే,**
> **ఆజ్ఞాచ్ఛేదీ మమ ద్వేషీ స మే వధ్యతమో మతః.**"

అన్న సూక్తిననుసరించి కర్మసిద్ధాంతము తనదేగాన దాని నతిక్రమించి తానే ప్రవర్తించిన మంచిదికాదని యెంచి యారక్కసుఁడు దేహము నేభూభాగమున వదలవలయునో యేయే పక్షులు మృగములు దాని నాహారింపవలయునో యాచోటు చేరునంతదనుక దానిత్రిప్పులకు లోఁబడి పామరునివలెఁ బోయి తుదికాలము రాఁగా బాణమునఁ ద్రుంచెను. కావున నేప్రాణి యేచోటున మృతినొందవలయునో యచ్చోటికేపోయి పడుట మనము చూచుచున్నారము కదా. సర్వజ్ఞుఁ డగుభగవంతుఁడు కర్మసిద్ధాంతకర్త గావునఁ దనయాజ్ఞ లోకులకెట్టు లనుల్లంఘ్యమో యట్లే తనకుంగూడ నని భావించి పామరునివలె దాని వెంటనంటి కడుదూర మరిగెనని మన మెఱుంగవలయును. మృత్యువు కర్మానుసారముగా నదృశ్యపాశములం దగిలించి ప్రాణికోటి నాయాయిస్థలములకుఁ దీసికొనిపోయి వధించునను సిద్ధాంతమును మనము మఱువరాదు. ఇప్పట్టున నధ్యాత్మరామాయణమున నేమే విశేషము కలదా యని పరికింతము.

"యన్నామాజ్ఞోఽపి మరణే స్మృత్వా తత్సామ్యమాప్నుయాత్,
కిము తాగ్రే హరిం పశ్యం స్తేనైవ నిహతో ఽసురః. ౧౯

తద్దేహాదుత్థితం తేజ స్సర్వలోకస్య పశ్యతః,
రామమేవావిశద్దేవా విస్మయం పరమం యయుః. ౨౦

కిం కర్మ కృత్వా కిం ప్రాప్తః పాతకీ మునిహింసకః,
అథవా రాఘవస్యాయం మహిమా నాత్ర సంశయః. ౨౧

రామబాణేన సంవిద్ధః పూర్వం రామమనుస్మరన్,
భయాత్సర్వం పరిత్యజ్య గృహవిత్తాదికం చ యత్. ౨౨

హృది రామం సదా ధ్యాత్వా నిర్ధూతాశేషకల్మషః,
అంతే రామేణ నిహతః పశ్యన్ రామమవాప సః. ౨౩

ద్విజో వా రాక్షసో వాపి పాపీ వాఽధార్మికోఽపి వా,
త్యజన్ కళేబరం రామం స్మృత్వా యాతి పరం పదం. ౨౪

ఇతి తేఽన్యోన్యమాభాష్య తతో దేవా దివం యయుః."

సప్తమసర్గము.

ఈయది పైనవ్రాసినసిద్ధాంతమును దృఢపఱచుచున్నది. కాని యిందనేకసంశయములు గలుగుటకుఁ దావు కలదు. దానిం బిదపఁ బరికింతము. ముందు విశేషముల నెమకుదము. బాలిశుఁడైనను మృతికాలమునఁ బరమేశ్వరనామమును స్మరించి భగవంతునియందు లీనతనొందు. ముందుఁ దేజస్స్వరూపుఁడై వెలుంగుచున్న పరాత్పరుం గాంచుచు మృతినొందువాని మాట యిఁకఁ జెప్పనేటికి? రామబాణనిహతుఁ డగుమారీచుని దేహమునుండి వెలువడి యొకతేజ మెల్లరుఁ జూచుచుండఁగా శ్రీరామునియందే ప్రవేశించెను. దానిం గాంచి దేవతలు విస్మయంపడిరి. ఏమి విస్మయము? ఎట్టిదుష్కర్మము లాచరిం

చెను? ఎట్టిసత్ఫలము నొందెను? మునిహింసకుఁ డగునీపాపాత్ముఁడు పరమస్థానము నొందెనే? ఇయ్యది శ్రీరామమాహాత్మ్యము గాక మఱేమగును? సంశయమే యిందులకు లేదు. రామబాణవిద్ధాంగుఁడై రామునే స్మరించుచు భయమున గృహవిత్తాదికమంతయుఁ బరిత్యజించి హృదయమున రామునే ధ్యానించుచు సకలపాపనిర్ముక్తుఁడై శ్రీరామునిం గలిసెను. బ్రాహ్మణుఁడుగాని రక్కసుఁడుగాని పాపాత్ముఁడు గాని అధార్మికుఁడుగాని భగవంతుని స్మరించుచుఁ బ్రాణములు వదలినఁ బరమపదము లభించును. అని యొండొరులతోఁ దెల్పుకొనుచు దేవత లరిగిరి. ఈవిషయము వాల్మీకిరామాయణమున ధ్వని రూపమున నున్నది. ఇందు స్పష్టముగాఁ జెప్పఁబడినది. దీనిసార మేమనఁగా నంతకుముం దెన్ని పాపము లొనరించినను గడపట భగవంతుని దలంచుచు మృతినొందిన ముక్తి సమకూరుననియే.

> "**అంతకాలే చ మామేవ స్మరన్ముక్త్వా కళేబరం,**
> **యః ప్రయాతి స మద్భావం యాతి నాస్త్యత్ర సంశయః.** ౫
> **యం యం వాపి స్మరన్ భావం త్యజత్యంతే కళేబరం,**
> **తం త మేవైతి కౌంతేయ సదా తద్భావభావితః."** ౬
>
> **గీత. ౮–అధ్యా.**

అని శ్రీకృష్ణోపదేశము కూడ నీమతమునే బోధించుచున్నది. సర్వపాపక్షయకరము శ్రీపరమేశ్వరస్మరణమనియే కదా పై ప్రమాణముల సారము. ఇదియే సిద్ధాంతమైనయెడల స్వకృత పాపకర్మములఫల మనుభవింపక తప్పదనున్యాయము వ్యర్థమే కదా యని కొందఱు ప్రశ్నింపకమానరు. దీనికి సమాధాన

మేమనఁగా, సామాన్యశాస్త్రముల నిట్టితావుల సమన్వయము చేయఁబూనరాదు. విశేషశాస్త్రములకే యిటఁ బ్రవేశము. భగవంతుఁడు ధర్మసంస్థాపనముకొఱకు నవతరించుటకుముందే జగద్ద్రోహులం బొలియింప ననువగు కారణములం గల్పింప వారి కనుచరులనుగాఁ గొందఱ సృజించును. వారు ద్రోహులకుఁ బ్రోత్సాహముం గల్గించుచుందురు. ఈ ప్రోత్సాకులు నైజదుష్కర్ములు కారు. మహాకార్యార్థకల్పితదుష్కర్మరతులై యుందురు. వీరివలన బాధపడఁదగినప్రాణికోటి యట్టి యిక్కట్టులకుఁ బాలగుచుండును. దాన సజ్జనలోకం బాకులం బగును. అయ్యది పరమేశ్వరుకరుణార్ద్రచిత్తము నూటాడఁ జేయు. ఆమహాత్ముఁడు ధర్మకార్యరతుల రక్షింప సంకల్పించు. అప్పుడ ప్రకృతి పొడసూపు. ఇరువురు తత్కార్యానుకూల శరీరధారులై కార్యము నిర్వహింపఁ బూన లోకుల కుదాహరణభూతులుగా సాధుజనులు వారికిం దోడ్పడుదురు. ఈతోడు పాటు లేకున్నను వారు కార్యమును సాధింపఁ గలరు. కాని లోకులకు దృష్టాంతము కావలయుఁ గదా. ఇయ్యది ప్రాచీన సన్మార్గము. ఇట్టి మహాకార్యములకు దుష్కర్మరతులని మనము సామాన్యదృష్టిని గాంచి దూషించువారెల్లరు పాపాత్ములు కారు. భగవత్కార్యనిర్వాహకులే. వారుండకయున్న మహాపాపులు చెలరేఁగఁజాలరు గదా. కావున నిపుడు మనము విమర్శించు మారీచాదు లట్టివారు. వారలకు భగవంతునిచే మృతి కలుగు. అక్షయపదము వారలకు లభించును. వారి మూలమున నేయేకర్మములమూలమున నేవిధముగా మృతి నొందవలయునో యట్టివారెల్లఁ జత్తురు. ఇవన్నియుఁ బాపకార్యము లేకద! వానిఫలముల వా రనుభవింపవలసినవారే

VII—13.

కదా! అట్టివారు ముక్తులగుట యెట్టులని మనము శంకింప రాదు! సామాన్యశాస్త్ర మిట్టితావుల సమన్వయము చేయరాదని యెఱుంగుట మంచిది. ఈకారణముల ననుసరించి మారీచాదులు సామాన్యదృష్టికి మహాపాపులుగాఁ గనఁబడినను వాస్తవమునకు భగవత్కార్యమును సాధింపఁ దోడుపడినవారే. కనుకనే భగవంతుని గాంచుచు మృతినొందుట వారి తేజస్సు భగవంతునియం దైక్యమగుట సంభవించును. సహజ దుష్కర్మరతులకుఁ దత్ఫలము లనుభవమునకు రాకపోవు. ప్రస్తుతము మారీచునియాత్మ తేజోరూపమున శ్రీరాముని యందుఁ గలియుట సహజమే కాని విశేషము కాదు. ద్రోణుని తేజస్సు కర్ణుని తేజస్సు నిట్లే కలిసినట్లు భారతము సూచించును గదా! సహజపాపకర్మరతులకు భగవంతుని స్మరించుమనస్సు మృతికాలమునఁ గలుగదనియు మన మెఱుంగవలయును. ఇఁకఁ దరువాతి శ్రీరామచరిత్రమును బఠింతము.

సౌమిత్రి జానకీప్రోత్సాహమున రాముని కడ కరుగుట.

* జానకి శ్రీరాముని కంఠధ్వనివలె వినఁబడిన యాదీన ధ్వని నాలకించి లక్ష్మణునితో సౌమిత్రీ! పయనము కమ్ము. శ్రీరామున కేమికష్టము కలిగెనో కనుఁగొనుము. ఆర్తుఁడై శ్రీరాముఁ డఱచినట్టిధ్వని వినఁబడియెను. ఇంక నామనః ప్రాణములు స్థిరతం గాంచఁగలవా! మహాటవి సాయ మెవ్వఁడు లేక విలపించు నీయన్నను గాపాడుము. అయ్యది నీకుఁ

* ఇది నలువదియైదవసర్గమునం గలదు.

గర్తవ్యము కదా. సింహము బారింబడిన మహావృషభమువలె రక్కసులకుఁజిక్కి రక్షించువా రెవ్వరును లేక వగుచు నీయన్న కడ కిప్పుడే యరుగుము. ఆలసింపకుమని దీనయై పలికెను. సీతాదేవి యీరీతిగా నెంత నొక్కి చెప్పిన నాతఁడు శ్రీరామునానతిం దలంచి పోవక యుండెను. అవ్విధ మెఱింగి యాసీత మేను వణంకుచుండ నాతనిం గని యిట్లు పలికెను. ఏమయ్యా! అన్న యిట్టిదురవస్థలపా లగుచుండ రక్షింపఁ బోవక యూరకున్నాఁడవే. దీనింజూడఁగా నీవు మిత్రునివలె నగపడుచున్నాఁడవు కాని సత్యదృష్టిం జూడ నీవన్నకుఁ బగవాఁడవే. సౌమిత్రీ! నీవు నాకొఱకుగా శ్రీరాముఁడు నశింపందగునని కోరెదవు. నాయం దభిలాషము కలవాఁడవుగా నున్నావు. కాననే నన్ను నుద్దేశించి యన్నయున్నచోటునకు నరుగక యున్నావు. ఇది నిజము. శ్రీరామునకుఁ గష్టము ప్రాప్తించుటే నీకు నిష్టమని నా కిప్పుడు తోఁచుచున్నది. నీకు భ్రాతృవాత్సల్య మిసుమంతయు లేదు. కాఁబట్టియే యమ్మహాతేజునకెంతయాపదవచ్చినను బోయి చూడఁ దలంపక నిశ్చింతముగా నున్నాఁడవు. నిన్ను రక్షించుకార్య మెట్లు మానిపోవఁదగునని యందువేమో యయోధ్యనుండి శ్రీరామునిబట్టియే యిచ్చటికి వచ్చినాఁడవు. నన్నుఁగూర్చి కాదు కదా. అట్టి నీయన్న శ్రీరాముఁడు ప్రాణసంశయము నొందినతర్వాత నేను నీయాశ్రమముననుండి చేయఁదగిన దేమున్నది? కనుక నారక్షణముకొఱకు నీ విందుండవలసినది లేదు.

సీత ఇట్లు పలుకుచుఁ గన్నీటిధారలు వెడలుచుండ విలపించుచు భీతహరిణాంగనం బోలి చపలాత్మికయై యుండఁగాఁ గాంచి సౌమిత్రి యిట్లు పలికెను. అమ్మా! వైదేహీ!

పన్నగాసురగంధర్వాదులు నీప్రాణనాథుని శ్రీరాముని జయిం పఁజాలుదురా? సంశయ మేల? మంగళాకృతీ! దేవీ! రణమున నింద్రసంకాశుఁ డగు శ్రీరాముని నెదిరింపఁజాలువాఁడు దేవ గంధర్వమానవాదులలో రక్షఃపిశాచాదులలో మృగము లలో భయదదానవులలో నుండఁడు. శ్రీరాముని వధింప నెవ్వారికి నలవికాదు. కనుక నీవిట్లు పలుకరాదు. రామ మూర్తి లేకుండుతఱి నీవనమున నిన్ను వదలిపోవుసాహసము నాకుఁ గలుగదు. త్రిలోకములు తదధిపతులు నొక్కటియై వచ్చినను శ్రీరాముని వారింపఁ దరమే కాదు. మనస్స్థిరతం గాంచుము. ఇప్పటిసంతాపమును బాయుము. శ్రీరాముఁ డామృగముం జంపి వేగమ వచ్చును. ఇపుడు మనము విన్న కంఠధ్వని శ్రీరాముని కంఠధ్వని కాదు. ఎవఁడో మాయచే నిట్లు లఱచెను. నిస్సంశయము. మారీచునిమాయయే యిది. జననీ! నిన్ను శ్రీరాముఁడు రక్షింప నాచెంత నునిచిపోయి నాఁడు. ఆపని మాని నిన్నొంటరిగా నునిచి పోవరాదు. ఇందలిరక్కసులు తమరాజగు ఖరాసురుని జంపినందునను, జనస్థానమున సాగిన రాక్షససంహారము మనస్సుల నిడుకొని యందఱు మనపైఁ బగఁబూని యున్నారు. వారందఱు హింసా పరాయణులు. మనలను హింసింపఁగోరియే మోసపుచ్చుటకుగా నిం దెన్నియో మాయలు పన్నుచున్నారు. ఇంతమాత్ర మాలోచింపకున్నావు కదా.

సౌమిత్రి యీరీతి శాంతముగాఁ బలుకఁగా నాలకించి జానకి యెంతయుఁ గ్రుద్ధయై కన్నులు మిక్కిలి యెఱ్ఱగనుండఁగా సత్యమునే భాషించు నాలక్ష్మణునిం గని యిట్లు పరుషముగాఁ బలికెను. "సౌమిత్రీ! అకార్యమును జేయఁబూనితివా? క్రూర

బుద్ధీ! కులపాంసనుఁడా! రామునకు మహావిపత్తు సంభవించి నదియు నీకుఁ బ్రియమే యని తోఁచుచున్నది. కావుననే యిట్టితఱి నతని రక్షింపఁ బోవక యిట్టిమాట లాడుచున్నావు. మిత్రవ్యాజమునఁ గపటవర్తనముగలిగి చరించుచు శాత్రవులు క్రూరులు నగు నీవంటివారి కిట్టిదుర్బుద్ధి పుట్టుట యొకయాశ్చ ర్యమా? పరమదుష్టుఁడవు. కావుననే నీకే తోఁచియో. భర తునిప్రేరణంబుననో నాకొఱకుఁ గపటవేషమున నీవొక్కరుఁ డవే యందఱివదలి యన్ననొక్కని వెంబడించి వచ్చుచున్నావు. నాయందలి యభిలాషమును నీకడంక నీకుఁగాని భరతునకుఁ గాని సిద్ధింపదు సుమీ. కువలయస్నిగ్ధకాంతికలిగి సారసదళ ములవంటి కన్నులుగల రాముని బ్రాణనాథునిగా గ్రహించి వేఱొకయల్పపురుషు నభిలషింతునా? సౌమిత్రీ! నీమ్రోలనే యసువుల వదలుదును. నిస్సంశయము. శ్రీరాముని వదలి ముహూర్తమాత్రమైనను భూతలమున బ్రదికియుండననుట నిజము.” అని యాజానకి దేహము కంపింపఁ జేయునట్లు పరుషవాక్యములఁ బల్కఁగా వినియు జితేంద్రియుఁడు కావునఁ గలవిలపాటొందక దోసిలొగ్గి “తల్లీ! నేను నీకు నుత్తరము చెప్పఁజాలను. నీవు నాకు దేవతవు. అత్యం తానుచితమైన పలుకు పలుకుట స్త్రీలయందు విశేషము కాదు. ఇది స్త్రీస్వభావము. ఎల్లలోకముల నిది యిట్లే కనంబడు చున్నది. వినయాదిధర్మములు వదలినవారు స్త్రీలే. మఱియుఁ జంచలచిత్తలు. వారిహృదయములు క్రూరములు. ఎట్టినెయ్యు రకైన విరోధము కలిగింతురు. వైదేహీ! జనకరాజనందన వయ్యు నిట్లు సాహసించి పలికినమాటలు నా రెండుచెవుల యందు నగ్నింగాల్చిన నారసమువలె నున్నవి. ఇట్టివానిని

సహింపఁజాలను. న్యాయవర్తను నన్నుం గాంచి యీరీతి న్యాయవిరుద్ధముగాఁ గఠినపుమాట లాడితివి. వీనిని వనదేవత లెల్ల సాక్షులై వినుదురుగాక. నాయన్న యానతి నిలిచియున్న నన్ను నెఱింగియు నిట్లు సంశయించుచున్నావే. అక్కటా! నీ విపుడే నశించిపొమ్ము. స్త్రీత్వము స్వభావముననే దుష్టమైనది. వరాననా! నేను మా యన్నయున్న చోటికిఁ బోయెదను. నీకు భద్రమగుఁగాక. విశాలనయనా! నిన్ను వనదేవత లందఱు జాగరూకులై రక్షింతురు గాక. తల్లీ! ఇత్తఱి నాకుందోఁచు దుర్నిమిత్తములు భీతి నొదవించుచున్నవి.కనుక నేను మరలివచ్చి రామచంద్రునితోడ నిన్నుఁ గాంతునో లేదో" యనియెను.

సౌమిత్రి యిట్లు పలుకఁగా సీత విలపించుచు బాష్పధారల మునుంగుచు నాతనిం గాంచి "లక్ష్మణా! శ్రీరామునిం బాసి క్షణకాలము నిలువఁజాలను. గౌతమీనదింబడి యసువుల వదలెదను. కాదేని రజ్జుబంధనముననైనఁ జత్తును. అత్యున్నతభాగమునుండి కఠినస్థలమునఁబడి శరీరమును వదలెదను. అంతియకాని ప్రాణములతో నుండను. శ్రీరామునిం దప్పఁ దక్కినవారిని వ్రేలితోనైన స్పృశింపను" అని యిట్లు సౌమిత్రి నిందించి మిగుల దుఃఖితయై సీత యావగపెల్లున నేడ్చుచుఁ జేతులతోఁ గడుపు మోఁదుకొనియెను. ఆవిశాలాక్షి యత్యంతార్తయై కనఁబడుచు విలపించుచుండుటం జూచి సౌమిత్రి తొందఱపడుచు నూఱడించెను. ఆమెయు నాతఁ డూఱడించునెపమున రామునికడకుం బోవక యాలసించుచున్నాఁడని కుపితయై మరల నతనితో నొక్కమాటయుఁ బలుకకుండెను. పిదప ధీరుఁడగు నాసౌమిత్రి యామెకు నమస్కరించి దోసిలొగ్గి కోపపరవశత్వమున నించుకయే మ్రొక్కి

యొంటిగావిడిచి యెట్లు పోవచ్చునా? యని యాజానకిని మరలి మరలి గాంచుచు నాశ్రమమును వదలి శ్రీరామునికడ కరిగెను.

మహాశయులారా! ఈభాగము మిక్కిలి యక్కఱతో విమర్శింపఁదగినది. ఇం దనేకధర్మము లిమిడి యున్నవి. వాల్మీకి మనోభావ మెట్టిదో యిది తెలుపును.

"ఆర్తస్వరం తు తం భర్తుర్విజ్ఞాయ సదృశం వనే,
ఉవాచ లక్ష్మణం సీతా గచ్ఛ జానీహి రాఘవం. ౧
న హి మే హృదయం స్థానే జీవితం నావతిష్ఠతే,
క్రోశతః పరమార్తస్య శ్రుతశ్శబ్దో మయా భృశం. ౨
ఆక్రందమానం తు వనే భ్రాతరం త్రాతుమర్హసి,
తం క్షిప్రమభిధావ త్వం భ్రాతరం శరణైషిణం. ౩
రక్షసాం వశమాపన్నం సింహానామివ గోవృషం."

అని మూలము. మాయాజానకివాగ్ధోరణిం బరికింతము. సీతా రాములు ప్రకృతిపూరుషు లనువిషయమును మాత్రము మఱువకుఁడు. "భర్తుస్సదృశం తమార్తస్వరం విజ్ఞాయ, సీతా లక్ష్మణమువాచ." అయోనిజయగు నాదేవి పెనిమిటిధ్వనితో సమానమైనదాని నెఱింగి లక్ష్మణునితోఁ బలికెను. "సదృశం విజ్ఞాయ." అను వాగ్ధోరణిం బరికింపుఁడు. సమానముగా నున్న దాని నెఱింగి యనఁగా భర్తదే యని యెఱుంగలే దనుట. పొమ్ము. రాము నెఱుంగుము. అనఁగా నేగతి నున్నవాఁడో తెలిసికొనుము.

"విద్వానేవ విజానాతి విద్వజ్జనపరిశ్రమం,
న హి వంధ్యా విజానాతి గుర్వీం ప్రసవవేదనామ్."

అన్నసూక్తి ననుసరించి సీతాహృదయ మెట్టిదని శ్రీరాముఁడే యెఱుంగఁజాలు. రామహృదయమును సీతయే యెఱుంగఁ జాలు. ఇతరుఁ డెట్లెఱుంగఁ గలఁడు? ఇపుడు సీత తనయవతారఫలముం గల్గింప నాతురం పడుచున్నది. సౌమిత్రి కావిషయము తెలియదు. కావున నామెభావమును సామాన్యదృష్టినే గ్రహించెను. ఇఁక నే నించుకయేఁ దడవు చేయరాదు. ఆర్తుఁడు భక్తుఁడు నగు రావణుని రక్షింపవలయునను నూహ కలసీత లక్ష్మణుని పొగనంపినఁగాని కార్యము సాగదని యెఱింగి పరుషోక్తులాడుచున్నదని మన మెఱుంగవలయును. ఇఁకఁ గథ చక్కఁగా నడచును. లక్ష్మణా! నాహృదయము స్థానమున నిలువదు. జీవిత మంతియ. పరమార్తుఁడై యాక్రోశించు రామునిశబ్దము వింటిని. దీనుఁడగు నన్నను మహారణ్యమునఁ గాపాడఁదగుదువు. ఆతనికడకుఁ ద్వరపడి పొమ్ము. శరణుగోరువాఁడు కదా. లోకమున భర్త ప్రాణాపాయస్థితియం దుండుటెఱింగినపతివ్రత యతనింజూడఁ బరుగిడుట స్వభావము. కాని నీవు పొమ్ము. నే నిందే యుందునని మఱఁదిని పొగనంపునా? అట్టియాచార మెందే నుండునా? సీత యేమాటయందైన నేను వత్తునను భావముఁ గనంబఱచెనా? లేదు కదా? అట్టిచో నామెభావ మేమని మన మెఱుంగవలయు. యథాశక్తిగా సహనముచేయు పతివ్రతవంటిది సీతాదేవి కాదు కదా? పతివ్రతాశిరోమణి యగుసీత తాఁ బతికడకుం బోవఁ దలంపక సౌమిత్రిని పొగనంపుటం జూచి మన మేమని యూహింపవలయును? తనయవతారఫలములను లోకులకుఁ గల్పింపఁ దలంచి శ్రీరాము నెడఁబాయనిరూపమున నుండియు రూపాంతరమును గల్పించి యీనాటకము సాగించుచున్న

దనియే మనము తలంపవలయును గదా. ఈతలంపు గల మనకు నామె లక్ష్మణునితోఁ బలికిన కర్కశోక్తులు కార్యపరత్వ మునే సూచించుఁగాని యామె స్త్రీస్వభావతను సూచింపవని తోఁచును గదా. ఈభావమున నిఁక గ్రంథమును సాగింతము.

నాహృదయ మొకచో నిలువదు. జీవిత మట్లే. అని సీత పలికెను. సర్వవ్యాపకమగు హృదయ మొకచో నిలుచు టెట్లు? సర్వప్రాణిజీవితమే యామెజీవితము. అది నిశ్చలముగా నుండుటెట్లు? వనమున నార్తుఁడగు నన్నను రక్షింపఁ దగుదువు. అనఁగా సౌమిత్రిని సాగనంపఁ దలఁచినమాట లివి కావా? స్తుతిరూపములుగా నగపడును. "శరణైషిణం తం భ్రాంతరం ప్రతిఅభిధావస్వ"=రక్షకుని గోరువాఁడనుట సామాన్యార్థము. వధము గోరువాఁడు. అనఁగా దుష్టరాక్షసవధము గోరువాఁ డని విశేషార్థము. "ఆక్రందమానం వనే" = వనమున నఱచు చున్నవాఁడు. అనఁగా రాక్షససంహారార్థము నిన్నుఁ ద్వరిత ముగ రమ్మని పిలుచుచున్నాఁడు. కాన నతనికిఁ దోడ్పడఁ బొమ్ము. అనునదియే సీతాహృదయము. ఉపమానమును బరి శీలింతము. "సింహానాం వశమాపన్నం గోవృషమివ స్థితం రక్షసాం వశమాపన్నం భ్రాతరం ప్రత్యభిధావ" = సింగములకుఁ జిక్కిన వృషభరాజువలె నున్నవాఁడు. సింహములు గంధసిం ధురములఁ జంపఁ దలంచుననుటయే కదా ప్రసిద్ధము. అనఁగా నవి చంపునేమో యని వృషభరాజము భయంపడునట్టు లనియే చెప్పవలయును. ఎట్టు లద్దానిభయము వాస్తవము కాదో అనఁగా నవి చంపవో అట్లే రక్కసులబాధ రామునకు లేదని యర్థము. భయము కార్యార్థము గ్రహింపఁబడిన దనియే యామెభావము.

“న జగామ తథోక్త స్తు భ్రాతురాజ్ఞాయ శాసనం. ౪
తమువాచ తతస్తత్ర కుపితా జనకాత్మజా,
సౌమిత్రే మిత్రరూపేణ భ్రాతుస్త్వమపి శత్రువత్. ౫
యస్త్వమస్యామవస్థాయాం భ్రాతరం నాభిపత్స్యసే,
ఇచ్ఛసి త్వం వినశ్యంతం రామం లక్ష్మణ మత్కృతే. ౬
లోభాన్మమ కృతే నూనం నానుగచ్ఛసి రాఘవం.”

అని మూలము. అన్నశాసనము చక్కఁగా నెఱింగినవాఁడు కావున నామెమాటల విన్నంతనే ప్రయాణము సాగింపక సౌమిత్రి యందే యుండెను. దాన నాసీత కుపితురాలయ్యెను. ఏల? అతఁడు శీఘ్రముగా వెడలవలయును. కార్యము సాగవలయుఁ గదా. తన్నుఁదోడ్కొనిపోవు రావణునిసత్కర్మము దాపున నున్నది. అది సాగవలయు. కాఁదగినకార్యము లనేకము లున్నవి. కబంధాదులకు శాపవిముక్తికాల మాసన్నమైనది. అక్కాలమునకు నచ్చుటికి శ్రీరాముఁడు పోవవలయు. ఇందే జాగొనర్చిన నెట్లు అది సాగును? వీనినన్నింటి నెఱింగిన లోకమాత యూరకున్న నెట్లు? కాననే కోపమును దెచ్చుకొని భాషించుచున్నది. కాని తనభావమునందు ధ్వనిగాఁ దోఁపఁజేయుచునే యున్నది. లక్ష్మణా! “భ్రాతుస్త్వమపి మిత్రరూపేణ శత్రువత్”=మిత్రరూపముచే శత్రువుగా నున్నావు. ఇట్టియవస్థలో నున్నయన్నను రక్షింపఁబోవకయున్నావే. కాన శత్రురూపుఁడవే. అనునది సామాన్యార్థము. సౌమిత్రీ! ఈ కాలమునందుండు నన్నకుఁ దోడుపడఁ బోవక యున్నాఁడవు కాన నీవు శత్రుతుల్యుఁడవే. మిత్రరూపమునఁ గనఁబడుచున్నావు. అనఁగా నీవీ యాశ్రమమున నుండఁదగదు. సత్వ

రమే యచటి కరుగుము. అపుడే మిత్రుఁడ వగుదువు. నీవిం దున్న శత్రువవే యగుదువు. నీవచ్చటి కేగినఁగాని శ్రీరామా వతారకార్యము సాగదని విశేషార్థము. "మత్కృతే వినశ్యం తం రామం త్వమిచ్ఛసి. మమ కృతే లోభాద్రాఘవం నానుగ చ్ఛసి" మత్కృతే=నాకొఱకు, వినశ్యంతం = కనఁబడకయుండు, రామం=రాముని, త్వం=నీవు, ఇచ్ఛసి = కోరుచున్నావు. నా కార్యముకొఱకు దూరముగాఁ బోయియుండురాముని గోరు చున్నాఁడ వనఁగా నచటికిఁబోవక యిందేయుండి రామునానతి యందలి యర్థవిశేషమును గనుఁగొనలేక యున్నావనుట. దానినే మఱింత దృఢపఱచుచున్నది. లోభాన్మమకృతే రాఘ వం నానుగచ్ఛసి = నాయందలి యాశవలన ననఁగా నన్ను రక్షించుశ్రద్ధవలన రామునికడ కరుగకున్నావు. ఇట్లు నీవుం డుట నాకార్యమునకు శ్రీరామకార్యమునకును హానియగును. కానఁ ద్వరపడి పొమ్మని సీతాహృదయము.

> "వ్యసనం తే ప్రియం మన్యే స్నేహో భ్రాతరి నాస్తి తే. ౭
> తేన తిష్ఠసి విస్రబ్ధస్తమపశ్యన్ మహాద్యుతిం,
> కిం హి సంశయమాపన్నే తస్మిన్నిహ మయా భవేత్. ౮
> కర్తవ్యమిహ తిష్ఠంత్యా యత్ప్రధానస్త్వమాగతః."

అని మూలము. పైనఁ దెల్పినభావమునే ప్రకారాంతరముగా సీత తెల్పుచున్నది. నీకు శ్రీరామునకుఁ గల్గువ్యసనమే ప్రియ ముగా నున్నదని యెంచెద. నెయ్యము నీ కన్నయందు లేదని నీవరుగమి తెల్పుచున్నది. శ్రీరాముని వ్యసనమనఁగా నిష్ఫల ప్రయత్నమని యర్థము. రాముని ప్రయత్నము నిష్ఫలమగుట నీకిష్టమని యెంచుదాననని సీతయాశయము. అందులకే నెమ్మ

దిగా నామహాద్యుతిని జూడఁబోవక యున్నావు. అనఁగా నీరాకఁ గోరి మహాద్యుతిచే రాముఁడు వెలయుచున్నాఁడు. నీవిందు నేమియుఁ దెలియక కూరుచున్నావు. శ్రీరాముని తేజము నీవరిగిననే మిక్కిలి ప్రకాశించును. ఊరక యేల యిందుఁ గూరుచున్నావు? పొమ్ము. అనియే సారము. "తస్మిన్ సంశయమాపన్నే ఇహ కిం హి మయా భవేత్." లక్షణచే నిట తస్మిన్=అనఁగా శ్రీరామునికార్యమని యర్థము. "గంగాయాం ఘోషః" అనునట్లు శ్రీరామునిప్రయత్నము నెఱవేఱునా? లేదా? యనుసంశయమున కవకాశము కలుగుచో నేనిందుండి చేయవలసినదేమి? ఇందనఁగా నీయవతారమనియు నర్థము. నా యవతారమునకు ఫలమేమని భావము. యత్ప్రధాన స్త్వమాగతః=లక్ష్మణా! ఎవరినిబట్టి నీవిచ్చటికి వచ్చితివి? భ్రాతృశుశ్రూష చేయఁగదా వచ్చితివి? అట్టి రామునికడకుఁ బోవక నన్నుఁగనిపెట్టుకొని యేల యున్నాఁడవయ్యా! అనఁగా నేను జానకి ననుకొంటివి కాఁబోలు. మీయన్నభార్య జానకి యన్నకడనే యున్నది. నన్నుఁ గావఁ బూనితివో. వలదు వలదు. పొమ్ము. పొమ్మని మాయాసీత హెచ్చరించుచున్నది.

ఈమాటలజాడలఁ బరిశీలింపుఁడు. భగవంతు నెడఁబాయని సీతను రావణుఁ డెత్తుకొనిపోవుటయు భగవంతుఁడగు శ్రీరాముఁడు సామాన్యమానవునివలె నేడ్చుటయు నను నివి వాస్తవములా? కావా? యని విమర్శింపుఁడు. ఇది యంతయు నటనమే యన్నపుడే సీతారాములు లక్ష్మీనారాయణులని తేలును. మనకు వారి పాదారవిందములయందు భక్తి కుదురును. లేనిచో నుత్తమదంపతు లనుభావమే పొడ కట్టును. ఈ యర్థము కొందఱకే హితముగఁ దోఁచునని నే

నెఱుంగుదును. దీని నంగీకరింపనివారికి మామూలుకథ యున్న దియే కదా. దానిం జదువుకొని వారానందింపవచ్చును. భక్తు లాయర్థమును బాటింపక వారు వలయుననియే యిట్టి కార్యములు చేసి తమ యవతారఫలములను లోకులకుం గల్గించి రనియు,వారిరువుర కెడఁబాటు సత్యదూరమనియు నమ్మి, యిట్టి సీతారామరూపనామములఁ బరఁగిన ప్రకృతిపురుషుల నుపా సింపవలయును. తరణోపాయ మదియే. ఈనటన మంతయు లోకులకు ధర్మోపదేశము చేయుట కని మనము నమ్మవల యును. లక్ష్మణుఁ డీ సీతాహృదయము నెఱుంగక పలికెడి పల్కుల నెఱింగి యవ్వానిమూలమున లోకులకు వాల్మీకి యేయేనీతులఁ దెలిపెనో పరిశీలింతము.

"అవధ్యస్సమరే రామో నైవం త్వం వక్తుమర్హసి. ౧౩

న త్వామస్మిన్వనే హాతుముత్సహే రాఘవం వినా,

అనివార్యం బలం తస్య బలైర్బలవతా మపి. ౧౪

త్రిభిర్లోకైస్సముద్యుక్తైస్సేశ్వరైరపి సామరైః,

హృదయం నిర్వృతం తే ఽస్తు సంతాపస్త్యజ్యతామయం. ౧౫

ఆగమిష్యతి తే భర్తా శీఘ్రం హత్వా మృగోత్తమం,

న చ తస్య స్వరో వ్యక్తం మాయయా కేనచిత్కృతః. ౧౬

గంధర్వనగరప్రఖ్యా మాయా సా తస్య రక్షసః."

అని మూలము. ఈ యిరువురవాగ్ధోరణులఁ బరికింపుఁడు. లక్ష్మ ణున కించుకంతయేని సీతాహృద్గతభావము తెలియదయ్యెను. సామాన్యస్త్రీలకుఁ జెప్పునట్లు హితము దెల్పఁబూనెను. ఇందు శ్రీరాముని జయింప నింద్రాదులకు నశక్యమను భావమే కలదు. ఊఱడిల్లుము. లేనిపోని సంతాపము నొందవలదని

నొక్కి చెప్పిన జాడయే తోఁచును. మనము విన్న స్వరము శ్రీరాముని కంఠధ్వని మాత్రము కాదు. ఎవఁడో యట్టులఱచెను. ఇదిమాయ. ఆకాశమున మేఘములు నగరాకారముగాఁ గనఁబడును. క్షణకాలమున కది మాఱి వేఱొక రూపమగపడును. ఇదియు నట్టిదే. ఇది మారీచుని మాయయే కాని వేఱుకాదు. అను నీభావము మహాత్ముఁడగు లక్ష్మణుఁడు వెల్లడించెను. బుద్ధిబలముచే నెఱుంగఁదగిన లక్షణముల నెఱింగెను. కాని సౌమిత్రి భగవదుద్దేశ మేమని యెఱుంగఁడయ్యెను. ఈయిరువుర మాటలయందు మహాకవి వాల్మీకి యుపయోగించిన పదములం బరికింపుఁడు. భావము తేటపడును.

"న్యాసభూతాసి వైదేహి న్యస్తా మయి మహాత్మనా. ౧౭
రామేణ త్వం వరారోహే న త్వాం త్యక్తుమిహోత్సహే,
కృతవైరాశ్చ వైదేహి వయమేతైర్నిశాచరైః, ౧౮
ఖరస్య నిధనాదేవ జనస్థానవధం ప్రతి,
రాక్షసా వివిధావాచో విసృజంతి మహావనే. ౧౯
హింసావిహారా వైదేహి న చింతయితుమర్హసి."

అని మూలము. "న్యాసభూతాసి = నిక్షేపరూపాసి" అని గోవిందరాజులు వ్రాసిరి.

న్యాస మనఁగా:—

"యాచితాన్వాహితన్యాస నిక్షేపాదిష్వయం విధిః." ౬౭

యాజ్ఞవల్క్యస్మృతి.

"వివాహాద్యుత్సవేషు వస్త్రాలంకారాది యాచిత్వా నీతం యాచితం. యదేకస్య హస్తే నిహితం ద్రవ్యం తేనాప్యనుపశ్చాదన్యహస్తే స్వామినే

దేహీతి నిహితం తదన్వాహితం. న్యాసో నామ గృహస్వామినే ఒదర్శయిత్వా తత్పరోక్షమేవ గృహజనహస్తే ప్రక్షేపో గృహస్వామినే సమర్పణీయమితి. సమక్షంతు సమర్పణం నిక్షేపః."

ఈస్మృతి ననుసరించి న్యాసమనఁగా నిక్షేపమని గోవిందరాజులు వ్రాసిన యర్థముకాదు. న్యాసమనఁగా నిక్షేపమని సామాన్యముగా నర్థము చెప్పుదురు.

"యో భుంక్తే బంధకం లోభా న్న స లాభో భవేత్పునః,
న్యాసవత్పరిపాల్యోసౌ వృద్ధిర్నశ్యతి హాపితే."

అను బృహస్పతి స్మృతివచనము ననుసరించి దాఁచిపెట్టిన ధనమని యర్థమేర్పడుచున్నది. దాని ననుసరించియే గోవిందరాజులు వ్రాసిరని మన మూహింపవలయును. దేవీ! నిన్నుఁగాపాడుమని నా చెంతనునిచి శ్రీరాముఁడు వనమునకుఁబోయెను. అట్టి నిన్ను వదలి పోవరాదు. రక్కసులు మనపై ద్వేషమూని యున్నవారు. వారెన్నివిధములనో మనకు హానిచేయఁబూని యున్నవారు. వారికి హింసయే విహారము. తల్లీ! చింతనుండి మరలుము. రాక్షసభయమును దెలుపుచు రాముని విషయమున నిర్విచారముగా నుండుమని తెలిపెను.

"లక్ష్మణేనైవ ముక్తా సా క్రుద్ధా సంరక్తలోచనా. ౨౦
అబ్రవీత్పరుషం వాక్యం లక్ష్మణం సత్యవాదినం,
అకార్యకరణారంభ నృశంస కులపాంసన. ౨౧
అహం తవ ప్రియం మన్యే రామస్య వ్యసనం మహత్,
రామస్య వ్యసనం దృష్ట్వా తేనైతాని ప్రభాషసే. ౨౨
నైతచ్చిత్రం సపత్నేషు పాపం లక్ష్మణ యద్భవేత్,
త్వద్విధేషు నృశంసేషు నిత్యం ప్రచ్ఛన్నచారిషు. ౨౩

సుదుష్టస్త్వం వనే రామ మేకమేకోనుగచ్ఛసి,
మమ హేతోః ప్రతిచ్ఛన్నః ప్రయుక్తో భరతేన వా. ౨౮
తన్న సిద్ధ్యతి సౌమిత్రే తవ వా భరతస్య వా;
కథమిందీవరశ్యామం పద్మపత్రనిభేక్షణం. ౨౯
ఉపసంశ్రిత్య భర్తారం కామయేయం పృథగ్జనం,
సమక్షం తవ సౌమిత్రే ప్రాణాంస్త్యక్షే న సంశయః. ౨౬
రామం వినా క్షణమపి న హి జీవామి భూతలే.”

అని మూలము. శ్రీరాముఁడు ఆశ్రమమునకు వచ్చుచున్నాఁడు. రావణుఁడు తనకొఱకుఁ గాచుకొని యున్నాఁడు. కబంధునకు శాపవిముక్తికాల మాసన్నమగుచున్నది. ఇంక నాలసింపరాదు. లక్ష్మణుఁడు తన భావమెఱుంగఁజాలక రక్షణ కార్యమునందే బద్ధాదరుఁడై కూరుచున్నవాఁడు. వినరాని మాటలు పలికినఁగాని వదలిపోవఁడు. గూఢార్థములగు సామ వచనములకు లోఁబడునట్లు కనఁబడలేదు. అని యూహించి యత్యంతాగ్రహము నొందినట్లు పలుకుచున్నది. “లక్ష్మణం సత్యవాదినం” అని మహాకవి ప్రయోగించెను. లక్ష్మణుఁడు చెప్పిన దంతయు సత్యమే. అది సీతయు నెఱుంగును. కాని యారీతిగాఁ దానుండినచో నీయవతారమునకు ఫలమేమి? కాన నిఁక సామవచనములకు సమయము కాదని యాగ్రహించెను. ఆమె కన్నులెఱ్ఱవారెను. “అకార్యకరణారంభ” యను చోట “అనార్యాకరణారంభ” అని పాఠాంతరము. ఇదియే గోవిందరాజులచే గ్రహింపఁబడినది. “నృశంస కులపాంసన” అని యున్నందున మరల “అనార్య”అనునది వ్యర్థమని మహేశ్వరతీర్థు లభిప్రాయపడి యుండవచ్చునని వారు గ్రహించిన

"అకార్యకరణారంభ" అనుపాఠమే తెల్పుచున్నది. లక్ష్మణా ! శ్రీరామునకుఁ గల్గిన గొప్పయాపద నీకుఁ బ్రియమని తలంచెదను. కనుకనే యాకష్టమును లెక్కింపక కదలిపోవక యిట్లు పలుకుచున్నావే. అని సీత పలికెను. త్వద్విధేషు నృశంసేషు = నీవంటిఘాతుకులయందు,అనఁగా లోకమంగళకార్యము నెఱుంగక శ్రీరామునవతారఫలము లోకులకుఁ గలుగకుండ నడ్డుపడువాఁడవని యర్థము.నిందాస్తుతిపరముగా నర్థము. లక్ష్మణా! అట్టివాఁడవు కనుకనే నీవొక్కఁడవే రాము ననుసరించి వచ్చితివి. రామసేవాపరాయణుఁడవని యామె భావము. నానిమిత్తము నీయంతన నీవో భరతుఁడు ప్రోత్సహించినకారణమునవో కపటవేషమున నందఱ వదలి వచ్చితివి. లక్ష్మణుని మనస్సు నూటాడించు మాటలే యివి. ఇఁక క్షణమైన నాశ్రమమున నుండరాదని యూహించి పలుకుచున్న సీతావాక్కులివి. అది నీకుఁగాని భరతునకుఁ గాని సిద్ధింపదు. అనఁగా నాసేవ నామాట విని నీవిపుడు రాముని చెంతకుం బోవకయున్న సిద్ధింపదు. నిరర్థకమగునని భావము. మాకార్యములకుఁ దోడ్పడిననే మాకు భక్తుఁడవగుదువు. లేనిచో నేమి లాభము ? అని సీతయాశయము. అప్పటికి నాతనిమనస్సు మార్పు నొందలేదు. ఇఁక నాలసింపరాదని సీత సౌమిత్రీ ! నీవు చూడఁగనే ప్రాణముల వదలుదు. సంయమము లేదు. రామునివదలి క్షణమైన జీవింపను జుమీ. రాముని వదలి సీత క్షణమైన నెట్లుండఁగలదు? వారిరువురకు నవినాభావసంబంధము కదా. రాముని జేపట్టిన నేను వేఱొకనిఁ గోరుదునా? అను సీతమాటల సారమేమి ? నీ సంరక్షణమును గోరను. శ్రీరాముని సంరక్షణమే నాకు వలయును. అనియే యని మన

మూహింపవలయును. అట్లు గ్రహింపకున్న మహాపతివ్రతయు విదుషీమణియు నగుసీత యింత నీచముగా మాటలాడినట్లు మన మెఱుంగవలసియుండును గదా. అది న్యాయమా? లక్ష్మణునిచిత్తవృత్తి యెఱుంగఁజాలనంత యవివేకురా లగునా? కావున నీ వాక్యములన్నియు నాతని నటనుండి సాగనంపుటకుఁ బన్నినవని మనము తెలిసికొనవలయును.

"ఇత్యుక్తః పరుషం వాక్యం సీతయా రోమహర్షణం. ౨౭
అబ్రవీల్లక్ష్మణస్సీతాం ప్రాంజలిర్విజితేంద్రియః,
ఉత్తరం నోత్సహే వక్తుం దైవతం భవతీ మమ. ౨౮
వాక్యమప్రతిరూపం తు న చిత్రం స్త్రీషు మైథిలి,
స్వభావస్త్వేష నారీణామేవం లోకేషు దృశ్యతే. ౨౯
విముక్తధర్మాశ్చపలాస్తీక్ష్ణా భేదకరాస్స్త్రియః,
న సహే హీదృశం వాక్యం వైదేహి జనకాత్మజే, ౩౦
శ్రోత్రయోరుభయోర్మేఽద్య తప్తనారాచసన్నిభమ్."

అని మూలము. సీతాభావ మెఱుంగక లక్ష్మణుఁడు స్త్రీజాతినే దూషించుచున్నాఁడు. కాని సీతయందు దేవతాభావమును వదలక దూషింపక మాటలాడుచున్నాఁడు. పరుషమ్మను దానిని వాక్యమునకు విశేషణముగా నన్వయింపరాదు. పరుషముగా నని యర్థము చెప్పవలయును. దీనిచే లాభ మేమనఁగా: నా మెవలయుననియే మాటలాడినదనియు, మనస్సున నేమియుఁ దొందఱ లా మెకు లేవనియు నిది యొఱిఁగించును. లక్ష్మణునకు సీతపై నాగ్రహము కలుగలేదని యెట్లు పలుకవచ్చు నన రాదు. "విజితేంద్రియః"=అను పదముం గాంచుఁడు. వశీకృత మనస్కుఁడు. కనుకనే,ప్రాంజలిః=దోసిలొగ్గినవాఁడై, ఈ రెండు

పదములు నాతనిసౌజన్యమును దెలుపును. క్రోధయుక్తునకు వినయముండునా? ఇపుడు లక్ష్మణుని సీతావాక్యము ప్రయాణమునకుఁ ద్వరపెట్టుచున్నది. క్షణమైన నిలువరాదు కదా. ఆసమయమున మహాకవి వాల్మీకి లోకులకు లక్ష్మణుని మూలమునఁ గొన్నిధర్మములు తెల్పుచున్నాఁడు. భవతీ=తల్లీ! అని సౌమిత్రి సంబోధించెను. ఏల? బాగోగులు విమర్శింపక చేయఁదగినది కదా తల్లిమాట. కావున నిఁక నేఁ బోయెదను. అనుభావము నీపదము సూచించును. తల్లీ! నీమాటకు బదులు చెప్పఁదలంపను. నీవు నాకు దైవతమవు కదా? "మాతృదేవో భవ" అన్న శ్రుత్యర్థమునే యిది బోధించును. దైవతమనఁగాఁ బూజ్యమని కదా యర్థము. నాకు నీవు జానకీ పూజ్యురాలవు. కాన నీకు నే బదులు పలుకను. దైవతము కర్మానుసారముగా ఫలముల ననుగ్రహించును. వరముల నిచ్చునని భావము. నీ మాటలే నాకు వరములు. అనఁగా నాకు శ్రేయస్కరములని సారము. 'వాక్యమప్రతిరూపం తు న చిత్రం స్త్రీషు మైథిలి' సామాన్యార్థము స్పష్టముకదా. ఉచిత మెంతమాత్రము కాని మాటచెప్పుట స్త్రీజాతియం దొకచిత్రము కాదని భావము. విశేషార్థ మేమి? "అప్రతిరూపం ('ఏతద్విధ' మ్మని యధ్యాహార్యము.) వాక్యంతు"=సాటిలేని యిట్టివాక్యమో, స్త్రీషు=సామాన్యస్త్రీలయందు లేదు. ఇది చిత్రమ్ = ఆశ్చర్యము. సామాన్య స్త్రీ లిట్లు పలుకఁజాలరు. నీవిట్లు పలుకుటయే విచిత్రము. ఏల? ఉపమానము లేనిమాటయే యిది. మహారణ్యమునడుమ మహాభూతము లుండుతావున నుండియుఁ బ్రతిక్షణము భయము గలుగునని యెఱింగియు భర్తృపరాయణత్వమున నిట్లు పొమ్మనుచున్నావే. ఇదియే నీగొప్పఁదనముఁ దెల్పెడు.

అని పలికి సామాన్యస్త్రీలవిషయము మరలఁ దెలుపు చున్నాఁడు. ఇట్టు లనుచితములాడుట స్త్రీస్వభావము. ఇది లోకమునఁ గనఁబడునాచారమే. ఇందులకుఁ గారణమును గూడఁ దెలుపుచున్నాఁడు. విముక్తధర్మాః=ధర్మమును వదలిన వారు, చపలాః = స్థిరబుద్ధి లేనివారు, క్రూరహృదయలు. భేదకరాః = పరస్పరస్నేహకార్యవిచ్ఛేదమును జేయువారు, స్త్రియః = స్త్రీలు. ఈలాటివారు స్త్రీలు. అని లక్ష్మణుఁడు తెలిపెను. అనఁగా వాల్మీకిమహర్షి స్త్రీలమనోధర్మములను దెలిపెను. ఇట్లు గాకయున్న సీతను నీవు నాకు దేవతవని పలికిన లక్ష్మణుఁడు మరల నామాటను మఱచి దూషించునా? రామాయణము మూలమున ధర్మములను దెలుపుటయు మునిభావమని మన మెఱుంగందగు. "వైదేహి జనకాత్మజే! ఈదృశం హి వాక్యం న సహే." ఇట్టిమాటను నే నోర్వఁజాలను. ఇది పైని వ్రాసినభావమునకు విరుద్ధము కాదా యందురేమో కాదు. పైనఁ జెప్పొనినట్టి లక్షణములు గల స్త్రీలవాక్యమునకు నే నోర్వఁజాలను. రెండుచెవుల కిది కాల్చినబాణమువంటిది. అనఁగాఁ గఠినముగా, అద్య = ఇపుడు తోఁచుచున్నది. అద్య అనునదియే యీ విశేషార్థమున కవకాశ మిచ్చును. ఇపుడనఁగా నర్థమేమి? తల్లీ! నీమాట యిపుడు తప్తనారాచము వలెఁ దోఁచెడు. పిదప నమృతముగా నుండఁగలదు. అనియే దీనిసారము. "మైథిలి! జనకాత్మజే!" అను రెండువిశేష్యములు శ్లోకము కుదురక కవి ప్రయోగింపలేదు. మిథిలేశజనకశబ్దములు రెండును మహాజ్ఞాని యనుటను దెలుపును. తత్పుత్త్రివి కదా నీవు. అట్టి నీమాటలు వినఁజాలనన్నచో ఏమి బాగుండును? సజ్జనోక్తి తొలుత విషతుల్యముగాఁ దోఁచి పిదప

నమృతతుల్య మగునని కదా ప్రాచీనులయాశయము. ఆరీతి నను సరించియే సౌమిత్రి పలుకుచున్నాఁడు. ఇపుడు నీమాటలు హితముగా లేవు. అని. ఇందుఁ జేర్కొనఁబడిన స్త్రీలక్షణ ములు మనుస్మృతియందు

"పౌంశ్చల్యాచ్చలచిత్తాచ్చ నిస్నేహాచ్చ స్వభావతః,
రక్షితా యత్నతోఽపీహ భర్తృష్వేతా వికుర్వతే. ౧౫
ఏవం స్వభావం జ్ఞాత్వాసాం ప్రజాపతినిసర్గజం,
పరమం యత్నమాతిష్ఠేత్పురుషో రక్షణం ప్రతి. ౧౬
శయ్యాసనమలంకారం కామం క్రోధమనార్జవం,
ద్రోహభావం కుచర్యాం చ స్త్రీభ్యో మనురకల్పయత్." ౧౭

అధ్యాయము-౯.

అని చెప్పఁబడినది. ఇవి సామాన్యస్త్రీస్వభావములు. ఉత్తమ స్త్రీలలక్షణము లివి కావు కదా. స్మృతిసారమే రామాయణ మని మన మెఱుంగవలయును.

లక్ష్మణుఁ డీరీతిగా సీతాదేవి తన్నుఁ బురికొలుపఁగాఁ బోవనెంచుచుఁ గర్తవ్యమును నిర్వహించుచున్నాఁడు.

"ఉపశృణ్వంతు మే సర్వే సాక్షిభూతా వనేచరాః. ౩౧
న్యాయవాదీ యథాన్యాయముక్తోఽహం పరుషం త్వయా,
ధిక్త్వామద్య ప్రణశ్య త్వం యన్మామేవం విశంకసే. ౩౨
స్త్రీత్వం దుష్టం స్వభావేన గురువాక్యే వ్యవస్థితం,
గమిష్యే యత్ర కాకుత్స్థస్స్వస్తి తేఽస్తు వరాననే. ౩౩
రక్షంతు త్వాం విశాలాక్షి సమగ్రా వనదేవతాః,
నిమిత్తాని చ ఘోరాణి యాని ప్రాదుర్భవంతి మే. ౩౪

అపి త్వాం సహ రామేణ పశ్యేయం పునరాగతః,
(న వేత్యేతన్న జానామి వైదేహీ జనకాత్మజే.)"

అని మూలము. "లోకాపవాదాద్భయమ్" అనుసూక్తి ననుసరించి తనయం దేలోపములు లేవని యెల్లరకుఁ దెలియఁ జేయుచున్నాఁడు. వనదేవతలు నాకు సాక్షిభూతులై వినుదురు గాక. న్యాయవిరుద్ధముగాఁ గఠినముగా నీవెట్లు న్యాయవాది నగు నన్నుఁగూర్చి పలికితివో దాని నని సామాన్యార్థము. వన దేవత లనఁగా వనమున సంచరించుదేవతలని కాదు. వృక్షాధి దేవతలని భావము. "వనేచరాణాం వనితాసఖానాం" అన్న కాళిదాసోక్తి ననుసరించి భార్యలంగూడి వనముల విహరించు దేవతలని యర్థ మేల కాదని యడుగుదు రేమో. వా రదృశ్య రూపులు గారు. కనఁబడుచుండినచో వారి నేల సౌమిత్రి ప్రార్థించి సీతను గాపాడుచుండుఁడని కోరఁడు ?

"యే వృక్షేషు సస్పింజరా నీలగ్రీవా విలోహితాః."

అని శ్రుతి తెలుపుచున్నది. వృక్షములయందే యుండువా రనఁగా వృక్షాధిదేవతలనియే మనము గ్రహించు టుత్తమము. వృక్షములను ఛేదింపరాదనుటకుఁ గలకారణ మిదియే.

"ఇంధనార్థమశుష్కాణాం వృక్షాణామవపాతనమ్,
ఫలదానాం తు వృక్షాణాం ఛేదనే జప్యమృక్ఛతం."

అని మనుస్మృతియందు నెండనిచెట్లను వంటకొఱకు ఛేదించుట యుపపాతకములలో నొకటిగాఁ జెప్పఁబడినది. ఎండినవాని నా దేవత వదలిపెట్టును. జీవుఁడు శరీరమును వదలునట్లు. అపుడే యది యెండిపోవును. వాస్తుశాస్త్రమునందు గృహోపకరణము లకు నడవికిం బోయి వృక్షమూలమున శయనించి ప్రార్థించి

పిదప ఛేదింపవలయునని కలదు. ప్రార్థన మేల? అందుఁ గల దేవత నీవృక్షమును వదలి వెళ్లుమా యనియే దానిభావము. అందును వల్మీకాశ్రయములు లోనగువానిని ఛేదింపరాదని వాస్తుశాస్త్రము తెలుపుచున్నది. పూజకుఁ బూవులుకోయు నపుడు లతల వంచరాదనుట యేటికి? అందుఁగలదేవతల కే బాధ కలుగునో వారు కోపగింతురోయది శ్రేయస్సుగాదనియే పెద్దలభావము. ఎవ్వ రేమన్నను మీరు సాక్షులుగా నుండుఁ డని సౌమిత్రి వనదేవతలను బ్రార్థించెననియే దీని తాత్ప ర్యము. మానవులుచేయు పాపకార్యములను బుణ్యములను దేవత లదృశ్యమూర్తులఁ బరిశీలింతురు. కావున లోకమును వంచించితిమని సంతోషపడక భయంపడవలయును. ఎందఱో మనముచేయుపనులకు సాక్షులున్నారని గ్రహింపవలయును. అనునదియే యిందలిసారము.

"త్వాం ప్రతి ధిక్. త్వమద్య ప్రణశ్య. యస్మాన్మామేవం విశంకసే" అని యన్వయము. నిన్నుఁగూర్చి నింద యగుఁగాక. ధిక్ నిందార్థకము. నీవు ఇపుడే నశించుము. ఏకారణమున నన్నిట్లనుమానించితివో. అను నీ సామాన్యార్థమునుబట్టి లక్ష్మణుఁడు సీత ననరానిమాట యాడెనని తోఁపకమానదు. నీవు నశింతువుగాక. అనఁగా నర్థమేమి? ఇంతకంటె దూషింపఁ దగుమాట హెచ్చుగా నేమి కలదు? భగవత్పాదసేవ యింత కాలము చేసిన సౌమిత్రి యిట్లే యనునేని సేవాఫలము దుష్ఫ లమే యనవచ్చును. సౌమిత్రివంటి భక్తునినోట త్రికాలవేత్త యగు వాల్మీకిమహర్షి పలికించునా? ఏదో ఇందు విశేషార్థము కలదు. త్వాం=నిన్నుగురించి, ధిక్=నింద. అనఁగా లోకమున నిందఁ కలుగుఁగాక. అని భావిజనాపవాదము సూచింపఁబడియె

మైన మోము కలదానా! అనుటంజేసి సత్యవాక్యమునఁ బరిశుద్ధమగు మోముకల యోసీతా! అనఁగా నీపలుకులు సత్యములే. నీకు మేలు గలుగుఁగాక. అవతారఫలసిద్ధియే మేలు గాక మఱే మున్నది? తల్లీ! నీమనోరథము ఫలించుఁగాక యని భావము గ్రహింపవలయు. "యత్ర కాకుత్థ్సః తత్ర గమిష్యే"=శ్రీరాముఁ డున్న తావునకుఁ బోవుదు. నేను బోయినఁగాని నీకు మేలుకలుగదు. అని తాత్పర్యము. విశాలాక్షి! లక్షణచే దూరదృష్టిగలదానా యని యర్థ మేర్పడును. నిన్ను సంపూర్ణ లగువనదేవతలు కాపాడుదురు గాక. అనఁగా వననివాసము వనదేవతలసహాయము నీకుఁ గలుగుఁగాక. మా సహాయ మిఁకఁ గొంతకాలము కలుగదనునర్థ మిట సూచితము. రావణోద్యాననివాసము కలుగుననుభావ మిద్దానిమూలమున సూచింపఁబడినది. కనుకనే నిన్నందును గాపాడువారు తనదేవతలే. రాక్షసస్త్రీలు కారు. రక్షణమనఁగా నాపదలు కలుగకుండఁ గాపాడుట యనియు. భరించుటనఁగా ధనాదిరూపసాహాయ్యము చేయుట యనియు నర్థములని ప్రాచీనులయాశయము. ఈయర్థ మెట్లు సంగత మగునందురా? "నిమిత్తాని చ ఘోరాణి యాని ప్రాదుర్భవంతి మే." దుర్నిమిత్తము లనేకములు పొడసూపుచున్నవి. "అపి త్వాం సహ రామేణ పశ్యేయం పునరాగతః"=అని సౌమిత్రి యనుచున్నాఁడు. శ్రీరామునితోఁ గూడియుండు నిన్నిందు మరలివచ్చిన నేమి చూతునా? ఈ దుశ్శకునముల నాలోచించిన నీపర్ణశాలయం దిఁక మీదంపతుల నొక్కచోనుండఁగాఁ జూతునని తోఁపదనికదా భావము. కనుక వననివాసమే నీకని యహాతనిమాటలు సూచించుననున దేల యసంగత మగును? సీతాదేవీ! నే నరుగుదును. నీకిఁక

నని యెఱుంగందగు. అద్య త్వం ప్రణశ్య=ఇపుడు నీవు నాశ
గనఁబడకుము. నాశమనుదాని కదృశ్యార్థము కలదు. అన
దానిచే రావణాపహరణము సూచింపఁబడినది. న న్నిట్లు
శంకించుచున్నావు. భగవత్కార్యమునకు విఘ్నకర్త నగుద
నని న న్ననుమానించుచున్నావే. అనఁగా నట్టివాఁడను గాను
ఇదిగో వెడలిపోవుచున్నాఁడను. అనుభావ మిందుఁ గలదు
తెలియవలయు. ఇది సౌమిత్రి యెఱింగి యనెనా? యందురేని
దైవికముగా నిట్టియర్థము గలపదములే యాతనినోటినుండి
వెలువడియెను.

"స్వభావేన స్త్రీత్వం దుష్టం. గురువాక్యే వ్యవస్థితం
మామేవం విశంకసే" అని లోపలివాక్యముతో నన్వయింప
వలయు. పైనవ్రాసినదాని కిది విరుద్ధము కాదాయందురేని
కాదు. స్త్రీత్వము నైజముగా దుష్టమైనది. ప్రకృతి స్త్రీవ్యక్తియే
యగునా? భగవంతుఁడు పురుషుఁడే యగునా? తల్లీ! సామాన్య
లక్షణములు నీయందు సమన్వయము కాఁజాలవనియే కదా
సౌమిత్రియాశయముగా మహాకవి తెలిపెను. ప్రకృతి భగవ
దిచ్ఛ. కాన స్త్రీయే కాదు. పురుషుఁడుకూడ నగును. కార్యము
ననుసరించి యేరూపమునైన ధరించును. లోకధర్మము ననుస
రించి స్త్రీస్వభావము దుష్టమే. విశేషశాస్త్రమే లేదా ? కనుక
నిది సామాన్యస్త్రీజాతినిందయే కాని సీతాదూషణము కాదని
యెఱుంగవలయును. ఎందులకనఁగా పైవాక్యమునుజూడుఁడు.
స్వస్తి తేఽస్తు వరాననే = నీ విపుడే నశింపుము. అమ్మా నీకు
మేలు గలుగుఁగాక. అని లక్ష్మణుఁ డనునేని ఉన్మత్తుఁడే యతఁ
డగును. అతఁ డంతటి యవివేకుఁడా ? వరాననే యనుపద
ముం బరికింపుఁడు. 'సత్యపూతం వదేద్వాక్య' మ్మనునట్లు శ్రేష్ఠ

నని యెఱుంగందగు. అద్య త్వం ప్రణశ్య=ఇపుడు నీవు నాకుఁ గనఁబడకుము. నాశమనుదాని కదృశ్యార్థము కలదు. అను దానిచే రావణాపహారణము సూచింపఁబడినది. న న్నిట్లు శంకించుచున్నావు. భగవత్కార్యమునకు విఘ్నకర్త నగుదు నని న న్ననుమానించుచున్నావే. అనఁగా నట్టివాఁడను గాను. ఇదిగో వెడలిపోవుచున్నాఁడను. అనుభావ మిందుఁ గలదని తెలియవలయు. ఇది సౌమిత్రి యెఱింగి యనెనా? యందు రేని దైవికముగా నిట్టియర్థము గలపదములే యాతనినోటినుండి వెలువడియెను.

"స్వభావేన స్త్రీత్వం దుష్టం. గురువాక్యే వ్యవస్థితం మామేవం విశంకసే" అని లోపలివాక్యముతో నన్వయింప వలయు. పైనవ్రాసినదాని కిది విరుద్ధము కాదా యందు రేని కాదు. స్త్రీత్వము నైజముగా దుష్టమైనది. ప్రకృతి స్త్రీవ్యక్తియే యగునా? భగవంతుఁడు పురుషుఁడే యగునా? తల్లీ! సామాన్య లక్షణములు నీయందు సమన్వయము కాఁజాలవనియే కదా సౌమిత్రియాశయముగా మహాకవి తెలిపెను. ప్రకృతి భగవ దిచ్ఛ. కాన స్త్రీయే కాదు. పురుషుఁడుకూడ నగును. కార్యము ననుసరించి యేరూపమునైన ధరించును. లోకధర్మము ననుస రించి స్త్రీస్వభావము దుష్టమే. విశేషశాస్త్రమే లేదా ? కనుక నిది సామాన్యస్త్రీజాతినిందయే కాని సీతాదూషణము కాదని యెఱుంగవలయును. ఎందులకనఁగా పైవాక్యమునుజూడుఁడు. స్వస్తి తేఽస్తు వరాననే = నీ విపుడే నశింపుము. అమ్మా నీకు మేలు గలుగుఁగాక. అని లక్ష్మణుఁ డనునేని ఉన్మత్తుఁడే యతఁ డగును. అతఁ డంతటి యవివేకుఁడా ? వరాననే యనుపద ముం బరికింపుఁడు. 'సత్యపూతం వదేద్వాక్య' మ్మనునట్లు శ్రేష్ఠ

మైన మోము కలదానా! అనుటంజేసి సత్యవాక్యమునఁ బరిశుద్ధమగు మోముకల యోసీతా! అనఁగా నీపలుకులు సత్యములే. నీకు మేలు గలుగుఁగాక. అవతారఫలసిద్ధియే మేలు గాక మఱే మున్నది? తల్లీ! నీమనోరథము ఫలించుఁగాక యని భావము గ్రహింపవలయు. "యత్ర కాకుత్స్థః తత్ర గమిష్యే"=శ్రీరాముఁ డున్న తావునకుఁ బోవుదు. నేను బోయినఁగాని నీకు మేలుకలుగదు. అని తాత్పర్యము. విశాలాక్షీ! లక్షణచే దూరదృష్టిగలదానా యని యర్థ మేర్పడును. నిన్ను సంపూర్ణ లగువనదేవతలు కాపాడుదురు గాక. అనఁగా వననివాసము వనదేవతలసహాయము నీకుఁ గలుగుఁగాక. మాసహాయ మిఁకఁ గొంతకాలము కలుగదనునర్థ మిట సూచితము. రావణోద్యానవివాసము కలుగుననుభావ మిద్దానిమూలమున సూచింపఁబడినది. కనుకనే నిన్నందును గాపాడువారు తనదేవతలే. రాక్షసస్త్రీలు కారు. రక్షణమనఁగా నాపదలు కలుగకుండఁ గాపాడుట యనియు. భరించుటనఁగా ధనాదిరూపసాహాయ్యము చేయుట యనియు నర్థములని ప్రాచీనులయాశయము. ఈయర్థ మెట్లు సంగత మగునందురా? "నిమిత్తాని చ ఘోరాణి యాని ప్రాదుర్భవంతి మే." దుర్నిమిత్తము లనేకములు పొడసూపుచున్నవి. "అపి త్వాం సహ రామేణ పశ్యేయం పునరాగతః"=అని సౌమిత్రి యనుచున్నాఁడు. శ్రీరామునితోఁ గూడియుండు నిన్నిందు మరలివచ్చిన నేమి చూతునా? ఈ దుశ్శకునముల నాలోచించిన నీపర్ణశాలయం దిఁక మీదంపతుల నొక్కచోనుండఁగాఁ జూతునని తోఁపదనికదా భావము. కనుక వననివాసమే నీకని యీతనిమాటలు సూచించుననున దేల యసంగత మగును? సీతాదేవీ! నే నరుగుదును. నీకిఁక

నిందుండు నదృష్టము లేదు. వననివాసము వనదేవతలమూల మునఁ గష్టనివృత్తియుఁ గలుగఁగలదని సౌమిత్రి దైవికముగాఁ బలికెననియే యిందుఁ గలసారము. ఈభాగమునుండి యొక్క విశేషమును గ్రహింపవలయు. తాను లేకున్న నిఁక దిక్కెవ్వరును లేరనుభావమును వదలి దేవతలు సర్వస్థలముల నిండియుండి కర్మానుసారముగా ఫలముల నొసంగుచుఁ గాపాడుదురనువిషయమే మన మెఱుంగఁదగినది. దీనిచే మానవసామాన్యాహంకారము తొలఁగును.

"గోదావరీం ప్రవేక్ష్యామి వినా రామేణ లక్ష్మణ,
ఆబంధిష్యేఽథవా త్యక్షే విషమే దేహమాత్మనః. ౩౭
పిబామ్యహం విషం తీక్ష్ణం ప్రవేక్ష్యామి హుతాశనం,
న త్వహం రాఘవాదన్యం పదాపి పురుషం స్పృశే. ౩౮
ఇతి లక్ష్మణమాక్రుశ్య సీతా దుఃఖసమన్వితా,
పాణిభ్యాం రుదతీ దుఃఖాదుదరం ప్రజఘాన హ." ౩౯

అని మూలము. సీతావాక్యములమూలమున వాల్మీకి యాకాలపుటాచారములఁ దెలుపుచున్నాఁడు. ఇవి దురాచారములు కావా యందురేమో. కావు. ఎట్లనఁగా: జలములు, ఉరిత్రాడు, శిలాదిపతనము, విషము, అగ్నిప్రవేశము అను వానిమూలమున నిండుప్రాణముల వదలుట దురాచారమని సామాన్యదృష్టిని జూడఁ దోఁచును. అది నైజమే. ఇవేల యట్టి ధర్మకాలమునఁ దొలఁగింపఁబడక యుండెను? అను ప్రశ్నము మంచిదే. ప్రాయికముగాఁ బతివ్రతలే యిట్టికారణములచే శరీరమును వదలుదురు. భర్తృమరణానంతరము జీవింపరా దనున్యాయమే వారు ప్రధానముగాఁ దలంచిరని

తోఁచెడిని. బలవన్మరణము పాపము కాదా యన్నఁ గాదు. కులట కది పాపమే యగును. భర్తృపాదములఁ దలంచు కొనుచు శరీరముల వదలినసాధ్వి యుత్తమలోకములందుఁ బతింగూడి విహరించునని స్మృతులే తెలుపుచున్నవి. సహగమనమున కవకాశము లేనిస్థితియందే యివి మృతిహేతువు లగును. కాన నామెభావన మంచిదికాన దానిబలమునఁ బాపలోకప్రాప్తి కలుగనేరదని మన మెఱుంగవలయు. అట్టి సద్భావమే లేనివారల కవ్వానిమూలమున మృతి పాపహేతువే యగుననుటయు సిద్ధాంతమే.

"యం యం వాపి స్మరన్ భావం త్యజత్యంతే కళేబరం,
తం త మేవైతి కౌంతేయ సదా తద్భావభావితః."

అను నీగీతాశాస్త్రోక్తి దీనికాధారము కావచ్చును గదా. సీత యిట్టులు పలికి రోదనము చేయుచు రెండు చేతులఁ గడుపు మోఁదుకొనియెను. దీనిచేత సీత సామాన్యస్త్రీలవలె నిట్టి కార్యము చేసెఁగదా యని యూహింపరాదు. ఇందలివిశేష మేమనఁగా: స్వాధిష్ఠానచక్రమును బాధించెనని యర్థము. స్వాధిష్ఠానచక్రము అగ్నితత్త్వాత్మకము. దాని నుద్దీపింపఁ జేయుదునని తెలియఁజేసెనని భావము. ఇఁకనిం దించుకంత యాలసించిన దహింతునని యామెయాశయము. ఈవిషయ మీక్రింద వ్రాసిన శ్రీశంకరాచార్యశ్లోకమును గాంచి తెలియఁ దగినది.

"తవ స్వాధిష్ఠానే హుతవహమధిష్ఠాయ నిరతం
తమీడే సంవర్తం జనని మహతీం తాం చ సమయాం,

యదా లోకే లోకాన్ దహసి మహసి క్రోధకలితే
దయార్ద్రా యా దృష్టిశ్శిశిరముపచారం రచయతి." ౩౯

అని సౌందర్యలహరి.

"స్వాధిష్ఠాన మగ్నితత్త్వోత్పత్తిస్థానం. తత్రోత్పన్నమగ్నిం సంవర్తాగ్నితయా ఆరోప్య తత్రైవ మహాసంవర్తాగ్నిజ్వాలాం శక్తిరూపతయా ఆరోప్య తత్రస్థితా శక్తిస్సంభావ్యా. తతస్తయోరాలోకేన జగంతి దగ్ధాని తాని పునః ప్రసన్నాయా భగవత్యా ఏవ కృపారసపరిపూరితా దృష్టి ర్మణిపూరకచక్రే ప్రతిపాదిత శిశిరోపచారం రచయతీతి." వ్యాఖ్య. స్వాధిష్ఠానప్రదర్శనము శీఘ్రగమనము సాగింపుమనుటకే యని మన మెఱుంగవలయును.

"తామార్తరూపాం విమనా రుదంతీం
సౌమిత్రిరాలోక్య విశాలనేత్రాం,
ఆశ్వాసయామాస న చైవ భర్తు
స్తం భ్రాతరం కించి దువాచ సీతా." ౩౯

అని మూలము. "సౌమిత్రిర్విమనాస్తా మాశ్వాసయామాస. తం సీతా కించినోవాచ." అని యన్వయక్రమసంగ్రహము. ఆకుటిలతాడనము చూడఁగనే సౌమిత్రి మనస్సు చెదరఁగా నూఱడించెను. అమ్మా! నీయానతి మెయి నొనరించెద. ఆగ్రహింపకుమా?అని ఆలక్ష్మణునితో నింకేమియు నామె పలుకదయ్యెను. అనఁగా భావమేమి? తనక్రోధము నెఱింగెనని యిఁక సత్వరమ యాతఁడు పోవుననియే కదా యామె యూరకుండుటకుం గారణము. అట్లే గాకయున్న నాలసింపకపొమ్మని మరలఁ బలుకకుండునా? మఱది వెళ్లెను. కాఁగలకార్య మగును. అని

యామె యెటేంగెనని యీవాక్యమే తెలుపుచున్నది. ఈ భావమును వెల్లడించు నీమూలమును బరికింపుఁడు.

"తతస్తు సీతా మభివాద్య లక్ష్మణః
కృతాంజలిః కించిదభిప్రణమ్య చ,
అన్వీక్షమాణో బహుశశ్చ మైథిలీం
జగామ రామస్య సమీపమాత్మవాన్." ౪౦

'కించిదభిప్రణమ్య'=సుంతవంగి,'అభివాద్య'=నమస్కరించి. అనఁగా నిఁకనాలసించిన సీతాకోపాగ్ని దగ్ధుఁడ నగుదుననియే చక్కఁగా నమస్కరించునంత యవకాశము లేక. ఈయర్థ మెద్ది దృఢపఱచు ననఁగా 'ఆత్మవాన్' అనునది. తత్త్వమెటేంగిన యా సౌమిత్రి యాశ్రమముదాఁటి పలుమాఱు లాసీతనుజూచుచు శ్రీరామునిచెంత కరిగెను. అదియే కదా సీతారాములు తమ యవతారఫలము గల్గించుకాలము. సీత యూఱడిల్లెను. మన మీయర్థమును గ్రహించినఁ గలుగులాభ మేమి? అందు రేని. సీతారాములు ప్రకృతిపురుషు లనుసద్భావము కుదురుటచే వారి నుపాసింప సంసారసాగరము తరింతుమనువిశ్వాస ముదయించును. దాన మనస్సు మహానందము నొందును. దానిచే నిరంతరతత్త్వస్మృతి యుదయించును. అది సమదర్శిత్వము గలుగఁ గారణ మగును. అదియేకదా లభింపఁదగినది. అయ్యది భగవదనుగ్రహపాత్రునిగాఁ జేయును. దాన ముక్తి దొరకును. ఇంతకంటెఁ గావలసినదేమున్నది? భగవత్సేవకుఁ బ్రధానపరికర మభేదబుద్ధి. అది లభింపనిచో నెన్నితపస్సులు చేసినను ఫలింపవు. సర్వదేవతాసమత్వ మలవడకున్న మరల మరల మానవలోకమునఁ బుట్టుటయే కలుగుఫలము. కావున సీతా

రాములు మహాప్రకృతిపురుషులని భావించి వారి నారాధింప వలయును. వారలకిరువురకు నవినాభావసంబంధ మనుమాట మఱువరాదు. అట్టిసద్భావమున వారిని నిరంతరము స్మరించిన సంసారసాగరము మనల బాధింపఁజాలక గోష్పదతుల్య మగును. ఈవిషయమున నధ్యాత్మరామాయణమున నింత కంటె విశేష మేదియు లేదు.

రావణుఁడు పరివ్రాజికవేషమున సీతంజూడ నరుదెంచుట.

* శ్రీరామునిసోదరుఁ డిచ్ఛలేకపోయినను విధిలేక యాశ్రమమునుండి ప్రయాణమై పోవసాగెను. కాని గమనము నిరుత్సాహమున సాగకయుండిన నెట్లో పర్ణశాల దాఁటి పోయెను. అవకాశమున కెదురుచూచుచున్న రావణుఁడు సౌమిత్రి పయనము సాగించుటం జేసి యిదియ యదనని యెంచి కల్పితసన్న్యాసివేషమున సీతయున్నయెడ కరిగెను. ఆ దురాత్ముఁడు కావిరంగు గలవస్త్రముం గట్టుకొని జడలముడి యొప్పఁగా ఛత్రముఁ బట్టుకొని పాదుకలు దొడిగి వామాంసమునఁ ద్రిదండమునకుఁ గమండలువు దగిలించి యునుచుకొని యిట్టివేషమున సీతయొద్దకుఁ బోయెను. సూర్యచంద్రప్రకాశము లేనితఱి భయదాంధకారము సంధ్యాకాలము నావరించినచందమున మహాబలశాలి రావణుఁ డతఁడు సోదరులు లేని తఱి జానకిం జేరం బోయెను. దారుణాంగారకగ్రహము చంద్రు నెడఁబాసియున్న రోహిణిని జూచునట్లు భయంకరుఁ

* ఇది నలువదాఱవసర్గమునఁ గలదు.

డతఁడు శ్రీరాము నెడఁబాసియున్న యశస్విని నా రామ పత్నిని గాంచెను. భయముఁగల్గించు తేజఃకృత్యములు గలవాఁడగుట నాతనిం గని జనస్థానగతవృక్షములెల్ల వడవడ వడంకెను. వాయువు సాజముగా వీవఁజాలకుండెను. శీఘ్రగతిగల గోదావరియు రక్తాక్షుఁడై వాఁడు చూడఁగా భీతిగొని చలముమాని మందగతిం గాంచెను. దుర్జనుండయ్యు సుజన వేషుఁడై పతికొఱకు విచారంపడు నాజానకికడకుఁ జిత్రయను తారచెంతకు శనిగ్రహము పోవురీతిఁ బోయెను. పచ్చిక కప్పుకొనఁగా నుండుబావివలె లోపలఁ బాపచిత్తుఁడు బాహ్యమున సాధువేషముగలవాఁడు నగురావణుఁడు మహాకీర్తిమతియగు శ్రీరామపత్నిం గని నిలువఁబడెను. సర్వాలంకార భూషితాంగియై పతియార్తస్వరము విన్నదిమొదలు మన స్థైర్యము లేక కన్నీటిధారలు ప్రవహించుచుండ నాశ్రమమునఁ గూరుచుండియున్న జానకీదేవిచెంత కా దుష్టాత్ముఁడు పోయెను. మదనశరార్తుఁడై వేదమును బఠించుచు నొంటిగా నున్న యాలోకజననిం గని యడఁకువ యుట్టిపడఁగా నిట్లు పొగడసాగెను.

సువర్ణకాంతిగల్గి పీతాంబరధారిణివగు నో కాంతామణీ! ముఖనేత్రహస్తములు కమలములవలె నుండుటంజేసి కమల మాలికనుధరించిన పద్మలతవలె నున్నదానవు. ఎవ్వతవు? శుభాస్యా! భూదేవివా? కీర్తివా? శ్రీదేవివా? స్వతంత్రురాలవగు రతీదేవివా ? కాంతికధిష్ఠానదేవత వగులక్ష్మివా ? అచ్చరవా? భూతి కధిష్ఠానదేవతవా? సుదతీ! నీయూరుభాగములు హస్తిహస్తసంకాశములై యుండెడు. నీపయోధరములు వర్ణనా

తీతము లై యున్నవి. సొంపుగులుకునట్టి స్మితమలరారఁ గనుదో యిమురువు చూపనుండునో మగువా! తరంగిణి తనజలపూర మున గట్టును హరించురీతి నీసౌందర్యముచే నామనస్సు నప హరించుచున్నదానవు. నీసౌందర్యము వర్ణనాతీతము. నీయట్టి యందగత్తెను దేవగంధర్వాదులజాతులకాంతలలో నెప్పు డును జూచినదియే లేదు. లోకవిఖ్యాత మగునీలావణ్యాము సౌకుమార్యము. నవయౌవనము ననువానికెల్లఁ బ్రతికూల ముగా నీవీ యడవియం దుండుట చూడఁగా నిట్టి సులక్షణ వతి యీయడవి కేలవచ్చెనని నామది నిశ్చయింపలేక తత్తఱ పడుచున్నది. నీవిందుండఁ దగదు. నీయింటికి మరలి పొమ్ము. ఇయ్యది భీతికరరూపులు కామరూపులు నగురక్కసులు నివ సించుతావు. నీవో సర్వశుభవస్తుప్రశస్తము లగుప్రాసాదాగ్ర ములయం దుండఁదగుదువు. ఉపవనములయందు సంచరింపఁ దగుదువు. మంగళాంగీ! పరిమళపుష్పదామములు మంచిభో గ్యద్రవ్యములు విమలామూల్యాంబరములు లోకోత్తరపురు షుఁడు నీకుఁ దగునని నే నెంచువాఁడను. నిన్నుంజూడఁగా దేవతాంగనవని తోఁచెడు. రుద్రులకో మరుత్తులకో సంబం ధించినదానవా యేమి? వస్వాదిత్యులకుఁ జేరినదానవా? దేవగంధర్వకిన్నరులుగాని వేఱొకరిచ్చటికి రాఁజాలరు. ఇది రాక్షసాశ్రయస్థలము. నీవె ట్లిచ్చటి కేతెంచితివి? ఇందు వానరములు సింహాదిమహామృగములు సంచరించుచుండు. వానింజూచిన నీకేల భయము కలుగకున్నది? మదగజము లిం దుండును గదా. వానికి భయంపడక యొక్కతవే యె ట్లున్నదానవు? కల్యాణీ! నీ వెవ్వతవు? నీపే రెయ్యది? ఎవ్వరి దానవు? ఎచ్చటనుండి యిచ్చటి కేతెంచితివి? భయదక్రూ

వ్యాదులు తిరుగు నీ దండకారణ్యమున నొక్కదానవే యేల చరించుచున్న దానవు? అని ప్రశ్నించెను.

దుష్టమతి రావణుండు ప్రశంసింపఁగా నాసీతాదేవి కపటసన్న్యాసియగు నతనింగని భిక్షుకుఁడే యని పొరపడి యాతిథేయసత్కారము లాచరించెను. అతనిముం దొకపీఠ మునిచి పాద్య మొసఁగి సౌమ్యాకారమునఁ గనుపట్టునతని గని యార్యా! పక్వాన్నము సిద్ధమయ్యెను. భుజింపుఁడని వేఁడెను. కపటయతి వేషధారియగు నారావణుఁడు సీతాపహరణము నందే యాసక్తిగలవాఁడు కనుక భోజనముసేయ నిష్టపడునా? అది తెలియక పాప మాసీత భుజింపఁ బిలిచెను. మఱియు నాజానకి యార్యా! మునుల కర్హమగునాసన మిదిగో. యథేచ్ఛముగాఁ గూరుచుండుము. పాద్య మిదిగో. కందమూల ఫలము లివిగో. ఇవి పక్వము చేయఁబడినవి. కొదువ లేకుండు నట్లు భుజింపుము. అని యీరీతి సర్వము సుసంపన్న మను నతిథికిఁ జెప్పఁదగుమాటలం బిలుచుచున్న యాశ్రీరామపత్నిని జక్కఁగాఁ గాంచి యారక్కసులఱేఁడు తన మృతికొఱకు తెగించి బలాత్కారమున నపహరింపఁ దలంచెను. అంత నాసీతాదేవి వేఁటకుఁ బోయియున్న పతిని శ్రీరాముని, దత్సోదరుని లక్ష్మణు నెదురుచూచుచు, వారు కానరానందున మఱింతపట్టుదలతో వారిరాక కెదురుచూచుచుండెను.

మహామతులారా! అనేకవిషయములు విమర్శనార్హము లిందుఁ గలవు. వానియందలి సారము నెఱింగి తరణోపాయము దానియాధారమునఁ దెలిసికొందము. సీత యాడినమాటలు సౌమిత్రికిఁ బరుషములుగాఁ దోఁచెను. అతఁడు నించుక తూల నాడినట్లు మాటలాడెను. కాని యామాటలు నిందాస్తుతిపర

ములుగనే వెడలెను. ఆశ్రమమును దాటిపోవుచు వనదేవత లను బ్రార్థించెను. పర్ణశాల దాటిపోయెను. ఆశ్రమమునకు నలుదెసల మహారణ్యమే కదా. వాస్తవముగా సీతారక్షణమే ప్రధానకార్య మనురామాజ్ఞను దలఁదాల్చినవాఁడైనయెడల నాచెంత యించుకసేపు నిలిచియుండవలసినది కదా. అట్లు చేయక యాంపహాశ్రమమునుదాఁటి త్వరగఁ బోయెను. దీనిచే నతఁడు శ్రీరామునానతి లెక్కచేయనివాఁ డనరాదు. అందు నిలువక పోవుటయే సర్వభూతసమ్మత మగుకార్యము. సీతా రాములయాశయము కూడ నట్లు చేయవలయుననియే. కర్మ మదృశ్యరూపపాశములం దగిలించి ప్రాణికోటి నీడ్చుకొనిపోవు చుండ నస్వతంత్ర మగుప్రాణిబృంద మేమిచేయంగలదు? ఆతని పోకకే దేవతలు సంతోషించిరి. దీనింబట్టి యోజింపఁగా

"ఇంద్రియాణాం హి చరతాం యన్మనోఽనువిధీయతే,
తదస్య హరతి ప్రజ్ఞాం వాయుర్నావమివాంభసి."

అను భగవద్గీతావాక్యము స్మృతిగోచరము కావచ్చును గదా. ప్రాణికోటి యస్వతంత్రమే యని యీభాగము మనకుఁ దేటపఱచుచున్నది. కనుక లక్ష్మణుఁ డకార్య మొనరించెనని మన మూహింపరాదు. లోకులకుఁ గర్మగతి దెలియఁ దరము గాదని తెల్పుటకే యీకార్య మిట్లు సాగెనని మన మెఱుంగ వలయును.

"తదాసాద్య దశగ్రీవః క్షిప్రమంతరమాస్థితః,
అభిచక్రామ వైదేహీం పరివ్రాజకరూపధృత్. ౨
శ్లక్ష్ణః కాషాయసంవీతశ్శిఖీ ఛత్రీ ఉపానహీ,
వామే చాంసేఽవసజ్యాథ శుభే యష్టికమండలూ. ౩
పరివ్రాజకరూపేణ వైదేహీం సముపాగమత్."

అని మూలము. "పరివ్రాజకరూపధృత్" అనుచోఁ గొన్ని సంశయములు గలుగుచున్నవి. మునివేషముధరించి రాక సన్న్యాసివేష మేలయని, త్రేతాయుగమున సన్న్యాసాశ్రమస్వీకారము కలదా యని, ఇతఁ డేవిధి ననుసరించెనని. ఇవియే ప్రధాన సంశయములు. మునులు తురీయాశ్రమ మనఁబడు సన్న్యాసమును స్వీకరించువారు కారు. బ్రహ్మచారులు కొందఱు, వానప్రస్థులు కొందఱు నగుదురు. సన్న్యాసులకుఁ దఱచుగా నాకాలమున నవధూతనామము ప్రసిద్ధముగ నుండెనని యూహింపవచ్చును. కృతత్రేతాద్వాపరములయందు బ్రాహ్మణులు సాధారణముగా నుపాసకులు. యజ్ఞాదిసత్కర్మనిరతులుగ నుండిరని పురాణపఠనము తెలుపును. అనేకు లందు దేవతోపాసకులే యగుదురు. ఇప్పటి సన్న్యాసులవంటివా రప్పుడు లేరనియే చెప్పవచ్చును. మఠాధిపతులు లేనేలేరనక తప్పదు. వైరాగ్యసంపన్నులను మునులన్న సన్న్యాసులన్న ననవచ్చును. కాని దండకమండలుధారులుగాని, వానిని వదలిన పరమహంసలుగాని యాకాలమున విశేషించి యున్నయట్లు పురాణములయందుఁ దఱచుగాఁ గానరాదు. యోగులని మహర్షులని యప్పటిజ్ఞానులకుఁ బ్రసిద్ధి యుండును. ప్రకృతమనుసరించి యోజింతము. శిఖాచ్ఛత్రములు పాదుకలు త్రిదండము కమండలువు కలవని యున్నందున నారావణుఁడు సన్న్యాసివేషము ధరించెననవలయు. ఆస్థితియం దాతనిని త్రిదండి యనవలయు.

> "వాగ్దండోఽథ మనోదండః కాయదండ స్తథైవ చ,
> యస్యైతే నిహితా బుద్ధౌ త్రిదండీతి స ఉచ్యతే. ౧౦

త్రిదండమేతన్నిక్షిప్య సర్వభూతేషు మానవః,
కామక్రోధౌ తు సంయమ్య తతస్సిద్ధిం నియచ్ఛతి." ౧౧

మను. ౧౨-అ.

"వాఙ్మనఃకాయానాం దండా నిషిద్ధాభిధానాసత్సంకల్పప్రతిషిద్ధద్రవ్యాపహారణత్యాగేన బుద్ధావస్థితాః. స త్రిదండీత్యుచ్యతే. న తు దండత్రయధారణమాత్రేణేత్యాభ్యంతరదండత్రయప్రశంసా." అని వ్యాఖ్య. త్రిదండి యనువానిలక్షణము లివి. ఎంత బాగున్నవో. ఇట్టి లక్షణములు లేక కేవల దండకమండలువుల ధరించినవాఁడు పామరుఁడే కాని సన్న్యాసి యగునా ?

"యతేర్లింగం ప్రవక్ష్యామి యేనాసౌ లక్ష్యతే యతిః,
బ్రహ్మసూత్రం త్రిదండం చ వస్త్రం జంతునివారణం.
శిక్యం పాత్రం బ్రసీ చైవ కౌపీనం కటివేష్టనం,
యస్యైతద్విద్యతే లింగం స యతిర్నేతరో యతిః."

అని యంగిరస్స్మృతి తెలుపుచున్నదని గోవిందరాజులు వ్రాసిరి. ఈవిషయము పెంచివ్రాయుట యేలయని తోఁచినది. ముఖ్యముగా రావణుఁడు "కాషాయదండమాత్రేణ యతిః పూజ్యః" అన్న సామాన్యశాస్త్రము ననుసరించి తన్నుఁ జూచినంతనే జానకి సత్కరించి మాటలాడు నన్నభావముననే యీవేషము ధరించెననియే మన మూహింపవలయును. మనుస్మృతి తెలిపినవియే యతికి విహితములు గాని బాహ్యచిహ్నములు కావనియు మన మెఱుంగవలయును.

"తామపశ్యత్తతో బాలాం రామపత్నీం యశస్వినీం. ౫
రోహిణీం శశినా హీనాం గ్రహవద్భృశదారుణః,
తముగ్రతేజః కర్మాణం జనస్థానరుహాద్రుమాః. ౬

సమీక్ష్య న ప్రకంపంతే న ప్రవాతి చ మారుతః,
శీఘ్ర స్రోతాశ్చ తం దృష్ట్వా వీక్షంతం రక్తలోచనం. 8
స్తిమితం గంతుమారేభే భయాద్గోదావరీనదీ.''

అని మూలము. ఇందుఁ గనఁబడినసీత మాయాసీతయే గాని వేఱు గాదని వాల్మీకియే సూచించుచున్నాఁడు. "బాలామ్" అనఁగా సాధారణముగా వయసునఁ జిన్నదని యర్థము. దుఃఖించుచు నొంటరిగానుండి రాముఁ డెటులున్నవాఁడో యని కలవిలపాటొందు సీతకు "బాలాం" అనువిశేషణము మహాకవి యిచ్చోఁ బ్రయోగింపఁడు. కావునఁ బ్రకృతిపురుషుల కవినాభావసంబంధ మని యెఱింగిన మహాముని యీ యర్థమునే మదినిడుకొని బాలాశబ్దము ప్రయోగించె నని మన మెఱుంగవలయు. చంద్రవిరహిత యగు రోహిణి నంగారకాదిగ్రహములు గాంచినట్లు రావణుఁడు సీతాదేవిం గాంచెను. ఇటఁ బాపగ్రహములలో సూర్యుఁడు పరిగణింపఁబడఁడు. "యథా రోహిణ్యాః క్రూరగ్రహావీక్షణం లోకానర్థకరం తథా రావణస్య సీతావీక్షణమితి భావః"అని వ్యాఖ్య యందుఁ గలదు. ఇందలి సారమేమి? రోహిణియే యిటఁ జెప్పఁబడుట యేలయనఁగా నాలకింపుఁడు. ఖగోళమునందు రోహిణి యాకారము శకటమువలె నుండును. కుజశను లారోహిణీశకటమును భేదించిన లోకమునకుఁ గీడు మూడునని జ్యోతిశ్శాస్త్రము తెలుపుచున్నది. అందు నంగారకుఁడు రోహిణీశకటమును భేదించిన మఱెంత కీడు గలుగునని ప్రాచీనులమతము. ఇందు నాప్రస్తావము లేదే యందురేమో రోహిణిం గాంచగనే దానిని భేదించునేమో యనునను

మానము లోకులకుం గలుగకమానదు. అదియే కారణముగా నిట నయ్యదియే పేర్కొనఁబడియెను.

"దక్షిణతో రోహిణ్యాశ్చరన్ మహీజోఽర్ఘవృష్టినిగ్రహకృత్,
ధూమాయన్ సశిఖో వా వినిహన్యాత్పారియాత్రస్థాన్." ౧౦

అనియు,

"భిత్త్వా మఘాం విశాఖాం భిందన్ భీమః కరోతి దుర్భిక్షం,
మరణం కరోతి ఘోరం యది భిత్త్వా రోహిణీం యాతి." ౯

బృహత్సంహిత. ౬-అధ్యా.

అని కుజచారమునందును,

"రోహిణ్యాం కోసలమద్రకాశిపాంచాలశాకటికాః." ౪

౧౦-అధ్యాయము.

అని శనిచారమునందును వరాహమిహిరాచార్యులు తెల్పిరి. రోహిణీ శకటభేదమనఁగా,

"వృషే సప్తదశే భాగే యస్య యామ్యోంశకద్వయాత్,
విక్షేపోఽభ్యధికో భింద్యాద్రోహిణ్యాశ్శకటం తు సః." ౧౩

సూర్యసిద్ధాంతమున నక్షత్రగ్రహాయుతియందుఁ జెప్పఁబడినది.

"గవినగకులవేఖగోఽస్య చేద్యమదిగిషుః ఖశరాంగులాధికః,
కభశకటమసౌభినత్త్యసృక్కనిరుడుపోయది చేజ్జనక్షయః. ౭
స్వర్భానావదితిభతోఽష్టభుక్తసంస్థే
శీతాంశుః కభశకటం సదా భినత్తి,

దగును. ఆదానవుని యప్పటిరూపము సౌమ్యముగా నున్నను నైజము భయంకరము గాన భయంపడినవి. వృక్షాదులకు సీతారాములయవతార మెందులకని తెలియదని మన మూహింపవలయు. అధిదేవతలకును దెలియదా యందురేని వార లెఱింగినను దాత్కాలికసాధ్వసము దేహధారులకెల్ల నైజము కాన నట్లు తోఁచినదని మన మూహించిన నీశంకల కవకాశము కలుగదు. దశగ్రీవునియాకృతియే సర్వభూతభయంకర మని యిటఁ గలసారము.

"అభ్యవర్తత వైదేహీం చిత్రామివ శనైశ్చరః." ౯

అని మూలము. చిత్రానక్షత్రమును శనైశ్చరుఁడు సమీపించిన నందుండినను హానికరుఁ డగునని భావము.

"చిత్రాస్థ్రప్రమదాజనలేఖక చిత్రజ్ఞ చిత్రభాండాని."

'క్షయం యాంతి' అని యుత్తరశ్లోకముతోడ నన్వయింపవలయు. అని బృహత్సంహితయందలి శనైశ్చరచారమున వరాహమిహిరాచార్యులు వ్రాసిరి. ఈయర్థమే శ్రీరామాయణమునను గలదు.

"రూపమగ్ర్యం చ లోకేషు సౌకుమార్యం వయశ్చ తే,
ఇహ వాసశ్చ కాంతారే చిత్తమున్మాదయంతి మే. ౨౩
సా ప్రతిక్రామ భద్రం తే న త్వం వస్తు మిహార్హసి,
రాక్షసానామయం వాసో ఘోరాణాం కామరూపిణాం. ౨౪

ప్రాసాదాగ్ర్యాణి రమ్యాణి నగరోపవనాని చ,
సంపన్నాని సుగంధీని యుక్తాన్యాచరితుం త్వయా." ౨౫

అని మూలము. ఇందు రావణునిహృదయాభిప్రాయము తేట

దగును. ఆదానవుని యప్పటిరూపము సౌమ్యముగా నున్నను నైజము భయంకరము గాన భయంపడినవి. వృక్షాదులకు సీతారాములయవతార మెందులకని తెలియదని మన మూహింపవలయు. అధిదేవతలకును దెలియదా యందురేని వార లెఱింగినను దాత్కాలికసాధ్వసము దేహధారుల కెల్ల నైజము కాన నట్లు తోఁచినదని మన మూహించిన నీశంకల కవకాశము కలుగదు. దశగ్రీవునియాకృతియే సర్వభూతభయంకర మని యిటఁ గలసారము.

"అభ్యవర్తత వైదేహీం చిత్రామివ శనైశ్చరః." ౯

అని మూలము. చిత్రానక్షత్రమును శనైశ్చరుఁడు సమీపించిన నందుండినను హానికరుఁ డగునని భావము.

"చిత్రాస్థ్త్రప్రమదాజనలేఖక చిత్రజ్ఞ చిత్రభాండాని."

'క్షయం యాంతి' అని యుత్తరశ్లోకముతోడ నన్వయింపవలయు. అని బృహత్సంహితయందలి శనైశ్చరచారమున వరాహమిహిరాచార్యులు వ్రాసిరి. ఈయర్థమే శ్రీరామాయణమునను గలదు.

"రూపమగ్ర్యం చ లోకేషు సౌకుమార్యం వయశ్చ తే,
ఇహ వాసశ్చ కాంతారే చిత్తమున్మాదయంతి మే. ౨౩
సా ప్రతిక్రామ భద్రం తే న త్వం వస్తు మిహార్హసి,
రాక్షసానామయం వాసో ఘోరాణాం కామరూపిణాం. ౨౪
ప్రాసాదాగ్ర్యాణి రమ్యాణి నగరోపవనాని చ,
సంపన్నాని సుగంధీని యుక్తాన్యాచరితుం త్వయా." ౨౫

అని మూలము. ఇందు రావణునిహృదయాభిప్రాయము తేట

పడుచున్నది. నీరూపసౌకుమార్యవయస్సుల కీవనవాస ముచితము కాదు. ఇందుండుటం జూడఁగా నాహృదయ మున్మాదావస్థ నొందుచున్నది. అనఁగా నిన్ను దర్శించినంతన నామనస్సు పరవశత్వము నొందెనని భావము. లోకోత్తరవస్తుదర్శనమున మనస్సు తదేకాగ్రతనొందుట న్యాయ్యము. "సీతా! అట్టి నీవు మరలిపొమ్ము. నీకు మేలుగలుగును.ఇందు మాత్రము నివసింపఁ దగవు" అని రావణుం డనెను. దీనిభావ మేమి? ఇందున్న నీకు మేలుగలుగదు. నీయవతారమునకు ఫల మిందుండఁగలుగునా? కావున నిట నివసింపకుము. నాయింటికి విచ్చేయుము అనియే కదా. కామార్తుఁడై పిలిచెనని కాముకులు, మహాభక్తిచేఁ బిలిచెనని సాధువులు తలంతురుగాక. ఈయర్థమునే తెలిపెడు నీక్రిందివాక్యములఁ జిత్తగింపుఁడు. "ఇందుఁ గామరూపులు క్రూరమతులు నగురక్కసు లుందురు. కాన నీకిట నివాసము పనికిరాదు. దివ్యసౌధాదులు మహోద్యానములు నీకు సంచారయోగ్యములు" ఇందలిసార మేమి? భక్తుఁడు నిర్మలస్థలమునఁ గూరుచుండి యుపాస్యదేవతారూపమును మదినిడుకొని ధ్యానించును. ఏస్థలమైన నేమి యనరాదు. మనశ్చాంచల్యమునకు నివారకములు మనోహరస్థలములు. కావుననే "నగరోపవనాని చ" అని రావణుం డనెను. నీ వుండఁదగుచోటు లంకానగరమునఁ గలయశోకవనమే. అనుభావ మిట సూచింపఁబడియె. ఉద్యానపరివృతమగు మహాసౌధాగ్రమున నాసీనురాలవగు ని న్నుపాసింతునని యిందలి విశేషము. ఈయర్థము రావణుఁడు పరమదుర్మార్గుఁ డనునూహ గలపెద్దలకు సరిపడదు. ఆతనిపుట్టుక, అతఁడు సనత్కుమారునితో నేమని ప్రశ్నించినది, ఆముని చెప్పినయుపదేశవాక్యము

లెవ్వి? అని తలంచువారికే యీయర్థము రుచించును. ఈవిష యమునే శ్రీశంకరభగవత్పాదాచార్యులు

"సుధాసింధోర్మధ్యే సురవిటపివాటీపరివృతే
మణిద్వీపే నీపోపవనవతి చింతామణిగృహే,
శివాకారే మంచే పరమశివపర్యంకనిలయాం
భజంతి త్వాం ధన్యాః కతిచన చిదానందలహరీం."

అనుశ్లోకమునఁ దేటపఱచిరి. మహావనసమావృతదివ్యహర్మ్య మున నున్న యక్లేల ధ్యానింపవలయుననఁగా నింపైనవస్తువులు మనస్సు నాకర్షించి యిటునటు పాఱాడక యుండఁజేయును. కనుకనే నగరోవనములు సీనివాసమున కర్హ్యములని తెలిపెను. ఇట్లర్థమును గ్రహించినపుడే రామాయణము పఠనార్హ మగును. లేనిచో నెట్లగును ? విజనస్థలమునఁ గూరుచుండి యుపాస్యదేవతామూర్తి నిచ్ఛానుకల్పితమును భావించి మనోమాలిన్యము తొలఁగించుకొని ధ్యానింపవలయుననియు, సుందరారామములు సౌధాదులు దేవతకు నివాసమునకుఁ దగినవని తలంపవలయుననియు, నట్లు ధ్యానించి యందు నిష్ణాతుఁడై యవ్వల మనఃపద్మమునందే దేవతను నెలకొలిపి ధ్యానింపవలయుననియు సారము.

"నిమంత్ర్యమాణః ప్రతిపూర్ణభాషిణీం
నరేంద్రపత్నీం ప్రసమీక్ష్య మైథిలీం. 38
ప్రసహ్య తస్యా హరణే ధృతం మన
స్సమార్పయత్స్వాత్మవధాయ రావణః."

అని మూలము. తన చావుకొఱకు నాసీతాదేవి లంకకుంగొని

పోవ యత్నించెననికదా యిందలిభావము. సనత్కుమారుని కడకేగి యిదియే కదా రావణుం డడిగినది. అందులకే యీ ప్రయత్నము. అనఁగాఁ గాముకుఁడై కాదనియుఁ, దన దేహాము కడతేఱుటకే యనియు మన కీభాగము తెలుపుచున్నది. ఇఁకఁ దరువాతి శ్రీరామచరిత్రమును బఠింతము.

రావణునిదుర్భాషణములకు సీత బదులుచెప్పుట.

* రావణుం డిట్లు ప్రశ్నింపఁగా నాతనివేషముంబట్టి పూజ్యబుద్ధిచే సీత యిట్లు తమ వృత్తాంతమును దెలిపెను. తొలుత నీతఁడు బ్రాహ్మణుఁడు. అతిథి. బదులు పలుకకున్న శపించును. అని యోజించి యిట్లు పలికెను. బ్రాహ్మణవర్యా! మిథిలాధిపతియగు జనకుఁడు నాతండ్రి. సీత యని నన్నుఁ బిలుతురు. నీకు భద్రము గలుగుఁగాక. శ్రీరామచంద్రుఁడు నాపతి. మామగారియింటఁ బండ్రెండువత్సరములు సుఖముగ నుంటిని. పదుమూఁడవయేఁడు రాఁగా నాభర్తకుఁ బట్టాభిషేకము చేయఁబూని నామామ దశరథుఁడు మంత్రిముఖ్యులతో నాలోచించెను. ఆవిధమెఱిఁగి కైక తన కతఁ డిచ్చినవరముల శ్రీరాము నడవులకుఁ బంపుట, భరతునకుఁ బట్టాభిషేకముచేయుట ననురీతిగాఁ ఫలింపఁజేయవలయునని కోరెను. పట్టుపట్టి సత్యముమీఁద నొట్టుపెట్టి యిట్లులడుగఁగాఁ దశరథుఁ డెన్నియో మంచిమాటలు పలికి ఫలముగానక పరితపించెను. అప్పటికి నాపతి కిరువదిర్యైదేండ్ల వయస్సుండెను. సకల సద్గుణ భూషితుఁడని శ్రీరాము నెఱుంగుము. దశరథుఁడు చేయునది

* ఇది నలువదేడవసర్గమునఁ గలదు.

నేరక యూరకుండెను. తండ్రికడకు వచ్చిన రామచంద్రుని గని యాకైక రామా! నీవడవులలోఁ బదునాలుగేండ్లు నివసింప వలయు. త్వరగ వెడలుము. భరతుఁడు రాజ్యమేలును. తండ్రిని సత్యవాదిగా నొనరింపుము. ఇది నీతండ్రి నామూలమున నీకుఁ దెలుపుచున్నాఁడు. అనఁగా నేజంకునులేని శ్రీరాముఁ డందుల కంగీకరించి వనముల కరుదెంచెను. నాపతి యిచ్చునే కాని ప్రతిగ్రహింపఁడు. సత్యవచస్కుఁడు. అసత్యము పలికియే యెఱుంగఁడు. నాపతి సవతితల్లికొడుకు లక్ష్మణుఁడు కలఁడు. అన్న యడవులకుఁ బోవుటెఱిఁగి ధనుర్ధారియై యతఁడు సేవార్థ మరుదెంచెను. సౌమిత్రి శూరాగ్రేసరుఁడు. నేను రాముఁడు సౌమిత్రియు నడవులకు వచ్చితిమి. మహాత్మా! కొంచెమిట విశ్రమింపుము. నాపతి వన్యపదార్థములం గొని శీఘ్రముగ నరుదెంచును. ఇఁక నీగోత్రము లోనగువానిం దెలుము. ఈయడవుల నొంటరిగ నేల తిరుగుచున్నావు? అని ప్రశ్నించెను.

ఆప్రశ్నమునకు దారుణముగా బదులుపలుకువాఁడై యారక్కసుఁడు “జానకీ! సకలలోకముల భీతిగొనఁజేయు రావణుఁడను నేనే సుమా. నిన్నుఁ జూచినదాదిగా నాభార్యల యందుఁ బ్రీతి కలుగకున్నది. పెక్కుతావులనుండి పెక్కండ్రను గాంతామణులఁ దెచ్చియున్నవాఁడను. నీకు భద్రములు గలుగుఁగాక. వారందఱకు నధిపురాల వగుము. సాగరాంతరమున నొకకొండపైన మహాపట్టణము కలదు. లంక యని దానిం బిలుతురు. జానకీ! సాగరపరివృతయగు నాలంకలో నుద్యానముల నన్నుంగూడి విహరింపఁగలవు. అపుడు నీకీ యరణ్యవాసము రుచింపదు. సీతా! నాకు నీవు

భార్య వగుదువేని యచ్చరలవంటిదాసిక లైదువేలు నిన్ను సేవింతురు.

అని వాఁడు పలుకఁగా నిష్కళంకచరిత్రయగు నా జానకి యత్యంతకుపితయై వాని నించుకేని లెక్కింపక యిట్లు పలికెను. అల్పమతీ! మహాపరాక్రమాదిగుణముల కాటపట్టగు శ్రీరామున కేను భార్యను. నన్నుగుఱించియా యిట్లు పలుకుదువు? న్యగ్రోధమండలమువంటివాఁ డగురామున కనువ్రత నైనదానను. ఇట్టి నేను నిన్నుఁ జూడనైనఁ జూతునా? శ్రీరాముని పత్ని నగునన్ను దుర్భాషణ లాడెదవా? నీవు జంబుకము వంటివాఁడవు. ఆఁడుసింగమును నన్నుఁ గోరెదవా? సూర్యుని గాంతి యెడఁబాయనట్లు రామచంద్రు నెడఁబాయని నన్ను స్పృశింప నెవ్వని కలవిగాదు. రావణా! శ్రీరామపత్నిని నన్నుఁ గోరుచున్నాఁడవే. మందభాగ్యుఁడవు కదా. కనుకఁ ద్వరగ బంగారుచెట్లను జూడఁగలవు. నిజమిది. నీయీకోరిక ఆఁకలి గొనియున్న సింహమునోటినుండియుఁ, గ్రోధమునఁ జెలరేఁగు భుజంగమునోటినుండియుఁ గోఱపెఱుక నూహించుచున్నావు. మందరపర్వతరాజమును జేతఁ బట్టుకొనిపోవ నూహించుచున్నాఁడవు.అవియెట్టు లశక్యకార్యములో నన్నుఁ గొనిపోవుటయు నశక్యమే. అంతియగాదు. కాలకూటమును ద్రావి సుఖముగా నిల్లుచేర నెంచుచున్నావు. శ్రీరామపత్నిని బడయఁ గోరుచున్నాఁడవే. సూదితోఁ గన్నుఁదుడుచుకొనుట యెట్టిదో యిదియు నట్టిదే. తీవ్రఖడ్గమును నాలుకతో నాఁకుచున్నాఁడవే. తరువాతి దగునాశనము తెలియకున్నావు. నన్నుఁ దిరస్కరింపఁ గోరునీవు పాషాణము కంఠమునకుఁ గట్టుకొని సముద్రమును దాఁటఁ గోరుచున్నావు. రవిచంద్రులఁ జేతఁ

బట్టుకొన నాశించుచున్నాఁడవు. ఇది యశక్యమని యెఱుంగఁ జాలవు కాఁబోలు. సదాచారసంపన్న యగు శ్రీరామపత్ని నభిలషించుటం జూడఁగా మండుచున్న నిప్పును వస్త్రమునఁ గట్టుకొనిపోవఁ జూచినట్లున్న దే. నన్నుఁ గోరుట లోహనిర్మితములగు వాడిశూలములపై నడవఁ గోరినట్టిదే. రాఁగలయపాయము నెఱుంగవు.జంబుకమునకు సింహామునకు నెంత భేదమో. ఎండిపోయిననదిలో నీటికిగాఁ ద్రవ్వినపల్లమునకు సాగరమునకు నెంత యంతరమో మేటిమద్యమునకుఁ గడుగునీళ్లకు నెంత వాసియో శ్రీరామునకు నీకు నంత యంతరమున్నది. నీవు న న్నపహరించినచో ఈఁగ బియ్యపుగింజయని వజ్రశకలమును మ్రింగినట్లు ధనుర్బాణములఁ దాల్చిన శ్రీరాముఁ డుండఁగా నీకు లోఁబడుదునా? తప్పక నీకు మరణమునే కల్గింతును. అని పరిశుద్ధాంతఃకరణయగు నాజానకి పలికి వణకెను. ఆతఁ డాసీత యట్లు వణకుచుండు టెఱింగి యింకను భీతి గల్గింపఁబూని తనవంశాదికీర్తనము చేయఁబూనెను.

మహాశయులారా! ఈఘట్టమును విమర్శింతము. విశేషాంశము లెన్నియో యిం దున్నవి.

"బ్రాహ్మణశ్చాతిథిశ్చాయ మనుక్తో హి శపేత మాం,
ఇతి ధ్యాత్వా ముహూర్తం తు సీతా వచనమబ్రవీత్." ౨

అని మూలము.

"అతిథిర్యస్య భగ్నాశో గృహాత్ప్రతినివర్తతే,
తస్మాత్సుకృతమాదాయ దుష్కృతం తు ప్రయచ్ఛతి.
ఏకరాత్రం హి నివసన్నతిథిర్బ్రాహ్మణస్స్మృతః,
అనిత్యాహి స్థితిర్యస్మాత్తస్మాదతిథిరుచ్యతే.

స్వాధ్యాయేనాగ్నిహోత్రేణ యజ్ఞేన తపసా తథా,
న చాప్నోతి గృహీ లోకాన్ యథా త్వతిథిపూజనం.
సాయంప్రాత స్త్వతిథయే ప్రదద్యాదాసనోదకం,
అన్నం చైవ యథాశక్త్యా సత్కృత్య విధిపూర్వకం."

విష్ణుస్మృతి.

"భిక్షామప్యుదపాత్రం వా సత్కృత్య విధిపూర్వకం,
వేదతత్త్వార్థవిదుషే బ్రాహ్మణాయోపపాదయేత్. ౯౬
నశ్యంతి హవ్యకవ్యాని నరాణామవిజానతాం,
భస్మీభూతేషు విప్రేషు మోహాద్దత్తాని దాతృభిః. ౯౭
విద్యాతపస్సమృద్ధేషు హుతం విప్రముఖాగ్నిషు,
నిస్తారయతి దుర్గాచ్చ మహతశ్చైవ కిల్బిషాత్. ౯౮
సంప్రాప్తాయ త్వతిథయే ప్రదద్యాదాసనోదకే,
అన్నం చైవ యథాశక్తి సత్కృత్య విధిపూర్వకం. ౯౯
శిలానప్యుంఛతో నిత్యం పంచాగ్నీనపి జుహ్వతః,
సర్వం సుకృతమాదత్తే బ్రాహ్మణోఽనర్చితోవసన్. ౧౦౦
నవై స్వయం తదశ్నీయా దతిథిం యన్న భోజయేత్,
ధన్యం యశస్య మాయుష్యం స్వర్గ్యం చాతిథిపూజనం." ౧౦౬

మనుస్మృతి. 3-అధ్యా.

"అతిథిత్వేన వర్ణానాం దేయం శక్త్యనుపూర్వశః,
అప్రణోద్యోఽతిథిస్సాయమపి వాగ్భూతృణోదకైః." ౧౦౭

యాజ్ఞవల్క్యస్మృతి. ఆచారకాండము.

"దూరాచ్చోపగతం శ్రాంతం వైశ్వదేవ ఉపస్థితం,
అతిథిం తం విజానీయాన్నాతిథిః పూర్వమాగతః. ౪౧

నైకగ్రామీణమతిథిం సంగృహ్ణీత కదాచన,
అనిత్యమాగతో యస్మా త్తస్మాదతిథిరుచ్యతే. ౪౨

అతిథిం తత్ర సంప్రాప్తం పూజయేత్స్వాగతాదినా,
తథాసనప్రదానేన పాదప్రక్షాళనేన చ. ౪౩

అతిథిర్యత్ర భగ్నాశో గృహాత్ప్రతినివర్తతే,
పితరస్తస్య నాశ్నంతి దశవర్షాణి పంచ చ. ౪౪

కాష్ఠభారసహస్రేణ ఘృతకుంభశతేన చ,
అతిథిర్యస్య భగ్నాశస్తస్య హోమో నిరర్థకః. ౪౬

అపూర్వస్సువ్రతీ విప్రో హ్యపూర్వశ్చాతిథిస్తథా,
వేదాభ్యాసరతో నిత్యం త్రయోఽపూర్వా దినేదినే." ౪౯

పరాశరస్మృతి.

అను నీస్మృతులు బ్రాహ్మణపూజయు నతిథిపూజయుఁ, బ్రధానములనియు, సకలపుణ్యములు ఈకార్యము చేయకపోయిన నశించుననియుఁ దెలుపుచున్నవి. సీతాదేవియు నీసదాచారమును బాటించియే యాకపటవేషధారికి మర్యాదలుచేసి మాటలాడెను. మంచిమాటలాడుటయు నందు నన్నృతము పలుకకుండుటయు సాధుధర్మములని

"తృణాని భూమిరుదకం వాక్చతుర్థీ చ సూనృతా,
ఏతాన్యపి సతాం గేహే నోచ్ఛిద్యంతే కదాచన." ౧౦౧

అధ్యాయము-3.

ఈ మనుస్మృతివాక్యము తెలుపుచున్నది. సీతయాచారమే యాస్మృతులును ముఖ్యమని తెలుపుచున్నవి. కావున సీతారాములప్రవృత్తియే సకల ధర్మశాస్త్రసారమని మన మెఱుంగవలయును.

"దుహితా జనకస్యాహం మైథిలస్య మహాత్మనః,
సీతానామ్నాస్మి భద్రం తే రామభార్యా ద్విజోత్తమ." 3

అని మూలము. ఈమూలమువలన వాల్మీకిహృదయ మెట్టి దని మన మెఱుంగవచ్చును. జనకరాజుకొమరితను. సీతానామమున నున్నదానను. రామభార్యను. నీకు భద్రములు గలుగుఁగాక. అని కదా సీత పలికెను. సామాన్యదృష్టిం బరిశీలించిన నీవాగ్ధోరణి నిస్సారముగాఁ దోఁచకపోదు. సీతానామ్నా=సీత యను పేరుచే, అస్మి=అయితిని. అనఁగా సీతానామమున నున్నదానను. అని కదా వాక్యార్థము. అనఁగాఁ దాత్పర్య మేమి? మహాప్రకృతి నగునేను నిందు సీతానామమున నవతరించి యున్నదాన. రామభార్యను. నీకు మేలుగలుగుఁ గాక. అనుచో రావణా! ఎంతకాలమునుండియో యీశరీరభారమును వదలించుకొనఁ గోరు నీకు నేను రామచంద్రుఁడు మేలు చేకూర్ప నవతరించితిమి. ఇఁక మేలు గలుగును. నిస్సంశయమనునర్థమును గ్రహింపవలయును. లేకున్న "భద్రం తే" అని సీత యాముని నాశీర్వదించిన ట్లగును. ఈవాగ్ధోరణిచే నిట్టివిశేషార్థము వాల్మీకిమహర్షి మన కెఱింగించెను.

"ఋషీణాం పునరాద్యానాం వాచమర్థోఽనుధావతి."

అన్నసూక్తి మనకుఁ గ్రొత్తది కాదు కదా. మహర్షి వాగ్ధోరణినే విశేషార్థ మనుసరించుననుట సత్యమే. అధ్యాత్మరామాయణము కూడ నీయర్థమునే కదా చాటుచుండును.

"మమ భర్తా మహాతేజా వయసా పంచవింశకః. ౧౦
అష్టాదశ హి వర్షాణి మమ జన్మని గణ్యతే."

అని మూలము. ఇందు సీతారాములవయోనిర్ణయము గలదు.

కాని యిది చదువగనే విశ్వాసపాత్రముగాఁ దోఁపదు. పరిశీలింపుఁడు. సంశయములనే పెంచుకొనక వాని వదలించుకొను నుపాయమే యోజింపఁదగినది. సీత తమ యరణ్యావాసగమన కారణము తెలుపుచున్నది. అయోధ్యనుండి యడవికిఁ బయనము చేయునప్పటికి శ్రీరాముఁ డిరువదైదేండ్లవయస్సు గలవాఁడు. సీత పదునెనిమిదేండ్లవయస్సు గలది. సీత కాఱవయేట వివాహ మయ్యెను. పండ్రెండువర్షము లయోధ్యయందుండెను. పదునెనిమిదియేండ్లు దాఁటఁగనే యడవులకు వచ్చెను. పదివత్సరములు పంచవటికిఁ జేరునప్పటికి గడచెను. మూఁడేండ్లందుండుట కలిసి శ్రీరామునకు నప్పటికి ముప్పదియెనిమిదేండ్లు. సీతకు ముప్పదియొకసంవత్సరములు వయస్సునఁ జెల్లెనని మన మూహింపవలయును.

> "దద్యాన్న ప్రతిగృహ్ణీయాత్సత్యం బ్రూయాన్న చానృతం. ౧౭
> ఏతద్బ్రాహ్మణ రామస్య ధ్రువం వ్రతమనుత్తమం,
> తస్య భ్రాతా తు ద్వైమాత్రో లక్ష్మణో నామ వీర్యవాన్. ౧౮
> రామస్య పురుషవ్యాఘ్రః సహాయస్సమరేఽరిహా."

అని మూలము. అనుత్తమవ్రతమనఁగా నిది యని సీత తేటపఱచుచున్నది. ఇచ్చుట ప్రతిగ్రహింపక యుండుట. సత్యమునే చెప్పుట. అనృతము భాషింపకుండుట అనునివి. ఇది శ్రీరామునిమహత్త్వమును దేటపఱచుచున్నది. దానమనునది పరపోషణరూపము. ప్రతిగ్రహణ మాత్మపోషణరూపము. ఇతరునివలన గ్రహింపఁదగినదే లేదు. అనఁగా నితరుఁడన్న వస్తువే లేదని తాత్పర్యము. దీనిచేఁ బరమేశ్వరత్వము సిద్ధాంతితము.

సత్యమునే భాషించుట. అనఁగా స్వస్వరూపమునే స్మరించుట అని భావము.

"సత్యేనాదిత్యో రోచతే దివి సత్యం వాచః ప్రతిష్ఠాసత్యే,
సర్వం ప్రతిష్ఠితం తస్మాత్సత్యం పరమం వదంతి."

తైత్తిరీయము.

అసత్యమును బలుకకుండుట. అనఁగా స్వప్రయోజన మెద్దియు లేకుండుట అని భావము. ఏదియే నొక్కలాభము లేకున్న నసత్యమాడిన లాభ మేమి కలదు? ఇన్నిలక్షణము లుండుటం బట్టియే రాముఁడు భగవంతుఁడని తేటపడియెడు. రాముని సవతితల్లికొడుకు లక్ష్మణుఁడు యుద్ధమున శత్రువుల నాశము చేయువాఁడు. అను సీతావాక్యము భావి మేఘనాదవధమును సూచించెడిని. లేకున్న నతని ప్రస్తావమున శౌర్యప్రకటన మేల? యుద్ధమున నతఁ డన్నకుఁ దోడుపడువాఁడు. అని జానకి హెచ్చరించెను. ఆ యిరువురమూలముననే నీకు మేలు చేకూరు నను నాశయమును దేటపఱచెను.

"స భ్రాతా లక్ష్మణో నామ ధర్మచారీ దృఢవ్రతః. ౧౯
అన్వగచ్ఛద్ధనుష్పాణిః ప్రవ్రజంతం మయా సహ,
జటీ తాపసరూపేణ మయా సహ సహానుజః. ౨౦
ప్రవిష్టో దండకారణ్యం ధర్మనిత్యో జితేంద్రియః,
తే వయం ప్రచ్యుతా రాజ్యాత్కైకేయ్యాస్తు కృతే త్రయః. ౨౧
విచరామ ద్విజశ్రేష్ఠ వనం గంభీరమోజసా,
సమాశ్వస ముహూర్తం తు శక్యం వస్తు మిహ త్వయా. ౨౨
ఆగమిష్యతి మే భర్తా వన్యమాదాయ పుష్కలం."

అని మూలము. "ధర్మచారీ దృఢవ్రతః"అను నీరెండువిశేషణ

ములు లక్ష్మణునిస్వభావమును మనోనిశ్చయమును వెల్లడించును. "మయా సహ ప్రవ్రజంతం రామం ధనుష్పాణి రన్వగచ్ఛత్." అను నన్వయముం బట్టి సర్వకార్యకర్తృత్వము ప్రకృతిదే యని తెలుచున్నది. నా యనుగమనము లేకున్న నవతారఫలమే లేదని తాత్పర్యము. "తాపసరూపేణ మయా సహ అనుజేన సహ దండకారణ్యం ప్రవిష్టః" అనుటంజేసి శ్రీరామమూర్తి సర్వకార్యములయందు నాసక్తి లేనివాఁడనియుఁ, ప్రకృతి సర్వకార్యముల నిర్వహించుచుండఁ దాను నందుఁ బ్రవేశించినరీతిఁ గనంబడుచుండుననియు భావము తెలుచున్నది. సీత యదృశ్య కాఁగా సోదరుఁడు కర్తవ్యమును దెలుపుచుండును. కాని తానుమాత్ర మసంగుఁడుగనే యుండును. ఇదియే నిర్లిప్తత్వ మనఁబడును. "రాక్షసానా మయం వాసో ఘోరాణాం కామరూపిణాం" అను రావణుని మాటకు బదులుచెప్పుచున్నది. "గంభీరం వనమోజసా విచ రామ" మేము తేజస్సుచేతనే గంభీరమగు నీవనమునఁ దిరుగుచున్నాము. అని. "తేజస్తేజస్వి నామహమ్" అను భగవద్గీతావాక్యము ననుసరించి తేజస్సు మాకు సహాయమని తాత్పర్యమగుటంజేసి, యితరసహాయము లేనివారమని తలంపఁ జనదనియు,మా తేజస్సప్రతిహతమనియు, భావముగలదని గ్రహింపవలయును. "ముహూర్తం సమాశ్వస! విప్రా" క్షణ కాలము విశ్రాంతినొందుమా ? ఆవల నీకు విశ్రాంతియే దొరకదు. ఒక్కక్షణకాలము నా మ్రోల నిలువుము. అద్దాన నీకు మేలు గలుగఁ గలదనుభావమును జానకి తెలిపెనని మన మెఱుంగవలయు. "ముహూర్త మిహ త్వయా వస్తుం శక్యమ్" అనునది యీభావమునే దృఢపఱచుచున్నది. ఇందు క్షణకాలమే నీ

వుండఁ దరము. అసలు నీకు నుండఁ దరముకాదని భావము. క్షణకాలానంతరము దుఃఖసముదాయము భయంకరముగా రాఁగలదని సూచించెనని మన మెఱుంగఁదగు.

"త్వాం తు కాంచనవర్ణాభాం దృష్ట్వా కౌశేయవాసినీం. ౨౬
రతిం స్వకేషు దారేషు నాధిగచ్ఛామ్యనిందితే,
బహ్వీనాముత్తమస్త్రీణా మాహృతానామితస్తతః. ౨౭
సర్వాసామేవ భద్రం తే మమాగ్రమహిషీ భవ."

అని రావణుఁడు పలికెను. 'అనిందితే' సామాన్యార్థము స్పష్టము. రావణునిహృదయ మిది. ఎట్టియనఁగా, "కౌశేయవాసినీం కాంచనవర్ణాభాం త్వాం తు దృష్ట్వా స్వకేషు దారేషు రతిం నాధిగచ్ఛామి" నాయిష్టదేవతవగు నిన్నుఁ గాంచితిని. నీదర్శన భాగ్యమున నా పుత్రమిత్రకళత్రాదులయందు నిచ్ఛనొందను. చిరకాలకాంక్షితమగు నీదర్శనమున నాకుండిన సంసారతాప జాలములు రూపుమాసెనని భావము. ఉపాసకుఁడు ధనలాభమును గోరి యిష్టదేవతను సువర్ణచ్ఛాయగల్గినట్లు ధ్యానింపవలయును.

"ధనలాభే సువర్ణాభా చింత్యతే లలితాంబికా."

అని బ్రహ్మాండపురాణమునఁ గలదు. ధనమనఁగా ముక్తిధనమనియే భావము. ఇష్టదేవతాసాక్షాత్కారము సంసారతాప నివృత్తికరము కాదేని దాన లాభమేమి?

"తటిల్లేఖాతన్వీం తపనశశి వైశ్వానరమయీం
నిషణ్ణాం షణ్ణామప్యుపరికమలానాం తవ కళాం,
మహాపద్మాటవ్యాం మృదితమలమాయేన మనసా
మహాంతః పశ్యంతో దధతి పరమానందలహరీం." ౨౧

అని శ్రీశంకరభగవత్పాదులు తెల్పిరి. "మృదితాః క్షపితాః మలాః కామాదయః మాయా అవిద్యాస్మితాహంకారాదయః" అని వ్యాఖ్య. ఇష్టదేవతాధ్యానమునకు ఫలము కామాదినివృత్తి కాక మఱే మగును? "ఇతస్తతః ఆహృతానాం ఉత్తమస్త్రీణాం సర్వాసాం మమ మే యా అగ్రమహిషీ తస్యాశ్చ మమ చ భవ. ఈశ్వరీతి శేషః." అని వ్యాఖ్య. దేవీ! నీసేవార్థ మాయాలోకములనుండి దేవతాస్త్రీలను దెచ్చియుంచినాను. వారలకు నాప్రియపత్నియగు మందోదరికి నధిపురాలవు కమ్ము. అనఁగా నాగృహమున కీరూపమున విజయంచేసి మాసేవల నంగీకరించి మమ్ముఁ గృతార్థులను జేయుమని తాత్పర్యము.

"లంకా నామ సముద్రస్య మధ్యే మమ మహాపురీ. ౨౧
సాగరేణ పరిక్షిప్తా నివిష్టా నగమూర్ధని,
తత్ర సీతే మయా సార్ధం వనేషు విహరిష్యసి. ౨౯
న చాస్యారణ్యవాసస్య స్పృహయిష్యసి భామిని."

అని మూలము. గ్రహింపఁదగినదియు మనకుఁ దరణోపాయమును జూపునదియు నగునర్థ మియ్యది. లంకానగరము సాగరమునడుమ నొకకొండపై నున్నది. అందుఁగల మహావనములయందు నెందఱో దాసికలు సేవింపఁగా నాచేఁ జేయఁబడు నుపచారముల నంగీకరించుచు విహరింపఁ గలవు. అప్పు డీయరణ్యవాసము నీకు స్మృతిగోచరమే కాకయుండును. అని. ఇందలి సారమేమి? ఇష్టదేవతోపాసనమునకు విజననిర్మలస్థలమావశ్యకము. అందుఁ బర్వతమహారణ్యము లుత్తమములు. నిర్బాధకస్థలమే తపోయోగ్య మనుట నిర్వివాదాంశము.

అందుఁ దద్భక్తులు గూడి యుపచారపూర్వకముగా భగవత్పూజ యొనర్పు టుత్తమము. ఇందు ధ్యానము ప్రధానము కాక పూజ ప్రధానముగాఁ జెప్పఁబడినది. హోమము, జపము, పూజ, న్యాసము అనునవి నాలుగుభాగములు. పూజయే ప్రధానముగాఁ గలవారికి జపాదులు ముఖ్యములు కావు. ఈ నాలుగుభాగములయం దేది యెవ్వనికిఁ బ్రధానమగునో వానికిఁ దక్కినమూఁడును ముఖ్యములు కావని భావము. ఇన్నింటికీ ఫల మొక్కటియే. ప్రధానము దేవతామూర్తి యందు భక్తి. అది యెన్నిమార్గముల నుండిన నుండుఁగాక. వారివారియిష్టము ననుసరించి యది యుండును. కాని దేవతా దర్శనము బాహ్యదృష్టి, అంతర్దృష్టి అనువానిమూలమునఁ జేయఁబడుచుండును. అంతర్దృష్టి ప్రధానమని భావము. సర్వదా తద్గతమనస్కుఁడై యీ నాలుగుపద్ధతులలో నెద్దాని నవలంబించిన నది సత్ఫలప్రదమే యగునని మనము గ్రహించి కృతార్థులము కావలయును.

"పంచ దాస్యస్సహస్రాణి సర్వాభరణభూషితాః. 30
సీతే పరిచరిష్యంతి భార్యా భవసి మే యది."

అని మూలము. ఇందు రావణునిభావము స్పష్టమగును. సాధారణార్థమును మఱచి విశేషార్థమునే యూహింపుఁడు. "హే సీతే యది (త్వమ్) మే భార్యా యది భవసి,తదా సర్వాభరణభూషితా దాస్యః పంచసహస్రాణి పరిచరిష్యంతి (త్వాం)" అని యన్వయక్రమము. నాకు జననీ! నీవు భా = తేజస్సుచే, ఆర్యా=పూజ్యురాల వగుదువేని, నాకడనుండు నైదువేలదాసికలు నీకు సేవచేయుదురు. ఇందుఁ దేజోరూపధ్యానమే చెప్పఁబడినది. ఇంతకు ముందు వ్రాసిన "తటిల్లేఖాతన్వీం" అనుశ్లోక

మునఁ బరమానందలహరి వగునిన్ను మహాత్ములు చూచుచున్నారు. అనుధ్యానమే యిందును గలదు. దీనిచే బాహ్యపూజాదులకంటె ధ్యానయోగమే యుత్తమోత్తమమని చెప్పఁబడినది.

"న హి ధ్యానేన సదృశం పవిత్రమిహ విద్యతే,
శ్వపాకేష్వపి భుంజానో ధ్యానేనైవాత్ర లిప్యతే.
ధ్యానమేవ పరో ధర్మో ధ్యానమేవ పరం తపః,
ధ్యానమేవ పరం శౌచం తస్మాద్ధ్యానపరో భవేత్.
సర్వపాపప్రసక్తోఽపి ధ్యానం నియతమభ్యసేత్,
సర్వదా ధ్యానయుక్తశ్చ తపస్వీ పంక్తిపావనః."

ఆత్రేయస్మృతి, ౪-అధ్యాయము.

ప్రతివిషయమును దెలుపునపు డిద్దానికంటె నుత్తమము లేదని పల్కుట సాజమే. కాని యించుక యోజించిన నిది యుత్తమోత్తమమని తేలకపోదు. యోగమనఁగా ధ్యానరూపమే కదా. ముక్కుమూయుటయే యందు ముఖ్యమా. ఇష్టదేవతామూర్తిని మనోవీథి నిలిపి తదేకదృష్టి నుండుటయే కదా యోగాభ్యాసఫల మనంబడును. కనుక "వ్రతానా ముత్తమవ్రత" మ్మన్నయట్లు గాక యిది ప్రప్రధానమనియే మనము తలంపవలయును. ప్రకృతము రావణుఁడు జనసీ! నీవు నాయింటికి విజయంచేయుము. నీయీ బాహ్యరూపమును గన్నులకఱవుదీఱ నావారలెల్లఁ జూతురు. నేను నానందింతును. నామూలమున నెందఱో త్వత్సేవాఫలమును గాంతురు. అని యాతనిహృదయమని మన మెఱుంగవలయును. ఇందు ఁడి గ్రహింపవలసినవిషయము.

ఉపాసకుఁడు సద్గురుముఖమున మంత్రమును గ్రహించి దానిని జపించుచు బహిర్ముఖములుగానుండు మనోవృత్తిని మంత్రాధిదేవతయందును మంత్రజపసంఖ్యయందును నిలిచియుండఁ జేయవలయును. ఇదియే భగవద్గీతాశాస్త్రమునందు

"శనైశ్శనైరుపరమేద్బుద్ధ్యా ధృతిగృహీతయా
ఆత్మసంస్థం మనః కృత్వా న కించిదపి చింతయేత్. ౨౫
యతోయతో నిశ్చరతి మనశ్చంచలమస్థిరం,
తతస్తతో నియమ్యైతదాత్మన్యేవ వశం నయేత్." ౨౬

అను వాక్యములచేఁ జెప్పఁబడినదని యెఱుఁగవలయును. ఆ మీఁద జపసంఖ్యయం దున్నవృత్తిని మరలించి దేవతయందే నిలుపవలయును. ఆయభ్యాసము దృఢత్వము నొందినమీఁద దేవతామూర్తిని తేజఃపుంజముగాఁ గాంచుట కభ్యసింపవలయును. అది చిరకాలమునకో కొన్నిజన్మములకో సిద్ధించును. అదియే యోగఫలము. తపఃఫల మదియే. అను నీవిశేషవిషయమునే యీభాగమునుండి మనము గ్రహింపవలయును. ఈవిషయమే యాజ్ఞవల్క్యస్మృతియం దీరీతిగాఁ

"వీణావాదనతత్త్వజ్ఞః శ్రుతిజాతివిశారదః,
తాలజ్ఞశ్చాప్రయాసేన మోక్షమార్గం నియచ్ఛతి." ౧౧౫

ప్రాయశ్చిత్తకాండము.

జెప్పఁబడినది. "తత్స్వరూపజ్ఞశ్చ తదనువిద్ధబ్రహ్మోపాసనతయా తాలాదిభంగభయాచ్చిత్తవృత్తే రాత్మైకాగ్రతాయాః సుకరత్వా దల్పాయాసేనైవ ముక్తిపథం నియచ్ఛతి ప్రాప్నోతి" అని విజ్ఞానేశ్వరభట్టారకుఁడు. సంగీతపాఠకుఁడు వీణావాదనము శ్రుతి షడ్జాదిజాతులు తాలము అనువానియందుఁ

దనచిత్తము నిలుచునట్లు చేయును. ఆయభ్యాసమే యోగముగా మార్చిన సులువుగా ముక్తిని బడయును. అనఁగా భావమేమి? సంగీతపాఠకుఁడు యోగియే యగును కాని భావమున భేదము గలదు. ఆతఁడాయభ్యాసమును భగవంతునిపై మరలించిన నిమేషమాత్రమున ముక్తుఁడు కాఁగలఁడు. ఇదియే యోగాభ్యాస మనఁగా. చెవులు ముక్కు మూసి వేషధారులు ఛాయాపటములఁ దీయించుకొనుట కాదు. ఈవిషయమును జక్కఁగా నెఱింగి యేమంత్రము జపించినను దేవతానుగ్రహము కరతలామలక మగునని యెఱుంగవలయును. లేకున్న మంత్రజపాదులకు ఫలమైహికము అత్యల్పము నగును. ఈ వాక్కులు జానకి యెఱింగియుఁ బ్రాకృతులకు నీతి బోధించు బాహ్యావర్తనము గాపాడఁబూని క్రుద్ధయైనట్లు పలుకుచున్నది.

"సర్వలక్షణసంపన్నం న్యగ్రోధపరిమండలం. 33

సత్యసంధం మహాభాగమహం రామమనువ్రతా."

అని మూలము. సామాన్యార్థము స్పష్టము కదా. రాముని వటవృక్షముగా నిందు జానకి రావణునకుం దెల్పెను. ఏల? శ్రీరాముని భగవంతునిగా నన్ను మహాప్రకృతింగా నెఱుంగుమా యని తెల్పుటకే. ఎట్లు? వటబీజ మత్యల్పము. దాని ఫలమగు వృక్ష మపారశాఖాసమావృతము. అట్లే పరమాణువుగా నుండునది భగవద్రూపము. తలంచుకొన్న క్షణమాత్రమున సకలలోకముల వ్యాపింపఁగలదు. అనఁగా సకలభూతాశ్రయమని భావము. అట్టిదాని ననుసరించినదాన ననఁగా సర్వత్ర వ్యాపించుదానను. నీయింటియం దుందును. ఇందు నుందును. పెక్కేల? ఎల్లతావుల నుందును. అను భావమును సీత తెల్పెనని మన మెఱుంగవలయు. ఇందు గ్రహింపఁదగువిషయ మేది?

వటబీజము నాశ్రయించు టెట్లు? వటవృక్షమునే యాశ్రయింపవలయు. దాన భవదుఃఖము నివర్తించును. మనశ్శాంతి చేకూరు. పిదప దీనికెద్ది బీజమని యాలోచింపవలయును. అత్యల్పతమమగు తద్బీజము గోచరించును. దాని నాశ్రయించు నుపాయము తోఁచును. అట్లే తొలుదొలుత భగవతి నుపాసించి తత్ఫలముగా భగవంతు నెఱింగి తదాశ్రయణమున మానవుఁడు తరించును. అంతియగాని గత్యంతరము లేదు. సకలదేవతాదులు వటశాఖలవలె ననంతములుగానున్న నొక్క-మూలమునం దాధారపడినవి. అనఁగాఁ బ్రకృతిమయములే యని యెఱుంగవలయు. ప్రకృత్యతీఁ డొక్క-భగవంతుఁడే యని మన మెఱుంగవలయును.

"త్వం పునర్జంబుకస్సింహీం మామిచ్ఛసి సుదుర్లభాం. 3౬

నాహం శక్యా త్వయా స్ప్రష్టుమాదిత్యస్య ప్రభా యథా."

అను మూలమున సీతాదేవి రావణునకుఁ గలభ్రాంతిని దొలఁగించి తనతత్త్వమును దెలుపుచున్నది. జంబుకశబ్ద మల్పబుద్ధిద్యోతకము. రావణా! యల్పమతివయి లంకలో నుపవనముల న న్నర్థింపఁ గోరుచున్నావు. అది వదలుము. ఒక్క- లంకోపవనాదులయందే కాక సర్వస్థలముల నుండుదానను. అల్పబుద్ధులకు భయంకరురాలను. ఇట సింహీశబ్దము భయంకరార్థద్యోతకము. ఇట భావ మేమనఁగా: నల్పబుద్ధు లత్యల్పవాంఛలను గోరి న న్నారాధించిన వారలకు భయంకరాకారమునఁ గనంబడి వారితపస్సును బాడుచేయుదును. ఉత్తమబుద్ధులు నాకరుణనే కోరుదురు. వారలకు సౌమ్యరూపమున దర్శనమిచ్చి కృతార్థులను జేయుదును. కనుక నన్ను ననఁగా నాసత్యరూపమును స్పృశింపఁ జాలవు. అనఁగా నట్టిరూపము నీవంటివారు

కానఁజాలరు. ఆదిత్యస్య ప్రభా యథా = సూర్యప్రకాశము దర్శనయోగ్యమే కాని స్పృశింప నర్హమా? అట్లే నేను రూపధారిణినిగాఁ గనంబడుదునే గాని రూపనామములు నాకును భగవంతునకును లేవు. అన్ని రూపములు అన్ని పేరులు నావియే. మే మిరువుర మవినాభావసంబంధము కలవారము. అని సీత బోధించెనని మనము తెలిసికొనవలయును. దీనిచే రావణుఁడు కొనిపోయినసీత కృత్రిమసీతయే యని తేలుచున్నది. లేకున్న మహాపతివ్రత సీత నన్ను ముట్టుకొనఁజాలవన్నమాట దబ్బర అయే యగును గదా. కనుక నిదియే యథార్థ మగునర్థమనియే మనము నమ్మవలయును.

"పాదపాన్ కాంచనాన్నూనం బహూన్ పశ్యసి మందభాక్. ౨౭
రాఘవస్య ప్రియాం భార్యాం యస్త్వమిచ్ఛసి రావణ."

అని మూలము. వాల్మీకిమహాముని యీరామాయణమూలమున లోకులకు సకల విషయములను దెలుపఁ దలఁచినవాఁడు కావున నిపుడు సీతావాక్యములమూలమున స్వప్నఫలములను దెలుపుచున్నాఁడు. మృతి యెవ్వారికి సమీపమున నుండునో వారికి స్వప్నమునందు బంగారువృక్షము లనేకము లగపడును. అవి కనఁబడఁగనే తనకు మృతి చెంతనే యున్నదని భావించి వారు సంసిద్ధులు కావలయును. ప్రకృతమున కిది యెట్లు లన్వయించుననఁగా: రావణా! బంగారువృక్షములను జూచినట్లు నన్నుం గాంచితివి. ఇఁక నీకు మృతి సమీపమున నున్నది. నీకోరికలు ఫలించును. అని యన్వయించిన సరిపడును. ఇట్లే తక్కినవియు నని తలంపఁజను. మఱియు సీతాదేవి రావణునకు భావివృత్తాంతముఁ దెలుపుచున్నది.

"తస్మిన్ సహస్రాక్షసమప్రభావే
రామే స్థితే కార్ముకబాణపాణౌ,
హృతాపి తే௨హం న జరాం గమిష్యే
వజ్రం యథా మక్షికయావగీర్ణం." ౪౦

అని మూలము. ఇందుఁ గలవిశేషార్థ మెట్టిదనఁగా: ఈయుప్పు గింజయని యీఁగ వజ్రమును మ్రింగినట్లు నాయీరూపము నిజమైన సీతారూపమనుకొని భ్రాంతిపడి లంకఁజేర్చ నెంచుచున్నాఁడవు. నా వాస్తవరూప మదృశ్యము. ఇది ఛాయారూపము. కాని యీరూపమునే ధ్యానించిన లాభములేదు. మనోవీథి నాతేజోరూపమును ధ్యానింపుము. అని తెలుపుచు నీకీరూపమునఁ గలుగఁగలఫలముల వినుమని తెలుపుచున్నది. నీవీరూపము నెత్తుకొనిపోవుదువు. భగవంతుఁ డగుశ్రీరాముఁడు ధనుర్బాణముల ధరించి నిలువఁగలఁడు. అపుడు నీ మనోరథము సిద్ధించును. "సహస్రాక్షసమప్రభావే" ఇంద్రునితో సరియగుప్రభావముగలవాఁ డనునది సాధారణమగు నర్థము. "సహస్రాక్ష స్సహస్రపాత్" అను శ్రుతిచెప్పిన భగవంతుఁడని యర్థము. ఆతనికి రూప మెక్కడిదందురేమో ప్రకృతి యాతని నెడఁబాయదు. సీత తదంతరమున నున్నది. అనఁగాఁ దద్రూపమున నున్నది. రామరూపము భక్తులకు సేవార్థము కల్పితమని సారము.

"ఉపాసకానాం కార్యార్థం బ్రహ్మణో రూపకల్పనా"

యనునది యెల్లరకు విదితమే కదా. ఇపుడు శ్రీరాముఁడు సగుణబ్రహ్మ మనఁబడునని భావము. రాముఁడు ధనుర్బాణములఁ దాల్చి నిలిచి నిన్ను వధించునని సీత సూచించెను.

"తాం వేపమానా ముపలక్ష్య సీతాం
స రావణో మృత్యుసమప్రభావః,
కులం బలం నామ చ కర్మ చ స్వం
సమాచచక్షే భయకారణార్థం." ౬౦

అని మూలము. ఛాయారూపిణియగు నాజానకి యిట్లు లుపదేశించి భయంపడ నేలయని ప్రశ్నింతురేమో వినుఁడు. శ్రీరామలక్ష్మణులు వచ్చుకాలము సమీపించుచున్నది. లంకానగరమునకు వేగ పోవలయును. కబంధాదులకు శాపవిముక్తికాలము సమీపించుచున్నది. దాని కంతరాయము కలుగరాదు. కావున రావణునకు మనోధైర్యము కలుగుట కామె వడంకెను. ఈ యర్థ మెట్లు చెప్ప వలనుపడునందురేమో. పూర్వశ్లోకమునందు

"గాత్రప్రకంప వ్యథితా బభూవ వాతోద్ధతా సా కదళీవ తన్వీ."

అని యున్నది. గాలితాఁకున వణఁకు నరఁటిచెట్టువలె సీత వడఁకెను. అని యర్థము. అరఁటిచెట్టు గాలిసోఁకగా భయంపడునా? అట్లే సీతయు భయంపడినట్లు నటించెనని యీయుపమానమే మనకుఁ దెలుపుచున్నది. కావున నిదియంతయు నటించుటయే గాని వాస్తవము కాదని మన మెఱుంగవలయును. ఇఁకఁ దరువాతివృత్తాంతమును బఠింతము.

రావణుఁడు నిజరూపమును జూపి తన్ను వరింపుమన సీత నిందించుట.

* సీతావాక్యముల నాలకించి రావణుఁడు క్రుద్ధుఁడై పరుషవాక్యముల నిట్లు పలికెను. కుబేరుఁడు నాయన్న. దశకంధరుఁడను. రావణుఁడని నన్నందఱు పిలుతురు. ఎల్లరు

* ఇది నలుబదెనిమిదవసర్గమునఁ గలది.

నన్నుఁ గాంచి భయపడుదురు. ఒకకారణమున నాసవతితల్లి కుమారుఁడగుకుబేరునకు నాకుఁ బగకల్గెను. నేనాతని జయించితిని. ఆతఁడు కైలాసపర్వతమున నున్నాఁడు. నేనిపు డాకాశమునఁ దిరుగుచున్న విమానము కుబేరునిపుష్పకమే. నాకుఁ గోపము కలిగెనా యింద్రాదులు భయపడి పాఱిపోవుదురు. వాయువు నేనుండుతావులఁ జల్లఁగా వీచును. సూర్యుఁడు లక్ష్మే యని తలంపుము. తుదకుఁ జెట్లయాకులు గూడ నన్నుంగాంచినఁ గదలవు. సముద్రాంతరమునఁ ద్రికూటాద్రిపయి నుండులంక పట్టణవర్యము. దానికోటలు వర్ణనాతీతములు. సకలసంపదలనది విలసిల్లుచుండును. జానకీ! నీవందు వసింతువేని మనుష్యాంగనల నించుకయు స్మరింపకుందువు. అందు నీవు దివ్యభోగముల నన్నుంగూడి యనుభవింతువేని మానవుఁడై యల్పాయుర్దాయము గలరాము నెంతమాత్రము తలంపవు. దశరథుఁడు ప్రియకుమారుని భరతుని రాజ్యమున నిలుపుకొని జ్యేష్ఠుఁ డగురాము నడవులకుఁ బంపినాఁడు. అట్టిరాముఁ డెక్కడ? నే నెక్కడ? అట్లు రాజ్యభ్రష్టుఁడై యడవిపాలై పరాక్రమాదులులేని రామునిం గూడి నీవేమి చేయఁగలవు? నేను రాక్షసరాజను. నీవై నన్నుఁ గోరవలసియుండ నేనే మన్మథశరపీడితుఁడనై వచ్చి ప్రార్థింపఁగా నిరాకరించుట నీకుఁ దగదు. రామునకు భయంపడి నన్ను నిరాకరించినను వోలుత నిరాకరించి మరల నూర్వశి పురూరవుని గోరినట్లు నీవు పశ్చాత్తప్తురాలవు కాఁగలవు. వరవర్ణినీ! కేవల మానవమాత్రుఁ డా రాముఁడు. రణమున నాకు సాటియా? కనుక నతనికి నీవు భయంపడవలదు. నీభాగ్యవశమున నేను లభించితిని. నన్నంగీకరింపుము.

అని రావణుఁడు పలుకఁగా విని క్రోధాతిరేకమునఁ గన్నులెఱ్ఱకాఁగా మహాసాధ్వి కావున నించుకంతయు జంకక కఱకుమాటల నతని కిట్లు బదులుచెప్పెను. భువనవంద్యుఁ డగు కుబేరుఁడు నాకు నన్నయని చెప్పుకొను నీవెట్టిపాపమున కొడిగట్టితివి? రావణా! నీవి ట్లింద్రియలోలుఁడవగుట చిత్రము. ఇట్టి నీవు ప్రభువుగానుండు రాక్షసులు సత్యముగా నశింతురు. శచీదేవిని జెనకియైనఁ బ్రాణముల నిలుపుకొనవచ్చును. కాని శ్రీరామపత్ని న న్నపహరించితి వేని ప్రాణము లుండవుసుమీ! ఇంద్రునివజ్రాయుధనిహతుల కోర్వవచ్చుఁగాని నాయట్టిపతివ్రత నవమానించి అమృతమును బానముజేసియు మృతినొందక బ్రదుకుట దుర్లభము సుమా! యని పలికెను.

మహాశయులారా! ఈభాగమును నిపుణముగాఁ బరిశీలింపవలయు. సీతావాక్యములయందలి విశేషార్థము రావణుని పలుకులఁ గలయంతరర్థము తెలిసికొనవలయును.

"భ్రాతా వైశ్రవణస్యాహం సాపత్న్యే వరవర్ణిని,
రావణో నామ భద్రం తే దశగ్రీవః ప్రతాపవాన్." ౨

అని మూలము. కుబేరునకు నేఁ దమ్ముఁడను. మాఱుతల్లి కొడుకను. తండ్రి యిరువుర కొక్కఁడే. రావణుఁడని నన్నందురు. పదితలలు గలవాఁడను. జానకీ! నీకు భద్రమగుఁగాక. ఇదేల? శ్లోకము కుదురక మహర్షి చేర్చెననవచ్చునా? అట్లనుట మహాపరాధము కదా. కుబేరునిప్రస్తావ మిపుడేల? దాని విమర్శింతము. సీతాదేవి రావణునెదుట నున్నది. రావణుఁడు దేవీభక్తుఁడు. తనయుపాసన మంబమది కెక్కెనో లేదో యని సంశయించి భగవతీభక్తులలోఁ బరిగణింపఁబడుచు

ఖ్యాతివహించిన కుబేరునిపేరు దెల్పి వానితమ్ముఁడ నేనే నని తెలుపుకొనియెను. ప్రమాణములఁ జూడుఁడు.

"తల్లోకపూర్వభాగస్థే యక్షలోకే మహాద్యుతిః. ౭౯
యక్షేంద్రో వసతి శ్రీమాన్ తద్ద్వారద్వంద్వమధ్యగః,
నిధిభిశ్చ నవాకారైర్వృద్ధివృద్ధ్యాదిశక్తిభిః. ౮౦
సహితో లలితాభక్తాన్ పూరయన్ ధనసంపదా,
యక్షీభిశ్చ మనోజ్ఞాభిరనుకూలప్రవృత్తిభిః. ౮౧
వివిధైర్మధుభేదైశ్చ సంపూజయతి చక్రిణీం,
మాణిభద్రః పూర్ణభద్రో మణిమాన్ మణికంధరః. ౮౨
ఇత్యేవమాదయో యక్షసేనాన్యస్తత్ర సంతి వై."

లలితోపాఖ్యానము, 3౮-అధ్యాయము.

శ్రీచక్రమునందు ముక్తాసాలనీలమణిసాలాంతరమున నింద్రాది లోకపాలకు లుండురు. వారు భగవతీసేవకులు. సర్వదా పరమేశ్వరీభక్తులకు సర్వరీతి వరము లొసంగుచుండువారు. కాననే రావణుఁడు కుబేరునితమ్ముఁడ నని తెల్పుకొనుచున్నాఁడు. అట్టి నీభద్రుఁడను. నీకు మేలు గలుగుఁ గాక. నేను భక్తుఁడనని నమ్మవలయు. నాపూజవలన నీకు మేలుగలుగును. అనఁగా లోకమున ఖ్యాతిగలుగును. నామేలుకోరినదేవతవు కాన ననుగ్రహించుమని భావము సూచింపఁబడియెడిని.

"యస్య తత్పుష్పకం నామ విమానం కామగం శుభం,
వీర్యాదేవార్జితం భద్రే! యేన యామి విహాయసం." ౬

అని మూలము. సామాన్యార్థము స్పష్టము. కుబేరుని జయించి పుష్పకమును సంపాదించితిని. ఇష్టానుసార మదిపోవుదు.

మంగళస్వరూపిణీ! దానినెక్కియే తిరుగుచున్నాను. అను నీ వాగ్ధోరణింబట్టి భావిపుష్పకారూఢులై మీరు విహరింతురను నర్థము సూచింపఁబడుచున్నది. భద్రసౌమ్యప్రభృతిశబ్దములు మర్యాదనే తెలుపునవికాని కామాతిరేకమును దెలుపునవి కావు. "ఓ కల్యాణీ! లంకను విజయంచేసి నావాంఛితమును దీర్చి నామూలమునఁ గృతార్థులు కాఁదగినవారినెల్ల ధన్యులనుగా నొనరించి పుష్పకమెక్కి దయచేయుమా?" అను రావణునాశయ మిట సంగ్రహముగాఁ జెప్పఁబడినది.

"తత్ర త్వం వసతీ సీతే రాజపుత్త్రి మయా సహ,
న స్మరిష్యసి నారీణాం మానుషీణాం మనస్వినీ. ౧౩
భుంజానా మానుషాన్ భోగాన్ దివ్యాంశ్చ వరవర్ణిని,
న స్మరిష్యసి రామస్య మానుషస్య గతాయుషః." ౧౪

అని మూలము. విశేషార్థమును దెలిసికొందము. తత్ర వసతీ త్వం=ఆ లంకానగరముననుండి నీవు, మయా = నాచే నర్పింపఁబడు, మానుషాన్ దివాంశ్చ భోగాన్=మానవసుఖదివ్యసుఖములను, భుంజానా = అనుభవించుదానవై, మానుషీణాం నారీణాం = మనుష్యకాంతలను, (ద్వితీయార్థమున షష్ఠి) న స్మరిష్యసి = స్మరింపవు. మానుషస్య = నరరూపము నవధరించినట్టియు, గతాయుషః = పదునొకండువేలయేండ్ల యాయుస్సు గల్గిన, రామస్య = భగవంతుని సంబంధుల మగువమ్ము, స్మరిష్యసి = తలంతువు. మానవలోకమునఁ గలభక్తులలో నుత్తముల మగువమ్ము మాసేవామూలమున నెఱింగి తక్కిన భక్తులను స్మరింపకయే యుందువు. శ్రీరాముఁడు పదునొకండు వేలవత్సరములు భూమి నరరూపమున నుండ నవతరించిన

వాఁడు. అంతకాలము మానవకాంతలు నిన్నారాధింతురు. కొలఁదిదినములు మాలంకలో నివసించి మమ్ము ధన్యులనుగాఁ జేసి పుష్పకవిమానము నారోహించి దయచేయుమా యని రావణుఁడు ప్రార్థించెనని యెఱుంగందగు.

"స్థాపయిత్వా ప్రియం పుత్రం రాజ్ఞా దశరథేన యః,
మందవీర్యస్సుతో జ్యేష్ఠస్తతః ప్రస్థాపితో హ్యయం. ౧౫
తేన కిం భ్రష్టరాజ్యేన రామేణ గతచేతసా,
కరిష్యసి విశాలాక్షి తాపసేన తపస్వినా. ౧౬
సర్వరాక్షసభర్తారం కామాత్స్వయమిహాగతం,
న మన్మథశరావిష్టం ప్రత్యాఖ్యాతుం త్వమర్హసి. ౧౭
ప్రత్యాఖ్యాయ హి మాం భీరు పరితాపం గమిష్యసి,
చరణేనాభిహత్యేవ పురూరవసమూర్వశీ. ౧౮
అంగుళ్యా న సమో రామో మమ యుద్ధే స మానుషః,
తవ భాగ్యేన సంప్రాప్తం భజస్వ వరవర్ణిని." ౧౯

అని మూలము. వరుసగా నొక్కొక్క శ్లోకమునకు నర్థవిశేషములం బరిశీలింపుఁడు. మందవీర్యః = ముదుసలితనముచే వీర్యహీనుఁడై, "స్థాపయిత్వా అప్రియం పుత్రం" అని పదవిభాగము. ప్రియుఁడు కాకున్నను విధిలేక భరతునిరాజ్యమునందు, రాజ్ఞా= అంతర్యామివగు నీచేతఁ బురికొలుపఁబడినవాఁడైన దశరథుని చేత, జ్యేష్ఠస్సుతః=సర్వేశ్వరుఁ డగుభగవంతుఁడు సర్వక్రూర రాక్షసాదిసంహారముకొఱకు, ప్రస్థాపితః = అడవికిఁ బంపఁబడియెను. దశరథుఁడు భరతునిరాజ్యమునం దుంచుట కిష్టపడక పోయినను భగవతివగు నీవు ప్రోత్సహింపఁగా సర్వదుష్టరాక్షసుల నిర్మూలించుటకై దండకారణ్యములకుఁ బంపఁబడినవాఁడు

రాముఁడని రావణునాశయము. మారీచుఁ డిహితమే యుప దేశించెను గదా. రావణుఁడు చిరకాలముగాఁ దనవిముక్తికై ప్రయత్నించుచున్నవాఁ డనుట ఉత్తరకాండము తెలుపును.

భ్రష్టరాజ్యేన = శత్రురాజ్యములఁ బాడుచేయునట్టి, గతచేతసా=మాయోపాధిమూలమున నీశ్వరుఁడైన శ్రీరామమూర్తి కంతఃకరణము కలుగదు కావున నంతఃకరణము లేని వాఁడు. ఈ యర్థమునందు"న తస్య కార్యం కరణంచ విద్యతే" అను శ్రుతి ప్రమాణము. తాపసేన=తాపసులకుఁ బ్రభువగు, తపస్వినా=తపోవేషము నూనినరామునితో, సహ=కూడ, త్వం= నీవు (నా యీ విజ్ఞాపనమును), కరిష్యసి కిం=చేయుదువా? అనఁగా

"మయాధ్యక్షేణ ప్రకృతి స్సూయతే స చరాచరమ్."

అను భగవద్వాక్యము ననుసరించి నిర్గుణునిసాన్నిధ్యమున నీవే కదా సృష్టిస్థితిసంహారముల నొనరించుదానవు. అట్టి నీవో జానకీ! నాయీ ప్రార్థనమును జెల్లింపుమా యని రావణుఁడు వేఁడెను. ని న్నాశ్రయించిన నన్ను ధన్యుంగాఁ జేయుమా యనియే యిందుఁ గలసారము. "సర్వరాక్షసభర్తారం కామాత్స్వయ మిహాగతం, మాం మన్మథశరావిష్టం ప్రతి ఆఖ్యాతుం నార్హసి." ఇందుఁ జెప్పఁబడినకామము చతుర్విధపురుషార్థములలోనిదని యెఱుంగవలయు. నీకు భృత్యుఁడ నయ్యెదనను నదియే ఆకామము. సకలరాక్షసప్రభుఁడనై నాయంతట నే వచ్చిన నన్నుఁ గామార్తునింబోలె నీవు (నాకిష్టదేవతవు) చెప్పఁ దగదు. నాయీవాంఛిత మీడేర్పవలయునని రావణునిహృద

యము. పూర్వము కాముఁడగు పురూరవసుని ఊర్వశి పాద ప్రహారమున నదలించి పశ్చాత్తాపము నొందెననుట న్యాయ్యమే. నిష్కాముఁడను, నీపాదభక్తుఁడ నగు నన్నుఁ దల్లివగు నీవు దిరస్కరించి పరితాపమొందుదువనుట యుక్తము కాదు. శ్రీరాముని వదలియుండఁ జాలననుజానకిని బ్రార్థించుచున్నవాఁడు. ఎట్లనఁగా; "యుద్ధే యస్య అంగుళ్యా సమో నాస్తి, యస్సరామః మానుషః తం మమ భాగ్యేన సంప్రాప్తం భజస్వ." అని యన్వయము. ఏ శ్రీమన్నారాయణమూర్తి మనుష్య లోకమున నవతరించెనో ఆభగవంతుని వ్రేలికి సమానుఁ డెవ్వఁడు లేఁడు. ఆశ్రీరాముఁడు నాయదృష్టవశమున లంకకు రాఁగా నామహాత్ముని సేవింపుము. అనఁగా నోజానకీ! నీవు లంకకు రాఁగా నీకారణమున లంక కాశ్రీరాముఁ డరుదెంచును. అంతట నాకార్యములు ఫలించును. ఆమహాత్ము ననుసరింపుమూ యని తనయాశయమును దెలిపెనని భావము.

"అవశ్యం వినశిష్యంతి సర్వే రావణ రాక్షసాః,
యేషాం త్వం కర్కశో రాజా దుర్బుద్ధిరజితేంద్రియః." ౨౨

అని మూలము. రావణునాశయ మెఱిఁగినసీత లోకదృష్టిచే నెఱుంగఁదగినట్లు పలుకుచు స్వాభిప్రాయమును గూఢముగఁ బలుకుచున్నది. రావణ! నీవంటి దుర్బుద్ధి వగురాజునకు వశంగతు లగురాక్షసులు మృతినొందుదురు. ఏల? జితేంద్రియుఁడవు కావు. నీమూలముననే దుష్టరాక్షసులు నాశమొందుదురు. నీవు కూడనని యర్థము ధ్వనించును. అనఁగా సర్వరాక్షసులఁ దొలుతఁ జంపి పిదప నిన్నుంగూడ శ్రీరాముఁడు వధించునని భావము.

ఇంద్రియాణాం జయే యోగం సమాతిష్ఠేద్దివానిశం,
జితేంద్రియో హి శక్నోతి వశే స్థాపయితుం ప్రజాః." ౪౪
మను, ౭-అధ్యాయము.

అను నీమనుస్మృతియు నీరామాయణార్థమునే తెలుపుచున్నది. స్మృతులసారమంతయు నీరామాయణమునం దిమిడియే యున్నది.

"అపహృత్య శచీం భార్యాం శక్యమింద్రస్య జీవితుం,
న చ రామస్య భార్యాం మామపనీయాస్తి జీవితం. ౨౩
జీవేచ్చిరం వజ్రధరస్య హస్తాచ్ఛచీం ప్రధృష్యాప్రతిరూపరూపాం,
న మాదృశీం రాక్షస దూషయిత్వా పీతామృతస్యాపి తవాస్తి మోక్షః.

అని మూలము. సీతాదేవి స్వాభిప్రాయమును భావిఫలమును దేటపఱచుచున్నది. ఇంద్రునిభార్య నపహరించియైన బ్రదుకవచ్చు. శ్రీరామునితేజస్సుచేఁ బూజ్యురాలనగు మహాలక్ష్మి నపహరించి జీవింప నవకాశముకలవాఁ డుండఁడు. రావణా! ఇది శ్రీరామునితేజస్సు. అనఁగా భగవంతునికళయేకదా భగవతి. అట్టి నన్నపహరించిన నీకు నీవనుకొనినట్లే జీవితము లేదు. అనఁగా బ్రదుకవు. శచీదేవి మహాపతివ్రత. ఇంద్రుని జయించి యతని చెఱఁబెట్టినపుడేల మహాకాముకుఁ డగురావణుఁడా శచీదేవిని బలవంతముగాఁ దీసికొనిరాలేదు? ఆతని కింద్రుని కంటె బలవద్విరోధి లేఁడుకదా.ఏల యతనిభార్యను అపహరింపలేదో.దీనింబట్టియే సీతాపహరణము తన మృతికొఱకేయని స్పష్టమగును. ఆభావము నెఱింగియే సీత నీకిఁక బ్రదుకు లేదని తెల్పెను. మరల నీవిషయమునే జానకి స్పష్టము చేయుచున్నది

ఇంద్రునినుండి తత్పత్నినెడఁబాపి కొంతకాలముజీవించినను జీవింపవచ్చును. కాని నావంటిదాని ననఁగా శ్రీరామప్రకృతి నపహరించి నీవమృతపానముచేసినను మోక్షములేదు. రావణా! నన్నపహరింతువు. మృతినొందుదువు. కాని నీకు మోక్షములేదు. ఏల యనఁగా నీ కింకొకజన్మము కలదు. ఇది రెండవజన్మము కదా. మూఁడవజన్మమునఁగాని ముక్తి దొరకదు. నాయాధనమున ముక్తి దొరకునని యూహించుచున్నావేమో. అది యుళక్కి. వేఱొకజన్మమున నది నీకుఁ గల్గింతునని సీతాభావము. ఇట్టు లీభాగమున నర్థమును మనము గ్రహించిననే శ్రీసీతారాములమహాత్త్వము తేటపడును. దాన మనకు భక్తి నిలుకడఁగాంచును. అదియే మనకుఁ దరణోపాయమును బ్రసాదించును. ఈభాగమునందు నధ్యాత్మరామాయణమున విశేషమేదియు లేదు. ఈయర్థమే సంగ్రహముగ నందును జెప్పఁబడినది. తరువాతివృత్తాంతమును బరికింతము.

సీతాపహరణము.

* రావణుఁడాజానకీవాక్యముల నాలకించి కోపమున హస్తముపై హస్తమునుగొట్టి భయకృద్రూపమును ధరించెను. మఱింతకఠినముగా నిట్లు పలికెను. వెఱ్ఱిదానా! నాబలపరాక్రమముల నెఱుంగవు. ఆకసమున నిలిచి రెండుచేతులతో నీభూమి నెత్తుదు. సముద్రజలమును ద్రావి నిశ్శేషము గావింతు. మృత్యువును జంపుదు. ఎన్నియని వినిపింతును?

---

* ఇయ్యది నలువదితొమ్మిదవసర్గమునఁ గలదు.

వెఱ్ఱిదానవు. నావార్త నీవెఱుంగవు. కామరూపము కలవాఁడను. ఏమి కోరినను వానినెల్ల నిచ్చువాఁడను. నీకుం దగిన వాఁడను. నాయాకారమును దిలకింపుమా. అని కన్నులగ్నిగోళములవలెఁ గాఁగా సౌమ్యమగు నారూపమును వదలి యమునివంటి భయదరూపమును ధరించెను. దాని కనురూపముగా నాయుధాదులుండెను. ఆరూపమున నాక్రూరదృష్టుల నాపతివ్రతారత్నమును బరికించి యీనారూపమును గాంచి దైన నన్నుఁ జేపట్టునేమో యను తలంపున నిలుచుండెను. మరల నాజానకింగని యిట్లు పలికెను. జానకీ! త్రిలోకవిఖ్యాతుఁడగు పతికావలయునని కోరుదువేని నన్నుం గైకొనుము. నీకుందగినవాఁడను నేను. చాలకాలమునకు నీకుఁ దగినవాఁడను నేను దొరకితిని. కావున నన్నంగీకరింపుము. ఎపుడుగాని నీకప్రియమగు కార్యమును జేయను. మనుష్యుఁడగు రామునిపై మనస్సు వదలి నాయందు స్నేహము నునుపుము. సీతా! నీకేదియుఁ దెలియదు. కాని సర్వము తెలిసినదాననని నీవే యనుకొనుచున్నదానవు. ఒక స్త్రీవాక్యమునకై సమృద్ధరాజ్యమును వదలి సుహృత్తుల నెడఁబాసి క్రూరమృగసంకీర్ణమగు నీమహాటవిం దిరుగుచున్నాఁడు కదా. రాజ్యభ్రష్టుఁడై యేకార్యము చేయక యల్పాయుష్కుఁడయి యున్న యా రామునియందు నేమంచితన మున్నదని ప్రీతిగలదానవుగ నున్నావు? అని పలికి దుష్టాత్ముఁడు కావున దగ్గఱకుఁ బోయి బుధగ్రహ మాకాశమునఁ జరించు రోహిణింబట్టునట్లు తానా సీతను బట్టుకొనెను. పూర్వమునఁగల శాపమువలన నామె దేహము తనకుఁ దగులకుండునట్లుగా వామకరమున నామె

శిరోజలములను, దక్షిణహస్తమున నూరువులను బట్టుకొనెను. మృత్యువువలె భయంకరుఁడై మహాద్రిభంగిఁ గనఁబడుచు భయదదంష్ట్రలు మెఱయఁగానుండు నారావణుఁ డాసీతను బట్టుకొనుచుండఁగాఁ గాంచి దేవతలు భయంపడి పాఱి పోయిరి. అంతర్ధానము లోనగువానికిందగిన యాతని యరదమంతకు మున్ను కనఁబడకయుండి యంతటఁ గనఁబడియెను. వాఁ డంతఁ గఠినవాక్కుల నామెను బెదరించుచుఁ దన యరదముపైఁ గూరుచుండఁబెట్టెను.

పాతివ్రత్యమున మిక్కిలి విఖ్యాతిగాంచిన యాజానకి యట్లు పట్టుపడి దూరాటవినున్న శ్రీరామునిగూర్చి శ్రీరామా యని పేర్కొని యెంతయు విలపించెను. తన్నెంతమాత్రము నంగీకరింపని యాసీతను బోరలాడి దాని నెట్లో రథముపైఁ జేర్చి పయనము సాగించెను. తన్నపహరించుకొని యాకసమునఁ బోవుచుండఁగా నాజానకి మిక్కిలి యార్తయై మత్తుగొన్న యట్లు మనశ్చాంచల్యము గల్గినట్లు గట్టిగా నేడ్చెను. హా లక్ష్మణా! ఖరాసురుని వధముంబట్టి రాక్షసుఁడు కుపితుఁడై నన్నిపు డెత్తుకొని పోవుచున్నాఁడని యిపుడు నీకుఁ దెలి యదు కదా. రఘువంశోద్ధారకా! శ్రీరామా! ఆశ్రితరక్ష ణము నీధర్మము. దానికై యితరులకొఱకుఁ బ్రాణముల నర్పింతువు. ఇట్టి నీవు నిన్నే యాశ్రయించిన నన్నొక్కదురాత్ముఁడు కొనిపోవుచుండఁ జూడకున్నావే. దుర్జన శిక్షకుఁడవు కదా నీవు. వీనినేల శిక్షింపవు? శిక్ష వెంటనే కలుగదు. ఓదురాత్ముఁడా! ఈచెడుపని చేసినయెడల నీపాపకర్మమునకు ఫలము తోడనే కనఁబడదు. పైరు వెంటనే ఫలింపదు కదా. కాలము

రాఁగా నది ఫలించును. అట్లే యీనీపాపము ఫలించుటకుఁ గాలము కారణమైయున్నది. అక్కాలము రావలయును. దుర్జనుఁడవగు నీవు కాలవశమున మతినశింపఁగా నీదుష్కార్యము నొనరించితివి. దీనికి ఫలము నీకుఁ బ్రాణాంతకరమగు నాపద రామమూర్తివలన రాఁగలదు. కీర్తివంతుఁడగు శ్రీరామునిపత్నినగునన్ను నక్కటా! యీరాక్షసుఁడు దొంగిలించుకొని పోవుచున్నాఁడే. కనుక నిత్తఱి మా యత్తకైకయుఁ దద్బంధువులును సంతోషింతురు గాక. జనస్థానమునఁ జక్కఁగాఁ బూచిన యోకొండగోఁగు వృక్షములారా! మిమ్ముఁ బ్రార్థించుచున్నదానను. ఈవార్త త్వరగా శ్రీరామునకుఁ దెలుపుఁడు. ఓప్రస్రవణపర్వతమా! నీకిదె వందనము. నాయీయాపద శీఘ్రమ శ్రీరామున కెఱిఁగింపుమా. పక్షినాదములుగల యో గౌతమీ! నీకు నమస్కరింతును. రావణుని యీదుష్కార్యమును రామున కెఱిఁగింపుమా. ఓవనదేవతలారా! మీకందఱకు మ్రొక్కెద. నాదుష్కర్మము దీనిని నాప్రాణనాథునకుఁ దెలుపుఁడు. వన్యజంతువులారా! పక్షులారా! మిమ్ము శరణుచొత్తును. సీత పరవశత్వమున రావణునిచే నపహరింపఁబడినదని రామునికడ కరిగి తెలుపుదురు గాక. నేను స్వర్గమున నున్నను, యముఁడు పిలుచుకొని పోయిన, నామహాబాహుఁడు శ్రీరామచంద్రుఁడు శౌర్యమున నన్నుఁ దెచ్చుకొనును. అని గట్టిగా ధ్వనిచేసెను. జాలి గలిగించుచు నేడ్చుచుఁ బోవుచుండఁగా నందొక భూరుహమున జటాయువు కనఁబడెను. సీత మాటలు తడఁబడుచుండఁగా వగపెల్లున నోయని పేర్కొని ఆర్యా! జటాయూ!

నన్నుఁ జూడుమా. అనాథంబోలె నన్నీ పాపకర్ముఁడు కొని పోవుచున్నాఁడే. వీఁడు శూరుఁడు. సాయుధుఁడు. వీని నడ్డగింప శక్యముకాదు. నీవింకేమియుఁ జేయవలదు. ఆర్యా! పక్షివర్యా! నాయీవార్తను యథాతత్త్వముగా శ్రీరామలక్ష్మణులకుఁ దప్పక తెల్పుమా అని గట్టిగాఁ జెప్పెను.

మహాత్ములారా! ఈభాగమును బరికింతము. సీత లోకాచారము ననుసరించి దైన్యమును వెలిపుచ్చుచున్నది. కాని తన పలుకులయందు సత్యవార్త నందందుఁ బ్రాజ్ఞులకుఁ గనఁబడఁ జేయుచున్నది. ఆలకింపుఁడు.

"సీతాయా వచనం శ్రుత్వా దశగ్రీవః ప్రతాపవాన్,
హస్తే హస్తం సమారోప్య చకార సుమహద్వపుః." ౧.

అని మూలము. హస్తముపై హస్తమును గొట్టుట యేటి కనఁగా: "అయం చ కోపాకృతివిశేషః" అని గోవిందరాజులు.

"మహాపుణ్యస్య పరమభాగవతాగ్రగణ్యస్య శ్రీహనుమతోఽపి రూపాంతరస్వీకరణసమయే ఆగ్రహాపూర్వకత్వస్య శ్రూయమాణత్వేన ఆగ్రహం వినా క్రూరరూపస్వీకారాయోగాద్రావణోఽపి దేవీనికటే కపట మనుచితమితి మత్వా దేవ్యై స్వరూపం దర్శయితుం స్వసామర్థ్యప్రశంసాపూర్వకం నిజరూపం స్వీకరోతి"

అని మహేశ్వరతీర్థులును వ్రాసిరి. ఇప్పటి రావణునిరూపము శాంతస్థానము. నైజరూపము రజస్తమోగుణఫలము లగు నహంకారాజ్ఞానములకు నిలయము. భిక్షురూప మింకఁ బనికిరాదు. అది సమదర్శనమునకు నాస్పదము. రావణున కిపుడు కావలసినది శాపలబ్ధదేహనాశము కదా. కావున నట్టి దేహము

రాకకు నా గ్రహామూనెను. చేతిపైఁ జేతిని గొట్టుట పౌరుష ద్యోతకము. పౌరుషము క్రోధమూలము.

"ధ్యాయతో విషయాన్ పుంసస్సంగ స్తేషూపజాయతే,
సంగాత్సంజాయతే కామః కామాత్క్రోధోఽభిజాయతే. 62
క్రోధాద్భవతి సమ్మోహస్సమ్మోహాత్స్మృతివిభ్రమః,
స్మృతిభ్రంశాద్బుద్ధినాశో బుద్ధినాశాత్ప్రణశ్యతి. 63

అను గీతాశాస్త్రము ననుసరించి చెడుగులకు మూలము క్రోధమని యేర్పడును. రావణుఁడు జ్ఞాని కదా. అతఁడేల యారూపముననే దేవిని బిలుచుకొని పోవరాదు ? ఈ క్రూరరూపధారణమేల? అని ప్రశ్నింతురేమో. శాంతముగాని వినుఁడు. లోకులకు సన్మార్గమును బోధించుటకే యీ మహాకావ్యమును వ్రాయఁబూనినది. కవిత్వప్రసిద్ధిం గోరి కాదు. ఇదియొక నాటక మనుకొనుఁడు. ఇరుదెగలవారును వేషధారులే. అందొకపక్షము న్యాయ్యము. వేఱొక్కపక్ష మన్యాయ్యముగా నుండినఁగాని న్యాయపక్షము జయించునని రెండవది నశించునని లోకులకు నందును బామరులకుఁ దెలియదు. ప్రాజ్ఞులకిది యక్కఱలేదు. దుష్కార్యము లొనరించినట్లొకపక్షమునఁగల వేషధారులు నటించినఁగాని రెండవపక్షము వారిన్యాయము విజయమందినట్లు తోఁపదు. అధర్మపక్షము నశించినట్లు గూడఁ దోఁపదు. ఇవి రెండును వలయునని భగవంతుఁడు చేయించునవియే. కావున మహాభక్తుఁడు సకలవేదవేదాంగపారగుఁడగు రావణుఁడు భగవదుద్దేశనిర్వహణార్థ మట్లు ప్రవర్తించెనని మనము తలంచిననే కాని సారము తెలియదు. ఇందలి రహస్యమేది? ఐంద్రజాలికుఁడు తాఁజేయఁబోవు కార్యమునకు

ముందొక మాట చెప్పి యొక సంజ్ఞచూపును. ఆ రెండు లేక యున్నఁ బనిసాగదని యతని యూహ. పనిసాగుటకు నీరెండింటికి సంబంధమే లేదు. కాని యిది ప్రాచీనమగు నాచారము.

"లలనా! యీయెలనాఁగఁ బెండ్లియగు వాఁ డాయమ్ము చేదిక్ష్మా
తలనాథుం డిది నమ్మవేని నిజమంత్రప్రౌఢి రప్పింతు నా
నలనాసత్యసమానుఁ జూడుమని పంతం బొప్ప మాయాజపా
కలనాదంభము పూని మాని దిశలం గర్షించి మఘ్ఝా యనన్."

అని వసుచరిత్రమునం దుదాహరణము కనంబడుచున్నది. ప్రత్యక్షముగా నెల్లరు చూడవచ్చును. ఆ యాచారము ననుసరించి మంత్రబలమున భిక్షురూపమును సపరికరముగాఁ గనఁబఱచిన రావణుఁడు దానిని వదలి రూపాంతరమును ధరింపవలయునన్న మరల నా యలవాటును జూపవలయును. దానిని బాటించుటకే హస్తముపై హస్తము గొట్టెను. మఱొక విధముగా సమాధానము చెప్పవచ్చును. ఏకోరికలు లేనిది భిక్షురూపము. తన పని కది సాధనము కాఁజాలదు. వీనికి వాంఛలు గలవు. కావున నావాంఛలు ఫలింపవలయు ననియే సీత నపహరింపఁబూనెను. ఆమెకు భయము గల్గింప వలసియున్నది. తాను క్రోధము తెచ్చుకొన్నఁగాని రూపము భీషణము కాదు. ఎంతటి శాంతునకుంగూడఁ గ్రోధసమావేశ సమయమున రూపము మార్పునొందును. అనఁగా మోము మొదలగునవి నైజవృత్తిని మాని వికారము నొందును. ఇది యందఱకుఁ దెలిసినవిషయమే. కాన నాతఁడు క్రోధమున హస్తద్వయతాడనము చేసెనని మన మూహింపవలయును.

"నోన్మత్తయా శ్రుతౌ మన్యే మమ వీర్యపరాక్రమౌ." ౨

అని మూలము.విశేషార్థమేమనఁగా. ఉన్మత్తయాఽమత్తజనవిరుద్ధారాలవగు (నీచేత), శ్రుతావితి న మన్యే వీర్యపరాక్రమౌ= వీర్యమనఁగా సంగరమున భయము లేకుండుట. పరాక్రమమనఁగాఁ బగవారిని దిరస్కరించుశక్తి. ఈ రెండును నాకుఁ గలవని నీచే వినఁబడలేదని తలంచెదను. అని తన పౌరుష కార్యములను దెలిపి నన్ను "కామరూపిణమున్మత్తే పశ్య మాం కామదం పతిమ్." అని తెలిపెను. రక్కసులకుఁ గోరినవానినెల్ల నొసంగు నన్నుఁ జూడుమా యని వేఁడెను. ఇట్లన్వయించుట క్లిష్టము కాదా యని యడుగుదురేమో. ఉపనిషత్తులలోఁ గొన్ని వాక్యములకు "నాసికాయాః కేశాకర్షణమ్" అన్నట్లు భాష్యములు వ్రాసిరి కదా. అట్లే లోకులకు దురూహాలు కలుగకయుండ విషయమును దెలుపుటకై చేయు కృషి న్యాయ్యమనియే పెద్దలిట్లన్వయించిరని మన మెఱుంగవలయు. ఇట్లు భావించిననే శ్రీరామాయణము సాధారణకావ్యములలోఁ జేరదనియుఁ, బరమపవిత్రగ్రంథమనియు, నిహాపర సాధనమనియు మనకుఁ దోఁచును. లేకున్న భక్తి కుదురుటకు నిందుఁ జోటెద్ది? ఈలాటి యర్థముల కవకాశ మొసంగునది యుత్తరకాండమే యని తలంచి దానిం బఠించునపుడు శ్రద్ధ గలవారు కావలయును.

"రక్తాంబరధరస్తస్థౌ స్త్రీరత్నం ప్రేక్ష్య మైథిలీం,
స తామసితకేశాంతాం భాస్కరస్య ప్రభామివ. ౧౦
వసనాభరణోపేతాం మైథిలీం రావణోఽబ్రవీత్."

అని మూలము. మహాకవి వాల్మీకిమహర్షి యందందుఁ దత్త్వమును దేటపఱచుచుండును. రావణుఁడు నిజరూపమును దాల్చి

సీతను జూచెను. అని చెప్పుచు "భాస్కరస్య ప్రభామివ" అను వాక్య ముచ్చరించెను. దీని భావ మేమనఁగా సూర్యునిభార్య సంజ్ఞాదేవి. ఆమె యొకపుడు జనకునింటికిం బోవుచుఁ దన ఛాయనందు నిలిపి పోయెను. ఆమె ఛాయాదేవి యనఁబరఁగెను. ఆమె సత్యమున సంజ్ఞాదేవి కాదు కదా. అట్లే యీ సీతయు సీతాదేవిఛాయయే గాని సీత కాదనియు, నామె తేజోరూపమున నుండెననియు, భగవతికిఁ బరమేశ్వరునకు నవినాభావసంబంధముగల దనుట సర్వాంగీకృతమనియు నిందలి భావము. అట్టి మాయాజానకిం గాంచి రావణుఁ డిట్లు పలికెను.

"త్రిషు లోకేషు విఖ్యాతం యది భర్తారమిచ్ఛసి. ౧౧
మామాశ్రయ వరారోహే తవాహం సదృశః పతిః,
మాం భజస్వ చిరాయ త్వమహం శ్లాఘ్యః ప్రియస్తవ. ౧౨
నైవ చాహం క్వచిద్భద్రే కరిష్యే తవ విప్రియం,
త్యజ్యతాం మానుషో భావో మయి భావః ప్రణీయతాం. ౧౩
రాజ్యాచ్చ్యుతమసిద్ధార్థం రామం పరిమితాయుషం,
కైర్గుణైరనురక్తాసి మూఢే పండితమానిని. ౧౪
యస్స్త్రియా వచనాద్రాజ్యం విహాయ ససుహృజ్జనం,
అస్మిన్ వ్యాళానుచరితే వనే వసతి దుర్మతిః." ౧౫

అని మూలము. "భర్తారమ్. బిభర్తీతి భర్తా. భృత్య ఇత్యర్థః. పతిః రక్షసామితి శేషః." జానకీ! నేను రాక్షసులకుఁ బ్రభుఁడనై ననునీకుఁదగిన భృత్యుఁడను. తగినసేవకుని గోరుదువేని ముల్లోకములయందుఁ బ్రసిద్ధ మగునట్లుగా నన్నంగీకరింపుము. ప్రియ

సేవకుఁడ నగుదును. "చిరాయ తవ శ్లాఘ్యః ప్రియః తవాహం మా భజస్వ" అని యన్వయము. చాలకాలముగా నీ సేవాలాభ నిమిత్తము కాచియున్న జయుఁడను ద్వారపాలకుఁడ నగు నన్నంగీకరింపుము. మానుషే భావ స్త్యజ్యతాం = మానవుఁడే రక్షింపఁదగినవాఁడన్న యాశయమును వదలుము. మత్తేమన్నఁ బూర్వానుగ్రహము చేత, మూఢే పండితమానిన్యపి మయి రాక్షసే భృత్యే భావః ప్రణీయతామ్ = నీద్వారమును గాచి యెంతో కాల ముండినవాఁడను గాన నప్పటి కృపచేత నిపుడు మూఢుఁడను. పండితుఁడ నను దురభిమానము కలవాఁడను భృత్యుఁడనగు నేను రక్కసుఁడనైన నా యందు నీ యాశయమునుపుము. వీఁడు నిక్కముగా రక్షింపఁదగినవాఁడన్న భావము నునుపుము. రాజ్యాచ్చ్యుతం=అనఁగా రాజ్యభోగములేల యని వదలుకొన్నవాఁడని యర్థము. అసిద్ధార్థమ్. అశ్చాసౌ సిద్ధార్థ స్తం = సకలకామములు గలవాఁడు. అని మహేశ్వరతీర్థులు. "యస్మాత్సిద్ధో నాస్తి సోఽసిద్ధః సచాసావర్థశ్చ. తం. అసిద్ధార్థమ్" అనియు సమాసము చెప్పవచ్చును గదా. అపూర్వము లోనగు వానియం దిట్లే కదా సమానము. అని మన మూహించినను బాధయేమియు లేదు. పరిమితాయుషం. పరిగతం పరిత్యక్తం మితమల్ప మాయుర్యేన తమ్ అపరిమితాయుష మిత్యర్థః=మితములేని యాయుస్సుగల వాఁడనుట. కైర్గుణైః = అనిర్వచనీయగుణము చేతఁ గూడిన వానియందును, రక్తాసి=అనురాగము కలదానవైతివి. దుర్మతిః దుష్టేష్వపి మతిః అనుగ్రాహికా యస్య సః అతఏవహి స్త్రియా వచనాత్సుహృజ్జనం రాజ్యం విహాయ వనే వసతి. తాదృశం త్వా

మనురక్తాసి. యతఃఅతస్సర్వోత్తమా లక్ష్మీస్త్వం అతఏవ మాం భృత్యత్వేనాంగీకుర్వితి తాత్పర్యం. దుర్మతి యనఁగా దుష్టుల యందుఁ గృపయునుచు బుద్ధిగలవాఁడు. అనఁగా శ్రీరాముఁడు సర్వజనులయందు దయగలవాఁడనుట. అట్టివాని నాశ్రయించిన నీవు మహాప్రకృతివి నన్ను భృత్యునిగా నంగీకరింపుమా యని రావణుఁడు ప్రార్థించె నను భావమిం దిమిడియున్నదని గ్రహింపవలయును. అట్టి కరుణాసముద్రుఁడు కనుకనే యొక యాఁడుదానిమాట విని ఘోరారణ్యములయందు రాముఁ డున్నాఁడని రావణుఁడనియె నునదియే యిటఁ గల ప్రథానార్థము. ఈ యర్థమునే యీ క్రిందివాక్యము దృఢపఱుచుచున్నది.

> "ఇత్యుక్త్వా మైథిలీం వాక్యం ప్రియార్హాం ప్రియవాదినీం,
> అభిగమ్య సుదుష్టాత్మా రాక్షసః కామమోహితః. ౧౬
> జగ్రాహ రావణస్సీతాం బుధః ఖే రోహిణీమివ."

అని మూలము. చంద్రుని ప్రియభార్య రోహిణి. బుధుఁడు చంద్రుని కుమారుఁడు. బుధుఁ డాకాశమున రోహిణిని గ్రహించునట్లు రావణుఁడు సీతను గ్రహించెను. అనఁగా బుధుఁడు తనతల్లి నెట్లు పూజార్థము గ్రహించెనో యట్లే రావణుఁడును జానకిని త్రిలోకమాతయగు భగవతిని గ్రహించెను. దుష్టాత్ముఁడు కామమోహితుఁడైనను దద్దర్శనమాత్రమునఁ బరిశుద్ధభక్తియుక్తాంతరంగుఁడై యామెను గ్రహించెనని సారము. ఈయర్థము నంగీకరింపకున్న బుధుఁడు మాతృగమనము చేసెననుటకుఁ గథ పురాణాంతరములఁ జూపవలసి యుండును గద. అట్టి ప్రసిద్ధి కలదా? ఇచ్ఛో నీయర్థమే

గ్రహింపఁదగినది. సనత్కుమారోపదేశమున కిదియే యను గుణము.

నలకూబరుఁడు రంభను బలాత్కారముగా గ్రహించిన పిదప రావణుని శపించెను. దానఁ దన్నంగీకరింపని కాంతలఁ బట్టరాదని రావణుఁ డెఱుంగును. సీత నెట్లు పట్టుకొనియె నని ప్రశ్నింపవచ్చును. సమాధాన మేమనఁగా: రావణుఁడు జానకిని స్పృశింపలేదు. రక్కసులు ఛాయలను గ్రహించు శక్తిగలవారు. ఆ శక్తి నుపయోగించి జానకి శిరోజములయు నూరువులయు నీడలఁ బట్టి యామెను గొనిపోయినాఁడు.

> "ఛాయాగ్రాహిత్వమప్యస్తి సర్వవిద్యావిశారదే,
> కేశచ్ఛాయాం పరామృశ్య జానుచ్ఛాయాం తథైవ చ,
> గృహీత్వా జానకీం స్పృష్ట్వా లంకాం ప్రాయాత్స రావణః.
> సీతాపహరణం చైవ యే శృణ్వంతి నరోత్తమాః.
> న తేషామశుభం దేవి భవిష్యతి కదాచన."

అని స్కాందమహాపురాణమునఁ గలదు. అని మహేశ్వర తీర్థులు వ్రాసిరి. రామాయణమునఁగల యీభాగమున నీయర్థము నంగీకరింపకయున్నఁ దత్పారాయణఫల మేమి? స్కాందమున నీభాగమును బఠించినవారల కశుభము కలుగదని వ్రాయఁబడినది. ఒక్క పతివ్రతను మహాదుర్మతి బలవంతముగాఁ గొనిపోయిన గాథను బఠించిన మేలు గలుగు నేని యిఁకఁ జెప్పవలసినదేమి? రావణుఁడు భక్తుఁడనియు, సీతాపహరణ మనునది కేవల వ్యాజమనియుఁ, బ్రకృతి పురుషులమూలమునఁ దనకు సద్గతి కలుగునని యతఁడు నమ్మె

వనియు, మన మంగీకరించిననే రామాయణశ్రవణపఠనఫలము కలుగును.

మఱొక్కవిషయము. సీత మహాసాధ్వి. శాపానుగ్రహ సమర్థురాలు. దమయంతి యడవిలోఁ దన్ను గామించిన యాట విడుని శపించి దహించెనని కథకలదు కదా. దమయంతిగ మహాలక్ష్మి యవతరించెనని ప్రమాణము కనఁబడదు. అట్టి పతి వ్రత యా యాపత్కాలమున స్వమర్యాదా సంరక్షణము చేసికొనియెఁ గదా. భగవంతు నెడఁబాయని మహాదేవి సకల లోకజనయిత్రి మహాలక్ష్మి తన్నుఁ గామాంధకారమున నొడ లెఱుంగక కొనిపోవుటకు వచ్చిన రావణుని దెలిసికొన్నప్పుడే అనఁగా యతిరూపమును మాని రావణుఁడుగాఁ గనఁబడి నపుడే యేల సమీపమునకు రాకయుండ శపింపరాదు? భయ ముచే దేహము తెలియకయుండె ననుకొన నవకాశము లేదు. వృక్షములను వనదేవతలు లోనగువారిని శ్రీరామలక్ష్మణులను బేర్కొని తన దుర్గతిని దెలిపినట్లు రామాయణముననే కలదు. ఇపు డేమనవచ్చును? సీత పతివ్రత కాదనవచ్చునా? ఇచ్చో సమాధాన మేమని? రావణుఁడు భక్తుఁడని గ్రహింపవలసి నదే. సీతాపహరణమూలముననఁగాని భగవంతునిచే మృతి కలుగదని యతఁ డెఱింగెనని యొప్పుకొనవలసినదే. ఆ పక్ష మున నందే నిలిచి శ్రీరామునితో యుద్ధముచేసి యేల చావ లేదను ప్రశ్నము వచ్చును. ఈ ప్రశ్నము కర్మసిద్ధాంత మెఱుంగనివారు చేయునదియే. తనతోడ ననఁగాఁ దనమూల మున మృతినొందవలసినవా రనేకులున్నవారని యతఁ డెఱుఁ గును. తనమూలముననే శ్రీరామప్రఖ్యాతి యిల వెలయ

వలయు నని యతఁ డూహించినవాఁడే. తానచ్చటఁ జచ్చిన నివియన్నియు నొనఁగూడవు. భూభారము తగ్గదు. అధర్మము నశింపదు.

"మయైవైతే నిహతాః పూర్వమేవ నిమిత్తమాత్రం భవసవ్యసాచిన్."

అను భగవదుక్తి సార్థకము కానేరదు. భూభారహరణాధర్మనాశనరూపధర్మసంస్థాపనమునకు భగవంతుఁ డూహించిన సాధనము (పరికరము) రావణుఁడు. అట్టివాఁడు భక్తుఁడు కాకపోవు టెట్లు ? ప్రకృతియగు సీతయుఁ బురుషుఁ డగు శ్రీరాముఁడు నీ విషయము నెఱుంగుదురు. రావణుఁడు నెఱుంగు. ఈనటనముఁగాని యిందఱు కడతేఱరు. కనుక భగవతి పురికొలుపఁగా రావణుఁ డిట్లు నటించెనని మనము నిశ్చయించుకొని చదివిననే రామునిచరిత్రము పారాయణార్హము. అనంత సత్ఫలప్రదము నగును. లేకున్న నన్నింటితో సమానమే.

"ఏతే సత్పురుషాః పరార్థఘటకాస్స్వార్థం పరిత్యజ్య యే
సామాన్యాస్తు పరార్థముద్యమభృతస్స్వార్థానురోధేన యే,
తేఽమీ మానుషరాక్షసాః పరహితం స్వార్థాయ నిఘ్నంతి యే
యే నిఘ్నంతి నిరర్థకం పరహితం తే కే న జానీమహే." ౭౫

అని భర్తృహరి పేర్కొన్న సత్పురుషులలో రావణుఁ డగ్రగణ్యుఁడని మన మూహింప వలయును. అపుడే యీ సీతాప్రవర్తనము పరమపావనము కాఁగలదు. భగవదనపాయిని సీతయను ప్రమాణము సార్థకమగును. బ్రహ్మను మెప్పించి శంకరుని సేవించి సనత్కుమారునకు శిష్యుఁడైన రావణుఁడు

కామాతిరేకమున జానకిం బట్టుకొనిపోయెనన్నచో సీతా పాతివ్రత్య మేటఁ గలిసిపోవును. పోయిన నేమి నష్టమని యే యాస్తికుఁడు ననఁడని నా విశ్వాసము. కావున నీభాగముల నిట్లే వాస్తవార్థమును గ్రహించి రావణుఁడు కామోద్దీపక భాషణములు పల్కినతావులయందు లోకమోహనార్థము రాక్షసనాశార్థము నట్లు తెలిపెనని మన మెన్నవలయును. సీతయు శ్రీరామునిమూలమున సర్వదుష్టరాక్షస నాశము చేయనెంచి తన ఛాయారూపమున నట్టు నటించెనని మనము నమ్మి కథను బఠింపవలయును.

"తామకామాం స కామార్తః పన్నగేంద్రవధూమివ. ౨౨
వివేష్టమానామాదాయ ఉత్పపాతాథ రావణః."

అని మూలము. మహాకవి యిందు సీతాహృదయమును దెలుపుచున్నాఁడు. "అకామాం = అవిద్యమానః కామ అన్య స్మిన్ యస్యాస్సా"అని సమాసము. భగవంతునియందుఁ దప్ప నొరులయం దేవాంఛయు లేనిదని యర్థము. కోరఁదగినదే లేదని తాత్పర్యము. నేను ఛాయను. నన్ను వీఁడు కొనిపోవు చున్నాఁడే. ఎంతటి మూఢుఁడు? నన్నుఁ బరదేవియనియే భావించినాఁడు కదా. యని యా మాయాసీతతలంపని సారము. కామార్తః=కోరికచే నార్తుఁడు; అత్యంతాసక్తుఁడని యర్థము. పన్నగేంద్రవధూమివ = సర్పరాజసతివలె అనుటం జేసి యించుకే నపరాధ మొనర్చినను దగ్ధము చేయునది యని తాత్పర్యము. అట్టి యా మాయాసీతను మానవస్త్రీచర్యల నభినయించుచున్నదానిని గ్రహించి యాకాశమున కెగసెనని కథాసంవిధానము. తరువాతి సీతాప్రలాప మంతయు కేవల

నటనమే యని యెఱుంగవలయు. ఏల యందురేని లోకము తెలుచు తత్త్వమెఱుంగఁ జాలదు కాన వారికి విశ్వాసము గల్గించుటకు, సాధ్వీగణ మాపత్కాలమున నేమిచేయఁదగునో దానిం దెల్పుటకు నని సమాధానము.

"నను సద్యోఽవినీతస్య దృశ్యతే కర్మణః ఫలం. ౨౭
కాలోఽప్యంగీభవత్యత్ర సస్యానామివ పక్తయే,
సకర్మకృతవానేతత్కాలోపహతచేతనః,
జీవితాంతకరం ఘోరం రామాద్వ్యసనమాప్నుహి."

అని మూలము. మహాముని సందర్భానుసారముగా లోకులకుఁ గర్మఫలానుభవము తప్పదని తెలుపుచున్నాఁడు. దుష్కర్మములకు ఫలము తోడనే కలుగదు. పైరుపెట్టగనే ఫలింపదు కదా. కర్మఫలము లనుభవించుకాలము రావలయును. ఏల యనఁగా: ననుభవించుచున్నవియుఁ గర్మఫలములే కదా. ప్రారబ్ధకర్మమనియే దానికిఁ బేరు· అది పూర్తియైన పిదపఁగదా నూత్నఫలానుభవమున కవకాశము కలుగును. ఇట్లనుటచే స్వకృతకర్మఫలములు తప్పక యనుభవింపవలయు ననుసిద్ధాంత మీభాగము సూచించుచున్నదని మన మెఱుంగవలయు.

"హంతేదానీం సకామాస్తు కైకేయీ సహ బాంధవైః. ౨౮
ప్రియే యద్ధర్మకామస్య ధర్మపత్నీ యశస్వినః."

అని మూలము. నన్నీ రావణుఁడు కొనిపోవుచున్నందునఁ గైకయు నామె బంధువులు సంతోషింతురు గాక యనునది సామాన్యార్థసారము.విశేషార్థ మేమనఁగా వినుఁడు. "యత్ = యస్మాత్ కారణాత్, ధర్మకామస్య = ధర్మరక్షణమేవ కామో యస్య తస్య, యశస్వినః = అభయదానాదిమహాదానసమార్జిత

ప్రఖ్యాతిమతః రామస్యేతి శేషః. ధర్మపత్నీ అహం ప్రియే.అత ఇతి శేషః. ఇదానీం ఏతద్వార్తాశ్రవణానంతరమిత్యర్థః. కైకేయీ = కేకయాత్మజా, బాంధవైస్సహ సకామాస్తు. హంత= సంభ్రమార్థేఽవ్యయః." అని మూలార్థము. దీనిం బట్టి సీతకుఁ గైకపైఁ గోపము లేశమైనను లేదని యూహ్యము. నేను లంకకుఁ బోవుటయే మాయిరువురి యవతారఫలము. మాకత్యంతసహాయురాలు కైక. ఆమె తనప్రయత్నము లోకోపకారమగుట విని యానందించునని సీత తలంచుటలో నచ్చెరు వేది గలదు? ఈయాశయమే లేకున్న నీమహాపత్సమయమున నాలుగు చీవాట్లుపెట్టక ధర్మకాముఁడు యశస్వి యనుస్తుతు లేల తోఁచును? మహాప్రకృతి ప్రతికృతి గావున నామె యథార్థమునే తెలిపెను. సామాన్యదృష్టిం బరికింప నది మఱొకరీతిగా నర్థమగును. వాస్తవమిదియే యని యెఱింగిననే సీతారాము లవతరించిరని తేటపడును. లేకున్న సామాన్య మానవులనియే స్పష్టమగును.

"ఆమంత్రయే జనస్థానే కర్ణికారాన్ సుపుష్పితాన్. ౩౧
క్షిప్రం రామాయ శంసధ్వం సీతాం హరతి రావణః."

అని మూలము. ఈభాగము సీత మహాప్రకృతి యని బోధించుచున్నది. వృక్షాదు లంతస్సంజ్ఞావంతములే యైనను సామాన్యదృష్టికది గోచరింపదు. ఈసమయమున సీత వానిం బేర్కొనుటచే నామె సామాన్యస్త్రీ యనియే తోఁచును. ఆట్లు కాకయామె పరదేవి యని మనము నమ్మితిమేని సర్వము తన్మయము కాన మీరెల్ల శ్రీరామమూర్తితో నాగమనవార్తం దెల్పుఁడు. ఫలించె మనకార్యమని తేటపఱుపుఁడని హెచ్చ

రించె ననునర్థము స్ఫురించును. దీనిచే మనకు భక్తి యా మహాదేవిపాదారవిందములయందుఁ గుదురును. అదియేకదా శ్రీరామాయణఫలము.

"వనస్పతిగతం గృధ్రం దదర్శాయతలోచనా,
సా తముద్వీక్ష్య సుశ్రోణీ రావణస్య వశం గతా. 38
సమాక్రందద్భయపరా దుఃఖోపహృతయా గిరా,
జటాయో పశ్య మామార్య హ్రియమాణామనాథవత్. 39
అనేన రాక్షసేంద్రేణ కరుణం పాపకర్మణా,
నైవ వారయితుం శక్యస్తవ క్రూరో నిశాచరః. 40
సత్త్వవాన్ జితకాశీ చ సాయుధశ్చైవ దుర్మతిః,
రామాయ తు యథాతత్త్వం జటాయో హరణం మమ. 41
లక్ష్మణాయ చ తత్సర్వమాఖ్యాతవ్యమశేషతః."

అని మూలము. ఆర్యులారా! ముందు వ్రాసిన యర్థమంతయు సుసంగతమే యని యీభాగము తెలుపును. విమర్శింతము. సీత యిప్పు డాకాశమునఁ బోవుచున్నది. దీనికి ముందుఁగల శ్లోకపాదమున "విలపంతీ సుదుఃఖితా" అని యున్నది. పక్షి యొక మహావృక్షమున నున్నది. రావణుఁ డాసమయమున మెల్లగాఁ బోవఁడు కదా. శ్రీరామునిశక్తి యెఱింగినవాఁడు గావుననే భయంపడి యీమోసము చేయఁబూనెను. వాఁ డతివేగముగాఁ బోవుచుండును. అట్టితఱి నాపక్షి కనఁబడు టయుఁ గష్టమే. కనఁబడినను గట్టిగా వినఁబడునట్లు పలుకుట కవకాశము దొరకదు. ఒకప్పుడు గట్టిగా మాటలాడెనన్నను ఆశబ్దము దూరముగా వినఁబడియుండును. ఆకాశమున నున్నందున నందుఁ బుట్టినధ్వని యెల్లతావుల వ్యాపించుననను

పదార్థవిజ్ఞానశాస్త్రసిద్ధాంతము విదితమే కదా. కావున నిందలి వాస్తవార్థమేది యని పరిశీలించు టుత్తమము. జటాయువున కాయుశ్శేషము రవంత కలదు. తనమూలమున రావణునిచే దెబ్బ తినవలసిన కర్మ మాత్రఁ డొనరించి దాని ననుభవింప సిద్ధముగా నున్నాఁడు. శ్రీరామదర్శన స్పర్శనజనితభాగ్యము నకుఁ బాత్రుఁడు కావలసిన కర్మము నాతఁ డొనరించెను. ఆ రెండింటిఫల మాతనికిఁ గలుగవలసిన సమయ మాసన్నమైనది. సర్వజ్ఞురాలయి మహాప్రకృతియగు నాసీత యాతని నాహ్వా నించెను. సర్వజ్ఞురాలు కావుననే జటాయూ! నీవితని నివా రింపఁజాలవు. నాయీవార్త రామునకుం జెప్పుమా యనియుఁ దెలిపెను. లేకున్న మహాపత్సమయమున నెవఁడైనఁ దోడ్పడు నా యని యుండువారు కనఁబడినవానిశక్తి నాలోచింపక రక్షింపుమా యందురుకాని నీచేతఁగాదు. నాయాపద నొరు లకుఁ దెల్పుమా యని చెప్పువా రుందురా? అది లోకాచార విరుద్ధము కాదా? ప్రపంచజ్ఞానము కలవారలది సంగతమేయం దురా? కనుకఁ దత్త్వమాలోచింతము. "ఆర్య జటాయో! అనాథవత్ హ్రియమాణాం మాం పశ్య" అని పలికెను. అనాథవత్ అనుమాట సర్వజ్ఞురాలగు సీత యేల చెప్పును ? అని యందురేమో. దిక్కులేనిదానివలె నసుటచే వీఁడు నన్ను దిక్కులేనిదానినిగాఁ దలంచె ననునర్థమే తోఁచును. జటాయు వామాట విన్నఁగాని యశక్యకార్యమునకుఁ బూనఁడు. పూనుకొనునట్లు చేసినఁ గాని యతనికర్మఫల మనుభవమునకు వచ్చుమార్గము లేదు. కనుకనే "ఆర్య" యని సంబోధించెను. నే ననాథను గాను. కాని యిపుడట్టు లున్న

దాననని తెలిపెను. "సత్త్వవాన్ జితకాశీ సాయుధః" అనుస్తుతి వాక్యములిపుడేల? నీవీతని మార్కొనఁ జాలవని మెల్లఁగాఁ దెలిపెను. "యథాతత్త్వం మమహరణంజటాయో రామాయ ఆఖ్యాతవ్యమ్." అనియె. "తత్. త్వం మమ హరణం యథా తథా ఆఖ్యాతవ్యమ్." రావణుఁ డప్రతిహతశూరుఁడు కాననే నీవు నాయీహరణ మెట్టిదో శ్రీరాముఁ డెఱుంగును. ఐన నీవు చెప్పుము. లక్ష్మణునకుఁ దెల్పుము. అని తేటపఱచెను. "అథ స్వామివిషయే దాసేన యావచ్ఛక్తి శేషవృత్తి రవశ్యం కర్తవ్యేత్యముమర్థం లోకే ప్రవర్తయితుం జటాయు వృత్తాంతముపక్షిపతి సర్గద్వయేన" అని గోవిందరాజులు వ్రాసిరి. దాసుఁడు తనచేతనైనయంత శేషవృత్తి ననఁగా దాస్యమును దనస్వామికిఁ దప్పక చేయవలసినదని జటాయువు వృత్తాంతము తెలుపుచున్నదని యర్థము. వీరిభావ మసంగతమన వలనుపడదు. కాని దీని నాధారముగాఁ గైకొనియే కాఁబోలు శ్రీవైష్ణవశిఖామణులు కొందఱు మాత్రము శిష్యుఁడు సర్వస్వము దేశికేంద్రమహాస్వాముల కర్పించినఁగాని పెరుమాళ్లయనుగ్రహము కలుగదని యుపదేశింతురు. వారిపాపము శాంతించుఁగాక. మోసము కాదేని మంచిదే. శిష్యవిత్తాపహరణమే వారియుద్దేశమేని,

"నాస్తి చేన్నాస్తి మే హానిరస్తి చేన్నాస్తికో హతః."

అని శ్రీశంకరాచార్యులుగారు వచించినట్లు డాంభికులు నశింతురనుట వాస్తవమే యగును గదా. సర్వస్వత్యాగమే మంచిదని దాన ముక్తి దొరకునని శిష్యుల కుపదేశించువారు తమ రేల యప్పని చేయరాదో. అట్లు చేయకపోవుటం జేసియే

వారు వంచకు లనవలసివచ్చు చున్నది. ఈ భాగమున నధ్యాత్మ రామాయణమున విశేష మేదియుఁ గానరాదు. తరువాతి కథను బఠింతము.

జటాయువు రావణున కడ్డపడి హితముఁ దెల్పుట.

* అందొక వృక్షముమీఁద నిదురించుచున్న జటాయువు సీత తన్నుఁ బిలిచినది వినెను. ఆయాక్రోశవాక్యములు విన్నంతన లేచి తోలుతఁ బెనుగాత్రముగల రావణునింగాంచి యంతట జానకిం గాంచెను. పెనుశరీరము వాడి గోళ్లుగల యా జటాయువు వృక్షమునందుండియే రావణునితో నిట్లు మంచిమాటలు పల్కెను. దశగ్రీవా! సనాతనధర్మ మెన్నఁడు నేను దప్పనివాఁడను. సత్యవ్రతుఁడను. జటాయువను పేరఁ బరఁగు గృధ్రనాయకుఁడను. నామాట నాలకింపుము. దాశరథి యగు రాముఁడు సకలలోకవిభుఁడు సుమీ! మహాత్ముఁడు. సర్వలోక హితకారి. నీవిపుడు కొనిపోవుచున్న యీ జానకి యాజగత్పతిధర్మపత్ని. మహా కీర్తిమంతురాలు. సీత యని యీమె నామధేయము. ధర్మానుష్ఠానతత్పరుఁడగు నీవంటి రాజు పరదారల స్పృశింపవచ్చునే? విశేషించి రాజపత్నులను గడుంగడు రక్షింపవలయును. రాముఁడు రాజుగాఁడందు వేమో. పరదారల స్పృశింపవచ్చునే? అయ్యది నీచకృత్యము. ఆ బుద్ధి వదలుమా. పండితుఁడు దూష్యకార్యము నొనర్ప రాదు. తనభార్యను బరుఁడంటకుండఁ గాచునట్లే పరభార్య

* ఇయ్యది యేఁబదియవసర్గమునఁ గలదు.

లను దాఁ గాపాడవలయును. పులస్త్యవంశసంజాతుఁడవు కదా. శిష్టులగువారు శాస్త్రహితధర్మమును వదలరు. అధర్మ కామముల నెప్పుడు గోరరు. సామాన్యులమాట యటుండ నిమ్ము. నిన్నుంబోలు రాజుల కిప్పని మిక్కిలి యనుచితము. సకల విధధర్మములకు మూలము రాజే కదా. అర్థధర్మములకుఁ బ్రధానము రాజు గదా. శుభమునకుఁగాని పాపమునకుఁగాని యాధారము ప్రభువే. రాజునుగాంచియే లోకులు ధర్మాధర్మముల ననుసరింపఁ బ్రవర్తింతురు. కనుక రాజు ముఖ్యముగా లోకులను బట్టియైనఁ బాపముల వదలి ధర్మాదులయందే ప్రవర్తింపవలయును. రాక్షసేశా! నీ స్వభావము పాపమే. కనుకనే విషయలోలుఁడవు. దుష్కర్ముఁడవగు నిట్టి నీకు నైశ్వర్య మెట్లు యోగ్యమగును? నీ యైశ్వర్య మిద్దానిమూలమునఁ దొలంగు. పుట్టుకతో వచ్చినది యుపదేశాదులతో నశింపదు. శత్రుపత్నుల నపహరించుట నాయలవాటే యందువేని, ధర్మాత్ముఁ డగురాముఁడు నీ కేయపరాధమును గావింపఁడు కదా. శత్రువే కాని యా రామునకు నీవేల యపరాధము చేసెదవు? ఖరాదుల వధించినందున నట్టి రామునిపత్నిని గొనిపోవుచున్నానని యందువేమో. ఆ విషయమందు శ్రీరాముని యపరాధ మేమున్నది? సత్యముగఁ బలుకుమా! అపరాధమున్నట్లనుకొని యీచెడుకార్యము చేయుచున్నాఁడవు కదా. వేగమ యీదేవిని వదలుము. వజ్రము వృత్రాసురునిఁ జంపినట్లు శ్రీరామునిక్రోధదృష్టి నిన్నుఁ గాల్పక యుండదుఁ గాక. మహావిషాహిని గొంగునఁ గట్టుకొని యది యెట్టిదో తెలియఁజాలకున్నాఁడవే. కాలపాశము కంఠమునకుఁ దగులు

కొని యున్నట్లు తెలిసికొనలేక యున్నావే. సౌమ్యా! మోయఁ దగినంత బరువే మోయవలయును. అజీర్ణరోగమును గల్గింపనంత యాహారమునే భుజింపవలయు. ధర్మకీర్తిహానికరము గానికార్యమునే చేయవలయు. ముదుసలి నీకేమి తెలియునని నన్నాక్షేపింతువేమో. నేను వంశపరంపరాగత గృధ్రరాజ్యమును బాలించుచున్నాఁడను. అఱువదివేలయేండ్లు గడచినవి. ధనుస్సులోనగు నాయుధములు నాకు లేవు. నేను వృద్ధుఁను. నీవు వయోవంతుఁడవు. శరశరాసనముల ధరించి యున్నాఁడవు. కవచధారివి. రథివి. అయినను జానకింగొని క్షేమముగాఁ బోఁజాలవు. పోనీయను. దుర్వాది వేదవిద్వర్యుఁ డుండఁగా శాస్త్రసిద్ధములైన యనుమానాదిప్రమాణములచేతను జలింపని ప్రామాణ్యముగల వేదమునకుఁ దోఁచిన ట్లర్థముచేయ శక్యముగాక యుండులాగున, నేఁ జూడఁగా నీ వీమెను గొనిపోవఁజాలవు. రాక్షసేశా! శూరుఁడవైతివేని నిలిచి పోరాడుము. లేకున్న శ్రీరాముఁడు వచ్చుదనుక నించుకసేపు నిలువుము. ఖరునిపోలిక హతుఁడవగుదువు. దైత్యదానవుల నెన్నియోసారులు వధించిన జటావల్కలధారియగు నారాముఁడే నిన్ను వధించును. పరుగెత్తుచున్నావేమి? నీచాత్మా! ఆ రాకొమరులు దూరమున నున్నారు. వారలఁ బిలుచుకొని వేగమ రాఁజాలను. నావచ్చునంతలో నీవు పాఱిపోవుదువు. వారు రాకున్న నేమి? నే జీవించియుండఁగా నీవీ జగన్మాతను దీసికొని పోవఁజాలవు. నాప్రాణమునైన నిచ్చి శ్రీరామునకు నాతని తండ్రియు నామిత్రుఁడునగు దశరథునకుఁ బ్రియము చేయందగు. నిలు నిలు. రవంతసే పుండుము.

యుద్ధాతిథేయసత్కారము గావింతును. ఊరక నిన్నుఁ బోనీయఁ జూమీ. రథమునుండి నిన్ను నేలఁ బడఁజేయుదు ననియెను.

మహాశయులారా! ఈభాగమున మహాముని వాల్మీకి తేటపఱచిన విశేషములం బరికింతము. జటాయువుమాటల మూలమున మహర్షి యెన్నియో నీతులఁ దెలిపెను. మానవుల ధర్మములు పక్షి యెట్లెఱింగెనని కాని, ఆసమయమున నిన్నిమాటలు పలుకునంత యవకాశము కలిగినదా యని కాని, రావణాసురునకు నతనిభాష తెలియునా యని కాని, ప్రశ్నింపరాదు. జటాయువృత్తాంతము ముందే వచ్చినది కదా! అపుడే యీవిషయమై వ్రాసినాఁడను. ఆకాలమునఁ గల యలవాటు లీకాలపు టలవాటులతోఁ బోల్చి యసంగతము లని తూలనాడరాదు. ఇప్పు డసంగతములుగాఁ దోఁచునవి యప్పుడు సుసంగతములుగా నుండును. ఇప్పటివారి దేహాయుఃపరిమితియు నలవాటులు ఆకాలపువారి యలవాటులు లోనగువానితోఁ బోల్చిన నసంగతములుగనే తోఁచును. కాని ప్రపంచజ్ఞానముకలవార లట్లు లూహింపరు. గండభేరుండ పక్షులు గజములఁ దన్నుకొనిపోయి భక్షించునను నానుడిని విని నవ్వని నాగరికులు లేరు. నిన్న మొన్న "యీజిప్టు" అను దేశమునందు భూపరిశోధకు లిసుకదిబ్బలను త్రవ్వుచుండఁగా నించుమించుగా నెనుబదియడుగుల పరిమాణముగల పక్షి కాలు కనఁబడఁగాఁ బదిలపఱచిరఁట. దాని శరీరమంతయుఁ దక్కువ పక్షము నూఱడుగు లుండునని యూహింపఁబడినది. అంతటి యాకృతిగలపక్షి యేనుఁగును దన్నుకొనిపోవు టొక

యబ్బురము గాదని యని వసంతమాంబగారు వ్రాసిరి. ఆ నవ్వినవా రిపు డూరక క్రిందు చూచుచుండవలసినదే కదా. కనుక మన మెఱుంగని విషయము లసత్యము లనరాదు. ఇఁక విమర్శనమునకుఁ గడంగుదము.

"వనస్పతిగతశ్శ్రీమాన్వ్యాజహార శుభాం గిరం. ౨
దశగ్రీవ స్థితో ధర్మే పురాణే సత్యసంశ్రయః,
జటాయుర్నామ నామ్నాహం గృధ్రరాజో మహాబలః." 3

అని మూలము. జటాయువున కాయుశ్శ్లేషము రవంతయే కలదు. దశరథునివంటి మహారాజులతో స్నేహించియున్న వాఁడు. దండకావనవాసి. అందనేకులు మహామునులు గలరు. వారి సహవాసమునఁ గొంతయే నధ్యాత్మవిద్య గ్రహించి యుండును. సత్సహవాసము నిష్ఫలము కాదు కదా. తుదకు శ్రీరాముని సీతాదేవిని దర్శించెను. మూఁడువత్సరముల కాలము తద్దర్శనాదులఁ గృతార్థుఁ డైనవాఁడే కదా. ప్రకృతి పురుషదర్శనస్పర్శనసహస్థిత్యాదులు నిష్ఫలములు కావనుట సిద్ధాంతము. అట్టియాతఁ డారావణుం గాంచి మంచిమాట లాడుటకు జంకవలసినవాఁడు కాఁడు. లోకజ్ఞానము తనకుఁ గలవని యతఁ డెఱుంగుటకే యీవచనములు పలికెను. ఇవి యాత్మస్తుతిపరములు కావని మన మెఱుంగవలయును. చెట్టు మీఁదనుండియే శుభవాక్కులఁ బలికెను.

"భద్రం భద్రమితిబ్రూయాద్భద్రమిత్యేవవా వదేత్,
శుష్కవైరం వివాదం చ న కుర్యాత్కేనచిత్సహ." ౧౩౮
అధ్యా-౪.

అని మనుస్మృతి తెలుపుచున్నది. ఆయాచారము ననుసరించియే యందేయుండి సామవచనము లుపయోగించెను. "పురాణే ధర్మేఽహం స్థితః" అనఁగాఁ బెద్దలసహవాసము చేసినవాఁడనని యర్థము. పురాణధర్మ మనఁగా సనాతనధర్మమని యర్థము. సత్సంగతి యని భావము. దానిచే యుక్తాయుక్తములు తెలిసికొన్న వాఁడనని యాశయము. సత్యసంశ్రయః=సత్యము నాశ్రయించినవాఁడను. మనోవాక్కాయములఁ బరిశుద్ధుఁడ నని తాత్పర్యము.

> "సత్యేన పూయతే సాక్షీ ధర్మస్సత్యేన వర్ధతే,
> తస్మాత్సత్యం హి వక్తవ్యం సర్వవర్ణేషు సాక్షిభిః. ౮౩. అధ్యా-౮.
> సత్యపూతాం వదేద్వాచం మనఃపూతం సమాచరేత్." ౪౬
>
> అధ్యా-౬.

అని మనుస్మృతి తెల్పుచున్నది. స్మృత్యుక్తపద్ధతి మీఱక సత్యవ్రతుఁడనుగా నున్నాఁడనని భావము. నామ్నాహం జటాయుర్నామ = జటాయువను పేరఁ బ్రసిద్ధి గలవాఁడను. అనఁగా నా పేరు నీవును వినియుందువని భావము. గృధ్రరాజః= నీవెట్లోకజాతికిఁ బ్రభుఁడవో నే నట్లే ప్రభుఁడనని యాశయము. మహాబలః = పక్షిమాత్రుఁడ ననుకొనకుము. బలవంతుఁడను గూడ నగుదును. రాజధర్మముల నెఱుంగుదుననియు, మానవులతో మైత్రిగలదనియుఁ గావున వారల యాచారముల నెఱుంగుదు ననియుఁ, గనుక నే నీవును బ్రభువుఁడవౌట నాధర్మముల నాధారముచేసికొని హితముఁ దెలుపుచున్నాఁడ ననియు, జటాయువుభావమని మన మెఱుంగవలయును.

"రాజా సర్వస్య లోకస్య మహేంద్ర వరుణోపమః,
లోకానాం చ హితే యుక్తో రామో దశరథాత్మజః. ౪
తస్యైషా లోకనాథస్య ధర్మపత్నీ యశస్వినీ,
సీతా నామ వరారోహా యాం త్వం హర్తుమిహేచ్ఛసి." ౫

అని మూలము. జటాయువు రావణునకుఁ గలభ్రాంతిని నివారించుచున్నాఁడు. రాముని సామాన్యరాజమాత్రునిగాఁ దలంచితివేమో భగవంతుఁడు సుమీ! యని తేటపఱచుచున్నాఁడు. సర్వస్య లోకస్య రాజా = నీ వొక్కభాగమునకే విభుఁడవు. రాముఁడు సర్వజగత్పతి యగు. లోకానాం హితే యుక్తశ్చ = విశేషించి మానవుల హితమునే కోరువాఁడు. అనఁగా మానవుఁడుగా నవతరించుట మానవుల మూలమున నీకు మరణము గలుగఁగలదని నీవరములనుండియే తేలినది కాన నాజాతియందు జనించి వారి మేలుకోరెనని భావము. నీవరములఁ దలంచుకొమ్ము. మనుష్యులనుండి మృతి కలుగక యుండ వరమును బ్రహ్మనడుగలేదు కదా. ఆకారణమును బట్టియే నిన్నుం జంప మనుష్యుఁడుగా నవతరించెనని సారము. దశరథాత్మజః = దశరథునికొడుకు. అనరణ్యమహారాజు శాపము నీమూలమున స్మృతికిఁ దెచ్చుచున్నాఁడు. నావంశమునఁ బుట్టినవానిచే మృతి కలుగునని కదా యనరణ్యుఁడు శపించెను. అతఁడే యీరాముఁడు సుమీ! ఆజగత్పతి కీమె ధర్మపత్ని. యశస్విని అనుటచే మహాలక్ష్మియని ప్రసిద్ధిగాంచినదే. సీతా = అయోనిజాత. ఆమెనే యపహరింపఁ గోరుచున్నావే అని భావము. దీనిచేత నీవీమె నపహరించుట

మానవుఁడుగా నవతరించిన భగవంతునిచే మరణమును గోరి యే యని తేటపఱచెను.

"కథం రాజా స్థితో ధర్మే పరదారాన్ పరామృశేత్,
రక్షణీయా విశేషేణ రాజదారా మహాబల. ౬
నివర్తయ మతిం నీచాం పరదారాభిమర్శనాత్,
న తత్సమాచరేద్ధీరో యత్పరోఽస్య విగర్హయేత్. ౭
యథాత్మనస్తథాన్యేషాం దారా రక్ష్యా విపశ్చితా."

అని మూలము. సందర్భము ననుసరించి మహాముని ధర్మోపదేశము లోకమునకుఁ జేయుచున్నాఁడు.

"ఇమం హి సర్వవర్ణానాం పశ్యంతో ధర్మముత్తమం,
యతంతే రక్షితుం భార్యాం భర్తారో దుర్బలా అపి. ౬
స్వాం ప్రసూతిం చరిత్రం చ కులమాత్మానమేవ చ,
స్వం చ ధర్మం ప్రయత్నేన జాయాం రక్షన్ హి రక్షతి." ౭

మను, ౯-అధ్యాయము.

"పరదారాభిమర్శే తు ప్రవృత్తాన్ నౄన్ మహీపతిః,
ఉద్వేజనకరైర్దండైశ్ఛిన్నయిత్వా ప్రవాసయేత్. ౩౫౨
తత్సముత్థో హి లోకస్య జాయతే వర్ణసంకరః,
యేన మూలహరోఽధర్మస్సర్వనాశాయ కల్పతే." ౩౫౩

అను మనుస్మృతిభావమునే యీ రామాయణభాగము బోధించుచున్నది. పరదారగమనము మహాపాపమనియుఁ దేటపడుటయేగాక దానిచే వర్ణసంకరము, దాని మూలమున నధర్మవృద్ధియు, నద్దాన సర్వనాశము కల్గునని స్మృతి హెచ్చరించుచున్నది.

మానవుఁడుగా నవతరించిన భగవంతునిచే మరణమును గోరి యే యని తేటపఱచెను.

"కథం రాజా స్థితో ధర్మే పరదారాన్ పరామృశేత్,
రక్షణీయా విశేషేణ రాజదారా మహాబల. ౬
నివర్తయ మతిం నీచాం పరదారాభిమర్శనాత్,
న తత్సమాచరేద్ధీరో యత్పరోఽస్య విగర్హయేత్. ౭
యథాత్మన స్తథాన్యేషాం దారా రక్ష్యా విపశ్చితా."

అని మూలము. సందర్భము ననుసరించి మహాముని ధర్మోపదేశము లోకమునకుఁ జేయుచున్నాఁడు.

"ఇమం హి సర్వవర్ణానాం పశ్యంతో ధర్మముత్తమం,
యతంతే రక్షితుం భార్యాం భర్తారో దుర్బలా అపి. ౬
స్వాం ప్రసూతిం చరిత్రం చ కులమాత్మాన మేవ చ,
స్వం చ ధర్మం ప్రయత్నేన జాయాం రక్షన్ హి రక్షతి." ౭

మను, ౯-అధ్యాయము.

"పరదారాభిమర్శే తు ప్రవృత్తాన్ నౄన్ మహీపతిః,
ఉద్వేజనకరైర్దండై శ్ఛిన్నయిత్వా ప్రవాసయేత్. ౩౫౨
తత్సముత్థో హి లోకస్య జాయతే వర్ణసంకరః,
యేన మూలహరోఽధర్మస్సర్వనాశాయ కల్పతే." ౩౫౩

అను మనుస్మృతిభావమునే యీ రామాయణభాగము బోధించుచున్నది. పరదారగమనము మహాపాపమనియుఁ దేటపడుటయేగాక దానిచే వర్ణసంకరము, దాని మూలమున నధర్మవృద్ధియు, నద్దాన సర్వనాశము కల్గునని స్మృతి హెచ్చరించుచున్నది.

"ప్రజనార్థం మహాభాగాః పూజార్హా గృహదీప్తయః,
స్త్రియశ్శ్రియశ్చ గేహేషు న విశేషోఽస్తి కశ్చన."

అను మనువాక్యము మఱువరాదు కదా. ధర్మమంతయు స్త్రీమూలముననే నిలిచియుండును.

"స్త్రీషు దుష్టాసు వార్ష్ణేయ జాయతే వర్ణసంకరః,
సంకరో నరకాయైవ కులఘ్నానాం కులస్య చ."

అని యర్జునుఁడు శ్రీకృష్ణునకు దుఃఖించుచుఁ దెలియఁజేసెను. కనుకనే రాజు పరదారల కేయాపదలు రాకుండఁ గాపాడవలయునని స్మృతులు తెలుపుచున్నవి. శ్రీరామాయణము కూడ నా విషయముచే బోధించుచున్నది. విశేషించి రాజదారలు రక్షింపఁదగుదురు. అనఁగా భావమేమి? సకల ధర్మాచరణమునకు నుదాహరణము రాజకుటుంబము. కనుక నందే దోషము కలియకుండ నుండవలయునని కదా దీని సారము. జటాయు వీవిషయముచే తేటపఱచెను. తనభార్యను రక్షించునట్లే పరభార్యలను రక్షింపవలయుననఁగా సర్వకార్యములకంటె స్త్రీరక్షణమున జాగరూకుఁడు కావలయునని కదా భావము.

"అర్థం వా యది వా కామం శిష్టాశ్శాస్త్రేష్వనాగతమ్. ౧
వ్యవస్యంతి న రాజానో ధర్మం పౌలస్త్యనందన,
రాజా ధర్మశ్చ కామశ్చ ద్రవ్యాణాం చోత్తమో నిధిః. ౨
ధర్మశ్శుభం వా పాపం వా రాజమూలం ప్రవర్తతే."

అని మూలము. ధర్మార్థకామములు మూఁడును శాస్త్రములను బరిశీలించినను సూక్ష్మదృష్టి లేనివారలకుఁ దేటపడవు. కావున

రాజు నాచారముల ననుసరించి వారాచరింతురు. రాజు ధర్మ సూక్ష్మముల నెఱుంగందగు బుద్ధిపాటవము కలవాఁడు. ప్రజలు శాస్త్రములయందు ధర్మార్థకామముల లక్షణములు తెలిపిన వానిని స్పష్టముగాఁ దెలిసికొనఁజాలకున్నను రాజు ననుస రించి యాచరింతురు. కనుక రాజు కడుజాగరూకుఁడై మెలఁ గినఁగాని లోకము బాగుపడదు. లోకాచారము రాజమూల ముగాఁ బ్రవర్తించును. రాజే పుణ్యపాపములకుఁ గర్తయని భావము. అట్టి రాజవగు నీవో రావణా! యిట్టి దుష్కార్య మును జేయఁబూనుట మంచిదికాదని కథానుబంధము.

"పాపస్వభావశ్చపలః కథం త్వం రక్షసాంవర. ౧౦
ఐశ్వర్యమభిసంప్రాప్తో విమానమివ దుష్కృతిః."

అని మూలము. పాపకర్మములు చేయువాఁడు దేవలోకగమ నార్హమగు విమానమును బడయఁజాలనియట్లు పాపాచా రాదిదుర్గుణములుగల నీకెట్టు లింత యైశ్వర్యము గల్గెను? అని జటాయువు ప్రశ్నించెను. ఇంతటి యైశ్వర్యసంపన్నుఁ డవు గావున నీ దురాచారమును మానుమా యని ప్రార్థించె ననియే యిందలిభావము.

"కామం స్వభావో యో యస్య న శక్యః పరిమార్జితుం. ౧౧
న హి దుష్టాత్మనామార్య మా వసత్యాలయే చిరమ్."

అని మూలము. దుష్టస్వభావము సదుపదేశాదులచే మార్పఁ దరము కాదు. దుర్మతుల మనస్సునందు సదుపదేశము చాల కాలము నిలువదు. అని ప్రాతీతికార్థము. ఇందలి సారమేమి? సదుపదేశము దుస్స్వభావమును మార్పఁజాలదు. ఏలనఁగాఁ

బ్రారంభించిన పాపకర్మములఫల మనుభవమునఁగాని తీఱదు. దానిని బుణ్యకర్మఫలరూపమగు ధర్మోపదేశ మెట్లు మార్చును? అనఁగాఁ గర్మఫలానుభవము తప్పదని యిందలి సారము. కొందఱియందు సదుపదేశము ఫలించుచుండుట చూచుచున్నారము కదా యందురేమో. ఆ పాపకర్మానుభవము ముగియవచ్చు కాలమున సదుపదేశము చేసినయెడల నది ఫలించుననియు, లేనిచో ఫలింపదనియు సిద్ధాంతము. కనుకనే కొందఱియందు సదుపదేశము ఫలించుటయు, మఱి కొందఱియందు ఫలింపకుండుటయు జరగుచున్నది. ఈ యనుభవమే పైసిద్ధాంతమును వెల్లడించును.

"విషయే వా పురే వా తే యదా రామో మహాబలః. ౧౨
నాపరాధ్యతి ధర్మాత్మా కథం తస్యాపరాధ్యసి,
యది శూర్పణఖాహేతోర్జనస్థానగతః ఖరః. ౧౩
అతివృత్తో హతః పూర్వం రామేణాక్లిష్టకర్మణా,
అత్ర బ్రూహి యథాతత్త్వం కో రామస్య వ్యతిక్రమః. ౧౪
యస్య త్వం లోకనాథస్య భార్యాం హృత్వా గమిష్యసి."

అని మూలము. అనపరాధకున కపరాధము చేయఁగూడదను నీతి నిందుమూలమున మహర్షి యుపదేశించుచున్నాఁడు. నీ రాజ్యమునకుఁ గాని లంకకుఁగాని శ్రీరాముఁ డపకారము చేయలేదే. అతనికేల యపకారము చేయుచున్నాఁడ వని ప్రశ్నించెను. అనఁగా నీకపకారము చేసినట్లు నటించి మహోపకారము చేయునను భావ మీ వాక్యమునుండి ధ్వనించుచున్నది. శాపవిముక్తియే మహోపకారము. శూర్పణఖమూలమున ఖరుని వధించుట యన్యాయము కాదు. అనుటంజేసి

భగవంతుఁడత్యాచారుల రూపుమాపుటకే యీరూపమున నవతరించె ననియు, నాకార్యమునకెల్ల నీసీతయే ప్రధాన సాధనమనియు, నీవిపు డామెనే యపహరించితివనియు, జటాయువు నుపదేశవాక్యములయం దిమిడియుండు భావమని మన మూహింపవలయును.

> "క్షిప్రం విసృజ వైదేహీం మా త్వా ఘోరేణ చక్షుషా. ౧౫
> దహేద్దహనభూతేన వృత్రమింద్రాశనిర్యథా,
> సర్పమాశీవిషం బద్ధ్వా వస్త్రాంతే నావబుద్ధ్యసే. ౧౬
> గ్రీవాయాం ప్రతిముక్తం చ కాలపాశం న పశ్యసి,
> సభారస్సౌమ్య భర్తవ్యో యో నరం నావసాదయేత్. ౧౭
> తదన్నముపి భోక్తవ్యం జీర్యతే యదనామయం."

అని మూలము. ఇంద్రునివజ్రాయుధము వృత్రాసురుని రూపుమాపినట్లు శ్రీరాముని క్రోధవీక్షణ మగ్నిరూపమున నిన్ను దహింపకముందే సీతను వదలుమని జటాయువు తెలిపెను. వజ్రము వృత్రదానవునిసంహారము కొఱకు నిర్మింపఁబడినది. అద్దాని నుపమానముగాఁ జెప్పుటంజేసి శ్రీరామమూర్తి నీ కొఱకే యవతరించెనని సూచింపఁబడియె. ఎపుడు క్రోధవీక్షణము రామమూర్తి నీపై వ్యాపింపఁజేయునో అపుడే నీకుఁ బతనము సంభవించునని భావము.అనఁగా శ్రీరాముఁడు రుద్రమూర్తిగా మార్పునొందఁగనే నీకు మృతికల్గునని సారము.

> "రుద్రోఽప్యయాయ తమసా పురుషస్స ఆద్య
> ఇత్యుద్భవస్థితిలయాస్సతతం ప్రజాసు." ౫

శ్రీభాగవతము, ౧౧-స్కం. ౪-అధ్యాయము.

"యుగాంతే చైవ సంప్రాప్తే రుద్రమీశో జగత్ప్రభుః." ౩౫౨
శ్రీమహాభారతము, ఆనుశాసనికపర్వము, ౧౪-అధ్యాయము.

అను నీప్రమాణములు భగవంతుఁడు కార్యము ననుసరించి బ్రహ్మవిష్ణురుద్రులుగా మాఱుండుననియు, నావ్యక్తులు శాశ్వతములు కావనియు, మనకీవాక్యములే తెలుపుచున్నవి. ఇట్లు శ్రీభాగవతాదులే చాటుచుండ నిఁక విష్ణుశంకరులలోఁ దార తమ్యము కలదని వాదించువా రెంతమందులో వచింపఁదరము గాదు కదా. కొంగునఁ గ్రూరసర్పమును గట్టుకొని యది బాధించునని యెఱుఁగకున్నయట్లు. కంఠమునకుఁ గాలపాశము తగులుకొనఁగా దానిని జూడకున్నట్లు నీవీసీతను జెంత నుంచుకొని సంతసించుచున్నాఁడవే. ఎంత బుద్ధిలేనివాఁడవు? అని జటాయువు రావణుని హెచ్చరించెను. కాలపాశమేలాగు ప్రాణముతీయ సాధనమో యట్లు సీత నిన్నుఁ జంపించుటకుగా నవతరించినదని యిందలిభావము. ఈసందర్భమున మహర్షి యొక నీతిని దెల్పుచున్నాఁడు. తనకు బాధకల్గింపనంత బరువే మానవుఁడు మోయఁదగును. అజీర్ణరోగమును గల్గింపనంత యన్నమునే భుజింపవలయును అని. అశక్యకార్యమును సాధింపఁ బూనరాదనియు, నత్యాశకు లోఁబడి భుజింపరాదనియు నవిరెండును దనకుఁ బీడాకరము లగునని భావింపవలయుననియు దీనిసారము.

"నాత్యశ్నతస్తు యోగోఽస్తి న చైకాంతమనశ్నతః,
న చాతిస్వప్నశీలస్య జాగ్రతో నైవ చార్జున. ౧౬
యుక్తాహారవిహారస్య యుక్తచేష్టస్య కర్మసు,
యుక్తస్వప్నావబోధస్య యోగో భవతి దుఃఖహా." ౧౬

అను నీగీతావాక్యములుకూడ నీయర్థమునే తేటపఱచుచున్నవి. శక్యముగాని పని కెంతటివాఁడైనను బూనరాదనునదియే యీభాగమునుండి తేలెడిసారము.

> "యత్కృత్వా న భవేద్ధర్మో న కీర్తిర్న యశో భువి. ౧౯
> శరీరస్య భవేత్ఖేదః కస్తత్కర్మ సమాచరేత్."

అని మూలము. ఏకార్యమునుజేసినను ధర్మము కీర్తి యశస్సు గలుగవలయు. శరీరమునకు దుఃఖము కలుగరాదు. అట్టి కార్యమునే చేయవలయు ననియే వాల్మీకి యుపదేశము. కీర్తి యశశ్శబ్దములు రెండు ప్రయోగింపఁబడినవి. వీనికి భేదముండి తీరవలయుఁ గదా. "కీర్తిః ఐశ్వర్యాదిజనితా ప్రథా. యశః భోగిత్వకృతప్రథా" అని గోవిందరాజులు, కీర్తిర్విక్రమాది జనితా ప్రథా యశస్సౌజన్యాదిజనితా ప్రథేతి వివేకః" అని మహేశ్వరతీర్థులు వ్రాసిరి.

"దానాదిప్రభవా కీర్తి శ్శౌర్యాదిప్రభవం యశః." ఇతి మాధవీ.

"అత ఏవ యశః కీర్త్యో ర్భేదస్యాపి దర్శనాత్. 'యశః కీర్తిపరిభ్రష్టో జీవన్నపి న జీవతి' ఇతి కస్యచిత్ప్రయోగః. జీవతః ఖ్యాతి యశోమృతస్య ఖ్యాతిః కీర్తిరితి కేచిత్. తన్నసాధు. కీర్తిస్తే నృపదూతికేతి ప్రయోగదర్శనాత్. ఇత్యమరటీకాయాం భరతః." అని శబ్దకల్పద్రుమము.

ఈ మూఁడుమతములు మూఁడురీతుల బోధించుచున్నవి. ఈ రెండుశబ్దములు ప్రఖ్యాతిబోధకములేయైన నర్థభేదమును సూచించునవి యనిమాత్రము తేలెడిని.

> "షష్టిర్వర్షసహస్రాణి మమ జాతస్య రావణ. ౧౯

పితృపైతామహం రాజ్యం యథావదనుతిష్ఠతః,
వృద్ధోఽహం త్వం యువా ధన్వీ సశరః కవచీ రథీ. ౨౦
తథాప్యాదాయ వైదేహీం కుశలీ న గమిష్యసి,
న శక్త స్త్వం బలాద్ధర్తుం వైదేహీం మమ పశ్యతః. ౨౧
హేతుభిర్న్యాయసంయుక్తై ర్ధ్రువాం వేదశ్రుతీమివ."

అని మూలము. దీనింబట్టి మానవులకు రాజున్నట్లే పక్షులలో నొక్కొక్కజాతి కొక్కొక్క రాజుండునని తేలెడిని. భగవత్సృష్టిలో నొక్కని రక్షకునిగా భావించి కొందఱుండవలయు నను సిద్ధాంతము కనఁబడుచున్నది. అడవిపందులలో నొంటిగాఁ డను పేరఁ బరఁగునది యాగుంపున కధిపతిగా నుండును. అది ముందుగాఁ బోవుచుండ దాని ననుసరించి తక్కినవి పోవుచుండుననుట వినుచున్నారము. ఏనుఁగులలో నిదేయాచారము కలదనియు వినికి గలదు. గృధ్రజాతిలో నీ యాచారమే కలదని యీ రామాయణము తెలుపుచున్నది. ఇదేల? అని ప్రశ్నించువారు పామరులని నాయాశయము. ఎందుల కందు రేమో. నిరంకుశప్రవృత్తిత్వమే వారికైన హానికరము. వినయము కావలయునన్నఁ దనకంటె నధికులున్న వారను నూహ కలుగవలయును. దానిచేఁ గలుగు లాభమేది యనఁగా నొకఁ డధిపతిగాఁ బ్రవర్తింపనేర్చి యైహికఫలములనొంది యా యభ్యాసమున సర్వరక్షకుఁడగు భగవంతునిఁ బ్రభువుగా భావించి శాశ్వతములగు నాముష్మికఫలముల నొందవచ్చును. కనుక సృష్టియందే యీ సదాచారము చేర్పఁబడినది. అఱువదివేలయేండ్లు జీవించితినని పక్షి చెప్పినవిషయ మవిశ్వాస

పాత్రము కాదని యీపఱకే దశరథుని యాయుర్విషయమునఁ దెలిపియున్నాను. కాన మరల నిట వ్రాయలేదు.

"అసకృత్సంయుగే యేన నిహతా దైత్యదానవాః. ౨౩
న చిరాచ్చీరవాసాస్త్వాం రామో యుధి వధిష్యతి,
కిన్ను శక్యం మయా కర్తుం గతౌ దూరం నృపాత్మజౌ. ౨౪
క్షిప్రం త్వం నశ్యసే నీచ తయోర్భీతో న సంశయః."

అని మూలము. జటాయువు శ్రీరాముఁ డిపుడు రుద్రావతారమే యనియు, నిన్ను వధింపఁగలఁడనియుఁ దెలుపుచుఁదా నాసీతను విడిపింపలేనని యెంచి రక్కసుని శపించుచున్నాఁడు. "సంయుగే రామేణేతి శేషః న వధిష్యతి అపితు వధిష్యతీత్యర్థః. అనేన రామస్యేశ్వరత్వం వ్యంగ్యమ్" అని తిలకవ్యాఖ్య. దైత్యదానవాది క్రూరవధము లయకర్తృకార్యము కదా. లయకర్తయు నాభగవంతుఁడే. కావున నిపుడు శ్రీరాముఁడు మృత్యుంజయుఁడే యని తలంపుము. నిన్నుఁ జంపకమానఁడు. మునివేషమున యుద్ధమున నిన్ను వధించును. రామలక్ష్మణులు దూరమున నున్నారు. వారు లేని తఱి నీచుఁడవుగాన నీపని భయపడుచుఁ జేసితివి. కాన శీఘ్రమ నశింతువు. అనఁగా నీవీజానకిని గొనిపోవుదువు. కొలఁది కాలమున శ్రీరామునిచే వధింపఁబడుదువు. అని జటాయువు పలికెను. పాపకర్మము తత్కాలమున ఫలము నీయకున్నట్లుండినను శీఘ్రముగనే ఫలమును గల్గించునను సిద్ధాంతమే యిందుఁ బ్రతిపాదింపఁబడినదని మన మెఱుంగవలయును. పైభావమునే యాపక్షిరాజు దృఢపఱచుచున్నాఁడు.

"యుద్ధాతిథ్యం ప్రదాస్యామి యావత్ప్రాణం నిశాచర."

అని మూలము. బ్రదికియుండుదనుక యుద్ధము చేయుదును. అనఁగా భావమేమి? నాప్రాణశక్తి యుండుదనుకఁ బోరాడుదు ననియే కదా. ఇప్పట్టున జటాయువాక్యములు గంభీరార్థ బోధకములై యున్నవి.

"యాంతి న్యాయప్రవృత్తస్య తిర్యంచోపి సహాయతామ్."

అన్న న్యాయ మీతనిమూలముననే కదా పుట్టినది. ఇఁకఁ దరు వాతికథను బఠింతము.

జటాయువు నేలఁగూలుట.

* ఇట్టు లాజటాయువు న్యాయ్యముగాఁ జెప్పఁగా రావణునకుఁ గోపము మించి కన్నులు నిప్పులవలె నయ్యెను. కోపమున నెఱ్ఱని కన్నులతో నారాక్షసుఁడు జటాయువు మాటల కోర్వక యతనిపైఁబడ నుఱికించెను. మేఘము లొండొంటిఁ దాఁకునట్లు వారిరువురు మార్కొని పోరిరి. మాల్యవంతములు రెండు పెనఁగిన చందమున వారచ్చెరువుగాఁ బోరిరి. పక్షిపై ననేక క్రూరసాయకములు కురియించెను. ఆతఁడు వానిని లెక్కింపక రావణు దేహమును గోళ్లతో గీఱి గాయములు గావించెను. రక్కసుఁడు వాని వధింపఁగోరి తీవ్ర బాణదశకమున నతని నొంచెను. దాన నాపక్షి నొచ్చియు వగచుచున్న జానకిం గాంచి మరల వాని మార్కొనియెను. రావణునికోదండమును దనపాదప్రహారముల ఖండించెను.

---

* ఇది యేఁబదియొకఁడవసర్గమునఁ గలదు.

దాన నోడలు తెలియని కోపముం దెచ్చుకొని రావణుఁడు పక్షిపై శతసంఖ్యలు బాణములను వేఱొక వింటం గురియించెను. వానిని పాదప్రహారములఁ జెండి మరల ధనువును బాదప్రహారములఁ ద్రుంచెను. మఱియుఁ బక్షహతుల నాతని కవచమును జించెను. అంత నూరకుండక యాతని ఖరవాహనములఁ జంపెను. రథవర్యమును గూడ విఱిచెను. శ్వేతచ్ఛత్త్ర చామరములం బట్టుకొనియున్న రాక్షసులను దుండముచే వధించెను. ఆతుండముననే సారథిని జంపెను. ఆ సాహసమునకు భూతములెల్ల జటాయువును మెచ్చుకొనియె. అంత ముదుసలితనమున నలసియున్న పక్షిరాజుంగని సీతనెత్తుకొని రావణుఁడు నభమున కెగసెను. ఆ విధమెఱింగి కూడ నెగిరి అడ్డగించి యోతుచ్ఛుఁడా! రాక్షసనాశార్థ మీసీత నపహరించి కొనిపోవుచున్నావు సుమీ! దప్పిగొనువాఁడు జలమును ద్రావురీతి సీతాపహరణరూపవిషమును ద్రాగుచున్నావు. నీవారందఱకు నిది నాశమును గల్గింపక మానదు.

రావణా! నీకుఁ గాలపాశము కట్టఁబడియున్నదే. మత్స్యము తన్నుఁజంపు నెరగ్రుచ్చియున్న గాలమును మ్రింగి తప్పించుకొని పోయినను దానిని వదలలేక చచ్చునట్లు నీవీ కాలపాశముతో నెందుఁబోయినను వదలక యది వధించును జుమా! ఎవ్వారికే మార్గాన్నెఁ దరముగాని యీ రామలక్ష్మణులు నీవు గావించిన యీ యవమానము నోర్వరు సుమీ! వధింపక మానరు. భీతుఁడవై యెవరు లేనితఱి లోకనింద్యమగు కార్య మొనరించితివికదా. ఇది చోరులపని. వీరు లెవ్వారునిట్లు చేయరు. నీవు శూరుఁడవైన యుద్ధము చేయుము. రావ

లక్ష్మణు లరుదెంచుదాఁక నిలువుము. అప్పుడు ఖరునివలెఁ బుడమి శయనింతువు. మృత్యువాసన్నముకాఁగాఁ బురుషుఁడు స్వనాశనార్థమునకై యెట్టి యధర్మకార్యము నొనరించునో యట్టిదానిఁ జేయ నీవు పూనుకొంటివి. మృతి సమీపించినది. ఎవఁడుగాని పాపకార్యము నొనరింపఁడు. బ్రహ్మయుఁ జేయఁడు. అని పలుకఁగా వాని లెక్కింపక రావణుఁడు పాఱిపోవుచుం డఁగాఁ గని వానివీఁపుపై వ్రాలి నిలిపి మావటివాఁడు కుశముచే గజమును బొడుచునట్లు గోళ్లచే వీఁపుగీఱెను. ఆతఁడు నఖపక్షతుండాయుధుఁడు కానఁ దుండము వానిపీఁపుపైనుంచి నఖముఖముల వానిగీఱి శిరోజములఁ బెఱికివైచెను. పలుమాఱు తన్నిట్లు బాధింపఁగా నోర్వఁజాలక వాని వధింప మరలెను. సవ్యపార్శ్వమున జానకి నునుచుకొని పక్షిని హస్త తలమునఁ గొట్టెను. పక్షియు వానిచుట్టును దిరిగి తుండమున వాని సవ్యకరములు పదింటిని చెండెను. అవి తెగిపడఁగా మరల నవి యథాపూర్వముగాఁ బొడసూపెను. అంతట వాఁ డాగ్రహించి సీత వదలి యాపక్షిని ముష్టిఘాతముల నొంచి పాదహతుల నొంచెను. అత్తఱి వా రిరువు రొకగడియ కాలము పోరిరి. అట్టులాపక్షి శ్రీరామకార్యార్థము పోరు చుండఁగా రావణుఁడు ఖడ్గమెత్తి పక్షపార్శ్వములను బాదములను ఛేదించివైచెను. అంత నాగ్రద్ధ రక్తము స్రవించుచుండఁగాఁ బ్రాణావశిష్టమై ధరణింబడియెను. జానకి యత్యంతార్తయై యాపక్షికడకుఁ బరువెత్తెను. ఆ పక్షిం గాంచి కౌఁగిలించుకొని సీత విలపించెను.

మహాశయులారా! ఈభాగమును బరికింతము. ఎవియే నీతులు తేలఁగలవు. మహర్షివాక్కులయందు సారము గలుగకమానదు. "ఋషీణాం పునరాద్యానాం వాచమర్థోఽనుధావతి" అని యుండుట సర్వజనవిదితమే కదా.

> "స రాక్షసరథే పశ్యన్ జానకీం బాష్పలోచనామ్,
> అచింతయిత్వా తాన్ బాణాన్ రాక్షసం సమభిద్రవత్." ౧౦

అని మూలము. జటాయువు రావణుబాణములచేఁ గొట్టఁబడి జవసత్త్వము లుడిగియుండియు బాష్పపూరితనయనయగు జానకింగాంచగనే యాయలజడి లెక్కింపని సత్త్వము కల్గఁగా మరల యుద్ధమునకు సంసిద్ధుఁడయ్యెను. అని ప్రాతీతికార్థము. దీనింబట్టి సజ్జనాగ్రగణ్యుఁడనియే తేలెడిని.

> "దాక్షిణ్యం స్వజనే దయా పరజనే శాఠ్యం సదా దుర్జనే
> ప్రీతిస్సాధుజనే నయో నృపజనే విద్వజ్జనేష్వార్జవం,
> శౌర్యం శత్రుజనే క్షమా గురుజనే నారీజనే ధూర్తతా
> యే చైవం పురుషాః కలాసు కుశలాస్తేష్వేవ లోకస్థితిః."

అని భర్తృహరి తెల్పెను. సజ్జనులవలననే లోకమర్యాద నిలుచునని కదా భావము. ఇందొకవిశేషము కలదని తోఁచెడిని. పక్షిరాజు శ్రమించెను. కాని యిఁక వీని నోడింపఁజాలను. అని మానుకొను నేమో యని జానకి యోజించెను. ఏలయనఁగా నాతనికి మృతి యాసన్నమగుచున్నది. తనకై ప్రాణముల వదలవలసినవాఁడని యాదేవి యెఱుంగును. కర్మఫలము ననుభవింపఁజేయ నెంచి యాతనికిం బట్టరానికరుణగల్గింప నెంచెను. ఆదేవిం గాంచగనే యశక్యము శక్యమే యనునూహ

యతనికిం గల్గెను. అను భావమును మనము గ్రహించుట సమంజసము. పరజనోద్ధరణమునకై స్వప్రాణవ్యయము చేయుటయు మహాపుణ్యమనియే యిందలిసారము.

"వజ్రసంస్పర్శబాణస్య భార్యాం రామస్య రావణ. ౨౪
అల్పబుద్ధే హరస్యేనాం వధాయ ఖలు రక్షసాం,
సమిత్రబంధుస్సామాత్యస్సబలస్సపరిచ్ఛదః. ౨౫
విషపానం పిబస్యే తత్పిపాసిత ఇవోదకం,
అనుబంధమజానంతః కర్మణామవిచక్షణాః. ౨౬
శీఘ్రమేవ వినశ్యంతి యథా త్వం వినశిష్యసి,
బద్ధస్త్వం కాలపాశేన క్వ గతస్తస్య మోక్ష్యసే. ౨౭
వధాయ బడిశం గృహ్య సామిషం జలజో యథా."

అని మూలము. వజ్రము మహావిషము. ప్రాణములఁ దీయుననుట స్పష్టమే కదా. రామబాణము నిన్ను స్పృశింపఁగనే మహావిషపానము చేసినవానివలె మరణింతువని భావము. అది తెలియఁదగు బుద్ధిలేక యీసీత నపహరించుచున్నాఁడవు. ఇది నీకు మాత్రమే కాక సకలరాక్షససంహారమునకే యగును. దప్పిగొన్నవాఁ డుదకము త్రాగినట్లు ఈ సీతాహరణరూపవిషయమును త్రాగుచున్నాఁడవు. ఈయుపమానము సామాన్యదృష్టిం బరికింప సమంజసమని తోఁపదు. జలపానమారోగ్యమునకే యగును. అట్లే విషపానము కూడ మేలునకే యగునని తోఁచును. ఇందొకవిశేషమున్నట్లు తోఁచును. మహర్షిభావ మతిగంభీరము కదా. ఈ సీతాపహరణరూపవిషము రావణుని మేలుకొఱకే యగును. బాహ్యదృష్టికిఁ గీడుగాఁ దోఁచిన నాతని క్షేమమునకే యగునను భావము

మహర్షి తెలుపఁబూనియే యీయుపమానము చెప్పెను. భగవంతుఁడగు శ్రీకృష్ణమూర్తి తన్నాశ్రయించువారి సర్వధనముల నపహరింతునని చెప్పెను. ఆయపహరణము వారి లాభమునకే యని యెట్లు గ్రహింతుమో యట్లే యిందును గ్రహింపవలయును. ఇదియే యిందలి విశేషము. మిత్రబంధుమంత్రిప్రముఖులతో నశింతువని తెల్పునపుడు సోదరులఁ జెప్పకపోవుట విభీషణుని స్థితికే యని గ్రహింపవలయు. విభీషణుఁడుతప్పఁ దక్కిన రాక్షసులు రావణుపక్షమునఁ గలవారెల్ల నశింతురని మనము గ్రహింపవలయును. నీసహవాసమును దెలియకచేయు రక్కసులెల్ల నీతో నశింతురనుటంజేసి దుష్టసహవాసము హానికర మనునీతిని మహర్షి వెల్లడించెను. రావణా! కాలపాశ మెక్కడికిఁ బోయినను విడువనిరీతిగా నీమృతివలకు నీజానకి నిన్ను వదలదు. నీవిపు డీమెనపహరించికొనిపోయినను గాలమును మ్రింగినచేప యప్పటికిఁ జిక్కకుండఁ దప్పించుకొన్నను వదలని యాగాలముచేతనే నశించునట్లు లంకలోనే నీవు శ్రీరామునిచేఁ జావఁగలవని తెలిపినట్టులు మన మూహింపవలయు. ఆమహాదేవి సీత యాపక్షినోట భావిఫలములఁ జెప్పించెననియే యీభాగమునుండి మన మెఱింగి యట్టి మహాలక్ష్మిని బరదేవిని మనము ధ్యానించి కృతార్థులము గావలయును.

"ధర్షణం చాశ్రమస్యాస్య క్షమిష్యేతే తు రాఘవౌ."

అని మూలము. ఆ శ్రమమునకుఁ జేసిన యవమానమనఁగా నర్థమేమి? ఆశ్రమశబ్దము లక్షణచే నాశ్రమస్థ సీతాదేవిపరము. "గంగాయాం ఘోషః" అనుచో గంగాశబ్దము గంగా

తిరపరమని యర్థము చెప్పినట్లే యిందునని గ్రహింపందగు. "ఆశ్రమకర్మకం త్వత్కర్తృకపరిభవానుకూలవ్యాపారః" అని శాబ్దబోధము. సీతకు నీవొనరించిన యీ మహావమానమును రాఘవులు క్షమింపరనియే తాత్పర్యము.

"జటాయుస్సమభిక్రమ్య తుండేనాస్య ఖగాధిపః. ౩౭
వామబాహూన్ దశ తదా వ్యపాహరదరిందమః,
సంఛిన్నబాహోస్సద్యైవ బాహవస్సహసాభవన్. ౩౯
విషజ్వాలావళీయుక్తా వల్మీకాదివ పన్నగాః."

అని మూలము. జటాయువు తనను రావణుఁడు కుడిచేతితోఁ గొట్టఁగా సవ్యహస్తములను ఛేదించుటయేల? అని ప్రశ్నింప రాదు.

"స పరిష్వజ్య వైదేహీం వామేనాంకేన రావణః."

అని పూర్వశ్లోకమునఁ గలదు. శీఘ్రముగా జానకిని విడిపింపఁ గోరియే యాహస్తములఁ ద్రుంచెను. అనఁగాఁ దనరక్షణము ప్రధానముగా భావింపక యాన్యస్త్రీరక్షణమే ముఖ్యముగా జటాయువు భావించెనని మన మెఱుంగవలయు. ఇట్టివారే

"ఏతే సత్పురుషాః పరార్థఘటకాస్స్వార్థం పరిత్యజ్య యే
సామాన్యాస్తు పరార్థముద్యమభృతస్స్వార్థావిరోధేన యే,
తేఽమీ మానుషరాక్షసాః పరహితం స్వార్థాయ నిఘ్నంతి యే
యే నిఘ్నంతి నిరర్థకం పరహితం తే కే న జానీమహే."

అని భర్తృహరి పేర్కొన్నసత్పురుషులు. కొందఱు స్వగౌరవ స్థాపనార్థము పరులమర్యాదను దూషింతురు. వారు మానవ రూపరాక్షసు లనఁదగుదురని కదా భర్తృహరి తెల్పెను.

అట్టివారల మాయావాగురులకుఁ జిక్కరాదు. రావణుని
బాహువులు క్రిందఁ బడఁగా సీత యేల క్రిందఁ బడలేదని
శంకింపరాదు. అవి స్వస్థానమునుండి వదలగనే బాహువులు
పొడసూపెను. అది సాధ్యమా యనుప్రశ్నము రాక
మానదు. వరప్రభావ మనునది యట్లుండనిండు. లోకమునఁ
గలవాని నుదాహరణములుగాఁ గైకొందము. వృక్షశాఖలు
ఛేదింపఁబడఁగా మరల నందుండియే శాఖలు పొడముచున్నవి.
లతలం ద్రుంపఁబడఁగా నాచోటుననుండియే రెండురెట్లుగా
నంకురించుచున్నవి. మానవులయం దిట్లు గలుగు నాచారము
కానముకదా యనవలదు. ఒక్కొక్కయుగమున నొక్కొక్క
విశేష మున్నయట్లు చూపట్టును. శిరస్సున శృంగముకల
వా రిపుడు లేరుకదా. పూర్వమున్నయట్లు కలదు. చతుర్భుజు
లిపుడు నాటకములలోఁ దప్పఁ గానరారు కదా. దానిచేఁ
బూర్వము కూడ లేదన వలనుపడునా? ఎల్లరాక్షసులకు నిట్టి
వరము గలదా? రావణునకు మాత్రమే కలదు. లోకమున
నిట్లుండు టసంభవ మనరాదు. ఇప్పటిపరిశోధకులు సముద్రాంత
ర్భాగమున విద్యుద్దీపముల నెన్నింటినోమించు నేత్రప్రకా
శము గలజంతువు లున్నట్లు, ఆ దృష్టిజ్వాలాప్రసారమున
జంతువులు వశములు కాఁగా వాని నవి భక్షించుననియుఁ
దేటపఱచిరి. మనము వినియుంటిమా? సృష్టిలోనిచమత్కా
రము లిట్టివని యిన్నియని యెన్న నెవ్వారికేఁ దరముగా
దనుట సిద్ధాంతము. కనుక వింశతిభుజునిభుజములు మరల
మొలిచి యథాపూర్వముగా నుండెనన్న నచ్చెరువడ నక్కఱ
లేదు. దేవతాప్రసాదమున నట్టిశక్తులు గలుగుట వింతకాదు.

"తం దృష్ట్వా పతితం భూమౌ క్షతజార్ద్రం జటాయుషం. ౪౪
అభ్యధావత వైదేహీ స్వబంధుమివ దుఃఖితా,
... ...
తతస్తు తం పత్త్రరథం మహీతలే నిపాతితం రావణవేగమర్దితం,
పునః పరిష్వజ్య శశిప్రభాననా రురోద సీతా జనకాత్మజా తదా."

అని మూలము. జటాయువుపై నాగ్రహించి రావణుఁడు వదలి యుద్ధముచేసి ఖడ్గమున నతనిఁ బడఁగొట్టెను. ఆతఁడు పడఁగా జానకి తనకొఱకు హతుఁడగు నాపక్షిరాజును రక్తసిక్తాంగుని గని యతనికడకుఁ బరువెత్తెను. మిగుల దుఃఖించుచుఁ గౌఁగిలించుకొని విలపించెను. అనునది ప్రాతీతికార్థము. కౌఁగిలించుకొనుట యేల యనఁగా మహారణ్యమున నొక ఘోరకార్యము సాగుచుండఁగా రక్షించువా రెవ్వరుండు రనుసందియముఁ బాపుటకే యాదేవి యాపక్షిం బరికొలిపెను. ధర్మమార్గమునకుఁ దోడుపడువా రెందుఁగాని యుండకపోరని దీనిచే దృఢపడినది. అట్టివారు పుణ్యపూరుషులు కదా. ఆతనిశరీరమునుండి యసువులు వెడల నుంకించుచున్నవి. రామచంద్రహస్తములస్పర్శమును గాంచుభాగ్యము కలవాఁడే యతఁడు. ఆ సత్కర్మఫలము లనుభవింపఁ జేయఁగోరి యాసీతాదేవి యాతనిం గౌఁగిలించుకొనియె. ఆమెస్పర్శమున నాతనిప్రాణములు శ్రీరామాగమనపర్యంతము నిలిచెను. ఆ రక్తప్రవాహబాధ కలుగకుండుటకే యామె యాతనిం గాంచెను. ఈయర్థమును "శశిప్రభాననా" అన్నవిశేషణము తెలుపుచున్నది. లేకున్న దుఃఖించుచుండుతఱి నాదేవికి "శశిప్రభాననా" యనువిశేషణమును సిద్ధకవి ప్రయోగించునా?

అమృతధారలు దృష్టిప్రసారమూలమునఁ బొలయింపఁజేసి యాతని యాపరితాపమును మాన్పెనని భావము. విలపించుట యేలయన లోకాచారమును బట్టియే యని భావింపవల యును. ఈభాగమున నధ్యాత్మ రామాయణమున విశేషవిష యములు లేవు. తరువాతికథఁ బరింతము.

రావణుఁడు జానకిం గైకొనిపోవ నామె యాభరణములు క్రిందఁబడుట.

* ఇట్లు ప్రాణావశిష్టుఁడై యట్టిట్టు గదలుచు శ్రీరామా శ్రమమునకుఁ జెంతనే పడియుండుపక్షిరాజును రావణుఁడు చూచెను. ఆ పక్షివర్యునికొఱకు సీత విలపింపసాగెను. అందు నిట్లు పలికెను. "నేత్రస్పందనాదుల నెఱుఁగుట, పక్షిస్వరము లును, పింగళిలో నగునాదులఁ దెలియుటయును సుఖదుఃఖ ములయందు మానవులకు గుఱుతులుగానుండుట కనఁబడు చున్నది. శ్రీరామా! నీకి త్తఱిఁ గల్గిన యీయాపద నెఱుంగక యున్నవాఁడవా? శకునములచేతనైనఁ దెలియక యున్న వాఁడవా? ఈమృగపక్షులు నాకొఱకుగా నీకడ కీవార్తలఁ దెలుపఁ బరుగెత్తుచున్నవే. నన్నుఁ గావవచ్చిన యా జటా యువుకూడ నీపాపాత్మునిచే హతుఁడై పడియున్నాఁడు. కాపా డుమా?" యని శ్రీరాముని సౌమిత్రిని బేర్కొనుచు నా యుత్తమసాధ్వి విలపించెను. అంత నారక్కసుఁడు సమీపించెను. లతవలె భూమిపైఁ బొరలుచు భూరుహములఁ గౌఁగిలించు కొనుచు "శ్రీరామా! రామచంద్రా" యని యాక్రోశించు నా

* ఇది యేఁబదిరెండవసర్గమునఁ గలదు.

సాధ్విని విడువుము విడువు మని హెచ్చరించుచుఁ దనజీవితాంతమునకై వెండ్రుకల నారావణుఁడు పట్టుకొనియెను. ఆచర్యం గాంచి ప్రపంచమెల్ల నిశ్చేష్టిత మయ్యెను. వాయుసూర్యులు తమ విచారమును దెలిపిరి. బ్రహ్మ యాకార్యమును దివ్య దృష్టిం గాంచి యత్నము ఫలించెనని సంతసించెను. మహర్షులు దుఃఖసంతోషముల వెల్లడించిరి. అంత రావణుఁడు సీతను గ్రహించి యాకసమున కెగసెను. అత్తఱి జానకి ప్రకాశింపకుండెను. కన్నీరు ప్రవహింపఁగా నామె మిక్కిలి దుఃఖించెను. వాఁడామెను గైకొని త్వరపడిపోవుచుండఁగా నామెయుత్తమాంగమునుండి పూవులు క్రిందఁబడినవి. సీత వామపాదమునందు రత్నస్థగితమై మెఱయు నాభరణమూడి నేలఁబడియెను. వేగముగా నతఁడు పోవునప్పుడామెయాభరణములు నక్షత్రములవలె నందందుఁ బడినవి. ముక్తాములహార మొకఁడు పడినది. సింహవ్యాఘ్రాదిజంతువులు పక్షులు రాక్షసుపైఁ గల యాగ్రహమున నీడననుసరించి సీతతోడఁ బరుగెత్తినవి. సూర్యకాంతి మాసినది. భూతము లాకార్యమును గాంచి సత్యధర్మాదుల కిఁకఁ జోటులేదని విలపించినవి. వనదేవత లామెకష్టమును గాంచి వడఁకెను. విలపించు నాజానకిని గైకొని రావణుఁడు పాఱిపోయెను.

మహాత్ములారా! ఈభాగమునఁ గలవిశేషములఁ బరికింతము.

> "నిమిత్తం లక్షణజ్ఞానం శకునిస్వరదర్శనం,
> అవశ్యం సుఖదుఃఖేషు నరాణాం ప్రతిదృశ్యతే. ४
> నూనం రామ న జానాసి మహద్వ్యసనమాత్మనః,
> ధావంతి నూనం కాకుత్స్థం మదర్థం మృగపక్షిణః." ५

అని మూలము. శరీరము కర్మజ్ఞానేంద్రియయుక్తము. కరచరణాదులైదు కర్మేంద్రియము లనంబడును. అవి రాఁగల శుభాశుభఫలములఁ దెలుపుటకే కదలును. వానింబట్టి పురుషుఁడు రాఁగలఫలముల నెఱుంగవలయును. కొన్ని పక్షులు తమపలుకుల స్వరముచేతనే శుభాశుభములఁ దెలుపును. బుద్ధిమంతులవ్వానిమూలమున రాఁగల కర్మఫలముల నెఱింగి సిద్ధముగ నుందురు. రామచంద్రా! నీవీ విషయములవలన నాకష్టముల నెఱుంగకున్నావు కదా యని సీత పలికెను. నాకొఱకు ననఁగా నాకష్టము నీకుఁ దెలుపుటకు మృగములు పక్షులు పరుగెత్తుచున్నవి అనఁగా నిన్నింట వ్యాపించియుండు నీవీకష్టము నెఱుంగఁజాలవా యని యామె హెచ్చరించెను. అనఁగా రావణునాశయము, నాయాశయము, సకలభూతాశయముల నెఱుంగుదువు కదా. ఉచితమైనట్లు వర్తింపుమనియే మహాప్రకృతి సీత పురుషోత్తముని హెచ్చరించెననియే మన మిందుండి గ్రహింపవలయును.

"అయం హి పాపచారేణ మాం త్రాతుమభిసంగతః,
శేతే వినిహతో భూమౌ మమాభాగ్యాద్విహంగమః." ౬

అని మూలము. ఈజటాయువు నన్నుఁ గాపాడ నరుదెంచి యీపాపిచే హతుఁడై నాదురదృష్టమునఁ గ్రిందఁబడియెనని సీత పలికెను. సీత యిచ్చోట సామాన్యస్త్రీవలెఁ బలికినది కదా. ఈమె మహాప్రకృతి యనుట దెట్లు సరిపడును? అని ప్రశ్నింతురేమో. "మమాభాగ్యాత్." అనఁగా సీతకొఱకు రావణునితోఁ బోరాడి జటాయువు చచ్చెనన్న యపకీర్తి నాకుం గలుగును. కాన నీతనికి నుత్తమగతులు కల్పింపుమా

యని శ్రీరామునకుఁ దెలిపెను. అని మనము గ్రహించిన నీ ప్రశ్నమునకు సమాధాన మగును. అపకీర్తికలుగుట దూరదృష్టి మున నే కదా.

"క్రోశంతీం రామ రామేతి రామేణ రహితాం వనే,
జీవితాంతాయ కేశేషు జగ్రాహాంతకసన్నిభః. ౧౦
ప్రధర్షితాయాం సీతాయాం బభూవ సచరాచరం,
జగత్సర్వమమర్యాదం తమసాంధేన సంవృతమ్." ౧౧

అని మూలము. సర్వజ్ఞుఁ డగువాల్మీకి సకలసంశయవిచ్ఛేదము నీభాగమునుండి చేయుచున్నాఁడు. జీవితాంతాయ జగ్రాహ = తనచావుకొఱకే యీ సీతాపహరణకార్యము నొనరించెను. కాముకుఁడై కాదనికదా యిద్దాని కర్థము. సీత యవమానింపఁ బడఁగా సర్వప్రపంచము మూఢత్వము నొందెను. అనఁగా భావ మేమి? సకలప్రపంచము ప్రకృతినిర్మితము. ప్రకృతి వ్యాపృతము. కాన నామె యేయవస్థనొందిన నదియు నట్లే యగును. "యాదృశీ భావనా యత్ర సిద్ధిర్భవతి తాదృశీ."అని కదా న్యాయము. మూర్తిమంతమెల్లఁ బ్రకృతినిర్మితమే కాదా.

"దృష్ట్వా సీతాం పరామృష్టాం దీనాం దివ్యేన చక్షుషా. ౧౨
కృతం కార్యమితి శ్రీమాన్ వ్యాజహార పితామహః,
ప్రహృష్టా వ్యథితాశ్చాసన్ సర్వే తే పరమర్షయః. ౧౩
దృష్ట్వా సీతాం పరామృష్టాం దండకారణ్యవాసినః,
రావణస్య వినాశం చ ప్రాప్తం బుద్ధ్వా యదృచ్ఛయా." ౧౪

అని మూలము. పైన వ్రాసినభావము సిద్ధాంతమే యనుట నీమూలమే దృఢపఱచుచున్నది. రావణుఁడు సీత నెత్తుకొని పోవుట జ్ఞానదృష్టిం గాంచి బ్రహ్మదేవుఁడు కార్యము నెఱ

వేతెనని పలికెను. అనఁగా భావమేమి? అనుకొన్నయట్లు పని సాగినది. వీఁడంతమొందును. ధర్మము నిలుచును. అనియేకదా యాబ్రహ్మాయాశయము. మఱియు దండకారణ్యమున నుండు మహర్షులు సీతాపహరణము నెఱింగి దొలుత సంతోషించిరి. పిదప లోకులతృప్తికొఱకు విచారంపడిరి. ఏల? తలంచినట్లే యైనది. దానవుఁడు నశించుననియే కదా వారియానందము. సీతాపహరణతత్త్వ మెఱింగినవారు కనుకనే తొలుత నానందించిరి. పామరులకొఱకు విచారమును దెలియఁజేసిరి. అని గ్రహింపక తప్పదు కదా.

> "తప్తాభరణవర్ణాంగీ పీతకౌశేయవాసినీ,
> రరాజ రాజపుత్రీ తు విద్యుత్సౌదామినీ యథా. ౧౬
> ఉద్ధూతేన చ వస్త్రేణ తస్యాః పీతేన రావణః,
> అధికం ప్రతిబభ్రాజ గిరిర్దీప్త ఇవాగ్నినా. ౧౭
> ... ...
> "తస్యా భూషణఘోషేణ వైదేహ్యా రాక్షసాధిపః,
> బభౌ స చపలో నీలస్సఘోష ఇవ తోయదః." ౨౮

అని మూలము. ఈ పదుమూఁడుశ్లోకములు విలపించుచున్న జానకియొక్కయు, సంతోషించు రావణునియొక్కయు వర్ణనము. ఇచ్చోట నిది సముచితము కాదని యాలంకారికుల మతము.

> "అప్రస్తుతరసం యత్స్యాద్విరసం తన్నిగద్యతే." ౫౦
>
> సరస్వతీకంఠాభరణము.

> "తవవనవాసోఽనుచితః పితృమరణశుచం జహీహి కిం తపసా,
> సఫలయ యావనమేతత్సమ మనురక్తేన సుతను మయా."

"అత్ర పితృమరణసంతప్తాయాస్సంభోగప్రవర్తన మప్రకృతరసత్వా ద్విరసం. అప్రస్తుతః ప్రస్తావమంతరేణ సూచితో రసో యత్ర తత్తథా, ఏకరసప్రక్రమే హి విరోధిరసాంతరప్రస్తావ ఏవ క్రియమాణోఽనౌచిత్యవాన్. న చౌచిత్యమంతరేణ రసస్య పదసంబంధస్సంభవతి. యదాహ.— 'అనౌచిత్యాదృతే నాన్యద్రసభంగస్య కారణం, ప్రసిద్ధౌచిత్యబంధస్తు రసస్యోపనిషత్పరా' ఇతి. తవ వనవాస ఇత్యాదౌ పితృమరణానుభవప్రాప్తశోకప్రకర్షాయాశ్శృంగారప్రస్తావనా విరసాయతే." అని వ్యాఖ్య.

"అకాండే ప్రథనచ్ఛేదావంగస్యాప్యతివిస్తృతిః,
అంగినోఽననుసంధానం ప్రకృతీనాం విపర్యయః."

"వృత్తి. అకాండే అనుచితేఽవసరే ప్రథనం ప్రకటనం. యథా వేణ్యాం ద్వితీయేఽంకే అనేకవీరసంక్షయే ప్రవృత్తే దుర్యోధనస్య భానుమత్యా ప్రమోదవర్ణనం." అని కావ్యదీపిక. పంచమశిఖ.

ఈవిషయములను జూడఁగనే యీచోట నీవర్ణన మనుచితమే యని తోఁచును. కాని మహర్షియు మహాకవియు నతీంద్రియజ్ఞానసంపన్నుఁడు నగు వాల్మీకిభావ మెఱింగినచో నిది యనుచితము కాదనియు విశేషించి యుచితమే యనియుఁ దోఁపక మానదు. వారిభావ మేలాగుండును? అని మనము చర్చింపవలయును. శ్రీరామావతార మెందులకు? రావణాది దుష్టదానవనిర్మూలనార్థము. అందులకే దేవతలు బ్రహ్మయు భగవంతునిఁ బ్రార్థించిరి. వారలవేఁడికోలు చిత్తగించియే నిరంజనుఁడు సగుణబ్రహ్మ మయ్యెను. ప్రకృత్యధీనుఁ డైనయట్లే మన మంగీకరింపవలయు. ఇపుడు సీతాదేవియే మహాప్రకృతి. శ్రీరామమూర్తియే పరమపురుషుఁడు. ప్రకృతి నపహరించువాఁ డెవఁడు? ఏలోకముననైనఁ గలఁడా? ఆమెను రూపమేది?

లోకదృష్టికిఁ గనఁబడు సీతారూపమాయా మహాప్రకృతి రూపము. ఇచ్ఛకు రూపము కలదా? బ్రహ్మము అనుశబ్దము నపుంసకలింగము. ప్రకృతిశబ్దము స్త్రీలింగము. భర్త నపుంసకుఁడు. కళత్రము స్త్రీ. ఎంత విచిత్రము? రావణుఁ డపహరించి కొనిపోవునది మహాప్రకృతిచ్ఛాయారూపము. అదియే సీత యని వాఁడు కొనిపోయెను. వాఁడేమి మూర్ఖుఁడా? కాదు. మహాభక్తుఁడు. భగవత్సేవకుఁడు. కారణోపాత్తరాక్షసదేహుఁడు. తద్దేహనాశార్థము జ్ఞాననిధియగు సనత్కుమారుని బ్రార్థించెను. ఆతని కర్మమునారసి యొకయుపాయము తెల్పెను. ఆయుపాయమే సీతాహరణము. ఈవిధ మెఱింగినమహాత్ములకీకార్యము విచిత్రముగా నధర్మముగాఁ దోఁపదు. దేవతలు బ్రహ్మయు నెఱుంగుదురు. ఎప్పు డిప్పని సాగునా యని వేచియుండిరి. ఆకార్యము సాగినదని వినఁగానే బ్రహ్మదేవుఁ డానందించెను? మనదృష్టిచే బ్రహ్మ మహాపాపాత్ముఁడే యగును గదా. మహర్షులు హర్షించిరి. విషాదము నభినయించిరి. అంహోక్కుఁ డగువాల్మీకి యుచ్చో దుఃఖరసభరితాంతఃకరణుఁడై యుండవలయునా? ధర్మసంస్థాపన మహామంగళకార్యమున కంకురారోపణ మైనదని యానందింపవలయునా? మీరే యాలోచింపవలయును. ఇపుడు హర్షాంబుధి నోలలాడుచున్నాఁడు. ఐంద్రజాలికుఁడు విచిత్రసృష్టి నగపఱచి యందొకప్రాణిం జంపును. ఆవిద్య నెఱుంగనిపామరులు వగతురు. దానితత్త్వ మెఱింగినవారు వగతురా? సంతోషమునకుఁ గొఱంత గల్గకుండనుందురు. ఏల? దానియాథార్థ్య మెఱుంగు ప్రోడలు కనుకనే యని ప్రాజ్ఞు లూహింపరా? అట్టులౌట మహాముని వాల్మీకి లోకమంగళకార్యరూపమగు నీ సీతాప

హరణమున నిట్లు వర్ణించెనని మన మెఱింగిన నీ యాలంకారి కుల దోషప్రకరణము మనల బాధింపఁజాలదు.

> "సాతు రావణవేగేన పుష్పవృష్టిస్సమంతతః,
> సమాధూతా దశగ్రీవం పునరేవాభ్యవర్తత. ౩౦
> అభ్యవర్తత పుష్పాణాం ధారా వైశ్రవణానుజం,
> నక్షత్రమాలా విమలా మేరుం నగమివోన్నతమ్." ౩౧

అని మూలము. సీతశిరస్సునుండి పూవులు సోనవలెఁ బడుచు రావణుని గమనవేగమున నంతటం జిమ్మంబడి వానికంటె ముందుగాఁ బోయి వాఁడు సమీపింపఁగా వానిచుట్టుఁ గనఁ బడినది. మేరువుచుట్టు నక్షత్రమాల యావరించునట్లు రాక్షస రాజుచుట్టు నాపూవులు పరివేష్టించినవి. అని యిందలి యర్థ సంగ్రహము. ఇందలివిశేషములం బరికింతము. ఇక్కాలపు రాజవిద్యావిద్వాంసులలోఁ గొందఱు మనపూర్వులకు విశేష శాస్త్రములు తెలియవనియు, (Gravity) ఆకర్షణశక్తి యొకటియుండుటే యెఱుంగరనియుఁ దూలనాడుదురు. కాని ఆదూషణములకు మనము వగవఁబనిలేదు గాని వారితెలివికి మనము దుఃఖింపవలయును. వారు మనగ్రంథముల విశేషించి పరిశీలించినవారు కారని మాత్రమే మన మనవలయుఁ గాని వారివలె మనము వారల నిందింపరాదు. మనపూర్వులు కనుఁ గొనినవిషయములలో శతాంశమునుగూడ నింతవనుకఁ గనుఁ గొన్నవారు లేరు. ఇది సత్యము. ఆకర్షణశక్తి భూమికిం గల దనియు, నిట్లే యెన్నింటికో కలదనియు, దానిచే సకలలోక ములు నిరాధారముగా నున్నట్లు తోఁచినను నిలిచియున్న వనియు మనవారు తెల్పిరి. పండ్రెండువందలయేండ్లక్రిందనే ఆర్యభట్టు

''అనులోమగతిర్నౌస్థః పశ్యత్యచలం విలోమగం యద్వత్,
అచలాని భాని తద్వత్సమపశ్చిమగాని లంకాయాం.''

అని తేటపఱచెను. భూమి తిరుగుచున్నదనియు, దీనిచుట్టు నక్షత్రాదులు తిరుగుట లేదనియు, నట్లు తిరుగుచున్నట్లు భావించుట తత్తత్త్వ మెఱుంగకపోవుటం జేసియే యనియు దీని భావసారము.

''యథా నౌస్థో నౌయానం కుర్వన్ పురుషోఽనులోమగతిస్స్వాభిమతాం పశ్చిమాం దిశం గచ్ఛన్నచలం నద్యా ఉభయపార్శ్వగతమచలం వృక్షపర్వతాదివస్తు విలోమగం ప్రాచీం దిశం గచ్ఛదివ పశ్యతి, తథా భాని నక్షత్రాణి లంకాయాం సమపశ్చిమగాని కర్తృభూతాని అచలాని భూమిగతాన్యచలవస్తూని కర్మభూతాని విలోమగానీవ ప్రాచీం దిశం గచ్ఛంతీవ పశ్యంతి. లంకాదివిషువద్దేశే హ్యేవ నక్షత్రపంజరస్య సమపశ్చిమగత్వం. ఏవం తారాణాం మిథ్యాజ్ఞానవశాదుత్పన్నం ప్రత్యగ్గమనప్రతీతిమంగీకృత్య భూమేః ప్రాగ్గతిరభిధీయతే'' అని వ్యాఖ్య.

''ఆకృష్టశక్తిశ్చ మహీతయా యత్ఖస్థం గురుస్వాభిముఖం స్వశక్త్యా.
ఆకృష్యతే తత్పతతీవ భాతి సమే సమంతాత్క్వపతత్వియం ఖే.''

సిద్ధాంతశిరోమణి, గోళాధ్యాయము.

''ఆకృష్టశక్తిశ్చ మహీత్యనేన భూమేరధఃపతనం తత్తిర్యగధస్థితానాం చాధఃపతనశంకా నిరస్తా.'' అని వాసనాభాష్యము.

అని భాస్కరాచార్యులుగారు సుమా రెనిమిదివందలసంవత్సరముల క్రిందటనే తెలిపిరి.

''భగవన్ కిం ప్రమాణా భూః కిమాకారా కిమాశ్రయా,
కిం విభాగా కథం చాత్ర సప్తపాతాళభూమయః.''

అను ప్రశ్నమునకు

మధ్యే సమంతా దండస్య భూగోళో వ్యోమ్ని తిష్ఠతి,
బిభ్రాణః పరమాం శక్తిం బ్రహ్మణో ధారణాత్మికాం." 3౨
సూర్యసిద్ధాంతము, గోళాధ్యాయము.

అని సమాధానము చెప్పఁబడినది.

ప్రోక్తాస్తిర్యగధస్తథోపరిచయే లోకాస్సురాస్సాసురా
రక్షోభూతపిశాచకిన్నరనరా విద్యాధరా నాయకాః,
జ్యోతిష్కాగగనేచరాస్సపితరస్సిద్ధాస్తథా తాపసా
స్తేషాం బ్రహ్మకటాహధామ్ని వసతా మేకోఽర్పద్ధీపకః." ౪౮
లల్లసిద్ధాంతము, భువనకోశము.

ఈ లల్లాచార్యమతము సూర్యాకర్షణమునకు లోఁబడినవే భూగోళాదులని స్పష్టమగు. ఈసిద్ధాంతములన్నియు నాకర్షణ శక్తిని దేటపఱచుచున్నవి. ఎన్నియో వేలసంవత్సరముల క్రింద నాకర్షణశక్తియే యన్నింటికి నాధారభూతమని కనుఁగొనిరి. వారి నాక్షేపించుటకంటె దుష్కార్య మేమి కలదు? ఇఁక విష యాంతరమున కరుగుదము. ఈభాగమునఁ గల సార మేమి?

రావణాసురుఁ డరుగుచుండ సీతాదేవి తలలోనిపూవు లాతనిచుట్టు పడినవి. ఆకాశమునఁ బోవుచుండఁగా నందేస్థల మునఁ బడినవని ప్రశ్నింపరాదు. రాలిన యాపూవులు పడు నపు డాతని గమనవేగజనితవాయువశమున నాతనిచుట్టు నుండెననియు, మరలఁ గ్రిందఁ బడియెననియు మన మెఱుంగ వలయును. మహాభక్తుఁ డగురావణుఁడు చిరకాలమునకు స్వేష్టదేవతను గనుఁగొనఁ గల్గెను. ఆతఁడు భక్తుఁడని యాదేవి యెఱుంగును. కనుకనే యామె ధరించినపుష్పము లాతని కను గ్రహముం దెలుపుచు, ననఁగా నేఁటికి భగవత్యనుగ్ర

పాత్రుఁడవైతివని తేటపఱచుచు నలువైపుల వ్యాపించెననియే యిందుఁ గలసారము. ఇష్టదేవతాదర్శనమునకై మనమాలయమున కరిగినపు డర్చకుఁడు పూవులను బ్రసాదముగా నిచ్చు నాచారము రామాయణకాలమునుండి వచ్చినదేమో యని తోఁచుచున్నది. ఇట్లు మహర్షి వర్ణించుట సీతాపహరణతత్త్వమెఱింగిన కారణముననే యని తేటపడుచున్నది.

> "చరణాన్నూపురం భ్రష్టం వైదేహ్యా రత్నభూషితం,
> విద్యున్మండలసంకాశం పపాత మధురస్వనమ్. 32
> తాం మహోల్కామివాకాశే దీప్యమానాం స్వతేజసా,
> జహారాకాశమావిశ్య సీతాం వైశ్రవణానుజః. 33
> తస్యాస్తాన్యగ్నివర్ణాని భూషణాని మహీతలే,
> సఘోషాణ్యవకీర్యంత క్షీణాస్తారా ఇవాంబరాత్." 34

అని మూలము. "చరణాత్ వామచరణా దిత్యర్థః" అని వ్యాఖ్య. ఎడమకాలియందె మధురధ్వనితోఁ గ్రిందఁ బడిన దనుటంజేసి యిఁక జగములకు మంగళములు కలుగునని తెలియంజేయుటకే మహర్షి యిట్లు చెప్పెనని మన మూహింపవలయును. స్వకీయతేజోవిశేషమునఁ బ్రకాశించు నా సీతాదేవిని మహోల్కవలెఁ గొనిపోయెననుటంజేసి రావణుఁడు వేవేగమ దహింపఁబడునని సూచింపఁబడినది. వైశ్రవణానుజుఁడని యీ ప్రకరణమునఁ బెక్కుసారులు చెప్పుటచేత దుర్వృత్తిశూన్యుఁడనియు, భగవదనుగ్రహపాత్రుఁడు శీఘ్రకాలమునఁ గాఁగలఁడనియుఁ దేటపడుచున్నది. ఆమె యాభరణములు కొన్ని ధ్వనిచేయుచుఁ గ్రింద నాకాశమునుండి తారకలు క్రిందఁబడునట్టులు పడియెననుటంజేసి రావణుని రాక్షసత్వము

నశించుననియు, రాఁగలజన్మమున భూసంచారమే కలుగు ననియుఁ దోఁచుచున్నది.

"స తా మాకులకేశాంతాం విప్రమృష్టవిశేషకామ్. ౪౫
జహారాత్మవినాశాయ దశగ్రీవో మనస్వినీం."

అని మూలము. రావణుఁడు మనస్వినీం తాం=దృఢమనస్సు గల యాసీతను, ఆత్మవినాశాయ = తనమేలుకొఱకు, జహార= గ్రహించెను. "విగతో నాశో యస్య సః." అని సమాసము. ఈ మెమూలమున భగవదాగమనము స్వజన్మక్లేశహరణము కలుగుననియే యతఁడు కొనిపోయెనని మన కియ్యది తెలుపు చున్నది. ఈభాగమున నధ్యాత్మరామాయణమున విశేష ణము లేవియు లేవు. తరువాతికథను బఠింతము.

సీత రావణు నిందించుట.

* అంత జానకి తన్నుం గొనిపోవు రావణునింగని భీతిల్లి వడఁకుచు దుఃఖించుచు రోషమున నరుణనయనయై యిట్టు లాతని దూషించెను. నీచా! నాథుఁడు లేనితఱి దొంగి లించుకొని నన్నుం గొని పరుగువాఱుచున్నా వే. దీన నీకు సిగ్గు గలుగలేదా. దుష్టాత్మా! న న్నపహరింపఁగోరి పిఱికివాఁ డవు కనుక మాయామృగరూపమున నానాథుని లేకుండఁ జేసి తివి. నన్నుఁ గాపవచ్చిన గృధ్రరాజు మిక్కిలి వృద్ధు. ఆతనిం జంపితివి. ఎంత శూరుఁడవు? ఎవ్వరు లేనితఱిఁ బరపత్ని నప హరించితివే. ఈ కార్యమునొనరించి సిగ్గుపడకున్నా వేమి? ఈనీ నీచకార్యము నందఱు చెప్పుకొనఁ గలరు. న న్నపహరించు

* ఇది యేఁబదిమూఁడవసర్గమునఁ గలదు.

నపుడు నీవు చెప్పుకొన్న నీబలపౌరుషము లరయ్యా! దహింపఁ బడుఁ గాక. కులపాంసనుఁడవు. పరుగెత్తుచున్నాఁడవే. క్షణ కాలము నిలువుము. ప్రాణములతోఁ బోవఁజాలవు. సైన్యము లతో నారాజకుమారులయెదుటఁ బడుదువేని క్షణమాత్ర మున భస్మమైపోవుదువు. దావాగ్నిస్పర్శమును బక్షి యోర్వఁ జాలనిరీతి నా రామలక్ష్మణులబాణస్పర్శము నోర్వఁజాలవు. నీమేలు గోరి నన్ను వదలుము. నన్నిట్టు లవమానించినందు లకై రోషించి నా పెనిమిటి నిన్నుం జంపఁబూనును. నన్ను నపహరించుట నిష్ఫలమే. నాపతిని గనక చాలకాలము జీవింపఁ జాలను. మరణకాలమున విపరీతములు మానవులు గనుదురు. అట్లే నీవు విపరీతకార్య మాచరించుచున్నాఁడవు. మృతి యాసన్నము కాఁగాఁ దమహితము తోఁపదు. చావనున్న నీకు నామాటలు హితములుగాఁ దోఁపవు. నీకిది భయము గల్గుసమయము. కాని భయంపడకున్నావు. కనుక మృతి నీకు సమీపించుచున్నది. త్వరగా సువర్ణవృక్షములఁ గాంచఁగలవు. రక్తప్రవాహముగల వైతరిణీనది నసిపత్రవనమును యమ లోకమునందుఁ జూడఁగలవు. అనేక ఘోరనరకములఁ జూచు భాగ్యము నీకుఁ గలదు. శ్రీరామున కపకారము గావించి చాలకాలము జీవింపఁజాలవు. ఎందేని పోవుదు ననుకొనుదు వేమో. కాలపాశము దగిలియుండఁగా నెందుఁబోయినను బ్రదు కనట్లు రామబాణముల కెందున్నను బ్రాణము లీవలసినదే. ఒక్కఁడే కదా పదునాలుగువేల మహాసురుల నుక్కడంచెను. ఆశ్రీరాముఁడు తనయిల్లాలి నపహరించిన నిన్నుఁ దీవ్రాశుగ ములఁ బొరిపుచ్చక వదలునా? ఇట్టిమాటల నింక ననేకములను

విలపించుచు నామె పలుకఁగా వాఁడాపలుకుల లెక్కింపక యాసాధ్విని గొనిపోయెను.

మహాత్ములారా! ఈభాగమున విమర్శింపఁదగిన మహా విషయములు లేవు. ఒకానొకటియున్నను లోపల విమర్శించిన వానిలో నంతర్భూతముగనే యుండును. సీత చెప్పిన యీ మాటలం బట్టి యామె సామాన్యమానవకాంత సంభాషించిన ట్లగునుగదా. రావణునాశయ మెఱుంగునని యెట్లు నమ్మఁదగు ననుకొనరాదు. ఇదంతయు మహాప్రకృతి నటించుచున్న దని మన మెఱుంగందగు. తరువాతికథను బఠింతము. అధ్యాత్మరామాయణమునందు నీభాగమున విశేషములు లేవు.

జానకి తనసొమ్ముల మూటఁగట్టి విసరివైచుట.

* రావణుఁ డట్లు లపహరించికొని పోవుచుండఁగా సీత యెందును రక్షించువారిని గానక యొకకొండశిఖరముననుండు వానరపుంగవుల నేవురఁ గాంచెను. ఆమె యావానరు లొకప్పుడు దైవాధీనముగా శ్రీరామునిం గనుఁగొందురేని నావార్తను జెప్పినను జెప్పవచ్చునని తలంచి బంగరురంగుగల తన యుత్తరీయమునం దాభరణములను మూటఁగట్టి వారి నడుమఁ బడునట్లు పాఱవైచెను. ఆవిషయము నారావణుఁడు వేగముగాఁ బోవుచుండుటం దెలియఁజాలఁడయ్యె. నోరో జనపురంగుగల యాకపిపుంగవులు సామాన్యులు గారు. "రామా! రామా" యని విలపించుచుఁ బోవునాసాధ్విని నిలిం

* ఇయ్యది యేఁబదినాల్గవసర్గమునఁ గలదు.

పులంబోలి వారు చూచుచుండిరి.ఆరక్కసుఁడు పంపాసరస్సును గడచి యంతదనుక రామాశ్రమమునందుండిన చూపును మరల్చికొని లంకాభిముఖముగాఁ బోయెను. క్రూరపన్నగమును దీసికొనిపోవుచందమున నాసాధ్విని జంకనిడుకొని వెనుసంతసమునఁ బోయెను. వేగముగా నెన్నియోనదులను సరస్సులను దాఁటి పోయెను. పిదప సముద్రమును గూడ దాఁటెను. వానిపోకడం గనిపెట్టి చారణులు "వీని కాయుస్సు ముగిసిన"దని పలికిరి. సిద్ధులు "తథాస్తు" అనిరి. మృత్యువును బలె నా సీతనెత్తుకొని లంకానగరముం జొచ్చెను. అంతఃపురమును జొచ్చి మయుఁడు స్వయంప్రభ నొకబిలమున నునిచిన రీతిగా దీనురాలగు నాసీత నం దునిచెను. పిశాచములవలె భయంకరముగాఁ గనంబడు రాక్షసస్త్రీలతో నాయాజ్ఞను బడయక పురుషుఁడుగాని స్త్రీగాని యీసీతను జూడరాదు. మీరు కావలియుండవలయు. సీత యేవస్తువును గోరునో యద్దానిని నాకు నిచ్చునట్లే వెంటనే యీవలయును. ఎవ్వతుకగాని యీసీతకు నప్రియముగాఁ దెలిసియో తెలియకయో పలుకునేని దానికిఁ బ్రాణము లుండవు.

అని రావణుఁ డాస్త్రీలకు నుత్తరవుచేసి యంతిపురి వెడలి యింకేమిచేయవలయునని విచారించి యందుండు మహాబలశాలుర నెనమండ్రుగురను రాక్షసులం గాంచి వారింబొగడి మీరు సకలాయుధముల ధరించి వేగముగాఁ బయనము చేయుఁడు. ఖరుఁడున్న జనస్థానమిపుడు శూన్యమై యున్నది. అందుఁ గాఁపురముండుఁడు. మున్నందుండు ఖరప్రముఖ రాక్షసులను రాముఁడు చంపెను. దాన నాకుఁ గ్రోధము నిర్భరముగా నున్నది. దేహము తెలియక యున్నందున నేఁ

బోవరాదు. ఆరామునిపైఁ గలవిరోధమును దీర్చుకొనఁ దలఁచియున్నాను. వానిం జంపకున్నచో నాకు నిద్రపట్టదు. అందులకే బలపౌరుషముల మీఁద పూనియుండుఁడని చెప్పెదను. ఖరదూషణాదుల నతిక్రూరముగాఁ జంపిన యారాముని జంపుదునేని దరిద్రునకు నిధి దొరకినట్లు సుఖము నొందుదు. మీరందుండి యాతనిప్రవర్తనము లన్నియుఁ దెలిసికొని నాకుఁ దెలుపుచుండవలయు. ఆతనిం జంప వేచియుండవలయు. రణరంగముల మీపరాక్రమముల ననేక పర్యాయములు చూచితిని. కనుకనే మి మ్మీకార్యమునకు నియోగించుచున్నాను. వారాపలుకుల కుబ్బి యాజనస్థానమునకుఁ బోయిరి. అంతట రావణుఁడు సీతను గని యత్యంత కామవికారమునొంది రామునితో విరోధము గొన్నందులకు దుఃఖపడవలసినవాఁడయ్యు సంతోషమున నుండెను.

మహాశయులారా! ఈభాగమును విమర్శింతము.

"దదర్శ గిరిశృంగస్థాన్ పంచవానరపుంగవాన్. ౧
తేషాం మధ్యే విశాలాక్షీ కౌశేయం కనకప్రభం,
ఉత్తరీయం వరారోహా శుభాన్యాభరణాని చ. ౨
ముమోచ యది రామాయ శంసేయురితి మైథిలీ,
వస్త్రముత్సృజ్య తన్మధ్యే నిక్షిప్తం సహభూషణం. 3
సంభ్రమాత్తు దశగ్రీవస్తత్కర్మ న స బుద్ధవాన్,
పింగాక్షాస్తాం విశాలాక్షీం నేత్రైరనిమిషైరివ. ४
విక్రోశంతీం తథా సీతాం దదృశుర్వానరర్షభాః." ४५

అని మూలము. జానకి రావణుఁడు తన్నుఁ గొనిపోవుచుండ నొక కొండశిఖరముపై వానరేంద్రపంచకమును జూచి వస్త్ర

మును జించి యాభరణములు కొన్ని కట్టి వారినడుమ పడవై చెను. వారు రామునకుఁ జెప్పినను జెప్పవచ్చునని. సీతాపహరణ సంభ్రమమున రావణుఁ డావిషయము నెఱుంగఁడయ్యె. అని యిందలి కథాసారము. రావణుని యెడమప్రక్కయందు సీత యున్నది. పదిచేతు లాప్రక్కన వాని కున్నవి. వాఁడామెను కదలకుండఁ బట్టుకొనియే యుండునుగదా. అట్లుండ నామె వస్త్రమునఁ గొసభాగమును జింపి సొమ్ములు మూటఁగట్టి వేయఁ జాలునా? అనుశంక కలుగకపోదు. సీతను సామాన్యమానవ కాంతగా భావించునెడల నిది యసంగతమే యగును. భగవతి యగుప్రకృతిగా భావించునెడల నిది యత్యల్పకార్యమని తెల్ల మగును. ఎవ్వారు సీతారాములు మానవులని భావింతురో వారల కీరామాయణమే రుచింపదు. భగవదవతారములని వారిని భావించువారల కిది సుసంగతమే యని తోఁపకపోదు. ఆవానరేంద్రు లేవురు చక్కఁగా సీతను గాంచిరి. అత్తఱి వారనిమేషులే యైయుండిరి. ఇందలిసార మేమనఁగా: జానకి సుగ్రీవాదులతో స్నేహము చేయవలయుననియు, వారిమూల మునఁ గార్యము సాగింపవలయునని శ్రీరాముని హెచ్చరిం చెను. ఆత్రోవననే వచ్చును రాముఁడని యామె యెఱుంగును. తనయాభరణములను వారు చూపుదురు. దాన శ్రీరాముఁడు వారికి మిత్త్రుఁ డగును. అని. విశేషార్థ మేమనఁగా: వారు శ్రీరామభక్తులు కాఁగలరు. అం దొక్కఁడగు సుగ్రీవుఁడు వానరప్రభువు కాఁగలఁడు. ఆతనికి భావిశుభఫలములకుఁ జిహ్నముగా నాశీర్వచనపూర్వకముగాఁ దనయాభరణముల నొసంగి వీని నర్చించుచుండుఁడు. మేలుగలుగునని భావింపుఁడు. అని యాభరణముల వైచెనని. రాజ్యలక్ష్మి యాతని వరింప

నున్నది. దానికిఁ జిహ్వామే యారత్నమయాభరణములు. లోకమున భాగ్యము రానుండఁగా నతనికిముందు ధనము దొరకు ననుట సుప్రసిద్ధము కదా. అట్లే సుగ్రీవునిభావిభాగ్యము నెఱింగి సీతాదేవి యనుగ్రహించెనని మన మెఱుంగవలయును.

“తత్ర తామసితాపాంగాం శోకమోహపరాయణాం. ౧౩
నిదధే రావణస్సీతాం మయో మాయామివ స్త్రియమ్.”
“మయో మాయామివాసురీం” అనియుఁ బాఠము.

అని మూలము. మయుఁడు ఆసురిమాయనువలె రావణుఁడంతఃపురమున నునిచెను. మాయాదేవియేకదా సీత. ఆప్రకృతిని దనయంతఃపురమున నునిచెనని భావము. దీనిచే శ్రీరామపత్ని రామునికడనే యున్నదని సూచింపఁబడినది.

“అబ్రవీచ్చ దశగ్రీవః పిశాచీర్ఘోరదర్శనాః. ౧౪
యథా నేమాం పుమాన్ స్త్రీ వా సీతాం పశ్యత్యసమ్మతః,
ముక్తామణిసువర్ణాని వస్త్రాణ్యాభరణాని చ. ౧౫
యద్యదిచ్ఛేత్తదేవాస్యా దేయం మచ్ఛందతో యథా,
యాం చ వక్ష్యతి వైదేహీం వచనం కించిదప్రియం. ౧౬
అజ్ఞానాద్యది వా జ్ఞానాన్న తస్యా జీవితం ప్రియం.”

అని మూలము. రాక్షసకాంతలం బిలిచి యీసీతాదేవిని గాపాడుచుండవలయు. నాయనుమతి లేక పురుషుఁడుగాని స్త్రీగాని సీతను జూడరాదు. ఈదేవి యెప్పు డేమి కోరునో యప్పుడే దాని నీవలయును. తెలిసికాని తెలియకకాని జానకి కప్రియము చేసినవారు జీవింపరు. అని యాజ్ఞాపించెను. దీని భావ మేమి? రావణుఁడు సీతాదేవిని దెచ్చుట యైహికసుఖా

ర్థము కాదు. తనజన్మము తరించునిమిత్తము. కావున శ్రీరా మాగమనపర్యంతము సీతాహృదయము నెఱింగి వర్తింప వలయు. ఎవ్వరైన నట్లు వర్తింపరేని వారు మృతినొందుదు రని గట్టియుత్తరువు చేసెను. ఈయుత్తరువుసార మేమి? సామాన్యముగా నిర్బంధింపఁదగినదియే సీతయని తేలును. ఏల యనఁగాఁ దొలుతనే తన్నంగీకరింపనిదే సీతయని యాతఁ డెఱుంగునుగదా. మంచిమాటలకు లొంగదనియు నతఁ డెఱుం గును. కడపటియుపాయము ప్రయోగింపఁదగినదేకదా. నిర్బం ధించి చూతమని యతఁ డూహింపవలసియుండును. అట్లుం డఁగా నెవరుగాని సీతను జూడఁగూడదని యేల యుత్తరు విచ్చెను? అనఁగా నేకాంతవాసమే యామెకు నుచితమనియు, నద్దానఁ దనకు మేలు గలుగుననియు నాతఁ డూహించెను. కావున నాతఁ డాదేవిని గాముకుఁడై తేలేదని మన మూ హింప నవకాశము కలుగుచున్నది.

"తం త్విదానీమహం హత్వా ఖరదూషణఘాతినం,
రామం శర్మోపలప్స్యామి ధనం లబ్ధ్వేవ నిర్ధనః. ౨౫
జనస్థానే వసద్భిస్తు భవద్భీ రామమాశ్రితా,
ప్రవృత్తిరుపనేతవ్యా కిం కరోతీతి తత్త్వతః. ౨౬
అప్రమాదాచ్చ గన్తవ్యం సర్వైరపి నిశాచరైః,
కర్తవ్యశ్చ సదా యత్నో రాఘవస్య వధం ప్రతి. ౨౭
యుష్మాకం చ బలజ్ఞోఽహం బహుశో రణమూర్ధని,
అతశ్చాస్మిన్ జనస్థానే మయా యూయం నియోజితాః." ౨౮

అని మూలము. శ్రీరాముఁడు ఖరదూషణప్రముఖులఁ జంపి నవాని జంపి నిర్ధనుఁడు ధనము దొరకినపుడువలె సుఖము

నొందుదును. అనఁగా భావమేమి? "హత్వా"అనఁగా నాతనిం బొంది యని యర్థము. "హనహింసాగత్యోః" అని ధాత్వర్థము. శ్రీరామునికడఁ జేరినఁగాని సుఖమునొందనని తాత్పర్యము. మీరు మాత్రము జనస్థానమున నుండి శ్రీరాముని ప్రవృత్తిని గనిపెట్టి యథార్థము నాకుఁ దెలుపుచుండవలయు. ప్రమాదము లేక పోవలయు. నిరంతరము రామవధప్రయత్నమునే చేయవలయును. ఇది పై భావమునకు విరుద్ధము గాదా యందురేమో కాదు. రాక్షసులను బంపుచు వారలు రాము నోడింపఁజాలరని యెఱింగినవాఁడు కాన ఖరదూషణాదుల చావును దెలిపి వా రద్దానిచే నిస్స్పృహు లగుదురేమో యని రామవధప్రయత్నమున నుండుఁడని తెలిపెను. అంతియకాని రాముని మార్గానుఁడని యాజ్ఞాపింపలేదు. కాన నీభావము పైదానికి విరుద్ధము కాదు. మఱియు మీ బలముల నెఱుంగుదును. కాననే జనస్థానమున నివసించుటకుఁ బంపుచున్నాననియె. ఈభావము నీక్రిందిమూలము దృఢపఱచుచున్నది.

> "విహాయ లంకాం సహితాః ప్రతస్థిరే
> యతో జనస్థానమలక్ష్యదర్శనాః." ౫౯

వారు రామవధమునకే పోవునెడలఁ గనఁబడకయుండఁ బోవనేల? ఎనమండ్రుగురే ఏల పోవుదురు? సైన్యమేది? కావున శ్రీరామప్రవృత్తిని గనిపెట్టుటకే రావణుఁడు వారిని బంపెనని తాత్పర్యము గ్రహింపం దగును. ఈభాగశ్రవణపఠనఫలము వినుఁడు. "సీతాపహారమారభ్య లంకాయాం స్థాపనావధి, శ్రవణాచ్ఛాస్త్రవిహితాత్ జ్యేష్ఠాదేవీ వినశ్యతి." అని. తరువాతి కథ వినుఁడు.

రావణుఁడు సీతాదేవికిఁ దనయైశ్వర్యమును జూపుట.

* రావణుఁడు రక్కసులను జనస్థానమున కనిపి తన్నుఁ గృతార్థునిగాఁ దలంచుకొనియెను. అంతిపురమున రక్షస్స్త్రీల నడుమ వగచుసీతం గాంచెను. ఆమె తలంపఁదగని దుఃఖముల పాలై యుండఁగా నామెకుఁ దన యంతఃపురమునంతయుఁ జూపెను. అనేకవిమానము లందుండెను. వనిత లందు నుండిరి. పక్షులు కూయుచుండెను. నవరత్న ఖచితభాగములు గల యా మేటిసౌధము నాసీతకుఁ జూపెను. బంగరుసోపానము లెక్కెను. అందుఁగల గవాక్షములమూలమున విచిత్రస్థలముల నాజానకికిఁ జూపెను. ఎన్నియోవిచిత్రము లగుభాగములనుజూపి యామెను సంతోషపఱుపం గోరి, "జానకీ! పెక్కుకోట్లరాక్షసు లున్నారు. వారలకు నేను బ్రభుండను. నాకుఁ గల దివ్యవస్తువులు నీయధీనము చేసెదను. నాప్రాణములు నీ యధీనములే. నీవు నాకుఁ బ్రాణములకంటె నెక్కువ. నీవు నాకు భార్యవు కమ్ము. నాభార్యలకెల్ల నీవే యధిపురాల వగుదువు. నామాట నాలకింపుము. రాముఁడను వేఱుబుద్ధి నీకుండిన లాభమేమి? కావున నన్నంగీకరింపుము. మన్మథార్తుఁడనగు నామీఁద ననుగ్రహ మునుపుము. ఈలంకానగరము సాగరాంతరమున నున్నది. దేవాసుర లొక్కటియై వచ్చిన నోడింపఁ జాలని పురమిది. నన్ను మార్కొనువారే లేరు. రాజ్యభ్రష్టుఁడు, దీనుఁడు, తాపసి, అల్పాయుష్కుఁడు, అల్పతేజస్కుఁడు, కేవలమానవుఁడు నగురామునితో నీకుఁ బనియేమి? నీవు నన్నే

* ఇయ్యది యేఁబదియైదవసర్గమునఁ గలదు.

చేపట్టుము. నేనే నీకు భర్తను గాఁదగినవాఁడను. భీరూ! యౌవనము శాశ్వతముగ నుండునది కాదు కదా. నాతోడ నిందు విహరింపుము. రాముని జూడఁదగునని మది నాశ యునుపకుము. ఆతని కిచ్చటికి రావలయునని తలంచుటకుఁ గూడ శక్తి యేది యున్నది? వాయువును బంధింపను, అగ్నిని బట్టుకొన నలవిగానియట్లు నాబాహువులచేఁ బాలింపఁబడు నిన్నుఁ బరాక్రమమునఁ గొనిపోవువాఁ డీలోకత్రయము నందుఁ గానరాఁడు. ఇందుండి యీరాజ్యమును బాలింపుము నాయట్టివారును దేవతలు జంగమస్థావరములు నీకుఁ బరిచార కుల మగుదుము.నీవు పట్టమహిషివిగా నభిషిక్తురాలవై సంతో షమున నన్ను రంజిల్లం జేయుమా. పూర్వపాపకర్మము వన వాసముచే నశించినది. ఇఁకఁ బుణ్యఫలముల నిం దనుభవిం పుము. నా వేఁడికోలు నంగీకరింపుము. సీతాదేవీ! నాతోడ దివ్య గంధాదిభోగ్యవస్తువుల నెన్నియే ననుభవింపుము. నాయన్న యగు కుబేరునకు విమానము గలదు. సూర్యసంకాశ మగు దానిని జయించి తెచ్చితిని, అది యనుపమానము. అందుఁ గూరుచుండి నన్నుఁగూడి విహరింపుము. మనోహరమగు నీ మోము దుఃఖమునఁ బ్రకాశింపకున్నదే? దుఃఖము నింక మానుము.”

అని పలుకఁగా నాజానకి చేలాంకులము మోమున కడ్డ ముగా నుంచుకొని యశ్రువుల వదలెను. అట్టి యాసాధ్విం గాంచి రక్షఃపతి,“చంద్రవదనా! పతిని వదలి వేఱొకని గ్రహిం చిన ధర్మలోపమని తలంపకుము. దైవవశమునఁ గల్గిన యీ మనసంబంధ మధర్మము కాదు. ఋషులచే నంగీకరింపఁబడినదే. నీచరణారవిందములు నలఁగునట్లు పెక్కుసారులు మ్రొక్కితిని.

నాపై ననుగ్రహ మునుపుమా నీకు లోనైతిని. నీ దాసుఁడ నైతిని. మన్మథతాపార్దితుఁడనగుట నీ నీచోక్తులం బల్కితిని. ఈనే నింతదనుక నెట్టిస్త్రీకిని మ్రొక్కియెఱుంగను.” అని పలికి యెన్ని దోహభంగులఁ బ్రార్థించెను.

మహాశయులారా! ఈభాగమున విమర్శనార్హము లగు విషయము లనేకములు గలవు. పరిశీలింతము. ఈసర్గమున లోకదృష్టిచే సీతాశోకప్రదర్శనము రావణప్రార్థనము చెప్పఁబడుచున్నది.

“యదిదం రాజ్యతంత్రం మే త్వయి సర్వం ప్రతిష్ఠితం,
జీవితం చ విశాలాక్షి త్వం మే ప్రాణైర్గరీయసీ.” ౧౬

అని మూలము. “విశాలాక్షి!” అనునది భక్తిభావబోధకముగా గ్రహింపవలయును. “కమలాక్షః” అనునది భగవద్విశేషణముగా గ్రహించునట్లే. విశాలనయనములనఁగాఁ గరుణాపూర్ణములని యర్థము. కామాక్షి, మీనాక్షి, విశాలాక్షి లోనగుపేరులు దేవికిఁ బ్రసిద్ధములు గదా. శృంగారరసపూరితములా యవి? కావు. కామాక్షి యనఁగాఁ గోర్కులనీడేర్పు కన్నులుగలదియనియే యర్థము. కరుణాపూర్ణనయనములు గలయో దేవీ! నాయీ రాజ్యతంత్రమెల్ల నీయందే యునిచితిని. నీవు నన్నంగీకరించినయెడల నారాజ్యము నీకిత్తునని యాతని భావము కాదు. ఇఁక జీవితము చాలకాలము నిలువదు. కాన నిన్నాశ్రయించితిని. నీసేవ చేయఁబూనితిని. నారాజ్యలక్ష్మి నీకు సమర్పించితినని భావము. నాజీవితమును గూడ నర్పించితిని. “మే ప్రాణైర్గరీయసీ త్వమ్” నాకీలోకమున నిపుడు ప్రాణములకంటె మిక్కిలి గౌరవింపఁ దగినవస్తువు నీవే. “అన్యథా

నాపై ననుగ్రహ మునుపుమా నీకు లోనైతిని. నీ దాసుఁడ నైతిని. మన్మథతాపార్దితుఁడనగుట నీ నీచోక్తులం బల్కితిని. ఈనే నింతదనుక నెట్టిస్త్రీకిని మ్రొక్కియెఱుంగను." అని పలికి యెన్ని యోభంగులఁ బ్రార్థించెను.

మహాశయులారా! ఈభాగమున విమర్శనార్హములగు విషయము లనేకములు గలవు. పరిశీలింతము. ఈసర్గమున లోకదృష్టిచే సీతాశోక ప్రదర్శనము రావణప్రార్థనము చెప్పఁబడుచున్నది.

"యదిదం రాజ్యతంత్రం మే త్వయి సర్వం ప్రతిష్ఠితం,
జీవితం చ విశాలాక్షి త్వం మే ప్రాణైర్గరీయసీ." ౧౬

అని మూలము. "విశాలాక్షి!" అనునది భక్తిభావబోధకముగా గ్రహింపవలయును. "కమలాక్షః" అనునది భగవద్విశేషణముగా గ్రహించునట్లే. విశాలనయనములనఁగాఁ గరుణాపూర్ణములని యర్థము. కామాక్షి, మీనాక్షి, విశాలాక్షి లోనగుపేరులు దేవికిఁ బ్రసిద్ధములు గదా. శృంగారరసపూరితములా యవి? కావు. కామాక్షి యనఁగాఁ గోర్కులనీడేర్చు కన్నులుగలదియనియే యర్థము. కరుణాపూర్ణనయనములు గల యోదేవీ! నాయీ రాజ్యతంత్రమెల్ల నీయందే యునిచితిని. నీవు నన్నంగీకరించినయెడల నారాజ్యము నీకిత్తునని యాతని భావము కాదు. ఇఁక జీవితము చాలకాలము నిలువదు. కాన నిన్నాశ్రయించితిని. నీసేవ చేయఁబూనితిని. నారాజ్యలక్ష్మి నీకు సమర్పించితినని భావము. నాజీవితమును గూడ నర్పించితిని. "మే ప్రాణైర్గరీయసీ త్వమ్" నాకీలోకమున నిపుడు ప్రాణములకంటె మిక్కిలి గౌరవింపఁ దగినవస్తువు నీవే. "అన్యథా

శరణం నాస్తి త్వమేవ శరణం మమ, తస్మాత్కారుణ్యభావేన రక్ష రక్ష మహేశ్వరి" అనుభావమే యిందును గలదని యెఱుంగవలయును. ఈయర్థమును గ్రహింపనిచో నుత్తర కాండమున సనత్కుమారుని రావణుఁ డడిగినప్రశ్న మసంగతంబగు. కావున నిట్లే గ్రహింపవలయును.

"బహూనాం స్త్రీసహస్రాణాం మమ యోఽసౌ పరిగ్రహః,
తాసాం త్వమీశ్వరా సీతే మమ భార్యా భవ ప్రియే." ౧౭

అని మూలము. విశేషార్థ మిట్లు. "భార్యా భవ ప్రియే" అనుచోట, "భార్యా అభవప్రియే" అని పదవిభాగము. భవ మనఁగా సంసారము. అభవము మోక్షము. మోక్షప్రియురాలా! "భార్యా = భా చాసావార్యా." అని సమాసము. చిద్రూపిణియుఁ బూజ్యురాలునని యర్థము. జ్ఞానస్వరూపిణివి. సర్వమునిపూజ్యురాలవు అని తాత్పర్యము. త్వం = నీవు, "మమ యోఽసౌ పరిగ్రహః తాసామీశ్వరా భవ"పరిగ్రహ శబ్దము పుంలింగము. భార్యార్థబోధక మిటనగు. నేను వివాహము చేసికొనిన భార్యలకెల్ల నధిపతివి కమ్ము. నాకె ట్లుపాస్య దేవతవో నాభార్యలగు మందోదరి లోనగువారలకెల్ల నుపాస్యదేవతవు కమ్ము. నేను భార్యలు నీదుసేవచేయ సిద్ధముగ నున్నామని భావము. ఈశ్వరిశబ్దము సాధారణముగా నీకారాంతముగనే వాడఁబడుచున్నది. "ఈశ్వరస్యేయ మీశ్వరీ" అని సమాసము. ఇచ్చోట నాకారాంతముగాఁ గను పట్టుచున్నది.

సూ. స్థేశభాసపిసకసోవరచ్. 3. ౨. ౧౭౫.
స్థావరః ఈశ్వరః భాస్వరః పేశ్వరః కస్వరః.

సూ. అజాద్యతష్టాప్. ४. ౧. ४
దీనిచే నాకారము రాఁగా ఈశ్వరా యని యయ్యెనని యెఱుంగందగు. ఓకరుణాబ్ధీ! నేను నాభార్యలు నీవే దేవత వని నమ్మియున్నారమని సారము.

"సాధు కిం తేఽన్యయా బుద్ధ్యా రోచయస్వ వచో మమ,
భజస్వ మాభితప్తస్య ప్రసాదం కర్తుమర్హసి." ౧౮

అని మూలము. అభితప్తస్య = చిరకాలమునుండి నిన్ను నారాధింపఁగోరుచు నది యొదవు టెన్నఁడో యని వెతలపాలగుచున్న, మమ వచః రోచయస్వ=నామాటకు సమ్మతింపుము. తే అన్యయా బుద్ధ్యా కిం = వీఁడు భక్తుఁడా కాఁడా యనుభిన్న భావము నీకేల? సాధు ప్రసాదం కర్తు మర్హసి = చక్కఁగా ననుగ్రహింపుము. అని యర్థము. ఈయర్థ మెట్లుపలబ్ధ మగు ననరాదు. అన్యయా బుద్ధ్యా=రామవిషయకబుద్ధిచేత, అనునది యె ట్లుపలబ్ధమో యిదియు నట్లే యని యెఱుంగవలయు. దేవీ! చిరకాలమునుండి నిన్ను సేవింపఁ గోరుచున్నాఁడ. నాయీామాట నంగీకరింపుము. భక్తుఁడు కాఁడేమో యను సంశయము మానుము. చక్కని యనుగ్రహమునిచి నన్ను రక్షింపుము. అని దీనిసారము.

"రాజ్యభ్రష్టేన దీనేన తాపసేన గతాయుషా,
కిం కరిష్యసి రామేణ మానుషేణాల్పతేజసా. ౨౧
భజస్వ సీతే మామేవ భర్తాహం సదృశస్తవ,
యావనం వ్యాఘ్రవం భీరు రమస్వేవ మయా సహ." ౨౨

అని మూలము. విశేషార్థము. రాజ్యభ్రష్టేన = రాజ్యాద్భ్రష్టాశ్ఛత్రవో యస్మాత్తేన. అని సమాసము. ఎవ్వానివలన శత్రువులు

శబ్దము లక్ష్మీవాచకము. దాని తృతీయావిభక్తి యిది యగు. రాజ్యలక్ష్మితోఁ గూడనని యర్థము. రమస్వ=విహరింపుము. ఓ జగజ్జననీ! నాజీవితము స్థిరముకాదు. కాన నెంతోకాలము నీ పాదారవిందములకడ సేవ చేయఁజాలను. నీకు నేను దగిన సేవకుఁడను. కాన నన్నుఁ బాదసేవచేయుభక్తునిగాఁ గైకొనుము. నన్ను రక్షింపుము. ఈకార్యమునకే యీలంకానగరమునందు రాజ్యలక్ష్మితోడ విహరింపుము. అని యర్థ మేర్పడుచున్నది. రమస్వ=అనునది శృంగారార్థద్యోతకమగుట నిట వ్రాసినయర్థము పొసఁగదందురేమో. ఇంచుక యాలకింపుఁడు. రమాశబ్దము లక్ష్మీవాచకము. దానిసమాస మేమి? రమయతీతి రమా. రముక్రీడాయాం. లక్ష్మీః. ఇతి మేదినీ. భాగవతే.

> "ఏధ ప్రసన్నవరదో రమయాత్మశక్త్యా
> యద్యత్కరిష్యతి గృహీతగుణావతారః. 3స్కం. ౬ అ. ౨3శ్లో.
> రమా యత్ర న వాక్తత్ర యత్ర వాక్తత్ర నో రమా,
> తే యత్ర వినయో నాస్తి సాచ సాచ సచ త్వయి."
>
> అని యుద్భటుఁడు.

ఇందు రమాశబ్దమునకు విహరించునది యని యర్థ మెట్లు మర్యాదను బోధించునదిగాఁ దెలుపఁబడినదో, రామశబ్దమునకు మునిమనఃపద్మముల విహరించువాఁ డనునర్థ మెట్లు చెప్పఁబడినదో యిందు నట్లే యేల గ్రహింపరాదో తెలియఁజాలకున్నాఁడను. తెలివి తక్కువగా నాక్షేపింపరాదనియే సమాధానము.

> "దర్శనే మా కృథా బుద్ధిం రాఘవస్య వరాననే,
> కాస్యశక్తిరిహాగంతు మపి సీతే మనోరథైః. ౨3

యద్దుష్కృతం కర్మ=కృతం అని యధ్యాహార్యము. మున్నే దుష్కర్మ మొనరింపఁబడెనో, తత్ గతం = అది గతించెను. ఏల? నీదర్శనముచేత నని తోఁపకమానదు. "పురా మయా యో సుకృతో ధర్మః" నాచే మున్ను చేయఁబడినధర్మము. తస్యఫలం = దానిఫలమును, తే=నీకు నివేదించుచున్నాఁడను. ఆప్నుహి=పొందుమా. అనఁగాఁ బరిగ్రహింపుమా. ఇచ్చో స్వకృతసత్కర్మఫలసమర్పణము చెప్పఁబడినది.

"ఇమా మాల్యాని సర్వాణి దివ్యగంధాని మైథిలి. ౨౦
భూషణాని చ ముఖ్యాని సేవస్వచ మయా సహ."

అని మూలము. మయా=నాచేత నర్పింపఁబడిన మాల్యాదులను, సహ ఏకదైవ = ఒక్కసారిగనే, సేవస్వ=అనుభవింపుము. ఇట సకల భోగపదార్థత్యాగము చెప్పఁబడినది.

"అలం వ్రీడేన వైదేహి ధర్మలోపకృతేన చ. 34
ఆర్షోయం దైవనిష్యందో యస్త్వామభిగమిష్యతి."

అని మూలము. అలం వ్రీడేన=సిగ్గు చాలును. ఈసేవకరక్షణమున సంశయ మేలయని భావము. ధర్మలోపభయ మేలయని సారము. అయం దైవనిష్యందః=దైవప్రతిపాదితమగు నీసేవ్య సేవకరూపసంబంధము, ఆర్షః = అనాదిసిద్ధము. ఇయ్యదియే. త్వామభిగమిష్యతి=నీకుఁ గలుగుచున్నది. అనఁగా నియ్యది క్రొత్తది కాదని భావము. ఇట్లు రావణుఁడు తెలుపఁగా నా మాయాసీత యతనిప్రార్థనమును నిరాకరించి బదులుచెప్ప కుండెనని కలదు. అదేలయన్న. నందున్న తమోగుణప్రధాన స్త్రీజనుల కీతత్త్వము తెలియఁగూడదనియే సీతాహృదయము.

"తతస్సముద్రముల్లంఘ్య లంకాం గత్వా స రావణః,

స్వాంతఃపురే రహస్యే తామశోకవిపినేఽక్షిపత్,
రాక్షసీభిః పరివృతాం మాతృబుద్ధ్యానుపాలయత్." ౬౫

అధ్యాత్మరా. అర. ౭-సర్గము.

అను నీయధ్యాత్మరామాయణవచనములు శ్రీరామాయణమున వ్రాసిన విశేషార్థమునే సిద్ధాంతము చేయుచున్నది. మాతృబుద్ధిచే రక్షించెననునదియే కదా వాల్మీకిరామాయణ విశేషార్థసారము. ఈయర్థమును గ్రహించినయెడల రామాయణ ముత్తమోత్తమగ్రంథ మగును. ఇఁకఁ దరువాతికథను బఠింతము.

రావణుఁడు సీత నశోకవనమున నునుచుట.

* రావణుమాట లాలించి జానకి భయంపడుట మాని పతివ్రత పరపురుషునితో విస్తరించి మాటలాడరాదన్న నియమము ననుసరించి తనముం దొకతృణము నునుచుకొని రావణునితో నిట్లు పలికెను. దశరథమహారాజు సత్యసంధుఁడు. ఆతని కుమారుఁడు శ్రీరామచంద్రుఁడు. ఆకులమునకు వచ్చిన యీసీత యాసదాచారమును దప్పి ప్రవర్తించునా? శ్రీరామమూర్తి ధర్మాత్ముఁడని త్రిలోకప్రసిద్ధిని గాంచినవాఁడు. ఆమహాత్ముఁడే నా హృదయేశ్వరుఁడు. నాకు దైవమగును. అట్టివానిపత్ని మర్యాద తప్పునా? ఆరామునకు సౌమిత్రి తమ్ముఁడు. వారిరువురు వచ్చి నీప్రాణములఁ దీయఁగలరు. రామచంద్రునెదుట నన్నుఁ గొనితెచ్చియుందువేని ఖరునివలె జనస్థానమున శయ

---

* ఇయ్యది యేఁబదియాఱవసర్గమునఁ గలదు.

నించియుందువు. అనేకవీరరాక్షసులు నీకుఁ గలరంటివి కదా. గరుత్మంతునియందు సర్పవిషము నిరర్థకమైనయట్లు రాముని కడ వారిపరాక్రమము పనికిరాదు. ఆ రాముని బాణములు నీప్రాణములను దీయఁగలవు. దేవదానవావధ్యుఁడ వగు నీవు శ్రీరామునకు విరోధివైతివి. కావున నా రామ బాణములకుఁ దప్పించుకొనుశక్తి కలవాఁడవు కావు. యూపస్తంభబద్ధపశు వునకు జీవితాశ లేనిచందమున నీకు బ్రదుకుపై నాశ లేదు. రావణా! శ్రీరాముఁడు రోషమున నిన్నుం జూచునేని దగ్ధుఁడ వగుదువు సుమా! శ్రీరాముఁడు చేయఁజాలనికార్యము లుండునే? ఆరాముఁడు నన్నిచ్చోటనుండి కొనిపోవునని చెప్పవలయునా? ఆయుర్భాగ్యబలములు నీవి నశించినవి. పర కాంతాపహరణమున నీలంక వైధవ్యము నొందఁగలదు. నా యాగమనము నీకు నిచ్చో సుఖమును గల్గింపక దుఃఖమునే కల్గించును. రాముఁడు దీనుఁడు తాపసుఁడని యేమేమో పలికి తివే. దైవము, మహాతేజస్వియు నగు నారాముఁడు నిన్ను వదలఁడు. మృత్యువాసన్నము కాఁగా లోకులు విపరీతకార్య ములఁ బ్రవర్తిల్లుదురు. రాక్షసాధమా! నన్నిట్లు నిరసించితివి. కాన నీవు నీరాక్షసులందఱు మృతినొందఁదగువారే. మీకును గాలము సమీపించినది. మంత్రపూతమగు యాగశాలను జండాలుఁడు స్పృశింపఁజాలఁడు కదా. అట్లే శ్రీరామపత్నిని నన్ను మహాపాపమతివగు నీవు స్పృశింప నర్హుఁడవు కావు. హంసి పద్మసరోవరమునఁ గ్రీడించును. అది గడ్డితంపరల సంచ రించు జలవాయసమును గన్నెత్తి చూచునా? అట్లే నేను నని తెలిసికొమ్ము. ఈదేహము నైజముగా జడము. దీనిని బంధిం చిన బంధింపుము, భక్షించినను భక్షింపుము. ఈదేహమును

"సూక్ష్మేభ్యోఽపి ప్రసంగేభ్యస్త్రియో రక్ష్యా విశేషతః,
ద్వయోర్హి కులయోశ్శోకమావహేయురరక్షితాః. ౫
పానం దుర్జనసంసర్గః పత్యా చ విరహోఽటనం,
స్వప్నోఽన్యగేహవాసశ్చ నారీసందూషణాని షట్. ౧౩
పౌంశ్చల్యాచ్చలచిత్తాచ్చ నిస్స్నేహాచ్చ స్వభావతః,
రక్షితా యత్నతోఽపీహ భర్తృష్వేతా వికుర్వతే." ౧౫

మను. ౯-అధ్యాయము.

అను మనుస్మృతివాక్యముల ననుసరించి పరపురుషసంభాషణాదులు దూష్యములని యేర్పడుచున్నది. కనుకనే సీత యా రావణుని జూచుచు సంభాషింప మానెను. గడ్డిపఱక నెదుట నునుచుకొని దానిని జూచుచు మాటలాడిన నది దూష్యము కాదని ప్రాచీనులయాశయము. సీతారాముల ప్రవర్తనము లోకుల కుదాహరణము కావలయుఁ గదా. కనుకనే ప్రతివిషయమునను సీత స్త్రీలసదాచారములకు నుదాహరణముగఁ బ్రవర్తింపఁబూనును. విధిలేక పరపురుషునితో భాషింపవలసినపుడు పతివ్రత వేఱొకపదార్థమును జూచుచు భాషింపవలయు నను సదాచార మీభాగము మనకుఁ దెలుపుచున్నది. దీనిచేఁ బరపురుషపరాఙ్ముఖత్వము స్త్రీలకుఁ బ్రధానాచారమని మన మెఱుంగవలయును. నిర్భయా=తత్త్వ మెఱుంగునుగాన నించుకంతయు భయము లేనిదై, శోకకర్శితా = శోకమునఁ గృశించినట్లు నటించునదియై యనియర్థము. లేనిచో నొక్కముహూర్తమునకే కృశించుట లోకాచారవిరుద్ధము కదా. కనుకనే పైని వ్రాసినది సుసంగతము.

"అసురైర్వా సురైర్వా త్వం యద్యవధ్యోఽసి రావణ,
ఉత్పాద్య సుమహద్వైరం జీవంస్తస్య న మోక్ష్యసే. ౧

స తే జీవితశేషస్య రాఘవోఽంతకరో బలీ,
పశోర్యూపగతస్యేవ జీవితం తవ దుర్లభం. ౯
యది పశ్యేత్స రామస్త్వాం రోషదీప్తేన చక్షుషా,
రక్షస్త్వమద్య నిర్దగ్ధో గచ్ఛేస్సద్యః పరాభవం.” ౧౦

అని మూలము. వరప్రభావమున గర్వింపకుము. దేవదానవాదులకే నీవవధ్యుఁడవు. శ్రీరాముఁడు మానవాకృతిగలవాఁడు. ఆమహనీయునితోఁ బగ తెచ్చుకొంటివి. ప్రాణములతో వదలఁబడవు. నీకోఱకే మానవరూపమును దాల్చినవాఁడు రామచంద్రుఁడు. కనుక నీకోరిక సిద్ధించును. శీఘ్రము మృతినొందుదువని భావము. యజ్ఞార్థము సంపాదించిన పశువును యూపస్తంభమునకుఁ గట్టుదురు. దానికి మరల జీవితము లేదు. అట్లే యజ్ఞానుఁడవైనను నాపాలఁబడితివి. నీయాయుశ్శేషము రామునిమూలమున ముగియఁగలదు. రణయజ్ఞము కానున్నది. అందు వధింపఁబడుదువని భావము. రాముఁడు రాఁగానే చంపునా? లేక కొంతకాలమునకా? యనుసందియ మొందు రావణునకు సీత సమాధానము చెప్పుచున్నది. ఏక్షణమున శ్రీరాముఁడు రోషాగ్నిజ్వాలావృతమగు దృష్టింగాంచునో అనఁగా మృత్యుంజయత్వము నంగీకరించునో అప్పుడే భస్మమగుదువని భావము.

“యదా వినాశో భూతానాం దృశ్యతే కాలచోదితః,
తదా కార్యే ప్రమాద్యంతి నరాః కాలవశం గతాః. ౧౬
మాం ప్రధృష్య తతః కాలః ప్రాప్తోఽయం రాక్షసాధమ,
ఆత్మనో రాక్షసానాం చ వధాయాంతఃపురస్య చ.” ౧౭

అని మూలము. దైవకృతిచే భూతములకు నాశము కనుపట్టు

కాలమునఁ గాలవశంగతులై మానవులు విపరీతముగాఁ గార్యములు చేయుదురు. దీనిచే నెల్లరు కర్మాధీనులై తత్ఫలానుభవము దాపునకు రాఁగాఁ దదనురూపముగాఁ గృత్యముల నొనరింతురని భావము. దీనిచే నెవ్వరు స్వతంత్రులు కారనియుఁ గర్మమునననుసరించి తిరుగుచుందురనియుఁ దాత్పర్యము. "మాం ప్రధృష్య స్థితస్య తవ కాలోఽప్యయమేవ ఆత్మనో రాక్షసాదీనాం చ వధాయప్రాప్తః."అనియన్వయము. నన్నిటకుఁ దెచ్చుటయను పరాభవముగా లోకులకుఁ దోఁచు నీవ్యాపారము గలనీకు నీవారికి మృతికాలము సమీపించినది. నీవు కోరుచున్న కాలము దాపునకు వచ్చుచున్నదని తాత్పర్యము.

"న శక్యా యజ్ఞమధ్యస్థా వేదిస్స్రుగ్భాండమండితా,
ద్విజాతిమంత్రపూతా చ చండాలేనావమర్దితుం. ౧౮
తథాహం ధర్మనిత్యస్య ధర్మపత్నీ పతివ్రతా,
త్వయా స్ప్రష్టుం న శక్యాస్మి రాక్షసాధమ పాపినా. ౧౯
క్రీడంతీ రాజహంసేన పద్మషండేషు నిత్యదా,
హంసీ సా తృణషండస్థం కథం పశ్యేత మద్గుకం." ౨౦

అని మూలము. సీతాదేవి యీయంతఃపురమున నేనుండను. స్థలాంతరమున నాకు నివాసమును గల్పింపుమనుభావమును సూచించుచున్నది. మంత్రపూతమై పరమపావనవస్తుభూయిష్ఠమగు యజ్ఞవేదికను బాపాత్ముఁడు స్పృశింపరానియట్లు ధర్మమే నిత్యవ్రతముగాఁగల శ్రీరామధర్మపత్నిని నేను బాపాత్ములగు రాక్షసాధముల సంస్పర్శము నాకు రుచింపదు. ఇది భోగసాధనభూయిష్ఠమగు నంతఃపురము. కాన నే నిందుండను. హంసి నీరుకోడిపొందు గోరనిచందమున నిందలివారిపొందు

వచనాదేవ తాస్తస్య సుఘోరా రాక్షసీగణాః,
కృతప్రాంజలయో భూత్వా మైథిలీం పర్యవారయన్. ౨౮
... ...
అశోకవనికామధ్యే మైథిలీ నీయతామియం,
తత్రేయం లక్ష్యతాం గూఢం యుష్మాభిః పరివారితా. ౩౦
తత్రైనాం తర్జనైర్ఘోరైః పునస్సాంత్వైశ్చ మైథిలీం,
ఆనయధ్వం వశం సర్వా వన్యాం గజవధూమివ.” ౩౧

అని మూలము. జానకీహృదయ మెఱింగి రావణుఁడు రాక్షస కాంతలు వినుచుండఁ బలుకుచు నామెకోరినట్లు నివాస మేర్ప ఱచుచున్నాఁడు. జానకీ! పండ్రెండు నెలలు గడువిచ్చుచున్నాను. అంతకు లోపల నన్ననుగ్రహింపవేని అనఁగా భృత్యునింట నుండ నంగీకరింపవేని, ప్రాతః=తొలిప్రొద్దుననే, ఆశార్థం=దిక్కుల యందుఁగల కంకగృధ్రాదులకొఱకు, మాం ఛేత్స్యంతి సూదాః= నా యనుమతినొంది నన్ను ఛేదింపఁగలరు. అనఁగా నీయనుగ్రహ మొకసంవత్సరముదనుకఁ గలుగనిచో నవ్వల జీవింపఁ జాలనని రావణునాశయము. పదుమూఁడుసంవత్సరములు సీతాపహరణమునకు ముందే గడచిపోయెను. సంవత్సరము కొఱంత కలదు. రావణునినోట నావిషయమే వెలువడినది. రావణవధకాల మొక్కసంవత్సరమే కలదు. పదునాల్గుసంవత్సరములు వెళ్లిన మఱుదినము శ్రీరామమూర్తి భరతుని జూడవలయును. కావున రావణుఁడు కర్మప్రేరితుఁడై సీతతో నొకసంవత్సరమే నీకు గడువిత్తునని తేటపఱచెను. అవ్వల సహింపఁజాలనని రావణునిభావము. “రాక్షస్యః మాంసశోణిత భోజనాః ఘోరదర్శనాశ్చ యూయం శీఘ్రమేవ అవికృతా ఘోరదర్శనా భూత్వా దర్పంవినా అస్యాస్సమీపే ఇష్యధ్వం

సేవార్థం స్థాతు మిచ్ఛత." ఈధాతుప్రయోగ మార్షమగుట సాధువే. అని యన్వయము. ఓ రాక్షసకాంతలారా! మీరు దుష్టాహారలు ఘోరాకార లైనను నాయానతిచేత సౌమ్య రూపములతో దర్పము మాని యీసీతాదేవిని సేవింపఁ బూన వలయును. ఈయర్థము సత్యమగునా యందు రేమో. ఈ క్రింది మూలము దీనిని దృఢపఱచుచున్నది. ఆరాక్షసస్త్రీలు దోసి లొగ్గుచు జానకిని బరివేష్టించిరి. అనఁగా నామె సేవింపఁబూని రని కదా భావము. అశోకవనమునకుఁ దోడ్కొనిపోయి రహస్యముగా ననఁగా నితరులఁ జేరనీయక యని భావము. సర్వదా పరివేష్టించి రక్షించునది. వినా యని యధ్యాహార్యము. భయము గల్గింపక సాంత్వనోక్తుల మన కభిముఖురా లగునట్లు చేయుఁడు. వన్యాం గజవధూమివ=అను నీయుపమానమే లోఁ బఱచుకొనుట యెందులకో తెలుపుచున్నది. గజవధువును మెల్లగా లోఁబఱచుకొనుట స్వసంరక్షణార్థమే. అట్లే యీ జానకీరక్షణ మాత్మరక్షణార్థమే యని యెఱుంగవలయును. ఆవనమున సీత శోకించుట లోనగునవి లోకులకుఁ బాతివ్రత్య ధర్మములు తెలుపుటకే యని మన మూహింపవలయు. లేక యున్న నాబాధలకెల్ల నోర్చుకొని యుండనేల? ఒక్కశాప మున లంకను భస్మముగఁ జేయరాదా? అట్టిశక్తి లేదందు రేమో యాపక్షమున సీతారాములు మానవమాత్రులే యగుదురు. అవతరించినవారే కాకపోవుదురు. అవతరించిన మహాలక్ష్మీనారాయణులే యని యంగీకరించిన నిదియంతయు నటనమే యని యెఱుంగవలయును. ఈభాగమున నధ్యాత్మ రామాయణమున విశేషము లేవియు లేవు. తరువాతి కథను బఠింతము.

శ్రీరాముఁడు లక్ష్మణుని జూచుట. దుశ్శకునములఁ గాంచి వగచుట.

* శ్రీరాముఁ డయ్యరణ్యమునందు మాయామృగమును వధించి మారీచుఁడని యెఱింగి వేగముగా నాశ్రమమునకుం బ్రయాణమయ్యెను. సీతను జూచుసంభ్రమమునఁ బోవుచుండఁగా నొక జంబుకము భీకరముగాఁ గూసెను. మారీచుని కంఠస్వరమునకే యేమి కీడు కలుగునో యని శంకించు రాముఁ డాజంబుకారావమునకు మఱింత సందియము గలవాఁడై యీ జంబుకధ్వని యేదోయొక యశుభమును దెలుపుచున్నదనుకొనుచు జానకి రాక్షసభక్షిత కాకుండునా యని తలంచెను. మారీచుఁడు నా కంఠస్వరముననే "హా జానకీ! అయ్యో లక్ష్మణా!" యని కేకవేసినందున నద్దాని విని సౌమిత్రి యూరకుండఁడు. సీతయు భయంపడి నాకడకుఁ బొమ్మని పలుకక యూరకుండదు. ఆమెనువదలి నన్ను వెదకుచు నతఁడు రాఁగలఁడు. మారీచుఁడు నన్నింతదూరము వంచకుఁడై తెచ్చి చచ్చునపుడు "హా! సౌమిత్రీ! హతుఁడనైతినే" అను మాట పలికెను. దీనింబట్టి యూహింపఁగా రక్కసులెల్ల జానకిని జంపివేయఁ దలఁచిరనుట నిజమేయని తోఁచుచున్నది. జనస్థాననివాసనిమిత్తమున రాక్షసులతోఁ బగ సంపాదించుకొంటిని. మహాటవి సీతాసౌమిత్రులు క్షేమముగా నుందురా? దుర్నిమిత్తము లనేకము లగపడుచున్నవి. అని శ్రీరాముఁడు విచారింపసాగెను. ఈవిచారముననే తన యాశ్రమమునకుఁ బయనము సాగించుచుండెను. మృగపక్షులు దీనస్వరముల రాము

---

* ఇది యేఁబదియేఁడవసర్గమునఁ గలదు.

నకుఁ బ్రదక్షిణముగఁ దిరుగుచుఁ గూసెను. వానికి మఱెంత యనుమానపడి వేగముగాఁ బోవుచుండెను.

అంత లక్ష్మణుఁడు దీనవదనుఁడై రామున కగపడెను. తనవలెనే దీనుఁడై వచ్చు శ్రీరాముని నతఁడు కలిసికొనియెను. ఈ మహారణ్యమున సీత నొంటరిగా వదలివచ్చుటంజేసి సౌమిత్రిని రాముఁడు కడుంగడు దూఱెను. రాముఁడనుజుని యెడమచేతిని బట్టుకొని తొలుతఁ గఠినముగాఁ బిదప శాంతముగానుండు పలుకుల నార్తుఁడై యిట్లు పలికెను. అక్కటా! సౌమిత్రీ! జానకి నొంటిగా వదలివచ్చితివే. దూష్యకార్యము కదా యిది. మన కందు క్షేమమే కలుగుంగదా. వీరా! నాకిం దనేక దుర్నిమిత్తములు పొడకట్టుచున్నవి. జానకిని రక్కసులపహరించుకొని యైనఁ బోయియుందురు. భక్షించిరైన నుందురు. సందియ మిందుఁ గనఁబడదు. జానకి జీవించి క్షేమముగా నుండఁజూడఁ గల్గుదుమా! జింకలగుంపులు జంబుకము పక్షులు సూర్యాభిముఖముగాఁ గూయుచున్నవి. ఆరాకొమరితకు క్షేమము గలుగునా యేమి? మాయామృగరూపుఁడగు రక్కసుఁడు మోసమున నన్నెంతో దూరము తీసికొనిపోయి నాబాణముచేఁ జచ్చుచు నిజరూపము నొందెను. ఇపుడు నా చిత్తము సీతావిషయమున దీనతం గాంచుచున్నది. నాసవ్య నేత్రము కంపించుచున్నది. దీనిచే సీత రాక్షసాపహృతయై కొనిపోవఁబడుచున్నదో భక్షింపఁబడినదియో కావలయు. కాని యాశ్రమమున నుండదు. సంశయమే లేదని పల్కెను.

మహామతులారా! ఈభాగమున శ్రీరాముని యాశయమేమని విమర్శింతము.

"అశుభం బత మన్యేఽహం గోమాయుర్వాశ్యతే యథా,
స్వస్తి స్యాదపి వైదేహ్యా రాక్షసైర్భక్షణం వినా." ४

అని మూలము. నక్కకూత విని శ్రీరాముఁ డిట్లు తలంచుచున్నాఁడు." రాక్షసైర్భక్షణం వినా వైదేహ్యాః స్వస్తి స్యాత్ అపి" అని యన్వయక్రమము. "అపి" యను నవ్యయ మిందను జ్ఞార్థబోధకము. అనుజ్ఞార్థము నపి యనునవ్యయము బోధించు నని శబ్దకల్పద్రుమమునఁ గలదు. ఈగోమాయుధ్వని యశుభ ఫలమును దెల్పునని యూహించుచున్నాను. రాక్షసులచే భక్షింపఁబడక సీత యుండుఁగాక. అని యనుమతించెద నని యర్థము. అనఁగా సీతను భక్షించునూహ రక్కసులకుఁ గలుగక యుండును. వేఱొకరూపమున సీదుర్నిమిత్తమునకు నశుభఫలము కలుగవలయునని రాముఁ డనుమతి యిచ్చెను. ఈభావమును దెలుపు శ్రీరామునిమాట లీభాగమునఁ గనంబడఁగలవు. మఱియు సౌమిత్రిని సీత తనకడకుఁ బంపు ననియు రాముఁడు నిశ్చయించెను.

"స సౌమిత్రిస్స్వరం శ్రుత్వా తాం చ హిత్వా చ మైథిలీం,
తయైవ ప్రహితః క్షిప్రం మత్సకాశమిహైష్యతి." ౬

అను లోనగుశ్లోకము లీయర్థమును దెలుపుచున్నవి కదా.

"గృహీత్వా చ కరం సవ్యం లక్ష్మణం రఘునందనః. ౧౭
ఉవాచ మధురోదర్కమిదం పరుషమార్తిమత్."

అని మూలము. లక్ష్మణునెడమచేతిని బట్టుకొని రాముఁడు పలుకుచున్నాఁడు. సవ్యహస్తగ్రహణమేల! అని ప్రశ్నించుకొందము. రాముఁ డాశ్రమమునకు వచ్చుచున్నాఁడు. లక్ష్మణుఁడు రాముని జూడఁ బోవుచున్నాఁడు. ఆశ్రమము

నకు వీరిపు డేదిక్కున నున్నారని విచారించి నిశ్చయించు టకుఁ దగినన్ని యాధారములు లేవు. నాల్గుదిక్కులలో నే దిక్కునుండి వచ్చుచున్నను శ్రీరాముని కభిముఖము గాఁ బోవు. లక్ష్మణునికుడిచెయియే రామునికుడిచేత కను రూపముగాఁ బట్టుకొన నుండును. అట్లుండఁగా నెడమ చేతి నేల పట్టుకొనెను? ఎడమచేతితో నెడమచేతిని బట్టుకొనె ననుకొందమన్న నది యసంగతములలో నసంగత మనఁదగినదే. కుడిచేతితోఁ బట్టుకొనెననియే మన మూహిం తము. అందులకుఁ గారణ మరయుదము. పురుషులకు సవ్య భాగమునఁ దోఁచుస్పందనాదు లశుభ ఫలద్యోతకములు. స్త్రీలకు దక్షిణభాగమునఁ దోఁచునవియు నట్లే. కనుక శ్రీరా ముఁడు లక్ష్మణునిసవ్యహస్తమును బట్టుకొనుట రాఁబోవు దుష్ఫలమును దెలుపుటకే యని మన మూహించుట పొర పాటు కాదు. పరుషం మధురోదర్కము వాచ=తొలుతఁ గఠిన ముగా నవ్వల రాఁగలఫలములు శుభములని తోఁచునట్లు పలికెను. దీనిచేత సీతాపహరణము భగవంతుఁడగు శ్రీరాము నకుఁ దెలిసినవిషయమే. విషాదాభినయనము లోకము కొఱకే యని యెఱుంగవలయు.

"అసంశయం లక్ష్మణ నాస్తి సీతా
హృతా మృతా వా పథి వర్తతే వా." ౨౮

అని మూలము. ఇది శ్రీరామునివాక్యము. "సీతా మృతా వా హృతా పథి వర్తతే వా అసంశయమ్. ఆశ్రమే సీతా నాస్తి." భక్షింపఁబడి యుండునా? అపహృతయై మార్గమున నుండునా? ఆశ్రమమున మాత్రము లేదు. నిశ్చయము. అని. రామలక్ష్మణుల సమాగమకాలమునకు జటాయువుతో రావణు

నకు యుద్ధము సాగి సీత కొనిపోవఁబడుచుండఁ దగునని తోఁచెడిని. కాని లంకానగరప్రవేశము కాలేదు. ఆశ్రమము నందు లేదని శ్రీరామమూర్తి తెలిపెను గదా. అది నిజమే యని కూడఁ దెలిపెను. ఈభాగమును జక్కఁగాఁ బరిశీలించిన సీతారాములకు సకలవిషయములు తెలిసియే యున్నవని తోఁచెడిని. తర్వాతికథను జదువుదము.

రాముఁడు శోకించుట.

* దాశరథి శూన్యారణ్యమున సీతను విడిచి వచ్చి దీనుఁడై యున్న తమ్మునింగాంచి యిట్లు పలికెను. సౌమిత్రీ! భయంకరాటవులకు నావెంట వచ్చినదే. అట్టిజానకిని విడిచి వచ్చితివి కదా. ఆసీత యిపు డెందున్నది? రాజ్యమును బోఁ గొట్టుకొని దీనుఁడనై దండకాటవులఁ దిరుగుచుండఁగా నాతో సరిగా దుఃఖముల ననుభవించుచుఁ దోడుగానున్న యా జానకి, మహార్తమైన న న్నెడఁబాసి బ్రదుకఁజాలని యా సాధ్వి, నా ప్రాణాధికురాలు, ఎక్కడనున్నది? ఆసీతయే లేకున్న దేవతాధిపత్యమునుగాని భూమండలేశ్వరత్వమునుగాని నే నొల్లను. నాప్రాణేశ్వరి బ్రదికియున్నదేకదా. ఆమె నెడఁబాసితి నేని నాప్రాణములు పోవును. నావనవాసవ్రతము పదునాలు గేండ్లు సాగింపకపోదును. ఈవిపత్తిచే నావ్రత మసత్యము కాదు కదా! అది జరపియే తీర్తునుగాదా! సీత నశింపఁగా నా కారణమున నేను మరణమునొంద నీవయోధ్యకుఁ బోయిన వెంటనే యాకైకేయి సఫలమనోరథయై సంతోషమున

---

*ఇది యేఁబదియొనిమిదవసర్గమునఁ గలదు.

నుండునుగాదా. నామృతిచే నాతల్లి కౌసల్య సర్వసంపన్నయగు కైకను సేవింపవలసినదే కదా. సౌమ్యా! సీత జీవించియుండిన నే నాశ్రమమునకు వత్తును. లేకున్న నేల రావలయును? ప్రాణముల విడుతును. నే నచటికి రాఁగానే సుస్మితాస్యయై మాటలాడుచు నెదురగా సీత రాదేని నే నందే నశింతును. సీత బ్రదికియున్నఁ జెప్పుము. జీవించి యున్నదా? లేదా? నీవు ప్రమాదపడఁగా రక్షస్సులు భక్షించిపోయిరా? పసిది. సుకుమారాంగి. దుఃఖమే యెఱుఁగనిది. నన్నెడబాసినందులకే తల్లడం పడుచుండును. ఇది నిజముసుమూ! దుర్మతి రక్కసుఁడు లక్ష్మణా యని గట్టిగానఱచుటంజేసి శూరునకు నీకుంగూడ భయము కలిగినది. నాధ్వనిగా భావించి నీవు వచ్చితివి. కాన నాధ్వని సీతయు విని భయంపడి నిన్నుఁ బంపియుండు నని యూహించెదను. మహాటవి డించివచ్చి కష్టములఁ గల్గించితివి. క్రూరులగు రక్కసులకుఁ బగ తీర్చుకొన నవకాశము లేకుండెను. అద్దాని నీవు వారికిం గల్గించితివి కదా. ఖరవధజనితక్రోధమున మాంసాహారాశగలవారు జానకిం జంపియుందురు. నిజము. ఇప్పుడే యిట్లు దుఃఖమున మున్గితిని. ఏమిచేయఁగలను? విధి యిట్లున్నదని తలంచెద. అనుచు సౌమిత్రింగూడి త్వరగా జనస్థానమున కరిగెను. మార్గాయాసమువలన క్షుత్పిపాస లలముకొనఁగా దుఃఖించుచు నాశ్రమముచెంతకరిగి సీతంగానక, లోపలి కరిగి యందును జానకి లేకపోఁగా, నామె విహరించుతావులం గాంచి యామె లేకపోవుటంజేసి మిగుల దుఃఖితుఁ డయ్యెను.

మహనీయులారా! ఈభాగమునందును శ్రీరాముని యాశయ మెట్టిదో కనుఁగొందము.

"యాం వినా నోత్సహే వీర ముహూర్తమపి జీవితుం,
క్వ సా ప్రాణసహాయా మే సీతా సురసుతోపమా. ౪
పతి త్వమమరాణాం వా పృథివ్యాశ్చాపి లక్ష్మణ,
తాం వినా తపనీయాభాం నేచ్ఛేయం జనకాత్మజామ్." ౫

అని మూలము. శ్రీరాముఁడు గూఢముగా స్వాభిప్రాయమును దెలుపుచున్నాఁడు. సౌమిత్రీ! రూపనామక్రియాశూన్యుఁడను. స్థాణువును. ఆమె ప్రకృతి. కాన నామెమూలముననే రూపనామక్రియావంతుఁడనైతిని. ప్రాణసహాయురాలామెయే. అట్టి నాదేవి లేనిచో క్షణమైన బ్రదుకను. అనఁగా నీరూపము నిలువదు. ఈభావమే శ్రీశంకరాచార్యవర్యులు

"శివశ్శక్త్యా యుక్తో యది భవతి శక్తః ప్రభవితుం
న చేదేవం దేవో న ఖలు కుశలస్స్పందితుమపి."

అను దానిచే వెల్లడించిరి. ఆబంగరుబొమ్మ లేనిచో నెట్టివైభవము నేనొల్లను. అని రాముఁడు చెప్పెను. రూపము లేని నాకేది లభించిననేమి లాభము? అనుభవైకయోగ్యమగుశరీరము నిర్మించుట ప్రకృతికార్యము. ఇందు ప్రకృత్యుపాసనార్హమగు శరీరము "తపనీయాభామ్ తామ్." అనుదానిచేఁ జెప్పఁబడినది.

"తటిల్లేఖాతన్వీం తపనశశివైశ్వానరమయీం
నిషణ్ణాం షణ్ణామప్యుపరి కమలానాం తవ కలాం,
మహాపద్మాటవ్యాం మృదితమలమాయేన మనసా
మహాంతః పశ్యంతో దధతి పరమానందలహరీమ్." ౨౧

అని సౌందర్యలహరియందు శ్రీశంకరభగవత్పాదులు తేటపఱచిరి. క్షపితమలమాయమగుమనస్సుచే యోగులు స్వర్ణ

వర్ణశరీరముగలదానినిగా భగవతి నారాధింతురు. అనఁగా ధ్యానింతురు. బాహ్యపూజ యిందు నిరసింపఁబడినది. "తవ కళాం సాదాఖ్యాం బైందవీం కళాం" అని యర్థము. ఆధార స్వాధిష్ఠానమణిపూరకానాహతవిశుద్ధాజ్ఞానామకషట్చక్రముల పైన సహస్రారపద్మమున వెల్గు నీకళను యోగు లారాధింతు రనుట ధ్యానము నే యుత్తమముగాఁ దేటపఱచుచున్నది. ఇదియే సమయాచార మనునది. యోగుల మత మిదియే. మల మనఁగా కామాదులు. మాయయనఁగా అవిద్యాస్మితాహం కారాదులని యెఱుంగవలయు. ఇవి తొలఁగించుకొనిన మన స్సుచే ననఁగా నిర్మలాంతఃకరణముచే భగవతి నారాధింప వలయుననియే సారము.

"కచ్చిజ్జీవతి వై దేహీ ప్రాణైః ప్రియతరా మమ,
కచ్చిత్ప్రవ్రాజనం సౌమ్య న మే మిథ్యా భవిష్యతి." ౬

అని మూలము. "వైదేహీ." అనునది సాభిప్రాయవిశేషణము. "ప్రాణైః ప్రియతరా మమ" అనుటచే నంతకంటెఁ బ్రియమగు వస్త్వంతర మెందును లేదని భావము సూచింపఁబడును. ఆజానకిమూలముననే నాప్రాణము లున్నవి. ఆమె లేనిచో నాప్రాణములుండవు.ఆమెను నమ్ముకొనియే పదునాల్గువర్షములు దండకారణ్యమున నుండ నెంచితిని. అది మిథ్యకాదు కదా. అనుటంజేసి యామె కపాయము లేదు. నాకీవ్రతభంగము కాదు. అనుభావము సూచింపఁబడియె.

"సీతానిమిత్తం సౌమిత్రే మృతే మయి గతే త్వయి,
కచ్చిత్సకామా సుఖితా కైకేయీ సా భవిష్యతి. ౭
సపుత్త్రరాజ్యాం సిద్ధార్థాం మృతపుత్త్రా తపస్వినీ,

ఉపస్థాస్యతి కౌసల్యా కచ్చిత్సౌమ్య న కైకయీం. ౮
యది జీవతి వైదేహీ గమిష్యామ్యాశ్రమం పునః,
సువృత్తా యది వృత్తా సా ప్రాణాంస్త్యక్ష్యామి లక్ష్మణ. ౯
యది మామాశ్రమగతం వైదేహీ నాభిభాషతే,
పునః ప్రహసితా సీతా వినశిష్యామి లక్ష్మణ." ౧౦

అని మూలము. శ్రీరాముఁడు తననిశ్చితమును దెలుపుచున్నాఁడు. తన యవతారతత్త్వమును దేటపఱచుచున్నవాఁడని మన మెఱుఁగవలయును. "మయి మృతే సీతానిమిత్తమ్." అని యర్థము. నేను మృతినొందుటకు సీతయే కారణము. అనుటంజేసి భావిసీతాపురోగమనము పశ్చాత్స్వగమనము సూచించెను. నీవయోధ్యకుఁ బోయినయెడల మాతల్లి కైక సుఖపడునా యేమి? అనఁగా మాయిరువురకుఁ గీడు గోరినది కైక యనుదుర్భావమును వదలుమా యని రామునాశయము. నాతల్లి నామృతికి వగచుచు సర్వసుఖసంపత్సమృద్ధయగు కైకను సేవించునాయేమి? అనఁగా సేవింపఁదనుట. నాతల్లి మున్ను కైకవలన నవమానము గలుగునని తలంచెనే దాని నీవు నంగీకరించితివికదా. ఆభావమును మార్చుకొనుమా యని హెచ్చరించెనని మన మెఱుఁగవలయును. సీత జీవించినంత దనుకనే నే నాశ్రమధర్మముల ననుసరింతును. "సువృత్తా సా వృత్తా యది మృతా చేత్"అని యర్థము. చక్కనివర్తనముగల యాసీత దేహమువదలిన నేనును వదలుదును. అనఁగా లోకప్రవృత్తి నెఱింగినది మహాప్రకృతి. ఆవిషయము ప్రకృత్యధీనము చేసితిని. కాన నేను నిర్లిప్తుఁడను. పాంచభౌతికమగు నీశరీరము ప్రకృతికల్పితము. ఆప్రకృతి శరీరము వదలఁగనే

నేనును వదలుదునని శ్రీరామమూర్తి తెలిపెను. అవినశ్వరు లకు నాశమెట్లనఁగా; దానిలక్షణము దెలుపుచున్నాఁడు. ఎప్పుడు ప్రకృతిసంతోషమున మాటలాడుచు నెదురు వచ్చునో అనఁగా నభిముఖురాలగునో అనఁగా లోకప్రవర్తనార్థము నన్ను హెచ్చరించునో యంతదనుక నీశరీరముండును. లేనిచో ననఁగాఁ బ్రకృతి నిస్సంకల్పురాలగుచో నశింతును. అనఁగా నీశరీరమును వదలుదును. అని శ్రీరామమూర్తి యాత్మ తత్త్వము నెఱింగించెను.

"సర్వథా తు కృతం కష్టం సీతాముత్సృజతా వనే,
ప్రతికర్తుం నృశంసానాం రక్షసాం దత్తమంతరం." ౧౫

అని మూలము. ఈసందర్భమున మహాముని సాధుమతులకుఁ బ్రవర్తనము నేర్పుచున్నాఁడు. బుద్ధిమంతులు దుష్టుల కపకారముచేయు నవకాశము కలుగకుండఁ బ్రవర్తింపవలయును. అనఁగాఁ దమప్రవృత్తియే యపకారమో యుపకారమో యితరులమూలమునఁ జేయించును. కాన నితరులవలనఁ గలుగుకష్టములకు మూలము స్వప్రవర్తనమే. కనుక దానిని జక్కఁగా నిర్వహించునెడల నొరులేమియుఁ జేయఁజాలరని సారమే. దీనిచేఁ గర్మసిద్ధాంతము తేటపఱుపఁబడినది. ఈభాగమున నధ్యాత్మరామాయణమునందు

"ఆయాంతం లక్ష్మణం దీనం ముఖేన పరిశుష్యతా,
రాఘవశ్చింతయామాస స్వాత్మన్యేవ మహామతిః. ౨
లక్ష్మణస్తన్న జానాతి మాయాసీతాం మయా కృతాం,
జ్ఞాత్వాప్యేనం వంచయిత్వా శోచామి ప్రాకృతో యథా. 3
యద్యహం విరతో భూత్వా తూష్ణీం స్థాస్యామి మందిరే,

తదా రాక్షసకోటీనాం వధోపాయః కథం భవేత్. ౪
యదా శోచామి తాం దుఃఖసంతప్తః కామతో యథా,
తదా క్రమేణానుచిన్వన్సీతాం యాస్యేఽసురాలయం. ౫
రావణం సకులం హత్వా సీతామగ్నౌస్థితాం పునః,
మయైవ స్థాపితాం నీత్వా యాతాయోధ్యానుతంద్రితః. ౬
అహం మనుష్యభావేన జాతోఽస్మి బ్రహ్మణార్థితః,
మనుష్యభావమాపన్నః కంచిత్కాలం వసామి కౌ." ౭

ఆరణ్య. ౯-సర్గము.

వాల్మీకివాక్యములయం దేది విశేషార్థ మని వ్రాయఁబడినదో యదియే యిందు స్పష్టముగాఁ జెప్పఁబడినది. మానుషాకారమున భగవంతుఁడు నటించె నని మనము నమ్మకపోయినచో నాయవతారమే యసత్యమూలమని తేలకమానదు తరువాతి కథను బరికింతము.

లక్ష్మణుఁడు రామునకుఁ దన రాకకుం గారణము తెల్పుట.

* శ్రీరాముఁడు లక్ష్మణుని గాంచినంతనే కలంతనొంది యిట్లు ప్రశ్నించెను. సోదరా! నీసాయము కలదుకదా యని నమ్మి నేను మృగమువెంటఁ బోయితిని. నీవేల జానకిని వదలి వచ్చితివి? నిన్నుఁ జూడఁగనే సీత కనిష్టమేదియో కలిగి యుండునని శంకించుచు నామనస్సు మిగుల వెతల నలఁగుచున్నది. దూరమున నీవు కనఁబడఁగనే నాయెడమకన్ను వదఁకినది. సవ్యబాహువు కూడ నట్లే. వక్షోమధ్యము కూడ

* ఇయ్యది యేఁబదితొమ్మిదవసర్గమునఁ గలదు.

నదరెను. అనఁగా సౌమిత్రి సీతపలికినపలుకులకుఁ గల్గిన వగచే మాటలు తడఁబడుచుండఁగా నిట్టి యకార్యమొనరించి వచ్చితివని యన్న యన్నందులకు మఱింత దుఃఖము క్రమ్ముకొనఁగా నిట్లనియె. శ్రీరామా! నేనుగా నామెను వదలి రాలేదు. వినరానిమాటలాడి ఆమెయే నన్ను త్వరగాఁబొమ్మని పంపఁగా విధిలేక వచ్చితిని. ఆరాక్షసుని ధ్వని సీత వినియెను. నీకేదో యాపద కల్గెనని యేడ్చుచు నన్నుఁ బొమ్మని త్వర పెట్టెను. నేను నీవిషయమై ధైర్యపుమాట లెన్నిసారులు తెల్పినను నీశౌర్యాదుల నెంతగట్టిగాఁ దెలిపినను, రాక్షసమాయ యని యెంత యొత్తి పల్కినను, సీత మతి కలవిలపాటొందఁగా యుక్తాయుక్తముల నెన్నక యన్న నశింప నన్నుఁ గోరనున్నావను మొదలగు కర్ణకఠోరములు స్మర్తవ్యములు కానివియు నగుమాటలాడెను. ఆమాటలు వినఁజాలక దుఃఖించుచు వచ్చితిని.

అనఁగానే రామమూర్తి దేహము తెలియనంతదుఃఖమున నాయనా! నీవిట్లువచ్చు టక్రమము. రాక్షసనివారణమున నాశక్తిని నీవెఱింగియు సీతపల్కినంతనే వదలి వచ్చితివే! ఇదెంతమాత్రము తగదు. సీత కఠినముగా మాటలాడిన నోర్చుకొనవలయును. లేదా చాటుననుండి కాపాడుచుండవలయును. అంతియకాని యామాటలకుఁ గోపగించి నాయానతి చేయవైతివి. ఎట్టులెంచినను నీయది యవినీతి. నన్ను వంచించి తెచ్చిన రక్కసుఁడు వీఁడో నాబాణమునఁ జచ్చెను. వాఁడు మృగరూపమునువదలి రక్కసుఁడై చచ్చుచు నట్లఱచినాఁడు. దానిని విని నీవు సీతను వదలివచ్చితివి. అని శ్రీరాముఁడు పల్కెను.

ఈభాగమునఁ గలవిషయ మంతయుఁ బూర్వసర్గమున సంగ్రహముగా నున్నదియే. ఆశ్రమమును జేరక ముందటిదే యీకథ. ఆశ్రమప్రవేశము కూడ నైనట్లు పూర్వసర్గమునఁ జెప్పఁబడినది. ఇది త్రోవయందే సాగిన కథగ నున్నది. ఇది యసంగతముగా నున్నట్లు తోఁచును. కాని యిది ప్రాచీనుల యాచారము. కావున దీని నాక్షేపింపరాదు. ఇందు విమర్శించి తెలిసికొనఁదగినవి కలవు కాని యవి లోపల విమర్శించిన వగుటఁ జర్వితచర్వణమనుసూక్తి కుదాహరణమగునని వదలి తరువాతికథను బఠింతము.

ఆశ్రమమున సీత లేకపోఁగా రాముఁడు దుఃఖించుట.

* సౌమిత్రింగూడి రాముఁడు పర్ణశాలకుఁ బోవుచుండఁగా సవ్యనేత్రము క్రింది తెప్ప మిగులఁ గంపించెను. నడక తాఱుమాఱయ్యెను. దేహము వడంకెను. దుర్నిమిత్తములనేకములు తోఁచెను. వాని కారాముఁడు సీత క్షేమముగా నుండునా యని యూహించెను. అతివేగముగా నాశ్రమమునకుఁ బోయెను. సీత యందు లేకుండెను. ఆమె కానరాక పోఁగా రామమూర్తి యనేకదురవస్థల పాలయ్యెను. సీతలేని యాపర్ణశాల సిరితొలంగిన సరోవరమువలె నుండెను. అందలి చెట్లపైనుండు తుమ్మెదలు హీనస్వరముల నుండుటంజేసి రోదనముచేయుచున్నట్లే తోఁచుచుండెను. సీత రావణునకుఁ దెచ్చి వైచిన కృష్ణాజినము దర్భలు పూర్వమున్నచోటున లేక చెదరి పడియుండెను.

---

* ఇది యఱువదవసర్గమునఁ గలకథ.

కళాహీనమై యున్న యాయాశ్రమమును గాంచి శ్రీ రామమూర్తి సీత భీతచిత్త. దాని నెవరైన నపహరించిరో, లేక యామె మృతినొందినదో, లేక యాదృచ్ఛికముగాఁ గానరాలేదో, భక్షింపఁబడినదో, లేక యెందైన దాఁగి యున్నదో, లేక మేము లేకుండుటంజేసి భీతిల్లి గూఢముగా వనమునకే పోయియున్నదో. నాసీత పుష్పఫలాహరణార్థము పోయియుండునా? స్నానార్థము పద్మసరస్సునకుఁ బోయి నదియా? జలము తెచ్చుటకు గోదావరికేగినదా? అని యూహించుచుఁ దుదకు విలపించెను. ఎంతవెదకినను సీత కానరాక పోయెను. కన్నులెఱ్ఱగానుండఁగా శోకవేగమున నున్మత్తునివలె నుండెను. ప్రతివృక్షమును బ్రతిపర్వతమును, నదులను బరికించుచు శోకకలుషసాగరమున మునింగెను. ఒక్కొక్క చెట్టు కడకరిగి దానిపేరు నుచ్చరించి సీతయేమైన నీకడకు వచ్చినదా యని యడుగసాగెను. మృగములంగాంచి యొక్కొక్క దానితో నాప్రియురాలిం గాంచితివా యని యడుగసాగెను. ఇట్టులడుగుచుఁ దుద కెందును సీతలేదు. ఎవరో చంపియే యుందురు. మాంసాహారప్రియులగు రాక్షసులు భక్షించి యుందురు. సకలశుభలక్షణలక్షితయగు సీత యొంటరిగా విలపించుచుండఁగా రాక్షసులు తినియుందురు. నాప్రయాణమాయెను రాక్షసులు భక్షించుటకొఱకే యయ్యెనే. ఓలక్ష్మణా! నాప్రియురాలింగాంచితివా? సీతా! ప్రేయసీ! ఎందున్నదానవు? అని రామమూర్తి విలపించెను. అడవులంబడి వెదుకసాగెను. శ్రమములకు లోనై వెదుక నారంభించెను.

మహాత్ములారా! ఇందుఁ గొన్ని విశేషములు గలవు. ఆలకింపుఁడు.

"శోకరక్తేక్షణశ్శోకా దున్మత్త ఇవ లక్ష్యతే. ౧౦
వృక్షాద్వృక్షం ప్రధావన్ స గిరేశ్చాద్రిం నదాన్నదీం,
బభూవ విలపన్ రామశ్శోకార్ణవపరిప్లుతః." ౧౧

అని మూలము. ఇచ్చోట మహేశ్వరతీర్థులు వ్రాసిన భావము నాలకింపుఁడు. "ఉన్మత్త ఇవ లక్ష్యతే" అనుచోఁ గల ఇవశబ్దమును శ్లోకమందట సంబంధింపఁ జేయవలయును.శోకర క్తేక్షణ ఇవ" అనునట్లు ఉన్మత్తుఁడుగాఁ గనఁబడెను. శోకర క్తేక్షణుఁడుగాఁ గనఁబడెను అనియర్థము. దీనిచే వాస్తవముగా రామమూర్తి శోకాదులుగలవాఁడు కాఁడని యేర్పడుచున్నది. సీతను వెదకునపుడు వృక్షాదుల నడుగుట లోనగు కార్యము రాముఁడు లోకశిక్షార్థము నటించినాఁడని తెలుపుటకే మహాత్ముఁడగు వాల్మీకి "ఉద్భ్రమన్నివ" అని ఇవశబ్దముతోఁ జేర్చెను. దీనిచే వలయుననియే యొనరించిన కార్యములే కాని వేఱుగాదను నర్థము వెలువడును. శ్రీ శుకులు కూడ

"రక్షోఽధమేన వృకవద్విపినేఽసమక్షం
వైదేహరాజదుహితర్యపి యాపితాయామ్,
భ్రాత్రా వనే కృపణవత్ప్రియయా వియుక్త
స్త్రీసంగినాం గతిమితి ప్రథయంశ్చచార.
మర్త్యావతారస్త్విహ మర్త్యశిక్షణం
రక్షోవధాయైవ న కేవలం విభోః,
కుతోఽన్యథా స్యూరమతస్స్వఆత్మని
సీతాకృతాని వ్యసనానీశ్వరస్య.
సవైన ఆత్మాత్మవతామధీశ్వర
స్సక్తస్త్రిలోక్యాం భగవాన్ వాసుదేవః,

న స్త్రీకృతం కశ్మలమశ్నువీత
న లక్ష్మణం చాపి విహాతుమిచ్ఛతి." ౨౪౨

అని తెలిపిరి. సీతావిషయకదుఃఖమంతయు మానవుల శిక్షార్థము నటించినదే కాని వాస్తవము కాదు. భగవంతునకు స్త్రీదుఃఖ మెట్లు కలుగునని దీనిసారము. స్కాందమహాపురాణము నం దుమాసంహితయందు దేవతలకు విష్ణువాక్యము

"అహం దాశరథిర్భూత్వా హన్మి రావణమాహవే,
శ్రీమద్రామావతారేఽస్మిన్ స్త్రీవిశ్లేషక్రియతే మయా.
తత్ర శంకా న కర్తవ్యా సర్వజ్ఞేనాపి మాయయా,
మన్మాయామోహితం రక్షో మనుష్యం మామవేక్ష్యతి.
అన్యథా తస్య సామ్యానం న భవేద్యత్ర కుత్రచిత్."

అని. దీనిచే రామావతారమున నజ్ఞుఁడు చేయునట్లు కార్యము లొనర్తును. రావణుఁడు నామాయచే మోహితుండగును. వానికి మృతి వేఱువిధముగాఁ గలుగదు. కాన నాతో యుద్ధ మొనరించి చచ్చును. అని దీనిసారము. కనుక శ్రీరాముని శోకాదులన్నియు నటనమే కాని వేఱుగాదనియుఁ,దనప్రవృత్తి లోకుల కుదాహరణభూతము కాఁగలదనియు, నుత్తమపురుషుఁడు కాఁగోరువాఁడు తనమానవప్రవృత్తి నుదాహరణముగాఁ గైకొనుననియు భావించి రాముఁడు వర్తించె నని మన మెఱుంగవలయును.

"అపి కాచిత్త్వయా దృష్టా సా కదంబప్రియా ప్రియా,
కదంబ యది జానీషే శంస సీతాం శుభాననామ్." ౧౨

అని మూలము. తొలుత శ్రీరాముఁడు కదంబవృక్షముకడకుఁ బోయి సీతావార్తను బ్రశ్నించెను. ఏల? "కదంబప్రియా సా

ప్రియా త్వయా దృష్టాకిమ్ ?” అనియర్థము. సీత భగవతి యనుట కిది యొక యుదాహరణము. కదంబవనవాసిని పర మేశ్వరి యనుటకుఁ బ్రమాణములు చూప నక్కఱలేదు. కను కనే భగవంతుఁ డాచెట్టుకడకే పోయి సీతావృత్తాంతము నడిగెను. వృక్షముల నడుగుటచేఁ బ్రకృతిమయమే సృష్టియం తయు ననుభావమును వెల్లడించుటకే యని యెఱుంగవలయు.

“శార్దూల యది సా దృష్టా ప్రియా చంద్రనిభాననా,
మైథిలీ మమ విస్రబ్ధం కథయస్వ న తే భయం.” ౨౫

అని మూలము. రాక్షసభయమున నేవియు సీతావార్తను దెలుపలేదు. ఓవ్యాఘ్రమా! నీకు భయమే లేదు కదా. నీవైన సీతవార్తను దెలుపుమా యని యడిగెను. శార్దూలాదు లుత్తరుణమునఁ బాఱిపోవక నిలిచియుండెననియు, శ్రీరాముని కష్టమెట్టిదో యవి యెఱుంగకపోయెననియు భావము. ఈ సర్గమున శ్రీరామునిచర్యను బట్టి సకలము తత్స్వరూపమే కాన నన్నింటిని బ్రశ్నించె నని యెఱుంగవలయును.

సౌమిత్రి శ్రీరాము నూఱడించుట.

* నిర్జనమగు నాయాశ్రమాదులను గాంచి యందు వెదకి సీతంగానక ఆమెను గట్టిగాఁ బిలిచి దుఃఖభార మునఁ జేతులు పిసికికొనుచు వత్సా! సీత యెక్కడ నున్నది ? ఎక్కడి కేగినది ? ఎవ్వాఁ డపహరించెను. ఎవ్వఁడు భక్షిం చెను ? జానకీ ! చెట్టుచాయననుండి కనుఁగొనలేని నన్నుఁ బరిహాసముగాఁ గలవిలపా టొందింపకుమా. అనవ్వులు

* ఇది యఱువదొకఁడవసర్గమునఁ గలదు.

చాలును. దుఃఖితుండ నగునాకడకు రమ్ము. జింకపిల్ల నిన్నే తలంచుకొనుచుఁ గన్నీరుగాఱ వగచుచున్నది. లక్ష్మణా! ఇఁక బ్రతుకఁజాలను జుమీ! సీతాపహరణదుఃఖమున నేను మృతినొంద స్వర్గమున నాతండ్రి చూడఁగలఁడు. నే నచ్చటికిఁ బోవఁగా నాయానతిఁ బదునాలుగేండ్లు నిండకమునుపే వచ్చితివే. అసత్యవాదివి. అని బహువిధముల నన్ను నిందించును. జానకీ! న న్నొంటరివానినిగాఁజేసి పోవలదు. నిన్ను వదలి క్షణకాలము జీవింపఁగలనా? ప్రాణముల వదలుదును. అని శ్రీరాముఁడు పలవించెను. కాని యామె మాత్రము కనఁబడ దయ్యెను.

సౌమిత్రి శ్రీరామునివగపు కాంచి యాయనహితముఁ గోరి యిట్లు పలికెను. "మహాబాహూ! శూరుఁడవు. దుఃఖింపకుము. నేను సీతాదేవిని వెదకఁ బ్రయత్నింతును. నాతోడ నీవు నాపనిచేయుము. ఈమహాగహనభాగముల నెందే నుండవచ్చును. వనవిహారమునందు స్నానములయం దామెకుఁ బ్రీతి మెండు. ఏకారణముననైన నెందో దాఁగి యుండును. త్వరగా నామెను వెదక యత్నింతము. వనమంతయు నన్వేషింతము. దుఃఖింపకుము." అని స్నేహము వొలకాడఁ బలుకఁగా విని శ్రీరాముఁడు సమాధానమొంది యతనింగూడి వెదక నారంభించెను. సరోవరములు లోనగు వానినెల్ల వెదకిరి. ప్రస్రవణాద్రియందు వెదకిరి. కాని యామె కనఁబడలేదు. రాముఁడు "సోదరా! ఇందు జానకి కనంబడ లేదు."అని దండకారణ్యమునం దంతట వెదకుచుండ,సౌమిత్రి "శ్రీరామా! శ్రీమహావిష్ణువు బలిచక్రవర్తిని బంధించి యీ విశ్వమును బొందినట్లు నీవును జానకి నపహరించినవారిని

శిక్షించి యాసీతను బడయఁగలవు." అని యనెను. అది విని రాముఁడు "వత్సా! ఇందెల్లతావుల వెదకితిమి. అయ్యన్నుల మిన్న కనఁబడ లేదు."అని విలపించుచు మూర్ఛిల్లెను.నిట్టూర్పులు పుచ్చెను. దురవస్థల పాలయ్యెను. సౌమిత్రి పెక్కుభంగుల నూఱడించెను. కాని రాముని దుఃఖము శాంతింపక పోయెను.

శ్రీరాముఁడు వగచుట.

* ఆమహాబాహువు సీతం గాంచఁజాలక స్మృతి తప్పి మిక్కిలి వగచెను. అనురాగాతిశయమున నామె ముందున్న యట్లే భావించి ప్రేయసీ! యని యాహ్వానించి యేమేమో మాటలాడెను. పరిహాసముల కిది యదను గాదనెను. అంతలో "వత్సా! సీతను రక్కసులు భక్షించియుందురు. లేకున్న నా కడకు రాకయుండునా? మృగములగుంపుల కన్నీటినిగాంచఁగా సీతను రక్కసులు భక్షించిరని చెప్పునట్లు తోఁచెడిని. సీతా! నీవు నశించుటంజేసి కైక వాంఛితము సఫలమైనట్టులయ్యెను. జను లిఁక నన్నుఁ బరాక్రమహీనుఁడు దయాశూన్యుఁడు నని యందురు. వనవాసము ముగించి యయోధ్య చేరఁగా మిథిలాధిపతి వచ్చి కుశలవార్తఁ బ్రశ్నింపఁగా నాతని మో మేమని చూతును? పుత్రికాప్రేమమున నాతఁడు విలపించి మూర్ఛిల్లును. సీత లేక నే నయోధ్యకుఁ బోనొల్ల. వత్సా! నన్ను వదలి యయోధ్యకుఁ బొమ్ము. సీత లేక నే రాఁజాలను. నీవు భరతునిఁ గౌఁగిలించుకొని నీకు రాముఁ డనుజ్ఞయిచ్చినాఁడు. భూమిని యథేచ్ఛముగాఁ బాలింపుము. అని నామాటగాఁ జెప్పుము.

* ఇది యఱువదిరెండవసర్గమునఁ గలదు.

దాజానకి కత్యంత ప్రీతి. అచ్చటి కేమైనఁ బోయియుండునా? పోయియుండదు. నన్ను వదలి పోవునది కాదు. పుష్పావచయనము లోనగు కార్యముల కీయడవికిం బోయెనా? అదియు నిజము కాదు. సీత పిఱికితనముగలది. ఓసూర్యుఁడా! లోకవృత్తాంతవేత్తవు. పుణ్యపాపకర్మసాక్షివి. నాప్రేయసి యెందుఁ బోయినది? అపహృతయయ్యెనా? సర్వదాదుఃఖము లే నాపాలు. నాకు నంతమాత్రమైనఁ జెప్పుము. ఓవాయూ! సర్వలోకముల నీవెఱుంగనిదే లేదు. సత్కులప్రసూతయగు నాభార్యవార్తఁ దెల్పుము. ఎవరే నపహరించుకొనిపోయినారా? తానే మరణించెనా? ఏత్రోవయందైన నున్నదియా?" అని యడుగుచు విలపించెను. అంత వగచుచు మూర్ఛిల్లిన శ్రీరాము నోదార్చుచు లక్ష్మణుం "డార్యా! శోక ముడుగుము. ధైర్యము నవలంబింపుము. ఉత్సాహము నూనుము. అదిగలవారు దుష్కరకార్యములను జేయఁగలరు." అని బోధించినను శ్రీరాముఁడు ధైర్య మూనఁడయ్యెను.

మహాశయులారా! ఈభాగమునఁ గొన్ని విశేషములఁ బరికింతము.

"పూర్వం మయా నూనమభీప్సితాని
పాపాని కర్మాణ్యసకృత్కృతాని,
తత్రాయమద్యాపతితో విపాకో
దుఃఖేన దుఃఖం యదహం విశామి. 4
రాజ్యప్రణాశస్స్వజనైర్వియోగః
పితుర్వినాశో జననీవియోగః,

సర్వాణి మే లక్ష్మణ శోకవేగ
మాపూరయంతి ప్రవిచింతితాని. ౫
సర్వం తు దుఃఖం మమ లక్ష్మణేదం
శాంతం శరీరే వనమేత్య శూన్యం,
సీతావియోగాత్పునరప్యుదీర్ణం
కాష్ఠైరివాగ్నిస్సహసా ప్రదీప్తః." ౬

అని మూలము. శ్రీరాముఁ డప్పటి తనయవస్థ ననుసరించి సౌమిత్రి కుపదేశించు నెపమున లోకులకుఁ గర్మసిద్ధాంతమును దెలుపుచున్నాఁడు. వలయునని నేను పోలిజన్మమున ననేక పాపములు వరుసగాఁ జేసితిని. దానికి ఫలముగా దుఃఖముపై దుఃఖము కలుగుచున్నది. రాజ్యచ్యుతి లోనగునవియే వాని ఫలములని తాత్పర్యము.

"కాంక్షంతః కర్మణాం సిద్ధిం యజంత ఇహ దేవతాః,
క్షిప్రం హి మానుషే లోకే సిద్ధిర్భవతి కర్మజా." ౧౨

అను గీతావాక్యము ననుసరించి ఫలములను గోరి కర్మముల నాచరించువారలకు వానికనుగుణములగు ఫలములు మానవ లోకమునఁ గలుగుచుండును. అనఁగా ఏయుద్దేశమునఁ గర్మము లాచరించిన నవ్వాని కనురూపములగు ఫలములు కలుగునని కదా భావము. తెలచుగాఁ బరహింసాపూర్వక స్వలాభమును గోరి కర్మముల నాచరించుచుందురు. వానికి ఫలములుగా రెండవజన్మమున దుఃఖములే కలుగుచుండును. అవియు నాతఁ డనుభవించుచుఁ బూర్వపాపముల స్మరింపఁ జేయునవిగా నుండును. కనుకనే

"న మాం కర్మాణి లింపంతి న మే కర్మఫలే స్పృహా,
ఇతి మాం యోఽభిజానాతి కర్మభిర్న స బధ్యతే."

అని భగవంతుఁడు గీతాశాస్త్రమునఁ దెలిపెను. అనఁగా ఫలములను భగవదర్పణముచేయుచు శాస్త్రవిహితకర్మముల నాచరింపవలయు నని కదా తాత్పర్యము. కనుకఁ బ్రాలి జన్మమునఁ జేసిన కర్మఫలముల ననుభవించుచు వానిని స్మరించుచు నిఁకనైన నిట్టివి చేయరాదని నిశ్చయించుకొనుచు దుష్కార్మముల నాచరింపక యుండవలయు ననునీతిని శ్రీరాముఁడు తేటపఱచెను. నిర్జనారణ్యమున నుండినను సీతా సాన్నిధ్యమున సకలకష్టములను మఱచియుంటిని. తద్వియోగ మున మరల నవి స్మృతికి వచ్చుచున్నవని రామమూర్తి తెలిపెను. మహాప్రకృతిసాన్నిధ్యమున నేను సుఖిని. తద్వి రహమున దుఃఖవంతుఁడను. అనుటంజేసి లోకమున గృహస్థు వులలో ననుకూలభార్యావంతుఁడు సుఖి యని తేలెడిని. ఈ యర్థము ననుసరించియే.

"అర్థాగమో నిత్యమరోగితా చ ప్రియాచ భార్యా ప్రియవాదినీ చ,
వశ్యశ్చ పుత్రోఽర్థకరీచ విద్యా షడ్జీవలోకేషు సుఖాని రాజన్."

అనుసూక్తి ప్రసిద్ధ మయ్యెను.

"పతిం యానాభిచరతి మనోవాగ్దేహసంయతా,
సా భర్తృలోకానాప్నోతి సద్భిస్సాధ్వీతి చోచ్యతే."

అని మనుస్మృతియుఁ దెలుపుచున్నది. భార్య భర్తృతత్పరయే కావలయు ననియు, నపుడే యాతఁడు సుఖి యనఁబడుననియు మనము తెలిసికొనవలయు.

"అస్మిన్మయా సార్ధముదారశీలా
శిలాతలే పూర్వముపోపవిష్టా,
కాంతస్మితా లక్ష్మణ జాతహాసా
త్వామాహ సీతా బహువాక్యజాతం." ౧౨

అని మూలము. ఇచ్చోట తనిశ్లోకి తెగబాఱెడు భావమును దెలిపినది. కాని యది రామాయణమహిమనుగాని యద్దాని నుండి నేర్చుకొనఁదగిన నీతినిగాని బోధింపఁజాలదు. ఊహాల పై నూహాలుగా నాకాశరామన్న పంచాంగమల్లినట్లున్నది. భగవత్తత్త్వమును గాని లోకమర్యాదలను గాని తెలుపని తావులఁ బెంచి వ్రాయుట, యీ గ్రంథముతాత్పర్యము కాదు. కాన నిద్దాని వదలవలసివచ్చినది. ఈవృత్తాంతమును రామమూర్తి తెలుపుటచేతఁ బ్రీతిపాత్రమగు భార్య సకలదుఃఖములను దొలఁగించునదియనుమాట సర్వదా స్మృతికిఁ దగులు చుండు ననువిషయము మాత్రము గ్రహింపవలయును.

"ఆదిత్య భో లోకకృతాకృతజ్ఞ లోకస్య సత్యానృతకర్మసాక్షిన్,
మమ ప్రియా సా క్వ గతా హృతా వా శంసస్వ మే శోకవశస్య నిత్యం.
లోకేషు సర్వేషు తవాస్తి కించిద్యత్తేన నిత్యం విదితం భవేత్తత్,
శంసస్వ వాయో కులశాలినీం తాం హృతా మృతా వా పథి వర్తతే వా."

అని మూలము. శ్రీరాముఁడు సూర్యవాయువులను మాత్రమే యిచ్చోట సీతావిషయమై ప్రశ్నించెను. ఇంద్రాదిదేవతల నేల ప్రశ్నింపలేదని యడుగుదురేమో. భగవంతుఁడు సర్వజ్ఞుఁడు కావున నొక్కొక్కమాటను గూడ సార్థకముగాఁ దెలుపును. తనకార్యమునకు ముందుఁ దోడ్పడువారు ప్రాణముల నర్పింప సిద్ధముగానున్నవారు సుగ్రీవహనుమంతులు. సూర్యవాయు

శోషిల్లఁజేయుదు ననెను. అందొకచో రాక్షసుని దీర్ఘపాదములు, వాఁడు వెంటనంటగా నాశ్రమమునకుఁ బరుగిడు సీతయడుగులును గనఁబడియెను. అందందుఁ దునిఁగిన ధనుశ్శకలములు, అమ్ముపొదులు, విచ్ఛిన్నరథభాగములు కనఁబడఁగాఁ దోట్రుపాటున లక్ష్మణా! పీనిం జూడుము. సీతసొమ్ములనుండి సువర్ణశకలములు రాలినవి. పూలహారములు రాలినవి. రక్తబిందువులు భూమియం దెల్లెడలఁ గ్రమ్మియున్నవి. దుష్టు లా సీతం జంపి భాగములుగాఁ దినియుందురు. ఆమె కొఱకిరువురు రక్కసులు యుద్ధమొనరించిరి. ఈరత్నఖచితధనుస్సు విఱిగిపడినదే? ఎవనిదిది? ఈకవచ మెవ్వనిది? ఈఛత్ర దండ మెవ్వనిది? ఈకంచరగాడిదలు చచ్చియున్నవే. ఎవ్వనివి? ఈధ్వజముం జూడుము? యుద్ధార్థమై యరద మొకఁడు విఱిగియున్నది. ఈ సారథి యెవ్వనివాఁడు? ఇరువు రిందుఁ బడియున్నవారు. ఎవని చామరములు పట్టువారో? ఈత్రోవ యొకరాక్షసునిదే. నాకింత దనుక వారిపై నాగ్రహముకలుగలేదు. ఇపుడు కలిగినది. ఇఁక వారి బ్రదుకనీయను. క్రూరరాక్షసు లాజానకిని భక్షించియో యపహరించియో యుందురు.

ఆపదలయందు ధర్మము రక్షించునందురు కదా. ఇపుడది రక్షింపకపోయెఁ గదా. దేవత లెవరును నాకుఁ దోడ్పడరైరి. ఎట్టిశక్తికలవాఁడైనను దనశక్తిని దెలుపకున్న లోకులతని నవమానింతురు. ఇది లోకస్వభావము. లోకహితకారి నగునన్ను దేవతలు వీర్యహీనునిగాఁ దలంచుచున్నారు. ఇది కారుణ్యాదులదోషము సుమా! ఇఁక దయనదలి కోపమును గ్రహింతును. చంద్రుని తేజము నపహరించిన యుదయసూర్యుఁడు వెలుంగునట్లు నాయపార తేజము మృదుత్వాదిగుణ

ముల వదలి బయల్పడి వెలుంగుఁగాక. వత్సా! దేవతలేమి, యక్షాదులేమి యిఁక సుఖమునొందఁజాలరు. బ్రహ్మాస్త్రాదులచే నాకాశమును నింపెదను. త్రిలోకవాసులసంచారము నరికట్టెదను. గ్రహసంచారాదుల నిలిపి పర్వతమునఁ గల సరస్సులు లోనగువాని నింకునట్లుచేసి ముల్లోకముల నాశనము చేసెదను. దేవతలు నాదేవిని యథాపూర్వముగా నాకొసంగక యున్నారు కదా. కాన రెండుగడియలలో వారు నాపరాక్రమమును జూడఁగలరు. నాబాణాగ్నిజ్వాలల నెల్లర మాడ్చివైచెదను. చూడుము. సీతానిమిత్తము బాణములఁ బ్రయోగించి బ్రహ్మాండమునఁగల పిశాచరాక్షసాదుల నిర్మూలము గావింతును. కోపమున నేఁ బ్రయోగించుబాణములు బహుదూరము పోవుచుండ వానిశక్తిని దేవతలు చూతురు గాక. రాక్షసాదులు గలలోకము లిఁకనుండవు. సీతను యథాపూర్వముగా దేవతలు నాకొసంగరేని లోకములు నశించును. అని పలుకుచు మహాకోపమునఁ బ్రళయకాలరుద్రునికైవడి నారి మీటుచు బాణములంగూర్చి వత్సా! ఇఁక నన్ను నివారింప నెవ్వారికిఁ దరముకాదు. నాధర్మపత్నిని సీతను దెచ్చి దేవతలు నాకీయకున్న నెవ్వరు మిగులకుండ నాశనము గావింతు ననెను.

మహాత్ములారా! ఈభాగమున విమర్శనార్హవిషయములు లేవు. శ్రీరాముఁడు శత్రుసంహారమునకుఁ బూని రుద్రరూపమును ధరించెననియు, నేయేపనులు చేయుదునని తెల్పెనో యవి చేయుట యామహాత్మునకు సులభమే యనియు మనము తెలిసికొనవలెను.

"కాలోఽస్మి లోకక్షయకృత్ప్రవృద్ధో
లోకాన్ సమాహర్తుమిహ ప్రవృత్తః."

అన్న గీతాశాస్త్రవిషయమే యిందును గలదు. ఇవి ప్రల్లదములు కావా? ఇట్లు చెప్పుకొనుట శూరులలక్షణమా? యని మీరడుగుదురేమో. భార్యనెవరో హరించిరని తెలియఁగనే శూరుఁడగు మానవుని ప్రవృత్తి యెట్లుండునో ఆవిధమే యిందు శ్రీరామునిచేఁ దెలుపఁబడెను. భార్యాపహారణమున నశక్యకార్యములు శక్యములే యగునని తోఁచుట మానవ స్వభావమను విషయము నీభాగము తెలుపుచున్నది.

సౌమిత్రి శ్రీరాము నూఱడించుట.

* శ్రీరాముఁడు రుద్రావతారమెత్తినయట్లు నటింపఁగా సౌమిత్రి దోసిలొగ్గి శ్రీరామా! ఇంతదనుక మృదుస్వభావుఁడవు జితేంద్రియుఁడవు కరుణాకరుఁడవు నను ప్రసిద్ధినొందితివి. ఇపు డిట్లు కోపమొందుట న్యాయము కాదు. చంద్రసూర్యాదులయందుఁ గాంతి లోనగుగుణములు నియతములై యుండును. అవి యన్నియు నీయందున్నవి. ఒక్కరథమే కనుపట్టుచున్నది. ఒక్కఁడు పోయినజాడయే కనఁబడుచున్నది. ఒక్కనియపరాధమునకు నిరపరాధులనెల్ల వధించుట న్యాయము కాదు. శకలములగు నీరథాదు లేపగతునిచే నిట్లు చేయఁబడియెనో యేకారణముననో తోఁపకున్నది. ఇచ్చోఁగల రక్తబిందువులు లోనగువానిచే మహాయుద్ధము జరగినట్లు కనఁబడుచున్నది. ఒక్కరథికునిదిగా నీయుద్ధము కనుపట్టుచున్నది. ఈగుఱుతులెల్ల నట్లే సూచించుచున్నవి. రాజులపరాధినే దండింతురు. మృదుస్వభావులుగ నుందురు. నీవు రాజ

---

* ఇయ్యది యఱువదియైదవసర్గమునఁ గలదు.

మాత్రుఁడవు కావే. సర్వభూతశరణ్యుఁడవు. నీభార్యాపహరణ మంచిదని యెవ్వఁడైన నూహించునా? లోకరక్షకుఁడవగు నీ కపకారము చేసినఁ దమకే నాశము కల్గునని దేవతలు లో నగువా రపకారము నీకుఁ జేయుదురా? లోకనాశనప్రయత్న మును మాని నాతోడరమ్ము. ఋషులు తోడ్పడుదురు. సీతను వెదకుదము. సామమున దేవతలు సీతజాడను దెలుపరేని ఆవల బాణజ్వాలలఁ దలంచిన కార్యమును జేయఁబూనవచ్చునని యూఱడించెను.

మహామతులారా! ఈభాగమున విషయసార మొక్కఁడు కలదు.

> "సదా త్వం సర్వభూతానాం శరణ్యః పరమా గతిః. ౧౦
> కో ను దారప్రణాశం తే సాధు మన్యేత రాఘవ."

అనునది. శ్రీరాముని సేవించులక్ష్మణుఁడు జ్ఞానసంపన్నుఁడగుట నైజమే. ఆరూపమును జూడఁగనే యిఁక లోకములఁ జంపు నని భయంపడి స్తుతించుచున్నాఁడు. నీవెల్లప్పుడు సర్వభూతము లకు శరణ్యము, పరమగతియు నగుదువు. అని హెచ్చరించెను. అనఁగా నీయవతార మీయది దుష్టదానవసంహారార్థముగాని సకలభూతసంహారార్థము కాదుప్రభూ యని తెలిపెను.అనఁగా పరమగతివగు నీవు చంపిన నీకడకే వత్తురు. మరల సృష్టిచేయ వలసినదే కదా. ఏమిలాభమని తలంపునకుఁ దెచ్చెను. భగవ త్సేవవలనఁ దత్త్వము తెలియఁగలదనియే కదా దీనిసారము. శ్రీరామునియాకార మక్కాలమున రౌద్రమని యెఱుంగ వలయును. భగవంతునకు రూపము కార్యార్థము కల్పితమగు

ననియు, నొక్కరూపమనుభావము నిస్సారమనియు మనమీ భాగమునుండి నేర్చుకొనవలయు. సర్వరూపములు భగవంతుని వే యని నమ్మినచో మతద్వేషము నశించును. సర్వమానవ సోదరత్వ మలవడును. సమదర్శనుఁ డగుట కవకాశ మేర్పడును. ఏజన్మమునకైన నది యలవడునేని ముక్తి లభించును. అంతియ కాని చచ్చువేదాంతములవలన ముక్తి దొరకదు. ధనవిముక్తిమాత్రము లభించును. కావున వంచకులమాటలకు లోఁబడక మన మెంతమాత్రము జ్ఞానము కలవారమని యాలోచించుకొని యోగ్యతానుసారము భగవంతుని సేవించుచు నైహికఫలముల నాశింపక సర్వేశ్వరునికరుణనే కోరు నెడల సర్వలాభములు కర్మానుసారముగా లభించును.

లక్ష్మణుఁడు శ్రీరామునకుఁ గర్తవ్యమును విన్నవించుట.

* సీతనుగూర్చి వగచుచున్న శ్రీరాము నూఱడించి సౌమిత్రి పాదములపై వ్రాలి శ్రీరామా! దేవతలందఱు గూడి యమృతమును సంపాదించినట్లు దశరథుఁడు సకలవ్రతాదుల ఫలముగా నిన్నుఁబడసెను. నిన్నెడఁబాసినంతన దేవత్వము నొందెను. భరతునిమూలమున విన్నట్టిదిగాన నబద్ధము కాదు. నీవప్రాకృతుఁడవు. ఈదుఃఖమును భరింప నీవేచాలవేని యల్పుఁ డెవ్వఁడు భరింపఁగలఁడు? ఈకోపమున లోకులఁ జంపుదు వేని వా రెందుఁ బోయి సుఖింతురు? అర్థానర్థముల నొందుట లోకులకు నైజమే కాని యస్వభావము కాదు. నహుష

* ఇయ్యది యుద్ధకాండమున సర్గమునఁ గలదు.

పుత్త్రుఁడగు యయాతి సురలోకము నొందియు, అవినయమున స్వర్గచ్యుతుఁడై దుఃఖముల నొందెను. మన కులగురువగు వసిష్ఠపుత్త్రులు శతసంఖ్యులు విశ్వామిత్రకోపాగ్ని నొక్కట దగ్ధులైరి. ఈభూమికింగూడఁ జలనము కనఁబడుచున్నది. ఈవిషయములు నీవే నాకుపదేశించితివి. లోకసాక్షులకు రవిచంద్రులకును గ్రహణము కలుగుచున్నది. మాంధాతృప్రముఖులును దైవసంకల్పము నతిక్రమింపఁజాలరు. దేవతలకు దుఃఖములు గల్గును. కాన నీవు దుఃఖింపఁదగదు. సీత నశించిన నపహృతయైనను క్షుద్రునివలె నీవార్తి నొందరాదు. నెమ్మది నాలోచింపుము. ఈకష్ట మేల వచ్చెనో తేటపడఁగలదు. ప్రాకృతకర్మముల గుణదోషములు ప్రత్యక్షముగాఁ దెలియ శక్యములు గావు. కర్మము లెట్లు చేసినదియుఁ దెలియఁ దరముగాదు. ఫలముల ననుసరించియే యూహింపవలయును. చేయనికర్మములకు ఫలములు కలుగవు. తొలిజన్మమునఁ జేసిన కర్మముల ఫలములే యిపు డనుభవింపఁదగినవి. ఇఁక వానికై దుఃఖింప నేల? నాకీవిషయముల మున్ను నీవే యుపదేశించితివి కదా. వీనిని సర్వజ్ఞుఁడవగు నీకెవ్వఁడు బోధింపఁగలఁడు? దుఃఖమున నీబుద్ధి మ్రాన్పడినది. కావున స్మృతికిఁ దెచ్చుచున్నాను. స్వర్గమునఁ గల సాత్త్వికమగు దేవతాదిప్రాణిసముదాయమును మర్త్యలోకమున బ్రాహ్మణాదిప్రాణిసంతతిని జూడుము. సర్వలోకనాశనదక్షమగు నీపరాక్రమమును జూడుము. ఎందు దీనిఁ బ్రయోగింపవలయునో యూహింపుము. తొలుత శత్రు వెవరో నిర్ణయింపందగును. పాపాత్ముఁడగు పగవానిని జంపందగునని హితమును దెలిపెను.

మహాశయులారా! ఈభాగమునఁ గొన్ని విషయములు విమర్శింపఁదగును. పరికింతము. శక్తి కనురూపముగా సార మును గ్రహింతము.

"మహతా తపసా రామ మహతా చాపి కర్మణా,
రాజ్ఞా దశరథేనాసి లబ్ధోఽమృతమివామరైః. ३
... ...
యది దుఃఖమిదం ప్రాప్తం కాకుత్స్థ న సహిష్యసే,
ప్రాకృతశ్చాల్పసత్వశ్చ ఇతరః కస్సహిష్యతి? ४
దుఃఖితో హి భవాన్ లోకాం స్తేజసా యది ధక్ష్యతే,
ఆర్తాః ప్రజా నరవ్యాఘ్ర క్వను యాస్యంతి నిర్వృతిం." ६

అని మూలము. సర్వఫలముల నిచ్చునది కర్మమే యని శ్రీరా మోపదేశమునే లక్ష్మణుఁడు తెలుపుచున్నాఁడు. దేవతలు శ్రమించి మృతిని దొలఁగించుమందును బడసిరి. వారమృత మును బడసినట్లు దశరథుఁడు నిన్నుఁ బడసెను. నీవమృత స్వరూపుఁడవు. అనఁగా ముక్తి యని భావము. పరమగతివని సారము. బహుశ్రమములకు లోనై దేవత లమృతమును సంపాదించిరి. దశరథుఁ డనేక యజ్ఞదాన తపస్సు లొనరించి బహువిధకర్మములకు ఫలముగా నిన్నుఁబడసెను. అనఁగాఁ బాపనిర్వాపణమునకై యజ్ఞాదు లొనరించుచు గొప్పతపస్సు చేసి నీయనుగ్రహమునకుఁ బాత్రుఁడై నిన్నుఁ గాంచెను. కర్మములకుఁ దపస్సునకు భేదము కలదని యిందు మూల మునఁ దెలియనగు. సత్కర్మములఫలము తపోనిరతి. దానికి ఫలము భగవదనుగ్రహము. అని స్పష్టమయ్యెడిని. కనుకనే "యజ్ఞానాం జపయజ్ఞోఽస్మి"అని భగవంతుఁ డనియెను. దీనిచే

యజ్ఞాదిసత్కర్మము లల్పములని తేలలేదా యనరాదు.బహు వస్తుసాధ్యములగు యజ్ఞాదులకంటెఁ గేవల మనశ్శక్తి సాధ్య మగుతపస్సు శ్రేష్ఠమని భావము. ఆతపస్సు కూడ ఫలాభిసంధి రహితము కావలెను. "తపస్విభ్యోఽధికో యోగీ"అని భగ వంతుఁడే గీతాశాస్త్రమునందు బోధించెను గదా. విగ్రహారా ధనమునకంటె మానసికపూజయే యుత్కృష్టమని దీనిసారము. భగవదనుగ్రహమును గోరుట మాత్రము ఫలాభిసంధి కావా యనుదురేమో. ఉత్తమపురుషార్థనిరతియే కావలెననియు, నదియుఁ గామ్యమనఁబడదనియుఁ బెద్దలమతము. ఏలయనఁగా ముక్తి యొకవస్తులాభమువంటిది గాదు. కావుననే దానిని గోరి చేయునది శ్రేష్ఠమని తాత్పర్యము. ఓరామా! యీదుఃఖ మును నీవు సహింపనిచో నితరు లెట్లు ఓర్చు కొందురు.

"యద్యదాచరతి శ్రేష్ఠస్తత్తదేవేతరో జనః,
స యత్ప్రమాణం కురుతే లోకస్తదనువర్తతే."

అన్నవాక్యమునే కదా నీవుపదేశించితివని లక్ష్మణుఁడు శ్రీరా మునకుఁ దెలుపుచున్నాఁడు. అనఁగా దుఃఖముసహించి కార్యా రంభమునకుఁ బూనిన నన్నుఁజూచి యితరులు నేర్చుకొందురు గాన నీదుఃఖ ముడుగుమనియు, నింక నీనటనము చాలు ననియు లక్ష్మణునియాశయము. సర్వజ్ఞుఁడవగు నీవే దుఃఖ మున లోకనాశనము చేయఁబూనిన శరణ్యుఁ డెవ్వఁడనియు బోధించెను. సోదరుఁడు శిష్యుఁడు నగులక్ష్మణుఁ డిట్లు పలుక వచ్చునా యని సందేహింపరాదు.

"విషాదప్యమృతం గ్రాహ్యం బాలాదపి సుభాషితం,
అమిత్రాదపి సద్వృత్తమమేధ్యాదపి కాంచనమ్.

స్త్రియో రత్నాన్యథో విద్యా ధర్మశ్శౌచం సుభాషితం,
వివిధాని చ శిల్పాని సమాదేయాని సర్వశః.” ౨౪౦

మను. ౨-అధ్యాయము.

అని మనుస్మృతి తెలుపుచున్నది. బాలుఁడు చెప్పినను మంచి మాట గ్రహింపఁదగు నను నీతిని బోధించుటకే వాల్మీకి లక్ష్మణునిమూలమున నీన్యాయమును జెప్పించె నని మన మెఱుంగ వలయును.

“తత్త్వతో హి నరశ్రేష్ఠ బుద్ధ్యా సమనుచింతయ,
బుద్ధ్యా యుక్తా మహాప్రాజ్ఞా విజానంతి శుభాశుభే. ౧౫
అదృష్టగుణదోషాణామధృతానాం చ కర్మణాం,
నాంతరేణ క్రియాం తేషాం ఫలమిష్టం ప్రవర్తతే. ౧౬
త్వమేవ హి పురా రామ మామేవం బహుశోఽన్వశాః,
అనుశిష్యాద్ధి కో ను త్వామపి సాక్షాద్బృహస్పతిః. ౧౭
బుద్ధిశ్చ తే మహాప్రాజ్ఞ దేవైరపి దురన్వయా,
శోకేనాభిప్రసుప్తం తే జ్ఞానం సంబోధయామ్యహం. ౧౮
దివ్యం చ మానుషం చ త్వమాత్మనశ్చ పరాక్రమం,
ఇక్ష్వాకువృషభావేక్ష్య యతస్వ ద్విషతాం వధే.” ౧౯

అని మూలము. ఇందు లక్ష్మణుఁడు శ్రీరామునకు స్వరూపజ్ఞానమునఁ గార్యమును జూడుమా యని బోధించుచున్నాఁడు. “బుద్ధ్యా సమనుచింతయ” బుద్ధిచేఁ జక్కఁగా నాలోచింపుము.

“ఇంద్రియాణి పరాణ్యాహురింద్రియేభ్యః పరం మనః,
మనసస్తు పరా బుద్ధిర్యో బుద్ధేః పరతస్తు సః.” ౪౨

అను గీతావాక్యము ననుసరించి బుద్ధి నిశ్చయాత్మిక గావున

మనస్సునకంటె (సంకల్పవికల్పాత్మకము) బుద్ధి యుత్కృష్టము గనుక దానిచే నాలోచింపుమనుచున్నాఁడు. అనఁగా నీ దుఃఖము నీకెట్టిదో యించుకయాలోచింపుమా యని భావము. అని తెలిపి లోకులకుఁ గర్మసిద్ధాంతమును దెలుపుచున్నాఁడు. ఎందులకు? అనఁగా మానవులు తమ రనుభవించుఫలములను బట్టి మున్ను తమ రెట్టికర్మముల నాచరించిరో వాని ననుమానించి తెలిసికొనవలయుననియే. కర్మములు కనఁబడవు. ఫలముల ననుసరించి ప్రాగ్జన్మమునందు నెట్టికర్మముల నాచరించితి మని యూహింపవలయు. దానినుండి దుష్కృతసుకృతకర్మములలో నేవి యని తేలెడిని. దుష్ఫలము లనుభవించువారు మరల నిట్టి ఫలముల నిచ్చుకర్మములను జేయరా దని తెలిసికొందురు దాన నించుకయైన లాభము కలుగకపోదు. ఆచరణమున నించుక మార్పు గలుగును. జన్మాంతరమున కీకృషి మఱింత లాభించును. శ్రీరామా! నీబుద్ధి దేవతలకుఁ గూడఁ గలుగదే. ఇపుడీ దుఃఖాభినయముమూలమున నది ప్రకాశింపఁజేయ కున్నాఁడవు. దానిని మేలుకొలుపుచున్నానని సౌమిత్రి తెలిపెను. భగవంతుఁడే రామరూపమున నవతరించె నని లక్ష్మణుఁ డప్పు డెఱింగె ననవచ్చును గదా. అనఁగా నీయూహాలు దేవతలకుంగూడఁ దెలియవే. ఇఁక మానవుల కెట్లు తెలియఁ గలవు? అనఁగా దేవాదిదేవుఁడవగు నీతత్త్వ మెఱుంగ మా బోంట్లకు సాధ్యమా యనియే కదా దీనిభావము. ఈబోధమున మానవులు దుఃఖము కలుగుతఱిఁ దమరు చేసిన దుష్కర్మములను దలంచుకొని యిఁకనైన వానిని జేయరాదను బుద్ధి గలవారు కావలయు ననియే యిందుఁగలసారము. సుఖానుభవకాలమునందును సుకృతకర్మముల ఫలమిది కదా యని

యూహించి యాసుఖము లల్పములగుట శాశ్వతసుఖమును బడయఁదగిన కర్మముల నాచరింపఁ బ్రయత్నింపవలయును. అను నీరెండువిషయముల నీభాగము మనకుఁ దేటపఱచు చున్నది. ఈభాగమున నధ్యాత్మరామాయణమునందు విశేష ములు లేవు. తరువాతి కథను బఠింతము.

శ్రీరాముఁడు జటాయువును గని దుఃఖించుట.

* సారవంతమగు ననుజునిమాటల నారాముఁడు సారగ్రాహి యగుట నంగీకరించెను. అప్పుడే కోపము నడంచు కొని చిత్రకార్ముకమును బట్టి లక్ష్మణా! ఇఁక మన మేమిచేయు దము? ఎందుఁ బోవుదము? సీతను జూడఁగలుగు నుపాయము నాలోచింపుము. అనఁగానే సౌమిత్రి శ్రీరామా! ఈజనస్థాన మున రక్కసులు పెక్కండ్రు తిరుగుచుందురు. బహువిధతరు వులు గలవు. ఇందే వెదకవలయు. ఇందనేక రహస్యస్థలములు గలవు. నన్నుఁగూడి వెదకవలయును. శ్రీరామా! మీవంటి మహాత్ములు పర్వతములంబోలి చలింపకుందురు. అనుటయు నా రామమూర్తి సీత కనఁబడకపోవుట కాగ్రహము కలుగఁ దీవ్ర నారాచమును సంధించి తమ్మునితో నావనమంతటఁ దిరిగెను. అందొకచో రక్తసిక్తాంగుఁడై పర్వతశిఖరమువలె దేహ మొప్పఁ బడియున్న యొకపక్షివరుని జూచెను. సౌమిత్రీ! ఈతఁడే సీతనుభక్షించినాఁడు. నిస్సంశయము. ఈరక్కసుఁడు గ్రద్దవలె రూపమొప్పఁగా నిందున్నాఁడు. నాబంగరుబొమ్మను భక్షించి సుఖముగా నున్నాఁడు. ఈతీవ్రనారాచమున వీనిం

---

* ఇది యఱువదియేడవసర్గమునఁ గలదు.

ద్రుంచెదను అని వేగముగా నాతని కెదురుగాఁబోయెను. ఆ పక్షియు దుఃఖసాగరపతితుఁడగు రాముని గాంచి ఫేనరక్తములు గ్రక్కుచు దీనవాక్యముల నాయుష్మంతుఁడా! నీ వెవ్వతుకను మహారణ్యమున వెదకెదవో యాసీతను నాప్రాణముల నీరెండింటిని రావణుఁ డాసురుఁ డపహరించినాఁడు. శ్రీరామా! మీరిరువురు లేనితఱి వాఁడు జానకి నపహరించుకొనిపోవుచుండఁగాఁ గని యాసీత కభిముఖముగాఁ బోయి వానిని మార్కొని వానిరథమును బొడిచేసి వానిని భూమికి దిగునట్లు చేసితిని. నే ఖండించిన యావిల్లు రావణునిది. శకలమగు కవచము వానిదే. నాపక్షఘాతమున మ్రందిన వీఁడాతని సారథియే. నేనలసియుండఁగా వాఁడు ఖడ్గమున నన్నుఁ బడఁగొట్టి జానకిం గొనిపోయెను. వాఁడే నన్నుఁ జంపెను. నీవును జంపకుము.

శ్రీరాముఁ డాసీతావృత్తాంతమును వినఁగానే బాష్పధారలు స్రవింప మిక్కిలి దుఃఖించెను. అంత నాపక్షిరాజును గౌఁగిలించుకొని ధనస్సును బాఱవైచి దుఃఖభారమున మూర్ఛిల్లి నేలంబడి రోదనముచేసెను. సౌమిత్రియు విలపించెను. జటాయువు దురవస్థనుగాంచి రాముఁడు దుఃఖము ద్విగుణముకాఁగాఁ దమ్మునితో నాయనా! రాజ్యము పోయెను. వనవాసము గల్గెను. సీతయుఁ గానరాకపోయెను. ఈజటాయువు హతుఁడయ్యెను. ఈనాదౌర్భాగ్యము హవ్యవాహుని గూడ దహించునుకదా. ఈతాపము పోవ నేను సాగరమును బ్రవేశించిన నాదురదృష్టమున నాసముద్రము శుష్కించును గదా. ఇన్నిదుఃఖములు నన్నలముకొనఁగా నాకంటె దౌర్భాగ్యము గలవాఁ డెవఁడున్నాఁడు? నాపితృసఖుఁడగు నీపక్షి

రాజు ముదుసలితనమున హతుఁడై నేలంబడియున్నవాఁడు. అని పలికి తానును దమ్ముఁడును దండ్రియందుఁ జూపు స్నేహగౌరవములఁ గనఁబఱచుచు జటాయువు దేహమంతయుఁ దన కరతలమునఁ దడవెను. పక్షములు ఛేదింపఁబడి రక్తమునఁ దడిసిపడియున్న యాజటాయువును గౌఁగిలించుకొని శ్రీరాముఁడు నాకుఁ బ్రాణములతో సాటియగు సీత యెందున్నది? అని యడిగి దుఃఖవేగమున నేలపైఁబడియెను.

మహాశయులారా! ఇందుఁగల విశేషముల నరయుదము.

"పూర్వజోఽప్యుక్తమాత్రస్తు లక్ష్మణేన సుభాషితం,
సారగ్రాహీ మహాసారం ప్రతిజగ్రాహ రాఘవః. ౧౦
సన్నిగృహ్యా మహాబాహుః ప్రవృత్తం కోపమాత్మనః,
అవష్టభ్య ధనుశ్చిత్రం రామో లక్ష్మణమబ్రవీత్." ౧౧

అని మూలము. "బాలాదపి సుభాషిత" మ్మను మనుస్మృతి వాక్యమును బూర్వసర్గమున నుదాహరించితిని గదా. అదియే యిందును సమన్వయింపఁదగును. "పూర్వజోఽపి సారగ్రాహీ రామః లక్ష్మణేన మహాసారముక్తం సుభాషితం ప్రతిజగ్రాహ" అని యన్వయము. తాను జ్యేష్ఠుఁడైనను సారమును గ్రహించువాఁడు కానఁ దనతమ్ముఁడు తెల్పినదియు, మహాసారము గలదియు నగుసుభాషితమును గ్రహించెను. శ్రీరామావతారము మానవప్రవృత్తికి లక్ష్యము. కాన దానిని స్థిరపఱచుటకై తనకంటెఁ జిన్నవాఁడైనను నీతివాక్యము తెలిపినపుడు గ్రహింపఁదగునను భావమును స్థిరపఱచెను. తమ్ముని మాట నంగీకరించెను. న్యాయ్యము ముఖ్యముకాని వయస్సు

ముఖ్యము కాదనియే యిందలినీతి. అంతఁ దనకుఁ గలిగినక్రోధ మువసంహరించెను. ధనుస్సుదాల్చి తమ్మునిం బ్రశ్నించెను. "ప్రవృత్తం ఆత్మనః క్రోధమ్" తెచ్చిపెట్టుకొన్నక్రోధము నాపి అని యర్థము. అనఁగా లేనిక్రోధ మున్నట్లు నటించెనని భావము. సత్త్వరజస్తమోగుణములను వలయునపుడు భగ వంతుఁ డంగీకరించుననియు, "దైవీ హ్యేషా గుణమయీ మమ మాయా దురత్యయా" అన్నసూక్తి ననుసరించి ప్రకృతి పురి కొల్పఁగాఁ గార్యార్థ మవ్వానిని గొనినను వానికి లోఁబడఁ డనియు, మన కీభాగము తెలుపుచున్నది.

"త్రిభిర్గుణమయైర్భావైరేభిస్సర్వమిదం జగత్,
మోహితం నాభిజానాతి మామేభ్యః పరమవ్యయమ్."

౧౩-గీ. ౭-అ.

అన్న భగవద్వాక్యమునే యీరామాయణభాగము మనకుఁ దెలుపుచున్నది. శ్రీరామావతారమున నాచరణమున నునిచిన యర్థమునే శ్రీకృష్ణావతారమున వాగ్రూపమున వెల్లడించెనని మన మూహింపవలయును. కనుకనే రాముఁడు చేసినట్లు శ్రీ కృష్ణుఁడు చెప్పినట్లు చేయవలయునని పెద్దలు శాసించిరి.

"అనుష్ఠితం తు యద్దేవై ర్మునిభిర్యదనుష్ఠితం,
నానుష్ఠేయం మనుష్యైస్తదుక్తం కర్మ సమాచరేత్."

అనునదియే పెద్దలశాసనము. దానిం దెలిసి మనము వర్తిం చినఁగాని కృతకృత్యులము కాఁజాలమని యెఱుంగుటయే మంచిది.

"త్వద్విధా బుద్ధిసంపన్నా మహాత్మానో నరర్షభ. ౭
ఆపత్సు న ప్రకంపంతే వాయువేగైరివాచలాః."

అని మూలము. ఇది లక్ష్మణోక్తి. మహాత్ములెవరు? అను ప్రశ్న మున కిది సమాధానము. ఎవరాపత్తులయందు మార్పునొందరో వారు మహాత్ములు.

"రాగద్వేషవియుక్తైస్తు విషయానింద్రియైశ్చరన్,
ఆత్మవశ్యైర్విధేయాత్మా ప్రసాదమధిగచ్ఛతి." ౬౪-గీ. ౨-అ.

అను గీతావాక్యార్థమునకు మూల మిదియే కదా.

"విపది ధైర్యమథాభ్యుదయే క్షమా
సదసి వాక్పటుతా యుధి విక్రమః,
యశసి చాభిరుచిర్వ్యసనం శ్రుతౌ
ప్రకృతిసిద్ధమిదం హి మహాత్మనాం." ౬౩

అను భర్తృహరిసుభాషితమునకు శ్రీరామాయణమే మూలము కావచ్చును గదా.

"ఇత్యుక్త్వాభ్యపతద్గృధ్రం సంధాయ ధనుషి క్షురం,
క్రుద్ధో రామస్సముద్రాంతాం కంపయన్నివ మేదినీం. ౧౩
తం దీనం దీనయా వాచా సఫేనం రుధిరం వమన్,
అభ్యభాషత పక్షీ తు రామం దశరథాత్మజం. ౧౪
యామోషధిమివాయుష్మన్నన్వేషసి మహావనే,
సా దేవీ మమ చ ప్రాణా రావణేనోభయం హృతం. ౧౫
... ...
రక్షసా నిహతం పూర్వం న మాం హంతుం త్వమర్హసి. ౨౦
... ...
గృధ్రరాజం పరిష్వజ్య పరిత్యజ్య మహద్ధనుః,
నిపపాతావశో భూమౌ రురోద సహలక్ష్మణః." ౨౨

అని మూలము. జటాయువు పలుకు లివి. జటాయువును గాంచి

నంతనే సీతాభక్షకుఁడని చంపఁబూని యాతనికడకుఁ బరు గిడెను. ఆపక్షియు నాపత్సముద్రనిమగ్నచిత్తుఁడగు రామునిం గాంచి తాను మృతికి సమీపమం దున్నవాఁడు కావున ఫేనముతోడ రక్తమును గ్రక్కుచు నిట్లు పలికెను. అని ప్రాతీతి కార్థము. జటాయువు నీవఱకే రాముఁ డెఱుంగును. ఇపు డాతనిం జంపఁబోవుట భగవత్త్వమే యగునా యని ప్రశ్నింతు రేమో. అది భగవంతుని నైజము. ఏది? రక్షింపుమని వేఁడు వానిని రక్షించుట. "దైవం నిహత్యకురు పౌరుషమాత్మశక్త్యా" అను ప్రాచీనసూక్తిని బాలించుట కని తెలియవలయును. మాన వులప్రార్థన మక్కఱలేకయే భగవంతుఁడే కష్టములను వోలఁ గించుచుండినయెడల వారు నాస్తికులగుదురు. స్వభావవాదమే ప్రబలును. సత్కర్మానుష్ఠాన మడుగంటును. కనుక దీనుఁడై నీవే దిక్కని వేఁడినయెడల నట్టివానికుండిన పూర్వగర్వమును బాటింపక యతనికర్మమున కనురూపముగా ఫలములొసం గుట భగవంతునియాశయము. అయ్యదియే మానవుల యభి వృద్ధికి హేతువు. కనుకనే జటాయువు నెఱింగియు, నతనిచరమ దశను గాంచియు నతనికి శాశ్వతానందపద మొసంగుటకే చంపఁ బోయెను. ఆతఁడు రాముఁడని యెఱింగి మహాత్మా! సీతా వృత్తాంత మిది. నాగతి యిది యని తేటపఱచి రాక్షసుఁడే నన్ను వధించెను. నీవు నన్నిఁకఁ జంపఁదగదని తెలిపెను. ఆ మాట నోటినుండి వెడలఁగనే పక్షిరాజును గౌఁగిలించుకొని కోదండమును సజ్యమును బాఱవైచి నేలఁబడియెను. విల పించెను. ఏల? మానవప్రవృత్తి నభినయించుటకు మాత్రమే కాదు. అట్టి పరోపకారనిరతుఁ డీలాటికష్టముల పాలయ్యెనని తెలుపుటకే యని యెఱుంగవలయును. తనసంస్పర్శమున నా

పక్షివర్యుఁడు పవిత్రుఁడు కావలయుననియే శ్రీరామునా శయము.

"ఈదృశీయం మమాలక్ష్మీర్నిర్దహేదపి పావకం. ౨౪

... ...

అయం పితృవయస్యో మే గృధ్రరాజో జరాన్వితః,
శేతే వినిహతో భూమౌ మమ భాగ్యవిపర్యయాత్. ౨౬

ఇత్యేవముక్త్వా బహుశో రాఘవస్సహలక్ష్మణః,
జటాయుషం చ పస్పర్శ పితృస్నేహం విదర్శయన్. ౨౭

నికృత్తపక్షం రుధిరావసిక్తం
స గృధ్రరాజం పరిరభ్య రామః,
క్వ మైథిలీ ప్రాణసమా మమేతి
విముచ్య వాచం నిపపాత భూమౌ." ౨౮

అని మూలము. శ్రీరామునివాక్కు లివి. ఈనాదౌర్భాగ్య మగ్నినిగూడఁ గాల్చివేయును. అనఁగా దుష్కర్మములు దహింపనివస్తువే లేదనిభావము: అగ్ని దయార్ద్రవస్తువులను గాల్పఁజాలదు. ఇచ్చోఁగల తనిశ్లోకితాత్పర్యము తత్త్వసంబంధముగాదు. దుష్కర్మాగ్ని సముద్రములు తుద కగ్నినిగూడఁ గాల్చివేయును. అనఁగా దుష్కర్మములు తెలిసికొని తెలియకగాని చేసినను తత్ఫలము తప్పక భయంకరముగా ననుభవింపక తప్పించుకొనఁ దరముగాదనియే దీనిసారము. నాతండ్రికిఁ బరమమిత్రుఁడగు నీముదుసలిపక్షిరాజు నాదురదృష్టవశమున భూమిపై శయనించె నని పలికి శ్రీరాముఁడు తనహస్తమున నాతనిశరీరమును స్పృశించెను. జనకునియందుండు స్నేహము ను బ్రకటింపఁజేసెను. నాప్రాణసమానురాలగు సీత

యెందున్నదని యడుగుచుఁ గ్రిందఁబడియెను. సకలదుష్కర్మ నాశార్థమే కరమున నిమిరెను. ఈభౌతికశరీర మింక నీకు రాదని తేటపఱచె నని భావము. భూపతనాదు లన్నియు నట నమే యనుట స్పష్టము కదా. ఈశ్రీరామచర్యలనుబట్టి కరుణా పరతంత్రత తేటపడుచున్నది. దీనావనోద్ధరణము ప్రధాన కృత్యము భగవంతున కనుట స్పష్టమగుచున్నది. సద్వర్తనమే ప్రధానముకాని జాత్యాదులు కావని భగవంతుని తాత్పర్య మని సిద్ధాంతమగుచున్నది. పరోపకారార్థమై శరీరము నర్పిం చుటయే యుత్తమోత్తమ పవిత్రకార్యమనుట తెల్లమగు చున్నది. ఈభాగమునుండి మన మీవిషయములను గ్రహించి వాని నలవఱచుకొనవలయును.

" యాంతి న్యాయప్రవృత్తస్య తిర్యంచోఽపి సహాయతామ్."

అనుసూక్తిని మనము తలంచుచుండవలయును. నిర్జనారణ్యము నందుఁ గూడ న్యాయమార్గమునకుఁ దోడుపడువారు గలరని యీకథాసారమనుట ఫలితార్థము.

శ్రీరాముఁడు జటాయువు నుద్ధరించుట.

* శ్రీరాముఁ డాజటాయువును గాంచి ప్రియోసోద రునితో నిట్లు పలికెను. ఈపక్షివర్యుఁడు నాకార్యమునకుఁ దోడ్పడి రక్కసునిచే హతుఁడై ప్రాణములను వదలనున్నాఁడు. ఈశరీరమున నింకను బ్రాణములు నిలిచియున్నవి. కనుకఁ గంఠస్వరము సన్నము కాఁగా విహ్వాలించుచున్నాఁడు. ఓ జటాయూ! మాట్లాడ శక్తియున్న సీతావృత్తాంతముఁ జెప్పు

* ఇది యఱువదెనిమిదవసర్గమునఁ గలదు.

మా. శుభములు నీకుఁ గలుగుఁగాక. రావణుఁడు నిన్ను వధించినవార్తయుఁ దెలుపుము. ఎందులకు వాఁడు సీతనపహరించెను? అంతటి యపకారము నేనేమి చేసితిని? పక్షివర్యా! చంద్రానన యపు డెట్లుండినది? సీత యేమని చెప్పెను? తండ్రీ! ఆ రక్కసుని ప్రతాప మెట్టిది? వానిరూపక్రియ లెట్టివి? వాఁడుండుచో టెద్ది? నే నడుగుచున్నాను. చెప్పుమా. అను శ్రీరాముని ప్రశ్నముల నాలించి యాజటాయువు దీనచేతస్కుండై యారామునిదుఃఖము నెఱిఁగి యల్పకంఠస్వరముతో రావణుఁడు మాయచేఁ బెద్దగాలిని మేఘములను గల్పించి యంధకారము వ్యాపింపఁజేసి సీత నపహరించి కొనిపోయెను. తండ్రీ! నేను బడలికలఁగాంచునపుడు నాపక్షములను ఛేధించెను. ఆమెం దీసికొని దక్షిణపుదిక్కునకుం బోయెను. శ్రీరామా! నాప్రాణములు మరణవేదనచేఁ దల్లడించుచున్నవి. దృష్టి వేఱువిధముగా నున్నది. సువర్ణవృక్షములు నాకుం గనఁబడుచున్నవి. రావణుఁడు కొనిపోయినపదార్థ మాముహూర్తబలమున సొంతగానిం జేరును. దీనికి విందమని పేరు. ఇది యాతఁడెఱుంగఁడు. నీసీత నీకడం జేరును. వాఁడు గాలముమ్రింగిన చేపవలె నశించును. నీ వామెంగూర్చి వ్యథగలవాఁడవు కావలదు. అనిమొన వానింజంపి జానకినిం దేఁగలవు. అని తెలివితోఁ గూడియే పలికి మృతి చెంతకు రాఁగా నోటినుండి నంజుఁడు నెత్తురు వెలికి రాఁగా రావణుఁడు విశ్రవసునికుమారుఁడు, కుబేరసోదరుఁడు.అని మాత్రము పలికి మఱియుఁ బలుకఁజాలక రామునింగాంచుచు విగతజీవుఁ డయ్యెను. శ్రీరాముఁడు కృతాంజలియై చెప్పుమా చెప్పుమా యని యడుగుచుండఁగనే యాజటాయువు ప్రాణముల వదలెను. ఆపక్షి శరీర

మును నేలనుంచి కాళ్లుసాఁచి శరీరమును దన్నుకొనుచుఁ బ్రాణముల వదలి నేలంబడియుండెను. తలవాల్చి దొరలి దొరలి రక్తనయనుఁడై మృతినొందిపడియున్న పర్వతాకారుని జటాయువుం గాంచి శ్రీరామమూర్తి పరమదుఃఖితుఁడై సౌమిత్రితో నిట్లనియె.

వత్సా! రాక్షసనివాసమగు నీమహాటవియందు ననేక వత్సరములు సౌఖ్యమున నిర్భీతుఁడై యుండి యిందే మృతి నొందెను. ఇంతకాలము జీవించిన యీమహాపక్షి నేలంబడి యున్నవాఁడు కదా. కాల మెవ్వరికిని గడవ శక్యముకాదు సుమీ! నా కుపకారమగు సీతారక్షణమునందుఁ బ్రయత్నము చేసి దుష్టునిచే హతుఁ డయ్యెను. వంశపరంపరాప్రాప్తమగు గృధ్రరాజ్యమును వదలి నాకొఱకు నసువుల విడిచినాఁడు. ఎల్లయెడల మృగపక్షిజాతులయందును సాధువులు ధార్మికులు శూరులు శరణ్యులు నగపడుచున్నవారు. సీతాహరణ జటాయుమరణసంజాతదుఃఖములలో రెండవదియే యెక్కు వగా నాకుం దోఁచెడిని. దశరథమహారా జెట్టివాఁడో యీ పక్షినాథుఁడు కూడ నట్టివాఁడుగాఁ గనఁబడుచున్నాఁడు. సౌమిత్రీ! సమిధలను జేర్పుము. వాని మథించి యగ్నిని గల్పించి నాకొఱకు మృతినొందిన గృధ్రరాజునకు దహన సంస్కార మొనర్పఁదలంచెద. భయంకరరాక్షసహతుఁడైన యీజటాయువును జితిపైనుంచి దహనము చేయ నెంచు చున్నాఁడను. ఓగృధ్రరాజమా! యజ్ఞములు చేయువారలకు, పంచాగ్నిమధ్యమునఁ దపస్సుచేయు వానప్రస్థులకు నేపుణ్య లోకములు కలుగునో, సన్న్యాసుల కేలోకములు గమ్య ములో, నైహికభోగముల వదలిన నైష్ఠికు లేలోకమున కరు

గుదురో యట్టి పుణ్యలోకములు నాచే సంస్కరింపఁబడిన నీకుఁ గలుగును. నాయనుజ్ఞనొంది యత్యుత్తమలోకముల నొందుము. అని పలికెను.

ధర్మాత్ముఁడగు శ్రీరామచంద్రుఁ డిట్లు పలికి యాపక్షినాథుని దీపనార్హమగు చితిపై నెత్తిపెట్టి దుఃఖించుచు బంధువుంబోలె సమంత్రకముగా దహించెను. అంత సౌమిత్రింగూడి యడవికింబోయి కేసరిమృగములను జటాయువుకొఱకుగా వధించి పిండదానముకొఱకు దర్భలు పఱచెను. శ్రీరాముఁడా కేసరిమాంసమును ముద్దలుగాఁజేసి పచ్చికనేలపయిని జటాయువున కొసంగెను. మృతినొందినవానికి స్వర్గప్రదమని బ్రాహ్మణులు జపించు యామ్యసూక్తాదిమంత్రములను దదర్థమై శ్రీరాముఁడు జపించెను. ఆమంత్రములు పితృతృప్తికరములు. పిదప నాయన్నదమ్ములు గౌతమీనదికిం బోయి జటాయువునకు జలతర్పణము గావించిరి. వారానదీజలములందు విధివిహితముగా నాపక్షినాథుని గూర్చి స్నానముచేసి జలతర్పణముల విడిచిరి. సీతానిమిత్తమై యుద్ధముచేసి హతుఁడైన కారణమున నితరాసాధ్యకార్యము నొనరించి మహాశూరుఁడన్న కీర్తి నాజటాయువు సంపాదింపఁగల్గెను. మహాత్ముఁడగు రామునిచే సంస్కరింపఁబడిన కారణమున నప్పుడే పుణ్యలోకముల నొందెను. వార లతనికిఁ బిండోదకముల నొసంగి యాతని మాటను విశ్వసించి సీతాన్వేషణమున బుద్ధినిలిపి వనముల కరిగిరి.

మహాశయులారా! ఈభాగము చాల ముఖ్యము. శ్రీరామునికరుణాదికములు తేటపడును. అప్రతిహతమగు వాగ్దానము స్పష్టమగును. కాన నిందలివిశేషముల నెఱుకుదము.

"జటాయో యది శక్నోషి వాక్యం వ్యాహరితుం పునః,
సీతామాఖ్యాహి భద్రం తే వధమాఖ్యాహి చాత్మనః. ౪
కిం నిమిత్తోఽహరత్సీతాం రావణస్తస్య కిం మయా,
అపరాధం తు యం దృష్ట్వా రావణేన హృతా ప్రియా. ౫
కథం తచ్చంద్రసంకాశం ముఖమాసీన్మనోహరం,
సీతయా కాని చోక్తాని తస్మిన్ కాలే ద్విజోత్తమ." ౬

అని మూలము. చచ్చిపోవనున్న జటాయువునుగూర్చి యీ ప్రశ్నములను శ్రీరాముఁ డడుగుచున్నాఁడు. ఈప్రశ్నములం గాంచినంతనే కేవల స్వార్థపరుఁడని తోఁపకమానదు. నీవు చచ్చుచున్నను నాకార్యము చేసి మఱి చచ్చిపొమ్మనినట్లు కదా యిది యున్నది. అని యూహింతురేమో. అట్లు కాదు. ప్రాయికముగా మానవులకే మరణకాలమున నైహికవిషయములయందే యాసక్తి యుండును. పక్షులకు నట్టే యని యూహించుట పొరపాటుగాదు. తిర్యగ్జన్మము పాపమూలము కదా.

"పురుషోఽనృతవాదీ చ పిశునః పరుషస్తథా,
అనిబద్ధప్రలాపీ చ మృగపక్షిషు జాయతే." ౧౩౫

యాజ్ఞవల్క్యస్మృతి, ప్రాయశ్చిత్తకాండము.

అనుస్మృతి ననుసరించి పక్షిజన్మము పాపమూలకమే యని తేలెడిని. అట్టిపక్షికి మరణకాలమునందు భగవత్స్మృతి లభింపవలయును. దానిచేఁగాని యాజాతిపాపములు తొలఁగవు. వేఱుమార్గము కానరాదు.

"అంతకాలే చ మామేవ స్మరన్ ముక్త్వా కళేబరం,
యః ప్రయాతి స మద్భావం యాతి నాస్త్యత్ర సంశయః. ౫

యం యం వాపి స్మరన్ భావం త్యజత్యంతే కళేబరం.
తం తమేవైతి కౌంతేయ సదా తద్భావ భావితః." ౬

అన్న గీతావాక్యములు భగవదుక్తములే కదా. ప్రాణోత్క్రమణకాలమున సీతాసంస్మరణము కలుగఁజేయనెంచెను. కనుక శ్రీరాముఁడు జటాయూ! మాటలాడుటకు శక్తియుండినయెడల "సీతామాఖ్యాహి భద్రం తే" అనియెను. సీతను గుఱించి చెప్పుము. నీకు మేలు గలుగు ననియెను. నీమరణకారణమును జెప్పుమని పిదప నడిగెను. ఏల? పరమేశ్వరస్మరణమూలమున నుత్తమగతికిఁ బోవలసిన సత్కర్మము నాచరించినవాఁడని యెఱింగియే యిట్లు శ్రీరాముఁడు ప్రశ్నించెను.

"ప్రకృతిం పురుషం చైవ విద్ధ్యనాదీ ఉభావపి."

యను గీతావాక్యము ననుసరించి వారిరువుర కభేదమే యనియు, నెవరిని స్మరించిన నుత్తమగతి లభించుననియు మన మెఱుంగవలయును. జటాయువునకు బుద్ధిదార్ఢ్యము కలదో లేదో పరీక్షింతమని యిట్లు శ్రీరాముఁడు ప్రశ్నించెను. నా భార్య నపహరించుకొనిపోవునంతటి యపకార మతనికి నేనేమి చేసితిని? అని. పైని వ్రాసిన యాశయము సరిపడదనువారికీప్రశ్నమే యసంగతముగాఁ దోఁపకమానదు. నే నే మపకారము చేసితినని యాతని నడుగుటచేఁ గలుగులాభము లేవి? అనఁగా రావణునితో సంభాషించితివేని యాతఁ డేమైనఁ దెలిపినచో వానిం జెప్పుమా యనియే కదా ప్రశ్నతాత్పర్యము. ఆప్రశ్న మేల? అన నతనికి స్మృతిగలదో లేదో కనుఁగొనుటకు. ఉత్క్రమణకాలమునం దాతనికి భగవద్విషయక

స్మృతి కలిగింతమనియు నాశ్రీరామునియాశయము. చంద్ర బింబమువంటి యాసీతమొగ మప్పు డెట్లుండినది? ఏమని యా సీత చెప్పినది? అను నీప్రశ్నము రాముఁడు చేయుట పరిహాస పాత్రమనక తప్పదు. జటాయువు మృతినొంద నున్నాఁడు. మాటలాడుశక్తి లేదు. దురవస్థలపా లగుచున్నాఁడు. అట్టి తరుణమునఁ జంద్రునివంటి సీతమొగ మెట్లున్నదని యేల ప్రశింపవలయును? కొందఱు సీత సంతోషముగానున్న నామె కోరియే వానివెంటఁబోయిన ట్లూహింతమనియు, దుఃఖముతో నున్న బలవంతముగా వాఁ డెత్తుకొనిపోయినట్లు తెలిసికొన వచ్చు ననియు రాముఁ డడిగెనందురు. సీ! సీ! ఇదేటి భావము? అట్టి దుర్భావము సీతయందు శ్రీరామునకుఁ గలుగ నవకాశ మపుడున్నదియా? అట్లనరాదు. మఱేమనఁగా

"క్వచిత్కాంచీదామా కరికలభకుంభ స్తననతా,
పరిక్షీణా మధ్యే పరిణతశరచ్చంద్రవదనా."

అను మహాప్రకృతిధ్యేయరూపమును జటాయువునకు స్మృతి గోచరమగునట్లు చేయుటకు. ఆమె యేమిపలికినది? అనుట నీకే మైనా హితము దెలిపినదా. లేక నాతో నేమైనఁ జెప్పుమని నదా. అనఁగా నామూలమున నీకు మేలుగలిగింపఁ బూనినదా యని ప్రశ్నించెనని మన మూహింపందగును. ఈయాశయ మును "సీతామాఖ్యాహి భద్రం తే" యన్నవాక్యము తెలు పును.

"హృతా సా రాక్షసేంద్రేణ రావణేన విహాయసా,
మాయామాస్థాయ విపులాం వాతదుర్దినసంకులాం.

... ...

యేన యాతో ముహూర్తేన సీతామాదాయ రావణః,
విప్రణష్టం ధనం క్షిప్రం తత్స్వామీ ప్రతిపద్యతే. ౧౨
విందో నామ ముహూర్తోఽయం స చ కాకుత్స్థ నాబుధత్,
త్వత్ప్రియాం జానకీం హృత్వా రావణో రాక్షసేశ్వరః. ౧౩
ఝషవద్బడిశం గృహ్య క్షిప్రమేవ వినశ్యతి,
న చ త్వయా వ్యథా కార్యా జనకస్య సుతాం ప్రతి. ౧౪
వైదేహ్యా రంస్యసే క్షిప్రం హత్వా తం రాక్షసం రణే.''

అని మూలము. రావణుఁడు మాయాబలమున మహావాయువును మేఘమును గల్పించి సీత నపహరించినట్లు పూర్వసర్గములయందుఁ గానరాదు. ఇపు డిట్లు జటాయువు చెప్పుటకుఁ గారణమేమని యడుగుదురేమో.

''హ్రియమాణాం తు వైదేహీం దృష్ట్వా దీనో దివాకరః,
ప్రతిధ్వస్తప్రభశ్శ్రీమానాసీత్పాండరమండలః,
జగత్సర్వమమర్యాదం తమసాంధేన సంవృతమ్.''

అని చెప్పఁబడినది. సూర్యచంద్రాదులు వాయువు లోనగువారు సీతాదుఃఖమును జూడఁజాలక దీనులైరి. అని యున్నందున నాయుత్పాతములను రావణకల్పితములుగా జటాయువు భావించెనని మన మూహింపవలయును. శ్రీరామా! యే ముహూర్తమునందు రావణుఁడు సీత నపహరించెనో యది పోయినసొమ్ము మరల స్వస్థానమును జేర్చునట్టి ముహూర్తము. దానిఫల మారావణుఁ డెఱుంగఁడు. ఇది విందనామక ముహూర్తము. కావున నీభార్య నిన్నుఁ జేరును. వాఁడు గాలమును మ్రింగినచేపవలె నశించునని జటాయువు పలికెను. పగటిముహూర్తములు పదునైదు. రాత్రిముహూర్తములు

పదునైదు గలవని వానిపేరు లివియని జ్యోతిశ్శాస్త్రము తెల్పుచున్నది. రామాయణములోని విందమనుపే రందుఁ గానరాదు. మహేశ్వరతీర్థులు

"విందతే అనేన నష్టం ధనమితి విందః విద్ ల్ లాభ ఇతి ధాతుః స చ ఏకాదశో ముహూర్తః. ముహూర్తలక్షణం తూక్తం పురాణే.—'రౌద్ర శ్శ్వేతశ్చ మైత్రశ్చ తథా సారభటస్స్మృతః, సావిత్రో వైశ్వదేవశ్చ గాంధర్వః కుతపస్తథా. రౌహిణస్తిలకశ్చైవ విజయో నైరృతస్తథా, శంబరో వారుణశ్చైవ భగః పంచదశస్మృతః.' ఇత్యేతే అహ్నో ముహూర్తాః. అత్ర విజయస్యైవ నామాంతరం వింద ఇతి జ్ఞేయం. యద్వా విందః ఘటికా,"

అని వ్రాసిరి. విజయముహూర్తమున సీత నపహరించినందున ముహూర్తబలము ననుసరించి యావస్తు వెవరిదో వారికి విజయముకల్గు ననుఫలశాస్త్రము ననుసరించి సీత నీకే చేరునని జటాయువు జ్యోతిశ్శాస్త్రఫలమును దెల్పెను. పక్షులకు భావి ఫలములు తెలియుననుట సర్వజనవిదితము కదా.

"అనేకవార్షికో యస్తు చిరకాలసముత్థితః. ౨౧
సోఽయమద్య హతశ్శేతే కాలోహి దురతిక్రమః,
పశ్య లక్ష్మణ గృధ్రోఽయముపకారీ హతశ్చ మే. ౨౨
సీతామభ్యవపన్నో వై రావణేన బలీయసా,

... ...

సర్వత్ర ఖలు దృశ్యంతే సాధవో ధర్మచారిణః. ౨౪
శూరాశ్శరణ్యా సౌమిత్రే తిర్యగ్యోనిగతేష్వపి,
సీతాహరణజం దుఃఖం న మే సౌమ్య తథాగతం. ౨౫
యథావినాశే గృధ్రస్య మత్కృతే చ పరంతప,
రాజా దశరథశ్శ్రీమాన్ యథా మమ మహాయశాః. ౨౬
పూజనీయశ్చ మాన్యశ్చ తథాయం పతగేశ్వరః."

అని మూలము. శ్రీరాముఁ డిందుఁ గాలమహత్త్వమును దెల్పుచున్నాఁడు. అనేకసంవత్సరములు బ్రదికి యిందే వసించిన యీపక్షి మృతినొంది పడియున్నాఁడు. చూడుము లక్ష్మణా! కాలమెవ్వారికి మీఱరానిది అని. ఇందలిసారమేమి? కాలము భగవత్స్వరూపము. "కాలస్సృజతి భూతాని కాలస్సంహరతి ప్రజాః" అనుప్రమాణము ననుసరించి కాలమే సర్వకార్యముల కాధారము. కాలమువలె భగవంతుఁ డాద్యంతములు లేనివాఁడు. కాలమును లోకవ్యవహారార్థము సంవత్సరాది విభాగములుగ నొనరించినట్లే యుపాసకులు భగవంతుని నామరూపవిశిష్టునిగాఁ జేయుదురు. సర్వకార్యముల నొనరించువాఁ డొక్కఁడైన నన్నిరూపములుగాఁ దోఁచుటంబట్టి బహురూపనామములు గలవాఁడుగాఁ దోఁచును. కాలము నుపాసించువా రనఁగా భగవంతు నారాధించువారే. కాలోపాసనమనఁగా నేకాలమున కేకార్యము చేయఁదగునని నిశ్చయించుకొందుమో యాకాలమున కాకార్యములు చేయుట యని యర్థము. భగవంతు నేరూపనామముల నిష్టముగలిగి యారాధింతుమో ఆరూపమే సర్వవ్యాపకమని భావించుట. కాలోపాసకులే భగవదుపాసకులు. భగవత్సేవకు భక్తి యెట్లు ముఖ్యమో కాలోపాసనమునకు నియమము ముఖ్యము. అది తప్పక యాచరించువాని కాకాలమే శుభమునిచ్చును. పాశ్చాత్యు లికాలమునఁ జూడఁగాఁ గాలోపాసకులు. కాలమునకుఁ దలంచుకొన్న పనుల నిర్వహించువారు.

"ఆదానస్య ప్రదానస్య కర్తవ్యస్య చ కర్మణః,
క్షిప్రమక్రియమాణస్య కాలః పిబతి సంపదః."

అనుసూక్తి ననుసరించి కాలమునకుఁ జేయుదుమన్న పనులను జేయనివారలసంపదలు క్షీణించును. ఎవ్వరు కాలము తప్పక నియతకార్యముల నాచరింతురో వారలకు సంపదలు స్థిరములుగ నుండును. కనుకనే పాశ్చాత్త్యులభాగ్యము శాశ్వతముగా నెలకొనియున్నది. ఇందు శ్రీరాముఁడు కాలము భగవత్స్వరూపమనియే బోధించెను. దాని మీఱరాదనఁగా నర్థమేమి? భగవచ్ఛక్తి నతిక్రమింపఁ జాలుశక్తి యొక్కటియు లేదని తాత్పర్యము.

ఓలక్ష్మణా! పరోపకారకరణతత్పరుఁడగు నీగ్రద్ధ నా కుపకారముచేయఁబూని సీతానిమిత్తము రావణునిచే హతుఁడయ్యెను. అనఁగా నాకొఱకుగాఁ దనప్రాణముల నర్పించెను. ఇదియొక యారాధనవిశేష మనవలయును. సాధువులు ధార్మికులు శూరులు పరరక్షకులు నగువారు పశుపక్ష్యాదులయందు నెల్లయెడలఁ గనఁబడుచున్నారు. అనఁగా మానవులయందే యిట్టివారున్న వా రన్నది దుర్భావము. ఎల్లప్రాణులయందును గలరని భావము. కర్మవిశేషము ననుసరించి సకలజీవరాసుల యందు నున్నవారని శ్రీరాముఁ డనియెను. తాను నడచునది న్యాయమార్గమేయైన నెల్లయెడలఁ దోడ్పడువా రుందురనియే దీనిసారము. జాత్యుత్కర్షత ప్రధానము కాదనియు, సత్కర్మానుష్ఠానతత్పరత్వమే ముఖ్యమనియు దీనినుండి మనము గ్రహింపవలయును. గృధ్రరాజమృతివలని దుఃఖమే సీతాపహారణదుఃఖమునకంటె నధికమని రామమూర్తి పలికెఁగదా. దానిభావమేమి? సీత యపహృతయైనఁగదా యాదుఃఖము గలుగుట. అది కల్పితము. దానిమూలమున నిది కలిగినది. కాన నిదియే యధికమని భావము. దశరథునివలె నీతఁడు

నాకుఁ బూజ్యుఁడని రాముఁ డనుటకు హేతువేమి? సమాన ప్రీతిగలవారందఱు సమానగౌరవమున కర్హులని. అందుత్తమ మధ్యమాధమభేదకల్పనము మాత్ర మయుక్తమనియే కాక మఱేమి? శ్రీరామాగమనపర్యంత మాపక్షి ప్రాణములతో నుండుట యెట్లని ప్రశ్నించుకొని మహేశ్వరతీర్థులు. "తస్యాః సీతాయా అనుగ్రహవశాదిత్యనుసంధేయం. ఉక్తంచ స్కాందే.— 'దేవీ మాం ప్రాహ రాజేంద్ర యావత్స్వంభాషణం మమ, భవతస్తావదాసన్నే ప్రాణా ఇత్యాహ జానకీతి" అని వ్రాసిరి. అదియు సమాధానమే. ఈరామాయణమునందే సీత జటాయువును గనినంతనే

"జటాయో పశ్య మామార్య హ్రియమాణామనాథవత్. ౩౦
అనేన రాక్షసేంద్రేణ కరుణం పాపకర్మణా,
నైవ వారయితుం శక్యస్తవ క్రూరో నిశాచరః. ౪౯
సత్త్వవాన్ జితకాశీ చ సాయుధశ్చైవ దుర్మతిః,
రామాయ తు యథాతత్త్వం జటాయో హరణం మమ. ౪౧
లక్ష్మణాయ చ తత్సర్వమాఖ్యాతవ్యమశేషతః."

సర్గము-౪౯.

అని సీతాదేవి యాజ్ఞాపించెను. రావణుఁడు నన్నపహరించిన వార్త రామునకు జరగినది జరగినట్లుగాఁ జెప్పుము. నీవీతని నివారింపఁజాలవు అని. కనుక నీయానతి ననుసరించియే రావణాపహరణవార్తను దెలిపెను. ఆతని బలపౌరుషములను దెల్పఁజాలక మృతినొందెను. ఏల? సీతాదేవి యానతి యెంతయో అంతదనుక నాతనిశరీరమునఁ బ్రాణము లుండెను. సృష్టిస్థితిలయములు ప్రకృత్యధీనములు. కాన నది యట్లే జరగెను. మఱొక్కటి.ఎంతదనుక నాయుశ్శేషము కర్మానుసారము

కలదో యంతదనుక మాటలాడఁ గల్గెను. అది ముగియఁగనే మృతినొందెను. ఎవనిచే సంస్కారము కావలసియున్నదో యది సాగక మానునెట్లు? ఆకర్మమంతయు నట్లే జరగెను. కనుకఁ గర్మసిద్ధాంతతత్త్వము నెఱింగినవారు తరువాత నేల మాటలాడఁ జాలకపోయె ననుకొనరు.

"సౌమిత్రే హర కాష్ఠాని నిర్మథిష్యామి పావకం. ౩౭
గృధ్రరాజం దిధక్ష్యామి మత్కృతే నిధనం గతం."

అని మూలము. ఉత్తమకర్మములకు లౌకికాగ్ని పనికిరాదని భావము. దారువుల మథించి యగ్నిని సంపాదించి దానిచే నీతనికి సంస్కారముచేయుదును. ఈతఁడు నాకొఱకు మృతి నొందెను గదా. పశుపక్ష్యాదులకుఁ గర్మాధికారము లేదని స్మృతులు ఘోషించుచున్నను భగవదాజ్ఞ యన్నింటికంటె నుత్తమము కాన శ్రీరాముఁ డాపక్షిని దహించుచు నిట్లు పలికెను.

"యా గతిర్యజ్ఞశీలానామాహితాగ్నేశ్చ యా గతిః. ౩౮
అపరావర్తినాం యాచ యాచ భూమిప్రదాయినాం,
మయా త్వం సమనుజ్ఞాతో గచ్ఛ లోకాననుత్తమాన్. ౩౯
గృధ్రరాజ మహాసత్త్వ సంస్కృతశ్చ మయా వ్రజ,
ఏవ ముక్త్వా చితాం దీప్తామారోప్య పతగేశ్వరం. ౪౦
దదాహ రామో ధర్మాత్మా స్వబంధుమివ దుఃఖితః."

అని మూలము. యజ్ఞములు చేయుస్వభావముగలవారలకుఁ గలుగు గతులు నీకుఁ గలుగుఁగాక. అని శ్రీరాముని యాశీర్వాదము. "యజ్ఞాశ్శీలం యేషాం తేషాం" అని సమాసము. నిరంతరయజ్ఞకరణ మిందర్థము. ఇందు యజ్ఞములనఁగాఁ బంచ

మహాయజ్ఞములా? లేక సోమాదులా? యని విమర్శింపవల యును.

“ఋషియజ్ఞం దేవయజ్ఞం భూతయజ్ఞం చ సర్వదా,
నృయజ్ఞం పితృయజ్ఞం చ యథాశక్తి న హాపయేత్. ౨౧
ఏతానేకే మహాయజ్ఞాన్ యజ్ఞశాస్త్రవిదో విదుః,
అనీహమానాస్సతతమింద్రియేష్వేవ జుహ్వతి. ౨౨
వాచ్యేకే జుహ్వతి ప్రాణం ప్రాణే వాచం చ సర్వదా,
వాచి ప్రాణే చ పశ్యంతో యజ్ఞనిర్వృత్తిమక్షయాం. ౨౩
జ్ఞానేనైవాపరే విప్రా యజంత్యేతైర్మఖైస్సదా,
జ్ఞానమూలాం క్రియామేషాం పశ్యంతో జ్ఞానచక్షుషా.” ౨౪

మను. ౪-అధ్యాయము.

“సస్యాంతే నవసస్యేష్ట్యా తథర్త్వంతే ద్విజోఽధ్వరైః,
పశునా త్వయనస్యాదౌ సమాంతే సౌమికైర్మఖైః. ౨౬
నానిష్ట్వా నవసస్యేష్ట్యా పశునా చాగ్నిమాన్ ద్విజః,
నవాన్నమద్యాన్మాంసం వా దీర్ఘమాయుర్జిజీవిషుః.” ౨౭

మను. ౪-అధ్యాయము.

“స్వాధ్యాయేన వ్రతైర్హోమైస్త్రైవిద్యేనేజ్యయా సుతైః,
మహాయజ్ఞైశ్చ యజ్ఞైశ్చ బ్రాహ్మీయం క్రియతే తనుః.” ౨౮

మను. ౨-అధ్యాయము.

“మహాయజ్ఞైః పంచభిర్బ్రహ్మయజ్ఞాదిభిః, యజ్ఞైః జ్యోతిష్టోమాదిభిః.”

అని కుల్లూకభట్టు.

“బలికర్మస్వధాహోమస్వాధ్యాయాతిథిసత్క్రియాః,
భూతపిత్రమరబ్రహ్మమనుష్యాణాం మహామఖాః.” ౧౦౨

యాజ్ఞ. ఆచారకాండము.

"ఏతే పంచమహాయజ్ఞాః అహరహః కర్తవ్యాః,నిత్యత్వాత్. యత్తునరేషాం ఫలశ్రవణం తదేషాం పావనత్వఖ్యాపనార్థేన కామ్యత్వప్రతిపాదనాయ."

విజ్ఞానేశ్వరులు.

"యే పఠంతి ద్విజా వేదం పంచయజ్ఞరతాశ్చ యే,
త్రైలోక్యం తారయంత్యేతే పంచేంద్రియరతా అపి." ౨౧

పరాశరస్మృతి. ౧-అధ్యాయము.

బ్రహ్మయజ్ఞాదులు మహాయజ్ఞము లనఁబడును. ఆయైదును హింసాపూర్వకములు కావు. తక్కినయజ్ఞములు కామ్యములు. హింసా ప్రవృత్తి యందుఁ బ్రధానము. పంచమహాయజ్ఞము లనఁబడు బ్రహ్మదేవర్షి పితృభూతయజ్ఞములు చేయకున్న మహాదోషము. చేసినయెడలఁ గామ్యఫలములు సిద్ధింపవు. పాపనివృత్తిమాత్ర ఫలము గలదు. కావున నీరామాయణమున శ్రీరాముఁడు పేర్కొన్న "యజ్ఞశీలానామ్" అనుచోటఁ గల యజ్ఞశబ్దము పంచమహాయజ్ఞపరమని యెఱుంగవలయు. ఆహితాగ్ను లనఁగా నిట వానప్రస్థులని యర్థము. "అపరావర్తినాం యాచ గతిః" అనఁగా యుద్ధమునుండి పలాయనపరాయణులు కానివారు లోనగువారల కేగతులో యాపుణ్యలోకములు నీకుఁ గలుగుఁగాక. అని యాశీర్వదించెను. పాపానుభవార్థము తిర్యగ్జన్మము కలుగును. కాన నాజన్మముగలవానికి ముక్తిలేదను సామాన్యశాస్త్రము ప్రవర్తింపరాదని శ్రీరాముఁడు వ్యాఖ్యానము చేయుచున్నాఁడు. ఎన్నిశాస్త్రము లుండినను నామాట ననుసరించి యపునరావృత్తికమగు పదమునకుఁ బొమ్మని యాజ్ఞాపించుచున్నాఁడు. దానములలో భూదానము త్తమమని స్మృతులు ఘోషించెడిని.

"దానమితి సర్వాణి భూతాని ప్రశగ్ంసంతి దానాన్నాతి దుష్కరం తస్మాద్దానే రమంతే"
అని శ్రుతి.

"దానం యజ్ఞానాం వరూథం దక్షిణా లోకే దాతారగ్ం సర్వ భూతాన్యుపజీవంతి దానేనారాతీరపానుదంత దానేన ద్విషంతో మిత్రా భవంతి దానే సర్వం ప్రతిష్ఠితం తస్మాద్దానం పరమం వదంతి."
అనియు శ్రుతి. దానములందు బహువిధఫలభేదము లున్నను భూదానము దాతృప్రతిగ్రహీతలకు నుత్తమఫలమని మహాభారతము తెల్పుచున్నది. కావున రామమూర్తి భూప్రదాతులకుఁ గల్గు నుత్తమలోకములు నీకుం గల్గుఁగాక యని యాశీర్వదించెను. పతీనగు నాకు నుత్తమలోకములు కలుగునా? యని సంశయింపకుము. నేను సంస్కరించితిని. నాయాజ్ఞ మరల్పఁబడదు. కాన నుత్తమోత్తమలోకముల కరుగుమని భావము. ఫలానుభవ మొక్కచోట నగును గాన నుత్తమలోకమనక యుత్తమలోకము లనుటేల యని ప్రశ్నింపరాదు. ఏయే ఫలముల ననుభవింప నిష్టపడుదువో యవ్వాని కేయేపుణ్యలోకములు కల్పింపఁబడియున్నవో యందెల్ల నీయిచ్ఛానుసారముగ ననుభవించుచు మరలఁ బుట్టువును గాంచకయుండుమా యని శ్రీరాముఁడు వర మొసంగెనని మన మీభాగమునుండి గ్రహింపవలయును. ఇందు "లోకాననుత్తమాన్" అనుచో విష్ణులోకములనని యర్థము వ్రాయఁబడినది. అది యంత సరసమని తోఁపదు. ఉత్తమోత్తమలోకములు కొన్ని విష్ణుమూర్తికి నుండినయెడల నతఁడు భగవంతుఁడు కానేరఁడు. పునరావృత్తిరహితము లగులోకము లనేకము లుండవు. ముక్తియనున దొక్కటిగాక యనేకము లుండినయెడల నవి

యెల్లరకు లభించునవిగనే యుండును. విష్ణులోకములనుట యట నంతగా బాగుండదు. ఇప్పుడు శ్రీరాముఁడు తనకొఱకుఁ దనువునువదలిన జటాయువునకు వరము లిచ్చుచున్నాఁడు. కావున నో యుత్తమకార్యదక్షా! ఓ పక్షివర్యా! నీయిచ్చాను సారము ఫలముల ననుభవించుచు నుత్తమతమలోకముల నుండుమూ యనియే వర మొసంగెను. పూజ్యార్థమున బహు వచనమని గ్రహింతుమందురేని యప్పుడు ముక్తియని యర్థము చెప్పవలెను. అది యొకలోకము గాదు. అందు గృహాదు లుండవు. ముక్తినొందుటకు లోకము నొకదానిని గల్పించుట కంటె నధమకార్యము వేఱొకటి గానరాదు. దాన నేమిబాధ యందురేమో. ఫలానుభవమునకు నుపయోగించుశరీరమును గల్పింపవలయును. అపుడు ముక్తియనుమాటకుం గలయర్థము వ్యర్థమే యగును. కాన దేవతాభిమానమున విపరీతార్థ ములఁ గల్పింపకయుండుట మంచిది. విష్ణుశబ్దము భగవద్వాచ కమే యన్నచో నట్టిభగవంతున కొకలోకము కలదని కల్పింప రాదు.

"ఉపాసకానాం కార్యార్థం బ్రహ్మణో రూపకల్పనా."

అన్న ట్లిదియు నందురేని "తథాస్తు" అనవలసినదే. ఉశక్కి సంతర్పణమునకు మంచి యరఁటియాకు లన్నట్లే యగును. కావునఁ బైనవ్రాసినదే సరసము.

"స్థూలాన్ హత్వా మహారోహీనను తస్తార తం ద్విజం.
రోహిమాంసాని చోత్కృత్య పేశీకృత్య మహాయశాః. 33
శకునాయ దదౌ రామో రమ్యే హరితశాద్వలే,
యత్తత్ప్రేతస్య మర్త్యస్య కథయంతి ద్విజాతయః. 34

తత్స్వర్గగమనం తస్య పిత్ర్యం రామో జజాప హ,
తతో గోదావరీం గత్వా నదీం నరవరాత్మజౌ. 35

ఉదకం చక్రతుస్తస్మై గృధ్రరాజాయ తావుభౌ,
శాస్త్రదృష్టేన విధినా జలే గృధ్రాయ రాఘవౌ. 36
స్నాత్వా తౌ గృధ్రరాజాయ ఉదకం చక్రతుస్తదా.
స గృధ్రరాజః కృతవాన్ యశస్కరం
సుదుష్కరం కర్మ రణే నిపాతితః,
మహర్షికల్పేన చ సంస్కృతస్తదా
జగామ పుణ్యాం గతిమాత్మనశ్శుభాం.'' 37

అని మూలము. జటాయువునకు నౌర్ధ్వదైహికక్రియల నిర్వర్తింపఁ బూని యడవికిఁ బోయి రోహిమృగములను జంపి (ఒక్కవిధములగు హరిణజాతిలోఁ జేరినవి) వానిమాంసమును ముద్దలుచేసి పచ్చికనేలపై దర్భలు పఱచి విధివిహితముగాఁ బిండదానము చేసెను. ప్రేతత్వనివృత్తికొఱకుఁ బితృదేవతాప్రీతికరములగు యామ్యసూక్తనారాయణసూక్తములఁ బఠించెను. అనికదా యర్థము. ఈకర్మ మేల? అనునదియే యిటుఁ బ్రశ్నము. భగవంతుఁ డాశీర్వదించి యుత్తమలోకములను జటాయువునకుఁ బ్రసాదించెను. దాన నతనికి నుత్తమలోకములు గలుగుననుట సిద్ధాంతమే కదా. ఈపిండప్రదానజలతర్పణము లేల? యనఁగా

''యద్యదాచరతి శ్రేష్ఠస్తత్తదేవేతరో జనః,
స యత్ప్రమాణం కురుతే లోకస్తదనువర్తతే.''

అనుప్రమాణము ననుసరించి యితరులకు సదాచారము నుపదేశింపఁ బూనినయవతారము గాన శ్రీరాముఁడు లౌకికము

నెల్ల జరపెననియుఁ, బక్షుల కీకర్మవిధానము శాస్త్రసిద్ధము కాకున్నను దండ్రివలె నీపక్షిమాన్యుఁడు నాకగునని రాముఁడే తెల్పినందునఁ దత్తుల్యముగా నాతనికిఁ గర్మ మొనరించెననియు మన మెఱుంగవలయును. శ్రీరామునియాచారమే శాస్త్రము గాన దానిని లోకు లనుసరింపవలయునని తలంచి యట్లు లొనరించెననియే యిటఁ గలసారము. ఈయర్థమున కాధారము గలదా యని యడుగుదురేమో. "మహర్షికల్పేన చ సంస్కృత స్తదా" అనునదియే యిందులకుఁ బ్రమాణము. మహర్షిసమానుఁ డైనరాముఁ డనఁగా భావమేమి? ఋషు లెట్లు శాస్త్రము నతిక్రమింపక కర్మముల నాచరింతురో యట్టు లనిగ్రహింపవలయును. ఆకర్మములమూలమున నాపక్షి యుత్తమగతులకుఁ బోయెనని కథాసారము. ఇఁక నీభాగమున నధ్యాత్మరామాయణమునఁ గలవిశేషములఁ బరికింతము.

"దిష్ట్యా దృష్టోఽసి రామ త్వం మ్రియమాణేన మేఽనఘ,
పరమాత్మాసి విష్ణుస్త్వం మాయామనుజరూపధృక్.
అంతకాలేఽపి దృష్ట్వా త్వాం ముక్తోఽహం రఘుసత్తమ,
హస్తాభ్యాం స్పృశ మాం రామ పునర్యాస్యామి తే పదం. 32
తథేతి రామః పస్పర్శ తదంగం పాణినా స్మయన్,
... ...
హత్వా వనే మృగం తత్ర మాంసఖండాన్ సమంతతః,
భక్షంతు పక్షిణస్సర్వే తృప్తో భవతు పక్షిరాట్. 38
ఇత్యుక్త్వా రాఘవః ప్రాహ జటాయో గచ్ఛ మత్పదం,
మత్సారూప్యం భజస్వాద్య సర్వలోకస్య పశ్యతః. 40
తతోఽనంతరమేవాసౌ దివ్యరూపధరశ్శుభః,
విమానవరమారుహ్య భాస్వరం భానుసన్నిభం. 41

... ...

కృతాంజలి పుటో భూత్వా తుష్టావ రఘునందనం.

అగణితగుణమప్రమేయమాద్యం సకలజగత్స్థితిసంయమాదిహేతుం,
ఉపరమపరమం పరాత్మభూతంసతతమహం ప్రణతోఽస్మి రామచంద్రం.

నిరవధిసుఖమిందిరాకటాక్షం క్షపితసురేంద్రచతుర్ముఖాదిదుఃఖం,
నరవరమనిశం నతోఽస్మి రామం వరదమహం వరచాపబాణహస్తం. ౪౫

త్రిభువనకమనీయరూపమీడ్యం రవిశతభాసురమీహితప్రదానం,
శరణదమనిశం సురాగమూలే కృతనిలయం రఘునందనం ప్రపద్యే. ౪౬

భవవిపినదవాగ్నినామధేయం భవముఖదైవతదైవతం దయాళుం,
దనుజపతిసహస్రకోటినాశం రవితనయాసదృశం హరిం ప్రపద్యే. ౪౭

అవిరతభవభావనాతిదూరం భవవిముఖైర్మునిభిస్సదైవ దృశ్యం,
భవజలధిసుతారణాంఘ్రిపోతం శరణమహం రఘునందనం ప్రపద్యే. ౪౮

గిరిశగిరిసుతామనోనివాసం గిరివరధారిణమీహితాభిరామం,
సురవరదనుజేంద్రసేవితాంఘ్రిం సురవరదం రఘునాయకం ప్రపద్యే. ౪౯

పరధనపరదారవర్జితానాం పరగుణభూతిషు తుష్టమానసానాం,
పరహితనిరతాత్మనాం సుసేవ్యం రఘువరమంబుజలోచనం ప్రపద్యే. ౫౦

స్మితరుచిరవికాసితాననాబ్జం మతిసులభం సురరాజనీలనీలం,
సితజలరుహచారునేత్రశోభం రఘుపతిమీశగురోర్గురుం ప్రపద్యే. ౫౧

హరికమలజశంభురూపభేదా త్త్వమిహ విభాసి గుణత్రయానువృత్తః,
రవిరివ జలపూరితోదపాత్రే ష్వమరపతిస్తుతిపాత్రమీశమీడే. ౫౨

రతిపతి శశికోటి సుందరాంగం
శతపథగోచర భావనావిదూరం,
యతిపతిహృదయే సదా విభాంతం
రఘుపతిమార్తిహరం ప్రభుం ప్రపద్యే.'' ౬౨

అని కలదు. రామాయణార్థమునకు దీనికి నించుకభేదము కలదు. కథాభాగమున కది విరుద్ధము కాదు. కాని తత్త్వ మిందు విస్తరించి చెప్పఁబడినది. తత్త్వము తెలుపుటయే కదా యధ్యాత్మరామాయణహృదయము. త్రిమూర్తులుగా వెలయు వాఁడవని తెలుపుటయే యిందలి విశేషము. త్రిమూర్తులు భగవదంశములనియు, స్వతంత్రులు గారనియు, మూవురు సృష్టిస్థితిసంహారము లనుకార్యములు చేయువారలనియు, నిందుత్తమమధ్యమాధమభేదములు లేవనియు మన మెఱింగితిమేని మతభేదములు నశించుటయే గాక దేవతాదూషణ జనితపాపమునుండి తొలంగుదుము. ఇఁకఁ దరువాతికథను బఠింతము.

అయోముఖిని విరూపగాఁజేసి కబంధుని జూచుట.

* జటాయువునకు నుత్తమగతులు కల్పించి రామలక్ష్మణులు సీతాన్వేషణమునఁ బయనము సాగించిరి. నైరృతిదిక్కున కరిగిరి. మహాలతాదిపరివేష్టితమగు నా దండకారణ్యమునందు సీతను వెదకుచుఁ బోయిరి. మహాభయంకరముగా నుండు నా జనస్థానమును దాఁటి మూఁడుక్రోశము లేగిరి. క్రౌంచారణ్యముం బ్రవేశించిరి. అందుఁ గలయ వెదకిరి. అద్దాని దాఁటి మతంగాశ్రమమునఁ దూర్పుగా మూఁడుక్రోశములు పోయి

* ఇది అఱువదితొమ్మిదవసర్గమునఁ గలదు.

క్రౌంచారణ్యమతంగాశ్రమాంతరమునందు నొక ఘోరా రణ్యమును దిలకించిరి. భయంకరమై యది దుర్గమముగా నుం డెను. అందొక మహాగుహను గాంచిరి. అది గాఢాంధకార నిబిడము. సోదరు లచ్చోటికిం బోయి యం దొకరక్కసిని గనుఁగొనిరి. అది మహత్తరశరీరము కలిగి వికృతవక్త్రము గల దిగా నుండెను. చూచినంతన భయమునుగల్గించు రూపము గల యారక్కసి సింహాదిమృగములను భక్షించుచు వెంద్రు కలు విరియఁబోసికొని యారామలక్ష్మణులకుఁ గనఁబడెను. అది యావీరులదగ్గరకు వచ్చి ముందుగానడచు లక్ష్మణునిం గని రమ్ము. మనము విహరింతము. అని పలుకుచు నాతనింబట్టుకొని యెను. గాఢాలింగన మొనరించుచు నే నయోముఖియను పేరు గలదానను. నీకు లభించితిని. నాకుఁ బ్రియుఁడవు దొరకితివి. ప్రాణనాథా! నీజీవితాంత మీపర్వతశిఖరములందును నదీపులిన తలములందును నాతో విహరింపుము. అని యాక్రూరరాక్షసి పలుకఁగా నాసౌమిత్రి యాగ్రహించి ఖడ్గమెత్తి దానినాసి కయుఁ గర్ణములు స్తనములు ఖండించెను. అంత నయ్యది బొబ్బలిడుచు వచ్చినదారింబట్టి పాఱిపోయెను.

ఆయన్నదమ్ములు సీతను వెదకఁబోవుచుండ నీ దుర్ని మిత్తము లగపడెను. అంతఁ దేజముదూలియున్న రామునిం గాంచి సౌమిత్రి దోసిలొగ్గి శ్రీరామచంద్రా! నా సవ్యబా హువు కంపించుచున్నది. నామనస్సు తాఱుమాఱగుచున్నది. అనేకదుశ్శకునములు తోఁచుచున్నవి. కాన నీవు సిద్ధపడియుం డుము. ఇవియెల్ల నాకిపుడే యశుభము గలుగునని తెలుపు చున్నవి. వంచులకమను నీభయంకరపక్షి యఱచుటం గాంచిన మనకు యుద్ధమున విజయముగలుగునని తోఁచుచున్న దనెను.

వారందు సీతను వెదకుచుండఁగా నంవొక మహాధ్వని భయము గల్గించుచుం బొడమెను. వాయువాకాశమున నిండినట్లు ధ్వని యది యాయడవినంతయు వ్యాపించెను.ఎందుఁగల్గెనో రాముఁ డెఱుఁగఁగోరి సోదరుం గూడి పోయి యందొకపొదయందు మహాకాయము గలిగి విశాలవక్షుఁడగు నొకరాక్షసునిఁ గాంచెను. వానికడకుం బోయిరి. తల మెడ యనునవి లేక నోరు కడుపునందే యుండఁగా నొక మొండెమువలె వాఁ డుండెను. అతిభయంకరాకారము గలవానిధ్వని మేఘధ్వనిని బోలియుండెను.వానిఱొమ్మునందుఁ గలనొసటిలో నొక కన్నుండెను. అగ్నిజ్వాలవలెనది మండుచుఁ బెద్దఱెప్పగలిగి గోరోజనపుఁజాయ గలిగి పెద్దదిగా నుండెను. పెద్దకోఱలుగలిగి వాఁడు సెలవుల నాకుచుండెను. వాఁడు క్రూరమృగములఁ దినుచుండెను. యోజనమంత పొడవుగల రెండుచేతులను దులుపుచు నానామృగములను బట్టుకొనుచుఁ దినుచుండెను. ఇష్టములేనివానిని వదలుచుండెను. వాఁ డాయన్నదమ్ములమార్గము నడ్డగించి యుండెను. వారాతనికిఁ గ్రోశమాత్రదూరమున నుండిరి. ఆనిడుదబాహువులతో రామలక్ష్మణులను బలముతో నొక్కటిగా నదుముచుఁ బట్టుకొనియెను. సకలాయుధధారులగు నాయన్నదమ్ములు వాఁ డిట్లు పట్టుకొనఁగాఁ బరవశులైరి. ఆదురవస్థయందు శ్రీరాముఁడు ధైర్యమును వదలక యించుకంతయే వగవకయుండెను. సౌమిత్రి బాలుఁడగుట వ్యధనొందెను. అంత లక్ష్మణుఁడు దీనుఁడై రామునింగాంచి మహావీరా! నేను వీనికిం జిక్కి పరవశుఁడనైతిని. చూడుము. నన్నువదలి నీవు తప్పించుకొనుము. ఈభూతమునకు నన్ను బలియిచ్చి సుఖముగాఁ బరుగెత్తిపొమ్ము. వేగముగా సీతను బడయఁగలవని నాయా

శయము. నీవు పోయి వంశపరంపరాప్రాప్తమగు రాజ్యమును బొంది పాలింపుము. నన్ను సర్వదా స్మరించుచుండుమని పలికెను.

ఇట్లు సౌమిత్రి పలుకఁగా శ్రీరాముఁడు వీరా! లక్ష్మణా! భయంపడుకుము. నీవంటివాఁ డిట్లు విషాదమునొందరాదు. అనఁగా నింతలో క్రూరరాక్షసుఁడు ఆకబంధుఁడు మేఘధ్వని వలెనుండు కంఠధ్వనితో మీరిరువురెవరు? శస్త్రాస్త్రములఁ బూనియున్నారే? ఈమహారణ్యమునకు వచ్చి నాకాహారమైతిరి. ఇందేపని యున్నది? చెప్పుఁడు. ఇందేపని లేదుగాని నా యాఁకలిఁ బాపుటకే యిచ్చటికి వచ్చితిరి. ధనుశ్శస్త్రాదిధారులయ్యు నావాతఁబడితిరి గాన మీప్రాణము లింకఁ దక్కవు. అను నాదుష్టరాక్షసునిమాట విని రాముఁడు శుష్కవదనుఁడై లక్ష్మణా! ఒకదానివెంట నొకటిగాఁ గష్టములు వచ్చుచున్నను బ్రియురాలిని సీతను గాంచమైతిమి. అది చాలక మనప్రాణములు తీయుటకే యీయాపద కల్గినది. సమస్తభూతవిషయమందును గాలమే బలవత్తరమైనది. దాని బలమునకు మాఱులేదు. చూడుము. మనము బలవంతులమైన నది వ్యసనములమూలమున మోహము గలుగఁజేయుచున్నది కదా. కాలమునకంటె మిక్కిలి ప్రేఁగైనదియే లేదు. కాలము రాఁగా నెంత బలవంతులైనను సైకతసేతువువలె నశింతురు. అని పలికి దీనుఁడైన లక్ష్మణునిగాంచి తాను ధైర్యమును వదలకుండెను.

మహాశయులారా! ఈభాగమున విమర్శనాంశములు పెక్కులు గలవు. వానిం బరిశీలించి రామాయణతత్త్వమును యథాశక్తిన్యాయమునఁ గనుఁగొందము.

"దదృశాతే తు తౌ తత్ర దరీం దశరథాత్మజౌ,
పాతాళసమగంభీరాం తమసా నిత్యసంవృతాం. ౧౦
ఆసాద్య తౌ నరవ్యాఘ్రౌ దర్యాస్తస్యావిదూరతః,
దదృశాతే మహారూపాం రాక్షసీం వికృతాననాం. ౧౧
... ...
సా సమాసాద్య తౌ వీరౌ వ్రజంతం భ్రాతురగ్రతః,
ఏహి రంస్యావహేత్యుక్త్వా సమాలంబత లక్ష్మణం. ౧౪
... ...
అహం త్వయోముఖీ నామ లాభస్తే త్వమసి ప్రియః. ౧౫
నాథ పర్వతకూటేషు నదీనాం పులినేషు చ,
ఆయుశ్శేషమిమం వీర త్వం మయా సహ రంస్యసే. ౧౬
ఏవముక్తస్తు కుపితః ఖడ్గముద్ధృత్యలక్ష్మణః,
కర్ణనాసౌ స్తనౌ చాస్యా నిచకర్తారిసూదనః. ౧౭
కర్ణనాసే నికృత్తే తు విస్వరం సా వినద్య చ.
యథాగతం ప్రదుద్రావ రాక్షసీ భీమదర్శనా." ౧౮

అని మూలము. ఇందు విశేషార్థములు లేవు. మరేల యీ విషయ మిచ్చోటఁ? అందురేమో వినుఁడు. జనస్థానము దాటి దక్షిణపశ్చిమాంతర్భాగమున నారామలక్ష్మణులు సీతను వెదకుచుండిరి. మహాగుహ యొండు వారికిఁ గనఁబడియెను. ఎల్లప్పుడది యంధకారావృతమే. అందొక్క రాక్షసి యయోముఖి యుండెను. లక్ష్మణుని గని మోహించి విహరింతము. రమ్మని పిలిచెను. అది సింహాదిక్రూరమృగములను భక్షించునది. కాని కామమున లక్ష్మణునిం బతిగాఁ గోరెను. అంత నతఁడు కోపించి ముక్కు చెవులు స్తనములు కోసివైచెను. అనునది కథాభాగము.

రామాయణకాలమున దేశస్థితిని విచారింతము. మహాటవులలో వృక్షమూలములయందు, గుహాలయందుఁ, బర్వతములయందు బహువిధప్రాణు లుండునని యేర్పడుచున్నది. మానవులు రాక్షసులు కలిసియేయున్నట్లు స్పష్టము. మానవుల భక్షించునాచారము రక్కసులకుఁ గలదు. వారిని దప్పించుకొని మునులు లోనగువారు తిరుగుచుండిరి. సాంద్రారణ్యములలో నేమూల నెవరుండునదియుఁ దెలియక యుండెను. కొందఱు మునులు ఆశ్రమములు కల్పించుకొని యుండిరి. వారితపశ్శక్తియే రాక్షసులబాధల నాపుచుండెను. భూవివరములయందు నుండువారు గలరు. వారిరూప మత్యంతభయంకరము. ఆహారము తదనురూపముగనే యుండునుగదా. కాము మెల్లరకు సమానమే యనవలయు. కనుకనే లక్ష్మణుఁడు తొలుతఁ గనఁబడఁగనే మోహించి భక్షించు ప్రయత్నమును మాని విహరింతము రమ్ము. అని పిలిచెను. సౌందర్యమనునది సర్వజీవమోహజనకమనుట దీనింబట్టి యేర్పడుచున్నది. గాఢాలింగన మొనరించి యీకొండశిఖరములయందు నదులలోని యిసుకతిన్నెలయందును విహరింతమని కోరెను. ఈభాగమును బరికింపఁగా నాగరికతయనునది లేశమైనను లేనికాల మని యేర్పడును. భారతమునకంటె రామాయణకథ తరువాత సాగిన దనువారివాద మెంత న్యాయశూన్యమో యిది తెలుపుచున్నది. ఆహారమునుబట్టి నివాసస్థలము నిర్ణయింపవచ్చుననియు నొక యూహతోఁచును. ఏయేతావుల నెవరున్నదియుఁ దెలియనికాలము రామాయణకాలమని స్పష్టమగుచున్నది. సర్పదుష్టమృగబాధ లాప్రాణికోటికిఁ గలుగవు. దుష్కర్మవశమున నట్టిరూపములు కలుగును. ఆహారవిహారములు తదను

రూపములుగ నుండును. పుట్టుక లోనగువానిని గనుఁగొన సాధ్యముకాదు. పశువులవలెనే స్వార్జితాహారమున జీవించువా రనేకు లాకాలమునఁ గలరు. ఈవృత్తాంతమును బట్టి పరిశీలించినయెడల రామాయణకథ యతిప్రాచీనమనియు, మహాభారతకథ యధునాతనమనియు బుద్ధిమంతులు గ్రహింపకపోరు. తాఁబట్టినకుందేటికి మూఁడేకాళ్లనువారి వాదమునకుఁ దలతోఁకయు నుండక వాగాడంబరమే యందుఁ బ్రధానముగా నుండును. కర్ణనాసికాకుచచ్ఛేదము దుష్కామసుఖాతిరేకత్వనిరాసార్థమని యెఱుంగవలయును.

"తం శబ్దం కాంక్షమాణస్తు రామం కక్షే సహానుజః,
దదర్శ సుమహాకాయం రాక్షసం విపులోరసం. ౨౬
ఆసేదతు స్తత్ర తత్ర తావుభౌ ప్రముఖే స్థితం,
వివృద్ధమశిరోగ్రీవం కబంధముదరేముఖం. ౨౭

... ...

అగ్నిజ్వాలానికాశేన లలాటస్థేన దీప్యతా,
మహాపక్ష్మేణ పింగేన విపులేనాయతేన చ. ౨౯
ఏకేనోరసి ఘోరేణ నయనేనాశుదర్శినా,
మహాదంష్ట్రోపపన్నం తం లేలిహానం మహాముఖం. ౩౦
భక్షయంతం మహాఘోరాన్ ఋక్షసింహమృగద్విపాన్,
ఘోరౌ భుజౌ వికుర్వాణముభౌ యోజనమాయతౌ. ౩౧
కరాభ్యాం వివిధాన్ గృహ్య ఋక్షాన్ పక్షిగణాన్ మృగాన్,
ఆకర్షంతం వికర్షంతమనేకాన్ మృగయూథపాన్." ౩౨

అని మూలము. కబంధమనఁగా శిరస్సులేనిదేహ (మొండెము) మని యెఱుంగవలయును. ఇచ్చో శిరస్సులేని మొండెము

కాదు. కడుపులో శిరస్సుగలిగి యగ్నిజ్వాలవలెఁ గనంబడు నొక్కకన్నుగలిగి యోజనమాత్రము పొడవులుగానున్న చేతులుగల యొక రక్కసుఁడు కనఁబడెను. సామాన్యసృష్టి గాక యిది యొకవిచిత్రసృష్టియని తేలెడిని. ఇట్టిది కలదా యనుసందియ ముదయింపకమానదు. కాని విమర్శించిన నిట్టివి మనకుఁ దెలిసినవియే కలవు. కర్కాటకమునకు శిరస్సు గలదా? లేకపోలేదు. విచిత్రముగా నది యమర్పఁబడియుండును. పాములకుఁ జెవులు లేవు. శబ్దగ్రహణమునకు సాధనముగా నేత్రములే శ్రోత్రములుగా నవి యుపయోగింపఁగలవు. ఒకానొకయుష్ణదేశమున నొకమృగము గలదు. దానిముక్కురంధ్రములనుండి వచ్చు గాలి మంటవలెనుండును. ఒక్కదేశభాగమున నొకపక్షి గలదు. అది కోడివలెనుండును. నిప్పుల నది భక్షించును. సాధారణములుగాని మనదేశపుటడవులలో నొకమృగము గలదు. అది చాలపొట్టిది. రాత్రులయందది సంచరించును. పుట్టలు పెంటదిబ్బలు అది శోధించుచోటులు. దాని రెండుకన్నులు చింతనిప్పులవలె నుండును. దాని ముక్కురంధ్రము లెట్టిగానుండును. అది పెద్దది కాఁగా దానిముక్కురంధ్రముల నొకవస్తువు పాషాణమువలె నుండును. దానిని దెచ్చి పాముకఱచినచోట నుంచిన విషము నిర్విషమగును. దాని పేరు మండ్లగరడయందురు. ఇక్కాలమున నొకపాశ్చాత్య మహాశయుఁడు సముద్రాంతర్భాగములను బరిశీలించుచుండఁగా నొకజంతువు కనఁబడెను దానికన్నులవెలుతురు విద్యుల్లతల నెన్నింటినో మించినట్లుండుననియు, దానిని వ్యాపింపఁజేయఁగా జంతువులు నిశ్చేష్టితంగాంచుననియు, వానిని బట్టుకొని యది భక్షించుననియు నామహాశయుఁడు తెల్పెను. ఇట్టివి

లెక్కలేక యున్నవి. ఇపు డున్నసృష్టిలో సహస్రాంశము మనము కనుఁగొనలేదని తేలెడిని. హిమాలయపరిశోధకులు పక్షములుగల యుడుతలం జూచిరఁట. మనపురాణములలో నశ్వములకుఁ బక్షములున్నవని యున్నది. ఆమాట వినఁగానే కొందఱు నవ్వుదురు. ఉడుతలకుఁ బక్షములున్నవని పరిశోధకులు వ్రాయఁగా మౌనము వహింపవలసినదే కదా. ఇన్నింటిలో నీకబంధునిసృష్టియు నొకటి. ఇందద్భుతావహమగు విషయమేది? కొండచిలువ యేఁబదిబారలదూరమందున్న నేజంతువునైన ముఖమారుతమున దగ్గరకు లాగుకొనఁగలదు. ఆశక్తి భగవద్దత్తము. ఆహారవస్తుసంపాదనమునకుఁగాఁ గల్పింపఁబడినది. కబంధుఁడు నట్లే యని మన మూహించిన నచ్చెరువొందుమార్గ మేదియుఁ గానరాదు. లోకజ్ఞానము లేనివారే యిట్టివసంగతములని యందురు. ఇట్టియద్భుతముల నెఱింగియే మనవారు "యతో విచిత్రా బడవస్తుశక్తయః" అని పలికిరి. సృష్టియందుఁ గల వైచిత్ర్యము మానవులమానసమున కగమ్యమే యని యెంచవలయును. ఆయాయికర్మముల ననుసరించి యాయారూపములు గలుగుచుండు నని మన మెఱింగిన విచిత్రముగా నేదియుఁ దోఁపదు.

"ఉవాచ చ విషణ్ణస్సన్ రాఘవం రాఘవానుజః,
పశ్య మాం వీర వివశం రాక్షసస్య వశం గతం. 30
మయైకేన వినిర్యుక్తః పరిముంచస్వ రాఘవ,
మాం హి భూతబలిం దత్వా పలాయస్వ యథాసుఖం. 31

... ...

మాస్మ త్రాసం కృథా వీర న హి త్వాదృగ్విషీదతి,

... ...

ఉవాచ లక్ష్మణం రామో ముఖేన పరిశుష్యతా,
కృచ్ఛ్రాత్కృచ్ఛ్రతరం ప్రాప్య దారుణం సత్యవిక్రమ. ౪౭
వ్యసనం జీవితాంతాయ ప్రాప్తమప్రాప్య తాం ప్రియాం,
కాలస్య సుమహాద్వీర్యం సర్వభూతేషు లక్ష్మణ. ౪౮
త్వాం చ మాం చ నరవ్యాఘ్ర వ్యసనైః పశ్య మోహితౌ,
నాతిభారోఽస్తి దైవస్య సర్వభూతేషు లక్ష్మణ. ౪౯
శూరాశ్చ బలవంతశ్చ కృతాస్త్రాశ్చ రణాజిరే,
కాలాభిపన్నాస్సీదంతి యథా వాలుకసేతవః." ౫౦

అని మూలము. ఇందు లక్ష్మణుని భ్రాతృప్రీతియు శ్రీరాముని సోదరవాత్సల్యము తేటపడియెడిని. నేను వీనికిం జిక్కితిని. ఇఁక బ్రదుకునుపాయము కానరాదు. నన్ను దీనికాహార మొసఁగి నీవు తప్పించుకొని పొమ్ము. నన్నుమాత్రము స్మరించుచుండుమని లక్ష్మణుఁడు పలికెను. నీవంటి శూరుఁడిట్లు భయంపడరాదని రాముఁడు పలికెను. ఇంతలో వాఁడిరువురను బట్టుకొని లాగసాగెను. ఆశక్తికి శ్రీరాముఁడు వ్యసనపడుచుఁ దమ్మునితో నాయనా! ఒకదానివెంట నొకటిగా వ్యసనములు కనఁబడుచున్నవి కాని సీతమాత్రము కనఁబడలేదు. సర్వభూతవిషయమునందుఁ గాలమునకు మహావీర్యము కలదు. కాలరూపమగు దైవమునకంటె గొప్పది కానరాదు. ఎంతబలవంతులైనను గాలమునకు లోఁబడకమానరు. ఇసుకతోఁ గట్టిన కట్ట జలస్పర్శమున నశించినట్లు బలశాలురందఱు కాలవశంగతులే యని నమ్ముమని రాముఁడు తెలిపెను. అనఁగాఁ గష్టకాల

మును గూర్చి శోకింపరాదు. మానవుశక్తి యెంత గొప్పదిగాఁ దోఁచినను దైవమును మించఁజాలదు. ఒక్కక్షణమున లోఁబడి పోవును. కనుక దానింగూర్చి దుఃఖింపరాదనియే దీని భావము. సోదరా! ఈదానవునకుఁ గాలబలము కలదు. కొంచెమోర్చు కొనుము. తెలియఁగలదు. దైవదత్తశక్తి దీనికిఁగలదు. దానికి మనము లోఁబడవలసినదే. అని యుపదేశించె ననునదియే సారము. కష్టపరంపరలయందే దైవశక్తి నెఱింగి స్వాహంకార మును మాని తరింపవలయు ననునదియే యీభాగమునుండి గ్రహింపఁదగిన విషయము.

"అవేక్ష్య సౌమిత్రిముదగ్రపౌరుషం
స్థిరాం తదా స్వాం మతిమాత్మవాన్ కరోత్." ౫౧

అని మూలము. ఇది పైనవ్రాసినవిషయమును దృఢపఱచు చున్నది. మహాపౌరుషముగల లక్ష్మణుని గాంచి యాత్మవేత్త గాన రామచంద్రుఁడు తనమతిని స్థిరపఱచెను.

"స్మృతిర్వ్యతీతవిషయా మతిరాగామిగోచరా,
బుద్ధిస్తాత్కాలికీ జ్ఞేయా ప్రజ్ఞా త్రైకాల్యగోచరా."

యనున్యాయము ననుసరించి రాముఁడు తనమతి ననఁగా రాఁబోవుఫలముల నెఱింగినదానిని దృఢముచేసికొనియెను. అనఁగా నాకబంధచరిత్రము నెఱింగిన మతిగలవాఁ డయ్యెనని భావము. ఆతనికి శాపవిముక్తికాలము సమాసన్నమయ్యె నని తెలిసికొనియెనని సారము. వాల్మీకిమహాముని సార్థకపదముల నుపయోగించు మహాకవిశిరోమణి యని మన మీభాగము నుండి తెలిసికొనవలయును.

కబంధుఁడు శాపవిముక్తి నొందుట.

* అంతఁ గబంధుఁడు బాహుపాశములచే బంధింపఁగా రామలక్ష్మణు లూరక నిలుచుండిరి. అది చూచి వాఁడు రాజకుమారులారా! దైవము మిమ్ము నాకాహారముగాఁ జూపియున్నది కదా. ఆఁకలిచే బాధపడు నన్నుంజూచి యూరకయున్నారే. ఏల? ఇఁక మీకుఁ బ్రాణములు దక్కుననుట కల్ల. అనఁగా సౌమిత్రి యెట్లో పరాక్రమమూని తత్కాలానుకూలముగా నన్నా! వీఁడు మనల నిఁక మ్రింగును. కాన నీబాహుద్వయము ఖండింతము. ఈ పెనుబాహువులతో వీఁడెల్లరలోఁబఱచుకొని మ్రింగుచు మనల నట్లే చేయఁదలంచెను. అశ్వమేధయజ్ఞమధ్యమునుండి కొనిపోఁబడిన పశువులఁ జంపఁదగనియట్లు బదులు చేయలేనివారలను రాజు వధింపరాదు. అనఁగా వారిరహస్యభాషణముల విని కోపమున నోరు విప్పి మ్రింగఁబూని చేతులతో లాగెను. దేశకాలహితకార్యతత్పరులు గాన వారు ఖడ్గములం గైకొని వానిహస్తముల మూఁపులదాఁక ఖండించిరి. కుడిభుజమును రాముఁడు, నెడమ భుజమును సౌమిత్రియుఁ ద్రుంచిరి. వాఁడు కరహీనుఁడై యార్చుచు నేలఁబడెను. రక్తసిక్తాంగుఁడై దీనుఁడై మీర లెవ్వరని యడిగెను. లక్ష్మణుఁడు తమవార్త నెఱిఁగింపఁబూని యీపుణ్యాత్ముఁడు దాశరథి. రాముఁ డనఁబడువాఁడు. లక్ష్మణుఁ డను పేరుగలనే నీతని తమ్ముఁడను. వనవాసము చేయుచుండఁగా నీ శ్రీరామునిభార్యను రక్కసుఁ డొక్కఁ డపహరించి కొనిపోయెను. మేమామెను వెదకుచు వచ్చితిమి. నీవెవ్వఁ

---

* ఇయ్యది డెబ్బదియవసర్గమునఁ గలదని యెఱుంగవలయు.

డవు? ఈవికారరూపమున నున్నావే. ఏల? అని యడిగెను. అంత నాతఁడు తన కిందుఁడు చెప్పినమాట తలంపునకు రాఁగా శాపాంత మగుటచే సంతుష్టుఁడై మహాత్ములారా! మీకు స్వాగతము. నాయదృష్టవశమున మీదర్శనము లభించెను. నాభాగ్యముననే నాచేతులు ఖండించితిరి. శ్రీరామా! నాయవినయపాపమున నాకీవికృతరూపము గల్గినది. దానిం జెప్పెద. ఆకర్ణింపుము.

కబంధుఁడు శ్రీరామునకుఁ దనవృత్తాంతమును దెలుపుట.

* శ్రీరామా! తొల్లి నాకుఁ జంద్రేంద్రసూర్యులకుం బోలెఁ ద్రిలోకప్రసిద్ధదివ్యరూప ముండెను. అట్టి నేను లోకభయంకరమగు నిట్టిరూపమును దాల్చి మునులను భయపెట్టుచుంటిని. ఒకనాఁడు స్థూలశిరుఁ డనుముని కందమూలాదులకొఱకుఁ బోవఁగా నాతఁడు సేకరించిన యావస్తువుల నే నీరూపమున నపహరించి యవమానపఱచితిని. ఆతఁ డాగ్రహమూని ఘోరశాపమీయఁబూని క్రూరమై నిందితమైయుండు నీరూపముననే నీవుందువుగాక. అనఁగానే నే నమ్మునిఁ బ్రార్థించి యీశాపాంతము ననుగ్రహింపుమా యని వేఁడితిని. ఆముని శాంతమూని శ్రీరాముఁ డెపుడు వనమునకు వచ్చి నీహస్తములు ఖండించునో యపుడు నీవు శాపము తొలఁగఁగా నీసురూపము నొందుదువు ఈకబంధరూపమెట్లువచ్చెనందు వేమో లక్ష్మణా! ఆలకింపుము. దనువంశజుఁడు

* ఇది డెబ్బదియొకఁడవసర్గమునఁ గలదు.

శ్రీనామధేయునకు నన్నుఁ బుత్త్రునిగా నెఱుంగుము. శాపమున ఘోరరూప మలవడుటయేగాక రణమున నింద్రునికోపమున నీకబంధరూపము కూడ నలవడినది. ఎట్లన మునిశాపమున ఘోరాకారము రాఁగా నాకులవైరియగు నింద్రుని జయింప నుగ్రతపస్సు చేసి బ్రహ్మ నలరించితిని. ఆబ్రహ్మ నాకు దీర్ఘాయువు లిచ్చెను. పిదప నాకజ్ఞానగర్వములు కలిగెను. దీర్ఘాయువుగల నన్నింద్రుఁ డేమి చేయఁగలఁ డని తలంచి యాతని మార్కొని నాఁడను. ఆతఁడు వజ్రమును వైవఁగా దానిచే నాయూరువులు కుక్షిలోపలికిని నాశిరస్సు వక్షములోపలికిని బోవునట్లు చేయఁబడియె. మొండెమువలె నైతిని. దాని కోర్వఁజాలక నన్నింకఁ జంపుమా యని యెంత ప్రార్థించిన నింద్రుఁడు నిన్ను యమునిదాపునకుఁ బంపఁబూనను. బ్రహ్మవాక్యము సత్యమే యగుంగాక. అనఁగా నేను ఇట్టిరూపమును బొందితిని. ఆహార మెట్లువచ్చును? నిరాహారముగా నెంతకాలము జీవింపఁగలను? అనియడుగ నతఁడు యోజనమాత్రవిస్తృతములగు బాహువుల నొసంగెను. దంష్ట్రాతిభయంకరమగు నోరుఁ గల్పించెను. దాన నిందుఁ గ్రూరమృగములఁబట్టి తినుచున్నవాఁడను. శ్రీరామలక్ష్మణులు వచ్చి నీబాహువుల ఖండింపఁగా స్వర్గము నొందఁగలవని పలికెను. ఇందభక్ష్యమని దేనిని విడువక తినుచున్నాఁడను. శాపాంతము నిరీక్షించుచున్నాఁడను. శ్రీరాముఁడు నాబారిఁబడునా యని వేచియున్నాఁడను. స్వామీ! నీవు రాముఁడవే. నీకు భద్రము గలుగుఁగాక. ఇతరుఁడు నన్ను వధింపఁజాలువాఁడు లేఁడు. ఇది యాముని చెప్పినమాటయే. మహాత్మా! మీరిరువురు నాకగ్నిసంస్కార మొనరించిన మీకాలోచనమును దెలిపి బుద్ధిసాహాయ్య మొనరించెద. మఱియుఁ

దగినమిత్రుని దెలిపెదను. ఆమాట లాలకించి రాముఁడు తమ్ముఁడు వినుచుండఁగా నార్యా! మేమింట లేనితఱి నాసతిని రావణుఁ డపహరించి కొనిపోయెను. ఆతనిపేరును మాకాప్తుఁ డగు జటాయువు తెలిపెను. తక్కిన విషయము లాతనివి తెలుపఁజాలకపోయెను.మాయందు దయయుంచుట నీకర్తవ్యము. మేము శుష్కదారువులం దెచ్చి పల్లము త్రవ్వి నిన్ను దహింతుము. నీకు నిజముగాఁ దెలిసిన నాభార్య నపహరించి కొనిపోయినవాని విధమెల్లఁ దెలుపుము. ఈమేలు మాకుఁ జేయుము. మాటాడునేర్పు గలయాతఁడు శ్రీరామా! నాకు దివ్యజ్ఞానము లేదు. కనుక సీతజాడ నెఱుంగఁజాలను. నన్ను దహింపఁగా నిజరూపము గలుగును. అవ్వల సీతావార్త నేనుగాఁ దెలుపలేకున్న నావృత్తాంత మెఱింగినవాని నెఱిఁగింతును. ఈదేహము కాల్పఁబడకముందు రాక్షసు నెఱుంగ శక్యము కాదు. శాపమున నాజ్ఞానము నశించినది. అస్తమయము కాకముందే నన్నుఁ గాల్పుము. పిదప సీతావార్త నెఱింగిన వానిం దెల్పెద. నీకతఁడు మిత్రుఁడు గాఁదగినవాఁడు. నీకతఁడు తోడ్పడును. ఆతఁ డెఱుంగనితావు లీలోకత్రయమునను లేవు. ఆతఁ డెల్లతావులఁ దిరిగియున్నాఁడు. అని తెల్పెను.

మహాశయులారా! ఈభాగమునఁ గల విశేషాంశముల నెఱుకుదము.

''సోఽహం రూపమిదం కృత్వా లోకవిత్రాసనం మహత్. ౨
ఋషీన్వనగతాన్ రామ త్రాసయామి తతస్తతః,
తతస్స్థూలశిరా నామ మహర్షిః కోపితో మయా. 3
సంచిన్వన్వివిధం వన్యం రూపేణానేన ధర్షితః,

తేనాభిముక్తః ప్రేక్ష్యైవం ఘోరశాపాభిధాయినా. ౪
ఏతదేవ నృశంసం తే రూపమస్తు విగర్హితం,
స మయా యాచితః క్రుద్ధశ్శాపస్యాంతో భవేదితి. ౫
అభిశాపకృతస్యేతి తేనేదం భాషితం వచః,
యదా ఛ్చిత్వా భుజౌ రామ స్త్వాం దహేద్విజనే వనే. ౬
తదా త్వం ప్రాప్స్యసే రూపం స్వమేవ విపులం శుభం.''

అని మూలము. కబంధుఁడు శ్రీరామలక్ష్మణులకుఁ దనకుఁ గల్గిన శాపము దానిముక్తియు నిట్టిదని తెలుపుచున్నాఁడు. ఇందలి నీతి యెట్టిదని విమర్శింతము. ముని నిరపరాధి. తనకార్యము కొఱకుఁ బోవుచుండ గంధర్వపుత్త్రుఁడు సౌందర్యాదిగర్వాతిరేకమున స్థూలశిరుఁ డనుముని నవమానించి యతని కందమూలముల నపహరించెను. ఆముని యతనియవలేపమును బాపనెంచి యేరూపమున నిప్పుడున్నాఁడవో యట్టి రూపమే నీకలవడుఁగాక. ఎల్లరకు నేవగల్గించునది యది యగుఁగాక. అని శపించెను. అపుడు బుద్ధివచ్చి యతఁడు ప్రార్థింపఁగా జ్ఞానదృష్టిగలవాఁడు కావున శ్రీరామావతారము మనోగోచరము కాఁగా నోయీ శ్రీరాముఁడు నీబాహువులను ఖండించును. అపు డీశాపవిముక్తి కలుగును. మరల యథాపూర్వరూపము నొందుదువని యనుగ్రహించెను.

''తేభ్యోఽధిగచ్ఛేద్వినయం వినీతాత్మాపి నిత్యశః,
వినీతాత్మా హి నృపతిర్న వినశ్యతి కర్హిచిత్. ౩౯
బహవోఽవినయాన్నష్టా రాజానస్సపరిచ్ఛదాః,
వనస్థా అపి రాజ్యాని వినయాత్ప్రతిపేదిరే. ౪౦
వేనో వినష్టోఽవినయాన్నహుషశ్చైవ పార్థివః,
సుందాః పైజవనశ్చైవ సుముఖో నిమిరేవ చ. ౪౧

పృథుస్తు వినయాద్రాజ్యం ప్రాప్తవాన్మనురేవ చ,
కుబేరశ్చ ధనైశ్వర్యం బ్రాహ్మణ్యం చైవ గాధిజః." ४२

మను. ७-అధ్యాయము.

అను నీస్మృతివాక్యముల ననుసరించి యోజింపఁగా నెంత వారైన వినయము కలిగి ప్రవర్తింపవలయు ననియు, నది లేనిచో సకలైశ్వర్యశూన్యు లగుదురనియుఁ దేలుచున్నది. మఱియు

"భూతానాం ప్రాణినశ్శ్రేష్ఠాః ప్రాణినాం బుద్ధిజీవినః,
బుద్ధిమత్సు నరాః శ్రేష్ఠా నరేషు బ్రాహ్మణాస్స్మృతాః. ౯౬
బ్రాహ్మణేషు చ విద్వాంసో విద్వత్సు కృతబుద్ధయః,
కృతబుద్ధిషు కర్తారః కర్తృషు బ్రహ్మవేదినః." ౯७

మను. ౧-అధ్యాయము.

అను మనువాక్యములఁ బట్టి బ్రహ్మవేత్తలకుఁ జేసిన యపకారము విశేషించి దుష్ఫలము నొసంగుననియు నన్నింటికంటె బ్రహ్మము నెఱుంగుటయే యుత్తమజ్ఞాన మనఁబడుననియు దానికే మపకారముచేసినను మహాపరాధఫలము గలుగక మానదనియు బ్రహ్మవేత్తలను బరమభక్తులనుగా భావించి సమ్మానింపవలయునని స్పష్టమగుచున్నది.

"అహం హి తపసోగ్రేణ పితామహమతోషయం. ౮
దీర్ఘమాయుస్స మే ప్రాదాత్తతో మాం విభ్రమోఽస్పృశత్,
దీర్ఘమాయుర్మయా ప్రాప్తం కిం మే శక్రః కరిష్యతి. ౯
ఇత్యేవం బుద్ధిమాస్థాయ రణే శక్రమధర్షయం,
తస్య బాహుప్రయుక్తేన వజ్రేణ శతపర్వణా. ౧౦
సక్థినీ చైవ మూర్ధా చ శరీరే సంప్రవేశితం,

స మయా యాచ్యమానస్సన్నానయద్యమసాదనం. ౧౧
పితామహవచస్సత్యం తదస్త్వితి మమాబ్రవీత్,
అనాహారః కథం శక్తో భగ్నసక్థిశిరోముఖః. ౧౨
వజ్రేణాభిహతః కాలం సుదీర్ఘమపి జీవితుం,
ఏవముక్తస్తు మే శక్రో బాహూ యోజనమాయతే. ౧౩
ప్రాదాదాస్యం చ మే కుక్షౌ తీక్ష్ణదంష్ట్రమకల్పయత్,
... ...
సత్వం రామోఽసి భద్రం తే నాహమన్యేన రాఘవ. ౧౮
శక్యో హంతుం మయా తత్త్వమేవముక్తం మహర్షిణా."

అని మూలము. ఇందలి సారమేమని ప్రశ్నించుకొందము. సమాధాన మరయందగును. చాల కాలము మానవలోకమునఁ గ్రూరరూపమున నుండఁదగినకర్మ మాతఁ డొనరించెను. అయ్యది మహర్షిం బ్రోత్సహించి శాపమిప్పించి మర్త్యలోకముననే యుండఁజేసెను. క్రమముగా నింద్రునిపై విరోధమును బెంపొందించి మరలఁ బాపఫలము ననుభవింపఁజేసెను. ఫలానుభవము తప్పదని యెపుడు తోఁచునో యపుడు చిత్తము మార్పునొందును. అప్పుడే భయము కలుగును. ధైర్యము దూరమగును. తరణోపాయ మెద్ది యనువిచారము కలుగును. అవియే పుణ్యకర్మసూచకమని మన మెఱుంగవలయును. పాపఫలానుభవమునఁగాని మనస్సు పుణ్యకర్మపరాయణత్వమును గాంచఁజాలదు. కావునఁ గర్మము ప్రాణికోటి కేయేరీతుల వాని కర్మఫలముల ననుభవింపఁజేసినఁగాని కృతార్థము కాఁజాలదో యాయారీతుల వాని ననుభవింపఁజేయును. తక్కినవారు నిమిత్తమాత్రులే. మనము ప్రాయికముగా మాకపకారమొనరించినవారని యెన్నుకొనువారు దూరదృష్టి నాలో

చింప నుపకారులే యగుదురు. కాని మనకట్టి యాలోచనము కలుగదు. దీనింబట్టి

"కర్మణైవ హి సంసిద్ధిమాస్థితా జనకాదయః,
లోకసంగ్రహమేవాపి సంపశ్యన్ కర్తుమర్హసి."

అన్న గీతావాక్యము ననుసరింపవలయునని స్ఫురించుచున్నది. ఇఁక నిందలి సంశయముల వినుఁడు. మునిశాపము నొందిన గంధర్వుఁడు తపస్సుచేసి బ్రహ్మ నలరించుటెట్లు? తపస్సుచేసినను ఆతని క్రౌర్యము నెఱింగిన బ్రహ్మ వరమిచ్చుటెట్లు? సమాధాన మిద్ది. బ్రహ్మను దర్శించుభాగ్యము దీర్ఘాయుస్సు గలిగియుండు భాగ్యమును గలిగించు కర్మము నాచరించెను. క్రూరకర్మము లధికములుగాఁ జేసినకతన నీభాగ్యద్వయము వానిఫలముల ననుభవింపఁ దోడ్పడెను. అవిలేకయున్నఁ జిరకాలానుభవము కలుగుటెట్లు? చిరకాల మనుభవించినఁగాని మహాక్రూరములుగా నవి ఇతరులకుఁ దోఁచినఁగాని యట్టి కర్మముల నొనరింపరాదను భావము కొందఱకైనఁ గలుగదు. అది కలుగుటయే లోకోపకారక మనఁబడును. ఎవ్వరెవ్వరి మూలమున నేయే ఫలము లనుభవింపఁజేయవలయునో వారివారి నారాధించుటయో విరోధించుటయో సాగును. అట్లగునెడల నింద్రుఁడు పొడవుచేతులు ప్రసాదించుట యేల? అనరాదు. వాని మూలమునఁగాని కొన్ని జంతువులప్రాణము పోదు. శాపవిముక్తి కాదు. రామలక్ష్మణులను దూరమందుండఁగాఁ బట్టుకొని లాగినఁగాని వారు ఖండింపఁబూనరు. ఇక్కార్యములన్నియుఁ గర్మమూలమున సాగినవనియుఁ గావునఁ గర్మమార్గమునఁ జక్కఁగాఁ బ్రవర్తించినంగాని జ్ఞాన మలవడదనియు మన

మెఱుంగవలయును. ఇట్టి ఘట్టములను విమర్శించినఁగాని కర్మ సిద్ధాంత మత్యుత్తమమని తేటపడదు. ఈభాగమున నధ్యాత్మ రామాయణమున విశేషమేమనఁగా స్థూలశిరునకు బదులష్టా వక్రుని యనునదియే. కబంధస్తుతి కలదు. అది భగవత్తత్త్వ మునే తెలుపును. విస్తరించియుండుట నిందు వ్రాయలేదు. తక్కినవిషయములు సమానములే.

కబంధుఁడు నిజరూపమునొంది శ్రీరామునకు సుగ్రీవు నెఱిఁగించుట.

* అంత నాసోదరు లతనిమాటల విని యతనిదేహ మును బల్లమునఁ జేర్చి యగ్నిని రగుల్కొలిపిరి. మండు కొఱ వులను నలువైపులం బెట్టి సౌమిత్రి త్వరగాఁ గాలఁజేసెను. నేతిముద్దవలె నాశరీరమున్నను మెదడు మిక్కిలి యున్నందున మెల్లగాఁ గాలఁజొచ్చెను. అంత నాచితిని మాని దివ్యవస్త్రా భరణభూషితుఁడై యొకఁడు లేచెను. పైకెగసి విమానమునఁ గూరుచుండి ప్రకాశించెను. అందే యుండి శ్రీరామచంద్రా! నీకు జానకి దొరకు నుపాయముఁ దెల్పెద. ఆకర్ణింపుము. లోక మున రాజులకు సంధివిగ్రహాదులను నాఉపాయములు గలవు. వాని నాశ్రయించి యేకార్యములను వారు సాధించు కొనవలయును. దురవస్థనొందినవాఁడు తనవంటివానితోఁ గలిసి పని చక్కఁజేసికొనవలయును. నీవు భార్యాపహరణ రూపదురవస్థ నొందితివి. దాన నీసోదరుఁడు దీనత్వమొందెను. మిత్రరత్నమా! నీవలెనే యున్నవానితో మైత్రిచేయం

* ఇది డెబ్బదిరెండవసర్గమునఁ గలదు.

దగును. దానఁగాని కార్యము గాదని నావిశ్వాసము. అట్టి వానిం దెల్పెద.

సుగ్రీవుఁడను వానరుఁడు గలఁడు. అన్న రాజ్యమును వెడలనడువఁగాఁ బంపాసరఃప్రాంతమున ఋశ్యమూకమను కొండపై నున్నాఁడు. నలువురు మహావీరులు వానరు లతనికడ నున్నవారు. సకల సద్గుణము లాసుగ్రీవునకుఁ గలవు. వాఁడు నీకుఁ దగినమిత్రము. నీకాతఁ డన్నివిధములఁ దోడ్పడును. వగ వకుము. ఏది యేరీతిగాఁ గావలయునో యదియట్లు సాగకుండఁ జేయ నెవ్వారికిఁ దరము కాదు. కాలము దుస్తరము కదా. ఇందుండి పయనమై సుగ్రీవునికడకుఁ బొమ్ము. మీ రిరువురు బుద్ధిభేదము లేకుండుట కగ్నిసాక్షికముగాఁ జెలిమిచేసికొన వలయు. వానరమాత్రుఁడని యవమానింపకుమా. వానరేంద్రుఁడు. దయాదిసుగుణగణభూషితుఁడు. స్వకార్యము మీ వలన నైనను గాకున్నను మీకార్యము నెఱవేర్పఁగలఁడు. వాలిభయమునఁ బంపాసరస్సుకడ నుండువాఁడు. ఋశ్యమూకముదగ్గర నుండునడవులఁ దిరుగుచుండును. అగ్నియాయుధములును సాక్షులుగా శపథముచేసి మైత్రిచేసి కొనుము. ఆతఁడు రాక్షసులుండు తావులనన్నింటి నెఱుంగును. సూర్యరశ్మి సంచరించునంతదనుక నాతఁ డెఱుంగును. నీపత్ని యుండుతా వెఱుంగఁగలఁడు. నీపత్ని యుండుతావు తెలిసికొని రమ్మని మహావీరవానరుల నెల్లదిక్కులకు నతఁడు పంపును. రావణరక్షితను సీత నెఱుంగఁగలఁడు. ఎందేయుండి నను రక్కసుల నుక్కడించి తెచ్చి నీకు సీత నీఁగలఁడు.

మహామతులారా! కొన్ని ధర్మము లీభాగమునుండి మన మెఱుంగవలయు.

"రామ షడ్యుక్తయో లోకే యాభిస్సర్వం విమృశ్యతే,
పరిమృష్టో దశాంశేన దశభాగేన సేవ్యతే. ౮
దశాభాగగతో హీన స్త్వం హి రామ సలక్ష్మణః,
యత్కృతే వ్యసనం ప్రాప్తం త్వయా దారప్రధర్షణం. ౯
తదవశ్యం త్వయా కార్యస్సుసుహృత్సుహృదాంవర,
అకృత్వా హి న తే సిద్ధిమహం పశ్యామి చింతయన్." ౧౦

అని మూలము. ఇందు రాజనీతి చెప్పఁబడినది. సంధివిగ్రహయానాసనద్వైధీభావసమాశ్రయము లనునవి షడుపాయములు. ఆయుపాయముల నెఱింగి వర్తించినఁగాని ప్రజాపాలకుఁడు కృతార్థుఁడు కాఁజాలఁడు. ఆపదలోనుండువాఁడు తనవంటివానితో స్నేహముచేసి తనపనిని సాధించుకొనవలెను. నీ విపుడు విపన్మధ్యగతుఁడవు. కాన నొకమిత్రుని సంపాదించుకొనవలయును. అది లేక నీకార్యము సఫలము కాదని యూహించెదను. అని బోధించెను. దేవత్వమొందిన దనువు నైజజ్ఞానమునఁ బరికించెను. కర్మమే యాతనినోట యీలాగు చెప్పించె ననవలయును. భార్యను బోఁగొట్టుకొనినవానికే అందలికష్టము తెలుకపడును. కాన నట్టివాఁడు తోడ్పడిన గట్టిగాఁ బ్రయత్నించి కార్యము నిర్వహించును. అని యాతని భావము. ఇది యొక సిద్ధాంతము కానేరదు. ఏకార్యము కావలసిన నట్టివానినే యాశ్రయింపవలసి వచ్చును. శ్రీరామునకు సుగ్రీవునితో మైత్రిని గలిగించుటకే యాతని ప్రయత్నము. ఉభయులకర్మములు గంధర్వుని బ్రోత్సహించి యిట్లు పలుకఁజేసెననిన బాగుండును. మిత్రుని సంపాదించుట ప్రధానమనునీతి యీభాగమునఁ దేలెడిని. మిత్రునికంటె మించిన యుపకారి యుండఁడు కదా.

"స తే సహాయో మిత్రం చ సీతాయాః పరిమార్గణే,
భవిష్యతి హి తే రామ మాచ శోకే మనః కృథాః. ౧౫
భవితవ్యం హి యచ్చాపి న తచ్ఛక్యమిహాన్యథా,
కర్తుమిక్ష్వాకుశార్దూల కాలోహి దురతిక్రమః." ౧౬

అని మూలము. ఏది యెట్లు కాఁదగునో యది యట్లేయగును. దాని మఱొకరీతిగా మార్పఁ దర మెవ్వారికీని గాదు. కాలము దురతిక్రమము. అనఁగా భావమేమి? కర్మానుసారము కార్యములు సాగుచుండును. సాగకుండఁజేయ సాధ్యమే కాదు. కాలము దాఁటరానిది. అనగా భావమేమి?

"కాలస్సృజతి భూతాని కాలస్సంహరతి ప్రజాః."

అను సిద్ధాంతమునే యీరామాయణము తెలుపుచున్నది. కాలము భగవత్స్వరూపమనియే కదా దీనిసారము. కాలోపాసకులనఁగా నిర్గుణోపాసకులని భావము. వారికి సంకల్పాదు లక్కఱలేదు. చేయఁదగినవానిని గాలము తప్పక చేయుచుండిన నదియే యాభక్తులఁబోషించును. లోకమున నెవ్వరెవ్వరు సకాలమునఁ దారు పూనినకార్యముల నొనరింతురో వారు నిర్గుణోపాసకులనియే మన మెఱుంగవలయును. తరువాతి చరిత్రము నాలకింపుఁడు.

కబంధుఁడు శ్రీరామునకు దారిచూపి తనలోకమున కరుగుట.

* ఇట్లు తెలిపి యాకబంధుఁడు మరల నర్థవంతముగా నిట్లు పలికెను. శ్రీరామా! ఇదిగో పడమటిదెస జంబూప్రముఖ వృక్షసాంద్రవనము కనఁబడుచున్నది. చూడుము. ఇదియే

* ఇది డెబ్బదిమూఁడవసర్గమునఁ గలదు.

నీకు మేలుగల్గించుమార్గము. సుస్వాదుఫలము లందుఁగలవు. వాని భక్షించుచుఁ బోఁదగును. ఆవనము దాఁటఁగా మనోజ్ఞ మగు వనాంతరము కనంబడును. సర్వర్తుఫలము లందుండును. అందుండి కొండలను వనములను గాంచుచుంబోయినఁ బంపా సరోవరము చేరఁగలరు. అది కమలాకరమే. పలపక్షు లందుం డును. అద్దాని పరిసరభాగములు సొంపైనవి. అనేకవిధ మత్స్యము లందుండును. లక్ష్మణుఁడ వ్వానిని బక్వముచేసి నీ కర్పింపఁగలఁడు. అందలి జలము నిర్మలము. స్వాదుతమము. దానింజూడఁగా నీమది యూఱటం జెందును. అందుఁగల పూవులు వాడిపోవునవి కావు. అందుత్తమ సమాధినిష్ఠగల మతంగమహాముని శిష్యులుండిరి. వారి గురువుకడకు వన్య పదార్థములు కొనిపోవుచుండ వాని బరువుచే వా రలసి పోయిరి. వారిదేహములనుండి చెమట బిందువులన్నియు వృక్ష ములపైఁబడి వారి తపశ్శక్తిచేఁ బూవులయ్యెను. వారెల్లరు దివంగతులైరి. వారలపరిచారిక శబరి చిరజీవిని యిప్పటికి నందు న్నది. ఆశబరి సర్వభూతనమస్కృతుఁడవగు నీదర్శనమున దివ్య పదము నొందఁగలదు. శ్రీరామచంద్రా! ఆపంపాపశ్చిమభాగ మునఁ బోయిన శబర్యాశ్రమము కనఁబడును. అది రహస్య భూభాగమున నున్నది. ఆచోటునకు మదగజములు లోనగు నవి రాఁజాలవు. ఆవనమున దుఃఖము మాని విహరింపఁగలవు. ఆసరస్సుముందటనే ఋశ్యమూక మున్నది. అది యెక్కుటకుఁ గష్టముగనుండును. బ్రహ్మ మున్ను యీపర్వత మొకనిమిత్త మునఁ బ్రఖ్యాతినొందునని యనుగ్రహించెను. ఆప్రఖ్యాతి యేదనఁగా నాకొండశిఖరమున శయనించినపురుషుఁ డేధన మును బడసినట్లు కలఁగాంచునో యది తప్పక వానికి లభిం

చును. మఱొక్కవిశేషము కలదు. పాపాత్ములు దురాచారులు దాని నెక్కఁజాలరు. ఎవ్వఁడే నెక్కునేని నిదురఁబోవుతఱి రక్కసులు వానిం జంపుదురు. అందు మృగసందోహములు చరించుచు ధ్వనులు చేయఁగా వినఁబడును. అంనేకగుహా గండశిలాచ్ఛాదితంబై యుండు. అది దుష్ప్రవేశము. దాని తూర్పుదిక్కున నొకమడుగు నిర్మలజలపూరిత మున్నది. సుగ్రీవుఁడు వానరచతుష్టయయుక్తుఁడై యందున్నవాఁడు. ఆకొండ కొమ్మునను దిరుగుచుండును. భూమియందును సంచరించును.

అని పలికి యాకబంధుఁడు శ్రీరామానుజ్ఞకై యించుక నిలిచెను. సోదరు లాతనింగాంచి నీవింకఁ బోవచ్చునని రి.వాఁడు మీకార్యసిద్ధికై యరుగుఁడు. అని పలికి వారియనుమతిం గైకొని పోయెను. మరల శ్రీరామునింగని ఋశ్యమూకమార్గమును జూపుచు సుగ్రీవునితో సఖ్యము తప్పక చేయుమా యని తెలిపి తనలోకమున కరిగెను. ఈభాగమున నధ్యాత్మరామాయణమున విశేషములు లేవు.

శబరి శ్రీరామలక్ష్మణులఁ బూజించి యూర్ధ్వలోకమున కరుగుట.

* రామలక్ష్మణు లాకబంధుఁడు చూపినమార్గమును బట్టి పోయిరి. వనములఁ గాంచుచు సుగ్రీవుని జూచువేడుకల నరిగిరి. పంపాసరోవర పశ్చిమభాగమును జేరి యందు సొంపుగా నున్న శబరి యాశ్రమమును గాంచిరి. దాని రామణీయక మచ్చెరువు గొలుపఁగా శబరియొద్దకుఁ బోయిరి. యోగసిద్ధి

* ఇది డెబ్బదినాల్గవసర్గ మునందుఁ గలదు.

నొందియుండు నా శబరి వారలం గాంచఁగనే లేచి దోసిలొగ్గి రామచంద్రపాదారవిందములకు వందన మాచరించి మతి మంతుఁడగు సౌమిత్రిపాదములకు మ్రొక్కెను. యథావిధిగా వారల కర్ఘ్యపాద్యాచమనీయముల నర్పించెను. శ్రీరాముఁడు తీవ్రనియమముల వ్రతము లాచరించు నా సన్న్యాసిని గాంచి తపోధనురాలా! తపోవిఘ్నముల నెల్ల నీవు జయించితివి కదా. తపోవృద్ధి యగుచున్నదియే కద. కోపాహారముల నిగ్రహించు కొనినదానవు కదా. నీవు చాంద్రాయణాది మహావ్రతముల నాచరించితివా యేమి? నీమనస్సునకు సుఖము గలుగునుగదా. నీ గురుశుశ్రూష ఫలించినదే కదా. అని యడిగెను. వృద్ధు రాలు తపస్స్విని సిద్ధురాలు నగునాశబరి శ్రీరామునియెదుట నిలిచి నీదర్శనభాగ్యమున నాతపస్సిపుడు ఫలించినది. నాతప స్సెల్ల సఫలమే. నాగురువు లిపుడు పూజితులైరి. వారికి నేఁ జేసిన శుశ్రూషయు ఫలించినది. పరమపురుషా! దేవతలలో నుత్తముఁడవగు నిన్నుఁ బూజించుటం జేసి నాజన్మ మిపుడు సఫలమైనది. ఇఁకఁ బరమపదము నాకు లభింపఁగలదు. అరివర్గ హరా! నీ శీతలదృష్టిచే నాపాపములన్నియు నశింపఁ బావ నాత్మిక నైతిని. నీప్రసాదమున నక్షయపుణ్యలోకముల నొందెద. నీ గురువులతో నేల పోలేదని యడుగుదువేమో. మతంగశిష్యులు నా కాచార్యులు. నీవు చిత్రకూటము చేరి నపుడే విమానముల నెక్కి దివ్యలోకమునకుఁ బోయిరి. సర్వ జ్ఞులు వారగుదురు. వారు నాతో శ్రీరాముఁడు నిన్నుఁజూడ రాఁగలఁడు. అపుడు నీవు శ్రీరామలక్ష్మణుల నాతిథేయముల నాకర్షింపవలయు. నీవా శ్రీరాముని గాంచి యాకారణమున నక్షయపుణ్యలోకముల నొందఁగలవనిరి. ఈ పంపాతీరమందుఁ

గలఫలములను వన్యపదార్థములను మేలైనవానినిగా నేర్చి కూర్చియున్నదాన. మంచిఫలములే యవి యగు. అనఁగా నది హీనజాతియైనను గురుప్రసాదమున జ్ఞానవంతురాలగుట సిద్ధురాలుగ నున్నందున నామెంగాంచి అమ్మా! కబంధునివలన నీవార్త విన్నాను. ఆప్రభావమును జూప నీ కిష్టముండినఁ జూడఁగోరెదను. అని శ్రీరాముఁ డనఁగానే యాశబరి వాకల కావనమంతయుఁ జూపెను. శ్రీరామా! అంధకారబంధురముగా నున్న యీవనముం జూడుము. ఇదియే మతంగవనము. తత్త్వవేత్తలగు నాగురువులు మంత్రవేత్తల మంత్రములచేఁ బాలితమగు తీర్థమును గావించిరి. దేవపూజాస్థానములు పెక్కు కనుపట్టుచున్నవి. పడమటిభాగమున నున్నవి చూడుము. నాగురువులు జరాబాధచేఁ జేతులు వణఁకుచుండఁగా వీనిని బూవులఁ బూజింతురు. వారి తపశ్శక్తి నిపుడుకూడ నీవేదులు ప్రకాశించుచునే యున్నవి. వారు పోవఁజాలక యాకర్షింప సాగరసప్తక మిచ్చుటికే వచ్చియున్నది. చూడుము. వారీసముద్రముల నేడింట స్నానముచేసి యాఱవేసిన నారచీరలు వారి శక్తిచే నిప్పటికి నెండకయున్నవి. కాంచుమా. వారు కట్టిన యీ పూదండలు భక్తిభరమున నర్పింపఁబడినవి కావుననే యిపుడు కూడ వాడక యున్నవి. మహాత్మా! నీవీ వనమంతయుఁ జూచితివి. ఆకర్ణింపఁదగిన విషయముల నాలకించితివి. ఇఁక నీయానతిం గైకొని యీదేహమును వదలఁ గోరెద. ఎవ్వారి దీయాశ్రమమో, నే నెవ్వారిసేవకురాలనో ఆత్మవేత్తలగు నామునులపాదమూలముల నొందఁ గోరుచున్నాను.

ఆశబరి యీరీతిగా న్యాయ్యముగాఁ బలికిన మాటల నాలకించి యచ్చెరువంది యా సోదరు లానందించిరి. శ్రీరాముఁ డంత నాశబరింగాంచి యామెకుఁ గల గురుభక్తికి నానందించి భక్తురాలా! నీవు సద్భక్తి నన్నర్చించితివి. నీ కోరిక కను రూపములగు లోకముల కరుగుము. శ్రీరామవాక్య మిట్లు వినఁబడఁగనే మునివేషధారిణి యగు నాశబరి శ్రీరామ చంద్రాజ్ఞనొంది యాముహూర్తమునందే తన జీర్ణశరీరమును వదలనెంచి యగ్నియందు వైచి యగ్నివలెఁ బ్రకాశించు శరీరము నొంది దివ్యలోకమునకుఁ జనెను. ఆమెశరీర మత్యంత తేజఃపుంజమా యనున ట్లుండెను. మతంగమునిశిష్యు లెందు విహరించుచున్నారో ఆ పుణ్యస్థానమును జేరెను. ఆత్మసమాధి యోగబలమున నాచోటు చేరెను.

మహాశయులారా! ఈభాగమున ననేకవిషయములు విమర్శించి తెలిసికొనఁదగినవి కలవు. వానిని బరిశీలింతము.

"తౌ చ దృష్ట్వా తదా సిద్ధా సముత్థాయ కృతాంజలిః,
రామస్య పాదౌ జగ్రాహ లక్ష్మణస్య చ ధీమతః. ౬
పాద్యమాచమనీయం చ సర్వం ప్రాదాద్యథావిధి,
తాముచాచ తతో రామశ్శ్రమణీం సంశితవ్రతాం. ౭
కచ్చిత్తే నిర్జితా విఘ్నాః కచ్చిత్తే వర్ధతే తపః,
కచ్చిత్తే నియతః క్రోధ ఆహారశ్చ తపోధనే. ౮
కచ్చిత్తే నియమాః ప్రాప్తాః కచ్చిత్తే మనసస్సుఖం,
కచ్చిత్తే గురుశుశ్రూషా సఫలా చారుభాషిణీ. ౯
రామేణ తాపసీ పృష్టా సా సిద్ధా సిద్ధసమ్మతా,
శశంస శబరీ వృద్ధా రామాయ ప్రత్యుపస్థితా. ౧౦

అద్య ప్రాప్తా తపస్సిద్ధిస్తవసందర్శనాన్మయా,
అద్య మె సఫలం తప్తం గురవశ్చ సుపూజితాః. ౧౧
అద్య మే సఫలం జన్మ స్వర్గశ్చైవ భవిష్యతి,
త్వయి దేవవరే రామ పూజితే పురుషర్షభ. ౧౨
చక్షుషా తవ సౌమ్యేన పూతాస్మి రఘునందన,
గమిష్యామ్యక్షయాంల్లోకాంస్త్వత్ప్రసాదాదరిందమ." ౧౩

అని మూలము. శబరివిషయ మిది. శ్రీరామలక్ష్మణులకు నమస్కరించి పూజించెను. ఆశబరింగని శ్రీరాముఁ డిట్లు ప్రశ్నించెను:—౧. తపోవిఘ్నముల జయించితివా? ౨. తపస్సు వృద్ధి నొందుచున్నదియా? ౩. కోపము నాహారమును నిగ్రహించితివా? ౪. చాంద్రాయణాది మహావ్రతముల నాచరించితివి కదా? ౫. మనస్సుఖము కలుగునుగదా? ౬. గురుశుశ్రూష సఫలమేకదా? అనునవి యాఱును శ్రీరాముని ప్రశ్నములు. శబరి సమాధాన మిట్లు:—౧. నీదర్శనమున నాతపస్సు ఫలించినది. ౨. నాతపస్సంతయు నేఁటికి సఫలమయ్యెను. ౩. గురువులు పూజితులైరి. ౪. వారికి నాచేసినశుశ్రూష సఫలమే యైనది. ౫. నాకు స్వర్గము లభింపఁగలదు. అనునివి శబరియుత్తరములు.

శ్రీరాముని ప్రశ్నములసార మేమి ?

తపోవిఘ్నములను జయించితివి కదా ? అనఁగాఁ జిత్తవిక్షేపహేతువులగు నరిషడ్వర్గములను శీతవాతాతపాదిద్వంద్వములను గెలిచితివి కదా యని యర్థము.

"జితాత్మనః ప్రశాంతస్య పరమాత్మా సమాహితః,
శీతోష్ణసుఖదుఃఖేషు తథా మానావమానయోః."

అను గీతావాక్యమురీతిగా నీయాత్మ యున్నదియే కదా యని భావము. ఈప్రశ్నముచే యోగ మభ్యసించితివా? యనియు, నయ్యది ఫలించినదా? యనియు రాముఁ డడిగెననియు, యోగము నభ్యసింపక తపస్సు ఫలింపదనియు, నామహాత్ముని భావమనియు మన మెఱుంగవలయు. తపస్సు వృద్ధినొందు చున్నది కదా. అను నొక ప్రశ్నము కలదు.

> "యుంజన్నేవం సదాత్మానం యోగీ నియతమానసః,
> శాంతిం నిర్వాణపరమాం మత్సంస్థామధిగచ్ఛతి."

అను నీగీతార్థము సఫలమైనదియా? యనియే ప్రశ్నార్థము. అనఁగా యోగాభ్యాసము సిద్ధింపఁగా ధ్యానమందు నిలుకడ కలుగును. అదియే యోగాభ్యాసఫలము. అది కుదిరినదా? యని రాముఁ డడిగెను. బాహ్యపూజాదులయందుఁ గలయిచ్ఛ నశించి సమదర్శనత్వము సిద్ధించినదా? యని ప్రశ్నసారము. బాహ్యపూజాదులయందు విరక్తి కలుగవలయుననియు, ధ్యానముచే భగవంతు నారాధింపవలయుననియు మన మెఱుంగ వలయును. కోపము నాహారమును నిగ్రహించితివా? యనునది యొకప్రశ్నము. ధ్యానయోగము సిద్ధించినను గోపమును జయించుట శక్యముగాని పని. అది దుష్కర్మరూపము. ఆహారాభిలాషము నట్టిదే. ఆరెండింటిని జయించుట యనఁగాఁ గర్మాసక్తి వదలుట. అనఁగా సత్కర్మానుష్ఠానవిముఖత్వమని యర్థము కాదు. వానిఫలముల నాశింపక భగవదర్పణబుద్ధిచే వాని నాచరించుట యనియే వాస్తవార్థము. మహావ్రతములను జాంద్రాయణాదికముల నాచరించితివా? అనునది ప్రశ్నము.

"తిథివృద్ధ్యా చరేత్పిండాన్ శుక్లే శిఖ్యండసమ్మితాన్,
ఏకైకం హ్రాసయేత్కృష్ణే పిండం చాంద్రాయణం చరన్." 323

యాజ్ఞవల్క్యస్మృతి-ప్రాయశ్చిత్తకాండము.

"చాంద్రాయణాఖ్యం వ్రతం కుర్వన్ మయూరాండపరిమితాన్ పిండాన్ శుక్లే ఆపూర్యమాణపక్షే తిథివృద్ధ్యా చరేద్భక్షయేత్. యథా ప్రతిపత్ప్రభృతిషు చంద్రకళానామేకైకశో వృద్ధిరర్ధమానే తద్వత్పిండానపి ప్రతిపద్యేకో ద్వితీయాయాం ద్వావిత్యేవమేకైకశో వర్ధయన్ భక్షయే ద్యావత్పౌర్ణమాసీ. తతః పంచదశ్యాం పంచదశగ్రాసాన్ భుక్త్వా,తతః కృష్ణ పక్షే చతుర్దశ ప్రతిపది ద్వితీయాయాం త్రయోదశేత్యేవమేకైకశో గ్రాసాన్ హ్రాసయన్ అశ్నీయాద్యావచ్చతుర్దశీ. తతశ్చతుర్దశ్యామేకం గ్రాసం గ్రసిత్వా ఇందుక్షయేఽర్థాదుపవసేత్. తథా చ వసిష్ఠః—'ఏకైకం వర్ధయేత్పిండం శుక్లే కృష్ణే చ హ్రాసయేత్, ఇందుక్షయే న భుంజీత ఏష చాంద్రాయణో విధిః.' ఇతి చంద్రస్యాయనమివాయనం చరణం యస్మిన్కర్మణి హ్రాస వృద్ధిభ్యాం తచ్చాంద్రాయణం, సంజ్ఞాయాం దీర్ఘః." విజ్ఞానేశ్వరులు.

"యథా కథం చిత్పిండానాం చత్వారింశచ్ఛతద్వయం,
మాసేనైవోపభుంజీత చాంద్రాయణమథాపరం. 324
కుర్యాత్త్రిషవణస్నాయీ కృచ్ఛ్రం చాంద్రాయణం తథా,
పవిత్రాణిజపేత్పిండాన్ గాయత్ర్యా చాభిమంత్రయేత్. 325
అనాదిష్టేషు పాపేషు శుద్ధిశ్చాంద్రాయణేన తు,
ధర్మార్థం యశ్చరేదేతచ్చంద్రస్యైతి సలోకతాం." 326 యాజ్ఞ.

అను స్మృతి చెప్పినట్లు చాంద్రాయణాది మహావ్రతములనాచరించితివా? యని రాముఁ డడిగెను. ఈ మొదలగు వ్రతములు దేహశోధనార్థము పాపపరిహారార్థమైనవియుఁ గామ్యమే యగును. ఈ వ్రతములనాచరించుట యేలననఁగా నాహారమునఁ

గల మహేచ్ఛ క్షీణించి యాహారనియమ మేర్పడును. జితేం ద్రియత్వమలవడుట కిట్టివి పరీక్షలని మన మెఱుంగవలయును. మనస్సుఖము కలుగునుగదా యనునది శ్రీరాముని ప్రశ్నము.

"ప్రశాంతమనసం హ్యేనం యోగినం సుఖముత్తమం,
ఉపైతి శాంతరజసం బ్రహ్మభూతమకల్మషం.
యుంజన్నేవం సదాత్మానం యోగీ విగతకల్మషః,
సుఖేన బ్రహ్మసంస్పర్శమత్యంతం సుఖమశ్నుతే."

అను గీతోక్తిప్రకారము మనస్సు విచంచలమై యున్నదికదా. కాంక్షావిరహితమే కదా యని ప్రశ్నసారము. గురుశుశ్రూష సఫలమేనా యనునది శ్రీరామప్రశ్నము. అనఁగా నీశుశ్రూష వలన సంతుష్టులై నిన్ననుగ్రహించిరి కదా యని దాని యర్థము.

"శివే రుష్టే గురుస్త్రాతా గురౌ రుష్టే న కశ్చన."

అను ప్రమాణము ననుసరించి మంత్రాధిదేవత కోపగించినను గురువు కాపాడఁగలఁడు. గురువు కోపగించిన మంత్రము పనికి రాదని యర్థము. గురుభక్తి లేనివారికి నేదియు ఫలింపదని సారము.

శబరి యొసఁగిన యుత్తరములు.

నీదర్శనమున నాతపస్సంతయు ఫలించినది. అనునదొకటి. ఇదియే నాల్గు ప్రశ్నములకు నుత్తరము. ధ్యానఫలము ఇష్ట దేవతాసాక్షాత్కారమే కదా. భగవంతుఁడవగు నీదర్శనము నాకు లభించుటంజేసి నాతపస్సు సంపూర్ణముగ ఫలించినది. నేఁటి కది ఫలించినది. అని శబరి పలికెను. గురువులు పూజి తులైరి. వారికి నాచేసిన శుశ్రూష సఫలమే యైనది. అనునది

శబరియుత్తరము. అనఁగా గురువులు నాశుశ్రూషచే సంతుష్టు లైరనుటకు వారిమార్గమునకు గమ్యస్థానమగు నీసందర్శనము నాకు లభించుటయే ఫలము. కనుక నిది నెఱవేఱినది. కాన నదియు ననఁగా గురువులు సంతుష్టులైరనునదియు సఫలమే అని భావము. స్వర్గము లభింపఁగలదు. "స్వర్గః బ్రహ్మలోకః" అని మహేశ్వరతీర్థులు వ్రాసిరి. స్వర్గశబ్దమునకు నానార్థములు గలవు. దేవలోకము, స్వర్లోకము, ఊర్ధ్వలోకము సుఖాధారము అనునివి ముఖ్యములు. కావున నూర్ధ్వలోకము నాకు లభింపఁగలవని యామె పలికె ననవచ్చును. "దేవవరే విష్ణౌ. అనేన శబర్యాః పరమార్థజ్ఞానం వృత్త మితి సూచ్యతే" అని గోవిందరాజులు వ్రాసిరి. "దేవానాం వరః" అనుసమాసముచే విష్ణువే కాదు శంకరుఁడు బ్రహ్మయు నర్థము కావచ్చును. దేవవరుఁడవగు నీవు పూజింపఁబడితివి. "సౌమ్యేన తవ చక్షుషా నిర్హేతుకకటాక్షేణ పూతాస్మి. అనేన పూర్వాఘవినాశ ఉక్తః. అరిందమేత్యనేన ఉత్తరాఘాశ్లేష ఉచ్యతే. త్వత్ప్రసాదాత్ ధాతుః ప్రసాదాన్మహిమాన మాత్మన ఇత్యుక్తత్వాదాచార్యప్రసాదోపబృంహితాత్త్వత్ప్రసాదాత్ అక్షయాన్ లోకాన్ గమిష్యామి. పునరావృత్తి రహితం పరమపదం ప్రాప్స్యామీత్యర్థః." అని గోవిందరాజులు. "అక్షయాన్ లోకాన్ అపునరావృత్తికాన్ బ్రహ్మలోకాన్" అని మహేశ్వరతీర్థులు వ్రాసిరి. పూజ్యేషు బహువచనమ్మనున్యాయము ననుసరించి కాని స్థానవిశేషసద్భావాద్బహువచనమ్మనున్యాయము ననుసరించి కాని 'లోకాన్'అనుచో బహువచనమనియనవచ్చును. పునరావృత్తిరహితమగు బ్రహ్మలోకమనఁగా, "పునరావృత్తిరహితం పరమపదం" అనఁగా

నర్థమేమి? అను సంశయము కలుగకమానదు. ముక్తియని గోవిందరాజులమతము. అనఁగా వైకుంఠలోకమని భావము. అని యూహింపవచ్చును. శాశ్వతబ్రహ్మలోకమని మహేశ్వరతీర్థులమతమని తోఁచును. సత్యలోకమునకే బ్రహ్మలోకమని పేరు ప్రసిద్ధముగాఁ గలదు. ప్రాయికముగా బ్రహ్మలోకమునకుఁ బోయినవారు మరలిరారని ప్రఖ్యాతి. ఈవైకుంఠబ్రహ్మలోకములలో నేదిర్యైన లభించిన ముక్తులగుదురా? యనునదియే యిందు విమర్శింపఁదగినది.

"దివ్యాంబరధరా తత్ర బభూవ ప్రియదర్శనా. 38
విరాజయంతీ తం దేశం విద్యుత్సౌదామినీ యథా,
యత్ర తే సుకృతాత్మానో విహరంతి మహర్షయః. 39
తత్పుణ్యం శబరీ స్థానం జగామాత్మసమాధినా."

అని యీసర్గాంతమునఁ గలదు. బ్రహ్మవైకుంఠలోకములు ముక్తిస్థానములైనచో దివ్యసుందరవిగ్రహము లలరార విహరింపవలయును. విహారయోగ్యస్థానము లుండవలయును. శబరిగురువు లందే విహరించుచుండిరి. అచ్చటికే యీమెయుఁ బోయెను. ముక్తిస్థాన మిందులో నొక్కలోకమనియే యంగీకరింతము. ఆలోక మవినశ్యముగా నుండవలయును. అందుండువారెల్లరు నిత్యవిభూతులతోఁ దులఁదూఁగుచుండువార లనవలయుఁ గదా. అందుఁగల స్త్రీపురుషులందఱు కలిసియో వేఱువేఱుగనో విహరించుచుందురనుకొందము. సృష్టియందు స్థిరపదార్థము కానరాదు. నాస్తికులు కూడ నేదిగాని మార్పునొందక యుండదని యొప్పుకొందురు. ఈముక్తి మార్పుకూడ నొందనిదిగా నుండవలయుఁ గదా. ఎందఱు పోయిన నంద

అను గృహములో సౌధములో హర్మ్యములో కుటీరము లో పటగృహములో ఆశ్రమములో కట్టించి యుండవలయు. ఎప్పు డెందఱు వత్తురో ముందే తెలిసి ప్రళయముదనుక వచ్చిన వారికెల్ల నివాసములు కల్పించి యుండవలయును. వచ్చు వారలకొండఱకుఁ గట్టించియున్న యిండ్లలో నుండకున్నను ధూళి ప్రవేశింపక యుండునట్లు చేసి యుండవలయు. లేకున్నఁ జేటి కల నియమించి యలికి ముగ్గులు పెట్టుచుండ నియమించి యుండవలయును. వారల కందఱకు నమృతము నిచ్చి త్రాగించి యుండవలయును. వైద్యులతోఁ బనిలేకుండ భగవంతుఁ డాజ్ఞాపించునట్లు బలవంతముచేసి యుండవలయును. శీత వాతాదులు కావలసినపు డవి పొడసూపునట్లు కట్టుదిట్టములు చేసి యుండవలయును. ఎందఱు సేవకు లుండవలయునో లెక్కింపఁదరముగాదు. వారిపనులు చక్కఁగా నున్నవా లేవా యని పరిశీలించువా రుండవలెను. వారియానందమునకుఁ గొలంత లేక యుండఁజేసి యుండవలయు. అట్లు గాకున్న "తుడుము మొదలు దేవతార్చనమువఱకు" అన్నసామెత ప్రకార మాభగవంతుఁడే నడుము కట్టుకొని అన్ని రూపములఁ దానే సేవచేయుచున్నాఁడని యైనఁ బలుకవలెను. అట్టి పాడుమోక్షము నెవఁడు కోరును? సీ! సీ! ఇసీ! ఇస్సీ! అదేటి మోక్షము? ఈ యర్థము సర్వథా అసంగత మనవలయునే కాని యనరాదు.

"న మోక్షో నభసః పృష్ఠే న పాతాళే న భూతలే,
సర్వాశాసంక్షయే చేతఃక్షయో మోక్ష ఇతి శ్రుతేః."

అని సాంఖ్యసారమున నున్నది. ఇఁక సారమేమనఁగా: మోక్ష మొకలోకము గాదు. అం దేవిహారమునకుఁ దావేయుండదు. అది యొకలోకమని కల్పించుట పామరులకు బోధపడుటకయి యే కాని వాస్తవము కాదు. భగవత్తత్త్వ మెఱింగి యవ్య యానందసుఖ మనుభవించుచు సర్వశరీరములు తానుగా నుండుటయే మోక్షము. మోక్షలోకమనుట మర్యాదార్థమని గ్రహింపవలయును.

శబరి యాయాశ్రమమునఁ జూపిన ప్రభావము లన్నియుఁ దపశ్శక్తిచే సాధ్యములే కాని యసాధ్యములు గావు. శరీరత్యాగమున కనుజ్ఞను గోరుట దివ్యజ్ఞానముచేతనే యని యెఱుంగవలయును. ఆ యురంతమునకే శ్రీరాముఁ డచ్చోటికిఁ బోయెనని కర్మసిద్ధాంతమున నెఱుంగందగు. భగ వంతుని దర్శించి శరీరమును వదలవలసిన కర్మము నాశబరి పూర్వజన్మమున నొనరించిన కతన గురువులగు మునులు దివ్య దృష్టిచే శ్రీరామాగమనము నెఱింగి శబరిని నిలుప నియ మించి వా రరిగిరని యెఱుంగుట తెఱంగు. కొందఱు శబరి శ్రీరామునికొఱకు నావనమునఁగల మంచిఫలములను గోసి సగము తాఁ దిని యందేవి రుచ్యములని తోఁచెనో వానిని దెచ్చి రామున కిచ్చెననియు,

"పత్రం పుష్పం ఫలం తోయం యో మే భక్త్యా ప్రయచ్ఛతి,
తదహం భక్త్యుపహృత మశ్నామి ప్రయతాత్మనః."

అన్న న్యాయము ననుసరించి శ్రీరాముఁడు గ్రహించి భక్షించె ననియుఁ గొందఱు పలుకుదురు. రామాయణమునందు

"మయా తు వివిధం వన్యం సంచితం పురుషర్షభ,
తవార్థే పురుషవ్యాఘ్ర పంపాయా స్తీరసంభవమ్." ౧౭

అని యీసర్గమునందే కలదు.

"ఆచార్యోక్తిశ్రద్ధామాత్మనస్సూచయతి మయాత్వితి. తీరసంభవం వివిధం వన్యం సంచితమ్. వన్యశబ్దేన ఫలమూలాదిక ముచ్యతే. వివిధ మిత్యనేన ఫలమూలాదిభేద ఉచ్యతే. సంచితమిత్యనేన రామస్య చిత్రకూటాగమనాత్ ప్రభృతి సంపాదితత్వం ఆదరేణ గుప్తత్వం చ తత్తత్ఫల జాతీయమాధుర్యం పరీక్ష్య స్థాపితమితి సంప్రదాయః."

అని గోవిందరాజులు.

"ఏవముక్తా యతోఽహమతో మయా త్వదర్థం వన్యం సమ్యక్పరీక్ష్య మాధుర్యయుక్తం సంచితమిత్యర్థః. తదుక్తం పాద్మే శబరీం ప్రస్తుత్య.— 'ప్రత్యుద్గమ్య ప్రణమ్యాథ నివేశ్య కుశవిష్టరే, పాదప్రక్షాళనం కృత్వా తత్తోయం పాపనాశనం. శిరసా ధార్య పీత్వా చ వసైృః పుష్పైరథార్చ యత్, ఫలాని చ సుపక్వాని మూలాని మధురాణి చ. స్వయమాస్వాద్య మాధుర్యం పరీక్ష్య పరిభక్ష్య చ, పశ్చాన్నివేశయామాస రాఘవాభ్యాం దృఢవ్రతా. ఫలాన్యాస్వాద్య కాకుత్స్థస్తస్యై ముక్తిం పరాం దదా'వితి."

అని తిలకవ్యాఖ్య.

వాల్మీకిమతము ననుసరించి రామాగమనమును బ్రతీక్షించుచు నేవేవి వన్యములలో మంచివస్తువులో వానిని దాఁచియుంచి శబరి రాఘవుల కర్పించెనని యున్నది. పాద్మము ననుసరించి తాను భక్షించి యాస్వాదించి మంచిమంచి ఫలముల నర్పించెనని యున్నది. ఈరెండును బరస్పర విరుద్ధములు కావా యని యడుగుదురేమో. కావు. సమన్వయము చేయుట

యెట్లన్న నాలకింపుఁడు. కొన్ని ఫలముల వాసనచూచి వాని గుణమును గనుఁగొనవచ్చును. కొన్నింటిని భక్షించి వాని గుణమును గనుఁగొనవచ్చును. శబరి మహాభక్తిసంపన్నురాలు కావున శ్రీరామున కట్టిఫలములఁ బరీక్షించి యర్పించెనని భావము గ్రహింపవలయును. ఒక్క చెట్టుపండ్ల నొక్కదానిని భక్షించి స్థాలీపులాకన్యాయము ననుసరించి తక్కినపండ్లు మంచివని యెఱింగెను. ఒక్కచెట్టుపండ్ల నొక్కదానిం బరిమళమును బరికించి మంచివని తెలిసికొనెను. తాను భక్షించినది వాసన చూచినది కాక తక్కినవానినే శ్రీరామున కర్పించె నన్నఁ బరస్పర విరుద్ధము లేదు. ఒక్కపండును గొంతభాగము తాను దిని మిగిలినభాగ మర్పించెననుట సముచితము కాదు. ఆటవికులజాతికిఁ జేరినది గాన శబరి యుచ్ఛిష్ట మనుదాని నెఱుంగక భక్తితో నిచ్చెననియు, భక్తినే పరీక్షించు శ్రీరాముఁ డవ్వానిని భక్షించెననియు నేల చెప్పఁగూడదందు రేమో యది యుక్తముకాదు. ఏల? అనఁగా; శబరి మహర్షులకడ నున్నది. తపోనిరతి కలది. యోగాభ్యాసముకలది. ఆమెగురువులు బ్రహ్మర్షులు. స్మృతుల నెఱుంగనివారు కారు. సదాచారములయం దాటితేటినవారుగా నుందురు. వారికడఁ జిరకాల మున్న శబరి యింతమాత్రము తెలివి కలది గాదనుట యించుకయు న్యాయసమ్మతము కాదు. ఇది విచిత్రముగా హరికథలకు నుపయోగముగా నుండుటకుఁ గల్పింపఁబడినకథగాని వేఱు గాదు. ఆకల్పనయందలి సారమేమనఁగా బాహ్యాచారముల భగవంతుఁడు సమ్మతింపఁడనియు, మనస్సునే సమ్మతించుననియు, భక్తి ప్రధానముకాని జాత్యాచారాదులు ప్రధానములు కావనియు, నేజాతివాఁడైనను భక్తిగా సమర్పించినదే యమూ

ల్యమని గ్రహించుననియు నైయున్నది. అదియు మంచిదే యనవచ్చును. ఇఁక నధ్యాత్మరామాయణమునఁ గలవిశేషములఁ బరికింతము.

"తవ సందర్శనం రామ గురూణామపి మే నహి,
యోషిన్మూఢాఽప్రమేయాత్మన్ హీనజాతిసముద్భవా. ౧౭

తవ దాసస్య దాసానాం శతసంఖ్యోత్తరస్య వా,
దాసీత్వేనాధికారోఽస్తి కుతస్సాక్షాత్తవైవ హి. ౧౮
కథం రామాద్య మే దృష్టస్త్వం మనోవాగగోచరః,
స్తోతుం న జానే దేవేశ కిం కరోమి ప్రసీద మే. ౧౯

శ్రీరామ ఉవాచ:—

పుంస్త్వే స్త్రీత్వే విశేషో వా జాతినామాశ్రమాదయః,
న కారణం మద్భజనే భక్తిరేవ హి కారణం. ౨౦

యజ్ఞదానతపోభిర్వా వేదాధ్యయనకర్మభిః,
నైవ ద్రష్టుమహం శక్యో మద్భక్తివిముఖైస్సదా. ౨౧

తస్మాద్భామిని సంక్షేపాద్వక్ష్యేఽహం భక్తిసాధనం,
సతాం సంగతిరేవాత్ర సాధనం ప్రథమం స్మృతం. ౨౨

ద్వితీయం మత్కథాలాపస్తృతీయం మద్గుణే రతిం,
వ్యాఖ్యాతృత్వం మద్వచసాం చతుర్థం సాధనం భవేత్. ౨౩

ఆచార్యోపాసనం భద్రే మద్బుద్ధ్యాఽమాయయా సదా,
పంచమం పుణ్యశీలత్వం యమాదినియమాది చ. ౨౪

నిష్ఠా మత్పూజనే నిత్యం షష్ఠం సాధనమీరితం,
మమ మంత్రోపాసకత్వం సాంగం సప్తమముచ్యతే. ౨౫

మద్భక్తేష్వధికా పూజా సర్వభూతేషు మన్మతిః,
బాహ్యార్థేషు విరాగిత్వం శమాదిసహితం తథా. ౨౬

అష్టమం నవమం తత్త్వవిచారో మమ భామిని,
ఏవం నవవిధం భక్తేస్సాధనం యస్య కస్య వా. ౨౭

స్త్రియో వా పురుషస్యాపి తిర్యగ్యోనిగతస్య వా,
భక్తిస్సంజాయతే ప్రేమలక్షణా శుభలక్షణే. ౨౮

భక్తౌ సంజాతమాత్రాయాం మత్తత్త్వానుభవస్తదా,
మమానుభవసిద్ధస్య ముక్తిస్తత్రైవ జన్మని. ౨౯

స్యాత్తస్మాత్కారణం భక్తిర్మోక్షస్యేతి వినిశ్చితమ్,
ప్రథమం సాధనం యస్య భవేత్తస్య క్రమేణ తు. ౩౦

భవేత్సర్వం తతో భక్తిర్ముక్తిరేవ సునిశ్చితం,
యస్మాన్మద్భక్తియుక్తా త్వం తతోఽహం త్వాముపస్థితః. ౩౧

ఇతో మద్దర్శనాన్ముక్తిస్తవ నాస్త్యత్ర సంశయః,
యది జానాసి మే బ్రూహి సీతా కమలలోచనా. ౩౨

కుత్రాస్తే కేన వా నీతా ప్రియా మే ప్రియదర్శనా.''

అరణ్యకాం. ౧౦-సర్గము.

దీనియం దనేకవిషయము లున్నవి. ప్రధానము స్త్రీపురుషాది భేదములను భగవంతుఁడు పాటింపఁడనియు, మనఃపాటవమునే పాటించుననియు, బాహ్యాచారములు ప్రధానములు కావనియు, భక్తిమాత్రమే ప్రధానమనియుఁ దేలును. నాదర్శనమున ముక్తి గలుగు నన్న భగవంతుఁడు నాభార్య నెవ రపహరించిరి? ఎందున్నది? తెలుపుమా. యని యడుగుట సర్వథా అసంగతముగాదా యని యడుగుదురేమో మాయా

మానుషత్వ మభినయించుటకే యనుటకన్న వేఱుసమాధానము రాఁజాలదు. అది తృప్తికరమా యన్న నించుక సంశయింపవలసియే యుండును. తరువాతికథను బఠింతము.

శ్రీరామలక్ష్మణులు పంపాసరస్సున కరుగుట.

* శబరి దివ్యలోకమునకుఁ బోయి నంత సౌమిత్రితో నాలోచించి యాయాశ్రమమహాత్మ్యమున కబ్బురంపడుచు నిఁక శుభములు సమీపించుచున్నవి కానఁ దన మనస్సు సంతోషము గలిగియున్నదని తెలుపుచు "లక్ష్మణా! శుభములు కలుగునేని యవి మునుపే మనస్సునకుఁ దోఁచును. అట్లు మిత్రలాభాదిశుభములు మదిఁ దోఁచుచున్నవి. త్వరగఁ బోవుదము రమ్ము. పంపాసరస్సును నేత్రానందము గలుగఁజూతము. ఋశ్యమూక మాచెంతనే కదా యుండును. అందే కదా వాలిభయమున సుగ్రీవుఁడుండును. ఆతనింజూడ మది త్వరపడుచున్నది." అని పలికెను. అంత వారిరువురు పంపాసరస్సునకుఁ బోయిరి. అది దూరమున రామునకుఁ గనఁబడెను. మునివరు లందుండిరి. సాంద్రారణ్య మద్దానిచెంత నుండెను. ఆసరస్సున ననేకజలవిహంగములు సంతోషమున నుండెను. దానిచెంత మతంగసరోవరముండెను. అందు స్నానము చేసి దానిచుట్టును గల మహావృక్షముల ననేకములం గాంచెను. అంత వారిరువురు పంపారణ్యమును జూచుచు నందలి జలపక్షుల ధ్వనుల నాలకించుచుఁ బోయిరి. చెంతకుం బోయిరి. అందుఁగల మహామహీరుహముల శ్రీరాముఁడు కాంచెను. కమలములు లోనగు జలకుసుమములఁ జూచెను. సౌమిత్రితో "వత్సా! దీనిచెంతనే ఋశ్యమూకపర్వతమున్నదని కబంధుఁడు చెప్పెను. ఋక్షరజుఁ

* ఇది డెబ్బదియైదవయధ్యాయమునఁ గలదని యెఱుంగవలయును.

డను వనచరునికుమారుఁడు శూరుఁడు నగుసుగ్రీవుఁ డుం దున్నవాఁడు. నీవచటికిఁ బొమ్ము." అని పలికి మరల "నాయనా! రాజ్యము పోఁగొట్టుకొని దుఃఖములపాలై సీతనుగాంచుచు వానిని మఱచి యుంటిని. ఆసీతను వదలి యెట్లు జీవింతును? అని పలికెను. అంతఁ దమ్మునింగూడి యాపంపాసరోవరమున స్నానముగావింపఁబోయెను. త్రోవబడలిక లడంగ మహారణ్య మధ్యభాగమునఁగల యాసరోవరమును దర్శించెను.

మహాశయులారా! ఈభాగమునఁ గలవిశేషములఁ బరిశీలింతము.

"ప్రణష్టమశుభం తత్తత్కల్యాణం సముపస్థితం,
తేన తత్త్వేన హృష్టం మే మనో లక్ష్మణ సంప్రతి. ౫
హృదయేహి నరవ్యాఘ్ర శుభమావిర్భవిష్యతి,
తదాగచ్ఛ గమిష్యామి పంపాం తాం ప్రియదర్శనాం." ౬

అని మూలము. తీర్థములను దర్శించినందున నశుభము పోయినది. శుభ మాసన్నమైనది. కనుకనే నామనస్సు శుభఫలముల ననుభవింపఁదగినదిగా నున్నదని రాముఁడు తెలిపెను. ప్రాయికముగా నెల్లరమనస్సులు భావిఫలముల ననుభవింపఁదగినట్లుండును. దుష్ఫలానుభవము కానున్నయెడల ముందే మనస్సు మలినముగానుండును. సత్ఫలానుభవము కానున్నయెడల నిర్మలములుగా నుండును. దానింబట్టియే భావిఫలము లెట్టివని మనము నిర్ణయించుకొనవచ్చును. "ప్రాయస్సమాపన్నవిపత్తికాలే ధియోఽపి పుంసాం మలినా భవంతి" అను న్యాయమునకు నాధారణము రామాయణమే యని తోఁచుచున్నది. "సతాం హి సందేహపదేషు వస్తుషు ప్రమాణమంతఃకరణప్రవృత్తయః" అని కాళిదాసవచనము కలదు కదా. అట్లు

శ్రీరాముఁడు సౌమిత్రిం గూడి పంపాసరస్సునుఁ జేరెను. ఇట్టు లీయారణ్యకాండమును వాల్మీకిమహాముని విశేషార్థోపబృంహితముగఁ బూర్తినొందించెను. ఇందుఁ బరమపురుషుఁడు శ్రీరాముఁడు మహాప్రకృతియగుసీతాదేవింగూడి వనములవిహరించుటయు, రక్కసు లెవ్వరెవ్వరికిఁ గాలమాసన్నమైనదో యకారణముగా వారలకు మరణరూపశిక్ష విధించి పవిత్రులనుగా నొనరించుటయు, సీతాపహరణరూపమున మానవప్రవృత్తి నభినయించుచుఁ దక్కుంగలమానవులకు సత్ప్రవృత్తి నేర్పుటయు, ననేకులకు శాపవిముక్తి మూలమున నుత్తమలోకములు ప్రసాదించుటయు నీ మొదలగు విషయములనేకములు గలవు. రామాయణము పారాయణముచేయునపుడు విశేషవిషయము లేవి యని యూహింపక కథ బాగున్నదనుకొనుచు రావణాదులను దిట్టుచుండినచో దానిఫలము నిష్ఫలమే యగును. భగవంతునిచర్య లెట్టివని విమర్శించుచు రావణాదులు కూడ భగవత్కార్యమునకు నొకరీతిగాఁ దోడుపడి దుష్కార్యములు చేయకుండుట కుదాహరణభూతులైరని యూహించుచు భగవత్తత్త్వమును శక్తికనురూపముగా గ్రహించుచుఁ గథను బఠించిన నది యుత్తమఫలము నొందును. నీతులకు సత్ప్రవృత్తికి భక్తికి నీకాండము మహోపకారకమనుట నిస్సందేహము. భేదబుద్ధిగలిగి భగవదవతారములలోఁ గొన్నింటిని దూషించు కపటాత్ముల కిది కంఠపాశమే యగు ననవచ్చును. శ్రీరాముఁడు దుఃఖించుట నటనముగాదనియు, వాస్తవమే యనియు భావించువారల కీరామాయణ మిసుమంతయు నుపకారకము గాదనుట సిద్ధాంతము. భగవదారాధనముకంటె నాచార్యారాధనము ముఖ్యమనుకృత్రిములు

భక్తులు కాఁజాలరు. అట్టి నీచవిషయములు పామరులకు నుపదేశించి ధనము సంపాదించువారలకు మానవజన్మము మాత్రము రాఁబోదు. జన్మరాహిత్యమగు ననుకొందురేమో యంతకంటెఁ బొరపాటు వేఱొకఁ డుండదు. కావున భగవత్తత్త్వము నారాధించు మార్గమునకు నిర్మలాంతఃకరణము, భేదభావము లేకుండుటయుఁ బ్రధానోపకరణములు. అవి లేనిచో భగవదనుగ్రహమును బడయఁజాలరని మూఁడు సారులు గట్టిగాఁ జెప్పవచ్చును. మహాశయులారా! భగవంతుని మానవుఁ డేరూపనామములు గలవానినిగా భావించి భక్తిచే నేమార్గమున నారాధించినను బ్రసన్నుఁడై యతనిఁ దరింపఁజేయునను సిద్ధాంతమును గదలింప బ్రహ్మకుంగూడఁ దరముగాదు. ఈకాండమును ముగించుచు సీతామస్తవమును జేయుదము.

"నిత్యం శ్రీరామమంత్రం నిరుపమమధికం నీతిసుజ్ఞానమంత్రం
సత్యం శ్రీరామమంత్రం సదమలహృదయే సర్వదారోగ్యమంత్రం,
స్తుత్యం శ్రీరామమంత్రం సులలితసుమనస్సౌఖ్యసౌభాగ్యమంత్రం
సర్వం శ్రీరామమంత్రం పవనజవరదం పాతు మాం రామమంత్రం.
రామచంద్ర దయాసాంద్ర రఘువీర నృపోత్తమ,
లోచనాభ్యాం కృపాపూరపూర్ణాభ్యాం మాం విలోకయ."

మాయామానవత్వప్రదర్శనమను నేడవప్రకరణము సంపూర్ణము.

ఆరణ్యకాండము సమాప్తము.

శ్రీ. శ్రీ. శ్రీ.

చెన్నపురి: శ్రీ 'రామ' ముద్రణాలయమున ముద్రితము:—1934—1000.